TELUGU LO GIRIJANA KATHALU - VASTU SILPA VAIVIDHYAM

A Dissertation submitted to the University of Hyderabad in partial fulfilment of the degree of

DOCTOR OF PHILOSOPHY

In

TELUGU

By

NUNAVATH RAMBABU

Department of Telugu
School of Humanities
University of Hyderabad
(P.O.) Central University, Gachibowli
Hyderabad – 500 046,
Andhra Pradesh
India

JUNE – 2012

తెలుగులో గిరిజన కథలు– వస్తు శిల్ప వైవిధ్యం

పిహెచ్.డి పట్టాకొరకు హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంత వ్యాసం

పరిశోధన

నూనావత్ రాంబాబు

తెలుగు శాఖ

మానవీయశాస్త్రవిభాగం

హైదరాబాద్ విశ్వవిద్యాలయం

గచ్చిబౌలి,హైదరాబాద్,ఆంధ్రప్రదేశ్

జూన్, 2012

DECLARATION

I **Nunavath Rambabu** hereby declare that this dissertation entitled ***"Telugu lo Girijana kathalu – Vastu Silpa Vaividhyam"*** submitted by me under the guidance and supervision of **Dr.Darla Venkateswara Rao** is a bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

Date : 25-06-2012

Name :Nunavath Rambabu

Signature of the Student

Reg. No: 08HTPH13

CERTIFICATE

This is to certify that the dissertation entitled ***"Telugu lo Girijana kathalu – Vastu Silpa Vaividhyam"*** submitted by nunavath Rambabu bearing Reg. No **08HTPH13** in fulfilment of the requirements for the award of Doctor of Philosophy in Telugu is a bonafide work carried out by his under my/our supervision and guidance.

The dissertation has not been submitted previously in part or in full to this or any other University or Institution for the award of any degree or diploma.

Signature of the Supervisor

//Countersigned//

Head of the Department

Dean of the School

కృతజ్ఞతలు

నా అభివృద్ధినే తమ అభివృద్ధిగా కాంక్షిస్తూ నిరక్షరాస్యులై, నాకు విద్యాబుద్ధులు చెప్పించి నా భవిష్యత్తుకోసం నిరంతరం శ్రమిస్తున్న నా తల్లిదండ్రులు నూనావత్ వసరాం, కాంతిగార్లకు నా హృదయపూర్వక నమస్సుమాంజలి.

నన్ను ప్రాథమిక విద్యాస్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయివరకు ప్రోత్సహిస్తూ, నన్ను అన్ని విధాల ఆదుకున్న మా చిన్నక్క నూనావత్ సరోజిని (సీనియర్ అసిస్టెంట్), నా అభివృద్ధి తన ఎదుగుదలగా కాంక్షించే నా శ్రీమతి మంజు(మంగ)కీ, మరియు పెద్దక్క, బావకు, అన్నావదినలకు, పిల్లలు తేజ, లాస్యకు, నా మేనకోడళ్ళు , మేనల్లుడుకీ.....

పరిశోధనకు అవకాశం కల్పించిన తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం వారికీ...

నా జాతి మూలాలను వెలికితీయాలనే నా ఆలోచనలకు ఒక రూపాన్నిచ్చి, ఎన్ని పని ఒత్తిడులున్నా, తమ అమూల్యమైన సమయాన్ని సూచనలు సలహాలు ఇవ్వడానికి వెచ్చించి, నా పరిశోధనకు మార్గదర్శకం చేసిన మా గురువుగారు డా.దార్ల వెంకటేశ్వరరావుగారికీ.....

హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్యఎస్.శరత్ జ్యోత్స్న రాణిగారికీ...

హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యాపక బృందం ఆచార్య బేతవోలు రామబ్రహ్మంగారికి, ఆచార్య ఎన్.ఎస్.రాజుగారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణగారికి,ఆచార్య జి . అరుణకుమారిగారికి,ఆచార్యరామకృష్ణశాస్త్రిగారికి,డా.పి.రాములుగారికి,బి.భుంజంగరెడ్డిగారికి, డా.విజయలక్ష్మిగారికి, డా.పవన్ కుమార్ గారికి, డా.విజయకుమారి గారికీ.....

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎం.ఏలో నాకు సాహిత్యంపై, పరిశోధనపై ఆసక్తిని కలిగించిన మా గురువుగారు ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారిగారికీ,

పరిశోధనకు అవసరమైన సలహాలు, సూచనలు, పుస్తకాలు ఇచ్చి, ప్రోత్సహించిన ఆచార్య భట్టురమేష్ (పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం)గారికీ, పరిశోధనకు అవసరమైన ఉత్తరాంధ్ర గిరిజన కథలతోపాటు, వారి సూచనలను, సలహాలను ఇచ్చి ప్రోత్సహించిన డా.జర్రా అప్పారావు(A.U)గారికీ....

నా పిహెచ్.డి పరిశోధన "తెలుగులో గిరిజన కథలు – వస్తు,శిల్ప వైవిధ్యం" అనే అంశంపై అనేక సూచనలు,సలహాలతోపాటు కథా పుస్తకాలు కూడాఇచ్చి నన్ను ప్రోత్సహించిన ఎ.విద్యాసాగర్ (I.A.S)గారికీ,ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ గారికీ, డా. కొలకలూరి మధుజ్యోతి

గారికీ, డా.గోనానాయక్ గారికీ, డా.సూర్యధనంజయ్ గారికీ, డా.తిరుపతి నాయక్ గారికీ, డా.రామదాసు గారికీ, డా.విల్సల్ నాయక్ గారికీ, డా.పద్మావతీబాయి గారికీ...

హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఎంఫిల్, పిహెచ్.డి చేస్తున్న సహవిద్యార్థి మిత్రులు దుర్గారావు, సిద్ధు, సుమన్, రాథోడ్ కీ, సీనియర్స్ రత్నప్రసాద్, జి.హరిబాబు, గౌరీశంకర్ కీ, పరిశోధనకు సహకరించిన తమ్ముళ్లు రాజేంద్ర (A.U), లక్ష్మీ నారాయణ, ఉదయభానుకీ, గిరిజన విద్యార్థి మిత్రులు డా. వాచ్చ్యా నాయక్, డా. భూక్యా విజయ్ నాయక్, భూక్యా శ్రీధర్ నాయక్, భానూ నాయక్, జరుపుల రమేష్, భగ్గు నాయక్ కీ....

నాకు రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్ (ఆర్.జి.ఎన్.ఎఫ్)తో ఆర్థిక సహాయం అందించిన యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్, న్యూఢిల్లీ వారికీ....

నా పరిశోధనకు అవసరమైన కథా పుస్తకాలను అందించిన శ్రీకాకుళం కథానిలయం గ్రంథాలయం వారికీ, భద్రాచలం ఐ.టి.డి గ్రంథాలయానికి, నగర కేంద్ర గ్రంథాలయం వారికీ, ట్రైబల్ గంథ్రాలయానికి (హైదరాబాద్), హైదరాబాద్ విశ్వవిద్యాలయం గ్రంథాలయానికీ, నా పరిశోధనకు అవసరమైన పుస్తకాలను అందించిన ప్రముఖ ప్రచురణ సంస్థల వారికీ, అందంగా డి.టి.పి చేసిన నా శ్రీమతి మంజుకీ....

నేను హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో చేరడానికి కృషి చేసిన ఎ.ఎస్.ఎ (అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్)వారికీ, మరియు షెడ్యూల్డు ట్రైబల్ స్టూడెంట్స్ ఫోరమ్ (టి.ఎస్.ఎఫ్) వారికీ....

తెలుగుశాఖ బోధనేతర సిబ్బంది భవానీ శంకర్ గారికీ, రాంబాబు గారికీ, కిషన్ గారికీ....

నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ పేరుపేరున

నా హృదయపూర్వక కృతజ్ఞతలు.....

-----నూనావత్ రాంబాబు

ప్రవేశిక

నేను స్వయంగా గిరిజన తెగకు చెందిన వాడినికావడం మూలంగా గిరిజనుల జీవన సంస్కృతి, సాహిత్యం మొదలైన అంశాలను తెలియజేయాలి అనుకున్నాను. నాకు హైదరాబాద్ విశ్వ విద్యాలయం తెలుగుశాఖ అవకాశం కల్పించింది.'తెలుగులో గిరిజన కథలు –వస్తు శిల్ప వైవిధ్యం' అను అంశాన్ని పర్యవేక్షులు డా. దార్ల వెంకటేశ్వరరావు సలహామేరకు ఈ పరిశోధనలో గిరిజన జాతి మూలాలను కొంతవరకైనా వివరించదలచాను.

మనదేశం భిన్నత్వంలో ఏకత్వం వల్ల వివిధ మతాలకు, కులాలకు, తెగలకు ప్రధాన ఆవాసం. తమ సంస్కృతీ, సంప్రదాయాల్ని పరిరక్షించుకోవడానికి గిరిజనులు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఏవో కొన్ని భాషలకు తప్ప చాలా గిరిజన భాషలకు లిపిలేదు. అందుకే లిఖిత సాహిత్యం కూడా లేకుండాపోయింది. గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను కొంతవరకైనా నిలబెట్టుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. గిరిజన జీవితం నాగరిక జీవనానికి భిన్నంగా ఉంటుంది. అందుకే గిరిజన జీవితంతో ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ సంబంధం కలిగిన కథా రచయితలు లిఖిత సాహిత్యం వున్నతెలుగు భాషలో తమ రచనల ద్వారా గిరిజన జీవితాలను ప్రతిఫలించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి ప్రయత్నం ఫలితంగానే గిరిజన జీవితం తెలుగుభాషా సాహిత్యంలోకి ప్రవేశించిందనే చెప్పాలి. తెలుగు సాహిత్యంలో గిరిజన సాహిత్యం రెండు రకాలుగా ఉంది. 1.మౌఖిక సాహిత్యం. 2. లిఖిత సాహిత్యం. లిఖిత సాహిత్యాన్నిగిరిజనేతరులు, గిరిజనులు కూడా రాశారు. వీరు రాసిన లిఖిత సాహిత్యంలోని కొన్ని గిరిజన కథలను పరిశోధనకు తీసుకోవడం జరిగింది.

'తెలుగులో గిరిజన కథలు – వస్తు,శిల్ప వైవిధ్యం'అనే పరిశోధనాంశం 126 గిరిజన కథల ఆధారంగా రూపొందించబడింది. ఈ పరిశోధనను అయిదు అధ్యాయాలుగా, అనుబంధంగా 126 గిరిజన కథలు, రచయిత, సంవత్సరం, సంపుటి మరియు వివిధ విశ్వవిద్యాలయాలలో గిరిజనులపై వచ్చిన కొన్ని పరిశోధన గ్రంథాలను వివరించడం జరిగింది.

మొదటి అధ్యాయం : **'గిరిజనులు - జీవన నేపథ్యం'**లో గిరిజనుల నిర్వచనాలు, వారి పుట్టు పూర్వోత్తరాలు, చారిత్రక నేపథ్యం, భారతదేశంలో ముఖ్యమైన గిరిజన తెగలు, ఆంధ్రప్రదేశ్ లో గిరిజనుల జీవన నేపథ్యంలో కొన్ని ప్రముఖ తెగలు, వారి జీవన సంస్కృతి, భాష, గృహ, ఆర్థిక అంశాలు, గిరిజన సమస్యలు, గిరిజన స్త్రీల సమస్యలు, తెలుగు సాహిత్యంలో గిరిజనుల ప్రస్తావన, ఆధునిక సాహిత్యంలో గిరిజనుల గురించిన సమాచారం మొదలైన అంశాలను ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది.

రెండో అధ్యాయం : **'గిరిజన కథలు - సంక్షిప్త సమాచారం'**లో గిరిజన కథలను సంక్షిప్తంగా అకారాది క్రమంలో వివరించడం జరిగింది.

మూడోఅధ్యాయం :**'గిరిజన కథలు–వస్తు వైవిధ్యం'**లోగిరిజనుల జీవితాలను,వారి సమస్యలను కథా వస్తువుగా చిత్రీకరిస్తూ వచ్చిన కథలలో ప్రధానంగా రుణభారం, భూమిహక్కు కోల్పోయినవారు, ప్రాజెక్టుల నిర్మాణం ఫలితంగా పునరావాసం కోల్పోయిన వారి స్థితిగతులు, గిరిజనేతరుల మోసం, నిరక్షరాస్యత, అమాయకత్వం, గిరిజనేతరుల ప్రభావం, కుటుంబపోషణ భారం, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, పండుగలు, వివిధ రకాల కళలు, ఆటలు, అలంకరణలు, శిక్షలు, న్యాయవ్యవస్థ మొదలైనవి గిరిజన కథావస్తువుగా కూలంకషంగా వివరించబడ్డాయి.

నాలుగో అధ్యాయం : **'గిరిజన కథలు–శిల్పవైవిధ్యం'**లో శిల్ప నిర్వచనం,ఉత్తమ, ప్రథమ, ప్లాష్ బ్యాక్, సందర్శన కథన పద్ధతులు, సన్నివేశ, స్వరూప, స్వభావ, ప్రకృతి వర్ణనలు, పాత్రచిత్రణ శిల్పం, కథా ప్రారంభం, కథా ముగింపు మొదలైన అంశాలను ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది.

అయిదో అధ్యాయం : **'గిరిజన కథలు – భాషా విశేషాలు'**లో గిరిజన కథలలో ప్రయోగించబడిన భాషా విశేషాలైన వాక్యాలు,ధ్వన్యనుకరణపదాలు, అనుకరణపదాలు, జంటపదాలు, గిరిజనుల తిట్లు, సంబోధన, స్థలనామాలు, జంతుజాలం,భూసంబంధ పదజాలం, వృక్ష, గృహోపకరణాలు, సంఖ్యా, కాలవాచకాలు, నిత్య వ్యవహారంలోని కొన్ని గిరిజన పదాలు, జాతీయాలు, సామెతలు మొదలైన భాషా విశేషాలను గురించి విశదీకరించడం జరిగింది.

ఉపసంహారం:

ప్రస్తుతం మన రాష్ట్రంలో ఎన్ని తెగలుగా గిరిజనులు ఉన్నారూ, వారి జీవన నేపథ్యం వంటి మౌలిక అంశాలు తెలుసుకోవడం ద్వారా రాబోయే గిరిజన కథల్లో వారి జీవన సంస్కృతి, ఆచార వ్యవహారాలు, జీవన విధానం మొదలైన విషయాలు తెలుస్తాయి. అంతేగాక గిరిజన కథలను సంక్షిప్తంగా తెలుకోవడంవల్ల గిరిజనుల కష్టనష్టాలు, ప్రకృతి వైపరీత్యాలు, గిరిజనేతరులు ఏ విధంగా మోసం చేస్తున్నారూ తెలుస్తుంది. గిరిజన కథలపై వచ్చిన కథా వస్తువును అర్థం చేసుకోవడానికి కొంత వరకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.

గిరిజన కథా రచయితలు తమ కథలలో గిరిజనులతో వారికి వున్న పరిచయంతో తమకు తెలిసిన గిరిజనుల స్థితిగతులను ప్రత్యక్షంగా అనుభవించి, గిరిజనుల జీవన విధానాన్ని తమ కథల్లో వ్యక్తీకరించారు.కొంతమంది పరిశోధకులు, సాహితీవేత్తలు గిరిజన జీవితాలను ఆకలింపు చేసుకుని పత్రికలలోనూ,కథాసంపుటి ముద్రణలోనూ తమ అభిప్రాయాలను వ్యాసాలుగా, సమీక్షలుగా ఇవ్వడం జరిగింది.

పరిశోధనకు గ్రహించిన గిరిజనకథల్లో ఎక్కువభాగం గిరిజన జాతులైన గోండులు, సవరలు, చెంచులు, కోయలు, లంబాడీలు, నక్కల, యానాది, ఎరుకల, కొండరెడ్డి, గొత్తి కోయలు, కొలాములు, అంధ్, భిల్లులు, పరధాన్లు, నాయక్ పోడు, జాతపులు, ఖోండులు, ముండాజాతి, మేరియాజాతి మొదలైన జాతులకు సంబంధించిన సంస్కృతీ సంప్రదాయాలను, ఆచార వ్యవహారాను, వారి కష్టనష్టాలను మొదలైన అంశాలను రచయితలు ఎక్కువగా కథా వస్తువులుగా తీసుకుని కథలు రాశారు. అయితే గిరిజన జాతిలో అడవుల్లోవున్న మారుమూల ప్రాంతాల్లోవున్న జాతులు, ఉపజాతులు గురించి కథా సాహిత్యం తక్కువగావుంది. దానికి కారణాలు అనేకం ఉండవచ్చుకానీ వారిని గురించిన సాహిత్యం, సాహిత్య పరిశోధనలు రావలసిన అవసరం ఉందనే చెప్పాలి. రాబోయే తరాలలోనైనా మరికొన్ని తెగలు, ఉపతెగలుపై పరిశోధనలు రావాలని ఆశిద్దాం.

గిరిజనుల భాషను పరిశీలించినట్లైతే గిరిజన కథల్లో ఎక్కువగా గిరిజన జీవితాలను దగ్గరగా చూసిన గిరిజనేతరులైన రచయితలు గిరిజనులతో మమేకమై వారి భాషను కూడా నేర్చుకుని కొన్ని కథల్లో గిరిజన పదాలు, వాక్యాలు, జాతీయాలు, సామెతలు మొదలైన భాషా విశేషాలను పొందుపరిచారు. దీనికి కారణం గిరిజన యాసభాష, మాండలిక పదజాలంలో రాయడం ఎంతో అవసరం. అలా కానిపక్షంలో కథకి వాస్తవికత, సజీవత్వం రాదు. గిరిజన జీవితం తెలుగు కథాసాహిత్యంలో జీవత్వం ఉట్టిపడేలాగా వారి వాస్తవ జీవితం కళ్ళకు కట్టినట్లుగా, వారి జీవితాలను ప్రతిఫలించే విధంగా తెలుగు సాహిత్యాన్ని మరింత పరిపుష్టి చేసింది అనడంలో సందేహం లేదనే చెప్పాలి.

తెలుగులో గిరిజన కథలు పరిశోధనకు తీసుకోవాలి అనుకోవడం చక్కని ఆలోచనే కానీ ఆచరణాత్మకంగా రూపాన్ని ఇవ్వడం చాలా కష్టం. నేను స్వయంగా గిరిజన జీవితాలలో జరుగుతున్న కష్టనష్టాలను చవిచూసినవాడినికావడంచేత ఈ పరిశోధన చేయుటకు ముందడుగు వేశాను. పరిశోధనకు అవసరమైన గిరిజన కథలను సేకరించడం అంత సులువుకాదని తెలుసుకున్నాను. అసలు గిరిజన కథలు తెలుగులో దొరకడం చాలా కష్టమైనపని. అయినా పరిశోధన నిమిత్తం రాష్ట్రం నలుమూలలావున్న గిరిజన కథలను క్షేత్రపర్యటన ద్వారా, గ్రంథాలయాల ద్వారా, గిరిజన రచయితలను స్వయంగా సంప్రదించి నా పరిశోధనకు కావలసిన కొన్ని కథలను అతికష్టం మీదసేకరించడం జరిగింది.

గిరిజన కథలంటే మౌఖిక కథలే అనుకున్నానుకానీ తెలుగు సాహిత్యంలో ఎంతోమంది కథారచయితలు గిరిజనులను వారి జీవితాలకు దగ్గరగా చూసి, వారితో మమేకమై, వారి సుఖసంతోషాలను, గిరిజనుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని అనేకులు గిరిజనేతర రచయితలు

రచనలు చేశారు. ఇప్పుడిప్పుడే వస్తున్న కొంతమంది గిరిజన రచయితలు తమ రచనల్లో వారి వాస్తవ జీవిత గాథలను కథలుగా చిత్రిస్తున్నారు. ఇది ఎంతోమంచి పరిణామంగా భావించవచ్చు. రాబోయే కాలాలలో గిరిజనులపై మరింతగా తెలుగు సాహిత్యంలో అనేక పరిశోధనలు రావాలని ఆశిద్దాం.

గిరిజనులు పేదరికం, నిరక్షరాస్యత వంటి విషవలయాల నుండి బయటపడాలనీ, చట్టాలపట్ల, హక్కులపట్ల వారిలో చైతన్యం కలిగించాలనీ, గిరిజనేతరుల మోసాలను, దోపిడీలను అరికట్టడానికి కఠిన చర్యలు చేపట్టాలనీ, మూఢాచారాలను పారదోలడానికి కృషి జరగాలనీ, అభివృద్ధి కోసం ఏర్పరచిన పథకాలపట్ల అవగాహన కల్పించాలనీ, పథకాల అమలులో లోపాలను సరిదిద్ధి, ప్రభుత్వం చిత్తశుద్ధితో గిరిజన సంక్షేమంకోసం కృషి చేయాలని తెలియజేస్తూ ఈ పరిశోధనను ముగించడం జరిగింది.

అంతేగాక ఈ పరిశోధనకు అవసరమైన పాదసూచికలను ఏ అధ్యాయానికి సంబంధించిన పాదసూచికలను ఆ అధ్యాయం చివర పొందుపరచడం జరిగింది.

అనుబంధం-1 : పరిశోధనకు గ్రహించిన కథల పట్టిక ఇవ్వడం జరిగింది.

అనుబంధం-2 : వివిధ విశ్వవిద్యాలయాలలో ఇప్పటి వరకు గిరిజనులపై వచ్చిన కొన్ని పరిశోధనలు వివరించడం జరిగింది.

--- నూనావత్ రాంబాబు

విషయసూచిక

కృతజ్ఞతలు	**i-ii**
ప్రవేశిక	**iii-vi**

అధ్యాయం – 1

గిరిజనులు - జీవన నేపథ్యం	**1-58**
1.1 గిరిజనుల పరిచయం	1
1.2. గిరిజనులు – నిర్వచనం	3
1.3. గిరిజనులు - పుట్టుపూర్వోత్తరాలు	5
1.4. గిరిజనుల చారిత్రక నేపథ్యం	6
1.5. భారతదేశంలో ముఖ్యమైన గిరిజన తెగలు	8
1.6. ఆంధ్రప్రదేశ్ లో గిరిజనులు	9
1.6.1. బంజారాలు(లంబాడీ,సుగాలి)	12
1.6.2. యానాదులు	14
1.6.3. ఎరుకల	15
1.6.4. కోయలు	16
1.6.5. కొండరెడ్లు	17
1.6.6. చెంచులు	18
1.6.7. గోండులు	19
1.6.8. సవరలు	20
1.6.9. ఖోండులు	21
1.6.10. నక్కల	25
1.6.11. బగత	28
1.6.12. నాయక్ పోడు లేదా నాయక్	29
1.6.13. జాతపులు (కోదులు, సామంత)	32
1.6.14. గదబ	34

1.6.15. గొత్తికోయలు 35
1.6.16. కొలాములు 38
1.6.17. కోటియా 40
1.6.18. అంధ్ 41
1.6.19. కమ్మర 41
1.6.20. కొండదొరలు 42
1.6.21. గౌడు 42
1.6.22. తోడా 42
1.6.23. భిల్లులు 43
1.6.24. వాల్మీకి 44
1.7. గిరిజనుల భాష 44
1.8. గృహ నిర్మాణం 45
1.9. ఆర్థిక వ్యవస్థాపన 45
1.10. గిరిజనుల సమస్యలు 46
1.11. గిరిజన స్త్రీ సమస్యలు 47
1.12. తెలుగు సాహిత్యం - గిరిజనులు 48
1.12.1. ప్రాచీన సాహిత్యం 48
1.12. 2. ఆధునిక సాహిత్యం 51
1.12.3. నవలలు 51
1.13. కథలు 54
1.13.1. గిరిజన కథా రచయితలు 54
1.14. కవిత్వం 55
1.15. ప్రసార సాధనాలు 55
1.16. గిరిజన జీవిత సమస్యలపై వెలువడిన కొన్ని ముఖ్య గ్రంథాలు 56
1.17. నిఘంటువులు 57
1.18. అధ్యయన శాఖలు 58
పాదసూచికలు **59-61**

అధ్యాయం - 2

గిరిజన కథలు– సంక్షిప్త సమాచారం **62-80**

అధ్యాయం - 3

గిరిజన కథలు– వస్తు వైవిధ్యం **81-211**

3.1. వస్తువు - నిర్వచనం 81

3.2. ఆచార సంప్రదాయాలు కథా వస్తువు 84

3.3 . ఆడపిల్ల– పుట్టుక కథా వస్తువు 87

3.4 . గిరిజన శ్రేయోభిలాషులు కథా వస్తువు 92

3.5. గిరిజనేతరుల మోసం కథా వస్తువు 97

3.6 . నక్సలైట్లు కథా వస్తువు 109

3.7. నాగరిక సమాజం దోపిడి కథా వస్తువు 123

3.8. నేరం– శిక్షలు కథా వస్తువు 131

3.9 . పడుపు వృత్తి కథా వస్తువు 132

3.10. పేదరికం కథా వస్తువు 136

3.11. ప్రకృతి వైపరీత్యాలు కథా వస్తువు 149

3.12. ప్రకృతి కథా వస్తువు 151

3.13. ప్రపంచీకరణ ప్రభావం కథా వస్తువు 156

3.14. ప్రభుత్వ పథకాలు కథా వస్తువు 158

3.15. ప్రాజెక్టుల నిర్మాణం కథా వస్తువు 174

3.16. భూమి సమస్య కథా వస్తువు 178

3.17. రాజకీయం కథా వస్తువు 196

3.18. రుణభారం కథా వస్తువు 197

3.19. సంస్కృతి– ఆచారాలు కథా వస్తువుగా స్త్రీ 205

పాదసూచికలు **212-214**

అధ్యాయం - 4

గిరిజన కథలు– శిల్ప వైవిధ్యం **215-253**

4.1. శిల్ప నిర్వచనం 215

4.2. కథాకథనం 216

4.2.1. ఉత్తమ పురుష కథాకథనం 216

4.2.2. ప్రథమ పురుష కథాకథనం 222

4.2.3. ఫ్లాష్ బ్యాక్ కథాకథనం 226

4.2.4. సందర్శన కథాకథనం 229

4.3. వర్ణనలు 230

4.3.1. సన్నివేశ వర్ణన 230

4.3.2. స్వరూప వర్ణన 232

4.3.3. ప్రకృతి వర్ణన 233

4.4. పాత్రచిత్రణ శిల్పం 240

4.5. కథా ప్రారంభం 242

4.6. కథా ముగింపు 249

పాదసూచికలు **254-260**

అధ్యాయం–5

గిరిజన కథలు– భాషా విశేషాలు **261-289**

5.1. పదజాలం 261

5.2. వాక్యాలు 262

5.3. ధ్వన్యనుకరణ పదాలు 264

5.4. అనుకరణ పదాలు 264

5.5. జంటపదాలు 265

5.6. తిట్లు 265

5.7. సంబోధన పదాలు 266

5.8. వ్యక్తినామాలు 266

5.9. స్థలనామాలు 268
5.10. జంతుజాలం 268
5.11. భూ సంబంధి పదజాలం 269
5.12. వృక్ష సంబంధి పదజాలం 269
5.13. గృహోపకరణాలు 270
5.14. సంఖ్యావాచకాలు 271
5.15. ధన సంబంధి వాచకాలు 271
5.16. కాల వాచకాలు 271
5.17. పరిమాణ వాచకాలు 271
5.18. జాతీయాలు 272
5.19. సామెతలు 277
5.20. నిత్యం వ్యవహారంలో వుండే కొన్ని గిరిజన పదాలు 280
6. ఉపసంహారం 290-292
7. అనుబంధం - 1 293-297
8. అనుబంధం – 2 298-210
9. ఉపయుక్త గ్రంథాలు 211-316

1. గిరిజనులు - జీవన నేపథ్యం

1.1. గిరిజనుల పరిచయం

గిరిజనులు పదంలో 'గిరి' అంటే కొండ అని భావం.కొండ ప్రాంతాల్లో నివసించే వారని అర్థం. "తరతరాల చరిత్రగతిలో కొన్ని జన సమూహాలు కొండ కోనల్లో నివాసముండక తప్పని పరిస్థితులు ఏర్పడినాయి.అలాంటి వారే ఈనాడు గిరిజనులుగా పిలువబడుతున్నారు. ఈ తెగలన్నీ రాజ్యాంగం లో అనుసూచితులుగా పొందపరచబడి ఉన్నాయి."[1]

గిరిజనులు అడవుల్లో పుట్టి, అడవుల్లో పెరిగి చిన్నచిన్న గుంపులుగా ఏర్పడి కొన్నిఅనువైన ప్రాంతాలలో కలిసికట్టుగా నివసిస్తూ, దాదాపు ఒకే తరహా ఆచారాలు- సాంప్రదాయాలు- చరిత్ర- సంస్కృతి - జీవనం- ఆర్థిక విధానం కలిగి ఉన్నారు. వీరినే ఆదివాసీలని, మన్నెంప్రజలు అని పిలుస్తున్నారు. ఉత్తర భారతీయ భాషల్లో గిరిజనులను ఆదివాసీలంటారు.'ఆది' అంటే మొదటనీ, ఆదివాసులు అంటే మొదట నుండీ భూమిపై వున్నవాళ్ళు అనే అర్థం ప్రయోగంలో వుంది. అటవీ ప్రాంతంలో గిరిజనులనే మాటకు బదులుగా 'నల్ల ప్రజ' అని ప్రయోగిస్తున్నారు.ఆంగ్లంలో గిరిజనులకు సమానార్థకంగా 'TRIBE' అని ప్రయోగిస్తున్నారు. ఈ పదం 'TRIBES' అనే లాటిన్ పదం నుండి ఏర్పడిందని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు."గోత్రము అంటే వంశము, పేరు, అడవి, కొండని శబ్దరాత్నాకరంలో అర్థాలు."[2] అనిబహుజనపల్లి సీతారామాచార్యులు వివరించారు. గిరిజనులకు పర్యాయంగా ఆటవికులు, నిషాదులు, అనాగరికులని వ్యవహరిస్తున్నారు.

'TRIBE' అనే పదానికి ఆక్స్ ఫర్డ్ డిషనరీలో వివరణ - (in some societies) "Group of families under recognized leader with bloodetc. tiesand usually having common culture and dialect"[3]

మానవులు ప్రకృతిలో దొరికే ఆహారాన్ని సేకరించి చిన్నచిన్న గుంపులుగా ఏర్పడతారు. ఈ గుంపు వ్యవస్థీకృతమైనప్పుడే ఒక కుదురుగా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన కొన్ని కుదురులు కలిసి ఒక తెగగా లేదా గణంగా ఏర్పడతాయి.

ఆదిమ తెగల జీవితాల గూర్చి కొంత వరకు అవగాహన చేసుకోవడానికి చారిత్రక సమాచారం దోహదం చేస్తుంది.కొండల్లో కోనల్లో ప్రాచీన సంప్రదాయాలను వీడకుండా అనాగరికంగా జీవిస్తున్న తెగలను గిరిజనులు అంటారు. మొట్టమొదటగా కొండలమీదనే నివాసాలు కల్గి, ఆటవిక సంపదను తమ జీవితానికి ఉపాధిగా గ్రహించిన వారినీ, కొండల్లోవుండే కొద్దిపాటి చదును ప్రదేశాన్ని గుర్తించి

అక్కడ ఎదిగిన చెట్లను కూల్చి పోడు వ్యవసాయం చేసుకొనే వారినీ కొన్ని తెగలుగా ప్రభుత్వం గుర్తించింది. వీరంతా గిరిజనులే.

గిరిజనులు కొత్తరాతియుగంలో (క్రీ.పూ.50,000-5,000)కూడా ఉన్నట్టు ఆధారాలున్నాయి. భారతదేశంలో సింధులోయ నాగరికత కాలానికి కొన్ని జాతులు నివసిస్తున్నాయి. వారిలో సంతాలులనే నీగ్రోజాతులు బీహారు గంగానదీ తీరమైదానంలో ఉన్నారు. వీరు వేటపైనే ఆధారపడి జీవించారు. ఈశాన్య ప్రాంతంలో నివసించే మంగోలులు కూడా కొండజాతివారే. వీరు వ్యవసాయం, వేటపై ఆధారపడి జీవించారు. అంతేగాక దక్కన్ పీఠభూమిలోని దట్టమైన అరణ్యాలలో కోయలు, గోండులు, బిస్తర్లులాంటి ఆస్ట్రలాయిడ్ జాతులు, దక్షిణ భారతదేశంలో చెంచులు, యానాదులు, గోండులు, సవరలు ఉన్నారు. వీరేగాక నిషాదులు, బిల్లులు, కిరాతులు కూడా ఉన్నట్లు చరిత్ర కారులు చెబుతున్నారు.

సింధునాగరికత (క్రీ.పూ.1750) కాలంలో కూడా అనేక జాతులువారు నివసించినట్టు ఆధారాలను బట్టి తెలుస్తుంది. మొదట ఒకే జాతి ఉండవచ్చు. సింధులోయ ప్రాంతంలో జరిగే దండ యాత్రలు కారణంగా వేరే జాతులు నివాసం ఏర్పాటుచేసుకుని ఉండవచ్చు. మహాభారత, రామాయణ గ్రంథాల్లో కూడా శూద్రులు, అభేరులు, ద్రవిడులు, పుళిందులు, శబరులు లేదా సవరల ప్రస్తావన ఉంది. పాండవులకు వ్యతిరేకంగా కౌరవ సోదరులు పక్షాన ముండా, నాగా తెగలు పోరాడాయి. అంతేగాక భీమునికి గిరిజన యువతికి జన్మించిన ఘటోత్కచుడు కూడా అనేక వీరోచిత కృత్యాలు చేశాడు.

చరిత్ర తొలిదశలో దేశీయ చక్రవర్తులు, విదేశాల నుంచి దాడులు చేసిన వారి చిన్నచిన్న గిరిజన తెగలను అణచి వేశారు. అజాత శత్రువు వైశాలి గిరిజన జాతి రాజ్యాన్ని (TRIBAL REPUBLIC) సర్వ నాశానం చేశారు. వాయవ్య భారతదేశంలోని గిరిజన తెగలను అలెగ్జాండర్ పూర్తిగా రూపుమాపాడు. అర్థశాస్త్రంలో 'అట్వికులు' అనే వారి నుండి రాజ్యానికి ప్రమాదం వచ్చినట్లుగా పేర్కొన బడింది.తమ సామ్రాజ్యం పరిధిలోని గిరిజన తెగలను కరుణతో చూస్తానని ప్రకటిస్తూనే అశోకుడు వాయవ్య భారత తెగలు తిరుగుబాటు చేస్తే వచ్చే పరిణామాలు గురించి వారిని హెచ్చరించాడు.

చెంచుల సౌకర్యం కోసం శ్రీకృష్ణదేవరాయలు ఒక చెరువు తవ్వించారు. ఛత్రపతి శివాజీ శ్రీశైలాన్ని దర్శించడానికి వచ్చినప్పుడు ఆయనకు మార్గాన్ని చూపించింది చెంచులే. వీరిలో కొంతమంది చెంచులు సైన్యంలో చేరారు. శివాజీతో వెళ్లిన ప్రముఖులు పెద్దదొర, చిన్నదొర. బంజారాల ఆరాధ్యదైవంగా పేరొందిన హాథీరాంబాబా వేంకటేశ్వర స్వామిని పూజించి తరించారు. ఈయన తిరుపతి వెంకన్నతో పాచికలు ఆడి, బాలాజీ దర్శనం చేసుకుంటాడు. వేంకటేశ్వరస్వామి పద్మావతిని పెళ్ళి చేసుకోవడానికి స్వయంగా ఎరుకత వేషం వేశారు.

కాలక్రమేన బ్రిటీషు పాలన కాలంనాటికి భూమిని కలిగిన గిరిజనులు స్వతంత్ర భారతదేశంలో నిరాశ్రయులైనట్లు ఆధారాలు ఎన్నో లభిస్తున్నాయి. గిరిజనులు భారత స్వాతంత్య్ర సంగ్రామంలో ప్రాణాలు కోల్పోయినవారు ఎందరో ఉన్నారు. వారిలో కొందరు - జోర్నాల సమీపంలో 1935లో చెంచు వీరుడు బన్నయ్యను పట్టుకొని ఉరి తీశారు. 1925లో పాడేరుకి చెందిన కోంధ్ తెగ గిరిజనుడు మర్రె కామయ్య బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదిరించాడు. ఈ సంఘటనలో ఈయన ఆస్తిని జప్తు చేశారు. నిజాం ప్రభుత్వపు అటవీ, రెవెన్యూ శాఖల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా గిరిజన ప్రముఖ నాయకుడు కొమరం భీం నాయకత్వంలో గోండులు తిరుగుబాటు చేశారు. బాబీఝరీ పోరాటం లేదా జోడేఘాట్ పోరాటంగా ఇది చరిత్ర ప్రసిద్ధికెక్కింది.

1.2. గిరిజనులు– నిర్వచనం

తెగల గూర్చి అధ్యయనం చేసే శాస్త్రవేత్తలు, సామాజిక శాస్త్రజ్ఞులు, కార్యకర్తలు మొదలైన వారికి తెగ నిర్వచనం మీద ఏకాభిప్రాయం లేదు. జనాభా లెక్కల సేకరణలో స్వాతంత్ర్యానికి పూర్వం 'ఆదిమ జాతులు', 'అణగారిన జాతులు' అని పిలిచారు. స్వాతంత్ర్యానంతరం కూడా ఈ మాటలు వాడుకలో ఉన్నాయి. ప్రభుత్వ పరిభాషలో షెడ్యూల్డు తెగలుగా వ్యవహరిస్తున్నారు.

భారత రాజ్యాంగంలో షెడ్యూల్డు తెగలు (Scheduled Tribes) అన్న పదం మొదటిసారిగా కనిపిస్తుంది. రాజ్యాంగంలో ఆర్టికల్ 366 (25) షెడ్యూల్డు తెగలను ఈ విధంగా తెలియజేస్తుంది. ఒకే విధమైన తెగలు లేదా గిరిజన సముదాయాలు లేదా సముదాయాలలోని భాగాలు లేదా సమూహాలు లేదా గిరిజన సముదాయాలన్నింటిని రాజ్యాంగంలో 342వ ఆర్టికల్ కింద చేర్చడం జరిగింది. కొంత కాలానికి గిరిజన తెగ నిర్వచనం, భావం స్థిరపడ్డాయి అనే విషయాన్ని నదీంహస్ నైన్ భారతీయ గిరిజనులు గ్రంథంలో ఇలా పేర్కొన్నారు. "ఒకే విధమైన తెగలు లేదా గిరిజన సముదాయాలు. . . ."[4]

అంతేగాక రాజ్యాంగం ఎన్.టి నిర్ధారణకు ఎటువంటి ప్రామాణికాలను స్పష్టం చేయలేదు. "రాజ్యాంగ అధికరణ 240 కింద ఏర్పాటైన వెనుకబడిన తరగతుల తొలి కమీషన్ సిఫార్సుల ప్రకారం కొండ ప్రాంతాల్లో మైదాన ప్రాంతాల్లో నివసిస్తూ ప్రధాన జనజీవన స్రవంతిలో కలువకుండా నివసించే వారిని ఎస్ .టిలుగా పరిగణించవలసి ఉంటుంది"[5] అనీ, వారు ఏ మతానికైనా చెందవచ్చనీ పల్లా తినాథ్ రావు ఆదివాసీల నిరాశ్రయత గ్రంథంలో పేర్కొన్నారు.

తెగ ఆటవిక, ఆదిమ ప్రజల సమూహం. వారు తమకు ఆదిమ పురుషుడు ఒక్కడే అని భావిస్తారు. ఒక నాయకుని అధికారాన్ని వారు అంగీకరిస్తారు.తెగ ప్రాంతీయ, అనుబంధం ఉన్న సామాజిక బృందం. అంతర్వివాహం వారిలో సామాన్య లక్షణం. పని విభజన కన్పించదు. తెగల

నాయకులే వారిని పరిపాలిస్తారు. ఈ అధికారులు వంశ పారంపర్యంగా అధికారానికి వచ్చి ఉండవచ్చు. ఇతర మార్గాలలో కూడా వచ్చి ఉండవచ్చు. ఒకే భాష లేదా మాండలికం మాట్లాడతారు. ఇతర తెగలు లేదా కులాలకు కొంత దూరంగా ఉంటారు. అయితే కులవ్యవస్థలో వున్న హెచ్చు తగ్గులను తెగల వారు పాటించరు. గిరిజన సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను పాటిస్తారు. బయటి నుంచి వచ్చిన వారిని తొందరగా స్వీకరించరు. తమ జాతి, తమ ప్రజలు, తమ ప్రాంతం అన్న భావన వీరిలో అధికంగా ఉంటుంది.

సాధారణంగా గిరిజన సమాజాలు చిన్నవిగా ఉంటాయి. వారి అవసరాలు, ఆలోచనలు పరిమితంగా ఉంటాయి. వారి సామాజిక, న్యాయ, రాజకీయ సంబంధాలు చాలా పరిమితమైనవి. వారికి నైతిక ప్రవర్తన, మతం ఉన్నాయి. ఆ కోణం నుంచి వారు ప్రపంచాన్ని అవగాహన చేసుకుంటారు. గమనించాల్సిన అంశం ఏంటంటే గిరిజన భాషలకు లిపి ఉండదు. అందువల్ల వారు నోటి మాట ద్వారా అందించే సమాచారం పరిమితంగా ఉంటుంది.

తెలుగు అకాడమీ ప్రచురించిన భారతీయ గిరిజన సముదాయం ప్రసిద్ధ గ్రంథంలో ఈ విధంగా ప్రస్తావించడం జరిగింది. "కొన్ని కుటుంబాలు, లేదా కొన్ని కుటుంబ సముదాయాల మధ్య సమైక్యత వుండి, ఒకే పేరుతో వ్యవహరింపబడుతూ వారందరూ ఒకే నిర్ణీత ప్రదేశంలో నివసిస్తూ, ఒకే భాష మాట్లాడుతూ, ఒకే రకమైన వైవాహిక నియమాల్ని పాటిస్తూ, ఒకే రకమైన ఆహార విధానాన్ని అవలంబిస్తూ పరస్పర సహకార భావం కలిగి ఉండి, వారి మధ్య పరస్పర అనుబంధముండే సమూహాన్ని తెగ అనవచ్చు. ఒక తెగ సామాన్యంగా వారితోనే వైవాహిక సంబంధాల్ని ఏర్పరచు కొంటారు"[6] అని ఎమ్. సూర్య నారాయణ అభిప్రాయం.

విజ్ఞాన సర్వస్వాలు (ఎన్ సైక్లోపీడియా) అందించిన పండితులు 'తెగ'అనే పదాన్ని కింది అర్థంలో వాడారు.

"A group of families who have a Feeling of Community through occupying a common territory and Following similar customs. Tribe is has been applied to any people having common territory and customs who are not part of a state society. Tribe and Tribal are convenient terms for indicating that a people still follows customs rather then state law."[7]

"Tribe in culture anthropology is theoretical type of human society organization based on small groups defined by traditions of common descent and having temporary or permanent political integration above the Family level and shared language, culture and ideology, members typically share a tribal name and contiguous territory, they work together in such joint endeavowrs trade, agriculture, house construction, waffare , and ceremonial activities."[8]

గిరిజన తెగలపై వచ్చిన నిర్వచనాలను పరిశీలిస్తే అభిప్రాయాలలో వైవిధ్యం ఎలా ఉందో మనకు అర్థమవుతుంది. కాని ప్రస్తుత కాలంలో పైన చెప్పిన నిర్వచనాలు నేటి గిరిజన తెగలకు సరిపోవు అని చెప్పాలి. ఎందుకంటే ఆధునిక గిరిజన మానవుడు అడవులలో నుండి బయటకి వచ్చి, అక్షరజ్ఞానం నేర్చుకుని మైదానప్రాంత ప్రజలతో కలిసిపోతున్నాడు.అయితే గిరిజనులు ఒకే ప్రాంతంలో నివసించడం లేదు. తెగ ఒక గుర్తింపునిస్తుంది. తెగ వాళ్ళ భాషకు, వాళ్ళ వేషధారణకు, వాళ్ళ ఐక్యతకు, సంస్కృతికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తుంది. ఇవన్నీ కలిసి వాళ్ళ మొత్తం జీవితాన్ని అర్థం చేసుకోవ డానికి ఉపయోగ పడతాయి. ప్రధానంగా కొన్ని కుటుంబాలు ఒకటిగా కలిసి ఒకే పేరుతో వ్యవహరింప బడుతూ, ఒకే వృత్తిన్ని చేపడుతూ, ఒకే భాషను మాట్లాడుతూ అంతర్వివాహ సంబంధాలు కలిగి ఉంటూ, ఒక నిర్ణీత ప్రాంతంలో నివసిస్తున్న వారిని తెగగా, తెగలుగా గుర్తించవచ్చు.

1.3. గిరిజనులు - పుట్టుపూర్వోత్తరాలు

భారతీయ గిరిజనులు అన్న ప్రసిద్ధ గ్రంథంలో గిరిజనుల గురించి నదీం హస్ నైన్ ఈ కింది విధంగా ప్రస్తావించారు. "ఆదిమ తెగల పుట్టు పూర్వోత్తరాలు, వాటి అనంతర చరిత్ర గురించి మనకు స్పష్టమైన పరిజ్ఞానం లేకపోయినప్పటికీ, అవసరమైనంతగా పురాతత్త్వ సాక్ష్యాధారాలు, ప్రాచీన శిలాయుగ సాక్ష్యాధారాలు కూడా లభ్యంకానప్పటికీ, చారిత్రక యుగానికి సంబంధించిన ఈ తెగల జీవితాల్లోని ఒడిదుడుకులను క్రోడీకరించవచ్చు."[9] ఆదిమ తెగల జీవితాల గురించి కొంత వరకు అవగాహన చేసుకోవడానికి చారిత్రక సమాచారం దోహద పడుతుంది. దీని ద్వారా కేవలం ఊహాగానాల మీద ఆధారపడకుండా, విశ్వాసనీయమైన సాక్ష్యాధారాలతో ఆదిమ జాతుల చరిత్రను కొంతవరకు పునర్నిర్మాణం చేయడం సాధ్యమవుతుంది. గిరిజనులు ప్రాచీన కాలంలో ఏకాంత జీవితం గడపడంలేదన్న విషయం పురాణ గాథలు, ఇతిహాస గాథలు పరిశీలిస్తే అవగతమవుతుంది. అలాగే గిరిజనుల జానపద కళారూపాలను పరిశీలిస్తే రాముడు, సీత, లక్ష్మణుడు, రావణుడు, భీముడు వంటి పురాణ పురుషుల ప్రభావం వారిపై ఎంతవుందో అవగాహన చేసుకోవచ్చు.

బ్రిటీషు పాలకులు భారత దేశాన్ని వదిలి వెళ్ళడం, భారత దేశానికి స్వాతంత్ర్యం రావడం వల్ల గిరిజనుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ప్రగతి సాధన కృషిలో వారిని భాగస్వాములు చేయడానికి రాజ్యాంగం పలు ఏర్పాట్లు చేసింది. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ (కమిటి) హరిజన, గిరిజన అభివృద్ధిని ప్రధానంగా ఎంచుకున్నారు. అయితే ఆ లక్ష్యాన్ని , కలలను మనం చేరుకోగలమా అనే విషయాన్ని వివిధ దృక్కోణాలనుంచి పరిశీలించి ఈ లక్ష్యాలు ఎంత వరకు సాధ్యమయ్యాయో కాలమే నిర్ణయించాలి.

1.4. గిరిజనుల చారిత్రక నేపథ్యం

మన దేశం విభిన్న మతాల, జాతుల, కులాల సంస్కృతుల సమాహారం . ఇందులో భాగమైన మన రాష్ట్రంలో కూడా ఈ వైవిధ్యం లేకపోలేదు. కాబట్టి విభిన్న మతాలు, భిన్న జాతులు, అనేక కులాలు, శ్రేణులు, సామాజిక నేపథ్యాలు, సాహిత్యం, సాంస్కృతిక విషయాలు అధ్యయనం చేయకపోతే భారతీయ సమాజాన్ని , అందులో భాగమైన తెలుగు సమాజాన్ని అర్థం చేసుకోవడం కష్టం అవుతుంది. నాగరిక ప్రపంచానికి దూరంగా కొండల్లో, కోనల్లో, అడవుల్లో జీవిస్తున్న ఆటవిక తెగలు ఎన్నో ఉన్నాయి. ఆ తెగలే గిరిజన తెగలుగా పేర్కొనబడతున్నాయి.

మహ్మదీయుల దండయాత్రకు పూర్వం గిరిజనులు స్వతంత్రంగా , గణతంత్ర వ్యవస్థను పోలి ఉండేవారు. స్వంత రాజ్యాలు కలిగి ఉండేవారు. ఇందులో గోండురాజ్యం, కోయరాజ్యం, కొండరెడ్ల రాజ్యం ముఖ్యంగా చెప్పుకోదగ్గవి. ఇవి ఆదిమ కమ్యూనిస్టు దశను, పితృస్వామిక దశను పోలి వున్నాయి. వర్గాలు, వర్గ దోపిడీ లేదు. వ్యవసాయం, వేట అంతా సమిష్టిగా జీవించేవారు. ఈ విధంగా గిరిజన రాజ్యాలు ఆంగ్లేయుల కాలం వరకు వుంటూ వచ్చాయి. కాకతీయులు, మహ్మదీయులు, ఆంగ్లేయులు, సామంత రాజులు చేసిన అనేక దండయాత్రలను గిరిజన రాజ్యాలు వీరోచితంగా పోరాడినా, బలాధిక్యతగల వారి దాడులకు ఓడిపోకతప్పలేదు. దీనితో పూర్తిగా అడవులు, కొండలు, మారుమూల ప్రాంతాలలోను ఆటవిక మానవులుగా ఉండవలసి వచ్చింది. "బ్రిటీషు వారు మహారాష్ట్ర, నేటి చత్తీష్ గడ్, ఒరిస్సా రాష్ట్రాలలో ఆదిమ జాతులలో కొందరిని సామంతులుగా చేసుకొని ప్రత్యేక రాజ్యాలు ఏర్పర్చారు. అవిరే, చాందా, బస్తర్ మొదలైన సంస్థానాలు ఆ రకంగా ఏర్పడినవే".[10] అని కెచ్చెల రంగారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రా తెలంగాణా ప్రాంతంలో బ్రిటీషు వారుగానీ, నిజాం నవాబులుగానీ, అలాంటి సామంతులు, సంస్థానాలు ఏర్పాటు చేయలేదు. కాకతీయుల కాలంలో అలాంటి రాచరికపు రూపాలు, సామంతులు, సంస్థానాలున్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఆ తరువాత వీరిని అణచి వేసినట్లుగా కూడా చెబుతున్నారు.

ఈనాడు 'దేవతలు'గా తెలంగాణలో పూజిస్తున్న మేడారం సమ్మక్క, సారక్కలు అలాంటి సామంత తెగలకు చెందినవారే. చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించి కాకతీయులు చేసిన విద్రోహ సైనిక దాడులను వారు వీరోచితంగా ఎదుర్కొన్నారు. ఆ యుద్ధాలలోనే తమ ప్రాణాలను బలిదానం చేసిన వీరవనితలు వారు. 13వ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్యాన్ని చివర రాజు ప్రతాపరుద్రుడు వరంగల్ రాజధానిగా పాలించేవాడు. గోదావరి పరీవాహక ప్రాంతంలో దట్టమైన అడవిలో మేడారం గ్రామంలో కోయలు నివసిస్తుండేవారు.

కాకతీయులకు సామంత రాజుగా కరీంనగర్ రాజ్యాన్ని పాలించే కోయ చక్రవర్తి మేడరాజు, మేడారం పరగణాను పరిపాలిస్తుండిన కోయరాజు తన మేనల్లుడు పగిడిద్ధరాజుతో సమ్మక్కకు వివాహమైంది. సమ్మక్క మేడరాజు కుమార్తె. వారికి సారలమ్మ, నాగులమ్మ, జంపన్నలు జన్మించారు. మేడరాజు మరణానంతరం మేడారం రాజ్యం పగిడిద్ధరాజు ఏలుబడిలోకి వచ్చింది. అప్పట్లో వరుసగా నాలుగేళ్ళు అనావృష్టి ఏర్పడింది. దీనితో కాకతీయ ప్రభువులకు స్పష్టం చేసి మేడారాన్ని స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నారు. దీనితో ఆగ్రహించిన ప్రతాపరుద్రుడు గిరిజన చక్రవర్తిని అణచివేయడానికి సైన్యాన్ని పంపాడు. సమ్మక్క, పగిడిద్ధరాజులు మేడారం సమీపంలోని సంపెంగ వాగు దాటకముందే కాకతీయ సైన్యాలను తరిమి కొట్టాలని తమ కుమారుడు జంపన్నను, అల్లుడు గోవిందరాజులను కోరారు. పగిడిద్ధరాజు, కూతురు నాగులమ్మ, సారలమ్మ, అల్లుడు గోవిందరాజు ఆనాటి యుద్ధంలో వీరమరణం పొందారు. వాగు దాటకుండా కాకతీయులతో తీవ్రంగా పోరాడిన జంపన్న చివరకు సంపెంగ వాగులో పడి మరణించాడు. యుద్ధంలో ఒంటరిగా మిగిలి వీరవిహారం చేస్తున్న సమ్మక్కను చూసి ఇక ఓటమి తప్పదని భావించిన కాకతీయ సైనికుడొకడు వెనుక నుంచి దొంగచాటుగా వచ్చి వీపుపై బల్లెంతో బలంగా పొడిచాడు. దాంతో యుద్ధభూమి నుంచి వైదొలగి మేడారానికి ఈశాన్యం దిక్కున గల చిలుకల గుట్టవైపు వెళుతూ సమ్మక్క చనిపోయిందిఅని చారిత్రక కథాంశంగా ఇప్పటికీ ఆ ప్రాంతంలో చెప్పుకుంటారు.

ఆ విధంగా గిరిజనుల హక్కులకోసం వీరమరణం పొందిన సమ్మక్క, సారక్కల స్మారకార్థం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వరంగల్ కు వంద కి.మీ. దూరంలో గల మేడారంలో జాతర జరుగుతున్నది. ఇందులో మన రాష్ట్రం ప్రజలేగాక, మహారాష్ట్ర, చత్తీష్ గడ్, ఒరిస్సా రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా గిరిజనులు లక్షలాది మంది పాల్గొంటారు. "ఈ జాతరను రాష్ట్ర ప్రభుత్వం 1996లో స్టేట్ ఫెస్టివల్ గా ప్రకటించింది."[11] అని కెచ్చెల రంగారెడ్డి పేర్కొన్నారు. అలాగే సమ్మక్క పినపాక మండలం చిరుమళ్ళ గ్రామానికి చెందిన చందా వారి ఆడపడుచు కావడంతో అక్కడ కూడా జాతర జరుగుతున్నది.

అలాగే నిజాం ప్రభుత్వ కాలంలో పాఖాల అడవుల్లో భూపతి దొరలు అనే సామంత ప్రభువులు ఉండేవారు. వారు ఇప్పటికీ ప్రజల హృదయాలలోనే వున్నారు. వీరు నిజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన వీరులు. ఆ తరువాత కూడా నిజాంకు, బ్రిటీషు వారికి వ్యతిరేకంగా అనేక గిరిజన తిరుగుబాట్లు జరిగాయి. "1802-03లో వచ్చిన రాంభూపతి రంప తిరుగుబాటు, 1889లో వచ్చిన లాగరాయి చంద్రయ్య (దారబందాల చంద్రయ్య), పుత్రావద చంద్రయ్య , భూపతిపాలెం తమ్మందొర, బోదులూరు పల్లాల అమ్ముల్ రెడ్డి మొదలగు వారి నాయకత్వంలో 5 వేల చ.కి.విస్తీర్ణంలో చరిత్ర ప్రసిద్ధి చెందిన

తిరుగుబాట్లు జరిగాయి. 1940లో ఆదిలాబాద్ లో గోండులు కొమరం భీం నాయకత్వంలో తిరుగుబాటు చేశారు. 1922-24లో అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో జరిగిన మన్యం తిరుగుబాటు ఇటీవలి సంవత్సరాలలో ప్రసిద్ధమైంది."[12] అని కెచ్చెల రంగారెడ్డి పేర్కొన్నారు. ఇవన్నీ గిరిజన జాతి హక్కులకోసం, భూమి కోసం, అడవికోసం, స్వాతంత్ర్యం కోసం జరిపిన పోరాటాలు.

గిరిజనుల స్వాతంత్ర్యం ,హక్కులను అణచివేసిన నిజాంపాలకులు, ఆంగ్లేయులు, గిరిజనోద్ధరణ పేరిట కొన్ని ప్రత్యేక శాసనాలు, రక్షణలు కల్పించినట్లు కనపడినా, చిత్తశుద్ధి లేకపోవడంతో ఆచరణలో అన్ని రకాల దోపిడీపీడనకు గురిచేయ బడుతూ వున్నారు. పేదరికం అనుభవిస్తున్నారు. విద్యా-వైద్య సదుపాయాలకు కూడా వారు దూరంగానే వున్నారు. అందుకే గిరిజనులు అభివృద్ధి చెందటం లేదు. రాజ్యాంగ రక్షణలు, అభివృద్ధి పథకాలు, అందుకు కేటాయించిన కోట్లాది రూపాయలు గిరిజనులను దోచుకునేవారి చేతుల్లోకి పోతున్నాయి. ప్రభుత్వం తప్పుడు విధానాల వల్ల నాడు – నేడు గిరిజనుడి భూమి పరాయీకరణ జరిగిపోతూనే ఉన్నది. సొంత భూములలో వ్యవసాయ కూలీలుగా, పాలేర్లుగా జీవించవలసి వస్తున్నది. మరింతగా వారిని అడవుల పాలయ్యేటట్లు చేశారు. ఆ విధంగా గిరిజనులు జావా, అంబలి, గట్క, కాయ, గడ్డలు వంటివి తిని జీవనం గడుపుతున్నా , అప్పులేని గిరిజన కుటుంబం కనపడదు. తీవ్రమైన వడ్డీ, నాగరికుల దోపిడి క్రింద నలిగిపోని గిరిజన కుటుంబం కనపడదు. గిరిజనుల అభివృద్ధిని గురించి కేంద్ర–రాష్ట్ర పాలకులు ఎంత గొప్పలు చెపుకున్నా, వారి పేదరికం, దారిద్ర్యం పెరుగుతూనే ఉన్నది. అందుకు ఆదివాసీ ప్రాంత గిరిజనుల జీవనంలో ఎటువంటి మార్పు లేదనే చెప్పాలి.

1.5. భారతదేశంలో ముఖ్యమైన గిరిజన తెగలు

రాష్ట్రం పేరు	ముఖ్యమైన గిరిజన తెగలు
"అండమాన్ మరియు నికోబార్ దీవులు	ఓంజెస్, జార్వా, నికోబారీస్,సెంటినెలిస్, షోంపెన్స్ గ్రేట్ అండమానిస్
అరుణాచల్ ప్రదేశ్	ఖంప్లి, డాఫ్లా, సింగ్ ఫో
అస్సాం	కబారి, దిమాసా, బోరో, మికిర్, రఖా, లాలుంగ్, హజోంగ్
ఆంధ్రప్రదేశ్	ఎరుకల, కొండరెడ్డి, గోండ్, ధురువా, బిర్ హోర్,ముండారి, సంతాల్
కర్ణాటక	కుమ్మర, కురుబ, కోయమయక, కోలిస్, గోండు, చెంచులు, తోడాభిల్
గుజరాత్	గోండ్, ధోడియా, భిల్, బోర్డియా, సిద్ధి

ఛత్తీస్ ఘడ్	అబుజ్ చమరియా, ఒరౌన్, కుమార, కన్వర్, కౌర్, చెర్వా, మురియా, రతియా, హల్బా
జమ్మూ కాశ్మీర్	గద్ది, గర్రా, గుజ్జార్, చడంగ్పా
ఢయ్యూడామన్	థోడి, మిక్కాడ, వర్లి
తమిళనాడు	ఇరుల, కుమ్మర, కొండకాపు, కోట, పల్లెయాస్ తోడా,
త్రిపుర	కుకి, ఖాసీ, గారో,చక్మా, లియాంగ్, లుసాయ్, సంతాల్
దాద్రా నగర్ హవేలి	థోడి, మిక్కాడ, వర్లి
నాగాలాండ్	కుకి, గారో, నాగా, మికిర్
పశ్చిమ బెంగాల్	అసుర, కోర్వా, బిర్ హోర్, లెప్చాముండా, సంతాల్, హోర్
మధ్యప్రదేశ్	కోర్క్, కోల్, గోండు, పర్ధాన్, బైగా, భరియా, భిల్
మహారాష్ట్ర	ఒరౌన్, ఖరియా, గోండు, చోధరా, ధోడియా, నాయక్, పర్ధి, భిల్, భుంజియా, రత్వా
మిజోరామ్	ఖాసీ, గారో, జయంతియా, మికింలుషాయ్
మేఘాలయ	ఖాసీ, గారో, జయంతియా
రాజస్థాన్	గరస్టా, దామోర్, భిల్, మీనా, సలారియా
సిక్కిం	భుటియా, లెప్చా
హిమాచల్ ప్రదేశ్	గద్ది, గుజ్జార్, లాహౌలా, స్వాంగ్లా".[13]

1.6. ఆంధ్రప్రదేశ్ లో గిరిజనులు

గిరిజనులు ఆంధ్రదేశంలో సుమారు 33 తెగలున్నట్లు తెలుస్తుంది. ఈమధ్య కాలంలో రెండు (నక్కల కుర్వికారన్, ధులియా పైకోపుటియా) తెగలను చేర్చడమైంది. భారతదేశంలో 570 తెగలు అన్నట్లు అంచనా. భారతదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలోను గిరిజనులు నివాసముంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సముదాయాలకు ఎక్కువగా తూర్పు కనుమలు, నల్లమల్ల కొండలు, కొండ లోయలు నివాసస్థానాలుగా ఉన్నాయి. కొంత మంది మైదాన ప్రాంతాల్లో నివాసం ఏర్పరచుకున్నారు. అలాంటి వారిలో బంజారా (లంబాడీ,సుగాలి), యానాదులు, ఎరుకల, నక్కల వాళ్ళు మైదాన ప్రాంతాల్లో నివాసమేర్పరచుకొని జీవిస్తున్నారు. చెంచులు, గొత్తికోయలు, కొండరెడ్లు మొదలైన గిరిజన తెగలు వేట, పోడు వ్యవసాయం చేసుకుంటూ అభివృద్ధికి దూరంగా వెనకబడి జీవిస్తున్నారు. ఆంధ్రదేశంలో నివాసం ఉంటున్న గిరిజన తెగల పేర్లు, జనాభా, భాష గురించి వివరంగా కింద పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు.

క్ర.సం.	గిరిజన తెగ	నివసించే ప్రదేశాలు	మాట్లడే భాష
1.	“ఆంధ్	ఆదిలాబాద్ జిల్లాలోని కొండ ప్రాంతాలు	మరాఠీ, తెలుగు
2.	కొండరెడ్డి	పశ్చిమగోదావరి, ఖమ్మం, తూర్పు గోదావరి జిల్లాలు	తెలుగు
3.	ఎరుకల	ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్నారు.	తెలుగు, ఎరుకల
4.	కొండదొర	శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు	కొండ, కుబి. తెలుగు
5.	కోలాము	ఆదిలాబాద్ జిల్లా	కోలామి, తెలుగు
6.	కొండ కమ్మర	శ్రీకాకుళం, విశాఖ,తూర్పు గోదావరి	తెలుగు
7.	కోండు	విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు	కువి, తెలుగు
8.	కోయ	పశ్చిమ, తూర్పు గోదావరి, ఖమ్మం, వరంగల్ జిల్లాలు	కోయ,తెలుగు
9.	గదబ	విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు	తెలుగు, గదబ
10.	కొటియా	విశాఖపటట్టణం, శ్రీకాకుళంజిల్లాలు	ఒరియా, తెలుగు
11.	గోండు	ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలు	గోండి, తెలుగు
12.	చెంచు	కర్నూలు, మహబూబ్ నగర్, ప్రకాశం, గుంటూరు జిల్లాలు	తెలుగు
13.	భిల్లులు	ఆదిలాబాద్,మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లాలు	తెలుగు
14.	ములియా లేదా కులియా	విశాఖపట్టణం జిల్లా	ఒరియా, తెలుగు
15.	మన్నె దొరలు	విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు	తెలుగు
16.	పొరజలు	విశాఖ, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలు	ఏర్జా,తెలుగు, ఒరియా
17.	యానాదులు	ఆంధ్రప్రదేశ్ అంతటా వున్నారు.	తెలుగు
18.	తోటీలు	ఆదిలాబాద్ జిల్లా	తెలుగు, మరాఠీ

19.	మాలీలు	విశాఖపట్టణం జిల్లా	ఒరియా, తెలుగు
20.	ప్రధానులు, పర్థన్ లు	ఆదిలాబాద్ జిల్లా	గోండి, మరాఠీ, తెలుగు
21.	సవరలు	శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు	ఒరియా ,తెలుగు సవర,
22.	బంజారా (లంబాడీ,సుగాలి)	శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలు తప్ప తక్కిన ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్నారు.	లమాని లేదా లంబాడీ, తెలుగు
23.	రోన	విశాఖపట్టణం, విజయనగరం	తెలుగు, ఒరియా
24.	బగతలు	విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు	తెలుగు
25.	కోదులు, జాతవు సామంత	శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం	కువి, తెలుగు
26.	బెంథో	ఒరియా ,శ్రీకాకుళం, విశాఖపట్టణం	ఒరియా, తెలుగు
27.	కట్టునాయక్	ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు	తెలుగు, ఒరియా
28.	కొండకాపు	శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ,ఉభయ గోదావరి జిల్లాలు	తెలుగు
29.	రెడ్డిదొర	విశాఖపట్టణం జిల్లా	తెలుగు
30.	వాల్మీకులు	తూర్పు గోదావరి, శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలు	తెలుగు
31.	గౌడు	విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు	తెలుగు
32.	మూకదొరలు / నూక దొరలు	విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు	తెలుగు
33.	నాయకపోడు లేదా నాయక్	ఉభయ గోదావరి, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలు	తెలుగు
34.	నక్కల కుర్వికారన్	నెల్లూరు, కడప జిల్లాలు	తెలుగు, నక్కల
35.	ధులియపై/ కోపుటియా	విశాఖపట్టణం, విజయనగరం	తెలుగు”[14]

ఆంధ్రప్రదేశ్ లో గిరిజన ప్రాంతాలలో నివసించే ముఖ్యమైన గిరిజన సముదాయాలను బట్టి కొన్ని విభాగాలుగా విభజించడమైంది.

1. "గోండులు, కోలాములు, మరికొన్ని జాతులు నివసించే ఆదిలాబాద్ ప్రాంతం.
2. కోయలు, కొండరెడ్లు నివసించే కరీంనగర్, వరంగల్, ఖమ్మం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రాంతాలు.
3. కోండులు, సవరలు, గదబలు, బగతలు, కొండకాపులు నివసించే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలోని ప్రాంతాలు.
4. చెంచులు నివసించే మహబూబ్ నగర్, కర్నూలు, నల్గొండ, ప్రకాశం జిల్లాలోని ప్రాంతాలు.

ఈ నాలుగు విభాగాలలోనే కాకుండా అనుసూచిత జాతులైన యానాదులు, ఎరుకలు, నక్కల బంజారాలు (లంబాడీ,సుగాలి) వివిధ జిల్లాలలో మైదాన ప్రాంతాలలో నివసిస్తున్నారు."[15]

ప్రపంచంలో ఆఫ్రికా తరువాత గిరిజనులకు కేంద్రం భారతదేశమే. భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంలోని ఖమ్మం, ఆదిలాబాద్, విశాఖ, వరంగల్, నల్గొండ, విజయనగరం, గోదావరి జిల్లాలలో ఎక్కువ సంఖ్యలో జీవిస్తున్నారు. రాష్ట్రంలో గిరిజనుల జీవన స్థితిగతులు ఆవేదన కలిగిస్తున్నాయి. గిరిజన తెగలలో కొన్ని ఉపతెగలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలోని గిరిజనులు ఏ ఉపతెగకి చెందిన వారు అవుతారో గుర్తించాల్సి వుందని చరిత్రకారులంటున్నారు. మన రాష్ట్రంలో కొన్ని ప్రముఖ గిరిజన తెగలను గురించి స్థూలంగా వివరించడం జరిగింది.

1.6.1. బంజారాలు (లంబాడీ,సుగాలీ)

బంజారాలు దేశంలోని సంచార జాతుల్లో ముఖ్యమైనవారు. రాష్ట్రంలో వీరు చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. వీరు దాదాపు రాష్ట్రమంతటా ఉన్నారు. వీరిని వివిధ ప్రాంతాలలో ' బంజారాలు, లంబాడీలు, సుగాలీలు' అనే పేర్లతో పిలుస్తారు. "వీరిని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, బీహార్ లలో 'షెడ్యూల్డు తెగలుగా' గుర్తించారు. కర్నాటక, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఢిల్లీలో 'షెడ్యూల్డు తెగలుగా' గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ లో వీరు 1981లో 11,58,342 మంది ఉన్నారు. వీరు తమ సొంత భాషనే మాట్లాడతారు.ఇది ఇండో– ఆర్యన్ భాషా కుటుంబానికి చెందినదని ' నదీం హస్ నైన్"[16]పేర్కొన్నారు. బంజారాలు ఒక విశిష్టమైన గిరిజన తెగ. లంబాడీలను గోర్ లు (గోర్ బంజారా) అని కూడా అంటారు. వారి భాషను ' గోర్ బోలి' అని పిలుస్తారు.

బంజారాల చరిత్రకు సంబంధించి కొన్ని కథనాలు కూడా ఉన్నాయి. ఉత్తర భారతీయులైన రాజస్థానీయులతో వీరి ఆచార వ్యవహారాలు దగ్గర సంబంధాలు కలిగి ఉన్నాయి. కావున వీరు ఉత్తర

భారతదేశం నుండి వలస వచ్చి దేశమంతటా వ్యాపించి స్థిర నివాసం ఏర్పరచుకున్నట్లు చరిత్రకారులు చెప్తున్నారు. వీరి జాతిలో ప్రధానంగా నాలుగు వంశాలున్నాయి. అవి 1.రాథోడ్ 2. పవీర్ 3. చౌహాన్ 4. జాదవ్ (వడ్య) వంశాలు. ఈ నాలుగు వంశాలలో జాతులు, గోత్రాలు చాలా ఉన్నాయి. వీరు తమ గోత్రానికి, వంశానికి చెందిన వారిని వివాహం చేసుకోరు. సాధారణంగా పెద్దలు మంతనాలుజరిపి సంబంధాలు కుదురుస్తారు. వీరిలో బహుభార్యత్వాన్ని ఆమోదిస్తారు. వారికి ప్రత్యేకమైన భాష, విలక్షణమైన సంస్కృతి, వేషధారణ ఉన్నప్పటికీ వీరు తెలుగు భాష నేర్చుకున్నారు. తెలుగు వారి ఆచార వ్యవహారాల ప్రభావం వారి మీద పడినప్పటికి వారి భాష, జీవన సరళి ప్రత్యేకంగా ఉంటాయి. వీరిని గురించి సమగ్రంగా అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది.

బంజారాలు స్వాతంత్ర్యానికి పూర్వమే సంచార జాతులుగా ఉండి తరవాత స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. వీరు పశువులను మేపుకుంటూ తమ పశువులకు అనుకూలంగా ఉండే ప్రదేశాలను ఎన్నుకొని స్థిరనివాసాలు ఏర్పరచుకున్నారు. వీరు నివసించే ప్రదేశాన్ని 'తాండా' అని అంటారు. ఇది చిన్న గ్రామాన్ని పోలి 30 నుండి 100 కుటుంబాలు వరకు ఉంటాయి. వీరికి ప్రత్యేకమైన సామాజిక కట్టుబాట్లు ఉంటాయి. వీరికి వివాదాలు పరిష్కరించే న్యాయ వ్యవస్థ 'తాండా న్యాయ పంచాయితి' (నసాబ్) కొనసాగుతుంది. ఈ పంచాయితీకి నాయక్, కార్భారీలు పెద్దలు. నాయక్ అధ్యక్షుడైతే కార్భారి కార్యదర్శిగా వ్యవహరిస్తాడు.

బంజారాల జీవన రీతులు:

వీరు బాలాజీని పూజిస్తారు. వీరు హోలి పండుగలకు అత్యంత ప్రాధాన్యమిస్తారు. అంతేగాక దసరా, సంక్రాంతి పండుగలను సాంప్రదాయ పండుగలుగా జరుపుకుంటారు. వీటితో పాటు సిల్లా (దాటుడ్) పండుగ, తీజ్, భవాని బక్రామరేరో (ముత్యాలమ్మను పూజించుట) కడావో పూజేరో, భాగ్ (థప్కార్ దేర్) మొదలైన పండుగలను బంజారాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. బంజారాలకు వెండి, బంగారం, ఏనుగు దంతపు నగలు పెట్టకోవడం అంటే మహాఇష్టం. వీరి పెండ్లి చాలా ప్రత్యేకంగా ఉంటుంది.

ప్రస్తుతం బంజారాలందరూ దాదాపుగా వ్యవసాయదారులే. అడవి ప్రాంతాలలో గ్రామ శివార్లలో, లంకభూములలో సాగుజేసుకుని జీవిస్తున్నారు. వీరిలో కొందరు వ్యవసాయ కూలీలుగా, పాలేర్లుగా జీవిస్తున్నారు.అంతేగాక ఇతర చేతిపనులు, వ్యాపారం చేయటం కూడా వీరిలో ఉంది. కల్లు, సారాయి కూడా అమ్ముతారు. బంజారాలు జొన్న, సజ్జ, మొక్కజొన్న, రాగులు, మిరప, పత్తి మొదలైన పంటలు పండిస్తారు.చిలకడదుంప, ఉల్లిపాయలు, వరి మొదలైన పంటలు కూడా పండిస్తారు. వీరు మంచి కష్ట జీవులు.

1.6.2. యానాదులు:

యానాదులు సంచార తెగకు చెందినవారు. రాష్ట్రంలో వీరు రెండో పెద్ద గిరిజన తెగ. దుర్భరమైన పేదరికం అనుభవిస్తున్న వీరి జీవితానికి ఎలాంటి భూమి ఆధారం లేక, పొట్టపోషణకు నిత్యం సంచారం చేస్తుంటారు. జీవన విధానంలో చెంచులకు - యానాదులకు దగ్గరి పోలికలు ఉన్నాయి. యానాదులు చిన్నచిన్న గుంపులుగా జీవిస్తున్నారు. వీరికి కట్టుబాట్లు, ఆంక్షలు లేవు. స్త్రీ-పురుషుల మధ్య హెచ్చు తగ్గులు లేవు. అందరూ సమానమే. వీరు ఏ రోజుకారోజు పొట్ట పోసుకుని జీవనం గడుపుతారు.

"యానాదుల్లో చెల్లు, మంచి అనే రెండు రకాలున్నాయి. చెల్లు అనే పదం చెట్టు నుండి వచ్చింది. దీనర్థం వీరు అడవిని నమ్ముకొని జీవిస్తున్నారు. మంచి అనే రకం యానాదులు వున్నదానిలో నాగరికంగా ఉంటారు."[17] గ్రామాల్లో, పట్టణాల సమీపంలో గుడిసెల్లో జీవిస్తున్నారు. వీరిలో కొంత మంది అక్షరాస్యులుగా, ఉద్యోగులుగా ఉన్నారు. అలాగే పొలం కాపరులుగా, వ్యవసాయ కూలీలుగా, ఇతర కూలీలుగా కూడా ఉన్నారు.

యానాదుల్లో సంచారం అనేది వీరి జీవన పోరాటాలలో ఒక భాగం. గ్రామ, పట్టణ శివార్లలో తాటాకులు అడ్డువేసుకొని జీవించే వీరు సామాజికంగా తీవ్ర నిరాదరణకు గురవుతున్నారు. యానాదులు పెళ్ళి విషయంలో స్వేచ్ఛాపరులు. ఎటువంటి నియమాలు లేవు. పెళ్ళి ఆడంబరాలు ఉండవు. ఆడ-మగవారు నచ్చినంతకాలం కల్సివుంటారు. నచ్చకపోతే విడిపోతారు. రాజీపడి జీవించడం వుండదు. అలా ఎన్నో జంటలు విడిపోతాయి, మళ్ళి కలుస్తాయి. ఇందుకు ఏ పట్టింపు, నిర్భంధాలు ఉండవు. విడిపోయిన ఆడ మగలు వేరువేరు భాగస్వాములను సంపాదించుకుని జీవిస్తారు. ఇందుకు కక్షలు ఏమి ఉండవు. జంట విడిపోతే పిల్లలు తల్లి వద్దనే ఉంటారు. వీరిలో మగ సంతానానికి ప్రాధాన్యం ఉంది. ఆడ పిల్లలంటే చిన్నచూపు వుంది.

యానాదులకు దెయ్యాలన్నా, భూతాలన్నా భయంగానీ, నమ్మకంగానీ లేదు. వారి దేవుళ్ళు భీమ, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు. నేల తల్లి వారికి ప్రాణం. అడవి పండ్లు, పూలు, మాంసం, సారాను నేల తల్లికి సమర్పిస్తారు.

యానాదులు జబ్బు చేస్తే మందులకు బదులు సోది చెప్పేవారిపై ఆధారపడతారు. వీరు మందులకు బదులు ఏవో మంత్రాలు చదువుతారు. వీరిలో భయమన్నది ఉండదు. తలవంచే గుణం లేదు. వీరిలో సమస్యలు వస్తే, పంచాయితీల ద్వారా పరిష్కరించుకుంటారు. వారిలో కులపెద్ద వుండి పంచాయితీలు చేస్తారు. వీరి పెళ్ళి, చావులు సందర్భంగా మేళాన్ని వాయిస్తూ డ్యాన్స్ చేస్తారు. ఒళ్ళు

మరచి పాటలు పాడుతూ గంతు లేస్తారు.యానాదుల సమస్యలలో భూమి లేకుండుట ముఖ్య సమస్య. నిరంతరం భూస్వాముల బెదిరింపులు, హెచ్చరికలు ఎదుర్కొంటున్నారు. వీరికి ఏ రక్షణా లేదు. ప్రభుత్వ సహాయమూ అందడం లేదు.

1.6.3. ఎరుకల

ఎరుకల ఆన్నది నిజానికి చాలా ప్రాచీనమైన తెగ. తిరుమల శ్రీనివాసుడు ఆకాశరాజు కుమార్తె అయిన పద్మవతిని ఎరుకలమ్మ వేషంలో వెళ్లి శ్రీనివాసుడు పద్మవతుల కళ్యాణం జరగబోతుందనీ చెప్పినట్లు మనం అనేక సార్లు వింటున్నాం. ఎరుకల స్త్రీలు భవిష్యత్తును చెప్పగలిగే ప్రత్యేకమైన విద్యను కలిగి ఉంటారు.ఎదుటివారి ముఖం చూసి జీవితంలో జరగబోయేవి చెప్పగలరు. వీరి భాషను ఎరుకల లేక 'కురు' భాష అని అంటారు. అది తెలుగు, తమిళ, కన్నడ పదాలను పోలి ఉంటుంది. "వీరి జనాభా 1991 లెక్కల ప్రకారం 3,87,898. వీరిని కూడా అనేక ఉప తెగలుగా విభజించారు. వారు చేపట్టే వృత్తిని బట్టి తెగకి ఆ పేరు ఉంటుంది."[18] వెదురుతో బుట్టలు అల్లేవారిని 'దబ్బ ఎరుకల' అంటారు. ఈత పుల్లతో అల్లేవారిని 'ఈత పుల్లల ఎరుకల' అని అంటారు. దువ్వెనలు తయారు చేసేవారిని 'కాంచేపురి ఎరుకల' అంటారు. సోది చెప్పేవారిని 'పరికముగ్గుల ఎరుకల' అంటారు. సాధారణంగా వీరివి చిన్న కుటుంబాలుగా ఉంటాయి. వీరిది పితృస్వామ్య వ్యవస్థ. మేనరికాల్లో ఎక్కువగా వివాహాలు చేసుకుంటారు. వీరు శ్రీరాముడిని, వేంకటేశ్వరస్వామిని. నరసింహస్వామిని, నారాయణస్వామిని ఆరాధిస్తారు. గిరిజనేతరులు జరుపుకునే అన్ని పండుగలు వీరు కూడా ఇప్పుడిప్పుడే జరుపుకోవడం ప్రారంభిస్తున్నారు. వీరికి కుల పంచాయితీ వ్యవస్థ ఉంటుంది. వీరి సమస్యలు, ఏవైనా వివాదాలు ఉంటే అక్కడే పరిష్కరించుకుంటారు. ఎనవరైనా నియమాలకు వ్యతిరేకంగా వెళితే వారిని సమాజం నుండి వెలివేసి శుద్ధి తంతుపూర్తి చేసి అప్పుడు తిరిగి తమలో చేర్చుకుంటారు. చాపలు. బుట్టలు అల్లడం, పందుల పెంపకం, తాళ్లు పేనడం వంటివి వీరి ప్రాచీన వృత్తులు. అడవిలో నిరాడంబరతగా తమ బ్రతుకులు తాము బ్రతికే ఈ ఎరుకలకు ఆంగ్లేయులు 'నేర పూరిత తెగ' అన్న ముద్ర వేశారు. ఎక్కడ ఏ దొంగతనం జరిగినా ఎరుకల వారినే దోషులుగా నిర్ధారించి శిక్షలు వేసేవారు. వారి హయాంలో ఆంగ్లేయులు ఎరుకలను అనేక బాధలకు గురిచేసే వారు. వారిని గ్రామాల నుంచి వెళ్లగొట్టి ఒక ప్రత్యేకమైన స్థలంలో వారిని ఉంచి వారి హాజరు తీసుకునే వారు. "తెలంగాణ ప్రాంతంలో ఎరుకల వాళు ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లాలంటే అనుమతి తీసుకుని వెళ్ళాల్సి వచ్చేది. అలా చేయకపోతే వాళ్లను నిర్భందించి జైల్లో పెట్టేవాళ్లు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక భారత ప్రభుత్వం వారిని నేర పూరిత తెగల జాబిత నుండి తొలగించింది."[19]

ఎరుకల స్త్రీలు తలమీద 'సోదె' బుట్ట పెట్టుకుని ఊరూరూ, ఇల్లిల్లూ తిరిగుతూ సోదె చెబుతారు. సోదెను ఎరుకల భాషలో 'కోరా/కొరతి' అంటారు. సోదె చెప్పే స్త్రీలను ఎరుకలసాని అని పిలుస్తారు. వీరికి సొంత భాషను ఎరుకల భాష లేదా కుర్రుభాష అని వ్యవహరిస్తారు. ఈ విధంగా ఎరుకలు జీవనంలో అనేక వైవిధ్యాలతో జీవిస్తున్నారు.

1.6.4. కోయలు

దేశంలోని దక్షిణాది ప్రాంత గిరిజనులలో కోయలు ప్రధానమైన వారు. వీరి నివాసం ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలోని పోలవరం, రంప చోడవరం డివిజన్ లలోను, ఖమ్మం జిల్లాలోను, వరంగల్ జిల్లాలోను ప్రధానంగా జీవిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో కూడా నివసిస్తున్నారు. వీరు సాధరణంగా గుట్టల కింద మైదానాలలోను, గోదావరికి ఇరువైరుల గల మైదానాల గ్రామాలలోను కోయలు, కొండరెడ్డి, కొండకాపు, గోండులు నివసిస్తున్నారు. కోయలు కొండరాజుగా ప్రసిద్ధి.

కోయలలో రకాలు

కోయలు 3 రకాలుగా ఉన్నారు. 1. కోయ దొరలు 2. కొండ రాజులు 3. రాచ కోయలు. "వీరు రాష్ట్రంలో 1981 లెక్కల ప్రకారం 3,62,341 మొత్తం గిరిజన జనాభాలో వీరు 11.41% ఉన్నారు."[20]

కోయలుసాధారణంగా గృహాలు దూరంగా కట్టుకుంటారు. ఒకే గ్రామంలో అనేక గుంపులుగా కట్టుకుంటారు. అవి సాధారణంగా వారి వ్యవసాయ భూముల్లోనే ఉంటాయి. ఇండ్ల గోడలు మట్టితో చేస్తారు. వీరి ఇండ్ల గుమ్మాలు తూర్పుకుగానీ, పడమరకుగానీ ఉంటాయి.

కోయ కుటుంబాలు ఇంటి పేరు మీద ఆధారడి ఉంటాయి. కోయలు ఇంటి పేర్లలో మడివి, మడకం, కనితి, పోడె, రవ్వా, వెట్టి, తాటి, సోందె మొదలైనవి ఉంటాయి. వివాహ నిర్ణయానికి, వరసల నిర్ణయానికి ఇంటిపేర్లే ప్రాతిపదిక. బంధుత్వాలు కూడ వీటి ఆధారంగానే ఏర్పర్చుకుంటారు.

కోయల పెండ్లిలో అక్కకూతురును వివాహమాడడానికి ప్రాధాన్యం ఉంది.వీరిలో సంప్రదింపుల పెండ్లి పద్ధతి, లేచిపోవడం, బలవంతంగా అమ్మాయిని పట్టుకు వచ్చి వివాహం చేసుకోవడం వంటి పద్ధతులున్నాయి. కోయలు పెండ్లి వ్యవహారంలో జరిగే తప్పులకు నష్ట పరిహారంగా గ్రామ కుల పెద్దలు తప్పు (ధనం) కట్టించుకుంటారు. తద్వారా వచ్చిన డబ్బుతో తాగుతారు.

సంప్రదాయ నృత్యం

కోయలు కొయ్యతో చెక్కిన పొడవైన డోళ్ళు కొట్టుకుంటూ, నెమలి ఈకలు, అడవి గేదెల కొమ్ములతో అల్లిన బుట్టలను తలకు తగిలించుకొని, కాళ్ళకి, చేతులకి చప్పుడు చేసే కడియాలు, ప్రత్యేక దుస్తులు ధరించి చేసే నృత్యం అత్యంత ఆనందాన్ని కలిగిస్తుంది. "ఈ నృత్యాన్ని 'పెరంబో' అంటారు.

ఈ నృత్యం సందర్భంగా వారు 'కేయ్' అనే అరుపులు పదే పదే అరుస్తారు. అది వారి ఆనందానికి చిహ్నం. స్త్రీలు గుంపులు గుంపులుగా, కొన్ని సందర్భాలలో స్త్రీ పురుషులు కలిసి దండలు పట్టుకొని అలుపు లేకుండా, 'రేల' పాటలు పాడుతూ నృత్యం చేస్తారు. దానినే కోయ భాషలో 'జెంగర్లు పెంయిదటం' 'మన్నెటరవడివటటం'"[21] అని అంటారు. కోయ స్త్రీల పాటలు తెలుగు భాషలోను, కోయ భాషలోనూ ఉంటాయి. వీరు అప్పటికప్పుడే కవిత్వం కట్టగలరు.

కోయలు సాంప్రదాయకంగా భూమి దున్ని బ్రతుకుతారు. అనుబంధంగా అటవీ ఉత్పత్తులు సేకరిస్తారు. తునికాకు, తునికి పండ్లు, ఇప్ప పువ్వు తదితర ఉత్పత్తులతో పాటు పోడు వ్యవసాయం పై కూడా ఆధారపడతారు. కంది, వరి, పెసర, బొబ్బర, మినుములు, మిర్చి, పత్తి తదితర పంటలు పండిస్తారు. వేటాడటం అన్నా, మాంసం తినడమన్నా వీరికి అత్యంత ఇష్టం. వీరు ఎంత శ్రమనైనా భరిస్తారు. వీరిలో స్త్రీలు, పురుషులూ మధ్యం తాగుతారు.

కోయలు జరుపుకునే పండుగలలో కొండదేవర్లను, వనదేవతను, ముత్యాలమ్మను పూజిస్తారు. కోయలు భూమిపండుగ, ముత్యాలమ్మపండుగ చేస్తారు. వీటితోపాటు పంట సంబంధమైన పండుగలు చేస్తారు. చిక్కుడు పండుగ, సామ పండుగ, పచ్చ పండుగ, జొన్న పండుగ, వెదురు పండుగ, తాటి పండుగ తదితర పండుగల్ని జరుపుతారు.

1.6.5. కొండరెడ్లు

ఆదిమజాతి మానవులుగా గుర్తించబడిన వారిలో మొట్టమొదటగా కొండరెడ్లని కెచ్చల రంగారెడ్డి 'అభివృద్ధికి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు' అను గ్రంథంలో పేర్కొన్నారు. వీరి జీవన విధానానికి ఆదిమ జాతి మానవుని జీవన విధానానికి ఎంతగానో పోలిక కనిపిస్తుంది. కొండ రెడ్లు తూర్పుకనుమల మధ్య ప్రవహించే గోదావరినదికి ఇరువైపులావున్న కొండల్లో జీవిస్తున్నారు. వీరు కొండ ప్రాంతాల్లో నివసిస్తుండటం వల్ల వీరిని కొండరెడ్లని, హిల్ రెడ్లని, రాచరెడ్లని, పాండవరెడ్లని వ్యవహరిస్తారు.

జీవన స్థితి :

కొండరెడ్లు చిన్నచిన్న కుటుంబాలుగా నివసిస్తారు. కొండరెడ్లు తమ ఇంటిని కొండగడ్డి, తాటాకులతో కప్పుకుంటారు. ఇంటి నిర్మాణానికి కావలసిన కలపకు అడవిలో లభించే వెదురు బొంగులను ఉపయోగిస్తారు. గదుల నిర్మాణానికి, అలాగే గుమ్మాలకు వెదురు తడికలు వాడతారు.

కొండరెడ్ల పూర్వీకుల నివాసం, సంఘటనల, స్థితిగతుల ఆధారంగా వారికి ఇంటి పేర్లు ఉంటాయి. "కెచ్చెల వారిలో కెచ్చెల, పిడుగుల కెచ్చెల, ఎలుగు చింతల, గోదావరి ఒడ్డు ప్రాంతాలలో

ఉన్నాయి. ఇవిగాక మరికొన్ని గురు గుంట్ల, వెట్ల, చింతల, సూంట్రు, మాడి, కోట్ల, పల్లాల, కతల చెతల, కోరుకొండ, వార్ల, విద్దే, గుంజారపు, కనవాల మొదలైన ఇంటి పేర్లు ఉన్నాయి."[22] వీరిలో వావి వరసలను అతిక్రమిస్తే సహించలేని శిక్షలు వేస్తారు. గ్రామ బహిష్కరణలుంటాయి.

కొండరెడ్లు తామున్న ప్రాంతంలో అడవిని నరికి పోడు వ్యవసాయం చేస్తారు. అది చదును ప్రాంతంలో చేస్తున్నారు. ఇందులో కొండజొన్న, సామ, కొర్ర ప్రధానంగా పండిస్తూ నల్ల, అలసంద, కంది, ఉలవకాయలు, దోసకాయలు, గోంగూర వంటి పంటలు కూడా పండిస్తారు. తమ ఇండ్ల వద్ద అరటి, చీమ మిరప, నిమ్మ, నారింజ, కమల, బత్తాయి, చింత చెట్ల వంటివి కూడా పెంచడం అలవాటు. వ్యవసాయం ఒకవేళ దెబ్బతింటే పూర్తిగా అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తారు. వేటాడటంలో వీరు అగ్రగణ్యులు.

కొండరెడ్లలో బాల్యవివాహం, బహుభార్యత్వం ఉంది. వీరు మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలనుఎక్కువగా నమ్ముతారు.వీరు సాంప్రదాయాలలో,కట్టుబాట్లలోఅత్యంత అనాగరికులుగా జీవిస్తున్నారు. అంతేగాక పేదరికం, అవిద్య, అనారోగ్యంతో, చీకటిలో రహదారి సౌకర్యంలేని ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తు న్నారు.

పండుగలు

ముత్యాలమ్మ, భూదేవి, గంగానమ్మ, సరళమ్మ, గంటమ్మ వంటి దేవతలను వారు పూజిస్తారు. వారిలో మూఢనమ్మకాలు, ఛాందస భావాలు బాగా ఎక్కువగా జీర్ణమయ్యాయి. వారు రోగాలకి మంత్రాలు, దెయ్యాలు కారణంగా భావిస్తారు. ఎవరైనా అనారోగ్యంపాలైతో వెజ్జను (భూత వైద్యులు) ని పిలిపించి వైద్యం చేయిస్తారు. చేతబడులపై వీరికి నమ్మకం ఎక్కువ.

పరిపాలన వ్యవస్థ

కొండరెడ్లు ఆర్థిక జీవితం ఏదైనా, సామాజిక సంబంధాలలో ఐక్యతతో పాటు మంచి పరిపాలనా దక్షులు. వివాహాలను ధృవీకరించటం, సమాజంలో సమైక్య భావాన్ని తీర్మానాన్ని చేయడానికి ప్రతి కుదురుకు (కుటుంబం) వెజ్జు, పూజారి, గ్రామ పెద్దలుంటారు. వీరికి సమ ప్రాధాన్యత ఉంటుంది. కుదురుల మధ్య పేచీలు, తీర్మాణాలకు జాతి పెద్ద ఉంటాడు. వీరి నిర్ణయానికి అందరూ సమ్మతించి ఉంటారు. అనేక కుదురులు కలిసి ఒక తెగగా ఏర్పడుతుంది. ఆ తెగ పేరు కొండరెడ్లు.

1.6.6. చెంచులు

ఆంధ్రప్రదేశ్ లో చెంచులు ప్రాచీన సంచార తెగలలో ఒకరు. నల్లమల్ల అటవీ ప్రాంతంలోని కొండలు, గుట్టలే ప్రస్తుతం వీరి నివాస స్థలం. కృష్ణానదికి ఇరువైపులా పరివాహక ప్రాంతంలో ఉన్నారు.

"వీరి జనాభా 1991 ప్రకారం 35మండలాల్లో 259 చెంచు గ్రామాల్లో 29,100 మంది ఉన్నారు. వీరి గ్రామాలు10-30 ఇండ్లతో ఉంటాయి. వీరి గ్రామాలను గూడెం 'పెంట' అని పిలుస్తారు."[23]

చెంచులు రింగుల జుట్టు, వెడల్పు మొహం, చట్టి ముక్కు, పొడవాటి దవడలు, పొట్టిగా, నల్లగా ఉంటారు. వీరు బట్టలు సరిగ్గా ధరించరు. చలికాలంలో వర్షాకాలంలో మట్టి గోడలు గల ఇండ్లలో ఉంటారు. ఎండా కాలంలో పందిరి కింద జీవిస్తారు. చెంచులకు మూఢ నమ్మకాలు ఎక్కువే. చెంచులు గటక,గంజి,పచ్చళ్ళు,ఆకులు, అడవి పండ్లు, వెలగ, మారేడు వంటి పండ్లు ఆహారంగా తీసుకుంటారు. భార్య భర్తలు ఇంటి వద్దనే ఉండాలనే నియమం లేదు. వీరు వంశ పారంపర్యంగా వున్న భూమిని తమ ఆస్తిగా ప్రకటించుకుంటారు. ప్రధానంగా వేట, ఆహార సేకరణ దశలో వుండి, ఇప్పుడిప్పుడే స్థిర వ్యవసాయానికి అలవాటు పడుతున్నారు. వీరిలో వ్యక్తిగత స్వేచ్ఛ కూడా ఉంది. కానీ లేచి పోవటం తప్పుగా భావిస్తారు. వీరిలో వరసలకు తండ్రినే ఆధారంగా చేసుకుంటారు.

చెంచుల గ్రామ సమాజానికి ఒక పెద్ద ఉంటాడు. చెంచుల కుటుంబాలలో సంభవించిన తగాదాలను ఇతడు పరిష్కరిస్తాడు. చెంచుల వివాహ వ్యవస్థలో సాధారణంగా పెద్దలు మాట్లాడి పెళ్లిళ్ళు ఏర్పాటు చేస్తారు. రక్త సంబంధమున్న కుటుంబాలలోని కన్యలను వివాహం చేసుకోవడం ఎక్కువగా కనిపిస్తుంది. వీరు నివసించే ప్రాంతం వాతావరణ పరిస్థితుల వల్ల పరిసరాలు కలుషితం అవ్వటం, కలుషిత నీరు త్రాగటం వల్ల తరచుగా రోగాల బారిన పడతారు.

1.6.7. గోండులు

రాష్ట్రంలోని గిరిజన తెగలలో గోండులు ప్రధానమైన వారుగా చెప్పవచ్చు. వీరిని 'కోయతోరు' అని కూడా పిలుస్తుంటారు. వీరు ఆదిలాబాద్ జిల్లా అడవులలో కొండ లోయలలోపెనుగంగ, గోదావరి నదులకు ఇరువైపుల కరీంనగర్ జిల్లాలో అక్కడక్కడ నివసిస్తున్నారు. వీరందరూ దాదాపుగా గోండు భాషనే మాట్లాడతారు. "మొగల్ దండయాత్రకు ముందు వీరు గోండు రాజ్యాలు నడిపారు. గోండులు మధ్యస్థమైన ఎత్తు, లావు, వెడల్పుగల ముక్కుకు రంధ్రాలు ఉంటాయి. వెడల్పుగల మొహం, మొనదేరిన గడ్డం, ఎత్తుగా దవడలు, చిన్ననోరు కల్గి బలంగానే ఉంటారు. వీరు ధైర్యం గలవారు. గోండులలో తెగలు వీరిలో 'రాజు గోండులు' 'దుర్యాగోండు','మరియ గోండు' మొదలైన తెగలు"[24] ఉపతెగలు కూడా ఉన్నాయి.

వివాహం

గోండులలో 4 రకాల వివాహ పద్ధతులున్నాయి. అవి 1. సంప్రదింపుల పద్ధతి 2. సేవచేసి సంపాదించు పద్ధతి (అత్త మామలకు) 3. ఎత్తుకొని పోయే పద్ధతి. 4.ప్రేమించి లేచిపోయే పద్ధతి. వీరిలో

బహుభార్యత్వం ఉంది. భర్త చనిపోతే మరిదిని వివాహమాడే సంప్రదాయముంది. స్త్రీలకు దేవాలయంలోకి ప్రవేశం లేదు. వీరు గుడి బయటనే ప్రార్థించాలి.

పండుగ

గోండులకు మూఢ భక్తి ఎక్కువే. గ్రామ దేవతలను ,పూర్వీకుల ఆత్మలను పూజిస్తారు. ప్రతి గ్రామంలో గుడి, పూజారి ఉంటారు. ఇతన్ని 'దేవరి' అంటారు. ఇతనే గ్రామ పెద్దగా ఉంటాడు. వారి ముఖ్య దేవత 'ఆకిపెన్ ఆఫర్'. ఇవిగాక కుటుంబ దేవతలు భిమన్నభో, జంగుభీ, బజుల్ పెను అనే దేవతలున్నారు. వీరు గోండులను కాపాడతారని నమ్ముతారు.

వృత్తి

గోండుల ప్రధాన వృత్తి వ్యవసాయం. వీరు పోడు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. ఇది సాంప్రదాయకమైంది. దీనికి అటవీ ఉత్పత్తులు సేకరిస్తారు. వీరు ఆహారంగా జొన్న, వరి,పత్తి , మొక్కజొన్న, కంది, పెసర మొదలైన పంటలు పండిస్తారు. వీరిలో వడ్రంగం, చెక్కలపై, రాతిపై శిల్పాలు చెక్కేవాళ్ళు ఉన్నారు.

1.6.8. సవరలు

సవరలు విశాఖపట్టణం జిల్లా ఉత్తరప్రాంతంలో నివసిస్తున్నారు. వీరిలో సుమారు 25 తెగలున్నాయి. అందులో 'జాతి సవరలు' తామే గొప్ప వారమని అనుకుంటారు. మరికొందరు బొబ్బిలి, కాపు, బిమ్మా, టేక్కిలి, కుడుబీ తదితర సవరలను శుద్ధ సవరలని అంటారు. కుండలు తయారు చేసేవారిని కుంబీ సవరలని, లోహపు పనులు చేసే వారిని లారీ సవరలని అంటారు.

పరిపాలన

సవరలు ఎక్కడున్న గ్రామ పెద్దల మాటకు కట్టుబడి ఉంటారు. సవరలకు 'గోమాంగ్' గ్రామ వ్యవహారాలను పరిష్కరిస్తే, పూజారి గ్రామంలో సంస్కృతి మత వ్యవహారాలను చూస్తాడు. ఇవి వారసత్వపు హక్కులు. సవర గూడేల్లో పరిపాలనా యంత్రాంగం మొత్తం వ్యవహారాలు చూసేది 1.నాయకుడు 2. దీసరి 3. జన్నోడు 4. పేసిని. 5.ఎడ్డోడు. 6. సైన్యం. ఈ పరిపాలన వ్యవహారం మనం పరిశీలిస్తే సవరలు ఎంత స్వతంత్రంగా బ్రతకడానికి అలవాటు పడ్డారో అర్థమవుతుంది.

సవరలు సూర్యున్ని పూజిస్తారు. ఇంటి గోడలమీద సూర్యుడి బొమ్మలు గీస్తారు. వీరు విగ్రహాలను పూజిస్తారు. వీరికి భూతపిశాచాల మీద నమ్మకం ఎక్కువ. వానలు పడకపోతే భూతాన్ని పూజిస్తారు. భూతాలకు కోపంవస్తే రోగాలు, కరువులు వస్తాయని వీరి నమ్మకం. వీరు ఏ సంవత్సరంలో పండినపంటను ఆసంవత్సరలోనే తినివేయాలనీ,మిగిల్చిదాస్తే కరువులు వస్తాయని నమ్ముతారు.

అంతేగాక చనిపోయిన వారి పితృదేవతలఆత్మలు రాత్రివేళల్లో ఇండ్లకు వస్తాయని కూడా నమ్ముతారు.. వీరు బయటకు బయలుదేరే సమయంలో తుమ్మిన, కుక్క, పిల్లి, ఆడవారు, పిచ్చుకలు ఎదురుపడితే అశుభం అని భావిస్తారు.

సవరల్లో గ్రామ పెద్దను 'గోమాంగ్' అని, పూజలు నిర్వహించే వారిని 'బుయ్యదేవరి' అని, మందులు ఇచ్చేవాడిని 'యొజ్జోడు' అని, తగాదాలను పరిష్కరించే వాడిని 'నాయుడు' అని అంటారు. గ్రామంలో ఇండ్లు కట్టాలన్నా, పెండ్లి చేసుకోవాలన్నా, పోడు వ్యవసాయం ప్రారంభించాలన్నా, విత్తనాలు చల్లాలన్నా, పూజారి వద్దకు పోయి నిర్ణయిస్తారు. వీరు జీలుగు కల్లు, సారాయి తాగుతారు. వీరిలో బాల్యవివాహాలు లేవు. వీరు ఏకపత్నీవ్రతులు. కుమారులు ఆస్తికి హక్కుదారులు. వీరి గ్రామంలో అన్ని వృత్తులు చేసేవారు ఉంటారు.

పండుగలు

సవర పండుగలలో 'అగమపండుగ' ముఖ్యమైంది. ఈ పండుగను సవరలంతా కలిసి చేస్తారు. ఈ సందర్భంగా చనిపోయిన వారికి ఒక్కొక్కరికి ఒక్కొక్క దున్నపోతును బలిస్తారు. అన్నింటిని ఒక్కడే గొడ్డలితో నరుకుతాడు. గ్రామస్తులంతా పాటలు పాడుతూ నృత్యం చేస్తారు. మాంసం పెద్ద పెద్ద బానెలలో వండి తింటారు. ఇవేగాక పులి పండుగ, చుక్కలు పండుగలు కూడా ఉన్నాయి. సవరలలో అన్యాయం చేసిన వారి యెడల పగ, ద్వేష భావం ఎక్కువగా ఉంటుంది.

వ్యవసాయం

సవరలకు భూమి చాలా కొద్దిగా ఉంటుంది. ప్రధానంగా "కొండపోడు" వ్యవసాయం చేస్తారు. పసుపు, అరటి పండిస్తారు. అటవీ ఉత్పత్తుల సేకరణ, వేట ఇతర వృత్తులు.

1.6.9. ఖోండులు

నిజానికి ఖోండుల నివాసం ఆంధ్రప్రదేశ్ లోకి రాదు. వారి నివాసం ఒరిస్సాలోని గంజాం జిల్లా. కొద్దిమంది మాత్రం దానిని ఆనుకుని ఉన్న శ్రీకాకుళం జిల్లాలో ఉంటున్నారు. "కోయలు, సవరలలాగే వారు తమ భాష కుయి, కంధ లేక ఖోండ్ నే మాట్లాడతారు. అది ద్రావిడ భాషా కుటుంబంలోనిది. ప్రాంత భేదాల్ని బట్టి తూర్పున గుమ్ సూర్ మాండలికమూ, పడమట చిన్నకిమిడి మాండలికమూ ఏర్పడ్డాయి."[25]

వృత్తి

వీరి ప్రధాన వృత్తి పోడు వ్యవసాయం. పశువుల పెంపకం, వేట సహకార వృత్తులు, దుంప నాగలి, రెండు పళ్ళున్న దంతెన, చిన్న గొడ్డలి, కొడవలి, కర్రకత్తి వారి ప్రధాన పనిముట్లు. గంటెలు,

చోళ్ళు, కందులు, పెసలు, నువ్వులు, సెనగల వంటి మెట్ట పంటలన్నీ పండిస్తారు. మైదానపు ప్రదేశాలలో తప్ప వరి వ్యవసాయం లేదు. నేలలో తేమను కాపాడడానికై ఎంతో నేర్పుతో గట్లు వేస్తారు. నేలను చదును చేయడానికి ఎడ్లను కట్టి బరువైన పలకను (తొడుగు) లాగించి మహాశ్రమ పడతారు. వర్షాలకు సజ్జలు, కొండధాన్యం పండిస్తారు. వారి పంటలలో పసుపు చాలా విలువైంది. పొగాకు పండిస్తారు. టిస్సార్ శిల్కు, పట్టుపురుగు గూళ్ళు, తేనె, మైనం వంటి అడవి పంటలు ఇచ్చి, ఉప్పు మొదలైనవి తెచ్చుకొంటారు. వేసవిలో వారు ప్రధానంగా సజ్జలు, ఎండబెట్టిన విప్పపళ్ళు, మామిడి టెంకలలోని జీడిని విసిరి చేసిన పిండి, దుంపలు మొదలైన వానితో జీవిస్తారు.

కొండ జాతులందరిలోలాగే ఖోండులలో కూడ భూమి తెగ అందరిదీను. ఎవరు ముందు ఆక్రమించి, వ్యవసాయం చేస్తే వారి ఆధీనంలో ఉంటుంది. కాని దానిమీద వ్యక్తియాజమాన్యం ఉండదు.

వారిలో మగవాళ్ళు మొలకు ముతకపంచెను, దాని చివరలు ముందూ, వెనకా తోకల్లా వేలాడేటట్లు కట్టుకుంటారు. పొడుగ్గా జుట్టు పెంచి ముడివేస్తారు. దానిలోనే ఒక దువ్వెన, పొగ తాగేందుకు చిలుము గొట్టం వంటి చిన్న అవసర వస్తువులు పెట్టుకుంటారు. తలకో గుడ్డ పాగా చుట్టి నెమలి ఈకలో, మరో అందమైన రంగు ఈకలో గుచ్చుతారు. ఆడవాళ్ళు మోకాళ్ళు దిగే లంగా కట్టుకుంటారు. మెళ్ళో వేసుకునే పుసల దండలు తప్ప రొమ్ములకి ఆచ్ఛాదన ఉండదు.

ఖోండులు విలువిద్యలోబహు నేర్పరులు.వారు ప్రయోగించే బాణం యొక్క పృష్టం లక్ష్యానికి సమీపంలో నేలకు తగిలి, ఏటవాలుగా లేచి, లక్ష్యానికి తగులుతుంది. ఖోండు గ్రామంలో వుండే ఇళ్ళు చాలా తక్కువ. అవి నేలబారున ఉండి తాటాకు వేసి ఉంటాయి. సవరల మాదిరిగా స్థిరావాసం గాక, పోడు వ్యవసాయపు అవసరాల్ని బట్టి మకాములు మారుస్తుంటారు.“తెగల పెద్దలు చాల తెలివిగల వాళ్ళనీ, విషయాలను అవగాహన చేసుకోగల సూక్ష్మగ్రాహకులనీ మెక్ఫార్స్ మెచ్చుకున్నాడు.”[26]

పరిపాలన వ్యవస్థ

ఖోండుల తెగలన్నీ ఒక సమాఖ్యగా ఏర్పడతాయి. ప్రతి తెగకూ కొంత ప్రదేశం కేటాయించబడి ఉంటుంది. తెగ పెద్దను అబ్బాయి అంటారు. తెగ అనేక కుదురులుగా విభజించబడి ఉంటుంది. వాటికి వేర్వేరుగా పెద్దలుంటారు. వారికి భూములు పంచి కేటాయించబడి ఉంటాయి. ప్రతి కుదురులో అనేక గ్రామాలు ఉంటాయి. దేనికిదానికి కొంతభూమి, గ్రామపెద్దా ఉంటారు. తెగ పెద్దకు వ్యవహార నిర్వహణలో కుదురు పెద్దలతో ఏర్పడిన సమితి సహాయ పడుతుంది. అలాగే కుదురు పెద్దకు గ్రామ పెద్దల సమితి, గ్రామ పెద్దలకు శివారి పేటల పెద్దలూ సాయపడతారు. ఆయా పెద్దల నాయకత్వాన సామూహిక, వైయక్తిక సమస్యల చర్చకై తెగకో, కుదురుకో, గ్రామానికో చెందిన ప్రజలందరూ సమావేశం అవుతారు. అలాగే అవసరమైతే సమాఖ్య పెద్ద, తెగ పెద్దల సలహా తీసుకొని సమాఖ్య సర్వ

ప్రజాసభ జరుపుతారు. కుటుంబానికి సంబంధించినంతవరకు 'పెద్ద' తన వంశపారంపర్యం అయితే ఆ కుటుంబంలో ఎవరు 'పెద్ద'గా ఉండాలనేది ప్రజలు ఎన్నిక చేస్తారు. అతడే మతాధికారి కూడాను. అయితే ఆయనకు పరిపాలనాధికారం ఏమీ ఉండదు. వేరే ఇల్లు, కోట లాంటిది, సాయుధ భటవర్గమూ ఉండదు. పూర్వుల నుంచీ వస్తున్న భూములు తప్ప ఇతర ఆస్తులుండవు. ఎవ్వరూ నజరానాలు ఇవ్వరు. తన వ్యవసాయం తానే చేసుకొంటాడు. అతడు సమానుల్లో ప్రథముడు అంతే. జమీందార్ల తోనూ, ఇరుగు పొరుగు తెగలతోనూ సంబంధాలు కాపాడడం, యుద్ధంలో ప్రజలకు నాయకత్వం వహించడం, శాంతిభద్రతలు కాపాడటం, వ్యక్తుల తగాదాలలో మధ్యవర్తిత్వం వహించడం, పరిష్కరించడం ఇవీ ఆయన బాధ్యతలు. ఆయనకున్న పలుకుబడి, పెద్దరికమే ఆయన నిర్ణయాలను అమలు జరిపించగలవి.

ఖోండుల శిక్షాస్మృతి వారి ఆచారాలలాగే అతి పురాణం. అయితే అది వారి సమిష్టి జీవితానికి నిదర్శనం. హత్యకు శిక్ష మరణదండన. దొంగతనం చేస్తే దొంగిలించిన సరుకును ఇప్పించేస్తారు. పదేపదే చేస్తుంటే, సంఘంలోంచి వెలివేస్తారు. భార్య వ్యభిచరిస్తూండగా భర్త చూడడం తటస్థిస్తే ఆ మగవానిని చంపేస్తారు. స్త్రీని పుట్టింటికి పంపేస్తారు. (ఖోండులు భార్యను భర్త ఆస్తిగా భావించరు) మగపిల్లలది వారసత్వం. ఆస్తి తగవుల్లో మరుగుతున్న నీళ్ళలోనూ, కాగుతున్న నూనెలోనూ చేయి పెట్టడం, ఎర్రగా కాలిన ఇనుమును ముట్టకోవడం ద్వారా తప్పొప్పుల నిర్ణయం తరచు చేస్తారు. భూదేవతకు బలి ఇచ్చిన మేకరక్తంలో ఉడికించిన అన్నాన్ని తప్పు చేసిన వారిచే తినిపిస్తారు. తప్పు ఎవరిదో వారు అది తిని చనిపోతారని వారి నమ్మకం.

కోయలు,కొండరెడ్లు, సవరలలా గాక, "ఖోండులలో కులదేవత పద్ధతి ఉంది. మున్నింగ (చేప) తెగ, జానింగ (పీత) తెగ, పోచంగియా (గూబ) తెగ, స్వాలింగ (లేడి) తెగ, నిల్లాయ్ (ఒరాంగో) తెగ పేర్లు వారిలో తరచు కనిపిస్తాయి."[27] కులదేవత ఒకటే అయిన తెగవాళ్ళ మధ్య వివాహాలు నిషిద్ధం. కులదేవతగా వున్న ప్రాణిని పూజించాలి. దానిని చంపకూడదు, తినకూడదు. అలా చేస్తే కుల క్షయం అవుతుందని ఖోండుల భయం. కులదేవత కనబడిందంటే చేతులు జోడించి నమస్కరిస్తారు. ఒకే కులదేవతగల తెగ సభ్యుడు మరణిస్తే అంతా మైలపడతారు. అప్పుడు వారికి భార్య బంధువులు అన్నం పెడతారు.

ఆచారాలు

ఖోండులు స్త్రీలకు చాలా గౌరవం ఇస్తారు. తెగ సమావేశాలలో వారి మాటకు చాలా విలువ ఇస్తారు. ఖోండులు ఓలి యిచ్చి భార్యను తెచ్చుకొంటారు. భర్త వలన పిల్లలు కలగకపోతే భార్య అతని ఓలిని తిరిగి ఇచ్చేసి పుట్టింటికి వెళ్ళిపోతుంది. మగవాడు భార్య ఇష్టపడితే మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చు.

లేనప్పుడు ఉంపుడుకత్తెను పెట్టుకోవచ్చు. ఉంపుడుకత్తెగా ఉండడం వారిలో నీచం కాదు. గౌరవ కుటుంబాలవారే తమ బిడ్డలను ఉంపుడుగత్తెగా పంపుతారు.వారికి కలిగిన సంతానానికి కొన్ని తెగలలో సగం ఆస్తికి మాత్రమే వారసత్వం హక్కు ఉంటుంది. కుటుంబంలో భార్య సంతానంతో వారికి సమాన మర్యాద ఉంటుంది. వ్యవసాయపు ఎద్దడులలో మనుషులు కావలసినప్పుడూ, ఇళ్ళు కట్టడం, నేయడంలో సహాయానికి రైతులు "ధంగడా" నాయకుల సాయం కోరతారు. వారు జట్టువాళ్ళని తీసుకువెళ్ళి సాయం చేస్తారు. వివాహ సందర్భాలలో యువతీ యువకులు కట్టెలు తేవడంలో, వంటలూ వడ్డనలలో సర్వవిధాల సాయపడతారు. ప్రసవ సమయంలో ఇంట్లోంచి మగవాళ్ళని తరిమేస్తారు. ఇరుగు పొరుగు ఆడవాళ్ళ సహాయంతో ప్రసవం జరిగిపోతుంది. పురుడు వచ్చిన మొదటి అయిదు రోజులూ ఆ ఇంట్లో మగవాడు తిండి తినకూడదు.

మరణానంతరం శవాన్ని గుడ్డలో చుట్టబెడతారు. బియ్యం, వంట పాత్రలూ పంచి పెడతారు. శవాన్ని దహనం చేస్తారు. మరుసటి రోజున బియ్యం వండి, దహనం చేసిన స్థలంలో పెట్టి మృతుని ఆత్మను ఆ ఆహారం తినమనీ, దెయ్యం కావద్దనీ ప్రార్థిస్తారు. దహనం చేసిన మూడోరోజున కర్మ చేస్తారు. ఏడో రోజున పోతుని వేటవేస్తారు. దానితో మైల అయిపోతుంది. మృతుని భార్య శవ దహనమప్పుడు పూసలూ, లోహపు నగలూ తీసి శవం గుండెల మీద పడేస్తుంది.

దేవతలు

"ఖోండు పురాణం ప్రకారం బూరపెన్ను (సూర్యదేవుడు) తనకోసం ఒక స్త్రీని సృష్టించాడు. ఆమె తరిపెన్ను (భూదేవత) అవుతుంది. తరిపెన్ను తాను చెప్పిన మాట వినడంలేదని సూర్యుడు ఒక మనిషిని సృష్టించేడు. ఆ కోపంతో తరిపెన్ను మనిషి పనులకు ఆటంకాలు కలిగించసాగింది. చెట్టు చేమలు, చేపలు, జంతువులు, పక్షులు అన్నీ అందులోంచి వచ్చినవే. చివరికి సూర్యుడు మానవ జాతిని సృష్టించగలిగేడు. తన శరీరం మట్టిలోంచి ప్రేమ, శృంగారం, సంతానం సృష్టించేడు. మొదట మనిషి ఏ పాపం ఎరుగడు. కాని తరిపెన్ను వారిలో పాపచింత కలిగించింది. నూతన సృష్టి మీద అధికారం బూరపెన్ను తరిపెన్నులు తగవులాడుకోవడంలో మానవజాతి రెండుగా విడిపోయింది."[28]

నరబలి – దీనిని "మెరియా" అంటారు. ఖోండులలో చాలా ప్రాచుర్యం ఉండేది. ఆ పేరున్న ఖోండుగ్రామాలు కుటుంబాలనే పోషించేవి. ఆ కుటుంబం నుంచిగాని, కొనితెచ్చిన వారినిగాని బలి యివ్వాలి. తరచుగా అవివాహితుల్ని మాత్రమే బలి ఇస్తారు. బలి ఇవ్వడానికి పూర్వం వారిని ఎంతో ప్రేమతో, గౌరవంతో చూస్తారు. ఆ మాదిరి యువకుడికి అటువంటి కుటుంబంలో పుట్టిన యువతిని ఇచ్చి పెళ్లి చేస్తారు. వారికి భూములు, పశువులు ఇస్తారు. వారికి పుట్టిన బిడ్డలు మళ్లీ "మెరియా"లు

అవుతారు. ఈ ఆచారం గత శతాబ్ది మధ్య వరకూ సాగింది. బ్రిటీష్ అధికారులు బలప్రయోగంతో ఆ ఆచారాన్ని అణచివేశారు.

"1837-1854 సంవత్సరాల మధ్య మేజర్ కాంచెల్ 1506 మంది "మెరియా"లను కాపాడాడు. ఖోండులలో ఆఖరి నరబలి 1854లో జరిగినట్లు (గంజాం జిల్లాలో) నమోదయింది. విశాఖపట్టణం జిల్లాలో అటువంటి ప్రయత్నం ఒకటి తరువాత జరిగింది. కాని సాగలేదు."[29]

1.6.10. నక్కల

నాగరిక సమాజంగా చెప్పుకుంటున్న ఆధునిక యుగంలో సమాజంతో వెలివేయబడి, నిచ్చెన మెట్ల కులవ్యవస్థలో అట్టడుగనున్న కులాల్లో ఒకరుగా, నవభారత రాజ్యాంగం ఇంకా పౌరులుగా గుర్తించని జాతే 'నక్కలోళ్లు'. కోస్తా ప్రాంతంలో ప్రధానంగా ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో పట్టణ ప్రాంతాల్లో మార్కెట్ సెంటర్లలో చిన్నచిన్న గుడారాలు వేసుకొని ఆడ, మగ అందరూ ఒకే వేషధారణ (జుట్టు) వేసుకొని, పూసలు, దువ్వెనలు, అద్దాలు, కోట్ బోల్స్ పెట్టుకొని అమ్ముతూ కనిపించే వాళ్ళే నక్కలోళ్ళు.

గోత్రాలు

ఆంధ్రప్రదేశ్ లో వీరిని గువ్వలోళ్లు, పిట్టలోళ్లు, షికారోళ్లు అంటారు. గంజాం, గోదావరి, విశాఖ, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో గుంపులు గుంపులుగా ఉంటారు. వీళ్లలో ఎన్నో వంశాలుండేవి. "లంబో, డాంబో, పవర్, పిల్లియోలో, బన్యో, డార్కియో, నీలాజీ, లాబ్జీ, బొక్కు, నావల్, మకిరామ్, గోవింద, నక్కల, డట్టో, డమో, జంబులా, కెటో, నమో, నాంచింగ్, కాల్చింగ్, సిసోడి, శాలియో, పాల్ హాల్, మోనిజో మాక్రో, నంది, గని, బాలు, జగత్, బ్లుట్టో, కుబో,విల్వో. వీళ్లల్లో జంబ్లూ జాతి గుజరాత్ లో షాన్గో యేవాడా, గులామ్, వీత్యో అనే పేర్లతో"[30] ఉండేవారు.

వృత్తి

"వీళ్ళ తాత ముత్తాతల కాలంలో వేట చేసి నక్కలను వండుకుని తినేవారని అందుకే వీళ్ళను నక్కలోళ్ళని పిలుస్తారని"[31] చెబుతుంటారు. వీరు ఆంధ్రప్రదేశ్ లో ప్రధానంగా కోస్తా తీర ప్రాంతం వెంబడి ప్రకాశం, నెల్లూరు, కావలి, చీరాల, ఒంగోలు,తెనాలి, విజయవాడ ప్రాంతాల్లో నివసిస్తుంటారు. హైదరాబాద్, విశాఖపట్టణం లాంటి మహానగరాల్లోను వీళ్ళు అధికంగా కనిపిస్తారు. గత 50 సంవత్సరాల క్రితం తమిళనాడు నుండి వలసవచ్చి ఈ ప్రాంతాల్లో వీళ్ళ జీవన ఆధారమైన మార్కెట్ సెంటర్లో చిన్న గుడారాలలో రోడ్ల మీదే జీనిస్తుంటారు.నక్కలోళ్ళు షెడ్యూల్డు తెగలకు (ఎస్.టి) చెందిన వాళ్ళుగా, ఎస్.టిలలో బాగా వెనుకబడిన కులంగా ఉన్నారు. కనీస సంక్షేమం దరిదాపుల్లో కూడా లేని

కులంగా చెప్పుకోవచ్చు. వీళ్ళు పవార్, దుగావ్ లాంటి ఇంటిపేర్లతో ఉంటారు. వీరిది లిపిలేని భాష.వీరి కులభాష 'కస్తూరి' మాట్లాడగలరు. తెలుగు సరిగా మాట్లడలేరు. ఆ తెగలో మాతృస్వామిక వ్యవస్థ తాలూకూ లక్షణాలు ప్రస్ఫుటంగా మనకు కనిపిస్తుంటాయి. తల్లి దేవతలను వీళ్ళు కొలుస్తుంటారు. వీళ్ళ కులదైవం కంచిలోనున్న 'మధుర మీనాక్షి'. సంవత్సరానికి ఒకసారి అక్కడ జరిగే జాతరలో వీళ్ళంతా పాల్గొనాల్సిందే. పొడవుగా పెంచుకున్న జుట్టును మొక్కుబడిగా సమర్పించి గుండు గీయించుకుంటారు. వేట వాళ్ళ ప్రధాన వృత్తి. పురుషులంతా వేటకు వెళ్లి కాకులు, కొంగలు, పావురాలతోపాటు ఉడతలను వేటాడి తెస్తారు. వాటిని సాయంత్రం సమయాల్లో మార్కెట్ లలో అమ్ముకుంటుంటారు. వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో హోటళ్ళలో భోజనం తెచ్చుకొని తింటారు. ఈ వేటలో జెముడు కాకి పడితే వీళ్ళకు పండగే.ఎందుకంటే దీన్ని వైద్యానికి ఉపయోగిస్తారు. రోజూ కంటే ఆరోజు అదనంగా ఆదాయం వస్తుంది. ఇవే కాకుండా గ్రామాల్లో కుక్కల సంచారం ఎక్కువ అనప్పుడు గ్రామ పంచాయితీ వాళ్ళ దగ్గర నుండి పిలుపొస్తుంది. వీళ్ళ దగ్గరున్న నాటు తుపాకులకు నల్లమందును కూర్చి కుక్కలను వేటాడి చంపుతుంటారు.

పట్టణ ప్రాంతాలకు నడిబొడ్డులుగా ఉండే కూడళ్ళలోనే వీరి నివాస ప్రాంతాలుండటం వలన అందరిచూపు, చీత్కారాలు, అవమానాలు అన్నీ వీళ్ళకే. ఎంతటి ఎండైనా, వానైనా వేసుకున్న గుడారాల్లోనే పిల్లలు, పెద్దలు ఉంటారు. వీళ్ళు వేటకు ఉపయోగించే సామాగ్రి, ఉడతలు, కోతులు, చిలకలన్నీ అక్కడే ఒదిగి ఉంటాయి. వీళ్ళు అన్ని ఇళ్ళల్లో అడుక్కుని తింటుంటారు. అడుకోవడానికి వెళ్ళేటప్పుడు కొందరు సూటిపోటి మాటలతో అవమానిస్తుంటారు. మహిళలు ఇళ్ళల్లో ఏదైనా పాచిపని ఇప్పించమని ప్రాదేయపడితే మీరు మురికిగా అపరిశుభ్రంగా ఉంటారని ఇళ్ళలోకి కూడా రానివ్వరు. నెలవారీ జీతాలు లేక, చిల్లర వ్యాపారం సాగక తిండికి తిప్పలు పడుతుంటారు. దాంతో రోజూ అడుక్కునితినే బతకాలి. వారానికో పదిరోజులకో వంట చేసుకుంటుంటారు.వేటతోపాటు భార్యా భర్తలు పట్టణాల్లో మురికి కాలువల వెంబడి కాలువలను శుద్ధి చేస్తుంటారు. పెద్ద వరదలప్పుడు డ్రైనేజీ జామ్ అయినప్పుడు మురికినంతా శుభ్రం చేస్తుంటారు. ఆ శుభ్రం చేసే క్రమంలో వీళ్ళ ప్రాణాలకు ముప్పుంటుంది. అయినా బ్రతుకు పోరాటం కోసం చేస్తుంటారు.

మహిళలు చిన్నచిన్న వస్తువులు, పూసలు, అద్దాలు, దువ్వెనలు, కాట్ బాక్సులు వీళ్ళ గుడారాల ముందే పెట్టి విక్రయిస్తుంటారు. సాయంత్రమయ్యిందంటే ఆ పరిసర ప్రాంతమంతా సందడే. వేటకెళ్ళొచ్చిన భర్త, పిల్లలతో, గుడారాల ముందు కష్టాలు, సుఖాలు చెప్పుకుంటూ, చిన్నచిన్న గొడవలతో ఆ పూటంతా గడిచిపోతుంది. తెల్లారితే మరల జీవన పోరాటం మొదలవుతుంది. చిరిగిన గుడారాలే అంతస్తులుగా, ప్లాట్ ఫారాలే పట్టుపాన్పులుగా జీవిస్తున్న నక్కలోళ్ళ జీవన చిత్రమిది.

జీవనాధారం

గ్రామంలో కాకుల అరుపులు, ప్రాణభయంతో కావ్, కావ్ మని పరుగులు, కుక్కల అరుపులు, పిల్లల కేరింతలు ఈ వాతావరణమంతా నక్కలోళ్ళు గ్రామంలోకి వచ్చారని గుర్తు. తలపాగ, సంకలో సంచి, భుజానికి నాటు తుపాకీ తగిలించుకొని గ్రామంలో వీధుల వెంట తిరుగుతుంటే వాళ్ళ వెంట పిల్లలు తిరుగుతుంటారు. గ్రామాల్లో కుక్కల సంచారం ఎక్కువైనప్పుడు మున్సిపాలిటి వాళ్ళు వాళ్ళకు కబురు పెడతారు. కుక్కకు ఇంతని రేటు మాట్లడుకుని కుటుంబాలతో సహా వచ్చి వేట మొదలు పెడతారు. ఇదే కాకుండా గ్రామాల్లో జరిగే జాతర్లలో ప్రతి జాతరకు వాళ్ళు చిన్నపట్టా వేసుకొని పూసలు, ఆట వస్తువులు అమ్ముతుంటారు. జాతర్లలో గుంపులు గుంపులుగా వచ్చి జనం సగం వస్తువులు దొంగతనం చేస్తుంటారు. రాత్రంతా నిద్ర లేకుండా అమ్మగా వచ్చిన డబ్బుతో ఆ రెండు రోజులు గడుపుతుంటారు.

వివాహ వ్యవస్థ

వీళ్ళ పెళ్ళితంతులో పురుషుడే స్త్రీ తల్లిదండ్రులకు డబ్బు ఇవ్వాలి. వీళ్ళ ఆర్థిక స్థోమతనుబట్టే కట్నకానుకలుంటాయి. అమ్మాయి అందంగా ఉంటే ఇంకా ఎక్కువ కట్నం అబ్బాయి ఇవ్వాలి. పెళ్ళికి పురోహితుడు ఉండడు. కుల పెద్దలే పెళ్ళితంతు నిర్వహిస్తుంటారు. పెళ్లి వేదికలుండవు. వీళ్ళుండే ప్లాట్ ఫారమే వేదిక. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, జీలకర్ర బెల్లం, వేద మంత్రాలు ఏమీ ఉండవు. వీరు పెళ్లికి గుర్తుగా అమ్మాయి మెడలో నల్లపూసల దండమాత్రం వేస్తారు. ఈ నల్లపూసల దండే భార్యాభర్తలుగా జీవించడానికి గుర్తు. ఈ కార్యక్రమానికంతా అయ్యే ఖర్చు అబ్బాయే పెడతాడు. అమ్మాయిది ఒక్కపైసా ఖర్చు కూడా ఉండదు. సాఫీగా నడిచే వీరి జీవితంలో ఏవైనా ఘర్షణలు వస్తే, విడిపోవాలనుకుంటే ఎలాంటి గొడవలు లేకుండా కులపెద్దల సమక్షంలో విడాకులు తీసుకుంటారు. దీనికి గుర్తుగా అమ్మాయి మెడలో నల్లపూసలను తొలగిస్తారు. అమ్మాయి విడిపోవాలనుకుంటే అందుకు పరిహారంగా అమ్మాయి దగ్గర కట్నం డబ్బులు వసూలు చేసి అబ్బాయి కిస్తారు. అబ్బాయి విడిపోవాలనుకుంటే మాత్రం అతను అమ్మాయి తల్లిదండ్రులకు ఇచ్చిన డబ్బులను కోల్పోవలసి వస్తుంది. ఒకవేళ వీరికి సంతానం కనుక ఉంటే ఆ పిల్లలు తల్లితోనే ఉండాలి. భర్తకు ఆ పిల్లలతో ఎటువంటి సంబంధం ఉండదు. ఆ విధంగా ముగుస్తుంది వీళ్ళ పెళ్ళి తంతు. విడాకులు పొందిన మహిళ తిరిగి తల్లిదండ్రుల వద్దకు చేరుతుంది. ఆమెను పువర్వివాహం చేసుకునే యువకుడు ఆమె తల్లిదండ్రులకు డబ్బు చెల్లిస్తాడు. ఈ విధంగా ఆడ పిల్లల పెళ్ళిళ్ళు తల్లిదండ్రులకు ఆధారాన్నిస్తాయి. ఇక్కడ అందమైన ఆడపిల్లలు ఒక ఆదాయ వనరు.

కట్టుబాట్లు

వీరిలో ఒక మూఢాచారం ఉంది. వీళ్ళ కుటుంబాల మధ్య ఘర్షణలు వస్తే కుల పంచాయితీలు జరుగుతాయి. కుల పెద్దలంతా కూర్చుని ఒక దేవాలయంలో సమావేశమై తీర్పును వెల్లడిస్తారు. పెద్దలిచ్చిన ఈ తీర్పులకు కట్టుబడాల్సిందే. లేదంటే జరిమాన విధిస్తారు. ఈ ఘర్షణలో ఎవరైనా తప్పు చేయలేదని నిరూపించుకోవాలంటే నిప్పులో బాగాకాల్చిన గడ్డపారను పట్టుకొని గ్రామదేవత సాక్షిగా పది అడుగులు నడవాల్సిందే. ఈ తంతులో ఎవరికైతే చేతులు కాలవో వారు తప్పుచేయనట్టు నమ్ముతారు. ఇలాంటి మూఢాచారాల నుండి అందవిశ్వాసాల నుండి వీళ్ళను బయట పడేయాల్సిన బాధ్యత మొత్తం ఈ నిర్మూలన కోరుకొనే ప్రతి కార్యకర్తపైనా ఉంది.

1.6.11. బగత

మన రాష్ట్రంలో బగత తెగ విశాఖపట్టణం జిల్లా పరిసర ప్రాంతాలలో ఉన్నారు. వీరి మాతృభాష తెలుగు అయినప్పటికీ సమీప రాష్ట్రం ఒరిస్సా కావటం వల్ల వీరికి ఒరియా భాష కూడా వస్తుంది.

"వీరి వంశంలోని వారు గోల్కొండ నవాబుల అధికాల వద్ద సైనికులుగా సేవ చేసినవారట. కనుక 'భక్త' అని వారితో అనిపించుకున్నారట. కాలక్రమేణ భక్త కాస్త మార్పుతో భగతగా తర్వాత బగతగా రూపాంతరం చెందింది. ప్రతితెగ పేరులో ఒకటిగా కన్పించినా వారిలో అనేక గోత్రాలు , వంశాలు ఉంటాయి. అలాగే వీరిలో కూడా ఉంటారు. ఈ తెగలోని కొన్ని గోత్రాలు – కొర్ర, కిల్లో, గొల్లోరి, వంగి."[32] వ్యనసాయమే వీరి ప్రధాన వృత్తి. అదీకాక వ్యవసాయ సేకరణ వారికి జీవనాధారం. ఉమ్మడి కుటుంబాలకన్నా చిన్న కుటుంబాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. వీరిది పితృస్వామిక వ్యవస్థ (పురుషుడు/తండ్రి యజమాని). కానీ కొడుకులు లేని సందర్భాలలో తండ్రి ఆస్తి కూతుళ్ళకు వస్తుంది.వీరికి వివాదాలు తీర్చడానికి తీర్పులు చెప్పడానికి పెద్ద మనుషులతో కూడిన ఒక బృందం ఉంటుంది. వీరే తీర్పులు చెప్తారు. ఈ తెగ ఆ తీర్పును శిరసావహిస్తుంది.

వీరు గ్రామ దేవతలను పూజిస్తారు. అలాగే వర్షాల కోసం, మంచి పంటలు కోసం 'జకర దేవతలను' పూజిస్తారు. బలి దేవతలనేవారు కూడా ఉన్నారు. అలాగే ఒక్కో పంట కోసే సందర్భాన్ని ఒక్కో పండుగగా జరుపుకుంటారు. (కంది కోత, మామిడికోత, కొర్రకోత, సాయకోత మొదలైనవి.)

వివాహాల్లో సంప్రదాయపరంగా అనేక రకాలుగా పెద్దలు మాట్లాడుకుని కుదర్చడమే ఎక్కువగా జరుగుతుంది. పెళ్ళిళ్ళు మాత్రం వరుడి ఇంట్లో జరుగుతాయి. కన్యను ఇచ్చినందుకుగాను ఆడపిల్ల తండ్రికి మగపిల్లాడి తండ్రి కొంత కట్నం సమర్పించుకునే ఆచారం ఉంది.

అలాగే మారుమూల కొండకోనల్లో నివసించే ఆ గిరిజన తెగలో కూడా అనేక రకాల సంస్కారాలు నిర్వహించాలనే పద్ధతి ఉంది. పురిటిమైల పాటించే విధానం ఉంది. అలాగే వారి గ్రామ పూజారి ఆధ్వర్యంలో పుట్టినబిడ్డకు నామకరణం జరిపిస్తారు. పురుడు దగ్గరి నుండి ప్రతి సంస్కారములు తప్పనిసరిగా జరిపిస్తారు.

1.6.12. నాయక్ పోడు లేదా నాయక్

మన రాష్ట్రంలో ముఖ్యంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలో నాయక్ పోడ్ ల జనాభా ఉన్నప్పటికీ వారికీ , వీరికీ కంచంపొత్తు లేదా మంచంపొత్తు లేవు. కానీ ఆదిలాబాద్ జిల్లాలో వీరి జనాభా అధికం. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో నివసించే నాయక్ పోడ్ లకు వ్యవసాయం, వ్యవసాయ కూలీ ప్రధాన జీవనాధారం. చిన్నతరహా అటవీ ఉత్పత్తులు సేకరించడం ద్వారా కూడ ఆదాయాన్ని సమకూర్చుకుంటారు. వేట, అడవిలో తేనె సేకరణలో పురుషులు ప్రధాన పాత్ర వహించగా, స్త్రీలు కుటుంబ నిర్వహణ, వ్యవసాయ పనుల్లో ప్రధాన భూమిక పోషిస్తారు. కొర్రలు, సామలు,ఆకుకూరలతోపాటుగాఅడవిలోలభించే పలు రకాలవేర్లు,గడ్డలను ఆహారంగా స్వీకరిస్తారు. ఇప్పసారా, తాటికల్లు వంటి మత్తు పానియాలు సేవిస్తారు.

వీరు తమకు మాత్రమే చెందిన ప్రత్యేక ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తారు. పరస్పరం 'రాం రాం'అని మర్యాదపూర్వకంగా సంబోధించుకుంటారు. మాతృభాష తెలుగు. పెద్దయ్య ద్వార జాతరను ఆదివారం, గురువారం రోజుల్లో జరుపుకోవడంతోపాటుగా హిందువుల పండుగలను కూడ ఉత్సాహంగా జరుపుకుంటారు.

నాయక్ పోడులు వివాహానికై సంప్రదాయానుసారం పలు పద్ధతులను పాటిస్తారు. వీటిలో తల్లిదండ్రుల అనుమతితో జరిగే వివాహంలో కొన్ని తంతులు విశేషంగా ఉండి ఆసక్తిని గొలుపుతాయి. "ఈ తరహా వివాహంలో వరుడు మొట్టమొదట ఐదు కోలకట్టెలను తీసుకురావాల్సి ఉంటుంది. తర్వాత 'అల్లు పట్టటం' కార్యక్రమం నిర్వహించిన మీదట కోలకట్టెలను పెళ్ళి కుమార్తె ఇంటి ముందు ఉంచుతాడు. వధువు తరుపువారు వరుడి రాక కారణాన్ని తెలుసుకుంటారు. అంతేకాకుండా వధువు పోషణభారాన్ని సక్రమంగా నిర్వహించగలడా లేదా అని తెలుసుకున్న మీదటనే వివాహానికి సమ్మతిస్తారు. దీనికి సూచకంగా చుట్ట కాల్చి చుట్టరికాన్ని చాటుకుంటారు."[33] వివాహ కార్యక్రమంలో భాగంగా పోచమ్మ దేవాలయంలో వధూవరులిరువురూ పూజించి బాసికాలు ధరించిన మీదట తలంబ్రాలు పోసుకుంటారు. తప్పెటగుళ్ళు, పిల్లనగ్రోవి తదితర సంప్రదాయ వాయిద్యాల హోరులో వివాహ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.

నాయక్ పోడుల్లో వీరి వంశ చరిత్రను వివరించే వారిని 'కొలకడు'గా సంబోధించగా ఖమ్మం జిల్లా ప్రాంతాల్లో 'కొర్రజులవాడు', కరీంనగర్ జిల్లా ప్రాంతాల్లో 'పూజారిగాడు' అని సంబోధిస్తారు.

దేవతలు

నాయక్ పోడుల జన్మ వృత్తాంతాన్ని తెలిపే ఓ పురాతన ఐతిహాస్యం అసక్తి గొలుపుతుంది. "పూర్వం పాండవుల కాలంలో దేవుడు కృపతో జన్మించిన పన్నెండు మంది దైవ ప్రార్థనలతో తరిస్తుండేవారట. ఈ విషయం తెలిసిన భీముడు వారిని ఓసారి చూడాలి అనుకున్నాడు. నారదముని దగ్గరకు వెళ్ళి వీరి ప్రార్థనలకు గల కారణమడిగాడు. ముని తెలిపిన అనుసారంగా వారి వద్దకు వెళ్ళి నా పేరు 'భావకృష్ణస్వామి'అని పలుకుతూ భీముడు గంట మ్రోగించాడు. ఆ పన్నెండు మందికి తపోభంగమై భీముడిని దండించారు. దానికి ప్రతిగా భీముడు వెంటనే పోడు పుటుకలై పుట్టి, పోడు వ్యవసాయం చేసుకుంటూ, కొర్రలు, సాములు, అటవీ ఫలాలతో కడుపు నింపుకుని బ్రతకమంటూ వారిని శపించాడు."[34] అప్పటి నుండే భీముడు వారికి ప్రధాన దైవమైనట్లుగా ఈ కథ ద్వారా తెలుస్తుంది.

లక్ష్మీదేవర,పాండవులు, ముత్యాలమ్మ, పెద్దమ్మ, మైసమ్మ, సమ్మక్క, పోచమ్మ వంటి నాయక్ పోడుల దేవతారాధనలో గణాచారిదే (పూజిరి) ప్రధాన భూమిక. వీటితో పాటుగా బోనాల పండుగ కూడ నాయక్ పోడులు జరుపుకుంటారు.లక్ష్మీ దేవరను పూజించే సమయంలో పురుషులు మహిళల వస్త్రాలను ధరించడం సంప్రదాయం. అదే విధంగా ఉడుమాతను కొలిచేటప్పుడు నాయక్ పోడులు ఉడుమును అనుకరిస్తారు. ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు విభిన్నంగా కాళ్ళు, చేతులు తాడిస్తూ లయబద్ధంగా ఎగురుతూ, ఒక్కరివైపు ఇంకొకరు దుముకుతూ నృత్యం చేస్తారు. వీటిని ముసుగు నృత్యాలని చెప్పవచ్చు. మధ్యమధ్య సంతోషంతో హీ,హై అను శబ్దాలు చేస్తూ నర్తిస్తారు.

దేవతారాధన, పండుగలు, వివాహాలు, కర్మకాండలు వంటి సందర్భాల్లో వీరు నృత్యాలు చేస్తుంటారు. వీటితో పాటుగా ఒక్కోసారి వినోదం కోసం కూడ కొన్ని నృత్యాలు చేస్తారు. ఈ నృత్య రీతులన్నీ తరతరాలుగా పూర్వీకుల నుంచి సంక్రమించినవే కావడం విశేషం. తమ దేవత లేదా దేవుడిని ప్రార్థిస్తూ నృత్యం ప్రారంభిస్తారు. నృత్యానికి సంబంధించి ఎంతకాలం చేయాలనేటటువంటి ప్రత్యేక నిబంధనలు ఏమీ లేవు.

నృత్యాలు

పురుషులు అన్ని నృత్యాల్లో పాల్గొంటారు. వీరి నృత్యాల్లో తమకు తెలియకుండానే లయను అనుసరిస్తారు. అంతేగాక సంప్రదాయ నాట్యపు జాతుల్లోని అడుగులు కనిపించడం విశేషం. నృత్య సందర్భంగా ఎలాంటి పాటలు పాడరు. నాయక్ పోడులు నృత్య సందర్భంగా డోలు, పిల్లనగ్రోవి,

డప్పు తదితర సంప్రదాయ వాయిద్యాలు ఉపయోగిస్తారు. వీటి ధ్వని, లయలకు అనుగుణంగా నర్తిస్తారు. నృత్యాల్లో పాల్గొనని సభ్యులు నృత్యకారులను చప్పట్లతో ఉత్సాహపరుస్తుంటారు.

మోకాళ్ళను వంచుతూ, గుండ్రంగా తిరుగుతూ పలు భంగిమల్లో నాట్యం చేస్తారు. ముఖ్యంగా వలయాకార, అర్ధ వలయాకార పద్ధతుల్లో నర్తిస్తారు. నాట్యంలో భాగంగా రెండు కాళ్ళతో పైకి ఎగురుతూ, మళ్ళీ ఒక కాలుతో అడుగును వేసే పద్ధతి చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ముసుగు నృత్యాల్లో త్వరత్వరగా అడుగులు వేయటమనేది ఎక్కువగా కనిపిస్తుంది. చేతులకు సంబంధించిన కదలికలు చాలా తక్కువనే చెప్పాలి. చేతి రుమాలును పైకి ఎగురవేస్తూ నృత్యం చేయడం ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా నడుము భాగపు కదలికలు చాలా ప్రాముఖ్యాన్ని వహిస్తాయి. ఒక చేయిని నడుము మీద ఉంచుకుని,మరో చేయిని పైకెత్తుతూ నృత్యం చేస్తారు. శరీరాన్నికూడూ ముందుకు, వెనుకకు వంచి నృత్యం చేస్తారు. ఈ రకంగా నాయక్ పోడుల నాట్య విన్యాసం చూడముచ్చటగా ఉంటుంది. ఉడుము ఆటలో తప్ప మిగతా నృత్యాల్లో అభినయం అంతగా కన్పించదు. ఒకసారి నృత్యాన్ని ప్రారంభిస్తే నాట్యకారులు అలసిపోయే వరకు నృత్యం కొనసాగుతుంటుంది.

పండుగలు

నాయక్ పోడు నృత్యాల్లో పోచమ్మనృత్యం, కులపండుగ నృత్యం, ముసుగు నృత్యాలు ప్రధానమైనవి. కుల పండుగలప్పుడు ఉడుము ఆట, డెగ్గాట అను మూడు వైవిధ్యాలను ప్రదర్శిస్తారు. అయితే ముసుగు నృత్యంలో ముఖ్యంగా పంచపాండవులు, పోతురాజు, శివుడు, కృష్ణుడు, పోచమ్మల ముసుగులను ఎక్కువగా ధరిస్తారు.ఈ నృత్య పరవశంలో ఒక్కోసారి ఒంటి మీద స్పృహ సైతం కోల్పోతారు. ఈ నృత్యం బెంగాలులోని 'చౌ' నృత్యాన్ని పోలి ఉంటుంది. నాట్యంలో భీముడు, కృష్ణుడు పాత్రధారులకు నీలంరంగుముసుగులు,నకుల,సహదేవులకు పసుపుపచ్చరంగు ముసుగులు, పోచమ్మ పోతురాజులకు ఎరుపురంగు ముసుగులను వినియోగిస్తారు. ఒక్కోసారి పాము నృత్యాన్ని కూడా ప్రదర్శిస్తారు.సింహం, పులి అడుగులను కూడ అనుకరిస్తారు. ముసుగు నృత్యంలో అలంకరణ ఎక్కువ. తలపాగా, కాళ్ళకు గజ్జెలు కట్టుకొని చేతిలో రుమాళ్ళు, ధూపం వెయ్యటానికి అనుకూలమైన సాధనాలను వినియోగిస్తు నృత్యం చేస్తారు. పురుషులు ఒక్కొక్కపుడు చీర, రవికలు ధరించి నర్తిస్తారు. నాయక్ పోడుల సంగీతంలో స్త్రీలు పాటలు పాడటమనేది విరివిగా కనిపిస్తుంది. వివాహ సమయాల్లో పోచమ్మ దగ్గర పాడే పాటలు పాండవులు, బతుకమ్మ పాటలు, పైడి ముగ్గు పాట,అదే విధంగా హోలీ పండుగ జరుపుకొనే సమయాల్లో కాముని పాటలను పాడతారు. ఈ విధంగా కుల

పండుగలు,పెద్దమ్మజాతర, పలుపండుగల సందర్భాల్లోను,దేవాలయ ప్రాంగణంలో నాయక్ పోడులు తమ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేట్లుగా సంగీత నృత్యాలతో ఎంతో ఆనందిస్తారు.

1.6.13. జాతపులు (కోదులు, సామంత)

జాతపులు మన రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలోని కొండ ప్రాంతాలలో జాతపులు సవరలతో కలిసి సహజీవనం సాగిస్తుంటారు. ఈ రెండు తెగలు కూడా పక్కపక్క గ్రామాల్లోనైనా లేదా ఒకే గ్రామంలో వేర్వేరు చోట్లైనా నివసిస్తుంటారు. జాతపులు బల్లపరపు భూములనూ, నీటివసతి ఉండే భూములనే ఎక్కువగా ఎంచుకుంటారు. అక్కడ వరి పండిస్తారు. అంత బాగా పండని, వ్యవసాయ యోగ్యంకాని కొండ ప్రాంతాలను జాతపులు సవరలకు వొదిలి వేస్తారు. "వాస్తవానికి జాతపులు కోంద్ తెగకు చెందినవారే అయినప్పటికీ ఎక్కువ మంది తెలుగే మాట్లాడతారు. ఏదో కొద్దిమంది జాతపులు మాత్రం కోందుల భాష అయిన 'కుయ్' మాట్లాడతారు. ప్రధానంగా నాగలితో స్థిర వ్యవసాయం చేసే సవరలు, అక్కడక్కడా వ్యవసాయ యోగ్యంకాని ఎగుడుదిగుడు కొండ భూముల్లో పోడు వ్యవసాయం కూడా చేస్తారు. ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని జిల్లాల్లో, పక్కనే ఉన్న ఒరిస్సాలోని కొన్ని ప్రాంతాల్లో కనిపించే జాతపులు జనాభా సుమారుగా 80 వేల దాకా ఉంటుంది."[35]

పండుగలు

ప్రధానంగా సవరల పండుగలు చనిపోయిన వారి ఆత్మతృప్తికి జరుగుతూ ఉంటే, జాతపుల పండుగలు వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించిన పండుగలుగా ఉంటాయి. కందికొత్త, తీగకొత్త, పుప్పి పండుగ కొన్ని పండుగలు.

కందికొత్త

ఇది సాధారణంగా నవంబరు నెలలో చేస్తారు. పూర్వం నుండీ గ్రామాల్లో వీరు ఒక దేవతను కొలుస్తారు. ఆ దేవత పేరు జాతక దేవత. ప్రతి గ్రామంలో ఒక రాయిని పాతుతారు. దీనినే గ్రామతల్లి లేదా జాతక దేవత అని పిలుస్తారు. దీనికే పండుగ చేస్తారు. కొన్ని సందర్భాలలో కొన్ని గ్రామాల ప్రజలంతా కలిసి ఒకే దగ్గర ఈ పండుగ జరుపుతారు. దీసరమ్మ (జ్వరాలు,జబ్బులు వస్తే ప్రశ్నవేసి జబ్బులు బాగుచేసేది), నాయుడు (గ్రామపెద్ద), దీసరి (ముహూర్తాలు చెప్పేవారు), పేసిని (తలయూరు, నాయుడు చెప్పింది చేస్తాడు) ఈ నలుగురి సమక్షంలో జాతక దేవతను పూజిస్తారు. ఈ పండుగ 9 రోజులు చేస్తారు. ఆవు, మేక, పందిని బలిస్తారు. సవరలకు వీళ్లకు తేడా దున్నపోతులను బలిచ్చే ఆచారం జాతపులలో లేదు. బలి అయిన తర్వాత నూకాలమ్మ లేదా అసరమ్మ గుడి దగ్గర ఆ వెదురు కర్రను విడుదల చేస్తారు.

కొన్నెం పండుగ

అటవీ ఉత్పత్తుల ఫలసాయాలు భుజించడానికి ముందు ఈ పండుగ జరుపుతారు. ఈ పండుగ జరపందే వీరు అటవీ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోరు. కోడి, పందులలో ఏదో ఒక దాన్ని జాకరమ్మకు బలి ఇచ్చి ఈ పండుగ చేస్తారు.

పెంకకొత్త

మామిడిపండు తినేముందు ఈ పండుగ చేస్తారు. దీనికి కూడా ఆవుని, కోడిని బలిచ్చి, పెంక జిగురును జాకరమ్మకు నైవేద్యం పెట్టి అప్పుడు మాత్రమే మామిడి పండ్లను తింటారు.

పుప్పి పండుగ

సంక్రాంతి తరువాత జరిగే పండుగ. ఈ పండుగ చేయకుండా ఏజెన్సీలో జాతపులు కందులు వేపరు. దీనికి కోడిని బలిస్తారు. బలి ఇచ్చిన మరుసటి రోజు మొదటిగా కందులు వేపుతారు. దీని తర్వాత అడవికి వెళ్ళి కొండచీపురు కొట్టి తెస్తారు. ఈ పండుగ జరపకముందు కొండచీపుర్లు తేవడం నిషిద్ధం. ఈ ఆచారం పాటించకపోతే ఊరికి సంబంధించి జన్నోడి పశుసంపదను పులి తినేస్తుందని జాతపులు విశ్వాసం.

వివాహాలు

జాతపులలో పిల్ల , పిల్లాడు నచ్చితే కలిసి జీవిస్తారు. ఇష్టం లేకుండా తీసుకువెళ్తే కొట్లాటలు, ఖూనీలు కూడా జరుగుతాయి. వీటిని తీర్చడానికి కులపెద్దలు ఉంటారు. నాయుడు, దాసరి, పెద్దల సమక్షంలో తగవులు పరిష్కారం అవుతాయి. జరిమానాలు విధిస్తారు. అయితే ఈ జరిమానా డబ్బులు కూడా సారా తాగడానికి ఖర్చు పెడతారు. రానురాను సంస్కారం పెరిగిన తర్వాత పిల్లను అడగడం ప్రారంభమైంది. "జాతపుల్లో ఓలి, కట్నం రెండూ లేవు. దీసరి (పురోహితుడు) ముహూర్తం పెట్టి పెండ్లి చేస్తాడు. గాజులకు, పూసలకు 12 రూపాయలు, పందిరి వేసుకోవడానికి 12 రూపాయలు, కులపెద్దలకు 12 రూపాయలు ఇవ్వడం జరిగేది."[36] ఈ డబ్బులతో కూడా సారా త్రాగేవారు. వరి అన్నం తక్కువ. కొర్ర అన్నం, సామ అన్నం తినేవారు.

వ్యవసాయం

పల్లపు ప్రాంతాలలో భూమిని కల్గి ఉండేవారు. పోడు వ్యవసాయం కూడా చేసేవారు. ఎడ్లు, నాగలి ఉపయోగిస్తారు. అరటి, గుమ్మడి, వరి, కొర్రలు, సామలు, ఊదలు పండిస్తారు.

1.6.14. గదబ

ఆదిమజాతికి చెందిన గదబలు మన రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలో అధికంగా నివసిస్తున్నారు. థర్ స్టన్, రంగాచారిల ప్రకారం "గదబలు జయపూర్ రాజులకు పల్లకీలు మోసేవారు. అందుకే వీరిని బోయ గదబలుగా పిలుస్తారు."[37]ఆధునిక కాలంలో వీరు అన్ని రకాల వృత్తులు చేపడుతున్నప్పటికీ అధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దీనితో పాటుగా అటవీ ఫలసాయాన్ని సేకరిస్తారు. ఇప్పకాయల నుండి నూనెను సంగ్రహిస్తారు. గదబ మహిళలు ఇంటి బాధ్యతలు నిర్వర్తించడం, అటవీ ఫలసాయ సేకరణతో పాటుగా వ్యవసాయ పనుల్లోనూ భర్తకు సహకరిస్తారు.

గదబలు అడవి జంతువులను తమవంశ నామావళి గుర్తులుగా నిర్ణయించుకుంటారు. ఉదాహరణకు చేప, పులి, పాము, ఎలుగుబంటి, కుక్క, చిలుక, గద్ద మొదలైనవి. ఒకే ఇంటి పేర్లు గలవారిని అన్నదమ్ముల వరుసగా భావించి వీరి మధ్యన వివాహాలు అంగీకరించరు. పెద్దల అంగీకారంతో కుదిర్చిన, ప్రేమ, సహపలాయనం, ఇల్లరికం వంటి గిరిజన సాంప్రదాయక పద్ధతుల్లో వివాహాలు జరుపుతారు. ఈ సందర్భంగా నృత్యగానాలకు విశేష ప్రాధాన్యం ఉంటుంది. వివాహాది శుభకార్యాలతోపాటుగాఋతువులమార్పు.దేవతారాధన,వ్యవసాయం,మరణంవంటి సమయాల్లోను పలు నృత్య రీతులు ప్రదర్శిస్తారు. వీరికి నృత్యం తరతరాలుగా వంశపారంపర్యంగా సంక్రమించిందే తప్ప ప్రత్యేక తర్ఫీదు పొందడం ద్వారా అభ్యసించడం అంటూ ఉండదు.

దేవతలు

దేవతారాధకులైన గదబ దేవతలు ముఖ్యంగా తాకురాణి, భూదేవత, సంకుదేవత, పూరీ జగన్నాథుడు,పెద్ద దేవుడు, మోదకొండమ్మ, భూలోకమ్మ, గణికలమ్మ, జకర దేవత, ఇప్ప పోలమ్మ వంటి తదితర దేవతలను భక్తిగా ఆరాధిస్తారు. వీరితోపాటుగా శేష జీవులైన తమ పూర్వీకులను కొలుస్తారు. వీరు దయ్యాలై తమ చుట్టూ సంచరిస్తూ తమను సన్మార్గంలో నడిపించేందుకు దోహద పడతారని గదబల ప్రగాఢ విశ్వాసం. స్థానికంగా ఉండే చెట్లు, రాళ్ళను తమ దేవతల ప్రతిరూపాలుగా విశ్వసించి భక్తిగా మొక్కులు తీర్చుకుంటారు. ప్రత్యేక స్థానంలో ఉంచిన కుండను కూడా దేవతా ప్రతిరూపంగా ఉత్సవాలను నిర్వహిస్తారు. దీనికిగాను తగు సమయాన్ని నిర్ధారించి స్థానిక గ్రామ పూజారి (వెజ్జు) గ్రామస్తుల సమక్షంలో ప్రకటిస్తారు.

"గ్రామ దేవతను 'ఉండి' అంటారు. ధర్మదేవి దంతేశ్వరి, అశ్విపమ్మ , జక్కెరమ్మ, పాత దేవత, నాతేరమ్మ అనేవాళ్ళు అటవీ దేవతలుగా ఆరాధించబడతారు. జోగిని, జాతక అనే రెండు తాటాకు గ్రంథాల ఆధారంగా తమ దేవతల ఉత్సవాల నిర్వహణకు మంచి రోజుని నిర్ణయిస్తారు."[38]

పండుగలు

గదబలు పండుగలు సైతం ఉత్సాహంగా, ఘనంగా జరుపుతారు. వీటిలో ముఖ్యమైనవి ఏటెల పండుగ, ఆషాడ పండుగ, బందపూర్ణ (కొర్రకొత్త) పండుగలు. ఏటెల పండుగ అనంతరం తమ వ్యవసాయ పనులు నిర్వహించడాన్ని గదబలు అనాదిగా పాటిస్తున్న ఆచారంగా ఉండడం విశేషం. ఇంకా వీరు మొట్టమొదటగా అందుకొన్న ఫలసాయాన్ని తమ ఇష్ట దైవాలకు సమర్పించిన తరువాతనే ఆహారంగా స్వీకరిస్తారు.

ఉదాహణకు కొర్రకొత్త పండుగ (ఈ సందర్భంగా తమ వ్యవసాయ పొలాల్లో ఫలసాయంగా వచ్చిన కొర్రలను మొదటగా దేవతలకు నైవేద్యంగా సమర్పించుకుంటారు). విశేషమైన ఈ ప్రత్యేక సమయాల్లో గదబలు పలు నృత్యగానాలతో ఆనందంగా సంబరాలు జరుపుకుంటారు. ఇవి వారినే కాక చూపరులకు సైతం ఎంతో వినోదాన్ని కలిగిస్తాయి.

సమయ సందర్భాలను అనుసరించి గదబలుచేసే నృత్యాల్లో ఆయా పరిస్థితులను అనుకరిస్తుంటారు. ఒక విధంగా నృత్యం వారి జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. వీరు అధికంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. కనుక నృత్యాల్లోసైతం గింజలు చల్లుతున్నట్లు, మొక్కలు నాటుతున్నట్లు, పెట కోతలు వంటి మొదలైన ఘట్టాల అభినయ ప్రదర్శనలు చోటు చేసుకోవడం విశేషం.

గదబల పండుగల్లో వ్యవసాయానికి సంబంధించి పిల్లి పండుగ ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వ్యవసాయానికి సంబంధించి రెండు రకాల నృత్య రీతులు ప్రదర్శిస్తారు. థింసా, దుండ్. దుండ్ అబ్బాయిలు రెండు సముదాయాలుగా రెండు చట్రాలుగా ఏర్పడతారు. మొత్తం సమారుగా 20 లేక 30 మంది పాల్గొంటారు. గదబలు చేసే నృత్యాల్లో అధికంగా స్త్రీలు పాలుపంచుకోవడం విశేషం. పురుషులు సాంప్రదాయకనృత్యాల్లో పాల్గొంటారు.ఈ విధంగా శాస్త్రీయనృత్యానికి మూలం గిరిజనుల నృత్యాల్లోనే ఉన్నట్లు అనిపించడం విశేషంగా చెప్పుకోవచ్చు.

1.6.15. గొత్తికోయలు

గొత్తి కోయలు "మన రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలోని భద్రాచలం , బూర్గంపాడు, ముల్కలపల్లి, చర్ల, దమ్ముగూడెం, చింతూరు, సి.ఆర్.పురం, కూనవరం తదితర మండలాల్లో సుమారు 35 గ్రామాలలో 5000 మంది 600 కుటుంబాలుగా జీవనం సాగిస్తున్నారు. వీరు పలు అటవీ ప్రాంతాలలో అడవిని నరికి నివాసాలు ఏర్పరుచుకొని, ఆ ప్రాంతంలో పారే కొండవాగులకు అడ్డుకట్టలు వేసి వ్యవసాయం చేస్తున్నారు."[39] అని కెచ్చెల రంగారెడ్డి పేర్కొన్నారు.

అటవీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో గొత్తికోయలు ఎక్కువ శాతం సంచార జీవనం సాగిస్తుంటారు. నల్లగా, పొట్టిగా, దృఢంగా ఉండే వీరు గోచి పెడతారు. మరికొందరు అంగవస్త్రాలు (టవలు లాంటి పల్చటి బట్ట) మొలపై చుట్టుకుంటారు. చొక్కాలుగానీ, బనియన్లుగానీ తొడగరు. స్త్రీలు ఒక చీరనే ఒంటి మొత్తాన్ని కప్పివుంచుతారు. లేదా లుంగీనే కట్టుకొని జాకెట్టు తొడుగుతున్నారు. అయితే ఇప్పుడిప్పుడు మైదాన ప్రాంత గిరిజన మహిళలవలే కొందరు గొత్తికోయ యువతులు చీరెలు, జాకెట్లు వేసుకుంటున్నారు. స్త్రీ, పురుషులు మోదుగు, తునికి ఆకు చుట్టలు, పిల్లపుగాకుతో చుట్టి తాగుటకు అమితంగా ఇష్టపడతాడు. వీరు అడవుల్లో చిన్న చిన్న ఇండ్లు నిర్మించుకొని పోడు నరికి వరి, జొన్న, రాగులు, ఇతర పంటలు వర్షాధారంగా పండించి జావా, అంబలి, గట్క,అన్నం తిని జీవనం సాగిస్తున్నారు. అటవీ ఉత్పత్తులను కూడా సేకరిస్తున్నారు. వీటిని దళారులు, వ్యాపారులు తక్కువ ధరలకు కాజేస్తున్నారు.

అడవుల్లో వీరు జంతువులు, పక్షులను బాణాలతో వేటాడి ఆహారంగా తింటారు. వేట వీరికి మహాఇష్టం. బాణాలు సరిగా వేయటంలో అత్యంత నేర్పరులు. విల్లంబుల విషయంలో గిరిజనులందరికి వీరు గురువులు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా, గొత్తికోయల జీవనంలో ఎన్నో బాధాకరమైన సంఘటనలు ఎదుర్కొంటున్నా వారి సమిష్టి జీవనం సంప్రదాయాలు దాదాపుగా చెక్కుచెదరలేదు. వ్యవసాయం, వేట, కష్టసుఖాలన్నిటిలో అందరూ భాగస్వాములయ్యే ఈ పద్ధతి వారికెంతో సంతృప్తిని ఇస్తున్నది. పోడు నరికేటప్పుడు, ఊరు నిర్మించుకునేటప్పుడు, సాగునీరుకై కాలువలు మళ్ళించేటప్పుడు, పంటలు పండించటంలో, అన్నీ సమిష్టి శ్రమతోనే జరుగుతాయి. వచ్చిన పంటను సమంగా పంచుకుంటారు. వేటలోనూ అదే పద్ధతి అనుసరిస్తారు. అయితే, ఇటీవలె వారిపై జరుగుతున్న పోలీసు, ఫారెస్ట్ దాడులు వారి సంప్రదాయ జీవన పద్ధతులను దెబ్బతీస్తున్నాయి.సమిష్టి జీవనం క్రమంగా విచ్ఛిన్నమవుతున్నది. ఇది వారిని ఎంతగానో బాధిస్తున్నది.

పాపం ! లోకమంటే తెలియనివారు ఎంత కష్టపడా, ఏమీ లేకపోయినా రాత్రిపూట రేల పాటలు, నృత్యాలతో చాలాసేపు యువతీ యువకులు గడుపుతారు. పగలంతా చేసిన కష్టం మర్చిపోతారు. వీరికి విద్య తెలియదు. ఆవిధంగా ప్రతి ఏటా నవంబర్ – డిసెంబర్ నుండి మార్చి చివరి వరకు పగలు మిరపచేలలో, రాత్రి రోడ్ల వెంటగల చెట్ల కింద వీరి మకాంలు భద్రాచలం డివిజన్ లో కనబడతాయి.

దేవతలు - పండుగలు

గొత్తికోయలు ప్రకృతిని దైవంగా భావిస్తారు, కొలుస్తారు. అడవి జంతువుల ఆకారంలో మట్టి బొమ్మలు చేసి ఒక పూరింటిలో పెట్టి కొలుస్తారు. ఇవేగాక వేటకు ఉపయోగించే బల్లెం, దంతం, జంతుకొమ్ములను కూడా వీరు పూజిస్తారు. దేవతలను పూజించడానికి, పండగలు జరుపుకోవడానికి

ఒక పూజారిని నియమిస్తారు. తాను కొన్ని నియమ నిబంధనలతో జీవించాల్సి ఉంటుంన్నందున పూజారిని గొత్తికోయలు గౌరవిస్తారు. వ్యవసాయ పనులు ప్రారంభించే సమయంలో జరిపే విత్తనాల పండుగ, పంటచేతికొచ్చే సమయంలో జరిపే కొత్తల పండగ వారికెంతో ముఖ్యమైంది. వీరెక్కడున్నా తమ గ్రామం చేరుతారు. సమిష్టిగా జరుపుకుంటారు. ఈ పండుగల సందర్భంగా గూడేలన్నీ పొడవాటి, బరువైన కొయ్య డోళ్ళతో,కొమ్ము డ్యాన్సులతో ఆడా, మగ తేడా లేకుండా, ఆటపాటలలో మునిగిపోతారు. పండుగల సందర్భంగా కొండదేవరలను కొలుస్తారు. గ్రామ పొలిమేరల వద్ద వేప మండలతో తోరణాలు కడతారు. వారు నమ్ముతున్న దుష్టశక్తులు గ్రామంలో అగుడుపెట్టకుండా మంత్రించిన నీళ్ళు చల్లుతారు.

మూఢనమ్మకాలు

గొత్తికోయలకు మూఢనమ్మకాలు ఎక్కువ. వీటికి ఎంతో ప్రాధాన్యత కూడా ఇస్తారు. వ్యవసాయంతోపాటు కష్టనష్టాలు సమంగా పంచుకోవడం, సమిష్టి జీవన వ్యవస్థను కొనసాగించడం గొత్తికోయల ప్రత్యేతక. గిరిజనుల ఆచారాలు, కట్టుబాట్లు, ప్రకృతినే పూజించడం వారిసాంప్రదాయం. ప్రతి గ్రామాల్లో చిన్న పూరింట్లో వెలసిన దేవుళ్ళు ప్రకృతికి సంబంధించినవే కావడం విశేషం. గుర్రం, ఏనుగు, జింక, ఆది మానవుడు వంటి బొమ్మలు, వీటి మధ్యలో శూలం, బళ్ళెం వంటి వస్తువులు, ఇనుప గొలుసులు, ఒక వరసలోపెర్చి వాటిని ఆరాధించడం వారి దినచర్యలో ఒక భాగం. పూజారిగా భావించే ఒక పెద్ద మనిషి గిరిజనులు చేసుకునే పండుగలు, పబ్బాల సమయంలో వినూత్నరీతిలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ దేవతలతోపాటు బస్తర్లోని దంతెవాడ గ్రామంలో వెలసిన 'మాయిలి' దేవతను గిరిజనులు ఆరాధిస్తారు. వీరు పూజించే దంతెవాడ గ్రామంలోని మాయిలి దేవతకు నరబలి ఇచ్చే ఆచారంకూడా గతంలో ఉండేది.

రోగాలకు ఆకుపసర్లు, చెట్లవేర్లు, చెక్క మందులపై ఎక్కువగా ఆధారపడేవారు. మంత్రాలకు జబ్బులు నయమవుతాయని వీరి విశ్వాసం. చేతబడులంటే మరీ నమ్మకం. ఎర్రమాలి,మైసమ్మ వీరి కుల దేవతలు. ఇంటి పేర్లను బట్టే చాతబుడ్డి, పుంగో, రోంగో, దుగ్గూరు తదితర దేవతలను కొలుస్తారు. "పంటలు బాగా పండాలన్నా, వర్షాలు బాగా కురవాలన్నా, వారి తెగ ఆరోగ్యంతో ఉండాలన్నా పూర్వం నరబలి ఇచ్చే వారనే ప్రచారం ఉంది. నరబలి సాధ్యం కాకపోతే, రాత్రి పూట నిద్రిస్తున్న వ్యక్తుల వద్దకు వెళ్ళి ఏదైనా చెట్టు ముల్లుతో పొడిచి నెత్తురు చుక్క తీసి వారి దేవత ముందు పెడతారనే ప్రచారం కూడా ఉంది. దీనినే వారు 'రెల్లిపొడుపు'"[40]అంటారు.

ఆచార వ్యవహారాలు

గొత్తికోయలకు గోత్రాలున్నాయి. గోత్రాలలో అనేక కుటుంబాలున్నాయి. వీరిలో కుటుంబం ప్రాథమిక నిర్మాణంగా చెప్పవచ్చు. వీరి కుటుంబాలు సాధారణంగా చిన్నవిగానే ఉంటాయి. కొన్ని పెద్దవిగా కూడా ఉంటాయి. కుటుంబ పెద్దకు తిరుగులేని అధికారాలుంటాయి. వీరి కుటుంబంలో పురుషులు వ్యవసాయం, వేట నిర్వహిస్తారు. స్త్రీలు ఇంటి పనులు చేస్తారు. గొత్తికోయలు ఏకపత్నీ వ్రతులు. అయితే భార్యకు సంతానం కలగనప్పుడు మరో వివాహం చేసుకోవచ్చు. అలాగే వీరిలో కాస్త సంపదగల వారు తమ హోదాకు నిదర్శనంగా ఇద్దరు – ముగ్గురు భార్యల్ని కలిగివుంటారు. భర్త మరణిస్తే మరిదిని పెళ్ళి చేసుకోవాల్సి ఉంటుంది. అలాగాక, వేరే వారిని చేసుకోదలిస్తే పెళ్ళి సమయంలో ఆయిన ఖర్చులు భర్త సోదరుడు (మరిది)కి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే భార్య మరణిస్తే భార్య సోదరి (మరదలు)ని పెళ్ళి చేసుకొనే పద్ధతి వీరిలో ఉన్నది. వీరిలో దూరపు బంధువులనే వివాహం చేసుకొనే పద్ధతి ఉన్నా, బాల్య వివాహ పద్ధతిలేదు. విడాకులు తీసుకోవడం వీరిలో సులువు. అలాగే స్త్రీలు విడాకులు పొందటం కూడా తేలికే.

రేల పదానికి గొత్తికోయలకు అవినాభావ సంబంధం ఉంది. కోయ భాషలో రెల అంటే అడవి మరియు వెన్నెల అనే అర్థాలున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా కష్టాలు, కన్నీళ్ళు,ఆనందం పెల్లుబికినప్పుడు రేల పాటల ద్వారా వారి భావాన్ని వ్యక్తీకరించుకోవడం తరతరాలుగా వస్తున్న ఆచారం. "రేల పేరుతో అడవుల్లో ఉండే ఒక చెట్టు కిందనే భీముడు హిడింబి అనే గిరిజన స్త్రీని ప్రేమించాడని గొత్తికోయల ప్రగాఢ నమ్మకం. వారి సంతానమైన ఘటోత్కచుడిని వీరు పూజిస్తారు."[41]

వీరు ప్రశాంతమైన మనస్సు గల శ్రమజీవులు. ముందుగా వీరు ఎవరిని ఏమి అనరు. వీరిని ఎవరైనా రెచ్చగొట్టినా, ఇబ్బంది పడేలా తమ వైపు చూసినా, వారి గురించి ఏవో చెప్పుకుంటున్నట్లు భావించినా కోపడతారు. ప్రాణాలను సహితం లెక్కచేయరు. వీరు తెగింపు స్వభావం గలవారు.

1.6.16. కొలాములు

కొండరెడ్లు నివసిస్తున్న ప్రాంతానికి సరిగ్గా 250 మైళ్ళ దూరంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో కొంతకాలం క్రితం 'కొలాముల' అనే తెగ నివసిస్తూ ఉండేది. కొలాములు కూడా దాదాపు కొండరెడ్లను పోలి ఉంటారు. "కొలాములు గోండిభాషకు దగ్గరగా ఉండే ద్రవిడ భాషా కుటుంబానికి చెందిన భాష మాట్లాడతారు. కొలాములను వాళ్లభాషలో 'కొలావర్లు' అని వ్యవహరిస్తారు. అటవీ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిజర్వ్ డ్ ఫారెస్ట్ విధానం వల్ల కొలాముల సంస్కృతి, ఆచార వ్యవహారాలు, జీవన విధానం – మొత్తంగా వారి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది."[42]కొలాముల పోడు

పద్ధతికీ, కొండరెడ్ల పోడుకూ చిన్నచిన్న వ్యత్యాసాలు కనిపిస్తాయి. కొండరెడ్లు గుంతలు తవ్వే కర్ర సహాయంతో పోడుచేస్తే కొలాములు చిన్న పారను ఉపయోగిస్తారు. ఈ పారకు ఇనుప ముక్కు, పిడికిలి ఉంటాయి. ఇదే పరికరాన్ని కొలాములు చదును చేసేందుకూ, విత్తులు నాటేందుకు రెండు రకాలుగా ఉపయోగిస్తారు.

గోండులతో,పరధాన్లతోమాట్లాడేటప్పుడుకొలాములు'గోండీ'లోమాట్లాడతారు.లాములలో చాలా మందికి గోండీ భాష పైన మంచి పట్టు ఉంటుంది. ఆదిలాబాద్ జిల్లాలోని తూర్పు ప్రాంతంలో కొన్ని కొలాము సముదాయాలుండేవి. వాళ్లిప్పుడు వాళ్ళ భాషను పూర్తిగా వదిలేసి తెలుగులోనే మాట్లాడుతుంటారు. అలాగే మహారాష్ట్రలోని 'కిన్వల్' తాలూకాలో కూడా కొన్ని కొలాము సముదాయాలు ఉన్నప్పటికీ వాళ్ళంతా మరాఠీలోనే మాట్లాడతారు. తమ భాషను వదిలేసిన ఈ తరహా కొలాము సముదాయాలు ఒకరితో మరొకరు కనీసం మాట్లాడుకోలేరు. ఈ రెండు సముదాయాలలోను గోండీ అస్సలు రాని కొలాములు కూడా ఉన్నారు.

సామాజిక వ్యవస్థ

కొలాముల సామాజిక వ్యవస్థలో పరంపరాగతమైన భౌగోళిక సరిహద్దులు, సామాజిక ఆలయాలూ ఉంటాయి. కొలాములు ప్రధానంగా ఆ సమూహంలో వున్న వాళ్లను కాకుండా బయటి సమూహాలకు చెందిన కొలాములనే పెళ్లి చేసుకుంటారు. వరసలు తండ్రి పరంగా నిర్వచించ బడుతుంటాయి. కొలాములు అంతా చిన్నచిన్న సమూహాలుగా జీవిస్తున్నప్పటికీ వాళ్లంతా పండుగలను, క్రతువులను జరుపుకునే సమయంలో మాత్రం వారి గణదేవత అయిన'ఆయక' దేవాలయంలో సామూహికంగా జరుపుకుంటారు. గోండీలో కొలములు దేవతను 'భీమల్' అని వ్యవహరిస్తారు. కొలాములు నివసించే చిన్న సమూహాలన్నింటికీ వేర్వేరు పేర్లుంటాయి. చాలా సందర్భాల్లో ఈ పేర్లన్నీ కూడా గోండుల సమూహాల పేర్లను పోలి ఉంటాయి.

రిజర్వ్ డ్ ఫారెస్ట్ ల పేరుతో బలవంతంగా గెంటేసిన ఆదిమవాసుల్లో కొలాములు కూడా ఉన్నారు. అలా చెల్లా చెదురైన కొలాము తెగలు ఏ పండుగకో, పబ్బానికో రిజర్వ్ డ్ ప్రాంతంలోని వీరిగత జీవితానికి అవశేషాలుగా మిగిలిపోయిన ఆయకగణదేవత ఆలయంలో కలుసుకుంటారు. ఆయకగణ దేవాలయంలో మరణించిన వారికోసం కొలాములు క్రతులు నిర్వహిస్తారు.ఈ దేవాలయాల సంరక్షణ ఆ సమూహంలోని పూజారి బాధ్యత. పూజారులంతా వంశపారంపర్యంగా ఒక కుటుంబం నుంచే తయారవుతారు. పూజారులంతా మగవాళ్లే. మూడు, నాలుగేళ్ల కొకసారి మాత్రం ఆయక గణదేవత విగ్రహాలను తీసుకుని కొలాములు, గోండులు నివసించే గ్రామాలన్నీ తిప్పుతుంటారు. ఇలా దాదాపు 20 మైళ్ల చుట్ట ప్రక్కలవున్న కొలాము, గోండులు నివాసాలన్నీ తిరిగి

వస్తారు. ఆపదలో ఆదుకుని, మన్ననలు, ప్రార్థనలు విని తీర్చే దేవత ఒక్కడేనని బలంగా చెబుతున్నప్పటికీ వేర్వేరు ప్రాంతాల్లోని వివిధ ఆలయాల్లో వేర్వేరు పేర్లతో పిలుస్తుండటం గమనించవచ్చు.

దేవతల కోపాలు చల్లార్చడంలో, జరగబోయేది ముందుగా చెప్పడంలో కొలాములు ఆరితేరిన వారు అన్నఖ్యాతి ఉంది. ఇందువల్లే చాలా గోండు సమూహాలు కూడా తమ పండుగలు, సాంప్రదాయాలు, క్రతులు జరిపించే బాధ్యతను కొలాములకే అప్పజెప్పారు. మరీ ప్రత్యేకించి గోండులు తమకు, తమ సముదాయాలకు సమీపంలో నివసించే కొలాము పూజారులకే కొండదేవతల, అడవి దేవతల పూజా బాధ్యతను అప్పగిస్తుంటారు. ఈ కారణంగా కొలాము తెగను గోండులు 'పూజారి' అని వ్యవహరిస్తారు.

1.6.17. కోటియా

ఆంధ్రప్రదేశ్ లో "కోటియా తెగవారు విజయనగరం, విశాఖపట్టణం జిల్లా అడవుల్లో నివసిస్తారు. 1991 జనాభా లెక్కల ప్రకారం వీరి సంఖ్య 41,591. ఇందులో పురుషులు 20,418, స్త్రీలు 21,173"[43] ఉన్నట్లు గణాంకాలు చెప్తున్నాయి.

కోటియా తెగవారు మళ్ళీ నాలుగు వర్గాలుగా విభజించబడ్డారు.వారిని 1.బోడో కోటియాలు, 2.సానో కోటియాలు, 3.పుటియాలు, 4.ధులియాలు. పాడేరు ప్రాంతంలో ఉండే కోటియాలను దొరలని కూడా అంటారు. వీరు ఆ ప్రాంతపు 'బగతే' తెగవారితో సమానులుగా చెప్పుకుంటారు. వారి సామాజిక జీవనంలో తమకన్నా కాస్త ఉన్నత స్థానంలో ఉన్న 'బగత'ఇంటనే వీరు తింటారు తప్ప ఇంకెక్కడా ఎవరిళ్ళలోను భోజనం చేయరు. ఇది విశాఖజిల్లా కోటియాల పద్ధతి. కానీ ధులియాలు, పుటియాలు తమకన్నా పెద్ద తెగలైన అందరి ఇళ్ళలోనూ తింటారు. వీరి స్త్రీలు తమ సంప్రదాయ దుస్తులను తామే కుట్టుకుంటారు. మగవారు అంగవస్త్రం ధరిస్తారు. కోటియా స్త్రీలు కాస్త ఆభరణ ప్రియులే. వీరికి ఒళ్ళంతా రకరకాల ఆభరణాలుంటాయి. వీరి ఇళ్ళ నిర్మాణం పొడవుగా ఉంటుంది. ఇతర గిరిజనులలో ప్రతి ఇంటికీ పక్కనో ముంగిట్లోనో ఒక పశువుల శాల ఉంటుంది. వీరి బృందానికి 'నాయక్'అనే వ్యక్తి గూడెం పెద్దగా వ్యవహరిస్తాడు. వీరి తెగకు సంబంధించిన ప్రతి విషయంలోనూ నిర్ణయాలు, తీర్పులు చెప్పే అధికారం ఈ 'నాయక్'కి ఉంటుంది.

వీరు దేవతలను పెద్ద దేముడు, నంది దేముడు, సంకు దేముడు, గంగాదేవత వంటి పేర్లతో కొలుస్తారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఉండడానికి తమ పంటలు బాగా పండడానికి, పాడి పంటా అంతా సుభిక్షంగా ఉండడానికి ఉత్సవాలు జాతరలు చేసుకుంటారు.

వీరి పండుగలు కూడా తమ జీవనానికి ఆధారమయ్యే అడవి, ప్రకృతి, ధాన్యం వంటి విషయాల ఆధారంగా జరుపుకుంటారు. యువతీ యువకులందరూ కలిసి ఆడిపాడుకునే పద్ధతి నేటికీ వీరిలో కొనసాగుతుంది. ఆ సందర్భంగా రకరకాల పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. అలాగే రకరకాల ఆటలు కూడా ఆడుకుంటారు.

కోటియా తెగవారు మంచి వ్యవసాయదారులు. తమకున్న చిన్న స్థలంలోనే అనేక రకాల పంటలను పండించగలరు. అయితే చదును చేయబడిన భూమి వారికి అందుబాటులో లేకపోవడం వలన అడవులను కాల్చి పోడు వ్యవసాయం మీద ఆధార పడతారు. వీరు తమ ఇళ్ళ వెనుక చిన్న స్థలాలను శుభ్రం చేసుకుని అక్కడ కూడా రకరకాల కూరగాయలను పండిస్తారు. అంతేకాదు సీకాయ, చింత, పొగాకు, అల్లం వంటి పంటలు కూడా పండించి అమ్ముతారు.

1.6.18. అంధ్

ఈ తెగ ప్రజలు "ఉత్తర భారతదేశంలో పార్భాని, నాన్తెర్ ప్రాంతంలోను, దక్షిణాన ఆదిలాబాద్ లోను నివసిస్తున్నారు. నల్లని శరీరదేహం లావు పెదాలు ఎత్తైన ఎముకలు బలంగా కనిపిస్తాయి.గోండు తెగ వారిని పోలి ఉంటారు. పుట్టుకను గమనించినట్లైతే వీరు గోండు శాఖకి చెందిన వారని చాల తెలివైన వారని" డా.జె.విల్సన్ అభిప్రాయం."[44]

అంధ్ తెగలో రెండు శాఖలున్నాయి. అంధ్స్, షాదు అంధ్స్. వీరి వివాహ వ్యవస్థని గమనించినట్లైతే కుటుంబంలోని అక్కాచెల్లెలు, అన్నదమ్ములను వివాహం చేసుకుంటారు.వీరికి పుట్టిన పిల్లలు అమ్మ అన్న, తమ్ముడు పిల్లల్ని వివాహం చేసుకోవడం కలదు.

పెళ్లి విషయాని కొస్తే పెళ్ళికిముందు గర్భవతి అయిన అమ్మాయి తండ్రి పంచాయితి పెట్టిస్తాడు. అమ్మాయికి ఇష్టమైతే వివాహం చేస్తారు. లేకుంటే చేయరు. వితంతువులకు పునర్వివాహం పరిపాటి. పోడు వ్యవసాయం, వేట వీరి వృత్తులు. తేనె కూడా వీరికి జీవనాధారం.

వీరి భాష మరాఠీ. తెలుగు. మరాఠీ భాష మహారాష్ట్రలో వాడుకలో ఉంది. మహారాష్ట్ర ప్రాకృతం నుంచి పుట్టిన భాష మరాఠి. ఈ భాష వ్యవహర్తలు ఏడుకోట్లు. ఆంధ్రప్రదేశ్ గిరిజనులపై మరాఠి భాష ప్రభావం ఉంది. అంధ్ తెగవారు మరాఠి భాషతో పాటు తెలుగు కూడా మాట్లాడతారు.

1.6.19. కమ్మర

ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలోని అనుసూచిత ప్రదేశాలలో కనబడతారు. "కమ్మర తెగకు శబరలు, కబ్బరి, అరె కమ్మర, కొండకమ్మర, ఓజులు అనే పేర్లున్నాయి."[45]వస్తుమార్పిడి విధానం అమలులో ఉంది. వ్యవసాయ పనిముట్లను, చవక

రకపు ఇత్తడి నగలను తయారుచేసి అమ్మి,వాటికి బదులు తమ జీవనోపాధికి ఆహార ధాన్యాలు తీసుకుంటుంటారు.వీరి నివాస ప్రాంతాలకు రాకపోకలు ఏర్పడ్డాయి. గిరిజనేతరుల ప్రవేశం ఏర్పడింది. రకరకాల వ్యవసాయం పనులు చేసుకుంటూ, వ్యవసాయ కూలీలుగా మారిపోయారు.

1.6.20. కొండదొరలు

వీరిని కొండదొరలు, కొండకాపులు, ఓజలు, పాండవ రైతులని అంటారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణం, విజయనగరం, ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లా ఆర్నేయ ప్రాంతంలోని పర్వత ప్రదేశాల్లో ఉన్నారు. జనాభా ఇంచుమించు పదమూడువేలు ఉండవచ్చు.

కొండదొరలు కొండ, కూబి భాషలను మాట్లాడతారు. ఈ భాషా వ్యవహర్తలు తమ జాతిని కూబిజ్జ్ అంటారు. (బహువచన ప్రత్యయం). వీరి భాషను కూబి అని, తెలుగు వారిని కొండదొరలని వ్యవహరిస్తుంటారు.ఈ భాష మీద విశేషమైన కృషి చేసిన ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు ఆంధ్రప్రదేశ్ లోని కాళీపట్నానికి తూర్పుప్రాంతంలోని భాషను ఒక మాండలికం (అరకు మాండలికం) గానూ, అనంతగిరి నుంచి కోరాపూట్ జిల్లాలోని భాషను ఇంకో మాండలికంగానూ పరిగణించారు. సుదీభూషణ్ భట్టాచార్య 1956లో 'Konda language' అనే వ్యాసం, 1969లో ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి 'Konda or Kubia Dravidian language'అనే వర్ణనాత్మక వ్యాకరణం కూడా వెలువడినాయి.

1.6.21. గౌడు

మన రాష్ట్రంలో గౌడులు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలలో ఉన్నారు. గౌడులను పశుపోషకులుగా చెప్పుకోవచ్చు. వీరు తమ పశువులనే గాకుండా ఇతర గిరిజన కుటుంబాలవారి పశువులను కూడా పెంచుతూ ఉంటారు. నెలల తరబడి అడవులలో పశువుల మందలను తిప్పుతూ వ్యవసాయ పనుల సమయంలో గ్రామాలకు వస్తారు. "పశువులు మేపుకోవడం వృత్తిగావున్న గౌడులు, తాము కృష్ణభగవానుని సంతతివారమని చెప్పుకుంటారు. పశుపోషణ, పాల ఉత్పత్తులు అమ్మడం సాంప్రదాయక వృత్తి."[46] అంతేగాక గౌడులు కొండపోడు, వ్యవసాయకూలి మొదలైన వాటిపై ఆధారపడుతున్నారు.

1.6.22. తోడా

తోడా తెగవారు ఆంధ్రప్రదేశ్ లో నీలగిరి కొండల్లో నివసిస్తున్నారు. తమని తాము తోరా అనే పేరుతో పిలుచుకుంటారు. తోడా తెగతో పాటు బడగ, కోట, కురుంజ, ఇరుల తెగలు జీవిస్తున్నాయి. తోడా భాషకి సొంత మాండలికం ఉంది. లిపిలేదు. తమిళభాషకి సన్నిహితంగా ఉంది. "తోడాలు

పవిత్రంగా ఎంచే 'తుద్ర'(TUDRA) అనే చెట్టు పేరునుండి తోడా వచ్చి ఉండవచ్చు."[47] అని నదీంహాస్ నైన్ అభిప్రాయం. ఛామన ఛాయతో భారీ కాయాలతో, ఎత్తయిన సూదిముక్కుతో, గోధుమ వర్ణం కళ్ళతో, పొడుగు గడ్డాలతో, శరీరంనిండా రోమాలతో తోడా తెగ ప్రత్యేకంగా ఉంటుంది.

తోడాల గుడిసెలు అర్ధ గొటప్పు ఆకారంలో ఉంటాయి. తోడాలు రెండు అర్ధ భాగాలుగా చీలిపోయి ఉన్నారు. తరతారల్, తీవాలిమోల్ అనే ఈ విభజన వల్ల తోడాలలో ద్వంద్వ వ్యవస్థ ఉన్నట్లు గమనించవచ్చు. వివాహం విషయం చాల భిన్నంగా ఉంటుంది. బహుభార్తృత్వం ఉంది. సోదరులు ఒకే మహిళను కాని కొద్ది మంది మహిళలను కాని ఉమ్మడిగా వివాహం చేసుకోవాలి. సోదరుల మధ్య గొడవలు తలెత్తకుండా నియమాలు ఏర్పరచుకొంటారు. బాల్య వివాహాలు జరుపుతారు. తోడా తెగపై క్రైస్తవ మత ప్రభావం కనిపిస్తుంది. తోడాలు ప్రధానంగా శాకాహారులు. పాల ఉత్పత్తులను ఎక్కువగా తింటారు. పశుపోషణ చేపడతారు.పోడువ్యవసాయం చేయరు. గేదెల మందలను పోషించడం వారి జీవితంలో ప్రధాన భాగం.

1.6.23. భిల్లులు

భారతదేశంలో అతిపెద్ద గిరిజన తెగగా గుర్తింపు పొందారు. ఉత్తర భారతదేశంలో మహ్మద్, రాజ్ పుట్స్ గా పిలువబడతారు. ప్రధానంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో నివసిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సరిహద్దులలో సైతం వీరు జీవిస్తున్నారు. భిల్లులు విలువిద్యలో ఆరితేరిన వారు. భిల్ అనే తెగ ద్రావిడ తెగ అయిన 'భిల్లు' అయి ఉంటుందని నదీహాస్ నైన్ అభిప్రాయం. "రామాయణాన్ని రాసిన వాల్మీకి భిల్లు తెగకు చెందినవాడు. బ్రిటీషు ప్రభుత్వం వీరిని క్రిమినల్ ట్రైబ్స్ గా గుర్తించింది. వీరి భాషకి భిల్లీ అని పేరు. ఈ భాషలో అనేక ముండారి, ద్రవిడ పదాలు పుష్కలంగా ఉన్నాయి."[48]

రామాయణంలో రామునికి స్వయంగా పండ్లు అందించిన స్త్రీ 'భిల్' తెగ. వారి తెలివికి రాముడు ఆశ్చర్యచకితుడైనట్టు ఉంది. "మహాభారత ఆదిపర్వంలో భిల్లు తెగకి చెందిన ఏకలవ్యుడు విలువిద్యలో ప్రావీణ్యుడు"[49] భిల్లుల కుటుంబాన్ని సంప్రదాయంగా 'వశీలు' అని పిలుస్తారు.

భిల్లులు శరీర వర్ణం ముదురు గోధుమ రంగులో ఉంటుంది. తలపై వెంట్రుకలు పొడవుగా ఉండి గాలికి ఊగుతూ ఉంటాయి. శరీరంపై రోమాలు అతి తక్కువ. భిల్లులు సాధారణంగా చిన్నచిన్న కొండ చరియలపై గుడిసెలు వేసుకొంటారు. కుటుంబంలో భార్య. భర్త, పిల్లలు, ఉంటారు. వయస్సులో పెద్ద అయిన వ్యక్తి కుటుంబ పెద్దగా వ్యవహరిస్తారు. పితృస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. అంతర్వివాహ పద్ధతిని అనుసరిస్తారు. విలువిద్య నిపుణులైనప్పటికీ ప్రధానంగా వ్యవసాయంపై

ఆధారపడి జీవిస్తారు. స్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తారు. వ్యవసాయ పనుల్లో కోతకాలంలో వీరు ఒకరికొకరు సహకరించుకొంటారు. దీన్ని హెల్మా అని అంటారు.జనాభా పెరుగుదల భూకబ్జా, భూమి అన్యాక్రాంతం వల్ల భిల్లులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. అభివృద్ధికి వెనుకబడిన తెగగానే ఉంది.

1.6.24. వాల్మీకి

ఆంధ్రప్రదేశ్ లో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయ గోదావరి జిల్లలో నివసిస్తున్నారు. వాల్మీకుల్లో బోయ వాల్మీకులున్నారు. వీరు రాయలసీమలో నివసిస్తున్నారు.వీరిని షెడ్యూల్డు తెగలుగా గుర్తించలేదు. వాల్మీకుల్ని ఏజెన్సీ 'మాల' అని, ఒరిస్సాలో దోంబు, పైడీలు అని పిలుస్తారు. దీపావళి, గోత్నకీ పుతప్ అనే పండుగలు జరుపుకుంటారు.

వాల్మీకి భాషా వ్యవహర్తలు అయిదు లక్షలు. వీరి భాషను 'కుపియా' అంటారు. చాలా గిరిజన భాషల్లాగే దీనికీ లిపిలేదు. "ఇప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎస్. ప్రసన్నశ్రీ చొరవ వల్ల వాల్మీకి భాషకు లిపి ఏర్పడింది. 18 ఏళ్లపాటు కృషి చేసి ఆమె 54 అక్షరాలతో లిపిని రూపొందించింది."[50]

1.7. గిరిజనుల భాష

ఆంధ్రప్రదేశ్ లో నివసించే గిరిజన జాతుల భాషలను ముఖ్యంగా మూడు భాషా కుటుంబాలుగా విభజించవచ్చు.

1. ద్రవిడియన్ భాషా కుటుంబం	గోండి, కోయ, కొలామి, ఎరుకల
2. ముండారి భాషా కుటుంబం	సవర, గదబ
3. ఇండో ఆర్యన్ కుటుంబం	లంబాడీ లేదా బంజారా"[51]

తెలుగు వాడుక భాషగా వాడే గిరిజన సముదాయాల సంఖ్య అత్యధికంగా ఉంది. బగత, చెంచు, గౌడు, కొండ కమ్మర, కొండకాపు, కోయదొర, మన్నెదొర, ముఖదొర (నూకదొర), నాయక్ (నాయకపోడు), రెడ్డిదొర, వాల్మీకి, యానాది జాతులవారు తెలుగు ఉపయోగిస్తారు. "ఒరిస్సా రాష్ట్రానికి సరిహద్దులలో నివసిస్తున్న కొటియా, ములియా (కులియా), మాలి, పోర్జా, రోన, సవర జాతులలో తెలుగు, ఒరియా భాషలు రెండూ వాడుకలో ఉన్నాయి. ఇదే విధంగా మహారాష్ట్ర సరిహద్దులలో నివసించే పర్థనులు,ఆంధ్ లు తెలుగుతోపాటు మరాఠీ భాషను కూడా మాట్లాడతారు (పర్థనులు గోండు భాష కూడా ఉపయోగిస్తారు) తెలుగు మరియు తమ భాషను కూడా ఉపయోగించే జాతులు ఈ విధంగా ఉన్నాయి. గదబ (గదబ), గోండు(గోండు), జాతపులు, సామంతులు, కోండ్

ల్(కువి),కోలాములు (కోలామి),కోయ (కోయ),లంబాడీ/బంజారా/సుగాలి (లమాని లేదా బంజారా), పోర్జాలు(పర్జా), ఎరుకల(ఎరుకల).”[52] ఈ గిరిజన భాషలన్నింటిలోను లిపి అభివృద్ధి చెందలేదని చెప్పవచ్చు.

1.8. గృహ నిర్మాణం

గిరిజనుల గృహనిర్మాణం వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని సూచిస్తాయి. బాగా వెనకబడిన చెంచు జాతిలో చిన్నవైన గుడిసెలను మనం చూడవచ్చు. దీన్ని తడికెల గోడలతో తయారుచేసి పైన అడవులలో లభ్యమయ్యే గడ్డి కప్పుతారు. ఒక్కొక్క చెంచు గూడెంలో 3 నుంచి 30 వరకు గుడిసెలుంటాయి. మైదాన ప్రాంతాలలో నివసించే యానాదులు, ఎరుకలు ఊరి బయట తాటాకుల గుడిసెలలో నివసిస్తారు. శ్రీకాకుళం జిల్లాలోని సవరలు, జాతపులు వరసగా ఒకదానినొకటి ఆనుకొని ఉండే దీర్ఘచతురస్రాకార గుడిసెలలో నివసిస్తారు. గ్రామంలో ఈ గుడిసెల వరసలు ఒకదానికొకటి సమాంతరంగా ఉంటాయి. విశాఖపట్టణం జిల్లాలోని గిరిజనులు చతురస్రాకారం లేదా దీర్ఘ చతురస్రాకారంగా ఉన్న గుడిసెలలో నివసిస్తాయి. ఈ గుడిసెలకు మట్టిగోడలు కాని మట్టి పూత చేసిన తడికెలు లేదా వెదురుగోడలుకాని ఉంటాయి. విశాఖపట్టణం జిల్లాలో ఎక్కువగా ఒకే గ్రామంలో వివిధ గిరిజన జాతులు నివసించడం చూడవచ్చు.

1.9. ఆర్థిక వ్యవస్థాపన

ఆంధ్రప్రదేశ్ లోని గిరిజన సముదాయాలను వారి ఆర్థిక వ్యవస్థాపన ఆధారంగా ఈ కింది విధంగా వర్గీకరించవచ్చు.

1. “వేట, ఆహార సంగ్రాహకులు — ఉదా : చెంచు
2. మారక వ్యవసాయదారులు — ఉదా : కొండరెడ్డి
3. స్థిర వ్యవసాయదారుల — ఉదా : బగత, వాల్మీకి, కోయ
4. పశుపోషకులు — ఉదా : గొడు, సుగాలి
5. వృత్తిపనివారు — ఉదా : కొండ,కమ్మర,ఎరుకల”[53]

అయితే వివిధ సముదాయాలు తమ ప్రధాన వృత్తితోపాటు అనుబంధ వృత్తులు కూడా అనుసరిస్తారు. ఉదాహరణకు ఆహార సంగ్రాహకులైన చెంచులు పశుపోషణపై పాక్షికంగా ఆధారపడి ఉన్నారు. ఇదే విధంగా స్థిర వ్యవసాయదారులైన బగతలు కొండపోడు వ్యనసాయం కూడా చేస్తారు. పశుపోషణ వృత్తిగా కలిగిన గొడులు, లంబాడీలు ఇటీవల స్థిరవ్యవసాయంపై ఆధారపడుతున్నారు. స్థూలంగా చూస్తే అన్ని గిరిజన సముదాయాలలో మనం ఇప్పుడు స్థిర వ్యవసాయాన్ని చూడవచ్చు.

ఇదే విధంగా ఏజన్సీ ప్రాంతంలో నివసించే గిరిజనులందరు అటవీ ఫలసాయాన్ని సేకరించడంపై కొంత ఆధారపడుతున్నారు.చేపలు పట్టడం, వేటాడడం ద్వారా కూడా తమ ఆహార అవసరాలు తీర్చుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో నివసించే గిరిజన సముదాయాలలో గోండులు, కోయలు, బగతలు స్థిర వ్యవసాయం ముఖ్యవృత్తిగా కలిగి ఉన్నారు. కొండరెడ్లు, కోండులు, సవరలు మారక వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు.

"1991వ జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తున్న 4.2 మిలియన్ల గిరిజనులలో 41.2% వ్యవసాయదారులే. 46.6% వ్యవసాయ కూలీలు, 2.6% గృహ పరిశ్రమలు, 9.6% ఇతర వృత్తులమీద ఆధారపడి జీవిస్తున్నారు."[54]మిగిలిన జనాభాతో పోల్చి చూస్తే గిరిజనులలోనే ఎక్కువ శాతం జనాభా వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు ఉన్నారు. గిరిజనుల జీవనోపాధి వివిధ సముదాయాల మధ్య, వివిధ ప్రాంతాలలోను భిన్నంగా ఉంది. చెంచు, యానాది సముదాయాలలో వ్యవసాయదారుల శాతం మిగిలిన వారికంటె తక్కువగా ఉంది.

గిరిజన సముదాయాలు అర్థికంగా బలహీనమైనవి. వారు పండించే పంట సమకూర్చుకునే అటవీ ఫలసాయం వారి అవనరాలకు మాత్రం సరిపోతుంది. స్థిర వ్యవసాయదారుల పరిస్థితి కొంత మెరుగగా ఉంటుంది. రుణభారం గిరిజన ఆర్థిక వ్యవస్థాపన ముఖ్య లక్షణం.

1.10. గిరిజనుల సమస్యలు

అభివృద్ధికి ఆటంకం కలిగించే ప్రతి అంశం సమస్యగా పరిగణిస్తుంది. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పథకాలు ప్రవేశ పెట్టింది. వాటి అమలు తీరులో లోపాలుండటం వల్ల గిరిజనులకు మేలు చేకూరకపోగా గిరిజనులను మరింత వెనుకకు నెట్టుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని గిరిజనులేకాక దేశంమొత్తం మీద గిరిజనులందరు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. గిరిజనులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఇవి.

- రుణభారం
- కరువు
- భూమి సమస్య
- వలస
- పోడు వ్యవసాయం
- మధ్యపానం
- గిరిజన విద్య
- సమాచార సాధనాలు అందుబాటులో లేకపోవడం

- వైద్య సదుపాయాలు లేకపోవడం
- గృహవసతి లేకపోవడం
- గిరిజనులు – అడవులు-చట్టాలు
- రహదారులు లేకపోవడం
- ప్రాజెక్టుల నిర్మాణం
- పారిశ్రామికీకరణ

1.11. గిరిజన స్త్రీ సమస్యలు

గిరిజన తెగల్లో మహిళల స్థితిగతులు పరిశీలిస్తే నాగరిక సమాజంలో కంటే గిరిజన మహిళలకు స్వేచ్ఛ ఉంది. రోజువారి వృత్తి వేట. ఎలుకలు, పాములు పట్టే సమయంలో భర్తకు చేదోడువాదోడుగా ఉంటారు. సవర తెగల స్త్రీలు భర్త చనిపోతే పునర్వివాహం చేసుకోవచ్చు. తోడా జాతిలో బహు భార్యత్వం ఉంది. వారి ఆచారం ప్రకారం అన్నదమ్ములందరికీ ఒక ఉమ్మడి భార్య ఉంటుంది.

భిల్లులుతెగలో పురుషులు కన్యతల్లిదండ్రులకు ఊడిగంచేసి అమ్మాయిని వివాహం చేసుకోవలసి ఉంటుంది. సంతానం కలుగకుండా భర్త చనిపోతే అతని సోదరుడు వివాహమాడతాడు. భార్యా చెల్లెళ్లను వివాహమాడడం భిల్లు జాతి ఆచారం. బహు భార్యత్వం ఉంది. ఎరుకల స్త్రీలు బుట్టలు అల్లి, సోదె చెప్పి జీవిస్తారు. కోయంబత్తూరు ప్రాంతాలలో కొరవలుగా పిలువబడుతున్నారు. 'ఎరుక' అంటే సోదె. ఓలి చెల్లించే ఆచారం ఉంది. స్త్రీలకు భర్త పట్ల ఇష్టం లేకపోతే మరో పురుషుడ్ని చేసుకోవచ్చు. ఎరుకలలో వర్ణాంతర వివాహాలున్నాయి.

చెంచు స్త్రీలు స్వేచ్ఛాప్రియులు. చెంచు స్త్రీలు విల్లంబులు పట్టడంలోను, తేనె తీయడంలోను మగవాళ్ళకు తీసిపోరు. బృంద నృత్యాలు చేస్తారు. లంబాడీ స్త్రీలు తలనుండి పాదాల వరకు ఏనుగు కొమ్ములతో చేసిన ఆభరణాలను ధరిస్తారు. సహజ సౌందర్యం వీరిసొత్తు. నాట్యం చేయడంలోను, శ్రమశక్తిలోను మగవారికి ఏమాత్రం తీసిపోరు .లంబాడీ స్త్రీలు పచ్చబొట్లు చిత్రించడంలో నిపుణులు.

గిరిజన స్త్రీ చరిత్ర గతి నుండి అన్ని కాలాల్లోను విలక్షణ పాత్ర పోషించింది. వివిధ పోరాటాల్లో పాల్గొన్నారు. అయితే నేటి సామాజిక స్థితిగతులలో గిరిజన మహిళలు ఈ కింది సమస్యలతో సతమతమవుతున్నారు. అవి

- కుటుంబ భారం
- అనారోగ్యం
- గిరిజనేతరుల వల్ల మోసపోవడం
- హింస

- ఆడపిల్లల అమ్మకం
- ఆదివాసి మహిళలకు ఆస్తిపై హక్కు లేకపోవడం మొదలైన సమస్యలు కలవు.

1.12. తెలుగు సాహిత్యం - గిరిజనులు

తెలుగు సాహిత్యం పదకొండవ శతాబ్దం నుండి లభిస్తుంది. తెలుగు సాహిత్యం ఆయాకాలాల నాటి రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు ప్రతిబింబిస్తుంది. తెలుగు సాహిత్యంలో రామాయణం, మహాభారత కావ్యాల్లో, శివకవి యుగానికి చెందిన బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర వంటి కావ్యాల్లో గిరిజనుల చిత్రణ కన్పిస్తుంది. దీనివల్ల గిరిజనుల స్వరూపం, జీవన విధానం, సమాజంలో స్థానం తెలుసుకొనే అవకాశం ఉంది.

1.12.1. ప్రాచీన సాహిత్యం

భారత భాగవతాది గ్రంథాల్లో గిరిజనుల ప్రస్తావన ఉంది. ఈ విషయాలను కసిరెడ్డి వెంకటరెడ్డిగారు 'తెలుగు భారతి రజతోత్సవ సంచిక'లోని 'జానపద గిరిజన సాహిత్యం' అను వ్యాసంలో పేర్కొన్నారు.ఏకలవ్యుడు గిరిజనుడే. అతడు ధనుర్విద్యావేత్త. ధర్మవ్యాధుడు బోయ. ధర్మాధర్మకోవిదుడు –'లుబ్ధ కపోతోపాఖ్యానం' లోని బోయ పరివర్తన చెందిన దివ్యమానవుడు. భాగవతంలోని యాదవ స్త్రీలను అపహరించిన బోయలను అర్జునుడే నిలువరించలేకపోయాడు. రామాయణంలోని గుహుడు, శబరి గిరిజనులే.

మనుచరిత్ర, ఆముక్యమాల్యద, రామాభ్యుదయం, వాల్మీకి రామాయణం – అరణ్యకాండ తదితర గ్రంథాలలో గిరిజనుల, గిరిజన రాజుల వర్ణన ఉంది. శ్రీకాళహస్తి మాహాత్మ్యంలో తిన్ననికథ గిరిజన సంస్కృతికి అద్దం పట్టింది.రఘునాథనాయకుని వాల్మీకి చరిత్రమంతా గిరిజనుని కథే. శ్రీనాథుని హరవిలాసంలోని కిరాతార్జునీయంలో గిరిజనుల వేష ధారణ మొదలైన అంశాలెన్నో ఉన్నాయి.

ప్రాచీన తెలుగు సాహిత్యానికి మూల గ్రంథాలైన సంస్కృత భారత ,భాగవత, రామాయణాల్లో గిరిజనుల వర్ణనలు, కథలూ ఉన్నాయి. కుమారసంభవం, అభిజ్ఞాన శాకుంతలం, అరణ్యకాండ కూడా గిరిజనులను వర్ణించాయని కసిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మనుచరిత్రలోని ఎరుకల వేటను పెద్దన ఇలా వర్ణించారు.

" కట్టిన నీలిదిండ్లు,సెలకట్టెయు, విండ్లను, విండ్ల గొసెనల్
చుట్టి నొసళ్ళపై నిడిన జుంజుఱుపఁబల్ల సిగల్, కటీతటిం
బెట్టిన మోటకత్తులును, మేనుల గార్కొను కప్పులేర్చి చే
బట్టిన వేటయమ్ములను బాగుగ వాగురికుల్ మహోధ్వనిన్"[55]

అవును వారు నీలిదిండ్లు కట్టుకొన్నారు. సెలకట్టె విల్లమ్ములు పట్టుకొన్నారు. విండ్ల గొసెనలు చుట్టుకొన్నారు. కటీ తటిలో మోట కత్తులు పెట్టుకున్నారు. వేటబాణాలు చేత పట్టుకొన్నారు. ఇన్ని సంభారాలతో వేటాడుతున్నారు.

శ్రీకాళహస్తిమాహాత్మ్యంలో తిన్నడు నేర్చుకొన్నవేటలు సాహిత్య ప్రియులందరికి గుర్తుండేవి. ఆ పద్యం ఈ కింది విధంగా ఉంది.

సీ. "ఒకనాడు తెరవేట నుగ్ర సత్త్వంబుల
పుడమిపైఁదడకాలు వడవధించి
యొకసారి సారమేయోపద్ధతి నుద్ధుర
స్తబ్ధరోమంచుల సంహరించి
యొకనరీ దీమంచు లొడ్డిపాదులు దీర్చి
బహు విహంగంబుఁబట్టిదెచ్చి
యొకవేళ డేగ వేటకుఁజని యగఁజోపి
నానండజముల ప్రాణములు గెడపి
ముంగివేటేదువేట సింవంవేట
యిట్టి వేటయు గణితి వేటెద్దు వేట
మొదలుగాఁగల వేటల యదనెఱింగి
తిన్నడొక్కక్కతూరి వర్తింపఁగొడఁగి"[56]

తెరవేట, డేగ వేట,ముంగివేట, ఏదువేట, సివంగివేట, ఇట్టివేట, కణతివేట, ఎద్దువేట. ఇన్ని వేటలు గిరిజనుల ఆహారానికే. ఈ వేటలన్నీ ప్రత్యేకంగా అధ్యయనం చేయాలి.

వేటల ద్వారానే కాదు. చెట్ల నుండి కూడా ఆహారం సేకరిస్తారు. ఈ విషయాలు కుమార సంభవం,శృంగార శాకుంతలాది అనేక గ్రంథాలలో ఉన్నా శ్రీకాళహస్తిమాహాత్మ్యంలో తిన్నని పద్యమే తీరుతీయంగా గుర్తుంటుంది. ఆ పద్యమిది.

సీ. "నేరేడు పండులు నెల యూటి పండులు
కొండమామిడి పండ్లు దొండపండ్లు
బాలపండులు నెమ్మిపండులు బరివంక
పండులు చిటిముటి పండ్లు కలివి
పండులు దొడివెందపండ్లు దుమ్మికిపండ్లు
జానపండులు గంగరేగు పండ్లు

వేలపండ్లు పుట్లవెలగ పండులు మోవి
నంకెన పండ్లు బలుసు పండ్లు
బిర పండ్లను చిచ్చుక బీరపండ్లు
గొమ్మిపండ్లీత పండ్లను గొంజిపండ్లు
మేడిపండ్లను మొరలుగా గూమిమాడి
చెంచెతలు దెత్తురిత్తు విచ్చేయమయ్య"[57]

వాల్మీకి రామాయణం- అరణ్యకాండలో శ్రీరాముడు శబరి ఆశ్రమ సందర్శన వర్ణన ఈ విధంగా ఉంది.రామలక్ష్మణులు పంపా సరస్సుకు పశ్చిమతీరంలో ఉన్న శబరి నివసించే అందమైన ఆశ్రమాన్ని దర్శించారు. సిద్ధురాలు, వృద్ధురాలు అయిన శబరి రామలక్ష్మణు లను చూసిన వెంటనే అంజలి ఘటించి స్పృశించి నమస్కరించింది. ఈ సందర్భంగా శబరి రామలక్షణులకు ఇచ్చిన ఆతిథ్యం ప్రాచీనుల అతిథి మర్యాదలను గుర్తుకు తెస్తున్నాయి. ఆమె ప్రప్రథమంగా వారికి అర్ఘ్యపాద్యాదులను ఇచ్చింది. అందుకు సంతోషించిన శ్రీరాముడు ఆమెతో పలికిన పలుకులు ఆమె తపోదీక్షను తేటతెల్లం చేస్తున్నాయని డా సూర్యధనంజయ్ గారు 'రామాయణ అరణ్యకాండలోని ఆశ్రమాలు – శ్రీరాముని దర్శనాలు' గ్రంథంలోపేర్కొన్నారు.

"కచ్చిత్తే నిర్జితా విఘ్నాః కచ్చితే వర్ధతే తపః
కచ్చితే నియతఃక్రోధః అహారశ్చ తపోధనే
కచ్చిత్తే నియమాఃప్రాప్తాః కచ్చితే మనసః సుఖమ్,
కచ్చిత్తే గురుశుశ్రూషా సఫలా చారు భాషిణి"[58]

"తపస్సులో! అన్ని విఘ్నాలు జయించావు కదా?నీ తపస్సు వర్ధిల్లుతున్నది కదా? మనస్సుకు సుఖం, శాంతి కలుగుతున్నాయి. కదా! మధుర భాషిణీ ! నీ గురు శుశ్రూష ఫలించింది కాదా !"[59]

శ్రీరాముడు శబరిని అడిగిన తీరు ఆమె స్థాయికి తగినట్లుగా ఉంది. అప్పుడు శబరి "ఓ రామ! నీ సందర్శనం వల్ల నాకు తపః సిద్ధి లభించింది. నేను చేసిన తపస్సు, గురు శుశ్రూష సఫలమయ్యాయి. దేవతల్లో శ్రేష్ఠుడైన నిన్ను చూడడం వల్ల సౌఖ్యమే లభించింది. నీ దృష్టి నాపై ప్రసరించడం వల్ల నేను పవిత్రురాలనయ్యాను. నీ అనుగ్రహంచే నేను ఉత్తమ లోకాలను పొందగలను."[60] అని శబరి పలికిన పలుకులు ఆమెకు శ్రీరాముని పట్ల గల భక్తి భావానికి చక్కని నిదర్శనం అని సూర్యధనంజయ్ అభిప్రాయపడ్డారు.

గిరిజనుల మాంసాహారాలు, పండ్లు శాకాహారాలు ఇలా అనేక అంశాలు ఆయా కావ్యాల్లో కనిపిస్తాయి. ఒక క్రమపద్ధతిలో సమీక్షిస్తే తెలుగు కావ్య ప్రబంధాల్లో గిరిజనుల సాంఘిక జీవనం

కనిపిస్తుంది. గిరిజనుల స్వభావాలు మనస్తత్వ చిత్రీకరణ ఎలా చేశారో అర్థమవుతుంది. వివిధ గిరిజనుల వృత్తి విద్యలను ఈ కావ్యాల ద్వారా తెలుసుకోవచ్చు. వివిధ విధాలైన వేటలను గూర్చి ఆలోచించవచ్చు. గిరిజనుల కులాచారాలను ప్రత్యేకంగా అధ్యయనం చేయవచ్చు. గిరిజన వ్యవసాయానికి సంబంధించిన విశేషాలు తెలుగు కావ్యాల వల్ల తెలుస్తాయి. వారి రాజ్యపాలనాన్ని కావ్యాలు వర్ణించాయి. గిరిజనుల ఆహార వైద్య సంబంధి విజ్ఞానాన్ని అధ్యయనం చేయవచ్చు. గిరిజనుల పండుగలను ఆచార వ్యవహారాలను విశ్లేషించుకోవచ్చు. ఆటపాటలు వినోద విలాసాలపై ఓ చూపు సారించవచ్చు.

ఈ విధంగా తెలుగు కావ్యాల ఆధారంగా గిరిజనుల సంస్కృతిని వివిధ రూపాల్లో అధ్యయనం చేయవచ్చు.ఈవిషయంలోఇప్పటికేడా.పిరాట్లశివరామకృష్ణ, డా.బి.రామాచార్యులు, డా.విఠ్ఠావేణ గోపాల్, డా.దివిటి అంజనీదేవి, డా.ఎ.అదెప్ప, డా.ఎం.డి.ఆరిఫ్ అలీ, డా.కె.ఐలయ్య, డా.బి.కృష్ణారెడ్డి, డా.కె.కృష్ణ నాయక్, డా.ఎం.గోనా నాయక్, డా.జనపాల శంకరయ్య, డా.సూర్యధనంజయ్, శ్రీ పిరాట్ల సుబ్రహ్మణ్యం... తదితరులెందరో కృషి చేశారు. అయితే వీరిలో చాలామంది ఆధునిక జీవనాన్ని, మౌఖిక ప్రచారంలో ఉన్న సాహిత్యాన్నే ఆధారంగా తీసికొని పరిశోధనలు చేశారు. డా.పిరాట్ల, డా.బి.రామాచార్యులు, శ్రీవిఠ్ఠా వేణుగోపాల్ ప్రాచీన కావ్య ప్రబంధాల్ని స్పృశించి లోతుగా అధ్యయనం చేసి గిరిజన సాహిత్యం అంతరంగాన్ని లోకానికి తెలియచేశారు.

1.12.2. ఆధునిక సాహిత్యం

ఆధునిక తెలుగు సాహిత్యంలో నవల, కథ, కవిత్వం, నాటకం ప్రధాన ప్రక్రియలుగా వెలుగొందుతున్నాయి. బడుగు బలహీన వర్గాలు, దళితులు, మైనారిటీలు, గిరిజనుల సమస్యలను ఇతివృత్తాలుగా రచయితలు గ్రహిస్తున్నారు.

ఇటీవల తెలుగులో గిరిజనుల జీవిత చిత్రణకు సముచిత ప్రాధాన్యం లభించింది. నవలలు, కథలు, కవిత్వం వంటి ప్రక్రియల్లో గిరిజనుల సమస్యలను చిత్రీకరిస్తూ పలువురు రచయితలు సాహిత్యాన్ని వెలువరించారు.

1.12.3. నవలలు

ఆధునిక సాహిత్యంలో నవలకు ప్రాచుర్యమెక్కువ. తొలి నవల ఏది అన్న చర్చలో స్థానం సంపాదించుకున్న నవల **'శ్రీరంగరాజ చరిత్ర'**. కర్నూలు జిల్లా డిప్యూటి కలెక్టర్ గా పనిచేస్తున్న నరహరి గోపాలకృష్ణమ్మ శెట్టి 1872లో రచించారు.దీనికే **'సోనాబాయి పరిణయం'** అని పేరుకూడా ఉంది. ఇందులో కథ విద్యానగరాన్ని ఏలిన రంగమరాజు లంబాడీ తెగకి చెందిన సోనాబాయిని ప్రేమించి పెళ్లి చేసుకొంటాడు. తరువాత సోనాబాయి తన అత్తకూతురే అని తెలుసుకుంటాడు. ఇది మొదటి

నవలగా స్థానాన్ని పొందనప్పటికి గిరిజనుల ప్రస్తావన వచ్చిన మొదటి నవల. 1985 తర్వాత గిరిజన నవలలు ఎక్కువగా వెలువడినాయి.

దాశరథి రంగాచార్యులు **'మోదుగుపూలు'** నవలలో ఆటవికులకు నాగరికత అంటే ఏమిటో తెలియదు. కోయగూడెంలో ఆటవికులకు నాగరికత అంటే ఏమిటో తెలియదు. వాళ్లు రాతియుగంలో జీవిస్తున్నారు. కోయగూడెంలో పాతిక గుడిసెల్లో నివసిస్తున్న కోయ జీవితాన్ని కళ్లకు కట్టినట్లు చిత్రీకరించారు.

గిరిజనులపై రాజకీయ పెట్టుబడి హస్తాల ప్రయోగ కారణంగా రైతాంగ పోరాటాలు జరిగాయి. ఈ పోరాటంలో పాల్గొని ప్రాణాలర్పించిన నైజాం గుండెల్లో నగారా మోగించి ప్రాణాలర్పించిన వీరయోధుని చరిత్ర సాహు, అల్లం రాజయ్య . 1915 నుండి 1940 వరకు జరిగిన సంఘచనలను పొందుపరచి చారిత్రకంగా **'కొమురం భీం'** 1983లో వెలువరించారు.

వసంత దేశ పాండే **'అడవి'** నవల చతురలో 1988లో ప్రచురించారు. ఈ నవలలో 1981లో ఇంద్రవెల్లిలో జరిగిన పోరాటానికి పోలీసుల కాల్పులకు అద్దం పట్టింది. నవల రెండు భాగాలుగా ఉంటుంది. మొదటి భాగం వారి చేతుల్లో వారి జీవితం ఎలా తెల్లారిపోయిందో చూపిస్తారు. మిగిలిన సగభాగం కొమురం భీం ప్రస్తావన వస్తుంది. ఈ పోరాటం కొనసాగింపుగా సాధన **'అడవిలో అన్నలు'** నవల 1990లో అరుణతారలో ప్రచురించబడింది. దీని తర్వాత పులి ఆనంద మోహన్ రాసిన **'వసంత గీతం'** నవల 1990లో గిరిజన పోరాట నేపథ్యంలో వచ్చింది. సాధన **'సరిహద్దు'** నవల 1985 తర్వాత విప్లవ ఆచరణలో వచ్చిన మార్పు ఆ నవలలో కన్పిస్తుంది. ఆదివాసియేతర-ఆదివాసి అనుభవాల సారాంశం ఈ నవలలో కన్పిస్తుంది. సాధన **'రాగో'** నవల గోండు స్త్రీల పట్ల అనుసరిస్తున్న కట్టుబాట్లు అణచివేతలను, ఆచారాలను రాగో వ్యతిరేకిస్తుంది.స్వేచ్ఛను కోరుకుంటుంది. తను కోరుకున్న స్వేచ్ఛ తమ జాతి స్త్రీలందరూ పొందాలని ప్రయత్నిస్తుంది. ఈ నవలలో రాగో లేవలెత్తిన ప్రశ్నలు ఆదివాసి ఖాయిదాలకు(ఆచారసంప్రదాయాలకు)సంబంధించినట్లు కన్పించినాఇవి ప్రపంచ ప్రజలివి. ముఖ్యంగా ప్రపంచ జనాభాలో సగభాగంగా ఉన్న స్త్రీలకు సంబంధించినవి.

అరుణ రాసిన **'ఎల్లి'** నవల ఎరుకల జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. ఎల్లి, నీలి జీవితాలు రెండూ ఎల్లి పేరిట నవలగా వెలువడ్డాయి. చింతాకు కోసుకొని, బుట్టలల్లుకొని, పందులను కాసుకుని జీవించే ఎరుకల జీవిత నేపథ్యం నుంచి ఎరుకల స్త్రీ కడగండ్లు, ఆసాముల బిడ్డలచేతిలో అత్యాచారానికి గురై, వివాహ జీవితానికి అనుకూలం కాలేక మగవాడంటేనే భీతిల్లిపోయి, పిచ్చెక్కి మరణించిన జాజి పాత్ర లాంటి దయనీయ గాథలు. స్త్రీలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు, వివక్షలకు నిదర్శనంగా

నిలుస్తాయి. కాని తమ సమాజంలోనే ఉన్న అనాగరిక ఆచారాల కాఠిన్యం ప్రధానంగా చిత్రితమైంది ఈ నవల.

పులుగు శ్రీనివాస్ **'అడవి తల్లి'** 1999లో వచ్చింది. సహజ పుట్టుకలు – సహజ మరణాలు అరుదైన కాలంలో ఎక్కడో మారుమూల ఆదిలాబాద్ అడవుల్లో ఒక డెబ్భై ఏళ్ళ ముసలమ్మ కొమురం భీం సహచరి సోం బాయి ఆకలి చావును, కొమురం భీం పోరాట జీవితాన్ని చిత్రించిన చారిత్రక నవల ఇది. కేశవ రెడ్డి **'అతడు అడవిని జయించాడు'(**ప్రథ. ముద్రణ 1984**)** నవల ఒక గిరిజనుడి జీవనాధారం పంది. అడవిలోకి వెళ్ళిన చూలు పంది పిల్లల్ని తల్లి పంది నుండి, అడవి జంతువుల నుండి రక్షించబోయి పంది, పంది పిల్లల్ని కోల్పోయి నిరాశ్రయుడై వచ్చిన వ్యక్తి దీనగాథను అతడు అడవిని జయించాడు నవల చిత్రించింది. అంతేగాక ఈయన **'చివరి గుడిసె'** నవల కూడా రాశారు.

మంజరి **'కనిపించని సూర్యుడు'** నవల 2005 చతుర పత్రికలో వెలువడింది. గిరిజనుల ఆచార వ్యవహారాలు,జీవిత విధానం, స్వాతంత్ర్యోదయం నేపథ్యంగా ప్రతిబింబిస్తూ ఆసక్తికరంగా మలచటమే కాక వారి గుండెల్లో కొన్ని తరాల వరకు ఆరాధ్యుడై నిలిచిన ఒక బ్రిటీషు అధికారి వ్యక్తిత్వ వివరాలు విశ్లేషించబడినాయి.

బిభూతిభూషన్ బందోపాధ్యాయ (1894-1950) బెంగాలిలో రాసిన **'అరణ్యక'** నవలను సూరంపూడి సీతారాం **'వనవాసి'** పేరుతో తెలుగులో అనువాదించారు. అరణ్యక నవల 1938లో మొట్టమొదట ప్రచురించబడింది.

మల్లికార్జున హిరేమఠ్ కన్నడంలో రాసిన **'హవన'** నవలను జయశ్రీ మోహన్ రాజ్ , ఎస్.మోహన్ రాజ్ **'తండా'** పేరుతో తెలుగులోకి అనువదించారు. ఈ తండా నవల కాత్యాయని సంపాదకత్వంలో 2004 ప్రథమంగా ప్రచురించబడింది.

ఏకుల వెంకటేశ్వర్లు రాసిన **'ఎన్నెల నవ్వు'** అనే యానాది నవల 2011లో వెలువడింది.ఇది గిరిజనులే రాసిన నవల. ఈ నవలను బహుజన కెరటాలు ప్రచురించింది. ఈ నవల యానాదుల జీవితంలోని అనేక అంతరువుల్ని, కలల్ని, కన్నీళ్లని, పాటని, ఆటని, మాటని పరిచయం చేస్తుంది.పాణి రాసిన **'గుమ్మెటమోత'** అనే ఎరుకల జీవితాలను చిత్రించిన నవల. ఈ నవల 2012 మార్చిన విప్లవ రచయితల సంఘం ప్రచురించింది.

మహాశ్వేతాదేవి బెంగాలీలో ఉన్న గిరిజనుల వెదల్ని బెంగాలీ భాషలో నవలలుగా రాశారు. అవి తెలుగులోకి అనువదించబడినాయి. **'ఎవరిదీ అడవి'**, **'రాకాసకోర'**, **'ఒకతల్లి'.** ఆమె రాసిన కథలు కూడా తెలుగులోకి అనువదించబడ్డాయి. **'జీవితఖైదీ'**, **'దొంగతనం'**, **'ప్రాథమిక హక్కులే హక్కులు'**, **'మకర సవర'**, **'ఉప్పు'**, **'శనీచరీ'**, **'రుదాలి'** వంటి కథలు వెలువడినాయి**.**

1.13. కథలు

జనజీవన చిత్రణకు పెద్దపీట వేసిన ఆధునిక సాహిత్య ప్రక్రియ కథ. గిరిజన జీవితాన్ని సంస్కృతిని జీవిత సమస్యల్ని చిత్రిస్తూ వందకుపైగా కథలు వెలువడ్డాయి. తెలుగు కథా సాహిత్యంలో గిరిజనుల సమస్యలను ఇతివృత్తాలుగా తీసుకొని రచన కావించారు. ఆంధ్రప్రదేశ్ లోని నాలుగు మండలాలకు చెందిన కవులు గిరిజన సమస్యలను ఇతివృత్తాలుగా తీసుకొని ఆయా మాండలికాల్ని రచనల్లో ప్రతిఫలింప జేశారు.

1.13.1 . గిరిజన కథా రచయితలు

ఉత్తరాంధ్ర :ఎ.అప్పల్నాయుడు, వంగపండు, గంటేడ గౌరునాయుడు, బమ్మిడి జగదీశ్వరరావు, భూషణం, మల్లిపురం జగదీష్, సువర్ణముఖి, ఆప్తచైత్యన్య, పతంజలి, వాడ్రేవు వీరలక్ష్మి మొదలైన వారు.

కోస్తాంధ్ర : గూడూరురాజేంద్ర, కేశవరెడ్డి, పోట్లూరి సుబ్రమణ్యం, ఎ విద్యాసాగర్ ,గోపిని కరుణాకర్, నల్లూరి రుక్మిణి, సుంకోజు దేవేంద్రచారి, కరుణకుమార, శ్రీరామకవచం సాగర్ మొదలైనవారు.

రాయలసీమ : చింతాదీక్షితులు, వి.ఆర్.రాసాని, శాంతి నారాయణ, సింగమనేని నారాయణ మొదలైన వారు.

తెలంగాణ :, అల్లం రాజయ్య, ఉప్పల నరసింహం, కాలువ మల్లయ్య , గీతాంజలి , జాతశ్రీ, జీవన్, బోయ జంగయ్య, బి.ఎస్ రాములు, ముదిగంటి సుజాతారెడ్డి, తుమ్మేటి రఘోత్తమరెడ్డి, దిలావర్, పి.చంద్, పైడి చంద్రలత, శిరంశెట్టి కాంతారావు, శనిగరం వెంటేశ్వర్లు (సాహు) , పెద్దిటి అశోక్ కుమార్, గోపిభాగ్యలక్ష్మి, భూక్యా తిరుపతి నాయక్, పద్దం అనసూయ మొదలైన వారు.

గూడూరిరాజేంద్రరావు **'చెంచి'** 1932లో వెలువడింది. యానాది కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యను కథగా మలిచారు. గిరిజనులకు సంబంధించిన మొదటి కథ దక్షిణ మండలంలో వెలువడినప్పటికీ ఎక్కువ భాగం ఉత్తర,పూర్వ మండలాల నుండి గిరిజన సమస్యలను చిత్రించిన కథలు వెలువడినాయి.

కథా రచయితల్లో గిరిజనుల కంటే గిరిజనేతరులే అధికంగా ఉన్నారు. మల్లిపురం జగదీష్ విజయనగరంకు చెందిన గిరిజన రచయిత. (సవర తెగకు చెందినవాడు). ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నాడు. **'గాయం'** మూడు కథలతో కథాసంకలనం, పదికి పైగా కథలు రాశారు. కథలేకాక కవితలు **అక్కడ, 'ప్రయాణం', 'కొత్తరక్తాన్ని ఎక్కించుకోవాలి'** వంటివి రాశారు. తిరుపతి భూక్యా లంబాడీ తెగకు చెందినవాడు. కుప్పంలో ద్రావిడ విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు. ఈయన **'కాక్లా'** కథను, మరికొన్ని వ్యాసాలు ప్రచురించారు. పద్దం అనసూయ కోయ తెగకు చెందినవారు.

ఈమె టీచరుగా పని చేస్తున్నారు.**'మూగబోయిన శబ్దం'**అన్న కథను ఆమె రాసి ప్రచురించారు. జయధీర్ తిరుమలరావు, జీవన్ సంపాదకత్వంలో **'ఇప్పపూలు'** గిరిజన సంచార తెగలకథా సంకలనం 29 కథలతో 2009లో వెలువడింది.

1.14. కవిత్వం

గోపీ భాగ్యలక్ష్మి, సాహు,అల్లం రాజయ్య, మల్లిపురం జగదీష్, గంటేడ గౌరునాయుడు మొదలైన వారు గిరిజనుల బాధల్ని కవిత్వీకరించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వ్యతిరేకంగా గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని గిరిజనుల దగ్గరకే వెళ్లి వాళ్ల బాధలను కవితలుగా మలిచారు.ఖమ్మం జిల్లా సాహితీ స్రవంతి - ఖమ్మం **"జీవన్మరణం.....పోలవరం గిరిఘోష"** కవితల సంపుటిగా 2006లో వెలువడింది. పంతులు వడ్యనసాబ్ బంజారా కవిత్వం 2008లో వెలువడింది.

1.15. ప్రసార సాధనాలు

పత్రికలు, రేడియో, దూరదర్శన్, చలన చిత్రాలు వంటి ప్రసార సాధనాల్లో గిరిజనుల జీవన చిత్రణ విరివిగా కన్పిస్తుంది. ఇటీవల ప్రజల ఆదరణ కోసం నిరంతరం మోసపోతూ నాగరిక ప్రపంచంలో అనాగరికంగా ఉన్న గిరిజనుల జీవనశైలి విస్తృతంగా ప్రచారమవుతుంది.

బ్రిటీషు వారి రాకతో తెలుగులో పత్రికల ముద్రణకు కృషి జరిగింది. బ్రిటీషు వారి పాలనతో స్వతంత్రాన్ని కోల్పోయిన గిరిజనులు మనుగడ సాగించిన పోరాటాలు పత్రికల్లో ప్రధాన శీర్షికలైనాయి. 19 శతాబ్దంలో విస్తృతంగా గిరిజన సమస్యలపై వార్తలు, సంపాదకీయాలు వెలువడుతున్నాయి. **'సంస్కృతి'** మాసపత్రిక ప్రత్యేకంగా గిరిజన సంస్కృతిని చిత్రిస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్ గిరిజనాభివృద్ధి కార్యాలయం నుండి వెలువడుతుంది. **'నగారా'** వార పత్రిక ఖమ్మం నుండి వెలువడుతుంది. **'గిరివాణి'** హైదరాబాద్ నుండి వెలువడుతుంది. **'గిరిజన సంస్కృతి'** అనే మాస పత్రిక (గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థ) రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ నుండి వెలువడు తుంది.

ఆకాశవాణి ప్రసారాల్లో గిరిజనుల పాటలు, కథలు, సమస్యలు చోటు చేసుకుంటున్నాయి. దూరదర్శన్ కూడా నేడు వివిధ రకాలైన ఛానల్స్ రావడంతో మారుమూల అడవుల్లో నివసిస్తున్న గిరిజనుల సమస్యలను ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఇందులో గిరిజనుల నాటికలు కూడా ప్రసారం అవుతున్నాయి. ఇవేగాక అందరికి అందుబాటులో ఉంటూ సమాజాన్ని ప్రతిబింబించే చలనచిత్రాలు కూడా గిరిజనులను ప్రస్తావిస్తున్నాయి. ఒసేరాములమ్మ, మౌనపోరాటం, కొమరంభీం (పోరాట యోధుడు) వంటి చిత్రాల్లో గిరిజనుల ప్రస్తావన ఉంది.

1.16. గిరిజన జీవిత సమస్యలపై వెలువడిన ముఖ్య గ్రంథాలు

రంగారెడ్డి, కెచ్చెల – **'అభివృద్ధికి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు'** 2004, ఆంధ్రప్రదేశ్ లోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల్ని చిత్రించారు.

రంగారెడ్డి, కెచ్చెల – **'గొత్తికోయల జీవనం'** 2003, గొత్తికోయలు ఆంధ్రప్రదేశ్ లో మనుగడ కోసం పోరాటం చేస్తున్న వారి బాధల్ని చిత్రించారు.

హస్ నైన్, నదీం – **'భారతీయ గిరిజనులు'** 1995లో ప్రచురించారు. గిరిజన తెగలు, తెగల వ్యాప్తి, సంస్కృతి, జీవన విధానం, సమస్యలు పేర్కొనబడినాయి.

పరమేశ్వర్ – **'భూపోరాటంలో వాస్తవాలు వక్రీకరణలు'** 2002లో గిరిజనులు ప్రధానంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కార మార్గాలు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్టాలు అమలు తీరుతెన్నులను చర్చించారు.

త్రినాథరావు, పల్లా – **'ఏజెన్సీ ప్రాంత వనరుల పరాయీకరణ ఆదివాసీల నిరాశ్రయత'** – 2008 లో ప్రచురించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, నిరుపయోగమైన చట్టాలు, ప్రాజెక్టుల నిర్మాణం, గిరిజనుల వలన బాట చిత్రించారు.

వెంకటరావు, పొన్నాడ – **'ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సమస్యలు సంక్షేమం'** – 2002 లో ప్రచిరించారు. ఇందులో గిరిజనుల సమస్యలను చిత్రించారు.

రమేష్, భట్టు(సంపా)- **'మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర'**- 2008లో వెలువడింది. మేడారం జాతర కోయ గిరిజనుల జాతర, కోయగిరిజన జీవన విధానాన్ని, వారి పండుగలను అర్థం చేసుకోకుండా మేడారం జాతరను అర్థం చేసుకోవడం కష్టం. ఈ పుస్తకంలో కోయ గిరిజనుల గురించి ప్రత్యేక అధ్యయనం జరిగింది.

రమేష్,భట్టు. (సంపా)- **'కొండరెడ్డి గిరిజనుల జీవన విధానం' (బొడ్లంక)** 2010, బొడ్లంక ఒక గిరిజన గూడెం. కొండరెడ్లు వారి అటవీ ప్రాంతంలో సమైక్య జీవనానికి ప్రతీకగా నిల్చే కొండరెడ్లు జీవిత విధానం వైవిధ్యభరితంగా వివరించడం జరిగింది.

రామలింగాచారి,వసంతం-**'శ్రీకాకుళ గిరిజన ఉద్యమం (అనుభవాలు–అవగాహన)'** 2005లో వెలువడింది. శ్రీకాకుళ గిరిజన ఉద్యమంలో ఎన్ని ఒడుదుడుకులకులోనైనా అది తాత్కాలికమే. ఉద్యమం ఆగకుండా కొనసాగుతూ విస్తరించడం తప్పనిసరని కామ్రేడ్ రామలింగాచారి గారు అభిప్రాయ పడ్డారు.

వినాయక్,వివేక్-**'గిరిఖ్యాతి'**1994లో వెలువడింది. గిరిజనుల మహనీయుల జీవిత చరిత్రలను, గిరిపుత్రుల పోరాటాలను, గిరిజన హక్కులు, రాజ్యాంగ రక్షణలు, గిరిజన సమస్యలను తెలియపరుస్తుంది.

వెంకట్- **'శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉద్యమం'** 2007లో వెలువడింది. శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉద్యమంలో సాగిన వీరోచిత కృత్యాల గురించి, సాయుధ పోరాటాల గురించి, అమరవీరుల గురించి, గిరిజన రైతుపోరాట ఉద్యమ రీతులు గురించి వివరించడం జరిగింది.

రాఘవయ్య,వెన్నెలకంటి- **'యానాది'** 1974లో వెలువరించారు. యానాదుల పుట్టు పూర్వోత్తరాలు, జీవన శైలిని సమగ్రంగా వెలువరించిన గ్రంథం.

సూర్యనారాయణ,ఎమ్-**'భారతదేశము గిరిజన సముదాయాలు'** 2005లో వెలువడింది. భారతదేశంలో వైవిధ్యంగల అనేక జాతులు, ఉపజాతులు, తెగల సముదాయాలున్నాయి. వీటిలో భారతీయ గిరిజన సముదాయాలను గురించి అధ్యయనం చేయడం జరిగింది.

హేమన్ డార్ఫ్ – **'మనుగడకోసం పోరాటం'** 2000లో ఆంధ్రప్రదేశ్ లోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు సాంఘీక, ఆర్థిక, విద్య, విశ్వాసాలు ఆచారాలపై వెలువడిన గ్రంథం.

గిరిజనాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి ఐక్యవేదిక, మానవ హక్కుల వేదిక, శక్తి జనప్రియ అబోడ్, ఖమ్మం జిల్లా రచయితల సంఘం జన సాహితీ వంటి సంస్థలు అక్షరబద్ధం చేస్తున్నారు.

1.17. నిఘంటువులు

గోండు, కోయ, కొండ, కొలామి, కువి, ఆదివాసి ఒరియా, బంజారా, సవర వంటి మొత్తం 8 గిరిజన భాషల్లో ప్రాథమిక స్థాయి విద్యాబోధన చేపట్టడం జరిగింది. ఈ భాషల్లోనే పదకోశాలను తయారుచేశారు. కేవలం గిరిజన మాతృభాష పదాలు మాత్రమే కాకుండా గిరిజనుల సామెతలు, పొడుపు కథలను కొంత వరకు సంస్కృతి, ఆచార వ్యవహారాల్ని ఇందులో పొందుపరిచారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు తెలుగు వర్ణమాల ఆధారంగా గిరిజన భాషల్లో వచ్చే సమాన పదాలను పోల్చి ఈ పదకోశాల్లో నిక్షిప్తం చేశారు. ఈ నిఘంటువుల రూపకల్పనలో శాస్త్రీయత లేకపోయినప్పటికి గిరిజన భాషల్లో ఇటువంటి ప్రయత్నం జరగడమే గొప్ప విషయం. ప్రస్తుతం తయారైన ఈ పదకోశాల్ని దశలవారీగా అభివృద్ధి చేస్తే గిరిజన భాషల్ని రికార్డు చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది. 'ఆరె భాషా నిఘంటువు' ఆచార్య పేర్వాదం జగన్నాథం సంపాదకులుగా 1995లో తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించింది.

1.18. అధ్యయన శాఖలు

గిరిజనుల సంస్కృతి సంప్రదాయాన్ని అధ్యయనం చేయడానికి వరంగల్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 'జానపద గిరిజన విజ్ఞానపీఠం' ద్వారా వివిధ రకాల సాహితీ సదస్సులు నిర్వహిస్తున్నారు. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో కూడా జానపద గిరిజన సంస్కృతి, కళలు అధ్యయన శాఖ ఉంది. కేంద్రీయ విశ్వవిద్యాలయం లో(హైదరాబాద్) జానపద గిరిజన సంస్కృతి శాఖ అనేక విధాలైన భారతదేశ పరంగా అనేక జాతులపై పరిశోధన నిర్వహిస్తుంది.

గిరిజనులు తమను తాము పరిచయం చేసుకోవాలన్నా, బిడియపడేవారు. ప్రస్తుతం అలాకాక సమాజంలో మేము మనుషులమే అని తెలియజేస్తున్నరు. వివిధ ప్రక్రియల్లో గిరిజనుల సామాజిక, సాంస్కృతిక సమస్యలపై సాహిత్యం వెలువడుతుంది. సాహిత్య అధ్యయన ఫలితంగా పరిశోధన గ్రంథాలు, వ్యాసాలు వెలువడినాయి.

పాదసూచికలు

1. రంగారెడ్డి,కెచ్చెల,అభివృద్ధికి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు,2004, పుట.1
2. సీతారామాచార్యులు,బహుజనపల్లి,శబ్దరత్నాకరము, 1988, పుట.279.
3. Juliaelliott,Oxford dictionary & thesaurus, పుట.283
4. హన్ నైన్, నదీం. భారతీయ గిరిజనులు, 1995, పుట.15
5. త్రినాథరావు,పల్లా. ఏజెన్సీ ప్రాంత వనరుల పరాయీకరణ ఆదివాసీల నిరాశ్రయత,2008, పుట.37
6. సూర్యనారాయణ,ఎమ్. భారతదేశము గిరిజన సముదాయాలు,2005, పుట.1
7. Encyclopedia,1829, పుట.98
8. Encyclopedia of AMERACANA,11.Volume 918,1829.
9. హన్ నైన్, నదీం . భారతీయ గిరిజనులు, 1995, పుట.8
10. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు, 2004, పుట.13
11. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు, 2004,పుట.13
12. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు, 2004, పుట.14
13. సూర్యనారాయణ,ఎమ్. భారతదేశము గిరిజన సముదాయాలు,2005, పుట.16
14. వెంకటరావు,పొన్నాడ. ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సమస్యలు సంక్షేమం,2002, పుట.1
15. వెంకటరావు,పొన్నాడ . ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సమస్యలు సంక్షేమం, 2002, పుట.3
16. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు ,2004, పుట.75
17. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు,2004, పుట.78
18. వనవాణి సంచిక,జనవరి 2011, పుట.6
19. వనవాణి సంచిక,జనవరి 2011, పుట.6
20. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు,2004, పుట.28
21. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు,2004, పుట.33
22. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు,2004, పుట.39
23. అనంత్, మనుగడ కోసం పోరాటం, 2000, పుట.2
24. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు,2004, పుట.55
25. సత్యనారాయణ, కంభంపాటి,ఆంధ్రుల సంస్కృతి-చరిత్ర-1, 1981, పుట.43
26. సత్యనారాయణ, కంభంపాటి,ఆంధ్రుల సంస్కృతి-చరిత్ర-1, 1981, పుట.44

27. సత్యనారాయణ, కంభంపాటి,ఆంధ్రుల సంస్కృతి-చరిత్ర-1, 1981, పుట.45

28. సత్యనారాయణ, కంభంపాటి,ఆంధ్రుల సంస్కృతి-చరిత్ర-1 1981, ,పుట.46

29. సత్యనారాయణ, కంభంపాటి,ఆంధ్రుల సంస్కృతి-చరిత్ర-1, 1981, పుట.47

30. వెంకట్రావు,డి. కుల నిర్మూలన, ద్వైమాసిక పత్రిక, జనవరి, 2010, పుట.33

31. వెంకట్రావు,డి. కుల నిర్మూలన, ద్వైమాసిక పత్రిక, ఫిబ్రవరి, 2010, పుట.33

32. వనవాణి (గిరిజన మాస పత్రిక) ఏప్రిల్,2011, పుట.7

33. గిరిజన సంస్కృతి(గిరిజన ద్వైమాసిక పత్రిక) అక్టోబరు, 2011, పుట.8

34. గిరిజన సంస్కృతి(గిరిజన ద్వైమాసిక పత్రిక) , అక్టోబరు, 2011, పుట.9

35. అనంత్, మనుగడ కోసం పోరాటం, 2000, పుట.19

36. వెంకట్,శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉద్యమం, 2007, పుట.45

37. గిరిజన సంస్కృతి(గిరిజన ద్వైమాసిక పత్రిక) ఏప్రిల్,2011, పుట.14

38. గిరిజన సంస్కృతి(గిరిజన ద్వైమాసిక పత్రిక)జూన్, 2011, పుట.14

39. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు, 2004, పుట.64

40. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు, 2004, పుట.71

41. రంగారెడ్డి,కెచ్చెల, అభివృద్ధి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు, 2004, పుట.12

42. అనంత్, మనుగడ కోసం పోరాటం, 2000, పుట. 9

43. వనవాణి (గిరిజన మాస పత్రిక) ఏప్రిల్, 2011, ,పుట.6

44. Dr.J.Wilson's, India Castes,p.59

45. కృష్ణకుమారి, నాయని .తెలుగు జానపద విజ్ఞానం-సమాజం-సంస్కృతి-సాహిత్యం,2000, పుట. 26

46. వెంకటరావు,పొన్నాడ,ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సమస్యలు సంక్షేమం, 2002, పుట.9

47. హన్ నైన్, నదీం..భారతీయ గిరిజనులు, 1995, పుట.87

48. హన్ నైన్, నదీం..భారతీయ గిరిజనులు, 1995, పుట.86

49. కరీంనగర్ బుక్ ట్రస్టు,అడవిలో వెన్నెల, 1985, పుట.5

50. వాల్మీకి భాషకు లిపి, ఈనాడు 10.11.2009, పుట. 9

51. వెంకటరావు,పొన్నాడ. ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సమస్యలు సంక్షేమం,2002, పుట.6

52. వెంకటరావు,పొన్నాడ. ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సమస్యలు సంక్షేమం , 2002, పుట.6

53. వెంకటరావు,పొన్నాడ .ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సమస్యలు సంక్షేమం, 2002, పుట.7

54. వెంకటరావు,పొన్నాడ .ఆంధ్రప్రదేశ్ లో గిరిజన సమస్యలు సంక్షేమం, 2002, పుట.7

55. వెంకటరెడ్డి,కసిరెడ్డి.జానపద గిరిజన సాహిత్యం,తెలుగుభారతి–రజతోత్సవ సంచిక, 2010, పుట.351

56. వెంకటరెడ్డి,కసిరెడ్డి. జానపద గిరిజన సాహిత్యం, తెలుగు భారతి–రజతోత్సవ సంచిక., 2010, పుట.351

57. వెంకటరెడ్డి,కసిరెడ్డి. జానపద గిరిజన సాహిత్యం, తెలుగు భారతి –రజతోత్సవ సంచిక, 2010, పుట.352

58. సూర్యాధనంజయ్. రామాయణ అరణ్యకాండలోని ఆశ్రమాలు – శ్రీరాముని దర్శనాలు, 2009, పుట.90

59. సూర్యాధనంజయ్. రామాయణ అరణ్యకాండలోని ఆశ్రమాలు – శ్రీరాముని దర్శనాలు, 2009, పుట.90

60. సూర్యాధనంజయ్. రామాయణ అరణ్యకాండలోని ఆశ్రమాలు – శ్రీరాముని దర్శనాలు, 2009, పుట.91

2. గిరిజన కథలు– సంక్షిప్త పరిచయం

అక్షరాల దారిలో: గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యావిధానం కొంత అస్తవ్యస్తంగా ఉంది. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన కొందరు మాస్టార్లు తమ దురలవాట్లకు పనిపిల్లలుగా విద్యార్థులను ఉపయోగించుకుంటున్నారు. అటువంటి ఓ విద్యార్థి బడి మానేయడంతో, ఆ పిల్లాడికి మంచి బుద్ధులు చెప్పి సక్రమ మార్గంలో నడిపించిన ఉపాధ్యాయుని గాథను అక్షరాల దారిలో అనే కథలో మల్లిపురం జగదీశ్ చిత్రించారు.

అడవిపూలు : ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వెళ్లినా, గిరిజన జీవితాలు బాగుపడవనీ, వారికి ప్రభుత్వం అందించే పథకాలు, సహాయ సహకారాలు అందక గిరిజనులు తమ జీవితాలను కోల్పోతున్న తీరును ఇతివృత్తంగా బోయజంగయ్య చిత్రించారు.

అడవిలో వెన్నెల : ఈ కథలో గిరిజనులు షావుకార్ల, ఆఫీసర్ల (ఫారెస్టు) మోసానికి గురికావడం, తమ భూములు, ఉత్పత్తులు తమవి కాకుండా పోవడం, గిరిజనుల్లో దాగివున్న పోలీసు భయాన్ని పోగొట్టడానికి నక్సలైట్స్ రావడం కథలో కన్పించే ప్రధాన ఇతివృత్తం. బి.ఎస్.రాములు ఈ కథను రాశారు.

అడివంటుకుంది : సవర గూడేనికి వ్యాపార నిమిత్తం వచ్చి, వారి శ్రమని, రక్తాన్ని దోచుకున్న షావుకారి సత్తెయ్య పై సవరలు తిరుగుబాటు చేయడం అడివంటుకుంది కథ ఇతివృత్తం. ఈ కథను భూషణం రాశారు

అనామతు ఖాతా : గిరిజనేతరుడు గిరిజన ఆర్థిక అవసరాన్ని, నిరక్షరాస్యతను ఆధారం చేసుకొని, ఋణభారం తరతరానికి అంటుకొని పీడించేలా చేస్తున్న విధానాన్ని పి.చంద్ అనామతు ఖాతా కథలో వివరించారు.

అన్నలొచ్చిన్రు : గిరిజనేతరులు ఆక్రమించిన గిరిజనుల భూమిని వారికి ఇచ్చేయమని కోర్టు తీర్పు ఇచ్చినా ఆచరణలో అమలుకాని విధానాన్ని రచయిత తెలియజేయడమే ఈ కథలోని ఇతివృత్తం. దీనిని ఫణికుమార్ రాశరు.

అన్నలొస్తున్నారు : శ్రీకాకుళ రైతాంగ ఉద్యమం తరువాత గిరిజనులపై భూస్వాములు, పోలీసుల దాడులు, నక్సలైట్లు ఉనికి కనిపించడం, గిరిజనులలో ఉద్యమ స్ఫూర్తిని చిత్రింపజేసిన సువర్ణముఖి కథ అన్నలొస్తున్నారు.

అయిదు రూపాయల కథ : ఈ కథలో వడ్డీ వ్యాపారులు గోండుల రక్తాన్ని జలగల్లా ఎలా పీల్చుకుంటున్నారో వివరించారు. పొగాకు రిక్కిచ్చి తవ్వెడు కందులు తీసుకునేవాడు, చిన్న బెల్లం గడ్డిచ్చి సోలెడు నువ్వులు తీసుకునేవాడు, సోలెడు బియ్యమిచ్చి అడ్డెడు అవిశలు తీసుకునేవాడు అని షావుకార్ల దోపిడిని ఎత్తి చూపాడు. ఈ కథా రచయిత సాహు.

అరణ్యపర్వం : గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వారి అభివృద్ధికి తోడ్పడకపోగా ఋణం బంధంలోకి నెట్టిన తీరును ఎ.అప్పలనాయుడు ఈ కథలో చిత్రించారు.

అరణ్యరోదన : జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టు నిర్మించ దలచిన ప్రభుత్వం గిరిజన గూడేలను ఖాళీ చేయించి, పునరావాసం కల్పించక గిరిజనులను ఇబ్బంది పెడుతున్న విధానాన్ని వివరించిన కథ దిలావర్ ఆరణ్యరోదన.

ఆకలి : ఈ కథలో ప్రధాన పాత్ర అయిన జైతు అన్న జానన్న, భార్య సీత, పిల్లలు ముసలవ్వ తో పాటు జీవిస్తుంటాడు. తిండి తినడానికి ఏమి లేక ఆకలితో జైతు కుటుంబం బాధపడుతుంటుంది. జానన్నకు డబ్బు ఇస్తామని ఆశ పెట్టిన ప్రభుత్వం చివరికి అతనిని మోసం చేస్తుంది. ఆ డబ్బునే నమ్ముకున్న జానన్న ప్రభుత్వం ఇవ్వకపోయేసరికి వాళ్ళ ఆకలి, ఆకలిగానే మిగిలిపోతుంది. ఈ కథ చిత్రించిన రచయిత సాహు.

ఆర్తి : గంటేడ గౌరునాయుడు గిరిజన వాళ్ళ క్షత్రగాత్ర హృదయాల ఆర్తిని ఆయన స్పష్టంగా అర్థం చేసుకున్నాడు. చేసిన శ్రమకు ఫలితం దక్కక ఆశలన్నీ అణగారిపోయి, నమ్ముకున్న నేలను అమ్ముకునిఆ పొలంలోనే కూలీలుగా మారిన సేధ్యగాండ్ర గోడును, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిస్సహాయుల గిరిజన ఆకలి ఆర్తనాదాల్ని చిత్రించారు రచయిత.

ఇటూకిన్నెరసాని – అటూ కిన్నెరసాని : గిరిజనులు అడవుల్లో నివసించడం వల్ల ఒకసారి అడవుల్లో చిక్కుకున్నారు. వారిని రక్షించాలనుకున్నా రక్షించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎటుచూసినా నీటి ప్రవాహం ఉన్న తీరు ఇందలి ఇతివృత్తం. ఈ కథా రచయిత ఎ. విద్యాసాగర్

ఇదేదారి : ఇదేదారి కథా రచయిత భూషణం. గిరిజనులను ఋణగ్రస్తులుగా చేసి, వారి భూమిని కష్టాన్ని దోపిడీ చేసిన షావుకార్ల పై గిరిజనుల పోరాటాన్ని, ఏజెన్సీ ప్రాంతంలోనేకాక మైదాన ప్రాంతంకు విస్తరింపజేయడం ఇందలి ఇతివృత్తం.

ఇద్దరుండాల సారూ! : గిరిజనులకు చట్టాలు తెలియవు. వారికి అవసరం అనిపిస్తే ఇద్దరు స్త్రీలను వివాహం చేసుకుంటారు. గిరిజనులు నివసించే ప్రాంత పరిసరాలను బట్టి వారు అనుసరిస్తున్న వివాహ పద్ధతిని ఎ.విద్యాసాగర్ ఈ కథ లో వివరించారు.

ఇప్పపూలు : ఈ కథా రచయిత బోయ జంగయ్య. గిరిజనులపై జరిగే ఎక్సైజ్ దాడులు, దాడులు ముసుగులో ఆడవాళ్ళ పై జరిగే అత్యాచారాలు, జంతువులు ఎత్తుకుపోయాయని మోసగిస్తూ పిల్లల్ని అమ్ముకునే వాళ్ళ కుచ్చిత స్వభావాలు వర్ణించారు. మనుషులు కంటే అడవి జంతువులే నిష్కల్మషంగా కాపాడుతున్నవైనం ఈ కథలో కనిపిస్తుంది.

ఉద్ధరింపు : సవర్లు, జాతపులు నివాసముంటున్న ప్రాంతానికి ప్రభుత్వాధికారులు వస్తారు. ప్రభుత్వం వీరికోసం సంత దగ్గర కార్పొరేషన్ నిర్మిస్తుంది. దీని నుండి గిరిజనులకు కావాల్సిన నిత్యావసర వస్తువులు తీసుకోవచ్చు. గిరిజనులు అమ్మదల్చుకున్న చింతపండు, పప్పులు, తేనె, వంటివి అమ్మి, గిట్టుబాటు ధర పొందవచ్చు. ఉద్దేశం మంచిదే అయినా ఆచరణలో గిరిజనులను దోచుకునేదిగా ఉంటుంది. గిరిజనాభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన గిరిజనాభివృద్ధి కార్పొరేషన్ గిరిజనుల అభివృద్ధికి బదులు మరింత దరిద్రంలోకి నెట్టేలాచేస్తున్న తీరును భూషణం ఉద్ధరింపు కథ చిత్రిస్తుంది.

ఉరులు : నాగరికపు ఉచ్చులో పడి ఇబ్బందుల్లో ఉన్న కొడుకుని ఒక తండ్రి రక్షించుకోవాలనుకొన్న విధానాన్ని మల్లిపురం జగదీశ్ ఉరులు కథలో చిత్రించారు.

ఊరిమీదకథ : గిరిజనేతరుల దోపిడీకి గురై గిరిజనులు పేదరికంతో బాధపడుతున్న తీరును, కొండప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల కష్టం పల్లానికి(నగరం) చేరుతుంది. కష్టపడుతున్నా గుడిసెల తీరు మారలేదు. పల్లంలో మిద్దెలు లేస్తున్నాయి. కొండపచ్చగా కళకళలాడుతుంది. గుడిసెల్లో పచ్చదనం లేదని భూషణం చిత్రించారు.

ఎన్ కౌంటర్ : సంచార జాతులైన నక్కలోళ్లకు ప్రభుత్వం సేద్యం చేసుకోమని భూమిని ఇచ్చింది. సేద్యం చేయడం రాని నక్కలోళ్లు షావుకారిని నమ్మి భూమిని అప్పజెప్పారు. నక్కలోళ్లు షావుకారి చేసిన మోసాన్ని తిరిగి అడిగినందుకు నక్కలోళ్లని ఎన్ కౌంటర్ చేసిన తీరుని వి.ఆర్. రాసాని చిత్రించారు.

ఎర : రాజకీయ రంగంలో పోటీ చేయడానికి పార్టీ టికెట్టు ఆశచూపి ఎస్.టి బాలిక శీలాన్ని దోచుకున్న తీరు, ఫలితంగా ఒక బిడ్డకి తల్లై, పిచ్చిదై, తండాకి దూరమైన గిరిజన యువతి దీనగాథను రచయిత బోయజంగయ్య చిత్రించడమే ఇందలి కథ.

ఒక పొట్టివాడూ– కొందరు పొడవు వాళ్లకథ : శ్రీకాకుళ గిరిజనోద్యమం తరువాత కోస్తా జిల్లాల నుండి వలస వచ్చిన వారు భూస్వాములుగా తయారైన తీరు, గిరిజనులు అభివృద్ధికి దూరంగా ఉన్న, గిరిజనుల బాధలను వివరించడం ఒక పొట్టివాడూ – కొందరు పొడవు వాళ్లకథ ఇతివృత్తం. దీనిని ఎ.అప్పల్నాయుడు రాశారు.

కంసావతారాలు : కంసావతారాలు అనే గిరిజన కథల్లో ఆర్థిక ఇబ్బందులకు తాళ్లలేక, గిరిజన పిల్లల్ని 100, 200 రూపాయలకు అమ్ముకునే దుస్థితినీ, గిరిజన స్త్రీ గర్భంలో ఉండగానే బేరమాడి, అడ్వాన్స్ ఇచ్చే కాంట్రాక్టరు వెంకటరత్నం లాంటివారినీ రచయిత్రి కామేశ్వరిగారు కళ్ళకు కట్టినట్లు చిత్రించారు.

కన్నీటి కథ – నీటి కథ : అడవుల్లో నివసించే గిరిజనులు నీళ్ళ కోసం ప్రాణాలు పోగొట్టుకోవడమే ఈ కథయందలి ప్రధాన ఇతివృత్తం. ఈ కథలో ప్రధాన పాత్ర ఆత్రం సుక్కుబాయి దట్టమైన అడవిలో గిరిజన తెగ బతుకు యాత్ర సాగిస్తూ ఉంటుంది. ఆ గిరిజన తెగ నీళ్ళకోసం పడే అవస్థలు వర్ణనాతీతం. ఆ గూడెంలో చిన్న చేదబావి కూడా ఉండదు. వాళ్ళు ఏళ్ళ తరబడి నీళ్ళకోసం యుద్ధం చేస్తూనే ఉంటారు. నిద్ర కళ్ళతో లేచి కొండ మీదకెళ్ళి సూర్యోదయానికల్లా గుట్ట దిగుతూనే ఉంటారు. చిన్నా పెద్దా, ముసలి ముతకా అనే భేదం లేకుండా అందరూ నీళ్ళ కోసం బాధలు పడుతుంటారు. ఈ కథ సాగేతీరు చివరికి కన్నీరు పెట్టిస్తుంది. ఈ కథా రచయిత సాహు.

కలలు కాలుతున్న వాసన : ప్రపంచీకరణ ప్రభావం గిరిజనుల సంస్కృతిపై ఏ విధమైన ప్రభావం చూపిందో తెలుస్తుంది. కొన్ని పద్ధతుల ద్వారా నవీన పోకడలు పోతూ అతని భార్య వారించినా వినని వాసు, దుర్మార్గడైన అతని స్నేహితుడు ధర్మారావు వెకిలి చేష్టలు ఇలా అనేక నవీన పోకడలకు గిరిజన సంస్కృతి కలుషితం అవుతుండడం మొదలైన ప్రపంచీకరణ విధానాన్ని గిరిజనులపై ప్రభావం చూపడాన్ని రచయిత మల్లిపురం జగదీశ్ కలలు కాలుతున్న వాసన కథలో తెలియజేశారు.

కలలోని వ్యక్తి : మేరియా తెగలో చనిపోయిన సోదరుని భార్య , సోదరుల్లో ఒకరిని వివాహం చేసుకోవడం ఆచారం. ఆచారం నెరవేర్చని స్త్రీని చంపి జైలుపాలైన వ్యక్తి కేసును ఎటూ తేల్చకపోవడం వల్ల ఆ వ్యక్తి జైల్లోనే మగ్గిపోతున్న తీరుని రచయిత శ్రీరామకవచం సాగర్ కలలోని వ్యక్తి కథలో చిత్రించారు.

కాక్లా కథ : భూక్యా తిరుపతి నాయక్ రాసిన కాక్లాకథ గిరిజన నమ్మకాలకి అద్దంపట్టే కథ. ఈ కథలో కాక్లా (కాకి) నెత్తిమీద తన్నిపోతుంది. అది తండాలో అందరూ అది కీడని, కీడుపోవాలంటే చుట్టాలను (బంధువులను)అందరినీ పిలవాలని అప్పుడే వారికి కీడు పోతుందని నమ్మకం.అది వారి మూఢ నమ్మకమని తెలిసినా వినే పరిస్థితిలో లేనిస్థితినీ, తండానుండి పట్నం వెళ్ళి డబ్బు సంపాదించడానికి అవకాశం (ఉద్యోగాలు) కలిపిస్తామని కొంతమంది గిరిజనేతరుల మాయమాటల్లో పడి వ్యభిచార వృత్తిలో మగ్గిపోయిన లంబాడీ కన్నెల పరిస్థితి ఈ కాక్లా కథలో రచయిత కళ్ళకు కట్టినట్లు చిత్రించారు.

కాయిదా (సంప్రదాయం): 'కాయిదా' ముసుగులో గిరిజనులు ఎలా తమ జీవితాన్ని అప్పుల పాలు చేసుకుంటున్నారో వివరించే కథయిది. గిరిజనులు తమ దగ్గర చేతిలో ఒక రూపాయి లేకపోయినా,దుక్కిదున్నాలన్నా, విత్తనంవెయ్యాలన్నా,కలుపుతీయాలన్నా,కోడిని కోయాల్సిందే. దానికోసం షావుకారు (జంకార్) దగ్గర అప్పు చేయాల్సిందే. అలా దుక్కి ప్రారంభించినప్పటి నుండీ, పంట చేతికొచ్చే వరకు సాంప్రదాయం అనే పేరుతో గిరిజనులు పూజలు చేస్తుంటారు. పూజలు చేయకపోతే గూడెంలో చిన్నచూపు చూస్తారు. కాబట్టి సాంఘిక హోదాకోసం అవన్నీ చేయాల్సిందే. మర్యాదకోసం రైతు తన జీవితం ధారపోస్తాడు. చివరకి చేతికొచ్చిన పంటలో సగభాగం షావుకారికి, సగభాగం రైతుకు వస్తుంది. భూమి మాత్రం షావుకారిది అవుతుంది. దానికి కారణం కాయిదా కోసం షావుకారి దగ్గర తీర్చలేనంత అప్పుచేయడం. ఈ కాయిదాలు (సాంప్రదాయాలు) గిరిజనుడి మూలుగులు పీల్చేసి వాడి జీవితాన్ని ఎలా చిద్రం చేస్తున్నాయో కాయిదా కథలో రచయిత సాహు చిత్రించారు.

కుబుసాలు: యానాది తెగ వాళ్లకు ఎలుకలు ఆహారం, పాము చర్మం వీరికి ఆదాయ మార్గం. 1894 అటవీ చట్టం వీరి పొట్టకొట్టింది. యానాది మిట్టలో నివాసముంటున్నయానాదులందరు ఆకలితో అలమటిస్తున్నారు. కనీసం అడుక్కుతిని జీవించాలన్నా ఎవరూ దానం చేయడం లేదు. దాంతో తరతరాలుగా వస్తున్న చిందుని ఆశ్రయిస్తారు. ప్రభుత్వ చట్టాల వల్ల జీవనోపాధి కోల్పోయిన యానాది తెగ యాతనామయ బతుకుల్ని వి.ఆర్.రాసాని కుబుసాలు కథలో చిత్రించారు.

కూసున్న కొమ్మ కొట్టుకుంటామా సారూ? : అడవిలో నివాసం ఏర్పరచుకొన్న గిరిజనులు అడవిని పొట్టకూటికోసం నరుకుతున్నారు. గిరిజనేతరులు లాభాల కోసం కలపను కొట్టి గిరిజనుల మనుగడకి గండికొడుతున్న తీరును వివరించే కథ ఇది. ఈ కథా రచయిత ఎ. విద్యాసాగర్.

కొండకు కట్టెలు మొయ్యమంటరా....సారూ? : గూడేలకి దగ్గరగా వెదురు డిపోలుంటే బాగుంటుంది. డిపోలు కొండ కింద ఉన్నాయి. దీనివల్ల గిరిజనులకు డిపో నుండి వెదురు తీసుకోవడం అంటే కొండకు కట్టెలు మోయడంలాంటిదనీ, డిపోలు కొండకింద ఉండడం వల్ల వచ్చే నష్టాన్ని గిరిజన స్త్రీ వివరించడాన్ని ఎ.విద్యాసాగర్ కొండకు కట్టెలు మొయ్యమంటరా..సారూ? కథలో తెలియజేశారు.

కొండపందికొక్కు : గిరిజనుల అమాయకత్వం, నిరక్షరాస్యత వల్ల ఎదుటివాళ్లు చేసే మోసాన్ని గ్రహించలేక శ్రమదోపిడీకి గురై, ఋణభారం పెరిగిన గిరిజనుడు రైతుకూలీ సంఘం అండతో తిరిగి కష్టార్జితాన్నిదక్కించుకోవడం కొండపందికొక్కు కథలోని ఇతివృత్తం. ఈ కథా రచయిత వంగపండు.

కొండఫలం : వాడ్రేవు వీరలక్ష్మీదేవి కొండఫలం రాశారు. గిరిజనేతరుల్ని, గిరిజనుల్ని ఇద్దరి చదువు లేనితనాన్ని ఉపయోగించుకొని కొందరు చదువుకున్న ప్రభుత్వ ఉద్యోగులు వారిని ఎలా మోసం చేసి, తమకు ఆదాయం వచ్చేటట్టు చేసుకుంటున్నారు అనేది కథ యొక్క ఉద్దేశం. కొండఫలం కథ గిరిజనులు దోపిడి కావడాన్ని చిత్రిస్తుంది. కులాంతర వివాహాల పేరుతో గిరిజనుల భూముల్ని ఇతరులు ఎలా అనుభవిస్తున్నారో, ఆ దోపిడీ నుంచి కాపాడవలసిన చట్టాలు, న్యాయవ్యవస్థ వాళ్ళతో ఎలా ఆటలాడుకుంటుందో కళ్ళకు కట్టినట్టు వివరిస్తుంది.

కొండమల్లె : అరకొర సంపాదనతో కొండని ఆశ్రయించి జీవితాన్ని వెళ్లదీస్తున్న మారుమూల ప్రాంతానికి ప్రాజెక్టు పనుల మీద వెళ్లిన గిరిజనేతరుల చేతిలో గిరిజన స్త్రీలు చాలా సులభంగా మోసపోతున్న విధానాన్ని గంటేడ గౌరునాయుడు కొండమల్లె కథలో చిత్రించారు.

కొమరం భీము : కొమరం భీము కథా రచయిత భూపాల్. ఇది ఒక గిరిజన వీరుని కథ. ఆదిలాబాద్ అడవుల్లో కష్టజీవుల కష్టాన్ని అప్పటి నవాబులూ, షావుకార్లూ, ఫారెస్టు పోలీసులూ లాక్కునేవాళ్లు. వాళ్లకు ఎదురు తిరిగిన వారు అక్కడి గోండులు, కొలామ్ లు. అంతేగాక నీళ్లలో నుండి చేపల్ని తీసి ఒడ్డిన పారేస్తే బతుకుతాయా? బతకవు కదా! అలాగే అడవిలో నుండి అడవిలో బతికే వాళ్లను తీసేస్తామంటే వాళ్లు మనుషులం కనుక 'మేం అడవిని వదలం' అన్నారు. ఇలాంటి ఎన్నో కారణాలతో వాళ్లు బతుకుతెరువు కోసం తలెత్తుకొని నిలబడ్డారు. అడవిలో ఆహారం కోసం పోరాటం చేశారు. అలా పోరాటం చేసిన గిరిజనుల నాయకుడు కొమురం భీము. అతన్ని నైజాం పోలీసులు 1941లో దొంగచాటుగా కాల్చి చంపేశారు. ఒక గిరిజన వీరుని యదార్థ జీవితగాథ ఈకథ.

కోయకన్నె : గిరిజన ప్రాంతవాసుల్ని విద్యావంతుల్ని చేయాలని ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసింది. విద్యా బుద్ధులు చెప్పవలసిన టీచరే కోయ స్త్రీలను మోసం చేస్తున్న తీరును చిత్రించిన యదార్థగాథ ఇతివృత్తంగా ఎ.విద్యాసాగర్ రాసిన కథ కోయకన్నె.

ఖండగుత్త : అట్టాడ అప్పల్నాయుడు రాసిన మరో కథ ఖండగుత్త. ఏజెన్సీలో ఆ కోలంలో సాగిన దుర్మార్గమైన దోపిడీ రూపాల్లో ఒకటిఖండగుత్త కథ. గిరిజనులు బాకీ తీర్చలేకపోతే అతని భూమి 20 నుంచి 25 ఏండ్ల పాటు వడ్డీ వ్యాపారికి కుదవ పెట్టాలి. 25 సంవత్సరాల తర్వాత ఇక ఆ భూమిని తిరిగి అడిగే శక్తి ఎటూ ఆ గిరిజనులకు లేకపోవడంతో భూమి వడ్డీ వ్యాపారుల చేతుల్లోకి పోయేది. ఏజెన్సీలో గిరిజన సంఘాలు ప్రారంభమైన తర్వాత 'అప్పుల రద్దు' అనేది ఒక ఉద్యమంలా సాగింది. దీనికి అక్షర రూపమే ఖండగుత్త.

గంగజిమ్మ : గిరిజనులకు, నక్సలైట్లకు మధ్య అనుబంధాలను, మానవీయ సంబంధాలు, ఎంత నిర్బంధంలోనూ,కష్టాల్లో,జ్వరాల్లోఆదివాసీలనుఉద్యమకారులుఆదుకునేసంకల్పం, నిరక్షరాస్యులైన గిరిజనుల తెలివి తేటల్ని వెలికితీసి చూపడం ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం. ఈ కథా రచయిత కాంతి తుషార్ భట్టాచార్య.

గాయం : గిరిజన గూడెంలో క్రైస్తవ మత ప్రచారం చేయడం ఫలితంగా గిరిజన సంస్కృతి , ఆచార సంప్రదాయాలు కనుమరుగవడమే కాకుండా గిరిజనులలో అనైక్యతకు దారితీస్తున్న పరిస్థితులను చిత్రించిన కథ గాయం. ఈ కథా రచయిత మల్లిపురం జగదీశ్.

గూడు : గిరిజన తండాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఏ మాత్రం అమలుకాని తీరును కొండవీటి సత్యవతి గూడు కథలో వివరించారు.

గెరిల్లా : గెరిల్లా కథలో ఉద్యమకారులు పూర్తికాలం కార్యకర్తలుగా, దళారులుగా తిరుగుతూ, ప్రజల మధ్యవుంటూ, గెరిల్లా సైన్యం ఎదుగుతూ - ప్రజల నుండి గెరిల్లా సైన్యాన్ని తయారు చేసే క్రమాన్ని చిత్రించారు రచయిత పి.చంద్.

గోండ్వానా భీష్ముడు : గోదావరి గాథలు రాసిన ఫణికుమార్ అనుభవగాథ గోండ్వానా భీష్ముడు కథ. గిరిజనుల సమస్యకు చక్కని పరిష్కార మార్గాలు సూచించిన వయోవృద్ధుని సేవను, అభిప్రాయాలను వ్యక్తీకరించిన కథ గోండ్వానా భీష్ముడు.

గోరపిట్ట : కొండప్రాంతంలో నివాసముంటున్న సవరలు నాగరిక సమాజం ఇష్టానికి అనుగుణంగా జీవించే ప్రయత్నంలో మోసపోతున్నారు. అడవిలో ప్రవేశించిన గిరిజనేతరులు చేసే పనులు, ఆ ప్రభావం గిరిజన స్త్రీలపై పడేతీరు, స్త్రీలు అనుభవిస్తున్న కష్టాలను గోరపిట్ట కథలో రచయిత సువర్ణముఖి చిత్రించారు.

ఘర్మజలానికి ... ఖరీదు కట్టేషరాబు....? : పేదరికం కారణంగా పల్లెలో ఉన్న చిన్నఇల్లు , పొలం అమ్మి పట్నంలో బాగా బతకొచ్చు అనుకున్న లంబాడీ వ్యక్తి శ్రమదోపిడి కనిపిస్తుందే కాని, శ్రమకు తగిన ఫలితం లేదని రిక్షా శ్రామికుడి శ్రమను ఘర్మజలానికి ..... ఖరీదు కట్టే షరాబు... కథలో కాలువ మల్లయ్య స్పష్టం చేశారు.

చింతాసాలక్క: గిరిజనులను పట్టి పీడించే సమస్యల్లో భూమి సమస్య ఒకటి. అవసరం నిమిత్తం కొంత భూమిని కౌలుకిచ్చి, కొంత భూమిని అమ్ముకున్న గిరిజనులు ముందు కౌలుకిచ్చిన భూమిని పొందలేకపోతారు. గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన చట్టాలు వారికి నిష్ప్రయోజనకంగా ఉండటాన్ని రచయిత ఫణికుమార్ వివరించారు.

చీకటి మండలం : అభివృద్ధికి దూరంగా అడవిలో నివాసం ఉంటున్న గిరిజనుల దయనీయ జీవితాన్ని ఎ. విద్యాసాగర్ చీకటి మండలం కథలో చిత్రించారు.

చెంచికథ :గూడూరు రాజేంద్రరావు చెంచి కథ రాశారు. చెంచి, చెంచుగాడు గిరిజన జాతికి చెందిన అమాయక దంపతులు. చెంచుగాడు పెళ్లికి ఆరు రూపాయలు అప్పుచేస్తీడు. వారి వడ్డీ వ్యాపారి అయిన కాబూలీవాల వికృత స్వభావాన్ని, గిరిజన దంపతుల జీవిత కష్టనష్టాలను కళ్ళకు కట్టినట్లు రచయిత చిత్రించారు.

చెంచురాణి : చెంచురాణి కథ గిరిజనుల్లో గల ఆచారాలకు, సంప్రదాయాలకు బలై పోయిన ఒక ప్రేమ మూర్తి జీవితం చట్టూ తిరుగుతుంది.కర్నూలు నుంచి శ్రీశైలము వెళ్ళేటప్పుడు దారి మధ్యలో నాగతాటి అనే గ్రామము చెంచువాళ్ళు ఎక్కువగా నివసించే ప్రాంతం. ఆ గ్రామంలో చెంచిత గుడిసెలో ఉంటుంది. చెంచిత బాగా ముసలామె. చిన్నతనంలోనే తల్లిదండ్రులు పెట్టిన పేరు లచ్చి. మధ్యకాలంలో వచ్చిన పేరు బెస్సీ. అంత్యకాలంలో వచ్చిన పేరు చెంచురాణి. ఈమె జీవితంలో వచ్చిన మార్పులు గురించి చింతాదీక్షితులు గారు వివరించడం ఈ కథ ఇతివృత్తం.

చెట్టుకింద ఆఫీసు : గిరిజనుల నివాస ప్రాంతంలోనే ఆఫీసులుంటే, వారి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి వీలౌతుందనీ, పక్కాభవనం లేనప్పటికీ చెట్టు నీడనే ఆఫీసుగా ఏర్పాటు చేసుకొని వారి సమస్యలని పరిష్కారం చేయడాన్ని రచయిత ఎ. విద్యాసారగ్ చెట్టుకింద ఆఫీసు కథలో వివరించారు.

చెలగాటం : గిరిజనుల పిల్లలు పోషకాహారలోపం వల్ల వ్యాధులు వస్తే చూపించుకునే స్థోమతలేక, ఆకలి మంటలు చల్లార్చుకోవడానికి, భయంకరమైన వ్యాధుల బారినుండి రక్షించుకోవడానికి ఆశ్రమ పాఠశాలలో చేర్పించినా , మరణం వారని వెంటాడిన తీరు ఈ కథా ఇతివృత్తం. ఈ కథను ఆప్తచైతన్య రాశారు.

జంగుబాయి : గోపి భాగ్యలక్ష్మి రాసిన జంగుబాయి కథ ఆదివాసి జీవితానికి దర్పణం. గిరిజన స్త్రీలు ఆచార సంప్రదాయ ముసుగులో పడే బాధలను. గోండుల జీవిత సంప్రదాయాలు, అవి వాళ్ళ జీవితానికే ఆటంకాలుగా తయారైన తీరుతోపాటు స్త్రీలలో కొత్తతరంవాళ్ళు పితృస్వామ్య సంకెళ్ళ నుంచి బయటపడాలనే తపన, అక్కడ రాజ్యమేలుతున్న అస్పృశ్యతలాంటి రుగ్మతలు, షావుకార్ల వడ్డీ లెక్కలతో గోండులు తమ భూములను కోల్పోవడం లాంటి వాస్తవాలను కూడా ఈ జంగుబాయి కథ చిత్రిస్తుంది.

జీవితఖైదీ : మహాశ్వేతాదేవి బెంగాలీలో రాసిన శనీచరిని కథా సంపుటిని తెలుగులోకి నిర్మలానంద అనువదించారు. జీవితఖైదీ కథ శనీచరి కథా సంపుటిలోనిది. జీవితఖైదీ కథలో మహాశ్వేతా దేవి – సంతాల్ గిరిజన తెగకు చెందిన 'మాగన్' జీవితాన్ని, జీవితాంతం ఖైదు చేసిన న్యాయవ్యవస్థనూ, దానికి కళ్ళుగా పని చేసే పోలీసు వ్యవస్థనూ రచ్చకీడ్చడం, క్షణికమైన ఆవేశంలో మాగన్ తన భార్య 'దానీ'ని చంపేసి, స్వయంగా పోలీస్ స్టేషన్ కి వెళ్ళి లొంగిపోవడమూ, తన చిన్నాన్న ఆ ఎస్సైకి ఇచ్చిన ఒక జత కోడిపెట్టలు, ఇరవై ఏడు రూపాయలు వల్ల మాగన్ కి ఉరిశిక్ష తప్పి , యావజ్జీవ కారాగారశిక్ష పడడమూ, మాగన్ తన మంచి నడవడివల్ల శిక్ష తగ్గి పద్నాలుగేళ్ళకే విడుదలై రావడం ఈ కథ ఇతివృత్తం.

జెండాకథ : ఈ కథా రచయిత సాహు. డాబిలొద్ది ఒక గిరిజన గూడెం. ఆ గూడెం నాయకుడు జంగు. ఆ గూడెం వాళ్ళు వర్షాలు లేక దేవుళ్ళకు మొక్కి, ఆ దేవుళ్ళ పేరుతో ఎర్రజెండాలను ఎగుర వేస్తుంటారు. డి.యస్.పి. ఆ జెండాలు దేవుళ్ళ జెండాలని తెలియక మోసపోతాడు. ఇది ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం .

తండ్రి కథ : గురువు తలుచుకుంటే ఎంత అట్టడుగులోవున్న వారినైనా సమాజంలో ఉన్నత స్థితికి తీసుకురాగలుగుతాడు. ఉపాధ్యాయుడైన రత్నంగారు గిరిజన బాలుడైన ఆంజనేయుల్ని కలెక్టర్ అనే ఉన్నత హోదాకు తీసుకురావడం, అంతేగాక ఆ గిరిజన బాలుడు కృతజ్ఞతగా అతని కొడుక్కి ఉపాధ్యాయుని పేరుపెట్టడం ఇందలి ఇతివృత్తం. ఈ కథను ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు రాశారు.

తగువులు : పేదోళ్ల మధ్య తగువులు, మనస్పర్థలు ఉండకూడదని ఐక్యంగా ఉంటేనే పోరాటం ఫలిస్తుందని ప్రభోధించిన కథ తగువులు. ఈ కథను సువర్ణముఖి రాశారు.

తల్లీకూతుళ్ళు : ఎ.అప్పల్నాయుడు రాసిన స్త్రీ నేపథ్య కథ తల్లీకూతుళ్ళు. ఈ కథ అత్యంత సంక్లిష్టంగావున్నా,దేశ పరిస్థితులకి ఒక ఉదాహరణలా నిలుస్తుంది. దళిత కుటుంబాలకు రిజర్వ్ చేయబడ్డ పంచాయితీని దక్కించుకోవడానికి జరిగే ప్రయత్నాలు ఒకవైపూ, దళితుల మధ్య చిచ్చుపెట్టి వాళ్ళను ఐక్యంగా ఉండనీయకుండా నిరంతరం సాగే ప్రయత్నాలు మరోవైపు ఈ కథలో కనిపిస్తాయి. ఆదివాసీల భూమిని గుంజేయడానికి చేసే ప్రయత్నాలకు దళిత దళారీగా మారిన దాసు అండగా నిలవడం, దాన్ని ఎదిరించడానికి ఆదివాసులు ఐక్యం కావటం, మధ్యలో ఒకానొక విప్లవ గ్రూపు తనదైన రాజకీయాలతో కథలో అంతర్లీనంగా కనబడటం జరుగుతుంది. ఇది ఈ కథలోని ఇతివృత్తం.

తీర్పు :సింగన్నపాలెంకి చెందిన శివ్వాల సత్తిగాడికి తల్లి, తండ్రి, తోబుట్టువులు ఎవరు ఉండరు. సత్తిగాడ్ని సరస ప్రేమించి, పెళ్లి చేసుకుంటుంది. సత్తిగాడు పాపినాయుడు దగ్గర చేసిన అప్పుతీర్చడానికి కంబారిగా(పాలేరుగా) పని చేస్తుంటాడు. సత్తిగాడు మంచం కోడు బిగించడానికి పాపినాయుడి కొయ్య అడకుండా తీసుకున్నాడని, పాపినాయుడు అతని కొడుకు గర్భవతైన సరసను పోలీసుల సమక్షంలో చెట్టుకికట్టేసి కించపరుస్తారు.ఇంతలో సత్తిగాడువచ్చి పాపినాయుడికి అతని కోడలికి గల సంబంధాన్ని బయట పెడతాడు. పాపినాయుడు కోపంతో సత్తిగాడిని చంపేయమని తీర్పు ఇస్తాడు. సత్తిగాడు ఉగ్రరూపుడైధైర్యంగా కంబారీలపై బుగత తీర్పులు చెల్లవనీ, కంబారీలే తీర్పు చెప్తారని , సత్తిగాడు కొత్త తీర్పు చెప్పడం ఆ కథలోని ఇతివృత్తం. ఈ కథను భూషణం రాశారు.

తుడుం : గిరిజనులు పండుగ సమయంలో లేదా గిరిజనేతరులు గూడెం సరిహద్దులను దాటివచ్చే సందర్భంలో తుడుం మోగిస్తుంటారు. తమ గూడెంలో శత్రుసైన్యం (గిరిజనేతరులను లేదా గిరిజనులను నాశనం చేయడానికి వచ్చే వారు) వస్తుందన్న సంగతి తెలియజేయడానికి తుడుం కొడతారు. తుడుం కథలో గిరిజనులు శత్రుసైన్యాన్ని సరిహద్దు దాటేంత వరకు తరిమిన విధానాన్ని రచయిత అల్లం రాజయ్య చిత్రించారు.

దండారి : దండారి కథా రచయిత ఫణికుమార్. కూటికిలేని పేదవాళ్ళు సంప్రదాయాన్ని ఆచరించే క్రమంలో గిరిజనేతరుడు కోరిన టేకు చెట్లు ఇచ్చి, బదులుగా జొన్నలు తీసుకుంటాడు. టేకు చెట్లు కొట్టినందుకు పండుగ పూట జైలుపాలైన గోండు దీన గాథ దండారి కథ ఇతివృత్తం.

దాడి : భూమి కోసం గిరిజనులపై గిరిజనేతరుల దాడి, గిరిజనులపై గిరిజనులు చేసే దాడిని ఎ.విద్యాసాగర్ దాడి కథలో చిత్రించారు.

దారి : గిరిజనులను గిరిజనులే మోసం చేసి భూమిని కాజేసిన విధానాన్ని మల్లిపురం జగదీశ్ దారి కథలో తెలియజేశారు.

దారి : గిరిజనులు ప్రత్యేకంగా జన సమూహంగా ఉండటం వల్ల ప్రభుత్వం అందజేసే సౌకర్యాలు వారికి అందడంలేదు. వైద్య సౌకర్యం అందక చనిపోయిన కొద్దిరోజులకు వ్యాధిని కనుగొన్న ప్రభుత్వం చనిపోయిన వారికి ఎటువంటి ఆర్థిక సాయం ఇవ్వకుండా ఉన్న తీరు, పోరాటానికి దారి తీసిన వైనాన్ని సువర్ణముఖి దారి కథలో తెలియజేశారు.

దొంగతనం: ఈ కథను మహాశ్వేతాదేవి రాశారు. కథ చదువుతుంటే అది కేవలం బెంగాల్ లో మిక్కిలి పేదరికం కమ్ముకున్న పురలియా జిల్లాలోనూ, బీహార్ లోనూ ఉన్న లోథా, ఖేడియా శబరి గిరిజన తెగల గురించిన జీవన వాస్తవమే కాదు, మన రాష్ట్రంలో 'స్టువర్టుపురం' కూడా గుర్తుకొస్తుంది. ఈ

దోపిడీ వ్యవస్థలో నిస్సహాయుల్ని కొందర్ని దొంగలుగా ముద్రవేసి – వాళ్ళ చేత బలవంతంగా దొంగతనాలు చేయించి, లాభం పొందే దళారీలూ, పాలక వర్గాల ప్రయోజనాలకు కాపుకాసే పోలీసులూ, వాళ్ళ దౌర్జన్యాలకీ, దహన కాండకీ ఒక ప్రాంతమనిగానీ, ఒక కాలమనిగానీ పరిమితులుండవని తెలియజేయడమే ఈ కథ ఇతివృత్తం.

నమ్మిక : గిరిజనుల్ని అభివృద్ధి చేస్తామని చెప్పి వారి కష్టాన్ని దోచుకున్న తీరు, జీవితానికి అండ దొరుకుతుందని నమ్మి మోసపోయిన తీరు, స్త్రీలు గిరిజనేతరులని నమ్మడం అలవాటుగా మారిన తీరుని నమ్మిక కథలో రచయిత భూషణం చిత్రించారు.

నమ్ముకున్న రాజ్యం : తండాలో భూమిపై ఆధారపడి జీవించే వారికి కరువు వచ్చిపడింది. వర్షాలు లేక పంటలు పండక బండినీడిస్తున్నారు. ఆకలి మంటలు చల్లార్చుకోడానికి పిల్లల్ని అమ్ముకోడానికి వెనకాడని దయనీయస్థితిని ఇతివృత్తంగా రచయిత శాంతి నారాయణ స్వీకరించారు.

నా మొకం మల్లొచ్చింది సారూ! : పొట్టకూటి కోసం కట్టెలు కొట్టడానికి వెళ్లి జంతువు చేసిన దాడిలో ముఖాన్ని కోల్పోయిన వ్యక్తి దీన గాథను రచయిత ఎ.విద్యాసాగర్ ఈ కథలో చిత్రించారు.

నిర్ణయం :పటార్ (గుట్ట) కు కొద్ది దూరంలో గూడెం ఉంటుంది. ఆ గూడెంలో నాలుగే గుడిసెలు ఉంటాయి. భూమి ఎక్కువ ఉండదు. పశువుల్ని మేపుకుంటూ, పట్వారీలకు లంచం, చౌకిదార్లకు లంచం ఇస్తూ ప్రభుత్వానికి పన్నుకడుతూ ఉంటారు. అయినాగానీ భూమి గిరిజనుల సొంతం కాలేకపోతుంది. దాంతో గూడెం వాళ్ళందరూ కలిసి మాట్లాడుకుంటారు. అందరూ కలిసి మెలిసి ఉండాలనీ, పన్ను చెల్లించకూడదని నిర్ణయించు కోవడం ఇందులో ఉండే కథ. ఈ కథా రచయిత సాహు.

నువ్ మంచి గుండు మామా : ఈ కథా రచయిత ఫణికుమార్ . ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరద ప్రవాహంలో భార్యను, బిడ్డను కోల్పోయి మౌనాన్ని వహించిన వ్యక్తి, ప్రాణాలు కోల్పోయిన స్త్రీ దీనగాధ ఇందలి ఇతివృత్తం.

నెగడు : వలస జీవితాన్ని అవలంభించే గిరిజనుల నివాస ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం వల్ల సంస్కృతి, సంప్రదాయానికి తీవ్రమైన ఆటంకం కలిగించే పరిస్థితులు ఇందలి ఇతివృత్తం.

పంట : ఇది అట్టాడ అప్పల్నాయుడు రాసిన కథ. ఏజెన్సీలో పరాయికరణ చెందిన తమ భూముల నుంచి భూముల్ని తిరిగి స్వాధీనం పరచుకున్న అక్రమానికి అక్షరరూపం పంట కథ. తాము వేసుకున్న పంటలను రక్షించుకోవడమేకాకుండా, గిరిజన సంఘ నాయకుల్ని రక్షించుకోవడానికి సైతం ఆదివాసులు కదిలిన క్రమాన్ని కూడా ఈ కథ తెలియచేస్తుంది.

పనిపిల్ల : దారిద్ర్యంలో మునిగి తేలుతున్న గిరిజనులు వారి పిల్లలు భూస్వామిక వర్గంపై తిరుగుబాటు చేసి తిండిగింజలు సంపాదించుకోవడం ఇతివత్తంగా రచయిత తుమ్మేటి రఘోత్తమరండ్డి ఈ కథ చిత్రించారు.

పయనం : సంచార తెగల సంక్షోభిత జీవన గతుల్ని, దైనందిన దయనీయ బతుకులను చిత్రించిన కథ ఇది. ఈ కథను వి.ఆర్.రాసాని రాశారు.

పుడింగి : నక్కలోళ్లపేదరికం, మూఢనమ్మకాలు, శిశు మరణాలు, పోషకాహారలేమి, బతుకు దెరువు కోసం వారు పడుతున్న బాధలనుండి విడుదల పొందాలనుకున్నా పొందలేని స్త్రీ వ్యథ ఇందలి ఇతివృత్తం. దీనిని చంద్రలత రాశారు.

పెళ్ళికావాలి : పేదరైతు పెళ్ళి పేరిట, పెళ్లికోసం ఎలాంటి బాధలు ఎదుర్కొంటాడో చెలియజేసే కథ పెళ్ళికావాలి కథ. గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తి 'జగ్నాక బొజ్జు' అతడికి ఒక ప్రక్క సంప్రదాయం (కాయిదా) గురించి, మరో ప్రక్క వయసుకు వచ్చిన కొడుకు పెళ్లిచేయమని కోరడంతో సమస్యలు మొదలవుతాయి. గిరిజనుల్లో నేటికీ చాలా మందిలో ఆడపిల్లకే కట్నం ఇచ్చే ఆచారం ఉంది. కట్నకానుకల మధ్య నలిగిపోయే గిరిజన జీవితాన్ని రచయిత సాహు ఈ కథలో వర్ణించే ప్రయత్నం చేశారు.

పేరెంట్ : గిరిజన స్త్రీకి పుట్టిన బిడ్డలకు తండ్రిగా బాధ్యత వహించని గిరిజనేతరుని అహంకారాన్ని అణచిన గిరిజన స్త్రీ జీవితమే ఇందలి ఇతివృత్తం. ఈ కథను వాడ్రేవు వీరలక్ష్మీదేవి రాశారు.

పొరలు : ప్రపంచీకరణ విషవలయంలో చిక్కుకుని తన జాతి వారి శ్రమను దోచుకొని జీవించాలి అనుకొన్న వ్యక్తి మనస్సు మార్చుకుని, చేసిన తప్పు తెలుసుకోవడమే పొరలు కథ ఇతివృత్తం. ఈ కథా రచయిత మల్లిపురం జగదీశ్ .

పోటెత్తినజనసంద్రం : పోలవరంలో ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించ తలపెట్టింది. గిరిజనులు తాతముత్తాతల కాలంనుండి అడవితో మమేకమై ప్రత్యేక సంస్కృతి కలిగి నివసిస్తున్నారు. ప్రాజెక్టు కడితే కాలగర్భంలో కలిసిపోయే సంస్కృతిని పరిరక్షించుకోవాలని చేసే ప్రయత్నంలో ఒక వృద్ధుడు తనవారి మనుగడ గురించి ఆలోచించే తీరు, గూడెం వాసులందరూ ఏకమైన తీరును జీవన్ పోటెత్తిన జనసంద్రం కథలో చిత్రించారు.

పోడు- పోరు : కష్టఫలితాన్ని అనుభవించలేక, షావుకార్ల దోపిడితోను, పోలీసుల లాఠీ దెబ్బలతోను సతమతమౌతున్న వారందరూ కలిసి పోలీసులు మీద, షావుకారి మీద తిరగబడి పోరాటం చేసిన తెగింపు ఇతివృత్తంగాగల కథ పోడు-పోరు. ఈ కథను అట్టాడ అప్పల్నాయుడు రాశారు.

ప్రజాకోర్టు : ప్రజాకోర్టు కథను అట్టాడ అప్పల్నాయుడు రాశారు. సాయుధ పోరాటం తీవ్రమైన దశకి చేరుకున్నపుపడు జరిగిన ఘటనకు కథరూపం ప్రజాకోర్టు కథ. అధికార యంత్రాంగపు దొంతరలవారీ వ్యవస్థలో అట్టడుగున ఉన్నవారిపై ఉద్యమం ప్రవచిస్తున్న ప్రజారాజకీయాలలో ఎలా వ్యవహరించాలో తెలిపే కథ ఇది.

ప్రొఫెసర్ హేమండార్ఫ్ : ఆదివాసులపై పరిశోధన నిమిత్తం వచ్చి, వారి అభివృద్ధికి కృషి చేసిన విదేశీయుడు, మరల ఆదివాసులను చూడడానికి వచ్చినప్పుడు వారి పరిస్థితి మునుపటిలాగే ఉన్న తీరుని రచయిత ఎ.విద్యాసాగర్ ఈ కథలో చిత్రించారు.

ఫిరంగిలో జ్వరం : సమాజంలో పదవీ పలుకుబడి ఉన్న గిరిజనేతర రాజకీయ నాయకుడి ఆధిపత్యాన్ని నిల్పుకోవడం, లంబాడీ నాయకుడు తన ఉనికిని కాపాడుకోవడానికి చేసే స్వార్థ పూరిత వ్యాపార ప్రయోజనాల కోసం, అమాయక గిరిజనులతో, వారి ప్రాణాలతో చెలగాటమాడటం ఇందలి ఇతివృత్తం. ఈ కథను సింగమనేని నారాయణ రాశారు.

బతుకాకు : పేదరికంతో పొట్టకూటికోసం చేసే ప్రయత్నాలు, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న తీరును గంటేడ గౌరునాయుడు బతుకాకు కథ చిత్రిస్తుంది.

బిగిసిన ఆ పిడికిళ్లు : కోయల అమాయకత్వాన్ని అసరా చేసుకొని భూమిని గిరిజనేతరులు కాజేస్తారు. భూమిని తిరిగి సంపాదించుకోవాలన్న చైతన్యాన్ని, భూస్వాములుపై తిరుగుబాటుని శిరంశెట్టి కాంతారావు బిగిసిన ఆ పిడికిళ్ళు కథలో చిత్రించారు.

బియ్యం: తాగుడుకు బానిసైన భర్త, చాలీచాలని సంపాదనతో కుటుంబ భారాన్ని మోస్తున్న స్త్రీ పూట గడవడానికి పడుతున్న కష్టాల ఇతివృత్తమే ఈ కథ. ఈ కథను ఉప్పల నరసింహం రాశారు.

బుగతోడు– గూడుబండి : అట్టాడ అప్పల్నాయుడు రాసిన కథ బుగతోడు – గూడుబండి. ఈ కథ మైదాన ప్రాంతం నుండి వడ్డీ వ్యాపారిగానూ, కిరాణా వర్తకులుగానూ ప్రవేశించి గిరిజన గూడేల పెద్దలను నమ్మించి, ఆప్తమిత్రులుగా మెలిగి వాళ్ళ భూముల్ని కాజేసేక్రమాన్ని తెలియజేస్తుంది. భూముల్ని స్వాధీనం చేసుకున్న సావుకారే ప్రభుత్వ కాంట్రాక్టులు సైతం సంపాదించి కాంట్రాక్టరై పోవడం, అప్పులిచ్చి గిరిజనుల్ని తమ చెప్పుచేతల్లో ఉంచుకొని మైదాన ప్రాంత రాజకీయ నాయకులకు ఓటు బ్యాంకుగా మారిపోవడం, ఇలా ఒక వ్యక్తి భూస్వామిగా, వడ్డీ వ్యాపారిగా, కాంట్రాక్టర్ గా, మైదాన ప్రాంత రాజకీయ నాయకుల ఏజెంటుగా అవతారమెత్తడం కథలో కనిపిస్తుంది.

బురద : కొండమీదకి పెట్టుబడిదారి పరిశ్రమ విస్తరించి కృత్రిమ కరువు సృష్టించింది. అడవిలో నివసించే మనుషులు అడవిపై ఆధారపడి జీవిస్తుంటే అడవి అంతరిస్తుందని అక్కడున్న గిరిజనుల్ని బయటకు

తరిమారు ఫారెస్టు అధికారులు. ఫలితంగా పట్టణాలకు వలస వచ్చిన గిరిజనుల జీవిత స్థితిగతులు ఈ కథలోని ఇతివృత్తం.

బెడ్డశిస్తు : శ్రీకాకుళ ఉద్యమంలో గిరిజన రైతులు వదిలివెళ్లిన భూములు గిరిజనేతర వ్యక్తి స్వాధీనం చేసుకుంటాడు. తిరిగొచ్చిన గిరిజనులు అతనికి పన్ను చెల్లించి భూమిని సాగు చేసుకుంటారు. గిరిజనుల భూమికి గిరిజనులే పన్ను కట్టే విధానాన్ని ఎదురించడమే బెడ్డశిస్తు కథలోని ఇతివృత్తం. ఈ కథా రచయిత సువర్ణముఖి.

భీకరయుద్ధం తర్వాత : పీడితులంతా నిరంతరం సంకల్పితంగానో, అసంకల్పితంగానో, ప్రత్యక్షం గానో, పరోక్షంగానో చేసేది బతుకుపోరాటమే! ఆ పోరాటంలో పసివాళ్ళూ, వృద్ధులూ, స్త్రీలూ అందరూ ఉంటారు.అలాగే భూస్వాముల దారుణ దోపిడీ, పీడనలకి ఫలితంగా వాళ్ళ దగ్గర పశువుల్ని కాసుకుంటూ చదువుకోవాల్సిన వయస్సులో వెట్టి చాకిరీకి, రోజువారీ జీవితాన్ని బలిచ్చుకోవాల్సి వస్తుంటే, నిరంతర సంఘర్షణకు లోనయ్యే పదకొండేళ్ళ గిరిజన బాలుడు పతిత్ ముండాజాతి ఆదివాసిని తెలియజేయడం ఈ కథ. ఈ కథా రచయిత్రి మహాశ్వేతాదేవి.

భూమికొరకు : భూమికోసం చివరకి గూడెం మొత్తం ప్రాణాలను వదిలేయడం ఈ కథలోని ప్రధాన అంశం. భూమి సమస్య నిన్న మొన్నటిది కాదు. ఆనాదిగా మానవున్ని వెంటాడుతున్న సమస్య. మానవ ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల్లో అతి ప్రధానమైంది, తీవ్రమైంది ఈ భూమి సమస్య. దీనిని సాహు రచించాడు.

భూమికోసం : 1985వ సంవత్సరంలో కొత్తగూడెం దగ్గర పాడులో గిరిజనులకు ఉద్యానవనాలు ఏర్పరచే శిక్షణ గిరిజనుల భూమిలోనే ఏర్పాటు చేశారు. ఫారంలో, ఫారెస్టులో కలిసి పోయిన భూమికి నష్టపరిహారం లభించక, ఎప్పటికైనా భూమి తిరిగి ఇస్తారని ఆశించే గిరిజనుల బాధల్ని వివరించే కథ భూమికోసం. ఈ కథా రచయిత ఎ.విద్యాసాగర్.

మకర సవర : 1975-76 సంవత్సరాలలో ఎమర్జెన్సీ కాలంలో - నిర్భంధ కుటుంబ నియంత్రణా శస్త్రచికిత్సల ప్రభుత్వ దాడులతో కకావికలైన ఒక అమాయక గిరిజనుడి విషాద జీవితం ప్రధానాంశం ఈ కథ ఇతివృత్తం. ఈ కథను మహాశ్వేతాదేవి రాశారు.

మనలోమాట : ప్రభుత్వం ఉచిత సేవలు అందించినప్పుడే గిరిజనులు అభివృద్ధి చెందగలరని తెలియజేసే కథ మనలో మాట. ఈ కథా రచయిత ఎ. విద్యాసాగర్.

మరట్ తుడుం పాయానా :గిరిజనులు అష్టకష్టాలుపడి సంపాయించుకున్న భూముల్లో పంటలు పండించుకుంటూ వుంటే, పంట పండే సమయాల్లో భూమిని వదిలి వెళ్ళిపోవాలని ప్రభుత్వాధికారులు

నోటీసులిస్తుంటారు.ఆ సమయంలో గూడెం వాళ్ళంతా కలిసి పోరాటం చేసి భూమిని కాపాడుకోవాలని నిర్ణయించుకుంటారు. చైతన్యంతో మనందరం కలిసి తుడుం కొట్టాలి అని అనుకోవడమే కథలోని ప్రధాన ఇతివృత్తం. ఈ కథను సాహు రాశారు.

మలుపు : గోండుల భూమిని ఆస్తిని ఆక్రమించుకున్న భూస్వాముల దోపిడీ పాలననుండి కాపాడాలని చేసిన ప్రయత్నం అల్లం రాజయ్యమలుపు కథలో కనిపిస్తుంది.

మళ్ళీనచ్చలైట్లు : శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉద్యమం అనుకున్న ఆశయాలు తీరకనే సమసి పోయింది. సవరలను, జాతపులను పలకరించడానికి మళ్లీనక్సలైట్లు రావడంతో షావుకార్లు తోక ముడిచిన తీరును సువర్ణముఖి ఈ కథలో వివరించారు.

మా బడి : మా బడి కథా రచయిత మయూరి.గిరిజనులపై నిత్యం జరుగుతున్న పోలీసు, ఫారెస్టు అధికార దాడులకు విసిగి గిరిజనులు స్క్వాడ్ లో చేరడం ఇందలి ఇతివృత్తం.

ముట్టడి : నక్సలైట్లకు ఆశ్రయమిస్తున్నారని తండాలోని లంబాడీలను పోలీసులు చితకబాదడం ఈ కథలోని ఇతివృత్తం. ఈ కథను ముదిగంటి సుజాతరెడ్డి రాశారు.

మూగబోయిన శబ్దం : గిరిజన సంస్కృతిలోకి క్రైస్తవ మతం ప్రవేశించి, వాని ఆచార వ్యవహారాలను ధ్వంసం చేస్తున్నవైనాన్ని రచయిత్రి పద్దం అనసూయ మూగబోయిన శబ్దం కథలో చిత్రించారు.

యాడి : ఈ కథను గీతాంజలి రాశారు. ఈ కథలో చిట్టి అనే గిరిజన అమ్మాయిని పనికి పెట్టుకోవడానికి సక్కుబాయి అనే ఆమె తీసుకువచ్చింది. ఆమె వయసు 10 నుండి 12 సంవత్సరాలు ఉంటాయి. ఆ అమ్మాయి తన తల్లిని తల్చుకుని,ఆ కొత్త వాతావరణానికి వాళ్లు ఎంత ప్రేమ చూపించినా ఉండలేకపోతుంది.మొదట్లో చిన్నచిన్న దొంగతనాలు చేసినా, యజమానులు ఆమెను అర్థం చేసుకుని, ఆమెకు ఏమికావాలో అవి కొనిచ్చారు.అప్పటి నుండి ఆమె దొంగతనాలు చేసే అలవాటుని మాని ఆ ఇంట్లోవున్న చిన్న పిల్ల చంద్రిక అనే అమ్మాయితో కలిసిమెలిసివుంటూ వాళ్ల పాపని చూసుకుంటుంది. కానీ జానకమ్మ అనే పెద్దావిడ ఆమెను అర్థంచేసుకోలేక ఎప్పుడూ ఆ పిల్లని సాధిస్తుంటుంది. అలా ఉన్నప్పుడు ఇంటిముందు కూలిచేస్తున్న తమ జాతివారిని చూసినప్పుడు ఏదో తెలియని అభిమానం, సంతృప్తి ఆమె కళ్ళల్లో కనిపిస్తున్నట్టు విమల అనే ఆమె గమనిస్తుంది.

రక్త పింజెర: ఈ కథలో సూపర్ వైజర్ లను ఎదురించే ధైర్యంలేక ఆకలితో, రాత్రిచలితో పనిలో మునిగి చివరికి పాముకాటువల్ల గిరిజనులు మరణించిన తీరు కథలో ప్రధానమైంది. ఈ కథను సాహు రాశారు.

రక్తాశ్రువు : ఈ కథను గంటేడ గౌరునాయుడు రాశారు. గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటు చేసే పథకాలు వారి సంక్షేమానికి దోహదపడని తీరు, ప్రభుత్వ పథకాలు అమలు చేసే వారి అన్యాయాలు ప్రశ్నించినందుకు ఉద్యోగాలు, చదువులు కోల్పోతున్న తీరు, కొంతకాలం అమలు చేసి నిలిపివేసిన పథకాలు వల్ల నాగరికతకు అలవాటుపడిన వారు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడే స్థితిని తెలిపేదే ఈ కథ ఇతివృత్తం. ఈ కథను గంటేడ గౌరునాయుడు రాశారు.

రగల్ జెండా మైసివాకట్ : గిరిజనుల మధ్య తలెత్తే భూతగాదాలు, ఆ తగాదాలు తీర్చడానికి వచ్చే అన్నలు (నక్సలైట్లు) మూలంగా ఏర్పడే చైతన్యం.....చివరకు గిరిజనులు తమ భూములను తామే కాపాడుకోవడంకోసం పోలీసుల్ని, కాంట్రాక్టర్లను తరిమి కొట్టడమే ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం. ఈ కథా రచయిత అల్లం రాజయ్య.

రాకితల్లి : ఫణికుమార్ రాకితల్లి కథా రచయిత. వరదలలో నష్టపోయి, చేతినిండా పనిలేకుండా నివసిస్తున్న గిరిజనులు నిత్యం పూట గడవక జీవిస్తున్నారు. వీరు అడవిలో నివసించడం వల్ల వీరికి జంతువుల ప్రమాదం పొంచి ఉంది. ఎలుగుబంట్లు చేసిన దాడిలో రూపాన్ని కోల్పోయిన స్త్రీ దీనగాథ రాకితల్లి కథలోని ఇతివృత్తం.

రాగాల చెట్టు : దోపిడీకి గురౌతున్న గిరిజనులను చైతన్యపరిచే వ్యక్తిని చంపినతీరు, జాగరూకులు అవుతున్న సోదన్నలని చూసి ఓర్వలేని గిరిజనేతరులను, ఆ వ్యక్తిని మరువలేని అమాయక గిరిజనుల గాథను రాగాల చెట్టులో రచయిత గంటేడ గౌరునాయుడు చిత్రించారు.

రాజాసాబ్: గోండులు రాజవంశానికి చెందిన వారుగా భావిస్తారు. తిండికి లేకపోయినా గౌరవంగా జీవించాలనుకొనే గోండు వ్యక్తిగాథ రాజాసాబ్ కథలోని ఇతివృత్తం. ఈ కథను ఫణికుమార్ రాశారు.

రాజుల మడుగు : గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా సహాయం పొందిన వారికి సాయం చేయాలి అనుకున్నప్పుడు రాజుల మడుగు సరైన ప్రాంతమని గుర్తించి, ఆ ప్రాంతవాసులకు సేవలందించలేని విధానాన్ని రచయిత ఫణికుమార్ ఈ కథలో తెలియజేశారు.

రోడ్డు మీద లాంచి! ఆకాశవాణి నందిగామ!! : గోదావరి నదిని ఆశ్రయించి ఎన్నో గిరిజన, గిరిజనేతర గ్రామాలున్నాయి. వరదలు వచ్చినప్పుడు ఈ ప్రాంతాలన్నిటికి ముప్పు ఏర్పడుతుంది. గిరిజనులను రక్షించాలని బయలుదేరిన సంక్షేమాధికారులు గమ్యం చేరుకోలేక గిరిజనేతర గ్రామంలోనే వారిసేవలు కొనసాగించిన తీరును ఎ. విద్యాసాగర్ ఈ కథలో తెలియజేశారు.

వరదలలో నాగారం : వరదలలో నాగారం కథను ఫణికుమార్ రాశారు. ఏటూరు నాగారం గిరిజనాభివృద్ధి సంస్థ వరదలో చిక్కుకున్న నాగారంలోని రామన్న ప్రజల్ని రక్షించిన తీరు, రామన్న గూడెం ప్రజలకు జరిగిన నష్టాన్ని తెలియజేయాలన్న నేపథ్యంలో రాసిన కథ వరదలలో నాగారం.

వాళ్ల అల్లుళ్ళువద్దు – కోడళ్ళు వద్దు : ఈ కథారచయిత ఫణికుమార్. గిరిజనుల అమ్మాయిల్ని గిరిజనేతరులు వివాహం చేసుకున్నా, గిరిజనేతర అమ్మాయిల్ని గిరిజనులు వివాహం చేసుకున్నా నష్టపోయేది గిరిజనులేనని ప్రాజెక్టాఫీసరు ద్వారా తెలుసుకున్న వ్యక్తిలో వచ్చిన మార్పు ఈ కథలో ఇతివృత్తం.

విత్తనం : గిరిజనుల నమ్మకాలు వారిని మరింత వెనక్కి నెట్టేవిగా ఉన్నాయి. అయితే గిరిజనులు అలాగే అమాయకత్వంలోనే ఉన్నారని అనుకుంటే పొరపాటేనని, వారి జీవనవిధానం మారిందని , గిరిజనేతరుల మోసాలు ఇక సాగవని రచయిత భూషణం ఈ కథలో చిత్రించారు.

వెలుగుదారి : కరువు కోరల్లో చిక్కుకొని పొట్టకూటికోసం కన్నబిడ్డలను వ్యభిచారం చేసి డబ్బులు సంపాదించడానికి పూణెకు పంపే తల్లిదండ్రులు, విలాస వస్తువులకోసం బిడ్డలను నరక కూపాల్లో నెట్టే విధానం ఇందలి ప్రధాన ఇతివృత్తం. ఈ కథను సుంకోడి దేవేంద్రాచారి రాశారు.

వేట : బాటకాడ పల్లెలో నివసించడానికి పూర్వం అడవిలో నివసించేవారు. అడవిని నాశనం చేస్తున్నారని ఫారెస్టు అధికారి అడవి నుండి తరిమేయగా రోడ్డు కిరువైపుల గుడిసెలు వేసుకుంటారు. రోడ్లు వెడల్పు చేయాలంటూ గుడిసెల్ని కూల్చుతారు. మళ్లీ నివాసమెక్కడ అన్నది వారి ముందున్న ప్రశ్న. గిరిజన తెగలు ఏ ప్రాంతంలో నివాసమున్నా ఏదో కారణంతో ఖాళీ చేయిస్తూ వారి మనుగడకు గండి కొడుతున్న వైనాన్ని వి.ఆర్.రాసాని వేట కథలో చిత్రించారు.

వేటకుక్క : పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన ఫారెస్టు అధికారి చేతిలో మోసపోయి తిరిగిరాని లోకాలు చేరిన కోయకన్నె దీన గాథ ఇందలి ఇతివృత్తం. ఈ కథను పి.సుబ్రహ్మణ్యం రాశారు.

శనీచరి : రాజ్యహింస వల్ల బెదిరిపోయిన గిరిజన గ్రామాలకు చెందిన గిరిజన యువతి శనీచరి కన్నీటి గాథనీ, దానివెనుక పని చేసిన ప్రజా వ్యతిరేక శక్తుల విజృంభణనీ రచయిత్రి మహాశ్వేతాదేవి శనీచరి కథలో చిత్రించారు.

శాపలు దాగితే సెరువెండుద్దా సారూ? : పాల్వంచ ఐ.టి.డి.ఎ గిరిజనాభివృద్ధి సంస్థ గిరిజన సంక్షేమానికి ప్రవేశపెట్టే పథకాలు వల్ల అడవులు అంతరిస్తున్నాయని ఐ.టి.డి.ఎ. అధికారి అంటాడు.

దానికి గిరిజన మహిళ చెప్పిన సమాధానాన్ని ఎ.విద్యాసాగర్ శాపలు దాగితే సెరువెండుద్దా సారూ? కథలో తెలియజేశారు.

శాస్త్రిగారు : గిరిజనులు గిరిజనేతరుల రాకతో భూమిని కోల్పోతారు. ఇంద్రవెల్లి సంఘటనతో బీభత్సంగా ఉన్న గిరిజన ప్రాంతంలో ఐ.టి.డి.ఎ. అధికారిగా నియమితులైన శాస్త్రిగారు గిరిజనులకు చేసినసేవ ఈ కథలోని ఇతివృత్తం. ఈ కథా రచయిత ఫణికుమార్.

శిలకోల : గిరిజనులు నివాసముంటున్న కొండ ప్రాంతంలో గిరిజనేతర వ్యక్తి వ్యాపారం చేస్తూ కాంట్రాక్టరు స్థాయికి ఎదిగాడు. ఈయన చేతిలో గిరిజనులు, టీచరుగా పనిచేస్తున్న గిరిజన యువతి మోసపోయిన తీరు, గిరిజన స్త్రీకి పుట్టిన అమ్మాయిని పార్టీ టికెట్ కోసం రాజకీయ నాయకుని పక్కలోకి పంపడానికి వెనకాడని రాక్షసుడ్ని ఎదిరించి, తన వ్యక్తిత్వాన్ని నిలిపుకోవడమే శిలకోల కథలోని ఇతివృత్తం. ఈ కథను మల్లిపురం జగదీశ్ రాశారు.

షా : ప్రళయావతి నది ప్రాంతంలో ప్రభుత్వం రిజర్వాయర్ కట్టాలనుకుంది. ఆదివాసుల మనుగడకు ముప్పు కలిగిస్తూ బహుళజాతి కెంపెనీల ప్రయోజనం కోసం ప్రయత్నించే మంత్రులతో ఆదివాసులు ఎదురు తిరగడం ఈ కథ ఇతివృత్తం. ఈ కథను అట్టాడ అప్పల్నాయుడు రాశారు.

సంబూ అక్క : ఏటూరు నాగారం ప్రాంతంలోని గిరిజనులకు వైద్య సౌకర్యాలు అందుబాటులో లేక వారు పడుతున్న కష్టాలు ఇతివృత్తంగాగల కథ సంబూ అక్క.ఈ కథా రచయిత ఫణికుమార్.

సావుకర్చు : శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం జరిగిన తర్వాత గిరిజన గూడేలకు జరిగిన అభివృద్ధి పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఫలితమే సావుకర్చు కథ ఇతివృత్తం. ఈ కథా రచయిత సువర్ణముఖి.

సికాకొలం : సికాకొలం కథా రచయిత సువర్ణముఖి. ఈ కథలో శ్రీకాకుళ ఉద్యమం తర్వాత గిరిజనులు ఎదుర్కొన్న ఆర్థిక సమస్యలు, బాధలు చిత్రించబడ్డాయి.

సీతమ్మకు ఒకసారే – చెంచితకు ప్రతిరోజు కథ: నిజానికి చెంచు మహిళది నిలువెత్తు విషాదం. పుట్టుక నుండి చివరిదాకా కష్టాల జీవితం.చెంచి పురుషుడి అమానుషానికి బలవుతూ, వాడి డేగకళ్ల నుండి, విల్లంబుల నుండి, దుడ్డుకర్ర దెబ్బల నుండి తనను తాను రక్షించుకోవడానికి మనుషులకన్నా అడవి మృగాల మధ్య బతకడానికి వెళ్లిన చెంచి జీవితం ఇందలి కథ. ఈ కథను తాయమ్మ కరుణ రాశారు. ఇది ఆంధ్రజ్యోతి పత్రికలో ఆదివారం , 12 అక్టోబర్, 2008న ప్రచురింపబడింది.

సుక్కి : కొండప్రాంతంలో ఉంటున్న గిరిజనులు అడవిమీద ఆధారపడి జీవిస్తుంటారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల్లో భాగంగా బ్రిడ్జిపనులు చేపట్టింది. బ్రిడ్డి నిర్మాణం చేపట్టిన ఇంజనీరు

కామదాహానికి ఒక గిరిజన యువతి బలై, ఆ తర్వాత ఇంజనీరుని చంపి కసితీర్చుకున్న వైనాన్ని సువర్ణముఖి సుక్కి కథలో చిత్రించారు.

సుగాలీ కుటుంబం : ఈ కథా రచయిత చింతాదీక్షితులు. ఈ కథలో రూఫలో నాయక్ కుటుంబ యజమాని. అతని భార్య చంద్రి. భార్యాభర్తలు ఇద్దరూ కూలీ, నాలీ చేసి కుటుంబాన్ని పోషిస్తుంటారు. వర్షాభావం వల్ల కరువు సంభవిస్తుంది. ఎక్కడా కూలిపని కూడా దొరకదు. భార్యాభర్తలు ఇద్దరూ అడవికి వెళ్ళి ఈత గింజలు ఏరుకొచ్చి వాటి పొట్టుతో గంజి కాచుకొని పొట్టపోసుకుంటూ ఉంటారు. కొంత కాలానికి ఈతగింజలు కూడా కరువైపోతాయి. చివరకు చింతగింజలు ఏరుకొచ్చి వాటి పిండితో రొట్టె చేసుకొని తిని కొన్నాళ్ళు ప్రాణం నిలుపుకుంటారు. చింతగింజలు కూడా వ్యాపార వస్తువుగా మారిపోవడంతో చింత చిగురు, బూడిదతో ఉడికించి తిని కొన్నాళ్ళు జీవనం సాగిస్తారు. ఒక రోజు రూఫల్ నాయక్ అడవికి వెళ్ళి దేవదారుఆకు తీసుకొస్తుండగా గార్డు, ఫారెస్టర్ పట్టుకుంటారు. అడవిలో దేవదారు కొమ్మలు విరిచాడని కేసు పెడతారు. రూఫల్ నాయక్ కి జైలు శిక్ష పడుతుంది. రూఫల్ నాయక్ కొన్నాళ్ళు జైలు శిక్ష అనుభవించి తిరిగి వచ్చేసరికి అతని కుటుంబం చెల్లాచెదురై ఉంటుంది. ఇదే ఈ కథలోని ఇతివృత్తం.

హత్య : పి.చంద్ రాసిన హత్య కథలో మానభంగానికి గురై హత్య చేయబడిన ఆదివాసి జంగుబాయి కన్నీటి కథ, గిరిజనులపై జరుగుతున్న హత్యలు ఎవరు చేశారో, ఎందుకు చేస్తున్నారో తెలియని పరిస్థితులను ఈ కథ వివరిస్తుంది.

512 : కరుణకుమార రాసిన కథ 512.యానాదిపాలెంకుచెంది భార్యాభర్తలైన ఆదిగాడు, లక్ష్మిలపై వెంకటస్వామి అనే పోలీసు దౌర్జన్యంతో ఆదిగాడుని చెట్టుకుకట్టేసి, అతని భార్య లక్ష్మిపై అత్యాచారం చేయబోగా ఆదిగాడు తప్పించుకొని వెంకటస్వామి తుపాకీతో అతనినే కాల్చి చంపి జైలుపాలవుతాడు. జైల్లో కొత్తగా పెళ్లై డ్యూటీలో వున్న వ్యక్తి కిషన్ సింగ్. ఇతని నెంబరు 512. ఇతను జైల్లోవున్నా ఇతని మనసు మాత్రం ఒంటరిగా వున్న భార్య దగ్గరే ఉంటుంది. జైలుకి తినుబండారాలు తీసుకొచ్చిన లక్ష్మి ఆదిగాడితో మరుసటి రోజు అతను విడుదలవుతాడని చెప్తుంది. వీరి గురించి కిషన్ సింగ్ తెలుసు కుంటాడు. ఇంటికి వెళ్లిన కిషన్ సింగ్ కి ఇంటిలో ఎవరో ఉన్నట్లు నీడకనబడి తుపాకీతో కాలుస్తాడు. చీకటిలో వున్న సబ్ ఇన్ స్పక్టర్ అతని భార్యను తీసుకుపోతాడు.

3. గిరిజన కథలు- వస్తు వైవిధ్యం

3.1. వస్తువు - నిర్వచనం

గిరిజన కథల్లో వస్తు వైవిధ్యం అనేది కనిపిస్తుంది. కావున దాన్ని వర్గీకరించి, విశ్లేషించి, విపులంగా చర్చించడం వలన కథల స్వభావాన్ని తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. అందుకు వస్తువు అంటే ఏమిటో తెలుసుకోవడం అవసరం.

"నిగూఢ బీజస్థితి నుంచి వెలికి వచ్చిన విషయాంకురం కథా వస్తువు."[1] "మనిషి మానవ సంబంధాలు, సామాజిక జీవితం, దాన్లోని సమస్త వైరుధ్యాలు వీటన్నిటి యొక్క కళాత్మక ప్రతిఫలనం సాహిత్యంలో వస్తువు అవుతుంది. సాహిత్య వస్తువుకీ, సామాజిక వస్తువుకీ భేదం ఉంది. సాహిత్యంలో కనిపించేది సామాజిక, వాస్తవిక యొక్క కళాత్మక ప్రతిఫలనం. రెండో ప్రపంచం, మొదటి ప్రపంచంలోని మాములు తనం అక్కడ వడ కట్టబడుతుంది. ఆ క్రమంలోనే కళావిలువలు జోడింపబడుతాయి."[2]

"వస్తువుని ఆంగ్లంలో 'Content' అంటారు. ఒకానొక దృగ్విషయంలో ప్రత్యేకంగా, నియమ బద్ధంగా ఉన్న మూలకాల, క్రమ విధానాల మొత్తమే వస్తువు. మనిషి, మానవ సంబంధాలు, సామాజిక జీవితం, దానిలోని సమస్త వైరుధ్యాలు వీటన్నిటి యొక్క కళాత్మక ప్రతిఫలం సాహిత్యంలో వస్తువు అవుతుంది."[3]

రచయిత తన చుట్టూవున్న వాతావరణానికిగాని, తన చుట్టూవున్న పరిస్థితులకుగాని ప్రభావితుడై ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వస్తువును తన రచనలో ప్రదర్శింపజేస్తాడు. అప్పుడే రచయిత యొక్క ప్రతిభ బయటపడుతుంది.రచయిత ఎన్నుకున్న వస్తువు పాఠకునికి ప్రయోజనాన్ని కల్గిస్తున్నదా! సమాజంలో మానవ జీవనానికి రచయిత యిచ్చే సందేశం ప్రతిఫలిస్తుందా! అనేది వస్తువు పైనే ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే కథకి వస్తువు ఆయువు పట్టులాంటిది.

"వర్గ సమాజంలో బానిస, అర్థబానిస సమాజ జీవితంలో రుణ, ధనాంశాలు ఈ ప్రక్రియల్లో చాలా వున్నతంగా చిత్రించబడ్డాయి. జీవితాన్ని గూర్చి, ప్రకృతిని గూర్చి సరియైన, అంటే శాస్త్రీయమైన భావాలతోబాటు,జీవితాన్నిగూర్చి, ప్రకృతిని గూర్చి అహేతుకమైన అద్భుతాలనుకూడా బహుళంగా చిత్రించటం జరిగింది."[4] అని త్రిపురనేని మధుసూదనరావు వివరించడం జరిగింది.

ఇక సాహిత్యంలో మనిషి, మానవ సంబంధాలు, సామాజిక జీవితం, దానిలోని సమస్త వైరుధ్యాలు, వీటన్నిటియొక్క కళాత్మక ప్రతిఫలనం సాహిత్యంలో వస్తువు అవుతుంది. సాహిత్య వస్తువుకీ, సామాజిక వస్తువుకీ భేదం ఉంది. సాహిత్యంలో కన్పించేది సామాజిక వాస్తవికత యొక్క

కళాత్మక ప్రతిఫలనం. సాహిత్య వస్తువులో ఇతివృత్తం (Theme), ఆశయం (Idea) అనేవి ప్రధాన అంశాలుగా ఉంటాయి.

"ఇతివృత్తం అంటే ఒక రచనలో వ్యాఖ్యానించబడే ప్రత్యేక ప్రాపంచిక, జీవిత సంఘటనల మధ్య విస్తృతి. అది ప్రపంచం నుంచి సేకరించిన సాధారణ పదార్థం కాదు. పరిశీలన కవసరమైన ప్రత్యేక పదార్థం. ఆ పదార్థం రచనలో పరీక్షింపబడుతుంది. ఆ పరీక్షా ఫలితం పాఠకుడికి తెలియ జేయబడుతుంది.ఆశయం అనేది ప్రాకృతిక సంఘటనం, జీవిత పరిణామాల సారాంశాన్ని వ్యక్తీకరిస్తుంది. వాస్తవికతలోని వైరుధ్యాల సంఘర్షణని ప్రదర్శిస్తుంది. దానిని కళాత్మక దృక్పథం నుంచి విలువ కడుతుంది. తద్వారా నిర్దిష్ట నైతిక, రాజకీయ, రసాత్మక నిర్ధారణలకు దారి తీస్తుంది."[5] ప్రముఖ సాహితీవేత్త పాపినేని శివశంకర్ సాహిత్య మౌలిక భావనలు గ్రంథంలో పైవిధంగా ఇతివృత్తం, ఆశయం అనేవి సాహిత్యంలో ప్రధానాంశాలని తెలియజేశారు.

ప్రేరేపించేది ఏదైనప్పటికీ దానిలో ఉండే ఒకానొక విలక్షణత రచయితను ఆ కట్టుకొన్నప్పుడు కథావస్తువు రూపొందుతుంది. "నిత్యము మనం చూసే సంఘటనలూ, పొందే అనుభూతులూ, జరిగే వింతలూ, సామాజిక సమస్యలూ, పరిణామాలూ, ప్రకృతి దృశ్యాలూ, ఆర్థిక అసమానత్వపు ఫలితాలూ, రాజకీయపుటెత్తులూ, రాగద్వేషాల దాగుడుమూతలూ, మానవ స్వభావపు లోతులూ, నాగరీకపు నాజూకులూ, శారీరక ఉన్మత్తతలూ, అపరాధ పరిశోధనలు, హాస్యరస ఘట్టాలూ, మంచికీ చెడుకీ మధ్య సంఘర్షణలూ, పత్రికల్లోపడే వార్తలూ, విన్నవీ కన్నవీ మొదలైనవెన్నో కథా వస్తువులుగా"[6] ఏర్పడుతుండటంవల్లన్నే సాహిత్యం సుసంపన్నం అవుతున్నది.

తెలుగు కథానిక పరిణామ వికాసాలను స్థూలంగా అధ్యయనం చేయడాన్ని మూడు కోణాల్లో చూడవలసి ఉంటుంది. 1.వస్తువు 2.శిల్పం 3.భాషాశైలి.

గురజాడ రచించిన కథాపంచరత్నాల్లో కనీసం మూడింటిలో వస్తువు సంపూర్ణంగా సమకాలిక సమాజంలో పుట్టినదే. పురుషుడి వేశ్యాలోలత, వయస్సు మళ్ళిన భర్తతో కాపురం చేస్తూ కోరికలను అణిచిపెట్టుకుంటూ జీవితంలో భద్రత కోసం అసహాయురాలైన పడుచుఇల్లాలుపడే ఆరాటం, మనసును నిగ్రహించుకోలేని సంస్కర్త బలహీనత, ఆనాటి సమాజంలో కనిపించే మూడు వస్తువులూ 'దిద్దుబాటు, మెటిల్డా, సంస్కర్త హృదయం' అనే కథలను రూపొందించారు. కథక చక్రవర్తిగా పేరుపొందిన చింతా దీక్షితులు 'చెంచురాణి' ప్రవృత్తి మొదలు వటీరావువర్తన వరకు తీరుతీరులు, వన్నెచిన్నెలతో కథలు రచించారు. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి తొలినాళ్ళలో వితంతువుల జీవిత సమస్యలనే అనేక కథలకు వస్తువుగా స్వీకరించారు. వాస్తవ జీవితంలో కనిపించే సమస్యలను ఎన్నుకుని కథలు రాయడం శ్రీపాదవారి సమకాలికతా స్పృహకు నిదర్శనం.

గుడిపాటి వెంకటాచలం స్త్రీల మానసిక సంఘర్షణలను, సామాజిక ప్రతిఘటనలను వస్తువులుగా తీసుకొని ఆకర్షణీయమైన కథలు రచించారు.కొడవటిగంటి కుటుంబరావు అంతకంటే వైవిధ్యం సాధించి ఆర్థిక, సామాజిక కథాంశాలను స్వీకరించాడు. గోపీచంద్ రాజకీయాలను కూడా జోడించాడు. బుచ్చిబాబు, పాలగుమ్మి పద్మరాజు, మంజుశ్రీ సున్నితమైన మనోవృత్తుల్ని చిత్రించారు. మల్లాది రామకృష్ణశాస్త్రి రసరమ్య జీవితాంశాలకు అద్దంపట్టాడు. మధురాంతకం రాజారాం, బలివాడ కాంతారావు, హితశ్రీ, పెద్దిభొట్ల, ఆర్.ఎస్.సుదర్శనం, నెల్లూరి కేశవస్వామి, తిలక్ వంటివాళ్ళు మరింత వైవిధ్యాన్ని ప్రదర్శించారు. రాచకొండ, కాళీపట్నం, బీనాదేవి కింది తరగతి వాళ్ళకు జరిగే అన్యాయాలనూ, అక్రమాలనూ ప్రభావవంతంగా వెల్లడిచేశారు. మాధవపెద్ది గోఖలే, తెన్నేటి సూరి, చాగంటి సోమయాజులు, కరుణకుమార, స్మైల్ ప్రభృతులు వాటిలో వర్ణచిత్రాలు కళ్ళకు కట్టించారు. రామారావు, సి.యస్.రావు ప్రభృతులు విప్లవాత్మకమైన పరిష్కారోన్ముఖత ప్రదర్శించే సమస్యలను వస్తువులుగా స్వీకరించారు.

కొలకలూరి ఇనాక్ గారు దళిత జీవిత సమస్యలను కథా వస్తువుగా చిత్రించారు. సలీం మైనారిటి జీవిత సమస్యలను కథా వస్తువుగా చూపించారు.గూడూరి రాజేంద్రరావు‘చెంచి’ 1932లో వెలువడింది. యానాది కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యను కథా వస్తువుగా మలిచారు. ఎ.విద్యాసాగర్, ఎ.అప్పల్నాయుడు, వంగపండు, గంటేడ గౌరునాయుడు, భూషణం, సువర్ణముఖి , చింతాదీక్షితులు, అల్లంరాజయ్య, బోయజంగయ్య, బి.ఎస్ రాములు, పి.చంద్, సాహు, కేశవరెడ్డి, ఫణికుమార్ మొదలైనవారు గిరిజనులపై జరుగుతున్న అరాచకాలను, అన్యాయాలను, అవహేళననూ, అణచివేతను, ప్రకృతి వైపరీత్యాలు కథా వస్తువుగా తీసుకొని గిరిజన కథలు రాశారు. గిరిజనులపై గిరిజనులే రాసిన కథకులు మల్లిపురం జగదీశ్. ఈయన ‘గాయం’ కథా సంకలనంలో గిరిజన జీవితాలను కథావస్తువుగా చిత్రించారు. భూక్యా తిరుపతినాయక్ ‘కాక్లా’ కథలో లంబాడీల ఆచార వ్యవహారాలను,మూఢనమ్మకాలను కథావస్తువుగా స్వీకరించారు. పద్దంఅనసూయ ‘మూగ బోయిన శబ్దం’కథలో గిరిజన సంస్కృతిపై గిరిజనేతరుల మతప్రభావం, గిరిజనుల ఆచార వ్యహారాలను ధ్వసం చేస్తున్న వైనాన్ని కథా వస్తునవుగా స్వీకరించారు. అట్టడుగునున్న పేదవాడిని మొదలు అత్యున్నత స్థితిలో ఉన్న ఆగర్భశ్రీమంతుడి వరకు ఎన్ని రకాల మనుషులు, ఎన్ని రకాల ప్రవృత్తులు, ఎన్ని తీరులు సమస్యలు, ఎన్ని విధాల సంఘర్షణలు, ఎన్ని అసంతృప్తులు, ఎన్ని ఆరాటాలు ఎదుర్కొంటూ ఉంటారో వాటినన్నిటినీ వస్తువులుగా స్వీకరించారు. రచయితలో ప్రతిభవుండాలిగానీ వస్తువులకు కొరతలేదని నిరూపించారు.వర్ణనల్లో,పాత్రచిత్రణలో, సంవాద చాతుర్యంలో, బహిరంతర సంఘర్షణల్లో వైవిధ్యం ప్రదర్శించారు. తెలుగు కథానికను సమున్నతంగాపెంచారు.

3.2. ఆచార సంప్రదాయాలు కథావస్తువు

గిరిజనులు తనకంటూ ఒక సంస్కృతిని కలిగివున్నారు. ఆ సంస్కృతిలో భాగంగా ఆచార సంప్రదాయాలు అనుసరించాలి. ఆచార సంప్రదాయాలు పాటించడానికి ఆర్థికంగా వెసులుబాటు లేకపోయినా అప్పు చేసైనా సరే ఆచరిస్తారు. ఫలితంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

గిరిజన సంస్కృతిలో క్రైస్తవమతం ప్రవేశించి గిరిజనుల్లో అనైక్యతను సృష్టిస్తుంది. మూఢ నమ్మకాలు, ఆచారాల వల్ల ఇబ్బందుల పాలవుతున్నారు. మహిళలు హింసకు గురవుతున్నారు.

కాక్లా

కాక్లా అంటే కాకి. కాకి నెత్తిమీద వాలితే కీడు సంభవిస్తుందని నమ్మకం. లంబాడీ తెగకి చెందిన వ్యక్తి ఈ కథారచయిత.ఈయనది వరంగల్ సొంత వూరు. చిన్నప్పుడు పశువులు మేపుతుంటే కాకులు పశువుల మీదవాలి మేతమేయనీయకుండా పురుగుల్ని తింటూ వీపుని పొడుస్తున్నాయి. వాటిని తరిమాడు. ఒక కాక్లా వచ్చి అతని నెత్తిమీద తన్నిపోతుంది. తండ్రికి ఈ విషయం చెప్తాడు. తండ్రి పూజారిని సంప్రదించి తొమ్మిది రోజులు పొద్దున్నే ఆంజనేయస్వామికి పూజ చేయమని చెప్తాడు. ఆ విధంగా పొద్దున్నే నాలుగ్గంటలకి చన్నీళ్ల స్నానంచేసి మంచులో ఆంజనేయస్వామి చుట్టూ తిరగడం వల్ల జలుబు, జ్వరం వచ్చి నెలరోజులు పాటు ఆసుపత్రి చుట్టూ తిరగాల్సి వస్తుంది. అతని భార్య ఇంట్లో ఉండదు. శీనన్న వరండాలో పడుకుంటాడు. పొద్దున్నే అతని మేనత్త తలపై కాకి వాలిందని బతికుండగానే చనిపోయిందని ఫోన్ చేస్తారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ మేనత్త నిజంగానే చనిపోయిందని బాధపడుతూ వరంగల్ లో దిగి పర్వతగిరికి వెళ్తాడు. మేనత్త కంటిముందు కనిపించేటప్పటికి ఫోన్ చేసిన వాళ్లని తిడతాడు. కాకి తలమీద వాలితే కీడని ఇలా చేయడం ఆచారం.

లంబాడీలు ఆచారాల వల్ల వచ్చే ఇబ్బందులను, మారుతున్న సమాజంలో మారని వారి ఆచార పద్ధతులను కథా వస్తువుగా రచయిత స్వీకరించారు.

కాయిదా (సంప్రదాయం)

గోండు రైతులు వ్యవసాయ పనులు చేపట్టినప్పటి నుండి విధిగా జంతువుని బలివ్వాలన్న నియమాన్ని ఏర్పరచుకున్నారు. ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే గూడెం పెద్ద విధించిన అపరాధ రుసుం చెల్లించాలి. కాబట్టి డబ్బులు కోసం షావుకారి కాళ్ళా వేళ్ళాబడి అప్పుచేసి సంప్రదాయాన్ని అనుసరించడానికి అలవాటు పడిపోతాడు. అరకమోతికి ఐదెకరాల భూమి ఉంది. వర్షాకాలం ఆరంభం కావడంతో షావుకారి జింకార్ దగ్గర పదిహేను రూపాయలు అప్పుతెచ్చి దేవరకి కోడిని బలిచ్చి దుక్కిదున్నారు. అది మొదలు విత్తనం వేసేటప్పుడు, కలుపు తీసేటప్పుడు, కోత కోసేటపుడు

కోడిని బలివ్వడానికి అప్పు చేశాడు. గూడెం పెద్ద అడవికి శాంతి చేయాలన్నపుడు షావుకారి జింకార్ దగ్గర మళ్లీ అప్పు చేస్తాడు. అప్పు పెరిగిపోయిందని షావుకారు అప్పు ఇవ్వనంటాడు. దాంతో చేతికొచ్చిన పంటను పొలంలోనే ఉంచి దినభత్యానికి ఇంటికి రోజు కొన్ని తీసుకుపోయేవాడు. పంటంతా అయిపోయేదాక అలాగే జరిగింది.

ఇరవై కుంచాల జొన్నలు పండుతాయి. పంట పెట్టడానికైన ఖర్చు, సంప్రదాయాన్ని కొనసాగించడానికి చేసిన అప్పు, పండిన పంట విలువ కంటే ఎక్కువ అయింది. అప్పు అప్పుగానే మిగిలిపోయింది. "షావుకారి అప్పు తీరే దెప్పుడు? తీర్చేదెన్నడు? చెట్టులకి, పుట్టలకి సాగిలపడి మొక్కే విజ్ఞానవేత్తలే ఉండగా కొండల్లో కోనల్లో అదిమానవుడు సాంప్రదాయానికి బలికాకేం చేస్తాడు."[7]

ఆచారాల వల్ల గిరిజనులు అప్పులపాలై సర్వసాన్ని కొల్పోవడాన్ని కథా వస్తువుగా రచయిత స్వీకరించారు.

జెండా కథ

వర్షాల కోసం దేవుడికి పూజలు యాగాలు చేసే సంప్రదాయం గిరిజనుల్లో కనిపిస్తుంది. ఉట్నూరు నుండి ఈశాన్యంగా నలభై కి.మీ.దూరంలో ఉన్న డాబిలొద్దికి మధ్యన కుడేరు పారుతుంది. అక్కడ గోండులు నివాసం ఏర్పరచుకుంటారు. వర్షాలు రావాల్సిన మాసంలోనే వర్షాలు పడక పంటలు పండక గిరిజనులు చాల ఇబ్బందులు పడుతుంటారు. ఈ సమయంలో పెరుస పేనుకు (పెద్ద దేవునికి) పూజలు చేస్తారు. పెద్దదేవుని దగ్గర నృత్యం చేస్తూ పాటలు పాడుతూ మంటపం ముందు జెండాలు నాటుతారు. వారం రోజులు గడిచిపోయాయి. వర్షం మాత్రం పడలేదు. ఎర్రజెండా నాటిన విషయం డి.యస్.పి కి తెలిసింది. ముప్పై మంది పోలీసులు వచ్చి ఎర్రజెండా నాటారు నక్సలైట్లు ఎక్కడున్నారో చెప్పండి అని ప్రశ్నిస్తారు. వారి జాడ తెలియదని వానలు పడాలని దేవునికోసం నాటిన జెండా అని గిరిజనులు విన్న వించుకుంటారు. జెండాలోని నెలవంకను చూసి సుత్తి ఎక్కడుందిరా అన్న పోలీసుల ప్రశ్నకు గోండులందరు నవ్వుతారు.

వర్షాలు పడకపోతే గిరిజనులు పెద్ద దేవునికి పూజలు చేసి తెలుపు, ఎరుపు రంగులు కలిసిన జెండాను నాటడం వారి ఆచారం. ఆ ఎర్రజెండాను చూసి నక్సలైట్లు నాటారని పోలీసులు గిరిజనులను ప్రశ్నించడాన్ని సాహు కథా వస్తువుగా గ్రహించారు.

దండారి

కేరామేరి గ్రామం నుంచి ఐదు కి.మీ దూరంలో అడవి మధ్యలోని మేటిగూడ గ్రామంలో 40 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఆ గూడెం పెద్ద మాన్కు. అతని వయస్సు 25 సంవత్సరాలు. అతని భార్య రాంబాయి. దసరా నుండి దీపావళి తర్వాత వరకు ఉన్న కాలాన్ని దండారి అంటారు. ఈ

సమయంలో కొంతమంది గుస్సాడీలుగా వస్తారు. మృదంగ విశేషాలున్నవారు గుస్సాడీలకు ఆతిథ్యం ఇవ్వాలి. మాన్కు ఇంట్లో పార, తూర్పలి, మృదంగ విశేషాలు ఎప్పటి నుండో ఉండడం వల్ల మాన్కు ఆతిథ్యం ఇచ్చి పంపాలి. గుస్సాడీలకు ఇంట్లోని విషపు గడ్డలు పెట్టడం ఇష్టంలేక జైనూరు వెళ్ళి సేటు దగ్గర బస్తాజొన్నలు అప్పుతేవాలని సేటు ఇంటికెళ్లి, అతను వచ్చేంతవరకు ఎదుర చూసి, జొన్నలు ఇమ్మని అడుగుతాడు. సేటు ఆరు టేకు దూలాలు బదులిచ్చి జొన్నలు తీసుకోమంటాడు. మాన్కు అటవీ అదికారులు పట్టుకుంటారు వీలుపడదని సేటుతో అంటాడు. కానీ జొన్నలు అవసరం వల్ల భార్య సలహాతో ఇవ్వడానికి నిర్ణయించికొని కొంతమంది గోండుల్ని తీసుకొని టేకుచెట్లు కొట్టి ఎద్దుల బండిలో వేసుకొని కెరిమెరివైపు రోడ్డులో సేటుకొడుకు బషీరు టేకు సామాన్లు ట్రాక్టరులో వేయించుకొని జొన్నబస్తా మాన్కుకి ఇస్తాడు.

పొద్దిన్నే గుస్సాడీలు వచ్చి, ఒకరినొకరు పలకరించుకుని, చర్మపు వాయిద్యాలను మంట సేగలో వేడిచేసుకుంటారు. మాన్కు భార్య జొన్నఅన్నం వండుతుంది. మాన్కు గుస్సాడీలతో కలిసి వుంటాడు. ఇంతలో ఫారెస్టు అధికారులు వచ్చి టేకుచెట్లు కొట్టిన మాన్కుని తీసుకువెళతారు. జీపు వెంట వస్తున్న రాంబాయిని గుస్సాడీలకు కడుపునిండా అన్నంపెట్టి తృప్తి పరచమని చెప్తాడు. జైలు పాలైనాసరే ఆచార సంప్రదాయాలను కాపాడాలనే గిరిజనుడి మనస్తత్వాన్ని రచయిత కథా వస్తువుగా స్వీకరించారు.

పెళ్ళికావాలి

గోండుల ఆచారాలు విలక్షణంగా ఉంటాయి. పెళ్లి చేసుకోవాలంటే అమ్మాయికి అబ్బాయి కట్నమిచ్చి పెళ్లిఖర్చు భరించి వివాహం చేసుకోవాలి.అబ్బాయికి డబ్బులుంటే ఎటువంటి సమస్య ఉండదు. జుగ్నాక బొజ్జుకు పెళ్లి చేయడానికి తండ్రికి ఆర్థిక స్థోమత లేదు. దానివల్ల ఇల్లరికపు అల్లుడిగా వెళ్తాడు. అతనికి మామ నుండి ఐదెకరాల భూమి వస్తుంది. జుగ్నాక బోజ్జు కొడుకు రాముకు పెళ్ళి వయస్సు వస్తుంది. రాము తండ్రిని పెళ్లి చేయమని అడుగుతాడు. పెళ్లి చేయడానికి డబ్బులు, తిండి గింజలు లేవు ఎలా చేయాలన్నది జుగ్నాక బొజ్జు ముందున్న ప్రశ్న. తన కొడుకు ఇల్లరికం పోవడం ఇష్టంలేక పెళ్లి ఖర్చు భరించాలనుకుంటాడు. సంతలో రెండెద్దులు అమ్మగా వచ్చిన ఐదు వందలు, ఐదెకరాల పొలం దొర దగ్గర తాకట్టు పెట్టి మూడు గోనెల జొన్నలు తెచ్చి సంప్రదాయం ప్రకారం పెళ్లి కూతురికి కట్నం యాభై రూపాయలు, ఎనిమిది జాకెట్టులు ఇచ్చి కొడుక్కి పెళ్ళి చేస్తాడు. సంప్రదాయ రీతిగా జుగ్నాక బొజ్జు వివాహం చేసి, విందు ఏర్పాటు చేస్తాడు. పొలం దొరవశం అవుతుంది. కాడెద్దులు కోల్పోతాడు. ఫలితంగా జీవనోపాధి సమస్య ఎదురవుతుంది. పూటకుగతి లేని గిరిజన జీవితంలో సంప్రదాయం అవసరమా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. సమాజంలో గిరిజనులు పలు రకాల సమస్యలను

ఎదుర్కొంటున్నారు. గిరిజనులకు గిరిజనేతర వ్యక్తులతో సంబంధం ఏర్పడినప్పటి నుండే సమస్యలు ప్రారంభమయ్యాయి. అప్పటి వరకు గిరిజనులు నిరాడంబరులు, సత్యశీలురు, నిజాయితీ పరులు. ఆనంద జీవితం గడిపేవారు. వారికి ప్రత్యేకమైన సామాజిక జీవనం ఉంది.

గిరిజనులు అమాయకత్వంగిరిజనేతరుల ఆదాయ మార్గం అయింది. ఫ్యాక్టరీలు వల్ల నాగరిక సంప్రదాయాలు అలవాటయ్యాయి. సంప్రదాయాన్ని నిలుపుకోడానికి జరిమానాలు కూడా విధించు కొనేవారు. సంప్రదాయాన్ని అతిక్రమిస్తే దేవత ఆగ్రహిస్తుందని నమ్మేవారు. వరదలు వచ్చినప్పుడు గోదావరితల్లి కృష్ణమ్మతల్లి కడుపులో ఎన్ని ప్రాణాలు బలైనప్పటికీ ఆ ప్రాంతాలను వీడరు. వీడితే నీటిలో చేప గట్టున బతకలేనట్టు గిరిజనులు బతకలేరని నమ్ముతారు. కరెంటు, విద్య, వైద్యం, రోడ్డు రవాణా మొదలైన సౌకర్యాలు అందుబాటులోలేక అడవిమధ్యలో జీవితాన్ని వెళ్లదీస్తున్నారు. జంతువుల నుండి, గిరిజనేతర వ్యక్తుల నుండి, పోలీసుల నుండి, ఫారెస్టు అధికారుల నుండి వచ్చే సమస్యలు ఎదుర్కొంటూ ఉన్నారు.జంతువుల కంటే గిరిజనేతర మానవున్ని చూస్తే చాలా భయపడతారు.

గోండు తెగలో వివాహ సంప్రదాయాలను కొనసాగించలేక వారుపడుతున్న అవస్థలను వస్తు నేపథ్యంగా సాహు చిత్రించారు.

3.3. ఆడపిల్ల – పుట్టుక కథావస్తువు

మహిళ మానవ సమాజాభివృద్ధిలో ప్రధాన భూమికను పోషిస్తుంది. గిరిజనులను పెదరికం వెంటాడి వేటాడుతుంది. పూట గడవక పస్తులు పడుకుంటున్నప్పుడు మగ సంతానం కావాలని, వంశోద్ధారకుడ్ని ఇవ్వకపోతే మరో వివాహం చేసుకుంటామని పురుషులు స్త్రీలను వేధిస్తుంటారు. సంపాదన ఎక్కువగా ఉన్న కుటుంబంలో పిల్లల్ని పెంచడం కష్టమై ఆడశిశువులను గొంతునులిపి చంపుతున్నారు. లేకుంటే అమ్ముకుంటున్నారు. కుటుంబ పోషణకోసమే ఆడశిశువుకు జన్మనిస్తారు. బిడ్డను అమ్ముకున్న తల్లులు దుఃఖాన్ని దిగమింగికుని జీవిస్తుంటారు.

ఇప్పపూలు

అడవితల్లి ఒడిలో వాగెమ్మటేవున్న ముడ్రాయి తండాలో లంబాడీలు, చెంచులు జీవనం సాగిస్తుంటారు. ఈ తండా చుట్టు ఇప్పచెట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఇప్పపువ్వు సేకరించి ఇప్పసారా కాసి అమ్ముకుంటారు. ప్రభుత్వం సారాను నిషేధించిన తర్వాత పోలీసులు ఇక్కడ ప్రవేశించి సారాయి బట్టీలను పగలగొట్టి, కొంతమందిని అరెస్టు చేస్తారు. ఇప్పసారాని స్టేషన్లో భద్రంగా పెట్టుకొని లచ్చిమి భర్త లచ్చినాయక్ అత్తమామలను పోలీసులు స్టేషనులో వేస్తారు. పోలీసు లచ్చిమిపై మాత్రం పురుషహంకారం చూపులు విసురుతూ పెడర్థాలతో మాట్లాడతాడు. తండా సర్పంచి రమావత్ నాయక్ వచ్చి వారిని పోలీసు స్టేషను నుండి తప్పిస్తాడు. లచ్చిమికి ముగ్గురు కూతుర్లు పెద్ద కూతురికి

వివాహం నిశ్చయమవుతుంది. చేతిలో చిల్లిగవ్వ ఉండదు.అందరూ నిద్రించే సమయంలో లచ్చీ నాయక్ చిన్నబిడ్డ సంవత్సరం ఉన్న అమ్మాయిని వెయ్యి రూపాయలకు అమ్మేస్తాడు. లచ్చిమి పొద్దున్నే లేచి బిడ్డకోసం ఏడుస్తుంది. లచ్చీనాయక్ జంతువు ఎత్తుకుపోయిందని ఓదారుస్తాడు.పక్క తండాల్లో కూడా బిడ్డను జంతువు ఎత్తుకుపోతుంది.

తండామధ్య కడుతున్న ఫ్యాక్టరీలో పని దొరుకుతుందని సంతోష పడతారు. కాని అది బ్రాందీ ఫ్యాక్టరీ అని వీరికి తెలియదు. అంతేగాక వీరికి ఇప్పసారా కూడా దొరకదని తెలుసుకోలేకపోతారు. లచ్చిమి పెద్దబిడ్డకి పెళ్లి అవుతుంది. అత్తగారింటి నుండి ఇంటికి తీసుకొస్తుండగా మధ్యలో ఎలుంగుడ్డు కనిపించడంతో, లచ్చి నాయక్ కూమార్తెలు వాళ్ల చెల్లిని తిన్నేసిన ఎలుంగుడ్డు అదేమోనని చెల్లి గుర్తొచ్చి ఏడుస్తారు. కూతురు గుర్తొచ్చి లచ్చినాయక్ కూడా ఏడుస్తాడు. జీవనం కొనసాగించడం కోసం ఆడపిల్లల్ని అమ్ముకోవడం వీరి జీవితంలో భాగమవుతుంది.

తండాలలో జీవించడానికి కష్టమయ్యే పరిస్థితులకు, ఆడపిల్లలను అమ్ముకోవడానికి ఉన్న దగ్గరి సంబంధాన్ని రచయిత కథా వస్తువుగా చిత్రించారు.

దార్ల వెంకటేశ్వరరావు 'ఇప్పపూలు' కథపై తమ తమ అభిప్రాయాన్ని 18-01-2010న సూర్య పత్రికలో ప్రచురించారు. "*మనుషులు కంటే అడవి జంతువులే నిష్కల్మషంగా కాపాడుతున్న వైనం ఈ కథలో కనిపిస్తుంది. అడవిలో పడివున్న ఇప్పపూలను ఏరుకొని తమ శ్రమను మరిచిపోవడానికినైజామ్ ప్రభుత్వం కూడా అనుమతించినా, సారా నిషేధంపేరుతో గిరిజనుల కాసుకొని, జీవనోపాధిని పొందేవాళ్ళని ఎలా హింసిస్తున్నారో చెప్పారు. ఆ ఇప్పపూలతో గిరిజనులు సారా కాయడం నిషేదమవుతుంది.కానీ అవే పూలను సేకరించి ఫ్యాక్టరీల్లో వైన్ తయారుచేసి ప్రభుత్వం అమ్మితే తప్పుకాదనే ఒక విచిత్ర పరిస్థితిని ఎండగట్టిందీ కథ.*"[8] పైవిధంగా దార్ల వెంకటేశ్వరరావు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు

దీనివల్ల ఎక్సైజ్ దాడుల ముసుగులో గిరిజన స్త్రీలపై జరిగే అత్యాచారాలు, జంతువులు ఎత్తుకు పోయాయని మోసగిస్తూ పిల్లల్ని అమ్ముకోవడం, సారా కాయడం నిషేధమంటూ ప్రభుత్వం వైన్ తయారు చేయడం గిరిజనుల జీవనోపాధిని, వారి జీవనాన్ని కూడా దెబ్బతీస్తుందనే జీవిత సత్యం, గిరిజనుల దుస్థితి, నాగరికుల మోసపూరిత తెలివి మనకు అర్థమవుతుంది.

కంసావతారాలు

జీపులో కూర్చున్న కాంట్రాక్టరు వెంకటరత్నం ఏంకొండయ్య బాగున్నవా?ఏమిటి సంగతులు, ఏదన్నాబేరం తగులుతుందా! మనముత్యాలు భార్యనెలతప్పినట్లుందండి అయితే బేరం బయటకు పోనీయకు. అడ్వాన్స్ ఇచ్చేయి, ముందస్తుగా – ఓ వెయ్యికొట్టి బుక్ చేసేయ్, కాదు కూడదంటే ఇంకో

వంద రెండొందలు ఎక్కువే పడతాయ్. ఆ పిల్ల తెల్లగా ముద్దుగా బాగుంది. ధరబాగా పలికిద్ది అని ఆశగా అన్నాడు కాంట్రాక్టర్. ఆడి పెళ్ళాం చక్కటిదిగా మరి – పిల్లలంతా బాగానే వుంటారు మరి. అందుకే మరీ ఆలస్యం చేయకుండా అడ్వాన్స్ యిచ్చేసి దాని మొగ్గున్ని బుట్టలో వేసి ఒప్పించేయ్ డబ్బు ఆశ చూపించు అంటాడు వెంకటరత్నం.

కొండయ్య పసిపిల్లలను దొంగతనంగా అమ్మటంలో కాంట్రాక్టరు వెంకటరత్నంకు సహాయం చేస్తుండటం అతని భార్య వెంకటమ్మకు ఇష్టం ఉండదు. నోరులేని పసిపిల్లలని అమ్ముకుని సంపాదించే ఈ పాపిష్టిడబ్బు మనకు వద్దు పాపిష్టోడా అని తిడుతుంది. ముత్యాలు భార్య చుక్కమ్మ వచ్చి వెంకటమ్మని చుట్టుకుని బావురుమని ఏడ్చింది. అప్పుడు అక్కా సచ్చి బతుకుతూ మనం కనడం – ఈళ్లు పుట్టినోళ్ళని, పాలు తాగుతున్న పసివాళ్లని గుంజుకుపోయి డబ్బులు తెచ్చుకోవడం. మనం పిల్లలను కనాలంటే భయమేస్తుంది. సచ్చినోళ్ళకి కష్టపడకుండా డబ్బులొస్తున్నాయి. ఇదే బాగుంది అనుకుంటున్నారు అక్క. దీనికి మన ఆడవాళ్ళు ఏదైనా చేయాలి అక్క. మన తండాలో ఆడవాళ్ళం అందరం కలిసి పోలీసులకి చెప్పాలి. లేదంటే మన మగవాళ్ళు ఇదే విధంగా పిల్లలను అమ్ముకుంటారు. అప్పుడు వెంకటమ్మ ఇలా అంటుంది. పోలీసుస్టేషన్ తాలూకాలో మాత్రమే ఉంటుంది. అక్కడకిపోయి పిర్యాదు ఇవ్వాలంటే మన మొగుళ్ళు బతకనిస్తరా అని అంటుంది.

పదిహేను రోజుల తర్వాత ఆచిన్న కుగ్రామంలోనికి రెండు జీపులు, ఓ అంబాసిండరు కారుతో ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు ఇన్స్పెక్టరు, కలెక్టరమ్మ క్యాంపువచ్చింది. గ్రామ పంచాయితీ ఆఫీసు దగ్గర కలెక్టరమ్మ కూర్చుంది. సర్పంచి ద్వారా కొండయ్యకు కబురెళ్లింది. వాడు వచ్చాడు. నీవేనా పిల్లల్ని అమ్మే బ్రోకరు పని చేస్తున్నదీ, పుట్టిన పిల్లలని ఓ కాంట్రాక్టరుకి అమ్ముతూ బ్రోకరుపని చేస్తున్నది నిజమేనా? నిజం చెప్పు,లేకపోతే జైల్లో కూర్చుంటావు. ఎవరా కాంట్రాక్టరు! పేరేంటని ప్రశ్నలు గుప్పించింది అధికారి. అప్పుడు కాంట్రాక్టరుపేరు నాకు సత్తె ప్రమానకంగా తెలియదండి.పేద పిల్లలను తీసుకెళ్ళి పెద్దింటి వారికి పెంపకానికి పిల్లల్ని ఇస్తున్నానని చెప్పాడు. అప్పుడు అధికారి కాంట్రాక్టరు పిల్లలికి వెయ్యిఇచ్చికొని వ్యాపారం చేస్తున్నాడని నీకు అనిపించలేదా. ఈ అపరాధం, నేరం అన్నీ నీకు తెలియదా అంటుంది అధికారి.

అక్కడవున్న ఆడవాళ్ళు ఆ దొంగ సచ్చినోడు నెలకోసారి వచ్చి ఎవరు నీళ్లోసుకున్నారా అని ఆత్రంగా వెతకడం, మా మగోళ్లు ఆడవాళ్లచేత పిల్లలని కనిపించడం,అమ్మడం. మేం పడే కట్టం వాళ్ళకెందుకండి. కోడుగుడ్లు అమ్ముకున్నట్టే, మేకల్ని అమ్ముకున్నట్టే మాచేత కనిపించి అమ్ము తున్నారని ఆడవాళ్లంతాకల్సి ఏకగొంతుతో అన్నారు కలెక్టరమ్మతో.ప్రభుత్వ అధికారులకు ఏవిధంగా తెలిసిందని వాళ్ళ పేళ్లాలని గుడిసెలలోకి లాగి చితకబాదారు మగవాళ్ళు. దానితో వాళ్ళకు ఏమీ తెలియదనీ, అసలు కలెక్టరమ్మ ఎక్కడ ఉంటుందో కూడా తెలియదని సమాధానం ఇచ్చారు వారందరు.

నెలా పదిరోజులకు వెంకటరత్నం (కాంట్రాక్టరు) వచ్చి, జీపు హారన్ కొట్టాడు కొండయ్య ఇంటి ముందు. నాదస్వరం విని కలుగులోంచి పాములు చరచర వచ్చినట్టు వాడి కోసమే ఎదురు చూస్తున్న ఆడవాళ్లంతా అరక్షణం ఆలస్యం చేయకుండా ముందే పెట్టుకున్న తాళ్ళు పట్టుకొని పరిగెత్తుకు వచ్చారు. కొండయ్య బయటకి వచ్చీరాగానే ఒకతోపు తోసి గుడిసె బయట తలుపు బిగించి, చుట్టముట్టారు. పాతికముప్పైమంది ఆడవాళ్ళని చూసి బిత్తర పోతూ, తెల్లబోతూ జీపు దిగాడు వెంకట రత్నం. ఒక్కరూ నోరు విప్పకుండా అందరూ అన్నివైపుల నుంచి వచ్చి పట్టేసి ఓచెట్టు దగ్గరకి యీడ్చికెళ్లి చెట్టుకు కాళ్లుచేతులు,నడుం అన్నింటికి తాడు చుట్టేశారు. గింజుకున్నాడు. అరిచాడు. ఎవరు జవాబివ్వలేదు. ఆ తండాలో ఓ కుర్రాడిని సర్పంచి దగ్గరకు పంపిచారు. సర్పంచ్ డొక్కు మోటరు సైకిల్ ఏసుకుని పోలీసు స్టేషన్ కివెళ్లి వారిని తీసుకొని కాంట్రాక్టరు వెంకటరత్నంకు శిక్షపడే విధంగా చేశాడు. ఆ తండా ఆడవాళ్ళు వెకటరత్నాన్ని ఆ విధంగా శిక్షించారు.

పసిపిల్లల్ని అమ్ముకుని వ్యాపారం చేస్తున్న తీరుని, వారి మాటలు నమ్మి డబ్బులకు పిల్లల్ని అమ్ముతున్నవైనాన్ని ,అట్టి వారిని శిక్షించే విధానాన్ని వస్తు నేపథ్యంగా రచయిత ఈ కంసావతారాలు కథ చిత్రించారు

నమ్ముకున్న రాజ్యం

పంపనూరు తాండాకి చెందిన సన్నకారు రైతు మేగ్యానాయక్ కు పదెకరాల పొలం, అధిక సంతానం ఉన్నారు. పిల్లలందరు పొలం పనులు చేసేవాళ్లు. తినడానికి తిండి సమృద్ధిగా ఉండేది. ఆయన కుమార్తె కమలాబాయి. ఈమెను నాగలగుడ్డం తాండాకి చెందిన సోమ్లూనాయక్ కు ఇచ్చి వివాహం చేస్తాడు. సోమ్లూనాయక్ కి పదెకరాల భూమివుంది. కమలాబాయికి పెళ్లై పన్నెండు

సంవత్సరాలకే ఆరుగురు పిల్లలు, మళ్లీ ఆమె గర్భవతి. తీవ్రమైన కురువు వస్తుంది. ఆ ప్రాంతంలోని చాలామంది వలస వెళ్లిపోతారు. సోమ్లానాయక్ కుటుంబం మాత్రం భూమితల్లిని నమ్ముకుని అక్కడే ఉంటారు.

సోమ్లానాయక్ కుటుంబం సున్నపురాళ్లు కొట్టి, సున్నం తయారిచేసి బండిలో వేసుకుని ఊరూరూ తిరిగి అమ్ముకునేవారు. కమలాబాయి సున్నపురాళ్లు కొడుతుంటే పిల్లలు రామానాయక్, భీమ్లా, సక్కూబాయి, చెందూ తల్లికి సాయం చేసేవారు. కమలాబాయికి పిల్లల్ని బడికిపంపి చదివించుకోవాలని ఆశ. సుక్కుబాయి చేతిమీదకి గంజి వంచుకుంటుంది. తను పంటపండిస్తే తన బిడ్డలు కష్టపడే పనుండదని భావిస్తుంది కమలాబాయి. తన బిడ్డలు కష్టపడుతున్నారని, సరైన తిండిలేదని మునుపటి రోజులు ఎప్పుడు వస్తాయని ఆలోచిస్తూ బాధపడుతుంది.

శ్రీశైలం డ్యామ్ నీళ్లొస్తాయని రాజకీయ నాయకులు చేసే వాగ్దానాలు శిలాఫలకాలకే పరిమితం అవుతాయి. కరుణించని ప్రకృతి ఒకవైపు, ప్రభుత్వం మరోవైపు బిడ్డల్ని అమ్ముకోవడానికి దారి తీశాయి. గర్భవతైన కమలాబాయి బలహీనంగా ఉంటుంది. ముప్పై సంవత్సరాలకే అరవై సంవత్సరాల వృద్ధురాలిగా కనిపిస్తుంది. ఆసుపత్రిలో కమలాబాయిని ఈ వయస్సులో పిల్లలు ఎందుకు అంటారు. "ఆపరెషన్ సేయిచ్చుకుంటే సంసారం గడసద్దా తల్లీ?పిల్లల్ని అమ్ముకోవడానికే కంటా వుండాను. ఆపరెషన్ సేయిచ్చుకుంటే వుండే పిల్లోల్లను యూ గంపకింద ముయ్యాల్లా?"[9] అని కమలాబాయి అంటుంది. అప్పటికే కమలాబాయి దంపతులు ఇద్దరు బిడ్డల్ని అమ్ముకుంటారు. ఆ పిల్లల్ని తలుచుకుని బాధ పడుతుంది. గుంతకల్లులో రాగ్యానాయక్ భార్య సోనీబాయి ఆరునెలల కోడుకుని ఒక సేటుకి పదిహేనువేలకి అమ్ముకుంటుంది. సుగాలోల్ల పిల్లలు అందంగా ఉంటారని గిరాకీ బాగుంటుంది. కమలాబాయి ఆ విషయం గుర్తుచేసుకుంటుంది. నమ్ముకున్న రాజ్యం ఆకలి మంటలను సల్లార్చుకోడానికి బిడ్డల్ని అమ్ముకునేలా చేసింది. కమలాబాయి బతుకు ఇంకా ఎలా ఉంటుందోనని భావిస్తుంది. "ఆ బమంతుడు యెట్లారాత రాసెనో! బూదేవి తల్లితప్ప కుండా గడ్డకేత్తాదనుకుంటా యూ మనిసి వూరొదలక పాయ.నమ్ముకోనుండ్ బూదేవి కడాకు అందర్నీ నట్టేటముంచె. ఆ బూమేల్యాకుంటే పిల్లల్ని అమ్ముకుండే గతి పట్టేదా? యెంతద్దుమానమయిపాయనో బతుకు!."[10]

తండాలో భూమిపై ఆధారపడి జీవించేవారికి కరువు వచ్చిపడింది. వర్షాలు లేక పంటలు పండక బండినీడిస్తున్నారు. ఆకలి మంటలు చల్లార్చుకోడానికి పిల్లల్ని అమ్ముకోడానికి వెనకాడని దయనీయ స్థితిని వస్తునేపథ్యంగా రచయిత చిత్రించారు.

3.4. గిరిజన శ్రేయోభిలాషులు కథా వస్తువు

గిరిజనులను అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పం కలవారు గిరిజన హృదయాల్లో చోటు దక్కించుకుంటారు. గిరిజనాభివృద్ధి కోసం సత్వర నిర్ణయాలు తీసుకునే వారు చేసిన కృషిని ప్రతిబింబించే గిరిజన కథలు కూడా ఉన్నాయి.

గోండ్వానా భీష్ముడు

రాజగోండులో ఎనభైఏళ్ళ వృద్ధుడు అత్రాం భీమ్ రావ్ పటేల్. ఉట్నూరుకు యాభై కిలోమీటర్ల దూరంలో విసిరేసినట్టుండే గ్రామం గాదిగూడ. అభివృద్ధికి దూరంగా ఉంది. గోండులను అభివృద్ధి చేయాలని ఫణికుమార్ భీమ్ రావ్ పటేల్ ని అడుగుతాడు. దేవధన్ కమిటీలు ఏర్పాటు చేసి పంటలు పండినప్పుడు తమ పంటలో కొంత భాగాన్ని ఈ కమిటీకి అప్పజెప్పాలి. ధాన్యం అవసరమైన వాళ్లు ఉపయోగించుకోవచ్చు. దీన్ని ఎలా అమలు చేయాలో వివరిస్తాడు. పంటలు పండిన తర్వాత తలా కొంత ధాన్యాన్ని ఒకచోట చేర్చాలి. దీన్ని దేవుని సొమ్ము అంటే "దేవధన్" అని అంటారు. అలాగే దేవధన్ ద్వారా ధాన్యం ఏ విధంగా సాయపడుతుందో, అదే విధంగా డబ్బుని కూడా పొదుపు చేసుకోవాలి. వంద రూపాయలు పొదుపు చేస్తే దానికి వంద రూపాయలు ప్రభుత్వం జోడించి ఇస్తే బాగుంటుందని ఐ.టి.డి.ఎ అధికారులకు సూచిస్తాడు. 'దేవధన్' కమిటీ ధాన్యం నిల్వవెనుక ఉద్దేశ్యం కూడా ఉంది. తిండికోసం, డబ్బుకోసం భూమిని కోల్పోతున్న పేదవాళ్ళని ఆదుకోవాలనీ, భీమ్ రావ్ చదువుకోవాలనుకున్న పిల్లలకు ఆశ్రమ పాఠశాలలు అందుబాటులో లేవు. గిరిజన గ్రామంలో గిరిజనేతర అధ్యాపకులను నియమిస్తున్నారు. వారు అడవి ప్రాంతంలో సరైన సౌకర్యంలేక పాఠశాలలకి సరిగా రాలేకపాతున్నారు. పదోతరగతి చదివిన గిరిజనులను పాఠశాల అధ్యాపకులుగా నియమిస్తే మంచి ఫలితం ఉంటుందని సూచిస్తాడు.

ఇది రచయిత అనుభవ గాథ. గిరిజనుల సమస్యకు చక్కని పరిష్కార మార్గాలు సూచించిన వయోవృద్ధుని సేవను, అభిప్రాయాలను వస్తు నేపథ్యంగా చిత్రించారు.

చెట్టు కింద ఆఫీసు

జీడిగుప్పలో రాజారెడ్డి నివాసముంటాడు. ఈ ప్రాంతంలో కొండరెడ్లు ఎక్కువ మంది నివాసముంటారు. భూమికి సంబంధించిన, మరి ఏవిషయమైనా,సమస్యలైనా పరిష్కరించు కోవడానికి జీడిగుప్ప నుండి ఒక రోజు ముందు మండలాఫీసుకు కాలినడకన బయలుదేరాలి. దీనివల్ల పనినష్టం అవుతుంది. కొండరెడ్డి,రాజారెడ్డి జీడిగుప్పలోని చెట్టుకిందనే ఆఫీసు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని ఐ.టి.డి.ఎ ఆఫీసరు విద్యాసాగర్ గారికి సలహా ఇస్తాడు. విద్యాసాగర్ గారికి ఆరు బయట ఆఫీసుంటే బాగుంటుందని అనుకొన్న కోరిక నెరవేరింది. జీడిగుప్ప శబరినది ఒడ్డున

నూటయాభై ఎకరాల భూమి గిరిజనేతరుల చేతిలో చిక్కుకొని ఉంది. గిరిజనేతరుడు గిరిజనుల భూమిని ఆక్రమించుకున్నాడు.ఎప్పటి నుండో ఇలాంటి అన్యాయాలు జరుగుతున్నాయి. ఇలాంటి సమస్యలు పరిష్కరించుకోవడానికి విన్నవించుకోవడానికి ఈ ఆఫీసు ఎంతో ఉపకరిస్తుంది.

గిరిజనుల నివాస ప్రాంతాలలోనే ఆఫీసులుంటే వారి సమస్యలను వెంటనే పరిష్కరించ వచ్చనీ, పక్కా భవనం లేకపోయినా చెట్టునీడనే ఆఫీసుగా ఏర్పాటు చేసుకొని వారి సమస్యలను పరిష్కరించడాన్ని కథా వస్తువుగా స్వీకరించారు.

పొత్తూరి వెంకటేశ్వరావు 'భద్రాచలంమన్నెంకతలు' గ్రంథ్రంలోని 'పరిచయం'లో 'చెట్టుకుంది ఆఫీసు'కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*బంగళాలు కట్టేదాకా ఆఫీసులు పెట్టకపోవడం తప్పంటూ ఒక గిరిజనుడు చెట్టుకిందనే ఆఫీసుపెట్టమంటాడు.'ఇప్పుడిక్కడ చెట్టికింద కూర్చుని ఇన్ని మాటలు మాట్లాడుకోలేం! మనం పని చేసుకోవడానికి బంగళానే కావాలా? చెట్టుకిందనే ఆఫీసు పెడితే సరిపోతది' అని అతడి వాదన. కాదనడం కష్టమేమరి.*"[11]

పి.సుబ్రమణ్యం 'భద్రాచలంమన్నెంకతలు'గ్రంథ్రంలోని 'నామాట'లో తన అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు."'*చెట్టుకింద ఆఫీసు'లో గిరిజనులూ, అందులో ఖమ్మంజిల్లా కొండరెడ్ల ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తాడు.*"[12]

బంగళాలు కట్టేదాక ఆఫీసులు పెట్టకపోవడం వల్ల గిరిజనుడు చెట్టుకింద ఆఫీసు పెట్టమంటాడు. ఈ చెట్టుకింద ఆఫీసు వద్దనడం కష్టమేంకాదు.ఈ ఆఫీసువల్ల గిరిజనులకూ, అందులోనూ ఖమ్మంజిల్లా కొండరెడ్లు ఎదుర్కొంటున్న సమస్యలకు మార్గం చూపించాడు రచయిత . గిరిజన శ్రేయోభిలాషులు కూడా ఉండడం వారికి కొంత ఓదార్పులాంటిదే.

తండ్రి

ఈ కథలో అమ్మనాన్న లేని ఆంజనేయులు అతని తాత అయిన భూక్యానాయక్ పెంపకంలో ఉంటాడు. ఇలా ఐదు సంవత్సరాలు సాగాయి. ఈ భూక్యానాయక్ అడవిలో కట్టెలుకొట్టి తీసుకెళ్లి నగరంలో అమ్ముకునేవాడు. అలా అమ్ముకునేటప్పుడు పరిచయం అయిన రత్నంగారు, గాలికి తిరుగుతున్న ఆంజనేయుల్ని బడికి ఎందుకు పంపించకూడదని చెప్పి బడిలో చేర్పిస్తాడు. చదువు కున్నంత వరకు ఆంజనేయులు ఇటురత్నం చెప్పిన మాటలు జవదాటలేక, అటు తన తాతయ్య మాటలు కాదనలేక సతమతమైనా తన చదువులో గట్టివాడే. అలా ఆయన చదువు డిగ్రీ అయ్యి పోయి పోస్టు గ్రాడ్యూషన్ కి వచ్చింది. ఈ మధ్యలో వాళ్ల తాతయ్య తనను పెళ్లిచేసుకోమనడం, రత్నంగారు వద్దనడంలాంటి సందర్భంలో ఎం.ఏ ఫస్టియర్ ముగించేశాడు.

ఆ తర్వాత తన తాతయ్య కోరిక ప్రకారం రత్నం అసంతృప్తి చెందినా పెళ్లి చేసుకుంటాడు. ఈ సంసారం కొనసాగించడానికి వార్డెన్ గా పనిచేస్తాడు. ఇది రత్నంకు ఇష్టంలేదు. ఇలా కొన్ని రోజులు సాగిన తర్వాత ఆ ఉద్యోగంలోవున్న సమస్యలు వల్ల దానిని వదిలేసి చదువులో పడతాడు.

ఆంజనేయులుకి అబ్బాయి పుట్టాడని తెలిసి రత్నం పిల్లవాడిని చూడటానికి వెళ్లినప్పుడు ఆ పిల్లవాడి పేరు అడుగుతాడు. అప్పుడు ఆంజనేయులు భార్య రత్నం అని, వాళ్ల తాతయ్య పేరు పెట్టామని చెబుతుంది. రత్నం దానికి సంతోషపడి బంగారు గొలుసు బహుమతిగా ఇస్తాడు.

ఉద్యోగం వచ్చేదాకా రీసెర్చి చేస్తూ ఐ.ఎ.ఎస్.కి ప్రిపేర్ అవుతాడు. ఐ.ఎ.ఎస్ మెయిన్స్ పరీక్షలు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చినప్పుడు వాళ్ళ తాతయ్య భూక్యానాయక్ చనిపోతాడు. తర్వాత ఇంటర్వ్యూ పూర్తిచేసి కలెక్టరయ్యి తిరిగొస్తాడు. అప్పుడు ప్రొఫెసర్ రత్నంగారు రిటైర్ అవుతున్నాడు. వయసు రీత్యా రిటైర్ అయ్యినా నీ దయకు రిటర్మెంట్ లేదని ఆయన కాళ్ళ మీద భార్యాభర్తలిద్దరూ పడతారు.

"గురువు తలుచుకుంటే ఎంత అట్టడుగులోవున్న వాళ్లనయినా సమాజంలో పై స్థితికి తీసుకురాగలుగుతాడు. ఇక్కడ 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ' అనే సూక్తి ఆచార్య దేవోభవ అనే మాటని నిజంచేస్తూ ఆటవిక బాలుడైన ఆంజనేయుల్ని కలెక్టర్ అనే ఉన్నత హోదాకు తీసుకురాగలిగాడు గురువు."[13]

గురువు వల్ల ఎంత అట్టడుగులో వున్న వ్యక్తి సమాజంలో ఉన్నత స్థితిలోకి వచ్చే తీరును వస్తు నేపథ్యంగా స్వీకరించి ఈ కథను రచయిత చిత్రించారు.

ప్రొఫెసర్ హేమండార్ఫ్

'క్రిష్టోఫ్ వన్ ఫెరల్ హేమండార్ఫ్' 1938 – 40 సంవత్సరం మధ్యకాలంలో భారత దేశాన్ని సందర్శించిన ఆదివాసుల జీవనాన్ని అధ్యయనం చేశాడు. ఖమ్మం జిల్లాలోని వేలేరుపాడు మండలంలోని కొండరెడ్లపై అధ్యయనం చేసి 'దిరెడ్డీస్ ఆఫ్ ది బైనస్ హిల్స్ – ఎ స్టడీ ఇన్ కల్చరేషన్' అన్న పుస్తకాన్ని రచించాడు. ఈయనతో పాటు భార్య ఎలిజబెత్ హేమండార్ఫ్ కూడా వచ్చి కొండరెడ్లకు విద్యను అభ్యసింపజేయాలని చిన్న పిల్లలకోసం ఒక పాఠశాలను స్థాపించారు. ఒక ఆఫీసు కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. హేమండార్ఫ్ పరిశోధన అనంతరం తన స్వదేశం ఆస్ట్రియాలోని వియన్నా నరగానికెళ్లి నలభైఐదు సంవత్సరాల తర్వాత తిరిగి వస్తారు. హేమండార్ఫ్ ఏర్పాటు చేసిన పాఠశాల, ఆఫీసు ఇప్పుడు లేవు. సాధించిన అభివృద్ధి శూన్యం. రోడ్లు మారలేదు. హేమండార్ఫ్ కాలంలో ఉన్న స్త్రీని అడిగితే *"ఆ...అప్పుడేదో మీరు కొంచెం జేసిండ్రు యిప్పుడా బడిలేదు.*

యింకొక చిన్న పిల్లలబడి పెట్టిండ్రు. మండలమైం తరువాత యిక్కడున్న ఆఫీసు గూడా యిల్లందుకు బోయె. సుదిమళ్ళ బోసి బోయె.”[14]

ఆదివాసులపై పరిశోధన చేసిన విదేశీయుడు వారి అభివృద్ధికి కృషి చేసి, తను మరల వచ్చి వారిని చూసినప్పుడు ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉన్న తీరును రచయిత కథా వస్తువుగా గ్రహించారు.

పి.సుబ్రమణ్యం ‘భద్రాచలం మన్నెం కతలు’ గ్రంథ్రంలో ‘నామాట...’ లో ప్రొఫెసర్ హేమండార్ఫ్ కథపై తన అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. “ *ప్రొఫెసర్ హేమండార్ఫ్ మీద చాలా విషయాలు మనకందించాడు. ఆంధ్రలోని ఆదివాసులకు ముఖ్యంగా ఆదిలాబాద్ వాళ్లకి ప్రొఫెసర్ హేమండార్ఫ్ అంటే ఇంచుమించు ‘పెర్సాపేన్’ (ఆరాధ్యదైవం)తో సమానమేమరి.”*[15]

ప్రొఫెసర్ హేమండార్ఫ్ చేసిన సేవలకు ఆయనను ఆదిలాబాద్ గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించడం వల్ల గిరిజనులకు నచ్చిన విషయాన్ని లేదా వ్యక్తులను ఎంతగా అభిమానిస్తారో, గౌరవిస్తారో పి.సుబ్రమణ్యం మాటలలో తెలుస్తుంది.

మనలో మాట

ఏటూరు నాగారంలో గిరిజనుల అభివృద్ధి కోసం గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎమ్.వి పూర్ణచంద్రశేఖరశాస్త్రిగారి ప్రసంగం ఏర్పాటు చేశారు. ప్రసంగానికి విద్యాసాగర్ వెళతారు. విద్యాసాగర్ గారిని ఎమ్.వి.పి.ఎస్.శాస్త్రి గిరిజనాభివృద్ధికి ఏం చేయాలని అడుగుతాడు. విద్యాసాగర్ నిరుద్యోగ సమస్యని రూపుమాపాలంటే గిరిజనుల్లో చదువుకున్నవాళ్లను ఉపాధ్యాయులుగా నియమిస్తే ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చినప్పుడు వారినక్కడే పర్మినెంట్ చేయొచ్చనీ, ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి మోటర్లిస్తే కొనేది కొద్దిమంది ఉంటారు. కాబట్టి ప్రభుత్వం నీళ్ల వసతి ఉచితంగా ఇచ్చినట్లైతే గిరిజనాభివృద్ధి జరగ గలదని శాస్త్రిగారు చెబుతారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు వారికి ఎంతవరకు ఉపయోగ పడతాయో కూడా వాళ్ల నడిగితే వాళ్లే చెప్తారని సూచిస్తారు. “అదేకదా చెబ్తున్నాను అవసరమైతే పూర్తిగా ఉచితంగా యివ్వాలి. అప్పుడే వాళ్ల అవసరం మనం గుర్తించినట్టుగా గిరిజనులు మనలను నమ్ముతారు. మన దగ్గరకొస్తారు వాళ్ల సమస్యలేవో మనసు విప్పి మాట్లాడతారు. ఇది మనలో మాట ఎవరికీ చెప్పకండేం”[16] అని శాస్త్రిగారి అభిప్రాయం.

ప్రభుత్వం ఉచితంగా సేవలుఅందిస్తే గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని రచయిత తన అనుభవాన్ని కథా వస్తువుగా చెబుతున్నారు.

రాజాసాబ్

ఇద్దరు గోండులు కలిసినప్పుడు ఇంటిపేరు, గోత్రంపేరు తెలుసుకొని రాజుల పట్ల వున్న గౌరవాన్ని అనుసరిస్తారు. ఉట్నూరుని కేంద్రంగా చేసుకొని రాజకోట ఉంది. రాజా “అత్రాం దేవ్ షా”

మరొక శాఖకి చెందిన రాజు. కంచనపల్లి గ్రామంలో ఉన్నాడు. పేరు రాజా అత్రాం భగవతీరావు. వయస్సు అరవైఐదు నుండి డెభ్భై మధ్య ఉంటుంది. ఈయన తీరిక సమయాల్లో కొయ్య బొమ్మలు అందంగా తయారు చేస్తారు. ప్రాజెక్టు అధికారి ఈయన చేత టేబుల్స్, కుర్చీలు తనకు తెలిసిన వాళ్లకి చేయించాలనుకుంటాడు.దీనివల్ల కొంతడబ్బులు రాజాసాబ్కి వస్తాయని అలోచిస్తాడు. భగవతీరావుని ఇంటికి పిలిపించి వస్తువులు చేసిపెట్టమని అడుగుతాడు. భగవతీరావు డబ్బులుకోసం పనులు చేయలేనని చెప్పేస్తాడు. ఫణికుమార్ కు ఒక టేబుల్ చేసిస్తానని చెప్పివెళ్ళిపోతాడు. హేమండార్ఫ్ భగవతీరావుని కలవాలంటే పిలిపిస్తే ఫణికుమారే వస్తారని అంటాడు. దానికి హేమండార్ఫ్ ఆయన్ని పిలిపించకూడదు, రాజ కుంటుంబానికి చెందినవాడని, గౌరవించాలని అంటాడు. ఫణికుమార్ కి చచ్చినంత పనైంది. భగవతీరావు ఇంటికి వెళ్లినప్పుడు చెప్పులు ఇంటిముందు వదిలి లోపలకి వెళ్లి పలకరిస్తే హేమండార్ఫ్ గొంతుగమనించి ఆయన్ని హత్తుకుంటాడు. ఫణికుమార్ గిరిజనుల సిద్ధాంతాల్ని, ఆచారాల్ని గౌరవించాలని తెలుసుకొంటుడు. తినడానికి తిండిలేకపోయిన రాజవంశానికి చెందినవారు కావడం వల్ల ఎవరిని ఆశ్రయించరు.

రాజవంశానికి చెందినవారుగా జీవించే గోండులు తినడానికి లేకపోయినా గౌరవంగా జీవించాలనుకొనే ఒక వ్యక్తి గాథను వస్తు వైవిధ్యంగా చిత్రించారు.

శాస్త్రిగారు

శాస్త్రిగారి పూర్తి పేరు ఎమ్.వి.పి చంద్రశేఖర్ శాస్త్రి, ఈయన కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టరు.ఉట్నూరు ఆదిలాబాద్ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు గిరిజనేతరుల ప్రవేశం వల్ల భూమిని కోల్పోయి కూలీలుగా మారారు. కొమరం భీం భూమి కోసం నైజాం నవాబులకాలంలో ఎదిరించాడు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రొఫెసర్ హేమండార్ఫ్ ఈ ప్రాంతానికొచ్చి గిరిజనుల అభివృద్ధికి మార్గాన్ని సూచిస్తారు. గిరిజనుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోని గిరిజనులను అభివృద్ధి చేయొచ్చని నమ్మాడు. 1982 ఏప్రిల్ 21న ఇంద్రవెల్లి సంఘటన జరిగి ఎంతో భయంకరంగా ఉన్న గిరిజన ప్రాంతానికి శాస్త్రిగారు ఉట్నూరు ఐ.టి.డి.ఎ పీ.వోగా నియమితులవుతారు.

ఉట్నూరులో పరిస్థితి ఎలా ఉందంటే ప్రభుత్వ భవనం ఒక్కటి ఉంది. అది బాలుర వసతి గృహం. శాస్త్రిగారు ఐఏఎస్ అధికారి అయినప్పటికి పిల్లలతోనే కలసి జీవిస్తాడు. గిరిజనులకు సమస్యలు రావడానికి కారణం ఒకటి రహదారులు, రెండు ఫ్యాక్టరీలు. గిరిజనేతరులు గిరిజన సంపదను దోచుకొని ఆ రహదారుల గుండా తరలించుకుపోయేవారు. భూమి గిరిజనేతరుల పరంగా ఉంది. ఆ సమస్యల పరిష్కారానికి పూనుకొన్నారు. కింది అధికారులకి పని కల్పించాడు. ఎంత దూరమైనా నడిచి గిరిజనుల సమస్యలు తెలుసుకొనేవాడు. గిరిజనేతరుల చేతిలో చిక్కిన గిరిజనుల

భూమిని విడిపించాడు గిరిజనుల భూమిని గిరిజనులే సాగు చేసుకొనేలా చేస్తాడు. ద్రవ్యనిధిని ప్రోత్సహిస్తాడు.పాఠశాలలను ప్రారంభిస్తాడు. శాస్త్రిగారు గిరిజనుల అభివృద్ధికి అహోరాత్రులు శ్రమిస్తాడు. శాస్త్రిగారు సేవలు గోండుల అభివృద్ధికి తోడ్పడి వారి పాలిట దేవుడయ్యాడు.

ఇంద్రవెల్లి సంఘటనతో బీభత్సంగా ఉన్న గిరిజన ప్రాంతంలో ఐ.టి.డి.ఎ. అధికారిగా నియమితులైన శాస్త్రిగారు గిరిజనులకు చేసిన సేవను నేపథ్యంగా తీసుకొని రచయిత ఈ కథ చిత్రించారు.

3.5. గిరిజనేతరుల మోసం కథా వస్తువు

గిరిజన సమాజాల్లో స్త్రీలు నిరక్షరాస్యులు, అమాయకులు.నిరంతరం వ్యాపార నిమిత్తం, అటవీ పరిరక్షణ నిమిత్తం,ప్రాజెక్టుల నిర్మాణ పథకాల కోసం వస్తున్న గిరిజనేతర ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు గిరిజన స్త్రీలను మోసం చేసి వెళ్లిపోతున్నారు. గిరిజనేతరులు గిరిజనులను మోసం చేయడాన్ని కథావస్తువుగా తీసుకొని కొంతమంది రచయితలు కథలు రాశారు. అవి ఈ కింది విధంగా ఉన్నాయి.

ఎర

అటవీ సంరక్షణాధికారి ఒక గిరిజన బాలికను ఆశ్రమ పాఠశాలలో చదివిస్తాడు. ఆ బాలిక చదువుపట్ల అభిమానం పెంచుకుంటుంది.ఈమె పేరు మైనా. మైనా పెద్ద మనిషి అయిందని తల్లిదండ్రులు వివాహం చెయ్యాలనుకుంటారు. ఆమెకు వివాహం చేసుకోవడం ఇష్టంలేక హాస్టలుకు వెళ్లిపోతుంది. పదోతరగతి పరీక్షలురాసి హాస్టల్లోనే ఉంటుంది. ఆ సమయంలో నాగార్జున సాగర్ లో ప్రముఖ రాజకీయ కార్యకర్తల శిక్షణ శిబిరం జరుగుతుంది.యువ మహిళా ప్రెసిడెంట్ స్మితాపాటిల్ శిబిరానికి మహిళా కార్యకర్తలు అవసరమైనందున మైనాను ప్రధాన సేవకిగా నియమిస్తుంది. స్మితాపాటిల్ అవసరాలను పర్యవేక్షించే బాధ్యతకు మైనా ఎంపికవుతుంది. స్మితాపాటిల్ సమావేశంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువులు ఆపేస్తున్నారని హిందీలో మాట్లాడుతుంది.

ఈ సమావేశానికి జిల్లా మహిళా అధ్యక్షురాలు సరోజిని వస్తుంది. ఆమెకు నలభై సంవత్సరాలు ఉంటాయి. రాజకీయ పార్టీ టికెట్ కోసం ఢిల్లీ వెళ్తుంది. ఆమెతోపాటు మైనా కూడా వెళుతుంది. ఎస్.టి కోటాకింద మైనా పార్టీ టికెట్ కోసం వెళ్తుంది. పార్టీ టికెట్ లభించిన సందర్భంగా హోటల్ లో పార్టీ ఏర్పాటు చేసుకుంటారు. ఈ పార్టీలో ఎలక్షన్ మెంబర్ మిశ్రాతో కలిసి మ్యూజిక్ అనుగుణంగా సరోజ, మైనా అభినయం చేస్తారు. మైనా మత్తులో ఉండగా మిశ్రా మానభంగం చేసి వెళ్లిపోతాడు. మైనా మెలకువలోకి వచ్చి మోసపోయానని గ్రహిస్తుంది. మైనా బిడ్డకి తల్లై, పిచ్చిందవుతుంది. తండాకి దూరమై బజార్లవెంట తిరుగుతూ ఉంటుంది.

రాజకీయ రంగంలో పోటీ చేయడానికి పార్టీ టికెట్టు ఆశచూపి యస్.టి బాలిక శీలాన్ని దోచుకున్న తీరు, ఫలితంగా ఒక బిడ్డకి తల్లై, పిచ్చిదై, తండాకి దూరమైన గిరిజన యువతి దీనగాథ వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

కొండమల్లె

వెంకన్న కుమార్తె గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంది. అదే ఊర్లో టీచరు ఉద్యోగం సంపాదించుకుంది. వెంకన్న కూతురు కంటే రెండు సంవత్సరాలు పెద్దది బూది. బూది తండ్రి చదువు ఆపేసి మేకలు మేపడానికి పంపేవాడు. బూది ఆశ్రమ పాఠశాలలో వంటపని చేస్తున్న చుక్కడ్ని ప్రేమించి మోసపోతుంది. బూదికి ఒక కూతురు. వెంకన్న స్నేహం చేసిన గిరిజనేతరుడు రంగరాజు. కొండ ప్రాంతంలో సవరల అభివృద్ధికోసం ప్రభుత్వం చేపట్టే బ్రిడ్జి పనులు వెంకన్న పేరుతో రంగరాజు కాంట్రాక్టరుగా పని చేస్తుంటాడు. రంగరాజు వేలిముద్ర వేయమన్న చోటల్లా వేయడమే వెంకన్న పని. రంగరాజుని వెంకన్న పూర్తిగా నమ్ముతాడు. వెంకన్న ఎద్దులలోను తెచ్చుకుంటాడు. రంగరాజు ఆ డబ్బులు తినేస్తాడు. బ్యాంకు నుండి లోను డబ్బులు చెల్లించమని వచ్చిన కాగితాన్ని చూసి రంగరాజు మోసం చేశాడని వెంకన్న గ్రహిస్తాడు.

రంగరాజు మాటలు నమ్మి వెంకన్న కూతురు అతన్నివివాహం చేసుకుంటుంది. వెంకన్న కూతురు అతనికి భార్య, పిల్లలు ఉన్నారని, తనని మోసం చేశాడని నిదానంగా తెలుసుకుంటుంది. రంగరాజు ఆమెతో వ్యభిచారం చేయించాలని ప్రయత్నిస్తాడు. రంగరాజుతో ఎటువంటి సంబంధం లేకుండా ఉండేందుకు నిర్ణయించుకుంటుంది. రంగరాజు కట్టిన తాళిని అతనికి ఇచ్చేస్తుంది. తన స్థానమేదో గుర్తించి స్వతంత్రంగా జీవించాలని నిర్ణయించుకుంటుంది.

కొండను ఆశ్రయించి జీవితాన్ని వెలదీస్తున్న మారుమూల ప్రాంతాన్నికి ప్రాజెక్టు పనుల మీద వెళ్లిన గిరిజనేతరుల చేతిలో స్త్రీలు చాలా సులభంగా మోసపోతున్న తీరును వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

పెనుగొండ లక్ష్మీనారాయణ 'ఉత్తరాంధ్ర కథావెలుగు' గ్రంథంలో 'నాగావళి జీవనస్పర్శ గౌరునాయుడు కథ' అనే వ్యాసంలో కొండమల్లె కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. *"బూది, టీచరమ్మల దేహాలు దోపిడీకి గురవటమేకాదు. బూదికి చదువు లేకున్నా, టీచరమ్మ విద్యావంతురాలైన ఇద్దరూ జీవితంలో వంచనకు గురైనవారే. టీచరమ్మ మెడలో తాళిని తెంచేసుకుని హాయిగా వూపిరి పీల్చుకుంటుంది. కుహనా నాగరికత, విష సంస్కృతిలో మసలే మొగుడుతో కలసి కాపురం చెయ్యటంకన్నా మెడలో పాములాంటి 'వాడు' కట్టిన తాళిని తెంపేసుకోవటం శ్రేయస్కరమని బోధ చేసిన కథ కొండమల్లె. ఈ కథ కొంత ఉపన్యాస ధోరణిలో నడిచింది."*[17]

ఉపన్యాసధోరణిలో సాగిన ఈకథ చదువున్నా, చదువులేకపోయినా గిరిజన స్త్రీలు గిరిజనేతరులచే మోసగింపబడడాన్ని తెలియజేస్తుంది. చదువుకున్న గిరిజన స్త్రీ విష సంస్కృతిలో మసలే మొగుడితో తలిసి కాపురం చేయలేక తాళి తెంపేసి స్వతంత్రంగా జీవిస్తే, చదువులేని గిరిజన స్త్రీ దోపిడీ చేయబడి, ఆ ఫలితాన్ని అనుభవిస్తూ జీవితం గడపడమనేది గిరిజనేతరులచే మోసగింప బడుతున్న గిరిజన స్త్రీ దయనీయమైన జీవితాన్ని మన కళ్ళముందు ఉంచుతుంది.

కోయకన్నె

ఐ.టి.డి.ఎ. అధికారిగా ఎ.విద్యాసాగర్ గారు భద్రాచలంలో పని చేస్తుంటారు. అడవిలో కోయకన్నెలు మోసపోయే తీరు, వారి అమాయకత్వాన్ని అధ్యయనం చేస్తాడు. రాజమ్మ కోయ స్త్రీ. ఆశ్రమ పాఠశాల టీచరుగా పని చేస్తున్న బాలకృష్ణ, తనకు వివాహం కాలేదని తనతో చెప్పిన మాటలు నమ్మి రాజమ్మ ఒక బిడ్డకి తల్లి అవుతుంది. బాలకృష్ణకు భార్య పిల్లలున్నారని తెలుసుకోవడానికి ఆమెకు మూడేళ్లు పడుతుంది. రాజమ్మ అతనితో పట్టణానికి వెళ్ళడానికి భయపడి హాస్టల్లో చిన్న ఉద్యోగం ఇమ్మని రచయితని అడుగుతుంది. బాలకృష్ణభార్య రత్నకుమారి కోయస్త్రీ మాయలో తన భర్త పడిపోయాడని, తనకి అన్యాయం జరిగిందని రచయితకు ఫిర్యాదు చేస్తుంది. కోయవాళ్ల సంప్రదాయం ప్రకారం ఎంతో కొంత డబ్బు ఇస్తే చేసిన తప్పుకి పరిహారం లభించినట్లుగా భావిస్తారు. దీన్ని ఆధారం చేసుకుని రాజమ్మ కూతురుపేర పదివేల రూపాయలు బాలకృష్ణచే ఫిక్స్ డ్ చేయిస్తాడు రచయిత. కూతుర్ని ఎప్పుడైనా చూడొచ్చుగాని రాజమ్మతో ఇక ఎలాంటి సంబంధం ఉండదని తీర్పు ఇస్తాడు. "తప్పు కట్టేసి గిరిజనేతరుడు వెళ్లిపోతే, కోయస్త్రీ మళ్లీ పెళ్లి చేసుకోవచ్చు. కానీ డబ్బులున్న గిరిజనేతరుడు తప్పు కట్టెయ్య గలిగితే ఎంతమంది కన్యల జీవితమైనా బలి కావలసిందేనా"?[18] ఇది సమాధానం లేని ప్రశ్న.

గిరిజన ప్రాంత వాసుల్ని విద్యావంతుల్ని చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలలోని టీచరు కోయ స్త్రీలను మోసం చేస్తున్న యదార్థ గాథను రతయిత కథా వస్తువుగా చిత్రించారు.

గోరపిట్ట

బంతెమ్మ, సోములు భార్యాభర్తలు. వీరికి ముగ్గురు ఆడ పిల్లలు. వీరు మణెమ్మ, శిరిమెల, జ్యోతి. ఒక్కొక్కరికి ఒక్కొక్క గాధ వుంది. సోములను శ్రీకాకుళ ఉద్యమంలో పట్టుకుపోతారు. చనిపోయాడనుకున్న సమయంలో సోములు గూడెంకు తిరిగి వస్తాడు. కొద్ది రోజులు గూడెం ప్రజలకు పెద్దగా వ్యవహరించి అన్నల దగ్గరకెళ్లిపోతాడు. పిల్లల భారం బంతెమ్మమీద పడుతుంది. భర్త వెళ్లిపోయిన బాధలో వున్న బంతెమ్మని మరిది పెళ్లిచేసుకోమని అడుగుతాడు. అతన్ని చేసుకోవడం

ఇష్టంలేని బంతెమ్మ భర్త సోములు దగ్గరకు వెళ్లిపోతుంది. గూడెంకు వచ్చిన ఆఫీసరు మాటలు నమ్మి మణెమ్మను ఆఫీసరుతో పంపిస్తారు. శిరిమెల, జ్యోతిని పెదనాయన గీదరయ్య పెంచి పెద్దచేస్తాడు. శిరిమెలకు కోసింమాను గూడెంకు చెందిన సంబంధం కాయంచేసి ఓలి చేస్తారు. ఇలా ఓలి తీసుకొని పెళ్లి నిశ్చయమైన అమ్మాయిని 'మొగనాలి' అంటారు. శిరిమెలని మొగనాలికిచ్చిన తర్వాత తన కిష్టమైన మల్లుకు జిలేబి ఇస్తుంది. ఇష్టాన్ని తెలియజేయడానికి జిలేబి ఇవ్వడం సంప్రదాయం. మొగనాలిచ్చిన అమ్మాయిని వేరే వ్యక్తిపెళ్లి చేసుకుంటే పంచాయితీ తీర్పు ఉంటుంది. మల్లు పంచాయితి ఇచ్చిన తీర్పు ప్రకారం పన్నెండు వందలు ఓలి ఇచ్చి అందరికీ సారాయి పోసి శిరిమెలని వివాహం చేసుకుంటాడు.

శిరిమెల చెల్లి జ్యోతి గడ్డయ్యను వివాహం చేసుకొంటుంది. గడ్డయ్య క్రిష్టియన్ మతం స్వీకరించిన తర్వాత జేమ్స్ గా పేరు మార్చుకుంటాడు. జ్యోతి జేమ్స్ సినిమా చూసి రాత్రి పూట రోడ్డుమీద వస్తుంటే పోలీసులు జ్యోతిని చూసి నక్సలైట్ జ్యోతి అనుకుని అరెస్టు చేస్తారు. జ్యోతి అక్క మణెమ్మ, శిరిమెల, ఎమ్మల్యే సాయంతో పోలీసులు జ్యోతిని విడుదల చేయాలని నినాదాలు చేస్తారు. పోలీసులు జ్యోతి పోలికలు ఒకేలా ఉండడం వల్ల అరెస్టు చేశామని విడుదల చేస్తారు. ఆమెకు జ్వరం వచ్చి, మంచంలో పడుతుంది.

మణెమ్మను మణిదీపంగా చేస్తానని ఆఫీసరు మాట ఇస్తాడు. మణెమ్మ సూర్యారావుని వివాహం చేసుకుని విడాకుల కోసం కోర్టుకెళుతుంది. ఆదివాసుల సంప్రదాయం ప్రకారం విడాకులు తీసుకోవాలని మెజిస్ట్రేట్ తెలియజేస్తాడు. ఆదివాసుల విడాకులకు చట్టాలు లేవని తెలియజేస్తాడు. జ్యోతిని జైలు నుండి విడిపించే ప్రయత్నంలో మణెమ్మ చేసిన సాహసం ఎమ్మల్యేని ఆకర్షిస్తుంది. రాజకీయాల్లోకి రమ్మని అడిగితే ఆమె ఇష్టంలేదని చెప్పి, తన వాళ్ల దగ్గరికి వెళ్లి పోతుంది.

కొండప్రాంతంలో నివసించే సవరలు నాగరిక సమాజంలో తమ ఇష్టానికి అనుగుణంగా జీవించే ప్రయత్నంలో మోసపోవడాన్ని, గిరిజనేతరుల మోసం వల్ల స్త్రీలుపడే కష్టాలను కథావస్తువుగా తీసుకొని రచయిత ఈ కథ రాశారు.

చెంచి

కలిగిరి చెరువు కట్టనానుకొని ఒక గిరిజన కుటుంబం జీవనం సాగిస్తుంటారు. అందులో చెంచుగాడు, అతని భార్య చెంచి నివసిస్తుంటారు. వీరు పంతులుగారింట్లో పాచిపని చేస్తుంటారు. చెంచుగాడు చెంచిని పెళ్లిచేసుకోవడానికి కాబూలీ దగ్గర ఆరు రూపాయలు అప్పు చేస్తాడు. కానీ ఇది చెంచికి తెలియదు. ఒకసారి చెరువు కట్టమీద బట్టలు ఉతుక్కుంటూ కనిపించిన చెంచిని చూసిన కాబూలీ బాకీ తీర్చమని చెంచుగాడిని అడగటం, బాకీ చెల్లబెట్టడం కోసం చెంచుగాడ్ని పొద్దంతా వడ్లు దంచే పనిలో పెట్టి, చెంచుగాడి ఇంటికెళ్లి చెంచిని తాను తెచ్చిన పసుపుచీర కట్టుకోమంటాడు. అతని

వాలకం చూసి చెంచి భయపడి బయటకొచ్చేస్తుంది. వడ్లు దంచీదంచీ చెంచుగాడు చూపు పోగొట్టుకుంటాడు. చెంచి తల్లిని అడిగి డబ్బు తెద్దామని విరమించుకుంటుంది. పంతులు కూడా డబ్బులు ఇవ్వక వారిని తిడతాడు. వరిచేలల్లో కావలుండే ముసలివైద్యుడు వైద్యం చేస్తే చూపు వస్తుందని చెప్తాడు. ఆకలితో ఉన్న చెంచుగాడికి అన్నం తేవడానికి ఊరు మీదకి వెళ్లిన చెంచి కుక్కని చూసి భయపడి కింద పడిపోతుంది. కుక్కయజమానైన కాబూలీవాడు కుక్కని, చెంచిని ఇంట్లోకి లాక్కెళ్లి కావాలనుకుంది పొందుతాడు. ఫలితంగా చెంచి మతి తప్పడం, అంతలోనే చెంచిని చూసిన పిల్లలు దెయ్యమని అరవడం, పిల్లల మాటలు విన్న చెంచి 'దెయ్యాన్ని దెయ్యాన్ని....' అని పెద్దగా అరుస్తూ ఊరుదాటి కలిగిరి చెరువులోపడి చచ్చిపోతుంది. తహశీల్దారు చెంచుగాడిని చెంచి శవం దగ్గరకు తీసుకురాగా, ఆమె పవిట కొంగులోవున్న ఆరు రూపాయలు చూసి పుట్టింటికెళ్లి తల్లిని అడిగి తెస్తూ కాలుజారి చెరువులో పడిందని విలపిస్తాడు. శవాన్ని పరిశీలించ వచ్చిన పోలీసులు చెంచుగాడే అతని భార్యను చంపాడని నమ్మి శవ పరీక్ష జరిగే వరకు చీకటి కొట్టులో బంధిస్తారు. కాబూలీవాడు మాత్రం చాలా తెలివిగా చెంచిని అనుభవించినందుకు, చనిపోయినందుకు కేసు కూడా లేనందుకు అనందిస్తాడు.

గిరిజనేతరుడైన కాబూలీవాడి మోసం వల్ల ఒక గిరిజన కుటుంబం చిన్నా భిన్నమై, చివరకు ప్రాణాలు కూడా కోల్పోవడాన్ని కథావస్తువుగా గూడూరు రాజేంద్రరావు చిత్రించారు.

ప్రముఖ సాహితీవేత్త, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాలయం పూర్వ సంచాలకులు ఆచార్య జయధీర్ తిరుమలరావుగారు 'ఇప్పపూలు' గ్రంథంలో 'తొలి తెలుగు సమగ్ర గిరిజన – సంచార బతుకుల కథా సంకలనానికి స్వాగతం' అనే వ్యాసంలో చెంచికథ పై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*చెంచి ప్రత్యేక అంశం, దాన్ని అధ్యయనం, అవగాహన లేకపోవటం వల్ల నాటకీయత చోటు చేసుకుంటుంది. 'శిల్పం పేరుతో కృత్తిమత ఆక్రమించుకుంటుంది. చెంచు స్త్రీని ప్రాచీన సాహిత్యంలో చెంచి – చెంచిత అన్నట్టే ఆధునిక కథలో రచయిత అదే పేరు పెడ్తాడు. కాని ప్రతి గిరిజన తెగలోని వ్యక్తికి ఒక ఇంటిపేరు, ఒంటిపేరు ఉంటాయి. దాన్ని కూడా గుర్తించని బోలుతనం కూడా కొన్ని ఇతర కథల్లో కనిపిస్తుంది.'*"[19]

జాతిని తెలియజేసేది చెంచు పేరైతే, ఆ జాతికి చెందిన స్త్రీని తెలియజేసే పేరే చెంచి. తప్పనిసరిగా గిరిజన తెగలోని ప్రతి వ్యక్తికి ఒక ఇంటిపేరు, ఒంటిపేరు ఉంటాయనీ,దాన్ని కూడా గుర్తించని బోలుతనం కూడా కొన్ని కథల్లో కనిపిస్తుందని జయధీర్ తిరుమలరావుగారు అనడం ఆయన సూక్ష్మ పరిశీలన దృష్టికి నిదర్శనం.

దార్ల వెంకటేశ్వరరావుగారు చెంచి కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*గిరిజన దంపతుల పెండ్లికి చీరకొనుక్కోవడానికి ఆరు రూపాయల అప్పు ఇచ్చి, ఆ చెంచిని అనుభవించాలని*

నిరంతరం ప్రయత్నించి, చివరికెలాగోలా బలాత్కరించి, ఆమెను చంపేసిన కాబూలీవాలా వికృతస్వభావంతోపాటు, ఆ దంపతులను పని చేయించుకోవడమే తప్ప వాళ్ళని మనుషులుగా పరిగణించని సమాజ స్వభావాన్ని శిల్ప బిగువుతో వర్ణించిన కథ చెంచి. ఆ గిరిజన దంపతుల మధ్యగల స్వచ్ఛమైన, విడదీయలేని అనురాగం, కళ్ళుపోతున్న తన భర్తను కాపాడుకుంటూనే, కాబూలీవాలా వికృత చేష్టల్ని చెప్పుకోలేక ఆ చెంచి పడిన సంఘర్షణను చిత్రించడంలో రచయిత ప్రతిభ అనన్యసామాన్యం.”[20]

అవసరానికి డబ్బు ఇచ్చి, తర్వాత వడ్డీ పేరుతో చెంచిని అనుభవించిన గిరిజనేతర కాబూలీవాలా వికృత స్వభావం, చెంచు దంపతులతో పని చేయించుకోవడమేగానీ వారికి సహాయం చేయకపోగా, ఆకరికి మనుషులుగా కూడా భావించలేని అగ్రకులస్థుల సహజ సమాజ స్వభావాన్ని ‘శిల్ప బిగువు’తో వర్ణించారని అనడంలో డా. దార్ల వెంకటేశ్వరరావుగారి పరిశోధన పటిమ అవగతమవుతుంది.

దొంగతనం

ధూనీచంద్ పోలీసుల్ని, ఫారెస్టు అధికారుల్నీ లోబరుచుకుని ‘లోథా’ గిరిజనుల చేత దొంగతనాలు చేయించి, ఆ వస్తువులతో వ్యాపారం చేస్తుంటాడు. లోథా గిరిజన యువకుడైన ‘మన్నా’ తాను దొంగతనాలు మానేయడమే కాదు, తన జాతివారినందరినీ మానేయమని చెప్పి ఒప్పిస్తాడు. “బావుగోరు (ధూనీచంద్) సెప్పినారని మనం దొంగతనాలు సెయ్యరాదు. పట్టుబడి దెబ్బలు తింటున్నా. పేనాలు పోగొట్టుకుంటున్నాం. జెయిలు పాలవుతున్నాం. అప్పుడీ బావుగోరు మనకి సాయం వచ్చినాడా?మనల్ని ఆదుకున్నాడా?లేదే! దొంగతనాలుసేస్తున్నా, కన్నాలు ఏస్తున్నా, మన దరిద్రం ఏమయినా తీరిందా? లేదుగదా!”[21] అని వాళ్ళందరూ దొంగతనాలు మానేసి, కష్టపడి బతకాలనుకుంటారు. దాంతో అటు ధూనీచంద్ కి, ఇటు పోలీసులకీ కూడా రాబడి పడిపోవడమే కాదు, అక్కడ కాగితాల ఫ్యాక్టరీ పెట్టాలనుకున్న ధూనీచంద్ మేనల్లుడు కేవల్ చంద్ కీ, ఫారెస్టు ఆఫీసరుకీ కూడా ఎంతో నష్టం జరుగుతుంది.

ప్రభుత్వ విధానాల ధర్మమా అని అడవిలో వున్న వేగిస చెట్లన్నీ ‘రక్షిత అటవీ పథకం’ పేర తెగిపడ్డాయి. వాటి స్థానంలో కేవల్ చంద్ లాంటి వాళ్ళు పెట్టుకోవాలనుకుంటున్న పేపర్ మిల్లుకి కావాల్సిన యూకలిప్టస్ చెట్లు వేయించాల్సి వుంది. ఫారెస్టు ఆఫీసరు ఆ యూకలిప్టస్ చెట్లు వేయించడానికి కూలీలకు రోజుకి ఇవ్వాల్సిన తొమ్మిది రూపాయల అరవైపైసల్లో ముప్పై పైసలే ఇచ్చి, మిగతాది జేబులో వేసుకోవాలని, ఇచ్చిన ఎరువుల్ని అమ్మి ఆ సొమ్ము కూడా తీసుకోవాలనీ అనుకుంటున్నాడు. కానీ లోథాలు గిరిజనులు వేస్తేవేగిసచెట్లే వెయ్యాలి, యూకలిప్టస్ వద్దని

తిరగబడతారు. దీంతో ఫారెస్టు ఆఫీసరు రాబడీ, కేవల్ చంద్ పేపరు మిల్లు కూడా ఎదురు దెబ్బతిన్నాయి. దీనంతటికీ కారణం 'మన్నా' అని అందరికీ తెల్సు. అందుకే పట్నంలో కార్ఖానాలో పనిచేసే మన్నాతో కోపాన్ని అణచుకుని, ఆప్యాయంగా మాట్లాడి అతను కొనాలనుకున్న సైకిల్ ని తన దగ్గరే కొనేటట్లు చేస్తాడు. అది పోలీసు స్టేషన్ లో చెప్రాసీసైకిల్ అని, అది 'మన్నా' దొంగిలించాడని, తప్పుడు కేసు బనాయించడంతో ఇంతమంది ప్రయోజనాలూ నిరాటంకంగా సాగిపోయే వీలు చిక్కుతుంది.

ఇలా కొందర్ని దొంగలుగా ప్రత్యేక ముద్రవేసి, సమాజాన్ని దర్జాగా దోచుకుంటున్న పెద్ద మనుషులూ, ప్రభుత్వ అధికార్లూ, వీళ్ళకి ప్రత్యేక, పరోక్ష విధానాల ద్వారా తోడ్పడుతున్న ప్రభుత్వాల వైఖరిని వస్తు నేపథ్యంగా రచయిత్రి చిత్రించారు.

నమ్మిక

సూదికొండ దిగువన గుడిసెలో బంతెమ్మ నివాసముంటుంది. బంతెమ్మ పడమటి దిక్కునుండి వచ్చిన గిరిజనేతరుని చేతిలో మోసపోతుంది. ఫలితంగా ఈమెకు మణికుమారి అనే కూతురుంటుంది. సూదికొండ పక్కనే ఉన్న ఆశ్రమ పాఠశాలలో ఆమెను చదివిస్తుంది. ఇక్కడకు జిల్లా అధికారి వస్తాడు. పాఠశాల హెడ్మాష్టరు పిల్లలచేత నృత్య ప్రదర్శన ఇప్పిస్తాడు. మణికుమారి డాన్సు, పాట జిల్లా అధికారికి నచ్చుతాయి. మణికుమారిని తనతోపాటు తీసుకువెళ్ళాలని, మణికుమారి తల్లిని అడుగుతాడు. మణికుమారికి మంచి భవిష్యత్తు ఉందని తెలియజేస్తాడు. బంతెమ్మ తన కూతురికి అన్యాయం జరగకూడదని జిల్లా అధికారికి తనకు జరిగిన అన్యాయాన్ని, తన గూడెం వాళ్ళ కష్టాన్ని దోచుకున్న షావుకారి దౌర్జన్యాన్ని వివరిస్తుంది. కొంతమంది జీవనంకోసం గూడెం వదిలి వలసవెళ్లి, మరల తిరిగి రాలేదని చెప్తుంది. గిరిజనేతరుల మాటలునమ్మి బంతెమ్మగూడెం వాసులు మోసపోయారని, ప్రాంతవాసుల పేదరికంలో మార్పులేదని జిల్లా అధికారికి వివరిస్తుంది. ఇంతమంది నమ్మి మోసపోయినా బంతెమ్మ కూతురును పంపడానికి సిద్ధపడుతుంది. జిల్లా అధికారిని నమ్ముతుంది. జిల్లా అధికారి అంతా విని వచ్చిన దారినే తిరిగి వెళ్లిపోతాడు. వచ్చిన వారిని నమ్మడమే గిరిజనుల వంతు.

గిరిజనుల్నిఅభివృద్ధి చేస్తామని వచ్చి, వారి కష్టాన్ని దోచుకున్న తీరు, జీవితానికి అండ దొరుకుతుందని నమ్మి మోసపోయిన తీరు, స్త్రీలు గిరిజనేతరులని నమ్మడం అలవాటుగా మారిన తీరుని వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

పేరెంట్

గిరిజనుల భూమిని ఆక్రమించిన భూస్వామి భూషయ్య గిరిజన నివాసాలకు దగ్గరలో నివసిస్తుంటాడు. భర్త చనిపోయిన గిరిజన స్త్రీ భూషయ్య ఇంట్లో పాచిపని చేస్తుంది. ఈమెను భూషయ్య లొంగదీసుకుంటాడు. ఫలితంగా ఈమెకు బాలమ్మనే కూతురు పుడుతుంది. ఈ బాలమ్మకు చిన్ననాటి నుండి చదువంటే ప్రేమ. చిన్నప్పటి నుండి తండ్రి ఎవరో తెలియకుండానే పెరుగుతుంది. స్కూలు వార్షికోత్సవానికి అతిథిగా వచ్చిన భూషయ్యే తన తండ్రని తెలుసుకుని సిగ్గుతో, బాధతో అవమానంతో ఏడుస్తుంది. బాలమ్మ తల్లి భూషయ్య ఇంట్లో పనిచేస్తున్న సమయంలో మూడు సవర్ల బంగారపు దండ పోయిందని, బాలమ్మ తల్లి దొంగిలించిందనికొడతారు. ఈ సంఘటనతో బాలమ్మ తల్లి జీవితం నరకకూపం అవుతుంది. బాలమ్మ ఇంటర్మీడియట్ వరకు చదువుకుంటుంది. గ్రామ మునసూబు సాయంతో వి.ఏ.ఓ పోస్టుకి పరీక్ష రాసి ఉద్యోగం సంపాదించుకుంటుంది. ఆ ఉద్యోగం వచ్చిన వెంటనే భూషయ్య ఆక్రమించుకున్న 50 ఎకరాల భూమిని పిటిషన్లు పెట్టి గిరిజనులకు చెందేలా చేస్తుంది.

భూషయ్య బాలమ్మను ఇంటికి పిలిపిస్తాడు. స్కూటరు యాక్సిడెంట్ లో కాలువిరిగి మంచంలో పడివున్న భూషయ్య దగ్గరకి ధైర్యంగా వెళుతుంది బాలమ్మ. ఒకప్పుడు భయంగా ఇంటి బయటేవున్న బాలమ్మకి ఇంట్లో చెప్పుల కాళ్లతో వెళుతుంటే ధైర్యంగా తనకుతానే ఆనందిస్తుంది. భూషయ్య బాలమ్మని "ఏమీ ! నీకెంత పొగరు ! నామీదే పిటీషన్సు పెట్టిస్తావా! నీ అంతు తేలుస్తాను చూడు అని అంటాడు. బాలమ్మ భూమయ్య నిస్సహాయతను చూసి నవ్వుకుంటుంది. బాలమ్మను మానసికంగా కుంగదీయాలని నన్ను భూషయ్య అంటావా ! నీ తండ్రిని కాదా! ఆ సంగతే చెప్పి నీ ఉద్యోగం పీకించేస్తాను. నువ్వు 'నాన్ ట్రైబల్ 'కూతురివి"[22] అని బెదిరిస్తాడు. బాలమ్మ భూషయ్యను తండ్రిగా అంగీకరించదు. భూషయ్య పట్లవున్న కక్ష, అవమానాలు గుర్తొచ్చిన బాలమ్మ భూషయ్యని ఏమైనా చేసుకోమని చెప్పివెళుతుంది. వి.ఏ.ఓ ఉద్యోగ అవసరం ఇంక లేదని రాజీనామా చేసి, టీచరుగా పాఠశాలలో పనిచేస్తుంది.

గిరిజన స్త్రీకి పుట్టిన బిడ్డలకు తండ్రిగా బాధ్యత వహించని గిరిజనేతరుని అహంకారాన్ని అణచిన గిరిజన స్త్రీ తీరును వస్తునేపథ్యంగా చిత్రించారు రచయిత్రి.

వేటకుక్క

కోయ గూడెం దొర కూతురు మున్నీ. ఇరవై సంవత్సరాల మున్నీ చాల అందమైనది. ఈమెకి తోడుగా రాజా అనే పేరుగల కుక్క ఉంటుంది. మున్నీ వేటకెళ్లి ఎప్పుడు ఖాళీ చేతులతో రాదు. మున్నీ వేటకెళ్లేటప్పు వచ్చేటప్పుడు సెలయేటిలో స్నానం చేసి గడ్డిలో నీరంతా సూర్యుని వేడికి ఆరిపోయే వరకు పడుకుంటుంది. గూడెంలోని చిన్నలు పెద్దలు ఇలాగే చేస్తారు. ఆ గూడేనికి కొత్తగా వచ్చిన

ఫారెస్టాఫీసరు రాజారాంఅడవి అందాల్ని బైనాక్యులర్ లో చూస్తాడు. అతడు మున్నీ స్నానం చేయడాన్ని కూడా రోజు చూసేవాడు.

ఒకరోజు రాజారాం మున్నీ దగ్గరకెళ్లి ఆమెను దగ్గరకి తీసుకోవాలని ప్రయత్నిస్తాడు. ఆమె నిరాకరించడంతో పెళ్లి చేసుకుంటానని చెప్పి లొంగదీసుకుంటాడు. మున్నీ గర్భవతి అయిన విషయం చెప్పి, జాతర రోజు పెళ్లి చేసుకుందామని చెప్తుంది. పెళ్లి చేసుకోవడం ఇష్టంలేని రాజారాం ఊరెల్లి వస్తానని చెప్పి ఇక తిరిగిరాడు. రాజారాం గూడెం నుండి ట్రాన్స్ఫర్ పెట్టించుకుంటాడు. ఈ విషయం తెలియని మున్నీ అతని కోసం ఎదురుచుస్తూ అన్నం, నీళ్ళు మరిచిపోతుంది. గూడేనికి కొత్త ఆఫీసురు రావడంతో ఫారెస్టాఫీసరు మోసం చేశాడని తెలుసుకుని కొండమీదకెళ్లి లోయలోపడి ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమె చనిపోయిన విషయం కుక్కకు మాత్రమే తెలుసు. ఆరోజు నుండి కుక్క ఫారెస్టాఫీసరుకోసం ఎదురుచూస్తుంది.

ఒకరోజు రాజారాం మున్నీ ఏవో మందులు మింగి కడుపు తీయించుకుంటుందని ఆమె స్నానం చేసే ప్రాంతానికొస్తాడు. మున్నీ సంతోష పడుతుందని అనుకుంటాడు. ఫారెస్టాఫీసరును చూసి కుక్క ఒక్కసారిగా ఎగిరి రొమ్ముపై కొట్టి కిందపడేలా చేస్తుంది. నోటికందిన కండలు పీకుతుంది. కుక్క బాధకంటే లోయలో పడటం మంచిదని రాజారాం లోయలో పడిపోతాడు.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన ఫారెస్టు అధికారి చేతిలో మోసపోయి తిరిగిరాని లోకాలు చేరిన కోయకన్నె దీన గాథను వస్తు నేపథ్యంగా చిత్రించారు రచయిత.

శిలకోల

చామంతి గిరిజన యువతి. బాగా చదువుకున్నది. అదే ఊరిలో టీచరుగా పని చేస్తుంది. ఆమె నివాసముంటున్న ప్రాంతానికి వచ్చిన గిరిజనేతరవ్యక్తి జగన్నాథం చేతిలో మోసపోతుంది. జగన్నాథం పొవ్వాక్కాడ, బెల్లం ముక్క ఇచ్చి చామంతి తండ్రితో స్నేహం చేస్తాడు. జగన్నాథం చిన్నచిన్న వస్తువులు అమ్ముకునే స్థాయి నుండి కాంట్రాక్టరుగా ఎదుగుతాడు. గిరిజనాభివృద్ధి సంస్థ హాస్టలు బిల్డింగు నిర్మాణానికి ఇచ్చిన కాంట్రాక్టును చామంతి తండ్రి పేరుతో తీసుకుంటాడు. చామంతి తండ్రి జగన్నాథం తెచ్చిన కాగితంపై సంతకం చేస్తాడు. చామంతిని ఉద్యోగంలో చేర్పించే బాధ్యతను కూడా జగన్నాథమే తీసుకుంటాడు. ఆ పాఠశాలకి 'గిరిజన విద్యా వికాస కేంద్రం' అని బోర్డు రాసి చెట్టుకి తగిలించి చామంతి అభిమానాన్ని పొందుతాడు. చామంతిని ప్రేమిస్తున్నట్లు చెప్తాడు. అతని ప్రేమను అంగీకరిస్తుంది. అప్పటి నుండి అమెకు వచ్చే జీతభత్యాలన్నీ చామంతి సంతకం చేస్తే జగన్నాథం తీసుకునేవాడు. సమాజంలో ఎట్లా మెలగాలో, కట్టుబొట్టు ఎలా ఉండాలో చెప్పేవాడు.

గిరిజనులు అమ్మ దలచుకున్న భూమిని చామంతి పేరుమీదకొని, గిరిజనులకే కౌలుకు ఇచ్చేవాడు. అట్లా గిరిజనుల భూమి జగన్నాథం వశమవుతుంది. చామంతికి పాప పుట్టి సంవత్సరం అవుతుంది. ఆ తర్వాత చామంతి తాను రెండో భార్యనని తెలుసుకొని జగన్నాథాన్ని నిలదీస్తుంది. ప్రతి ఘటిస్తుంది. కానీ ప్రయోజనం ఉండదు. క్షమించు అన్న ఒక్క మాటతో సరిపెట్టేస్తాడు. జగన్నాథం చేతిలో మోసపోయినట్లు, తమజాతి జగన్నాథానికి ఆదాయాన్ని సమకూర్చే వనరు అని గ్రహిస్తుంది. చామంతి దగ్గరకి వచ్చినప్పుడల్లా బాగా తాగి వస్తాడు. చామంతిని కొండోళ్లని, తక్కువ జాతివాళ్లని అనరాని మాటలతో హింసించేవాడు. పాపకోసం తిట్లన్నీ భరించిది చామంతి. చామంతి గూడెం నుండి వేరే ఊరికి బదిలీ అవుతుంది. చామంతి ఇంటి పక్కనే లక్ష్మికి ఇద్దరు పిల్లలు, విడాకులు తీసుకుని స్వచ్ఛంద సంస్థలో పని చేస్తుంది. సంపాదన ఒకరికి ధారపోయాల్సిన అవసరం లేదని చామంతికి ధైర్యాన్ని నూరిపోస్తుంది. ఈ మాటలు చామంతిని ఆలోచింపజేస్తాయి.

జగన్నాథం ఎస్టీ నియోజక వర్గం నుండి చామంతిని పోటీ చేయించాలని కాగితం మీద సంతకం చేయమంటాడు. ఆమె నిరాకరిస్తుంది. జగన్నాథం జుట్టుపట్టుకుని చెంప చెళ్లుమనిపిస్తాడు. కూతురు నాన్న అమ్మను కొట్టొద్దని అంటుంది. "ఎవడే నీకు నాన్న? నేననుకున్నావా?మీయమ్మ ఎందరితో తిరిగిందో ...నువ్వే కొండోడికి పుట్టేవో ...లం ...కూతుర్లారా"[23]అనిజగన్నాథం హెచ్చరించి బీరువాలో ఉన్న డబ్బు తీసుకుని వెళ్లిపోతాడు.

జగన్నాథం ఎలాగైనా ఎమ్మల్యేగా స్టీరింగ్ నడపాలనుకుంటాడు. జగన్నాథం మందుతాగి చామంతి ఇంటికి వస్తాడు. విజయనగరం వెళ్లి జిల్లా ఇన్ చార్జిని మెప్పించి పార్టీ టికెట్ గూర్చి మాట్లాడుకున్న విషయాన్ని చామంతికి చెప్తాడు. గెస్ట్ హౌస్ కి వచ్చిన జిల్లా ఇన్ చార్జి పక్కలోకి కూతుర్ని పంపమని చామంతిని అడుగుతాడు. చామంతి జగన్నాథం ఎన్ని హింసలు పెట్టిన కూతురు కోసం భరించింది. కూతురు మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని తెలుసుకున్న చామంతి జగన్నాథాన్ని ఇంట్లో నుండి గెంటేస్తుంది. ఇంటిలో నుండి జగన్నాథాన్ని దాటుకొని బయటకు వచ్చేస్తుంది . ఇప్పుడు చామంతి స్వతంత్రురాలు.

గిరిజనేతర వ్యక్తి టీచరుగా పనిచేస్తున్న గిరిజన యువతిని మోసం చేసి, ఆమెకు పుట్టిన అమ్మాయిని పార్టీ టికెట్ కోసం రాజకీయ నాయకుని దగ్గరకు పంపడానికి వెనకాడని రాక్షసుడ్ని ఎదిరించి తన వ్యక్తిత్వాన్ని నిలుపుకున్న తీరును వస్తువైవిధ్యంగా రచయిత చిత్రించారు.

సుక్కి

కొండప్రాంతంలో సిమిడిమాను గూడెంలోని గిరిజనులు వేటాడుతూ, చెట్ల ఆకులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటారు. అడ్డయ్య పాఠశాలలో హెల్పర్. సుక్కి పుట్టగానే తల్లి

చనిపోతుంది. సుక్కిని తండ్రి అడ్డయ్య పెంచి పెద్ద చేస్తాడు. సుక్కికి చదువుకున్నోడ్నిచ్చి పెళ్లి చేస్తే కష్టాలు తప్పుతాయని అలోచిస్తాడు. ఆదెమ్మ అక్కకొడుకు నీలకంఠ ఐ.టి.డి.ఎ. ఆఫీసులో పని చేస్తున్నాడు. నీలకంఠానికిచ్చి పెళ్ళి చేయాలనుకుంటాడు. సుక్కి అన్న ఎల్లంగు. గిరిజన రైతుకూలీ సంఘంలో సభ్యుడు. ఎల్లంగు బావ మరిది రసూల్. రసూల్ జంతువుల్ని వేటాడటంలో నేర్పరి. సుక్కి పెళ్లి చూపులకి సోమయ్య, భార్య ఆదెమ్మ, ఎండియ్య, భార్య లచ్చిమి, ఎల్లంగు , రసూల్ వెళతారు. నీలకంఠం చదువుకున్నాడని ఎదురుకట్నం ఇచ్చి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటారు. అడ్డయ్య పెళ్లి చూపులకెళ్లిన తర్వాత ఆదెమ్మ , సుక్కి తునికాకు కోసి కాట్రాక్టరుకు కొలిచి వచ్చేస్తారు. బ్రిడ్జి గుమస్తా లక్కయ్య నీలకంఠం వచ్చి వున్నాడని చెప్పి సుక్కిని ఇంజనీరు దగ్గరకి తీసుకెళతాడు. సుక్కిని బ్రిడ్జి ఇంజనీరు అత్యాచారం చేస్తాడు.

సుక్కి శీలాన్ని కోల్పోయిన విషయం ఆదెమ్మ, అడ్డయ్య, ఎల్లంగులకు తెలియజేస్తుంది. సుక్కి చెడిపోయిందని, చెడిపోయిన పిల్లని చేసుకోనని నీలకంఠం నిరాకరిస్తాడు. గిరిజన రైతుకూలీ సంఘం అధ్యక్షుడు రెంజిమ్ కి బ్రిడ్జి ఇంజనీరు సుక్కికి చేసిన అన్యాయాన్ని తెలియజేస్తాడు. ఎల్లంగు సుక్కిని రసూల్ కిచ్చి పెళ్లి చేస్తాడు. రెంజిమ్ తో కలిసి ఎల్లంగు వ్యవస్థలోని అన్యాయాన్ని ఎదిరించడానికి వెళతాడు. కొద్ది రోజులు తర్వాత ఇంజనీరుని చంపేశారన్న వార్త సుక్కికి సంతోషాన్ని కలిగిస్తుంది.

ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన ఇంజనీరు కామదహనానికి బలైన ఒక గిరిజన యువతి, ఆ తర్వాత ఇంజనీరుని చనిపోయిన వైనాన్ని రచయిత వస్తు నేపథ్యంగా చిత్రించారు.

ప్రముఖ రచయిత అల్లం రాజయ్యగారు 'సువర్ణముఖి కథలు' గ్రంథంలో 'మిత్రవాక్యం' వ్యాసంలో సుక్కి కథపై, ఆ సంపుటిలోని కథలపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "కాలిబాట పొదలు, వృక్షాల మధ్య నుండి కొండమీదకి విస్తరించినట్లు, సువర్ణముఖి మనలను శ్రీకాకుళం ఎతైన కొండలమీదకి తీసుకుపోయి అక్కడి మనుషులను, వాళ్ల అమాయకత్వాన్ని, అద్భుతమైన చురుకుదనాన్ని, వాళ్ల కొండబతుకుల చుట్టూ అల్లుకున్న సామాజిక నేపథ్యాన్ని సుక్కి కథ దాకా పరిచయం చేస్తాడు."[24]

'ఉత్తరాంధ్ర కథా వెలుగు' గ్రంథంలో 'సువర్ణముఖి కథలు' వ్యాసంలో సుక్కి కథపై దివికుమార్ తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*పెళ్లిళ్ల గురించిన రెండు రకాల ఆచారాలు ఒకటి మారనిదీ, మరొకటి మారుతున్నదీ సుక్కికథలో వుంది. సుక్కిని నీలకంఠం అనే ఉద్యోగస్తునికివ్వాలనుకుంటారు. పెళ్లిళ్లలో పిల్లకు 'ఓలి' చెల్లించుకుని పిల్లడు చేసుకోవటమే అసలు చారం. 'కానీ నీలకంటం ఉజ్జోగం చేస్తున్నాడు. పట్టణంలో వుంతాడు కాబట్టి ఆడికి తిరిగి*

డబ్బులివ్వాలిట' అంటే మగవాడి సంపాదన పెరిగేసరికి, ఆడవారి 'చాకిరి'కి మార్కెట్టు విలువ సాపేక్షంగా పడిపోయేసరికి వరకట్నం ఆచారం రూపుదిద్దుకుంటోందన్న మాట."[25]

శ్రీకాకుళ గిరిజనుల్ని, వారి అమాయకత్వాన్ని,కొండ బతుకుల చుట్టూ అల్లుకున్న సామాజిక నేపథ్యాన్ని సుక్కి కథలో తెలియజేశారు. మగవాడి సంపాదన పెరగడంతోనే సమాజంలో వరకట్న ఆచారం రూపుదిద్దుకుంటున్న జీవిత సత్యాన్నితెలియజేశారు.

హత్య

దేవాపూర్ కొండలలోని గిరిజనులు కూలిపనులు లేనప్పుడు అడవి జంతువులవలె ఆకులు అలములు తిని జీవించేవారు. ఈ ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తే భూమిని కోల్పోయిన వారికి పని కల్పిస్తామని చెప్తారు. కానీ పన్నెండు సంవత్సరాలైనా పనిదొరక్క గిరిజనులు చాలామంది వలస వెళ్లిపోతారు. మిగిలిన ఒకరిద్దరు కూలీనాలీ చేసుకుంటూ జీవిస్తుంటారు. సోయంపోషం ఇస్రూబాయిల కుమార్తె జంగుబాయి ఫ్యాక్టరీ ముందు హత్య చేయబడుతుంది. పోలీసులు వచ్చి కేసు నమోదు చేసుకుంటారు. జంగుబాయి పెట్టుకున్న ప్లాస్టిక్ పూలు, పూసలు ఫ్యాక్టరీ సంస్కృతిని తలపిస్తాయి. ఆమె వయసు 25 సంవత్సరాలు. దేవపూర్ సర్పంచ్ గిరిజనులు సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల పడుతున్న కష్టాలు జర్నలిస్టుకు తెలియజేస్తాడు. లచ్చిరెడ్డి అక్కడ గుమికూడిన వారిని ఉద్దేశించి ఫ్యాక్టరీవల్ల ఎవరెవరు ఏమి నష్టపోయారో తెలియజేయమని అంటాడు. ఒక పెద్దాయన జంగు ఫ్యాక్టరీ వల్ల 15 ఎకరాల భూమిని కోల్పోతాడు. నష్టపరిహారంగా ఎకరాకి వెయ్యి రూపాయలిస్తారు. కాసిపేట దొర పనికిరాని భూమికి ఎకరాకి పాతికవేలు ఇస్తారు. నష్టపరిహారం ఇవ్వడంలో మోసం చేస్తారు.

జంగు చిన్న కొడుక్కి భూమి కోల్పోయిన కారణంగా కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగం ఇస్తారు. అతనికి సిమెంట్ కడుపులో పేరుకుపోతుంది. ఆపరేషన్ చేసి తీయించుకునే స్థోమత లేక ఫ్యాక్టరీ సహకరించకపోవడం వల్ల జంగు చిన్న కొడుకు చనిపోతాడు. హన్మంతు పరిస్థితి జంగుని పోలివుంటుంది. లచ్చక్క వయస్సు 50 సంవత్సరాలపైనే ఉంటాయి. భర్త మంచంలో ఉంటాడు. ఎనిమిదెకరాల పంట భూమికి నష్టపరిహారం చెల్లించాలి. ఎకరానికి వెయ్యి రూపాయలిచ్చి సరిపెట్టేస్తారు. లచ్చక్క రేగిపండ్లు సేకరించి ఫ్యాక్టరీముందు పెట్టుకొని అమ్ముకొనేది. ఈమె కూతురు రేగిపండ్లు అమ్మడానికి ఫ్యాక్టరీ దగ్గరకు వెళ్లేది. ఫ్యాక్టరీవాళ్ళు రూపాయిచ్చి మచ్చిక చేసుకుంటారు. తర్వాత ఎవరితోనో లేచిపోతుంది. ఆరు నెలలవుతున్నా తిరిగిరాదు. గిరిజనుల కోసం ఐ.టి.డి.ఎ. అభివృద్ధి సంస్థ తవ్వించిన బావుల్లో చుక్కనీరు పడదు. బావులు తవ్వినట్లు డబ్బు సంపాయించుకున్నారు. సిమెంటు ఫ్యాక్టరీ నుండి వచ్చే దుమ్ముధూళి ఫ్యాక్టరీ క్వార్టర్స్ లోకి వెళ్లకుండా నేరుగా గిరిజన గూడేలలోని గుడిసెలకి చేరుతుంది. కొండచుట్టూ ఫ్యాక్టరీ వదిలే

విషపదార్థాలతో నిండిపోయింది. గిరిజనుల వ్యవసాయం క్షీణిస్తుంది. కరువు ఏర్పడుతుంది. సంస్కృతి నశించిపోతుంది. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రాంతానికి చేరవు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయుడు ఇష్టం వచ్చినప్పుడు వస్తాడు. పారిశ్రామిక సంస్కృతి అమాయకమైన గిరిజన సంస్కృతిని కాలరాస్తుంది. వాతావరణం కలుషితమవుతుంది. భూమిని కోల్పోతున్నారు. స్త్రీలు మానప్రాణాలు కోల్పోతున్నారు. చెట్టు బతకదు. మనుషులు బతకరు. జంగుబాయిని ఫ్యాక్టరీ వ్యక్తులు అనుభవించి హత్య చేస్తారు.

కంపెనీ వ్యక్తులు లాభాలకోసం దేవాపూర్ లో సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు. దేవాపూర్ కొండలని ఆశ్రయించి జీవిస్తున్న ప్రాంతవాసుల భూమి కంపెనీ పరమౌతుంది. కంపెనీ నాగరికపు అలవాట్లు గిరిజన స్త్రీలపై చూపే ప్రభావాన్ని, ఫ్యాక్టరీ వ్యక్తుల చేతిలో మానప్రాణాలు కోల్పోయిన 25 సంవత్సరాల గిరిజన యువతి దీనగాథ వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

3.6. నక్సలైట్లు కథావస్తువు

గిరిజనేతరులు ఉద్యోగాలు, వ్యాపార నిమిత్తం ప్రవేశించి గిరిజనులను దోపిడీ చేస్తున్నారు. గిరినులును నక్సలైట్లకి ఆశ్రయమిస్తున్నారని పోలీసులు, అడవిలో కలపను కొట్టి అడవిని అంతరింప జేస్తున్నారని అటవీశాఖాధికారులు జైలుపాలు చేస్తున్నారు. గిరిజనులకు అప్పులిస్తూ వడ్డీల మీద వడ్డీలు తీసుకుంటూ షావుకార్లు గిరిజనుల భూమిని ఆక్రమిస్తున్నారు.శ్రమ దోపిడీ కూడా చేస్తున్నారు. వీరిని ఎదురించడానికి గిరిజనులు నక్సలైట్లుగా కూడా మారుతున్నారు.

అడవిలో వెన్నెల

ఇస్రూకి ఇద్దరు పిల్లలు, కొడుకు ఏసు, కుమార్తె మోతి. ఇస్రూ భార్య కాలిపైలేసిన పుండుతో చనిపోతుంది. మోతీ మేకలు మేపుతుంటుంది. అడవిలో సాగు చేసుకొన్న కొంత భూమిలో వేసిన జొన్నపంటకి ఏసు కాపుకాస్తాడు. మోతీ మేకలు రిజర్వుఫారెస్టులో మేసాయని ఫారెస్టు అధికారులు ఇస్రూ ఇంటిపై దాడి చేస్తారు. ఇస్రూ ఇంట్లో దాచుకొన్న ఇప్పసారాను ఫారెస్టు అధికారులు తాగి, ఇల్లంతా ధ్వంసం చేస్తారు.

ఏసు ఫారెస్టు అధికారులు చేస్తున్న దౌర్జన్యాన్ని ఎదిరిస్తాడు. అందుకుగాను ఫారెస్టు అధికారులు ఏసును చెట్టుకు కట్టేసి కొడతారు. చేపల వేటనుండి వచ్చిన ఇస్రూని కూడా కొడతారు. రిజర్వు ఫారెస్టులో మేకలు మేపినందుకుగాను ఫారెస్టు అధికారులు 50 రూపాయలు జరిమానా విధిస్తారు. 50 రూపాయలు చెల్లించే మార్గం కూడా వారే చెప్తారు. బొంగు కొట్టేపనికి వచ్చి చెల్లించ మంటారు. ఇలా సమస్యను వాళ్లే సృష్టించి, పరిష్కరించి వెళ్లిపోతారు. పేపరుమిల్లు సజావుగా

సాగడానికి అడవిలో వెదురు బొంగును ఫారెస్టు అధికారులు కొట్టిస్తారు. ఇలాంటి దాడులు వారి జీవితానికి అలవాటైపోయాయి.

ఇస్రూ తెచ్చిన చేపల్ని, మోతి పాత్రలోకి సేకరిస్తుంది. ఏసు ఇంట్లోవున్న గొడ్డలి తీసుకొని పొలంలోకి వెళతాడు. పోడు వ్యవసాయ పద్ధతిలో సాగు చేసుకొంటున్న భూమికి కొంత డబ్బు ఫారెస్టు అధికారులకు చెల్లించాలి. ఇస్రూ నివసిస్తున్న గూడెంతో పాటు ఎనిమిది గూడేల వారి పరిస్థితియింతే. గిరిజనులు సాగుచేసుకుంటున్న తరుణంలో భూస్వామి వచ్చి ఆభూమి, పంట అంతా తనదని అంటాడు. అలాంటి సమస్యలు వస్తే కుర్దు పరిష్కరిస్తాడు. అదే గూడెం వాసి, తెలివైనవాడు. భూమిని కోల్పోవడం ఇష్టంలేక పంటలో ఒక బస్తా షావుకారికి చెల్లించాలని నిర్ణయిస్తాడు. భూస్వామికి భయపడి తన పొలంలో పంట గిరిజనులు కోసుకుపోయారని కేసుపెట్టి ఇబ్బందులు కలుగజేయవచ్చని కుర్దు ముందుగా బస్తా ధాన్యం ఇచ్చేలా తీర్పు చెప్తాడు.

ఇలా కష్టాలు పడుతున్న వారు పండుగపూట ఆచరించాల్సిన నియమాలు ఉల్లంఘిస్తే జరిమానాలు ఇచ్చుకోవాలి. ఇస్రూ కుటుంబంలో కష్టాల మీద కష్టాలు వచ్చి పడుతుంటాయి. దసరా పండగ రోజు గూడెం వాసులందరూ అహిరి మహరాజ్ కి కానుకలు సమర్పించాలి. పండుగకి హాజరు కాకపోతే దండుగ (అపరాధ రుసుం) కింద పదిరూపాయలు చెల్లించాలి. పండుగకు డబ్బు ఎలా అనుకుంటున్న సమయంలో ఇస్రూ కొడుకు ఏసు లకింబాయిని ప్రేమిస్తాడు. వివాహం చేసుకోవడానికి కానుకలు సమర్పించి పెళ్లి ఖర్చంతా ఇస్రూ భరిస్తాడు.

ఫారెస్టు అధికారులకు చెల్లించాలనుకొన్న యాభై రూపాయలు చెల్లించడం అలస్యం అయినందుకు మరొక యాభై రూపాయలు జోడించి మొత్తం వంద రూపాయలు చెల్లించమంటారు. అంతే కాకుండా ఇస్రూ కోడలు లకింబాయిని అసభ్యకర పదజాలంతో అవమానకరంగా మాట్లాడతారు. ఫారెస్టు అధికారులు సృష్టిస్తున్న సమస్యలు, మాటలు మోతీకి భయాన్ని, దుఃఖాన్ని తెప్పిస్తారు.

ఫారెస్టు అధికారులు సృష్టించిన యుద్ధ వాతావరణాన్ని ఎదిరించలేక ఇస్రూ కుర్దూని ఆశ్రయిస్తాడు. కుర్దూ కామ్రేడ్స్ ని ఆశ్రయిస్తాడు. అడవిలో నిరంతరం ఫారెస్టు అధికారులతోను, భూస్వాములతోనూ ఎదర్కొంటున్న సమస్యలను వివరిస్తాడు. కామ్రేడ్స్ అన్నల చేతిలోని తుపాకి అడవి జంతువుల్నే కాదు, పీడించే మనుషుల్ని చంపగలదని గిరిజనులందరూ అనుకుంటారు. ఇదే అడవిలో ఎదురవుతున్న సమస్యలను ఎదుర్కోవడానికి పరిష్కారం దొరికినట్లవుతుంది.

గిరిజనులను ఫారెస్టు అధికారులు అతిగా వేదించి, బాధించి, కష్టాలకు గురిచేయడం వల్ల వారిని ఎదురించలేని గిరిజనులు తమ సమస్యలకు పరిష్కారంగా అడవిలో అన్నలను ఆశ్రయించి నక్సలైట్లుగా మార్చడాన్ని కథా వస్తువుగా రచయిత స్వీకరించారు.

అన్నలోస్తున్నారు

ఆదెయ్య అతని భార్య, కొడుకు సత్యం, కూతురు నిర్మల కొండమీద పనిచేసి జీవిస్తుంటారు. ఆదెయ్య కుటుంబపోషణకు భూస్వామి చంద్రయ్య దగ్గర అప్పుచేసి ఉంటాడు. అప్పు తీర్చడానికి చింతపండు అమ్మి డబ్బులు సంపాదిస్తాడు. అడవిలో జంతువుల వల్ల ప్రమాదం ఏర్పడుతుంది. ఆదెయ్య కొడుకు సత్యంపై ఎలుగుబంటి దాడి చేస్తుంది. ఎలుగుబంటి పిల్ల నుండి ప్రాణాలు కాపాడి బంటి పిల్లను కొడతాడు. గాయపడిన సత్యంను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తాడు. భూస్వామి చంద్రయ్యకు ఇవ్వడానికి దాచిన డబ్బులు ఆసుపత్రికి ఖర్చయిపోతాయి. చంద్రయ్య ఆదెయ్య దగ్గరున్న కందులు, కోడి పుంజుని తీసుకుంటాడు. విత్తనాలు కోసం దాచుకున్న కందులు, మాలతమ్మ దేవతకి బలివ్వడానికి పెంచుకున్న కోడి పుంజునిమ్మని ఆదెయ్య భార్యను, కుమార్తెను చంద్రయ్యని షావుకారు ఒప్పించి కందులు, కోడి పుంజుని ఇప్పిస్తాడు. షావుకారి తిరిగి వెళ్లిపోతాడు.

కొద్దిసేపటి తర్వాత ఎలుగుబంటిని కొట్టింది ఎవరని ఫారెస్టు అధికారులు ఆదెయ్యను ప్రశ్నిస్తారు. ప్రాణాన్ని రక్షించుకోవడానికి కొట్టామని సమాధానమిస్తాడు. కేసు నమోదు చేయాలి అంటారు. గూడెం పెద్ద సోయందొర ఇకముందు ఇలా జరక్కుండా చూసుకుంటామని హామీ ఇస్తాడు.ఆదెయ్య షావుకారి నుండి కాపాడుకున్న కోడుపుంజును ఫారెస్టు అధికారులు తీసుకు పోతారు.గూడెంకు నక్సలైట్లు (కామ్రేడ్స్అన్నలు) వస్తున్నప్పుడు ఇంత దోపిడీ లేదు, వాళ్లపేర్లనే కూతురు, కొడుక్కి పెట్టుకుంటాడు. ఆదెయ్య కుమార్తె నిర్మల అన్నలు ఇప్పుడు రారా అని తండ్రిని అడుగుతుంది. రాత్రంతా అన్నలు గూర్చిన ఆలోచన. తెల్లవారగానే ఒక వార్త గూడెమంతా వ్యాపిస్తుంది. మందసా దగ్గర ఒక భూస్వామిని చంపారన్న వార్త తెలుస్తుంది. మందసా నుండి మొడింఖల్లుకు రావడం ఎంతో సమయం పట్టదని అన్నలు తప్పక వస్తారని ఎదురుచూస్తారు.

శ్రీకాకుళ రైతాంగ ఉద్యమం తర్వాత గిరిజనులపై భూస్వాములు, పోలీసుల దాడులు, నక్సలైట్లు ఉనికి కనిపించడం, గిరిజనులలో ఉద్యమ స్ఫూర్తిని కలిగించడాన్ని వస్తు నేపథ్యంగా చిత్రించారు.

ఆర్తి

సోములు గిరిజన రైతు కూలీ సంఘంలో నాయకుడు. పాటలు పాడుతూ ఉపన్యాసాలు ఇస్తాడు. జాతక దేవత జాతర జరుగుతుంది. జాతరలో పాటలు పాడుతాడు.అతని భార్య గర్భవతి.

సోములు పోలీసులు కంటపడకుండా పారిపోతాడు. అతని భార్య ఒక మగబిడ్డకు జన్మనిస్తుంది. సోములు తండ్రి సోమాలు అని పేరు పెడతారు. సోములు భార్య భర్తకోసం మూడు సంవత్సరాలు ఎదురుచూసి మారుమనువుతో వెళ్లిపోతుంది. సోములు తండ్రి మనవరాలిని పాఠశాలలో చేరుస్తాడు. పాఠశాల్లో మాష్టారు 'అరుణ' అనిపేరు పెడతారు. అరుణ తండ్రిని చంపినవారిపై కసి పెంచుకుంటుంది. అరుణ ఒక మగబిడ్డకు జన్మనిస్తుంది. బిడ్డను తాతకు అప్పగించి వెళ్లిపోతుది. అరుణ కాల్పుల్లో మరణిస్తుంది. అరుణ కొడుకు పేరు సన్నాయి. మీటింగు విషయం తెలుసుకున్న పోలీసులు వచేస్తారు. మీటింగుకి వచ్చినవారందరూ చెల్లాచెదురౌతారు. సన్నాయి వారిని చూసి భయపడి పరిగెత్తుత్తూ రాయి తగిలి పడిపోతాడు. తలకు బలమైన గాయమౌతుంది. గాయం మానుతుంది గానీ మనిషి ఇంతకు ముందులా ఉండడు. డాక్టరుకి చూపించి వైద్యం చేయిస్తాడు.

సన్నాయి తాత యింటి గోడను నిర్మించాలని నేలను తవ్వుతాడు. అక్కడ పాత తుపాకీ కనిపిస్తుంది. సన్నాయి ఆ తుపాకీని తీసుకొని ఆడుకుంటాడు. సన్నాయి చేతిలోని తుపాకీ చూసి తెలియని వ్యక్తులు జీపులో తీసుకెళ్ళతారు. వేగంగా వెళుతున్న జీపులో నుండి సన్నాయి కిందికి దూకుతాడు. తలకి బలమైన గాయం తగిలి రోడ్డు పక్కన పడిపోతాడు. డాక్టరు సన్నాయిని చూసి, అరుణ కుమారుడని గుర్తిస్తాడు. రోడ్డు మీద పడిన సన్నాయిని ఆసుపత్రికి చేర్చి వైద్య సేవలందిస్తాడు. సన్నాయిని వెతుకుతూ ఉంటాడు తాత. తాతకు తెలిసిన జర్నలిస్టు స్నేహితుడే డాక్టరు. భయపడోద్దని తాతని ధైర్యంగా ఉండమంటాడు. సన్నాయిని తనతో పాటు గూడెం తీసుకు పోకూడదంటాడు డాక్టరు. జర్నలిస్టుకు సన్నాయిని అప్పజెప్పి తాత గూడెం వెళ్తాడు. వృద్ధాప్యంలో సేవలు చేయించుకోవాల్సిన తాతకు దిక్కెవరు.

ప్రభుత్వ వైఖరి, షావుకార్ల దురాక్రమణ, గిరిజనుల్ని అభివృద్ధికి దూరంచేయడం, రైతుకూలీ సంఘంగా ఏర్పడి ,పోరాటం చేయడం, ఈ పోరాటంలో మరణించడం, ఈ క్రమంలో అందరినీ కోల్పోయిన తాత మునివనవన్ని రక్షించుకోడానికి చేసిన ప్రయత్నాన్ని రచయిత కథా వస్తువుగా స్వీకరించి ఈ కథ రాశారు.

గంగజిమ్మ

గోదావరి నీరు నిరంతరం పారుతున్నా దానికి కొంత దూరంలో వున్న కోయగూడెం మాత్రం అభివృద్ధి చెందదు. పాపన్నకు ఇద్దరు చెల్లెలు, ఒక అన్నయ్య ఉంటారు. పాపన్న పెద్ద చెల్లెలు అక్కమ్మ చాలా తెలివైనది. ఈమె చిన్నతనంలోనే ఉద్యమం అంటే ఆసక్తి చూపుతుంది గానీ అనారోగ్యంతో మంచాన పడుతుంది. పాపన్న ఆమెను డాక్టరుకు చూయించాలని అడవికి వచ్చి చిన్నన్న దళాన్ని కలుసుకుంటాడు.ఆ దళంలోని వారందరికీ అక్కమ్మ అంటే చాలా ఇష్టం. ఆ దళంవారు మొదటి

సారిగా కోయగూడెం వచ్చినప్పుడు ఆ గూడెంలోని వారందరికి అనుమనం రాకుండా మా పెద్ద కొడుకులని చెప్పి, వారికి కావాల్సిన ఆహారాన్ని వాళ్ళకి ఇచ్చి ఊరు దాటిస్తుంది. ఆ సహాయం మరువలేనిదని ఆ దళసభ్యులు అనుకుంటారు. దళ బాధ్యతల్ని బాబన్నకిచ్చి దళ నాయకుడు చిన్నన్న అక్కమ్మకు వైద్యం చేయడానికి గూడేకి వస్తాడు. జ్వరంతోవున్న అక్కమ్మకు మందులిస్తాడు. ఆమె ఐదు నిముషాల్లో తేరుకుంటుంది. చిన్నన్న వచ్చాడని గూడెంలోని వారందరూ వచ్చి తమ బాధలు చెప్పుకుంటారు. సాలె సాంబయ్య చిన్నన్న గూడెం వచ్చాడని పోలీసులకే చెప్పడంతో పోలీసులు ఆ గూడేనికి వస్తారు.

మేజర్ తన వెంట వచ్చిన పోలీసులను గుడిసె గుడిసె వెతకండి దొరుకుతాడని చెప్పి అక్కడే కూర్చుంటాడు. బడిపంతులు కలుగజేసుకుని వారిస్తాడు. గూడెంలో కాస్త పేరున్న మాంజి చిన్నన్న గురించి నర్సిగాడికి కనుసైగతో చెప్తాడు. నర్సిగాడు అర్థం చేసుకుని పాపయ్యతో కలిసి ఎదురుగా వస్తున్న పశువులను సర్కారు బావివైపు తోలుకెళ్తాడు. పోలీసులకు కన్పించి కన్పించకుండా చిన్నన్నను తీసుకుపోయి దారిలో వస్తున్న సమ్మన్నకు, చిన్నన్నను అప్పగిస్తాడు. అతను చిన్నన్నను తమ ఇంటికి తీసుకెళ్తాడు. అప్పటికే సమ్మన్న ఇల్లును పోలీసులు చూసి వెళ్ళిపోతారు.

సమ్మన్న భార్య ఇస్తారక్కకు ఉద్యమం అంటే ప్రాణం. ఆమెను చూడగానే అనారోగ్యంగా ఉందని చిన్నన్న గమనించి మందులు ఇస్తాడు. ఇంతలో సమ్మన్న ఇంటిముందు కాళ్ళ చప్పుడవుతుంది కానీ వచ్చింది సమ్మన్న తమ్ముడు . ఆ సమయంలో ఇస్తారక్క చిన్నన్నను కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నం ప్రత్యేకమైంది. ఆ ప్రయత్నం ఇంటిముందు వచ్చినవారు పోలీసులయితే తప్పించుకోడానికి గుడిసె లోపలి నుండి దారిని చేస్తుంది. ఆ సమయంలో ఇస్తారక్క చేస్తున్న పనిని చూసి చిన్నన్న మనస్సు కృతజ్ఞతలతో నిండిపోతుంది. తక్కువ సమయంలోనే ఆమె ఆ పని చేయగలుగుతుంది. పోలీసులు గూడెం వెతికి వెతికి అలసిపోతారు. సమ్మన్న చిన్నన్నను తీసుకుపోయి పాపన్నకు అప్పగిస్తాడు. ఆ రాత్రి ఇద్దరికి భోజనం అడవికే వస్తుంది. పాపన్న చిన్నన్న ఇద్దరు కలిసి వెన్నెల రాత్రిలో అడవిలో అలా నడుచుకుంటూ వెళ్ళడం వారి మధ్య అనుబంధానికి (గిరిజనులకు దళ సభ్యులకు) తార్కాణం.

గిరిజనులకు, నక్సలైట్లకు మధ్య అనుబంధాల, మానవీయ సంబంధాల తీరు, ఎంత నిర్భంధం లోనూ కష్టాల్లో, జ్వరాల్లో ఆదివాసీలను ఉద్యమకారులు ఆదుకునే సంకల్పం, నిరక్షరాస్యులైన గిరిజనుల తెలివి తేటల్ని వెలికి తీసిన తీరు వస్తు నేపథ్యగా రచయిత చిత్రించారు.

గెరిల్లా

గిరిజనుల వెంటనుండి రక్షించే దళసభ్యులు రెండు రోజుల నుండి తిండిలేక అడవుల్లో నడుస్తుంటారు. కొత్తగా దళంలో చేరిన రవి ముఖాన్ని చూస్తే దళ కమాండర్ కు జాలేస్తుంది. అయినా నడవక తప్పదు. అలా నడుచుకుంటూ దళ సభ్యులు, వారిని వెతుకుతూ పోలీసువాళ్ళు వెళ్తుంటారు. మధ్యలో పోలీసులు దారి తప్పి వెనుతిరిగి వస్తారు.

అలసిన పోలీసులు పది ఇళ్లదాకావున్న గిరిజన గూడెంకు వస్తారు. గిరిజన స్త్రీలపై అసహ్యంగా ప్రవర్తిస్తారు. జ్వరంతో బాధపడుతున్న గిరిజన యువకుడ్ని కొట్టి అరెస్టు చేసి జీపులో ఎక్కించుకు పోతారు.ఇంతలో తుడుంమోత వినిపిస్తుంది. వందలాది మంది జీపు చుట్టూ చేరతారు. పోలీసు నాయకుడికి ఒక్కొక్కరిని కాల్చి చంపాలనుకుని తనకు అంత బలగం లేకపోవడం వల్ల మాటలతో రాజీపడి యువకుడ్ని వదిలి వెళ్లిపోతాడు. కానీ అన్నలు పోలీసులు వారిని ఇంకా వెంబడిస్తున్నారని నడుస్తూ, దారిలో నీళ్ళు తాగి విశ్రాంతి తీసుకుంటారు.

దళంవారు ఒక ప్రాంతంలో చేరిన తర్వాత గూడెం వాళ్ళు చాలామంది వస్తారు. వచ్చిన వారిలో బడేరావు, జంగు, బీమ్ రావు, హన్మంతు మొదలైనవారు ఉంటారు. గూడెం వాళ్ళు తమకు జరిగిన అన్యాయాలను, అవమానాలను దళ సభ్యులకు చెప్పి, తర్వాత వారిని భోజనానికి పిలుస్తారు. దళ సభ్యులు ఒక్కొక్కరింటికి ఒక్కొక్కరు వెళతారు. దళనాయకుడు, రవి మాత్రం హన్మంతు ఇంటికి వెళతారు. ఆకలితోవున్న హన్మంతు నాలుగు సంవత్సరాల కొడుకును వారు పిలిచి అన్నం తినిపించి అక్కడ నుండి బయలుదేరతారు.

దారిలో దొరికిన మొక్కజొన్నలను ఆహారంగా తయారుచేస్తారు. ఆ ఆహారాన్ని చూసి వాళ్ళ ఆకలి మరింత ఎక్కువవుతుంది. ఎందుకంటే గూడెంలో చాలినంత ఆహారం దొరకదు. ఇంతలో సెంట్రిడ్యూటి మీదవున్న దళసభ్యుడు ప్రమాదంవుందన్న సంగతి చెప్పేసరికి క్షణంలో తిరిగి యుద్ధానికి తయారవుతారు. ఉడికిన జొన్నలను కామ్రేడ్ రైతు తువ్వాలతో పట్టుకుని వాళ్ళవెంట నడుస్తాడు. శత్రువు రానంత దూరం అడవుల్లోకి వెళ్లిపోతాడు. అప్పటి వరకు గిన్నెను చేతిలోపట్టుకున్న కామ్రేడ్ ఎండిన ఆకులు తెంపి చుట్టగా మలిచి నెత్తిమీద పెట్టుకుంటాడు. ఎండిపోయిన సెలియేటి ఇసుకలో నాటుకుపోతున్న పాదాలను ఈడ్చుకుంటూ ఒక్కసారి తూలుతాడు. ఆ ఊపుకు నెత్తిమీదవున్న గిన్నె ఇసుకలో పడి, ఆ గిన్నెలోవున్న గింజలన్నీ ఇసుకలో కలిసిపోతాయి. దానిని చూసి దళ సభ్యుల ఆకలి చుక్కల్లో కలిసిపోతుంది.

అడవులలో నివసిస్తున్న గిరిజనుల వెంటవున్న అన్నలు, నిరంతరం అడవులపై దాడి చేసే పోలీసువాళ్ళు, వీరందరు ఒకరికోసం ఒకరు, పదవుల కోసం మరికొందరు ఆ అడవుల్లోపడే బాధల

తీరును, ఉద్యమకారులు పూర్తికాలం కార్యకర్తలుగా, దళాలుగా తిరుగుతూ ప్రజల మధ్యేవుంటూ గెరిల్లాసైన్యంగా ఎదుగుతూ ప్రజల నుండి గెరిల్లాసైన్యాన్ని తయారుచేసే వైనాన్ని, దళ సభ్యుల ఆకలి బాధలను వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

తగువులు

సవర తెగకి చెందిన కొంతమంది స్త్రీలు, పురుషులు కొండమీద నుండి కట్టెలు, కరేపాకు తీసుకొని పల్లపు ప్రాంతమైన హుస్సెనుపురంకు వెళ్తారు. హుస్సెనుపురం వాసులు గిరిజనులను ఉద్దేశించి ఒక్కొక్కరు ఒక్కొక్క మాట బాధించే విధంగా మాట్లాడతారు. దొంగలని,ప్రాణాలు తీసే వారని, పోద్దున్నే చూసి రాత్రి దాడులు చేస్తారని, ఊరులోకి రానివ్వకూడదని పలు రకాలుగా స్త్రీలు, పురుషులు అంటారు.వారి మాటల్ని సంఘంలో సభ్యులు యినత్తు, సొంబురో, గంగయ్య గమనిస్తారు. ప్రెసిడెంట్ వీరిని పిలిచి నక్సలైట్లతో సంబంధం పెట్టుకోవద్దు, నక్సలైట్లు ఎవరి ప్రాణాన్నైనా తీసి వెళ్లిపోతే పోలీసులు మిమ్మల్ని హింసిస్తారు. శ్రీకాకుళ ఉద్యమంలో ఇలాంటి కష్టాలు పడినారు కదా ఇకనైనా వారితో స్నేహం చెయ్యొద్దు. మీ మేలుకోరి చెప్తున్నా అని నచ్చజెప్ప ప్రయత్నిస్తాడు. నక్సలైట్లని ఆదరించడం లేదంటాడు యినత్తు.ప్రెసిడెంటు దగ్గర శెలవు తీసుకొని కొండమీదకు వెళతారు.

కొంజమీదకు పల్లపు వాసులు కట్టెలకు, కందలకు వస్తుంటారు. ఇక నుండి రానివ్వకూడదని యినత్తు, గంగియ్య,సొంబురో నిశ్చయించుకుంటారు.కొండమీదకి వచ్చిన పల్లపు వాసుల్ని కొండ మీదనే ఆపేస్తారు. నక్సలైట్ కామ్రేడ్స్ వచ్చి పేదల్ని అటకాయించ వద్దంటారు. ఉద్యమం విజయం సాధించాలంటే పల్లపు వాసులతో కలిసి గిరిజన రైతుకూలీ సంఘంగా ఏర్పడాలని సూచిస్తారు. గిరిజనులు పల్లపు వాసులు కలిసి రైతుకూలీసంఘం ఏర్పరచుకుంటారు. తగువులు పేదోడికి పేదోడికి మధ్య జరగకూడదని తెలుసుకుంటారు.

పేదోళ్ల మధ్య తగువులు,మనస్పర్థలు ఉండకూడదని ఐక్యంగా ఉంటేనే పోరాటం ఫలిస్తుందని ప్రబోధించే నేపథ్యంగా ఈ కథ చిత్రించారు రచయిత.

తగువులు కథపై దివికుమార్ తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. *"కొండకింద పల్లంలో కట్టెలమ్ముకుందామని వెళ్లిన సవరలకు చేదనుభవం ఎదురౌతుంది. పగటిపూట ఊరంతా తిరిగి, ఆనూ, పానూ చూసుకుని రాత్రి కొచ్చి దోపిడీలు చేస్తారనీ, కామ్రేడ్లంటే పీకలు గూడ నరికేస్తారని పల్లపు గ్రామం కాపు రైతులూ, వారి ఆడంగులూ గుసగుసలాడుకుంటారు. అదే మాటను గ్రామ పెద్ద నాయుడు గిరిజనులను నిలవేసి కాస్త నాజూకుగా అడుగుతారు.అన్న లను రానివ్వద్దని చెబుతాడు. తమర్ని గ్రామాల్లోనూ, సంతల్లోనూ కట్టెలు అమ్ముకోనివ్వకపోతే పల్లపు రైతుల్ని అడవుల్లోకి కట్టెలు రానివ్వమంటూ కొండలపై నిలేసి వట్టి చేతుల్తో పంపిస్తారు. విషయం కామ్రేడ్లకు తెలుస్తుంది.*

పల్లపోలయినంత మాత్రాన మనకు శత్రువులు కారనీ, పల్లపు రైతులూ, పట్టణాల కార్మికులూ గిరిజనులతో కలిస్తేగానీ మన రాజ్యం రాదని బోధపరుస్తారు."[26]

గిరిజనులు, గిరిజనేతరులు కలిస్తేనే మన రాజ్యం వస్తుందీ. పేదోకి పేదోడికి మధ్య తగువులు జరగకూడదనే జీవిత రహస్యాన్ని తెలియజేస్తున్నారు.

తుడుం

బిక్యా అనే గిరిజన యువకుడు కొండమీద ఉన్న నారేపచెట్టుకి ఉన్న తేనె తుట్టెను తీయడానికి ప్రయత్నిస్తాడు. అనుకోకుండా చెట్టుపై నుండి కిందకి చూస్తాడు. గూడెం వైపు వస్తున్న ఇద్దరు గిరిజనేతర వ్యక్తులు, పోలీసులు కనిపిస్తారు. ఏదో ప్రమాదం రాబోతుందని ఎంచి కొండమీద నుండి దిగి గూడెం వైపు పరుగుతీస్తాడు.గూడెంలో ఇరవై గుడిసెలున్నాయి. గూడెం వచ్చిన బిక్యాకు ముసలి వాళ్లు, చిన్నపిల్లలు, వ్యాధిగ్రస్తులు కనిపిస్తారు. వెంటనే తుడుం మోగిస్తాడు. పోలీసులు ప్రతి గుడిసెను గాలించి విలువైన కుండలు, ఆహార ధాన్యాలు, ఇప్పపువ్వును నేలపాలు చేసి గూడెం మధ్యలో మంచం వేసుకొని కూర్చుంటారు.

తుడుం మోత వినపడిన ప్రతివ్యక్తి కర్రలు తీసుకొని పోలీసులు చుట్టు గుమిగూడతారు. గిరిజనుల్ని ఉద్దేశించి పోలీసులు చెప్పాలనుకొన్న విషయాన్ని చెప్తారు. నక్సలైట్లు దొంగలని, ప్రభుత్వానికి శత్రువులని చెప్తారు. వీరి ఆచూకి చెప్పినట్లైతే ప్రభుత్వం కోటి రూపాయలిస్తుంది, రోడ్లు వేయిస్తుంది, లోన్లు ఇస్తుంది అని ఎర చూపుతారు. పోలీసుల మాటవిన్న గిరిజనులు ఇంతకాలం పట్టించుకోని ప్రభుత్వం ఉన్నపళంగా ఎందుకింత ప్రేమను చూపుతుందని అడుగుతారు. ఈ మాటవిన్న పోలీసు ఉగ్రుడై కాల్పులు జరపమని వీరే నక్సలైట్లని ఆర్డరు జారీ చేస్తాడు. గిరిజనులు ఏ మాత్రం భయపడక పోలీసులకు దారి చూపడానికి వచ్చిన గిరిజనేతర వ్యక్తులు ఇద్దరినీ కొండంతా తిరిగేదాకా తరిమి తరిమి కొడతారు. పోలీసులు భయపడి పారిపోతారు.

ఇంద్రవెల్లి సంఘటన తర్వాత గిరిజనులు భయపడి తిరుగుబాటు చెయ్యరని ప్రభుత్వం భావించి అనేక గ్రామాల్లో నక్సలైట్లు కోసం గాలిస్తున్నప్పుడు గిరిజనులను పోలీసులు చుట్టముట్టి నిలదీస్తారు. అంతేగాక వారిపై కాల్పులు జరుపుతున్నా గిరిజనులు భయపడకపోలీసులను గూడెం నుండి తరమిన తీరును రచయిత అల్లం రాజయ్య కథా వస్తువుగా చిత్రించారు.

సాహుగారు తుడుం కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*అడవిలోనుంచి విప్పపూలు, గడ్డి తెస్తేనే పన్ను వసూలుచేసే నైజాం సర్కార్ గిరిజనులు అడవి నరికితే ఊరుకుంటుందా ? గుడిసెల్ని కాల్చి, పంటపొలాల్లో పశువుల్ని మేపి, పసిపిల్లలను మంటల్లో విసిరేసి, స్త్రీలపై పశుత్వం జరిపి, నానాబీభత్సం సృష్టించి అడవి బతుకుల్ని గందరగోళం చేసింది. గందరగోళమైన అడవి*

బతుకుల్ని ఏకంచేసి 'ఈ భూములేకాదు, అడవిమీద హక్కేకాదు, అసలు రాజ్యాధికారం మనకుకావాలి' అని ఒక చేత్తో దండ, ఒక చేత్తో బాండే (తుపాకి) పట్టి నిజాం గుండెల్లో తుడుం మోగించి పోరాడిన కొమురం భీంను, అతని సహచరుల్ని నైజాం సర్కార్ తుపాకీ గుండ్లు జోడెన్ ఘాట్ కొండలమీద బలి తీసుకున్నా యి. ఆ గిరిజన వీరుల రక్తంతో ఆ నేల తడిసిపోయింది." [27]

ప్రభుత్వాధికారులు చేసే దౌర్జన్యాలను సహించలేక భూములుమావే అంటూ, అడవి మీద హక్కుందని నిజాం ప్రభుత్వంపై కొమరంభీం అతని సహచరులు ఎదురు తిరగడం , వారి రక్తంతో ఆ నేల తడిసిపోయిందని తెలుస్తుంది.

ప్రజాకోర్టు

గొయితాడలో సొండోడు, భార్య కాంతమ్మ ఆ ప్రాంతంలో లభించే ఇప్పపప్పుతో సారా తయారుచేసి అమ్ముకుని జీవిస్తుంటారు. సారాయి అమ్ముకుంటున్నందుకు పోలీలుకు కొంత సొమ్ము మామూలుగా అప్పజెప్పేవారు. మామూలు కోసం గొర్జితోవనుండి పోలీసు జగ్గారావు వస్తాడు. దారిలో పగడాలు అనే వ్యక్తిరెండు కోడిపుంజులు పట్టకొని ఎదురు పడతాడు. పోలీసు జగ్గారావు వాటిని తీసుకొని వెళ్ళతాడు. అవి పల్లం ప్రాంతంలో వున్న వ్యక్తికి అమ్మిన కోడిపుంజులని, తిరిగిమ్మని ప్రాధేయ పడతాడు.

జగ్గారావు సొండోడి ఇంటికి వెళతాడు. సొండోడి భార్య ఇప్పసారా జగ్గారావుకిస్తుంది. సారా తాగి, మామూలు డబ్బులు తీసుకుంటాడు. సొండోడు గిరిజన రైతుకూలీ సంఘం కింద మూడొందల గిరిజన గ్రామాలు ఐక్యంగా ఉండడంవల్ల, గిరిజనుల్ని బాధించే షావుకార్లు, వ్యాపార్లు ఈ ప్రాంతాన్ని వదిలి వెళ్లిపోయారని దౌర్జన్యాలు, మామూళ్ళు వసూళ్లు ఇక చెల్లవని సంఘబలాన్ని జగ్గారావుకు వివరిస్తాడు. పోలీసు భయపడతాడు. సొండోడ్ని స్టేషను వరకు తీసుకెళ్లి సంఘంలో పనిచేసే కామ్రేడ్ ల ఆచూకి తెలుసుకోవాలని ఇప్పసారా గూనని పగలగొట్టి సొండోడ్ని స్టేషన్ కి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తాడు. అడ్డొచ్చిన కాంతమ్మను పక్కకు నెట్టేస్తాడు.కింద పడిపోయిన కాంతమ్మ పెద్దగా అరుస్తుంది.

గ్రామరక్షక దళకమాండరు సుక్కు. సుక్కు వెళుతున్న పోలీసుని బంధింస్తాడు. రెండ్రోజులు తన నిర్భంధంలో ఉంచుకుని ప్రజాకోర్టు ఏర్పాటు చేస్తారు. పోలీసు జగ్గరావుని ఏమి చేయాలని కామ్రేడ్స్ ప్రజల్ని అడుగుతారు. గతంలో పోలీసులు తమపట్ల అనుసరించిన తీరును వివరిస్తాడు. ఆరిక తట్టడు కట్టెలమోపు మోసుకుని స్టేషను మీదగా వెళుతుంటే పోలీసులు ఆపి కట్టెలు లాక్కొంటారు. పొట్టకూటి కోసం అమ్ముకోవడానికి వెళుతున్నానని చెప్తాడు. కట్టెలు తిరిగిమ్మని ఎంత బతిమాలినా ఇవ్వరు. లాఠీలతో కొట్టి పంపుతారు.

ఆడవాళ్లలో కోమలమ్మ లేచి కొత్తగా పెళ్లై శోభనానికి వెళుతున్న తన చెల్లెలు రాజమ్మను పోలీసులు మానభంగం చేసి చంపిన విషాదగాథని వినరిస్తుంది. పోలీసుల్ని శిక్షించాలని అంటుంది. అక్కడ వచ్చిన వారందరు ఓదోరకంగా బాధితులే. పోలీసు జగ్గారావు పరిస్థితి అడిగి తెలుసు కుంటాడు. ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి కుటుంబపోషణ కోసం మామూళ్లసేకరిస్తున్నానని, చేసింది తప్పేనని ఒప్పుకుంటాడు. పూర్వాపరాలు పరిశీలించి జగ్గారావుని ప్రాణంతో వదిలిపెడతారు. మంచి మనిషిగా ప్రవర్తించాలని బుద్ధి చెప్తారు. గిరిజన రైతుకూలీ సంఘానికి సహాయంగా జేబులో ఉన్న ఇరవైనాలుగు రూపాయలు ఇచ్చి సంఘం వర్ధిల్లాలి అని పోలీసు కూడా గొంతు కలుపుతాడు.

గిరిజనులపై దోపిడీ, దౌర్జన్యం చేసిన పోలీసులు గిరిజన సంఘం ఏర్పాటు చేసిన ప్రజాకోర్టులో ప్రజలే తీర్పు చేప్పిన తీరును రచయిత చిత్రించారు.

'ఉత్తరాంధ్ర కథా వెలుగు' గ్రంథంలో 'అప్పల్నాయుడు కథలు' వ్యాసంలో కమల ప్రజాకోర్టు కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*ఇక సాయుధ పోరాటం తీవ్రమైన దశకి చేరుకున్న ప్పుడు జరిగిన ఘటనకు కథారూపం ప్రజాకోర్టు. అచ్చంగా ఇలాగే ఉద్యమంలో జరిగిందా అనే ప్రశ్న ను ప్రక్కనపెడితే, అధికార యంత్రాంగపు దొంతరలవారీ వ్యవస్థలో అట్టడుగున ఉన్న వారిపై ఉద్యమం ప్రవచిస్తున్న ప్రజా రాజకీయాలు ఎలా వ్యవహరించాలో తెలిపే కథ ప్రజాకోర్టు. పోలీసు యంత్రాంగంలో అతి చిన్న ఉద్యోగి కానిస్టేబుల్. అలాంటి కానిస్టేబుల్ దురాగతాలకు మూలాన్ని సరిగ్గానే నాయకత్వం (నిజానికి శ్రీకాకుళ ఉద్యమ నాయకత్వం ఇలాంటి అవగాహననే ప్రదర్శించిందా అనేది చరిత్రకు సంబంధించిన విషయం) అంచనావేసి, కానిస్టేబుల్ కి ఎలాంటి శిక్ష విధించకుండానే 'ప్రజాకోర్టు' ముగుస్తుంది.*" [28]

సాయుధపోరాటమప్పుడు, అధికారులు అట్టడుగువారిపై జరిగే దోపిడీలను, పోలీసు దురాగాతాలకు తగిన మూలాన్ని చెల్లించిన గిరిజనుల తీర్పుతో కథ ముగియడాన్ని అద్భుతంగా చిత్రించారని చెప్పవచ్చు.

మళ్లీ నచ్చలెట్లు

శ్రీకాకుళ ఉద్యమం గిరిజనులందరికి ప్రత్యేక రాజ్యం కావాలన్న ఎజెండాతో సాగిన ఉద్యమం కొనసాగించకుండానే విఫలమైంది. ఉద్యమం తర్వాత షావుకార్ల, భూస్వాముల దోపిడి యథా ప్రకారంగా ఉంది. ఈ ఉద్యమంలో ఎంతోమంది గిరిజనులు పోలీసుల లాఠీ దెబ్బలు తింటారు. జైలు శిక్షని అనుభవిస్తారు. మంగడు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవిస్తాడు. ఎంతోమంది ప్రాణాలర్పిస్తారు. ఉద్యమం అనుకున్న ఫలితాన్ని తీసుకురాలేదు.

పాతిక సంవత్సరాల తర్వాత గిరిజన గూడేలకు నక్సలైట్లు వస్తారు. వారు షావుకారి చుక్కయ్య దోపిడి విధానం , పోలీసుల ఆకస్మిక దాడుల గూర్చి నక్సలైట్లకు వివరిస్తారు. గూడేకి నక్సలైట్లు వచ్చారని తెలుసుకున్న షావుకార్లు తట్టబుట్టా సర్దుకొని వెళ్లిపోతారు.

అనుకున్న ఆశయాలు తీరకుండానే శ్రీకాకుళ రైతాంగ ఉద్యమం సమసిపోతుంది. సవరలను, జాతపులను పలకరించడానికి నక్సలైట్లు మరల రావడంతో షావుకార్లు తోకముడిచిన తీరును వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

'ఉత్తరాంధ్ర కథావెలుగు గ్రంథం'లో దివికుమార్ 'సువర్ణముఖి కథలు' వ్యాసంలో మళ్లీ నచ్చలైట్లు కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*1990లో రాసిన మరో కథ మళ్లీనచ్చలైట్లు. పాత శ్రీకాకుళం అడవుల్లోకి మళ్లీ నక్సలైట్ల దళాలు 20 సంవత్సరాల తర్వాత వచ్చాయి. వారి మిలట్రీ డ్రెస్సు చూసి జనం భయపడుతుంటే తామెవరో చెప్పుకోవటం, ఎర్రజెండా తీసి పాటలు పాడటం ద్వారా గిరిజనుల భయాన్ని పోగొడతారు. పూర్వంలాగా కాక ఈసారి విడిచిపోమని హామీ యిస్తారు. ఒక దళం దెబ్బతింటే ఇంకోదళం వస్తుందని చెబుతారు. 'ఆ మొండిబారిన కొండలిప్పుడు దండకారుణ్యం వైపు చూస్తున్నా యంటాడు.'*"[29] రచయిత.

ఇరవై సంవత్సరాల తర్వాత వచ్చిన నక్సలైట్లు మళ్లీ వెళ్లిపోమని గిరిజనులతో చెప్పడం, ఒక దళంపోతే మరొక దళం వస్తుందనే జీవిత సూత్రాన్ని కూడా తెలియజేస్తారు. వీరి రాకతోనే షావుకార్లు పారిపోతారు. ఎప్పుడొచ్చినా వెళ్లినా అన్యాయానికి న్యాయమంటే భయమే అని తెలుస్తుంది. అంతేగాక గిరిజనులకు అన్నల అవసరం ఎంత అవసరమో కూడా అర్థమవుతుంది.

మా బడి

ఆదిలాబాద్ ఆవల మహారాష్ట్ర గఢ్ చిరోలి జిల్లాలో కొయినూర్ అనే గిరిజన గూడెం ఉంది. అక్కడ యాభై కుటుంబాలున్నాయి. సోమన్న కుటుంబం పెద్దది. సోమన్నకు ఇద్దరు అన్నలు. ఇద్దరు అక్కలు. ఒక తమ్ముడు ఉన్నారు. తమ్ముని పేరు సుక్కు. చిన్నప్పుడే తల్లీదండ్రీ మలేరియాతో చనిపోతారు. వెదురు నరికే కూలీలకు పెరగని కూలీరేట్లు గురించి ఏర్పాటు చేసిన మీటింగుకు స్క్వాడ్ తుపాకులతో అన్నలు వచ్చి ఉంటారు. సుక్కు వారి చేతిలోని తుపాకి పట్ల ఆకర్షితుడవుతాడు. సుక్కు అన్న పోడు చేసుకుంటే ఫారెస్టువాళ్లు ఆ భూమిని తీసుకోవడం, తన వదినని ఫారెస్టు వాళ్లు చిత్రహింసలు పెట్టి మానభంగం చేసిన సంఘటన, గూడెంలోని పిల్లల ఆకలి మంటలు, వేసవిలో కూలికోసం పోరాటం, కూలీరేటు పావలా నుండి పదిపైసలకు తగ్గించడం, తునికాకు తెంపకూడదని ప్రభుత్వ ఆజ్ఞ, గిరిజనులు ఆకలి మంటలతో అల్లాడటం చూసిన సుక్కు స్క్వాడ్ లో చేరిపోతాడు.

గిరిజనులపై నిత్యం జరుగుతున్న పోలీసు, ఫారెస్టు అధికార దాడులకు విసిగిన గిరిజనుడు స్క్వాడ్ లో చేరిన తీరును రచయిత వస్తు నేపథ్యంగా గ్రహించారు.

ముట్టడి

మెగ్యానాయక్ భార్య లక్ష్మి, కుమార్తె పద్దో, కొడుకులు భీమా, సోమ్యా, అతని తమ్ముడు రాగ్యా జీవిస్తుంటారు. తండాలోని కుటుంబాలన్నీ సారా బట్టీల మీదనే జీవిస్తుంటాయి. సారా అమ్మకం ఉన్నవున్నాలు తాండా వాసులందరికి తిండికి, బట్టకి ఎటువంటి ఇబ్బంది లేదు. మెగ్యానాయక్ కూతురు పెళ్లికూడా చేశాడు. పట్నాల్లో బ్రాందీ అంగళ్లు రావడంతో నాయక్ తయారు చేసే సారాకి గిరాకీ తగ్గింది. అతని సారాయి బట్టీపై ఎక్సైజ్ వాళ్ళు దాడిచేసి, సారా బట్టీని పగలకొట్టి సారాను నేలపాలుచేశారు.అడ్డువచ్చిన మెగ్యానాయక్ని, అతని భార్య పిల్లలను కొట్టగా వారికి గాయాలు అవుతాయి. తండాలోని ప్రతి ఒక్కరి పరిస్థితి ఇంతే. తండాలోని అందరూ పోలీసుల గాయాలతో బాధపడుతుంటారు.

పదిమంది తుపాకులతో తండాకి వస్తారు. వాళ్లు తండా వాసులందరిని సమావేశ పరుస్తారు. మెగ్యానాయక్ సమావేశానికి రాలేకపోతాడు. దున్నేవాడిదే భూమి కావాలని , భూస్వాములపై కలిసి పోరాడాలని చెప్పి వెళ్లిపోతారు. రాత్రి తుపాకులతో వచ్చిన వారి ఆచూకి చెప్పమని పోలీసులు వేధిస్తారు. వాళ్లు ఎక్కడుంటారో తెలీయక అందరు మౌనంగా ఉంటారు. లంబాడీలు సమాధానం చెప్పకపోయేసరికి వారి గుడిసెల్లోని వస్తువులు, ఆహార పదార్థాలను ధ్వంసం చేసి, అడ్డువచ్చిన వారిపై లాఠీలు ఉపయోగిస్తారు. మెగ్యానాయక్ పోలీలుకు అడ్డువెళ్లి వారి లాఠీ దెబ్బలకు బలవుతాడు. పోలీసులు ఎంతమంది చనిపోయారో, ఎంతమంది బతికారో తెలుసుకోకుండా వచ్చిన పని పూర్తి అయినట్లు వెళ్లిపోతారు.

నక్సలైట్లకు ఆశ్రయమిస్తున్నారని తండాలోని లంబాడీలను పోలీసులు చితకబాదిన వైనాన్ని వస్తు నేపథ్యంగా రచయిత్రి చిత్రించారు.

రాగాల చెట్టు

కొండప్రాంతంలో నివసిస్తున్న కోదన్నలు, జాతపులు అభివృద్ధికి వెనకబడి ఉన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కథకాలు వీరికి అందడంలేదు. ఈ ప్రాంతంలోవున్న పాఠశాల మాష్టారు తిరుపతయ్య. గిరిజనులను బడిలో చేర్పించి పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పడు. సోదన్న, బుదగాడు, సంగమేసు ఐదు, ఆరు తరగతులు వరకు చదువుకొని పొలం పనులు చేయడానికి అలవాటు పడిపోతారు. గిరిజనులు పండించే పంట కోమటింటికి వెళుతుంటుంది. తిరుపతయ్య మాష్టారు పట్నంలో కాపురం బెట్టాడు. తిరుపతయ్య సవర స్త్రీతో సంబంధం ఏర్పరచుకొని చేల్లో పనులకి

వినియోగించుకుంటాడు. పట్నంలో వున్న ఇతని పిల్లలకి ఎస్.టి సర్టిఫికెట్ లు తెచ్చుకుంటాడు. ఎస్.టి.గా వ్యవహరిస్తాడు. బడికి చదువుకోవడానికి వచ్చిన పిల్లలతో పొలం పనులు చేయిస్తాడు. తిరుపతయ్య సంబంధం పెట్టుకున్న స్త్రీ చెల్లెలు సిరిమెల. ఈమె భర్త చావుకు తిరుపతయ్యే కారణమవుతాడు. సిరిమెలతో కూడా సంబంధాన్ని ఏర్పరచుకోవాలనుకుంటాడు.

ఈ ప్రాంతానికి పోస్టుమేన్ గా చంద్రయ్య వస్తాడు. చంద్రయ్య పాటలు బాగా పాడతాడు. చదువు మానేసిన పిల్లలందర్ని బడికి పంపుతాడు. గిరిజనేతరుల చేతిలో మోసపోయే స్త్రీలను చైతన్యపరిచే పాటలు పాడతాడు. సిరిమెల చంద్రయ్య పాటలకు ఆకర్షితురాలవుతుంది. ఇద్దరు పెళ్లి చేసుకోవాలి అనుకుంటారు. చంద్రన్నతో మాట్లాతున్నప్పుడు తిరుపతయ్య మాష్టారుతో తిరిగే గంటయ్య చూస్తాడు. తిరుపతయ్య మాష్టారు గిరిజనులను సమీకరించి, చంద్రన్నను నక్సలైటుగా చిత్రిస్తాడు. గిరిజనులు తిరుపతయ్య మాటను అంగీకరించరు. గిరిజనులు చంద్రన్న తమకు మేలు చేస్తున్నాడని అంటారు. తిరుపతయ్య చంద్రన్నను చంపించి శవాన్ని కూడా కనిపించకుండా చేస్తాడు. గిరిజనులు చంద్రన్న కోసం వెదకినా ఫలితముండదు. చంద్రన్న రక్తం పడివున్న చోటులో సిరిమెల సరగుడుచెట్టు నాటుతుంది. చెట్టు బాగా ఎదుగుతుంది. దీన్నే రాగాలచెట్టు అని అంటారు. సిరిమెల తనని ఇష్టపడే సోదన్ననిపెళ్లిచేసుకుంటుంది.

దోపిడీకి గురవుతున్న గిరిజనులను చైతన్యపరిచే వ్యక్తిని చంపిన తీరు, తెలివితో వ్యవహరిస్తున్న గిరిజనులను చూసి తట్టుకోలేని గిరిజనేతరుల ప్రవర్తన, చైతన్యపరిచే వ్యక్తిని మరువలేని అమాయక గిరిజనుల గాథ వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

పెనుగొండ లక్ష్మీనారాయణ 'ఉత్తరాంధ్ర కథావెలుగు' గ్రంథంలో 'నాగావళి జీవన స్పర్శ గౌరునాయుడు కథ' వ్యాసంలో రాగాలచెట్టు కథపై తమ అభిప్రాయాన్ని ఇలా పేర్కొన్నారు. *"ప్రజలలో రాజకీయ చైతన్యం రగిలించటంలో పాట శక్తివంతమైన సాధనం. గౌరునాయుడు 'రాగాలచెట్టు' కథలో పోస్టు రన్నరు చంద్రం యధార్థ సంఘటనలనే పాటలు కట్టి పాడతాడు. పాటలు పాడి అన్ని విషయాలు తెలియజెప్పాడు. 'జంతువుకే ఏనాడు జంకని మీరు....' అని పాట కట్టి పాడి వినిపించాడు. అన్యాయాలకు తూటాలా తగిలింది. కొండలకి, కొండ్ల పుట్టిన కొండోళ్ళకీ భయమనేది లేదు. మైదాన ప్రాంతాల నుండి వచ్చి గిరిజనులను దగా చేస్తున్న మోసగాళ్ళ స్వరూప స్వభావాలు తెలియటంవల్లనే శ్రీకాకుళ పోరాటం జరిగింది. ఉద్యమం అణగారిపోయినా సమస్య అలాగే వుందంటున్నాడు గౌరునాయుడు. ఉద్యమ గాలుల్ని వీస్తున్న 'రాగాల చెట్టు' న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదంటున్నది."*[30]

చైతన్యపరిచే వ్యక్తిని స్వార్థపరులైన గిరిజనేతరులు చంపేశారు. ఉద్యమం అణగారిన ఆ వ్యక్తి రక్తంవున్నస్థలంలో మొలిచిన రాగాలచెట్టు మాత్రం న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదనడం వల్ల న్యాయం ఎప్పుడైనా జయిస్తుందన్న సత్యానికి ప్రతిరూపంగా ఉంది. ఇట్టి మంచి అభిప్రాయం వున్న రచయితకు న్యాయంపై గల నమ్మకం తెలుస్తుంది.

సావుకర్చు

శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటంలో బిడ్డకి యెంకన్న, తమ్ముడు గంగన్నను పోలీసులు చంపేశారు. గంగన్నకు భార్య పిల్లలు ఉంటారు. వారందరు మూడు గుడిసెల్లో నివాసం ఉంటారు. బిడ్డికయెంకన్న నక్సలైట్లకి ఆశ్రయమిచ్చాడని జైలు శిక్ష అనుభవించి, ఇంటికి తిరిగి వస్తాడు. రెండు రోజులు అయిందో లేదో డి.యస్.పి పోలీసులతో వచ్చి నక్సలైట్లకి ఆశ్రయమిస్తున్నావని అడుగుతారు. బిడ్డికయెంకన్న ఆశ్రయమిస్తే వాళ్లతోనే వెళ్లే వాడినని, ఇక్కడికి ఎందుకు వస్తానని, పొలం చేసుకుంటు న్నానని వాళ్లు రాలేదని చెప్తాడు. డి.యస్.పి పోలీసు బృందం పోతూ పోతూ బిడ్డిక యెంకన్న మనవడు పడుకోడానికి పరుచుకున్న గుడ్డను బూటు కాళ్లతో తొక్కివెళతారు. చిన్న పిల్లవాడు తనకి ఇంకో గుడ్డ పరచమని తల్లిని అడుగుతాడు. ఇంకో పాతగుడ్డ ఇంట్లో లేదని తల్లి బాధపడుతుంది. బిడ్డ ఏడుపు చూసిన బిడ్డికయెంకన్న కోడలు నక్సలైట్లును రానివ్వద్దని మామతో అంటుంది. నక్సలైట్ల పాటలన్నా, మాటలన్నా ఇష్టమే. వాళ్లకు అన్నం పెట్టడమన్నా ఇష్టమే. కానీ వాళ్లకు అన్నం పెడితే పోలీసులు వచ్చి బాధ పెడతారని రానివ్వద్దనీ అంటుంది.

బిడ్డికియెంకన్న కామ్రేడు అన్నలు (నక్సలైట్లు) రాకముందు షావుకార్లు జులుం, ఫారెస్టు అధికారుల దోపిడీ, పుల్ల విరిస్తే కేసు పెట్టేవాళ్లు. నక్సలైట్లు వచ్చినప్పటి నుండి పరిస్థితి మారిందని చెబుతాడు. శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతారు. చనిపోయిన వారి ప్రాణత్యాగం వల్ల కరెంటు, రోడ్లు, కార్పోరేషను వస్తాయి. బిడ్డికయెంకన్న గూడానికి ఇంకా కరెంటు కూడా ఉండదు. బిడ్డికయెంకన్న తమ జీవితాలు బాగుండాలంటే నక్సలైట్లుకు ఆశ్రయం ఇవ్వాల్సిందేనని, పోలీసులు హింసించినా కాని, పోరాటం చేయాల్సిందేనని ఇంట్లో ఉండే వాళ్లందరు నిశ్చయించుకుంటారు.

శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం జరిగిన తర్వాత గిరిజన గూడేలకు జరిగిన అభివృద్ధి పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఫలితమే ఈ కథావస్తువు నేపథ్యం .

దివికుమార్ 'ఉత్తరాంధ్రకథావెలుగు' గ్రంథంలో 'సువర్ణముఖి కథలు' వ్యాసంలో సావుకర్చు కథపై తమ అభిప్రాయాన్ని ఇలా పేర్కొన్నారు. "*సావుకర్చు అనే కథ 1992 చివరలో రాసింది. మన గూడానికి ఎప్పుడొత్తదో కరెంటు' అడిగిన సుబ్బారావుకి తండ్రి యెంకన్న చెప్పిందిదీ. యెంకన్న*

భార్య, కొడుకు, కోడలు అంతకు ముందు పోలీసులొచ్చి చేసిన హడావుడికి అన్నల్ని రానివద్దని....ఒకరి తర్వాతొకరుగా అంటుంటే గతంలో జరిగిన దోపిడీ విధానాలు, వాటి నెదిరించి ఎంతో రక్తం పారించినందువల్లే ఈ బతుకులైనా తమకు మిగిలాయని యెంకన్న గొప్ప ఆర్ద్రతతో చెప్పటం పాఠకుడిని చైతన్యపరుస్తుంది. అంతేకాదు... గురువులంటే ఎటువంటివారో చెబుతూ.... "గుర్వులంతే గుర్వులు... ఎవులు గుర్వులురా? ఎంపల్లి సత్తింగుర్వు."[31]

నక్సలైట్లు రావడం వల్లే తమ బతుకులు బాగుపడ్డాయని, ఇప్పుడు ఈమాత్రమైనా సంతోషంగా ఉండడానికిగల కారణం చెబుతారు. ఇప్పటి సంతోషానికి ఒకప్పటి కన్నీళ్లు, కష్టాలు, చావులు పెట్టుబడులు అయినా ఇంకా దోపిడీలు ఎప్పటికిపోతాయో, నక్సలైట్లు వుంటేనే జీవితం బాగుంటుందని ఒకప్పటి గిరిజనుల ఆలోచననూ, నమ్మకాన్ని తెలియజేశారు.

3.7. నాగరిక సమాజం దోపిడి కథావస్తువు

అమాయకత్వం, నిరక్షరాస్యత కారణంగా గిరిజనులు నాగరిక సమాజ దోపిడీకి గురవుతున్నారు.

అడివంటుకుంది

అడవిలో వున్న పది సవరు గూడేలకి నాయకుడు సారికి సిద్ధం. బయట ప్రపంచపు పోకడ తెలియని అమాయకులు. వీరిని దోచుకొని చాలామంది బతుకుతుంటారు. ఈయన కొడుకు మంగడు. వీరి అమాయకత్వాన్ని, బలహీనతని ఆధారం చేసుకొని వీరాసామి పోలీసు జవాను వేషధారణ వేసుకుంటాడు. సవరగూడెంలో ఏది కనిపిస్తే దాన్ని తీసుకెళ్లిపోతాడు. ఒకామె మేకపిల్లని గొట్టాల దేవతకు మొక్కుకొని ఉంటుంది. ఆమె మేకను తీసుకెళతాడు. ఆమె మేకపిల్లను ఇమ్మని ప్రాధేయ పడుతుంది. వీరాసామి దయతలచకపోగా విసిగిస్తుందని ఆమె గుండెల మీద బలంకొద్దీ కొడతాడు. ఆమె తలకు గాయమవుతుంది. మేకపిల్లని తీసుకెళుతుంటే గూడెం మగవాళ్లు ఒక్కరూ ముందుకురారు.

వీరాసామి అన్యాయాన్ని షావుకారి సత్తెయ్య గమనిస్తాడు. ఇంతకు ముందు వీరాసామి సత్తెయ్య దగ్గర అప్పు తీసుకునేవాడు. డబ్బులు ఇచ్చేవాడుకాదు. అప్పుడప్పుడు దొంగతనాలు చేసేవాడు. పట్నంలో బతకలేనోళ్లు సవర గూడెంలో బతకొచ్చు అని వీరాసామి సత్తెయ్యకు జీవితం సూత్రం చెప్పి మేకను తీసుకుని వెళ్లిపోతాడు. షావుకారి సత్తెయ్య భార్య కరణంతో, కూతురు మునసబు కొడుకుతో ఇంట్లోవున్న నగలు తీసుకుని వెళ్లిపోతీరు. అప్పులపాలై, అవమానపాలైన సత్తెయ్య చనిపోవాలని అడవిలోకి వస్తాడు. వీరాసామి చేసిన అన్యాయాన్ని గమనించి తాను ఇక్కడ బతకొచ్చని ధైర్యం తెచ్చుకుంటాడు. సారికి సిద్ధంని అడిగి అండగి పెట్టుకుంటాడు. నెమ్మదిగా వారి కష్టార్జితాన్ని అప్పులపేరితో దోపిడీ చేస్తాడు. సంపదని సరుకును పట్నానికి తరలిస్తుంటాడు.

ఎక్కడ సరుకు అక్కడే అమ్మాలని సారికిసిద్ధం కొడుకు, షావుకారి సరుకుని గూడెందాటి పోనివ్వడు. పది రూపాయలు బాకీకి కూడా బస్తాల్లెక్కన ధాన్యాన్ని కొలిచావు. ఇది మా కష్టార్జితం అని గట్టిగా నిలదీస్తాడు. షావుకారి పోలీసుల్ని, గూండాల్ని పిలిపిస్తాడు. గూండాలు సారాయి తాగి సవరలను మీటింగుకు వెళ్లకుండా చేయాలనుకుంటారు. సవరలు ముందురోజే మీటింగుకి వెళతారు. వెనకాముందుగా వస్తున్న వాళ్లపై గూండాలు దాడి చేస్తారు. ఒక మహిళను వివస్త్రను చేసి నానాభీభత్సం చేసి చంపేస్తారు. మంగడు అన్యాయాన్ని ఎదుర్కోడానికి గూండాలపైకి గొడ్డలి విసురుతాడు. గురి తప్పుతుంది. గూండా తుపాకితో మంగడ్ని చంపుతాడు. కిందపడిపోయిన మంగడ్ని తండ్రి భూజాన వేసుకుని షావుకారి దగ్గరకి వెళతాడు. విప్లవం అడివంతా అంటుకుంటుంది. అందరూ కత్తులు, కర్రలు, గొడ్డళ్లు తీసుకుని షావుకారింటికి వెళతారు.

సవర గూడేనికి వ్యాపార నిమిత్తం వచ్చి, వారి శ్రమని, రక్తాన్ని దోచుకున్న షావుకారి పై తిరుగుబాటు చైతన్యాన్ని వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

ఊరిమీదకథ

గిరిజనులను విత్తనాలు పంపిణీ చేయడానికి గిరిజన కార్పోరేషను ఉంది. ఈ కార్పోరేషన్లో విత్తనాలు కనపడవు. దీని ద్వారా గిరిజనులకి అందే సహాయం శూన్యం. సంత జరిగినప్పుడు గిరిజనులు మోసపోతున్నారు. గిరిజనుడు డబ్బు అవసరమై బంగారు వస్తువులను సంతలోనే వ్యాపారి వద్ద కుదవ పెడతాడు. ఆ వస్తువుని దారంతో కొలిచి గిరిజనుడికి నమ్మకాన్ని కలిగిస్తారు. విడిపించుకునేటప్పుడు వ్యాపారి దారం తెమ్మని చెప్తాడు. బంగారం కడిగించుకుని అదే పొడవుతో కనపించే విధంగా అతనికి వస్తువును చూపించి మోసం చేస్తారు. అతని అమాయకత్వాన్ని సొమ్ము చేసుకుంటాడు. కడుపు నిండా గంజిపోసి ఎప్పుడైనా కుదవ పెట్టాలంటే ఇక్కడికే రండని చెప్పి గిరిజనులమి నమ్మించి మోసం చేస్తాడు.

గిరిజనులు కొండమీద నుండి పల్లంలో ఉన్న ధనవంతుల వివాహ కార్యానికి కట్టెలు కొట్టడానికి వెళతారు. గిరిజనుడు కట్టెలు కొడుతుంటే పొరపాటున కాలికి గొడ్డలి తగిలి గాయం అవుతుంది. ధర్మాసుపత్రికి వెళతాడు. మందులు, మంచాలు లేవు. ధర్మాసుపత్రికి వచ్చిన సొమ్ము ధనవంతుల ఇళ్లలో ఫర్నీచర్ పెంచుకోడానికి ఉపయోగపడుతుంది. ఆసుపత్రికి రావాల్సిన దూది మేడలోని పరుపుకి అమరుతుంది. కాలికి తగిలిన దెబ్బ మానక గిరిజనుడు మరణిస్తాడు. గిరిజనేతరులు కొండమీద నుండి పండ్ల బుట్టతో పల్లానికి అమ్మడానికొచ్చిన గిరిజన స్త్రీని అల్లరి పెడతారు. మేడల్లో గుట్టుగా బతికే డబ్బున్న మనుషులు నీతినియమాలు తప్పి ప్రవర్తిస్తుంటారు. గిరిజనులు కష్టపడి పనిచేస్తే వారికి రావాల్సిన ఫలితాన్ని గిరిజనేతరులు అనుభవిస్తుంటారు.

గిరిజనేతరుల దోపిడీకి గురైన గిరిజనులు పేదరికంతో బాధపడుతున్న తీరును కథా వస్తువుగా రచయిత చిత్రించారు.

'ఉత్తరాంధ్రకథావెలుగు' గ్రంథంలో 'ఉత్తరాంధ్రకథాభూషణం' వ్యాసంలో సింహాద్రి ఇలా చెప్పారు. *"తత్కాలంలో సంబంధిత వ్యక్తుల్తో సంబంధ బాంధవ్యాలున్న భూషణంగారు 'అడివంటుకుంది' అనే కథ చిత్రించేరనవచ్చు. అయితే యీ కథలో వొక నవలకు సరిపడా వస్తువుని, కథగా కుదించిన తొందరపాటూ అదే సందర్భంలో ఆ కథకు వస్తువైన ఆనాటి ఉద్యమాన్ని దుందుడుకు బాటలోకి మళ్లించిన రాజకీయ తొందరపాటూ కన్పించుతుంది. (నిజానికీ వేళకీ – జనసామాన్య భాగస్వామ్యంతో నిండుగా సాగే ఉద్యమాన్ని రాజ్యశక్తుల రక్కసి దాడుల్లోంచి రక్షించుకు, ముందుకు నడిపే విప్లవ బాట...వెదుకులాటగానే వుంది."*[32]

ఒక నవలకు సరిపడే వస్తువు, ఆనాటి ఉద్యమాన్ని ముందుకు నడిపించాలనే తొందరపాటూ, అంతేగాక ఉద్యమాన్ని ప్రభుత్వం అణచివేస్తుందనీ, అందుకు ఎంత తొందరగా ముందుకెళ్లితే అంత మంచిదని చెప్పారు. అధికార శక్తులకు బలహీనులు తలవంచాల్సివస్తుందనే సమాజ పోకడను సింహాద్రిగారు తెలియజేశారు.

ఒక పొట్టివాడూ– కొందరు పొడవు వాళ్లకథ

కొసాలస అభివృద్ధికి దూరంగా ఉంది. కొసాలసకి ఎదురుగా బోడికొండ ఉంది. ఆ కొండలాగే కొసాలస జనులున్నారు. శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉద్యమం తర్వాత ఈ వలసకి కోస్తాప్రాంతం నుండి కమ్మదొరలు వస్తారు. వాళ్లు అభివృద్ధి చెందుతారు. వాళ్ల పశువుల కాపరులుగా, కంబారి పని చేస్తూ కొసాలసవాసులు జీవిస్తున్నారు.బాలల సంఘం కార్యదర్శి టిపొ(పొట్టి) తెలివైనవాడు. కమ్మదొరసాని రుక్మిణమ్మ పాచిపోయిన అన్నం పెడుతుంటే టిపొ తిరగబడి మంచి అన్నం పెట్టేలా, సంవత్సరానికి కూలీ రెండు జతల బట్టలు తీసిచ్చేలా తీర్మానించుకుంటాడు.

టిపొ అంటే రుక్మిణమ్మకి భయంగా ఉంటుంది. గిరిజన రైతుకూలీ సంఘ పెద్ద చంద్రన్నని సామదానాలతో లొంగదీసుకోవాలనుకుంటుంది. ఆదివాసీ కార్యకర్త రుక్మిణమ్మపై నిఘా వేసి ఉంటాడు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆదెయ్య జన్నిపొలం కేసు విషయమై ముప్పైమంది సంఘ సభ్యులతో కోర్టుకి హాజరవ్వాలి. జైలుశిక్ష అనుభవించి ఉన్నాడు. గిట్టుబాటు ధరకోసం కూలీరేటు పెంచాలని పి.వో ముందు ధర్నాలు చేస్తారు. నిరంతరం జరిగే సమావేశాలు, ఉద్యమాలు అణచివేయడానికి కమ్మదొర చౌదరి కుటుంబం ప్రయత్నం చేస్తుంటుంది.

కమ్మదొర భార్య లాభం వచ్చే కంపెనీని ఏదైనా పెట్టి ప్రమాదం వస్తే ఎవరికీ చిక్కకుండా కొండ నీటిలో చేపను తీసుకుని వెళ్లినట్టు వెళ్ళాలని ప్రయత్నిస్తుంటుంది. నిరంతరం ధర్నాలు, మీటింగులు

కోర్టు వాయిదాలతో గిరిజనులు సతమతమవుతూనే గిరిజన రైతుకూలీ సంఘం నీడలో కొనసాగే ప్రయత్నం చేస్తారు.

శ్రీకాకుళ గిరిజనోద్యమం తర్వాత కోస్తా జిల్లాలనుండి వలస వచ్చిన వారు భూస్వాములుగా తయారైన తీరు, అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజనుల బాధల్ని వస్తు నేపథ్యంగా తీసుకుని రచయిత చిత్రించారు.

'అప్పల్నాయుడు కథలు' అనే వ్యాసంలో కమల ఈ కథపై తమ అభిప్రాయాన్నిఇలా చెప్పారు. "*ఈ కథను గురించి పరిశీలించే ముందు ఉత్తరాంధ్ర భౌతిక జీవితంలో ఈ కాలంలో వచ్చిన మార్పులను గమనించాల్సివుంది. శ్రీకాకుళ గిరిజనోద్యమ కాలానికి ఉనికిలో వున్న సాంప్రదాయక స్థానిక పెత్తందారీ, ధనిక రైతాంగ వర్గం రాజకీయ, సామాజిక ఆధిపత్యం చట్రంలో వెనక్కు తగ్గాయి. కోస్తా జిల్లాలనుంచి వలస వచ్చిన కమ్మదొరలు స్థానిక భూస్వాములుగా అవతారం ఎత్తారు. రాజకీయ, ఆర్థిక సమీకరణలు మారిపోయాయి. సంప్రదాయక పద్ధతుల్లో సాగే వ్యవసాయక సంబంధాలలోకి వ్యాపారీకరణ ప్రవేశించింది. భూస్వాముల దోపిడీలో నాజూకుతనం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఆ కథను చూడాల్సివుంది. ఒకానొక ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల వద్దకు వెళ్ళి, వాళ్ళ హృదయ స్పందనల్ని కథారూపంలోకి రచయిత అనువాదం చేసాడు. అక్కడున్న సంఘం గిరిజనుల్ని చైతన్యవంతం చేస్తున్న పద్ధతుల్ని, ఒక ప్రజాపంథాను నిలబెట్టడాన్కి జరుగుతున్న కృషిని, అందులోసహితం ఉన్న లోపాలను పరిశీలించే ప్రయత్నం కథకుడు చేస్తాడు.*"[33]

ఇలా ఉత్తరాంధ్ర భౌతికజీవితంలో వచ్చిన మార్పులును కథా రచయిత తెలియజేశారని కమలగారు అభిప్రాయపడ్డారు.

ఒక భీకర యుద్ధం తర్వాత

భూస్వాముల దారుణ దోపిడీ, పీడనలకి ఫలితంగా వాళ్ళ దగ్గర పశువుల్ని కాసుకుంటూ చదువుకోవాల్సిన వయస్సులో వెట్టి చాకిరీకి, రోజువారీ జీవితాన్ని బదులిచ్చుకోవాల్సి వస్తుంటే, నిరంతర సంఘర్షణకు లోనయ్యే పదకొండేళ్ళ గిరిజన బాలుడు పతిత్ . అతడు ముండాజాతి ఆదివాసీ.

ప్రతిరోజూ ఒక భీకర యుద్ధంచేసే పతిత్ ఎప్పుడూ అడవి చెట్లకీ, పచ్చిక బయళ్ళకీ, సువర్ణనదికీ, పశువులకీ '.....అప్పుడేమో ఒక భీకర యుద్ధం జరిగింది.....' అంటూ యుద్ధగాథల్ని చెప్తుంటాడు. తాను విన్నవీ, కన్నవీ, ఊహించినవీ చెప్తాడు. అవి ఎందుకు జరిగాయో, ఎప్పుడు జరిగాయో తెలియకపోయినా సరే చెప్తుంటాడు.

ఒకసారి బడిలో మాస్టారు సిపాయిల తిరుగుబాటు గురించి పిల్లలకి చెప్తుంటే ఆ పక్కనించి పశువుల్ని తోలుకు వెళ్తూ మైమరచి వింటాడు పతిత్. యుద్ధ కథలంటే ప్రాణంగా భావించే పతిత్

తల్లిదండ్రులు భూస్వాముల నిరంకుశత్వానికి జైలుపాలై తిరిగివస్తూ తిరునాళ్ళలో పాచి అన్నం తిని, కలరా సోకి చనిపోతారు. అప్పటి నుండి తాత మతిరాం పతిత్ ని పెంచుతున్నాడు. ఒకసారి బడి మాస్టార్ బిర్సాభగవాన్ మీ ముండాజాతి వీరుడని చెప్తే, విని మురిసిపోయి, తాతని బిర్సా గురించి అడుగుతాడు. బిర్సా తెలుసుగానీ అతని గురించి వివరంగా తెలియదంటాడు తాత. ముండా జాతి వాళ్ళ సభలో పతిత్ బిర్సా భగవాన్ చిత్రపటం చూస్తాడు. ఉప్పొంగి పోతాడు. ఆ ఉత్సాహంతోనే వెట్టిచాకిరి మానేసి, ఎన్నో పోరాట గాథల్ని వినాలని బడిలో చేరతాడు. బడిలో చేరిన పతిత్ తాను సాధించిన విజయం వెనుక చేసిన భీకర యుద్ధం ఎంత గొప్పదో తెలియక డులుంనదికీ, దానిమీద వంగిన కాశే వాసానికీ యుద్ధం కథలు వినిపిస్తుంటే ఎండతో కూడిన నవ్వులు నవ్వుకుంటాయి. అవి అభినంద పూర్వకంగా! అయితే ఆభీకర యుద్ధం అంతటితో అయిపోయినట్లేనా? ఆ తర్వాత...? ఆ భూస్వాములు ఊరుకుంటారా? 'అడవి భూతాలు' అని ఆదివాసీల్ని కసిగా తిట్టుకోవడంతో ఆగిపాతారా? అనేది పాఠకుని ముందున్న ప్రశ్న.

భూస్వామ్య దోపిడీ, పీడనల అణచివేతనల నుండి బయట పడాలంటే పీడుతులంతా పోరాట మార్గాన్ని అనుసరించాల్సిన వైనాన్ని కథా వస్తువుగా రచయిత్రి చిత్రించారు.

పోడు-పోరు

బిడ్డిక మంగయ్య అతని భార్య సుక్కి పొద్దంతా పనిచేసి అడవిలో చింతపండు సేకరించి అమ్ముకొని జీవిస్తుంటారు. వీరిది తులసి వలస. బిడ్డిక మంగయ్య, షావుకారి సవర్రాజుకి బాకీ ఉంటాడు. సవర్రాజు అసలుపేరు శ్రీరాములు. శ్రీరాములు తల్లీదండ్రీ చనిపోతారు. అతని భార్య టీకామందులు వేసే అధికారితో వెళ్లిపోతుంది. శ్రీరాములు అడ్డూఆపూలేకుండా తిరిగేవాడు. తులసొలసకి దగ్గర ప్రాంతంలో వున్న సావిత్రమ్మను ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. గిరిజనుల దగ్గర బంక, కందులు,చింతపండు కొని పట్నంలో అమ్మి పట్నం నుండి పకోడీలు, పొగాకూ, చక్కెర మొదలైనవి తెచ్చి అప్పులు ఇచ్చేవాడు. ఈ వ్యాపారం ద్వారా భూమి, పశువులు డబ్బు సంపాదించుకున్నాడు. సవరలకి రాజు అయ్యాడు. బిడ్డిక మంగయ్య అడవిలో సేకరించిన చింతపండును సవర్రాజు కంటపడకుండా ఇంటికి తెచ్చి, కొమరాడ నుండి వచ్చిన జనార్థనం మాస్టారుకు అమ్ముతాడు. ముప్పైఒక్క కేజీల చింతపండుకు ఒకటిన్నర రూపాయి చొప్పున నలభైయ్యారున్నర చెల్లిస్తాడు. బిడ్డిక మంగయ్య ఆ డబ్బుతో జాకర దేవతకి మొక్కు తీర్చొచ్చని అనుకుంటాడు.

సవర్రాజు బిడ్డిక మంగయ్య ఇంట్టికొచ్చి చింతపండు బాకీకింద జమ చేయమంటాడు. జనార్థనం మాస్టారు చింతపండు బిడ్డిక మంగయ్య దగ్గర కొన్నానని చెబుతాడు. సవర్రాజు కోపంతో రైతుకూలీ సంఘంలోని సత్యం మాస్టారుతో (కామ్రేడ్) సంబంధం ఉందని పోలీసులకి చెప్పి శిక్ష వేయించగలనని

అంటాడు. జనార్థనం మాస్టారు అవేమి పట్టించుకోడు. బిడ్డిక మంగయ్యకు గిరిజన పోరాటం చేసిన అన్నలు (గిరిజన రైతుకూలీ సంఘం) గుర్తుకొస్తారు. మాస్టారు డబ్బులిచ్చి చింతపండు తీసుకెళతాడు. రాత్రి సవర్రాజు పంపగా పోలీసులు బిడ్డిక మంగయ్యను కొడతారు. పోలీసులు లంచంగా కోడిని తీసుకెళతారు. షావుకారి శ్రీరాములు బాకీ వారం రోజుల్లో తీర్చాలని పోలీసులు హుకుం జారీ చేసి వెళతారు.

జాకర దేవతకోసం మొక్కుకున్న కోడిపుంజుని పోలీసులు తీసుకుంటారు. సవర్రాజు బాకీ తీర్చాలని చింతపుండు సేకరిస్తాడు. గిరిజనుల కష్టార్జితాన్ని షావుకార్లు దోచుకుంటున్నారని ప్రభుత్వం ఏర్పరచిన గిరిజన కోర్పోరేషను అధికారులు బిడ్డిక మంగయ్య దగ్గరున్న చింతపండు తీసుకుంటారు. కేజీ చింతపండు రూపాయి పదిపైసలు లెక్కన డబ్బులిస్తారు. సవర్రాజుకి వడ్డీ కింద ఆ డబ్బుని చెల్లిచాలని అనుకుంటూ ఇంటికి వస్తాడు. తన ఇంటి దగ్గర కోడిపుంజు కోసం పోలీసులు వచ్చిన దృశ్యం చూసి ఇంటికి వెళ్ళకుండా పారిపోతాడు. బిడ్డిక మంగయ్య వెళుతుండగా జైలునుండి తప్పించు కొచ్చిన కామ్రేడ్ (గిరిజన రౌతుకూలీ సంఘం) పోరాడితేనే హక్కులు దక్కుతాయని ధైర్యాన్ని నూరిపోస్తాడు. ఆ ప్రోత్సాహంతోనే గూడెం వాసులందరిని సమకూర్చుతాడు. షావుకార్ల దోపిడీ, పోలీసులు దౌర్జన్యాలు ఆగాలంటే సంఘంగా ఏర్పడి పోరాటం చేయాలని చెప్తాడు. పోలీసులు మళ్లీ గూడేనికి వస్తారు. పోలీసులతో పాటు షావుకారి సవర్రాజు బిడ్డిక మంగయ్య ఇంటికి వస్తారు. అతను ఇంట్లో ఉండడు.

గూడెంలో పనిచేయ గలిగిన వారందరూ పనికిపోగా పిల్లలు, ముసలివాళ్లుంటారు. పోలీసులు సవర్రాజు బిడ్డిక మంగయ్య ఇంట్లో దొరికింది తీసుకోవాలని వెతుక్కోగా ఎర్రజెండా దొరుకుతుంది. పోలీసులు ఒక ముసలోడ్ని బిడ్డిక వెంకన్న ఎక్కడ అని అడుగుతాడు. ముసలోడు ఇంట్లో ఎవరులేరు. అలా లేనప్పుడు ఇంట్లోకి వెళ్లడం మర్యాదకాదని పోలీసులకు సమాధానమిస్తాడు. పోలీసులకి భయపడకుండా ఎదురు సమాధానం చెప్పిన ముసలోడి సాహసాన్ని సహించలేని పోలీసులు ముసలోడ్ని కొడతారు. గిరిజనులందరు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ఒక్కసారిగా కత్తులతో వచ్చి తిరగబడి, పోరాటానికి సిద్ధమవడంతో పోలీసు జవాన్లు సవర్రాజు పారిపోతారు.

కష్ట ఫలితాన్ని అనుభవించలేక, షావుకార్ల దోపిడీని, పోలీసుల లాఠీ దెబ్బలని అనుభవిస్తున్న గిరిజనులు అందరూ కలిసి పోలీసులు, షావుకార్ల మీద తిరగబడి పోరాటం చేసిన తెగింపును వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

మలుపు

గిరిజనులలో వెనుకబడిన జాతి గోండులు. వీరు ఎంత కష్టపడినా ఫలితం పొందలేకపోతారు. గోండులు నివాసముంటున్న ప్రాంతంలో మరాఠాలు, దళితులు వచ్చి కొంత భూమిని సంపాదించుకొని షావుకార్లగా చెలామణి అవుతుంటారు. జగ్గయ్య షావుకారిగా ఈ ప్రాంతంలో గోండులనే పాలేర్లుగా నియమించుకొని ముగ్గురు భార్యలతో, ధనధాన్యాలతో తూలతూగుతుంటాడు. గోండులు మాత్రం కూటికి లేక పండించిన పంటను పక్షుల నుండి కాపాడుకున్నా షావుకారి నుండి కాపాడుకోలేరు. కుర్సింగరాము పంట పొల్లాన్ని పక్షులనుండి కాపాడుకున్నా షావుకారి నుండి కాపాడుకో లేకపోతాడు. అలాగే సిడాం మాన్కు బాకీ కింద ఎద్దులను తీసుకుంటాడు. ఎదురు తిరిగి అడగలేరు. వీరి పరిస్థితిని ఒక్కొక్కటి పొగకు లచ్చయ్య తనతో వచ్చిన రాఘవులకి వివరిస్తాడు. రాఘవులు నారి బాధలకు కారణాన్ని వివరించి, షావుకారిపై తిరుగుబాటు చేస్తే దోపిడీ విధానం అంతమవుతుందని బోధిస్తాడు. అందరూ కలిసి పోరాడితే ఇతకుముందు బాకీ కిందజమైన కష్టార్జితం తిరిగివస్తుందని చెప్పడం వల్ల అందరూ లచ్చయ్యకు జగ్గయ్య షావుకారి చేసిన అన్యాయాన్ని వివరంగా విన్న వించుకుంటారు.

"నా దగ్గర మూడు గోనెలు నువ్వులు
నాకాడ నాలుగు మేకలు, బంగారం,
నాయి మూడు దూడలు, సెలుక"[34]

అందరూ చెప్తుంటే సిడాంమాన్కు ఎద్దులు తీసుకుపోయింది చెప్తాడు. పొగాకు లచ్చయ్య, షావుకారి జగ్గయ్య దగ్గరకి ధైర్యంగా వెళ్ళి మాన్కుకి ఇవ్వమంటాడు. మాన్కు చేసిన బాకీని ఇప్పించమని లచ్చయ్యతో చెప్పి ఎద్దులు మాన్కు ఇంటికి తోలుతాడు. జగ్గయ్య పొరకల పార్టీకి బయపడి ఎద్దులు వదులుతాడు. ఆ విషయం గోండులుకి ఆశ్చర్యం కలిగిస్తుంది. పొగాకు లచ్చయ్యకి భీముదేవుడికి ఇచ్చినంత ప్రాధాన్యత ఇస్తారు. గోండులందరూ కలిసి వాంకిడి ప్రాంతానికి వెళతారు. వ్యాపారుల, షావుకారుల ఇళ్ళను కొల్లగొడతారు. చేతికందిన వస్తువులు తీసుకుంటారు. కాగితాలు, అప్పు పుస్తకాలు చించిపారేస్తారు. షావుకార్ల గుండెలదిరేలే చేస్తారు. రైతుకూలీ సంఘం గోండుల జీవితాన్ని మలుపు తిప్పింది. ఆదిలాబాద్ అడవుల్లో ఉన్న గోండుల తిరుగుబాటు వారి జీవితంలో తిరిగిన మలుపు చుట్టు పక్కల వ్యాపిస్తుంది.

షావుకార్ల అన్యాయానికి గురియైన గోండులకు తిరుగుబాటు చేస్తే దోపిడీని అంతం చేయవచ్చని రాఘవుల ద్వారా తెలియజేయడం ఇందులో గొప్ప మలుపు. కష్టార్జితాన్ని కాజేస్తున్న షావుకార్లపై తిరుగుబాటును కథా వస్తువుగా తీసుకొని రచయిత వారి జీవితాలను మలుపు తిప్పారు.

విత్తనం

ఇద్దరు వ్యక్తులు అవసరం నిమిత్తమై ఒకరు పాడిగేదెను, మరొకరు దున్నపోతును గిరిజనుల దగ్గర కొనాలని కొండమీదకు బయలుదేరతారు. గిరిజనులు ఇప్పుడు అమాయకులుగాలేరు. చాలా తెలివిగా ఉన్నారని పాడిగేదె కొనాలని వెళుతున్న వ్యక్తి దున్నపోతుని కొనబోతున్న వ్యక్తితో చెప్తాడు.

గిరిజనులు జాతర సమయంలో అమ్మాయి, అబ్బాయి ఒకరినొకరు ఇష్టపడితే జిలేబి తినిపించడం, రూపాయి అమ్మాయి చేతిలో పెడితే, దానికి రూపాయి జోడించి ఇస్తే ఒక్కటైపోయే వారి. గిరిజన వివాహ పద్ధతి తెలుసుకున్న పల్లపు ప్రాంత వ్యక్తి కొండమీద జాతరకి వెళ్తాడు. జాతరలో ఒంటరిగా గిరిజన అమ్మాయి కనిపిస్తుంది. రూపాయిస్తే బాగుండదని ఐదు రూపాయలు అమ్మాయి చేతిలోపెడతాడు. ఐదు రూపాయలు చేతిలో ఎందుకు పెట్టాడో, కొద్దిసేపు ఆలోచించి ఐదు రూపాయలు తీసుకొని టీ అంగట్లోకి వెళ్తుంది. ఎంతకీ తిరిగిరాదు. పల్లం నుండి వచ్చినబ్బాయి ఐదు రూపాయలకి మరొక ఐదు రూపాయలు జోడించి తెస్తుందని ఎదురు చూస్తాడు. సంతంతా గాలిస్తాడు. పిల్లాదొరక్క, ఐదు రూపాయలు పోగొట్టుకొని తిరిగి వెళ్ళిపోతాడు. ఇద్దరు వ్యక్తులూ నవ్వుకుంటారు. ఈ కథ ఎందుకు చెప్పాడా అని దున్నపోతు కొనబోతున్న వ్యక్తికూడా ఒక కథ చెప్తాడు.

గిరిజనులు ఇతరుల సొమ్మును తీసుకోరు. పరుల సొమ్ము పాముపంటిదని నమ్ముతారు. గిరిజనుల శరీరానికి తగిలిన ఇతరుల వస్తువుని కూడా తాకరు. వారి దగ్గరున్న కొండసరుకు చింతపండు, కందులు కావాలనుకొన్న వ్యక్తి ఎంతో కొంత డబ్బు వారి శరీరానికి తగిలేలా విసిరి నేరుగా ఇంటికెళితే గిరిజనులు 'నేత్తం ఈ డబ్బు తీసుకో' అని సరుకుని కూడా వదలి వచ్చేవాళ్ళు. ఇది ఒకప్పుడు. అయితే వారు అలాగే అమాయకులుగా ఉన్నారనుకుంటే పొరపాటే. గిరిజనుల పరిస్థితులు మారిపోయాయి అని తెలుసుకోకుండా వారి అమాయకత్వాన్ని మూటకట్టుకోవాలనుకున్న వ్యక్తి కథను ప్రారంభిస్తాడు.

ఎద్దుల్ని కొనాలని కొండ ప్రాంతానికి ఒక వ్యక్తివెళతాడు. ఎదుల్ని కొనడానికి సరిపడ డబ్బులు తీసుకుపోకుండా పోతాడు. కొండమీద గిరిజనుడి ఇంటి ముందున్న రెండు పోతుల్నిచూస్తాడు. పోతులు ఎవరివో కనుక్కుంటాడు. తనకు అమ్మమని అడుగుతాడు. కొండ వ్యక్తి అమ్మడానికి కుదరదని సేద్యం చేసుకోవడానికి కావాలని అంటాడు. కొండదిగువనున్న వ్యక్తి ఎద్దుల యజమాని శరీరానికి తగిలేలా డబ్బులు విసిరి వెనుదిరిగి చూడకుండా వెళ్లిపోతాడు. ఊరిలోకి వెళ్లి గిరిజనుడు డబ్బులు, ఎద్దులు తీసుకొస్తాడని ఎదురు చూస్తాడు. ఎంతసేపటికి తిరిగి రాకపోవడం వల్ల ఊరిపెద్దలతో డబ్బులు పోయాయని లబోదిబోమంటాడు. పల్లం నుండి వచ్చిన పెద్ద మనుషులు డబ్బులిమ్మని అడుగుతారు. వారికి కొండోడు చాల తెలివిగా సమాధానం చెప్తాడు. " మాకంటే మీ కెవులూ అనాదిగా

కనబడ్లేటి ? అడిగాడు –ఆ డబ్బులు మాకియ్యనేదన్తే మీరేటి సెయ్య గలరేటి ? పల్లపోల కన్నుపడితే మాపసివిలు సస్తా యనీసుకోని ఇచ్చిసిన కాలపోలమనుకొన్నారేటి? ఇది గోటి ఆడి డబ్బు తీసికొని తిన్న గెల్లండి"[35] అని చెప్పి పంపిస్తాడు.

గిరిజనుల నమ్మకాలు వారిని మరింత వెనక్కి నెట్టేవిగా ఉన్నాయి. అయితే గిరిజనులు అలాగే అమాయకత్వంలోనే ఉన్నారని అనుకుంటే పొరపాటేనని, వారి జీవన విధానం మారిందని, గిరిజనేతరుల మోసాలు ఇక సాగవనే వైనాన్ని కథా వస్తువుగా గ్రహించి చిత్రించారు.

3.8. నేరం– శిక్షలు కథా వస్తువు

గిరిజనుల న్యాయస్థానాలు పంచాయితీలు. పంచాయితీలో తీర్పు చెప్పేది గూడెం పెద్ద. తప్పు చేసిన వారికి జరిమానాలు విధిస్తాడు. దాంతోపాటుగా కల్లు సారాను కూడా ఇప్పించేలా గూడెం పెద్ద తీర్పు ఇస్తాడు.

కలలోని వ్యక్తి

మేరియాజాతి ఆంధ్రప్రదేశ్ , మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో బస్తరు అడవుల్ని నమ్ముకొని జీవిస్తున్నది. మరియా భార్య సజ్జా. మరియాను పులి చంపేస్తుంది. సంప్రదాయం ప్రకారం మేనల్లుడు బిర్సా ఇంట్లోనే శవదహన కార్యక్రమాలు చేస్తారు. ఈ కార్యక్రామాన్ని పూజార్లు దోగా, గైతా, వడ్డియా నడిపిస్తారు. మరియాకు ఒక నల్ల ఆవు, తమ్ముడు దండోబాకి మూడు ఆవులున్నాయి. పూజారి ఈ ఆవుల్ని తీసుకోడానికి మరియాని దండోబా చంపాడేమో అని అనుమానపడతాడు. దండోబా అంగీకరించకపోతే పోలీసులకైనా పట్టిస్తారు. కాబట్టి పూజారి వడ్డియా వెలిబుచ్చిన దానికి బదులుగా దండోబా మూడు ఆవుల్ని ఇచ్చేస్తాడు.

మేరియా తెగ ఆచారం ప్రకారం చనిపోయిన సోదరుని భార్య మిగిలిన సోదరులలో పెద్దవాడు వివాహం చేసుకోవాలి. దండోబా వదిన సజ్జాని పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. పొగాకు కాడిచ్చి ఇష్టాన్ని తెలుపుతాడు. దండోబా వదిన్ని పొగాకు కాడ ఇమ్మంటాడు. సజ్జాకు దండోబాను పెళ్లి చేసుకోవడం ఇష్టంలేక తాగుబోతు వెధవా నీకు పెళ్లికావాలా అని తిడుతుంది. దండోబా కోరిక తీర్చలేదన్న కోపంతో గొడ్డలి తీసుకొని తలను నరికేస్తాడు. దండోబాను జైల్లో వేస్తారు. ఎన్నో సంవత్సరాల నుండి ఆ కేసు ముందుకు కదల్లేదు. దండోబా కేసుని లాయరు పోశెట్టికి అప్పగించారు. దండోబా ఇక ఎన్నాళ్లైనా జైల్లో ఉండాల్సిందా. ఎటువంటి పరిష్కారాన్ని కోర్టువారు తీసుకోవడం లేదు.

మేరియా తెగల్లో చనిపోయిన సోదరుని భార్యని సోదరులలో ఎవరోవొకరు వివాహం చేసుకోవడం ఆచారం. ఆ ఆచారాన్ని పాటించని స్త్రీని చంపి జైలు కెళ్లిన వ్యక్తి కేసుని ఎటూ

తేల్చకపోవడం వల్ల ఆ వ్యక్తి జీవితాంతం జైల్లోనే మగ్గిపోయే తీరును కథా వస్తువుగా తీసుకొని రచయిత చిత్రించారు.

512

యానాది పాలెంకు చెందిన యానాది ఆదిగాడు అతని భార్య లక్ష్మి వీధి భాగోతాలు వేసి జీవిస్తుంటారు. ఒకసారి భాగోతం వేసి ఇంటికివెళుతున్న సమయంలో పోలీసు వెంకటస్వామి ఆదిగాడ్ని చెట్టుకికట్టి, లక్ష్మిని ఆత్యాచారం చేయబోతాడు. ఇంతలో ఆదిగాడు తాళ్ళను తెంచుకుని వెంకటస్వామి తుపాకీతో అతన్నే కాలుస్తాడు. దాంతో పోలీసు చనిపోతాడు. ఆదిగాడు భార్యను తీసుకొని వెళ్లి పోతాడు. ఆదిగాడు చేసిన నేరానికి జైలు పాలవుతాడు. జైలులో కొత్తగా పెళ్ళైన కింగ్ ఫిషర్ డ్యూటీలో వుంటాడు. ఇతని నెంబరు 512. ఇతను డ్యూటీలో ఉన్నా మనసు మాత్రం ఒంటరిగా ఉన్న అతని భార్య దగ్గరే ఉంటుంది. అర్థరాత్రిలో లక్ష్మి ఒంటరిగా పాట పాడుకుంటూ ఆదిగాడి దగ్గరకి తినుబండారాలను తీసుకువచ్చి, జైలు నుండి మరుసటి రోజు విడుదల చేస్తారని రహస్యంగా చెప్తుంది. 512 లక్ష్మి, ఆదిగాడు గురించి నిజం తెలుసుకుంటాడు.

512 డ్యూటి దిగి ఇంటికి వెళ్ళగా అతనికి ఇంట్లో ఎవరిదో నీడ కనిపించి తుపాకీ పేల్చడంతో ఎదురు తుపాకీ పేలడంతో అతని కాలుకి గాయమై కిందపడిపోతాడు. ఇంటిలో భార్యతో సహా ఎవరు కనిపించరు. సబ్ ఇన్స్ పెక్టర్ అతని భార్యను తీసుకుపోతాడు.

ఆదిగాడు తన భార్యను కాపాడుకోవడానికి చేసిన హత్యకు దోషిగా గూడెం పెద్ద తీర్పు వల్ల శిక్ష అనుభవిస్తాడు. గూడెం పెద్దల తీర్పును 512 కథలో కథావస్తువుగా కరుణకుమార్ చిత్రించారు.

3.9. పడుపు వృత్తి

భారతదేశంలో కుటుంబ వ్యవస్థకు ఎంతో ఆదరణ ఉంది. కుటుంబంలో భార్యభర్త లిరువురికి సమప్రాధాన్యత ఉంది. పురుషులు బాధ్యతా రహితంగా ప్రవర్తించినట్లైతే మహిళపై మరింత భారం పడుతుంది. శాయశక్తులా శ్రమించి నా కుటుంబ పోషణకు గడ్డు పరిస్థితులేర్పడతాయి. వ్యభిచారం చేసైనా కుటుంబాన్ని పోషించుకోవాలని అనుకుంటున్నారు. భర్త భార్యను ఆస్తిగా భావిస్తాడు. ఆ స్త్రీ పరిస్థితి ఘోరాతిఘోరం. భార్యను అమ్మడానికైనా సిద్ధపడతాడు. పడుపువృత్తిలోకి దించడానికైనా వెనుకాడడు.

మహిళలు వ్యభిచారంలోకి నెట్టబడటానికి ప్రధాన కారణం పేదరికం. కుటుంబ పోషణ భారం, కరువు ఏర్పడటం, చేతివృత్తులు నశించటం వల్ల బలవంతంగా వ్యభిచారంలోకి నెట్టబడుతున్నారు. చిన్నపిల్లల్ని బొంబాయి నుండి పెద్ద పట్టణాలకు పంపడానికి సిద్ధపడుతున్నారు. తల్లిదండ్రులు నాగరిక

వాతావరణానికి అలవాటుపడి కన్నబిడ్డలనికూడా చూడకుండా వ్యభిచారులుగా చేయడానికి ఇష్ట పడుతున్నారు.పేదరికాన్నిజయించడానికిమాత్రమేగిరిజనస్త్రీలువ్యభిచారులుగా మారుతున్నారు.

బురద

గోండుబాయి,ఆమె భర్త గుట్టల గ్రామంలో జీవించేవారు. కరువు రాకతో అడవిలో లభించే మనుషులు అడవిపై ఆధారపడి బతికేవారు. గింజలు,ఆకులు తింటే అడవి అంతరించిపోతుందని గిరిజనులందరిని అటవీ శాఖాధికారులు కొట్టి హింసించేవారు. వారి బాధలు పడలేక బతికుంటే మళ్లీ రావచ్చని పట్టణానికి వలస వెళ్లిపోతారు. పట్టణంలో జీవించలేక గోండుబాయి భర్త, మామ అడవిలోకే వెళ్లిపోతారు. గోండుబాయి ఒక సంవత్సరం తర్వాత అడవిలోకి వెళుతుంది. అక్కడ తన వాళ్లెవ్వరు కనిపించక మళ్ళీ పట్టణం చేరుకుంటుంది. మూడు సంవత్సరాలు గోండుబాయితో మాట్లాడేవాళ్లు ఎవరులేరు. పొట్టకూటికోసం దారి తప్పుతుంది. మూడు రోజుల పసికందుతోఆర్టీసీ బస్టాండులో కుర్చునివున్న గోండుబాయిని ఒక గోండు యువకుడు గుర్తిస్తాడు. నీరసంగా ఉన్న ఆమెకు తిండిచ్చి అక్కా అని సంబోధిస్తాడు. ఆ యువకునికి గోండుబాయి తన దీనగాథను విన్నవిస్తుంది.

గోండుబాయి జీవనం కష్టమవుతుంది. చేపట్టిన వృత్తికి బిడ్డ గుదిబండగా తయారవుతుంది. బిడ్డను కోల్పోయి బాధపడుతున్న రైతు దంపతులకు తనకు భారమైన బిడ్డను యాభై రూపాయలకు అమ్మేస్తుంది. గోండు యువకుడు ఆమెకు ఆసరా ఇచ్చి తనతోపాటు తీసుకెళ్లాలి అనుకుంటాడు. గోండుబాయి కనిపించదు. పట్నం బురదలో కూరుకుపోతుంది. ఆ బురద నుండి ఎవరు రక్షించగలరు.

కొండమీదకిపెట్టుబడిదారి పరిశ్రమ విస్తరించి, కృత్రిమ కరువు సృష్టించాయి. అడవిలో నివసించే మనుషులు అడవిపై ఆధారపడి జీవిస్తుంటే అడవి అంతరిస్తుందని అక్కడున్న గిరిజనుల్ని బయటకు తరిమారు. ఫలితంగా పట్టణాలకు వలస వచ్చిన గిరిజనుల జీవితాన్ని వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

వెలుగుదారి

బొంబాయిలో పడుపు వృత్తి చేసి బాగా బతకొచ్చు, డబ్బు బాగ సంపాదించుకోవచ్చని ఇద్దరు మహిళలు లంబాడీలు నివాసముంటున్న తండాకి వచ్చి తెలియజేస్తారు. ఆకలి మంటలతో బాధపడుతున్న ఈ మాటలు వారిని ఆకర్షిస్తాయి. జగ్నానాయక్, కేశ్లీబాయిలకు ఇద్దరు కుమార్తెలు. పన్నెండేళ్ల పెద్దకూతురు సోమ్లీబాయిని పూణెకు పంపుతారు. ఆమె పంపే డబ్బుతో ఆకలి మంటలు తీర్చడమే కాకుండా మిద్దెలు కట్టుకొని విలాసాలు అనుభవిస్తుంటారు. సోమ్లీబాయి, ఆమెతో పాటు పూణెకు వెళ్లిన వాళ్లందరూ ఎయిడ్స్ తో తండాకి తిరిగివస్తారు. నిరాదరణకు గురైన సోమ్లీబాయి తండాకి దూరంగా గుడిసెలో ఉంటుంది. విలాసాలకు అలవాటుపడిన తల్లిదండ్రులు చిన్నకూతురు

సక్కీబాయిని కూడా పూణె పంపాలని నిర్ణయించుకుని, ఆ సందర్భంగా బంధువులందరికి విందు ఏర్పాటు చేస్తాడు. ఆ విందుకు జగ్నానాయక్ తమ్ముడు రూప్లానాయక్, మరదలు సరోజినీనాయక్ వచ్చి సక్కీబాయిని పూణె పంపొద్దని చెప్తారు. జగ్నానాయక్ వీరిని తరిమేస్తాడు.

సోమ్లీబాయి పూణెకి వెళ్లిన తర్వాత వచ్చిన లాభనష్టాల గురించి చెల్లికి వివరిస్తుంది. తెలివైన సక్కీబాయి పదో తరగతిలో ఫస్టుక్లాసు. సోమ్లీబాయి, సక్కీబాయి చర్చించుకుని తండాల్లో జరిగే అన్యాయాన్ని, అమ్మాయిలను బొంబాయికి తరలించడం గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని అనుకుంటారు. ఈ నరక కూపం నుండి ఎవరు బయటకు తీస్తారని ఎదురు చూడకుండా వెలుగుదారి వైపు పయనిస్తారు.

కరువు కోరల్లో చిక్కుకుని పొట్టకూటికోసం కన్నబిడ్డలను వ్యభిచారం చేసి డబ్బులు సంపాదించడానికి పూణెకు పంపే తల్లిదండ్రులు, తదనంతరం విలాస వస్తువులకోసం బిడ్డలను నరక కూపాల్లో నెట్టే విధానాన్ని వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

శనీచరి

శనీచరి కథలో కూడా రాజ్యహింస వల్ల బెదిరిపోయిన గిరిజన గ్రామాలకు చెందిన గిరిజన యువతి శనీచరి కన్నీటి గాధనీ, దాని వెనుక పనిచేసిన ప్రజా వ్యతిరేక శక్తుల విజృంభణనీ చెప్పారు రచయిత్రి. శనీచరి కేవలం పాత్రకాదు. ఆమెను రచయిత్రి చూశారు. ఆమెను గురించి విన్నారు, ఆప్రాంతాలు తిరిగారు, వాస్తవాల్ని సేకరించారు. స్పందించారు. ఆ యథార్థ వ్యథని కథగా రాశారు.

ఆ రోజుల్లో పట్టణాల్లో ముఖ్యంగా బెంగాల్, బీహార్ సరిహద్దు ప్రాంతంలో ఇటుకులను కాల్చే వ్యాపారం బాగా పలుకుబడిలోకి వచ్చింది. గిరిజన గ్రామాల నుండి అనేక మందిని ముఖ్యంగా యువతుల్ని మాయమాటలు చెప్పి, అంటే కడుపునిండా కావలసినంత తిండీ, ఒంటినిండా ఖరీదైన బట్టలూ, నగలూ, ఎన్నెన్నో సంపాదించవచ్చని ఆశ చూపిస్తున్నారు. ఆ ఇటుకావుల యజమానుల దగ్గర ఆ కూడూ, గుడ్డకోసమే బతుకుల్ని బలిచేసుకుని వాళ్ళ చేతుల్లో పావులుగా మారిపోయిన 'గోహుమన్' లాంటి స్త్రీలు యువతుల్ని వేటాడుతూ ఉంటారు. దొరికిన యువతుల్ని వాళ్ళ తల్లిదండ్రులకు కొంత డబ్బిచ్చి తీసుకుపోతుంటారు. వెళ్ళిన వాళ్ళు వెనక్కి తిరిగిరావడం ఆ గ్రామంలో ఎవరూ చూడలేదు. అయినా వెళ్ళిన వాళ్ళు వెళ్తూనే ఉన్నారు. 'ఆకలి' అంత బలమైనది మరి!

ఆ యిటుకావు ఒక విశాలమైన జైలు.సాలెగూడు.పగలంతా పని.రాత్రంతా ఆ యజనానులకూ, యజమానుల స్నేహితులకూ,వాళ్ళ గూండాలకూ వంతులువారీగా ఈ యువతులు తార్చబడతారు. ఏ చట్టాలకీ వీళ్ళ ఆక్రందనలు వినబడవు. అటు బీహారు ప్రభుత్వం గానీ, ఇటు బెంగాల్ ప్రభుత్వంగానీ, ఏ

పోలీసులూ ఈ కిరాతక యజమానుల్ని ఏమీ చేయరు. ఎవరికందాల్సిన వాటాలు వాళ్ళకు అందిపోతాయి.

తినడానికి తిండిలేక, ఉండానికి నీడలేక, కట్టుకోను గుడ్డలేక, చెయ్యడానికి పనిలేక ఘోరంగా మోసాలకీ, దోపిడీలకీ, అణచివేతలకీ, వీటితోబాటు స్త్రీలు అదనంగా లైంగిక దాడులకూ గురై నుజ్జునుజ్జు అయిపోతున్న ఆ గిరిజన జీవితాలు బాగుపడాలంటే భూమి హక్కు అన్నార్తులకీ, బీదలకీ చెందాలనేది రక్షామోర్చా పోరాట లక్ష్యాల్లో మరొకటి.

నిలువనీడలేని గిరిజన యువతులు అడవుల్లోకి పారిపోయారు. మానభంగాలకు పైశాచికంగా, నిరంతరంగా గురైన వాళ్ళు జానెడు గుడ్డముక్క కూడా ఒంటిమీద లేక, ఆకలితో, సిగ్గుతో అడవిలో జంతువులుగా తిరగాల్సి వచ్చింది. ఇదంతా మధ్య యుగాల కాలంనాటి విషయంకాదు. ప్రజాస్వామ్య, స్వతంత్ర భారతదేశంలోనే జరిగింది.

గోహుమన్ బారిన పడకుండా అదే పని చేసుకుంటూ ఊర్లోనేవుంటూ తప్పించుకొస్తున్న శనీచరికి ఇప్పుడే రాజ్యహింస పుణ్యమా అని ఇటికావులకి ఆ గోహుమన్ వెంట వెళ్ళక తప్పలేదు. గోహుమన్ మాటల్లో ఇటుకావుల యజమానులు ఎంతో మంచివాళ్ళు మెత్తని హృదయం కలవాళ్ళు. కానీ చాలా క్రూరమైన వాళ్ళనీ ఆ యజమానుల్ని చూసిన కొద్ద సేపటికే అర్థం చేసుకుంది శనీచరి. ప్రతిఘటించింది. కలకత్తాలోని ఇంద్రపురిలో తారానాథ్ బ్రాండ్ ఇటుకావు యజమాని రహమత్ ని ఎదిరించి వెళ్ళిపోవడానికి ఊబిలో దిగబడ్డ లేడిపిల్ల శనీచరి. రహమత్ శనీచరిని సొంత జాగీరులా వాడుకున్నాడు. గర్భం వస్తే మోజుతీరి ఇటికావులో పనికి పంపేశాడు. కానీ సాధారణంగావ్యాపారం మూసేసే ఇటికావుల యజమానులు అందులో యువతుల్ని వ్యభిచారి వాటికలకు అమ్మేస్తారు.

అప్పటి రహమత్ సంపర్కం వల్ల శనీచరి ఒక బిడ్డకు తల్లి అవుతుంది. తన లిండాజాతి గిరిజనులు వెలివేస్తారు. ఆమెని ప్రాయశ్చిత్తం పంక్తి భోజనాలు పెట్టినాసరే. తన గ్రామానికి దగ్గరలోనే రైలు పట్టాల ప్రక్కన ఒక పాకలో ఉంటుంది. పసిబిడ్డతో రైలు పట్టాలంట రాక్షస బొగ్గు ఏరుకుంటూ సంతోషం, జీవం పోగొట్టుకున్న శనీచరి. ఈ దౌర్భాగ్య స్థితికి కారణం ఎవరు?గోహుమన్ లాంటి స్త్రీలా? వాళ్ళు కూడా ఇటికావుల యజమానుల చేతుల్లోకి కీలుబొమ్మలేకదా? నాలుగు మెతుకుల దేవులాట కోసమే కదా ఆమెలాంటి వాళ్ళ దేవులాట?గోహుమన్ లాంటి వాళ్ళ దగ్గర లంచాలు తీసుకొంటున్న బియంపేరూ, సి.ఆర్.పేరూ, బియన్ ఎఫ్ లూనా?వాళ్ళ నడిగితే ' మాకు తెలీదు' మేం చూడలేదు అంటున్నారు. ఈ పోలీసులు సిఆర్ పీలూ గోహుమన్ లాంటి వాళ్ళు ఆడపిల్లల్ని తీసుకెళ్ళడాన్ని ఆపడానికి ప్రయత్నించివుంటే ఈ యువతులకు నరకంలో (ఇటుకావుల్లో) పడిపోకుండా ఉండే వాళ్ళు! అని రచయిత్రి వస్తువైవిధ్యం చూపించారు.

3.10. పేదరికం కథావస్తువు

గిరిజన సమాజంలో శ్రమకి తగిన ఫలితం ఉండదు. రోజంతా రెక్కలు ముక్కలు చేసుకున్నా పూటకూడా గడవదు. పురుషులు రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బంతా ఇంటిలో ఇవ్వక తాగుడుకు ఖర్చు చేస్తారు. దాని ఫలితంగా కుటుంబ పోషణా భారం స్త్రీపై పడుతుంది. దానికి తోడు అధిక సంతానం కూడా ఉంటుంది. పేదరికం కారణంగా గిరిజన స్త్రీ పలురకాల సమస్యలతో సతమతమవుతుంది. స్త్రీలు పేదరికం వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి రచయితలు వివరించారు.

ఆకలి

అసిఫాబాద్ నుండి ఆదిలాబాద్ పోయే మార్గంలో కెరిమెరిలొద్ది ఉంది. ఈ లొద్దిలో చిన్న గూడెం ఉంది. గూడెంలో గుడిసెలు విసిరిపారేసినట్టుగా అక్కడొకటి అక్కడొకటి ఉన్నాయి. గూడెంలో సీత భర్త జాను. వీరికి ఒక పాప. జాను తండ్రికి జబ్బుచేసి ఆసుపత్రికి తీసుకెళ్తారు. ఆసుపత్రిలో తగిన సౌకర్యం లేక చనిపోతాడు. జానుకి తల్లి వుంది. తల్లి వయస్సు మీదపడి ఉంది. గూడెం పెద్దలందరు పనులకెళ్లితే గూడెంలో ఉన్న చిన్న పిల్లలందరికి అండగా ఉండేది. కరువు కారణంగా గూడెం వాసులందరు అడవిలో లభించే ఆకులు, గింజలపై ఆధారపడి జీవిస్తారు. పిల్లల ఆకలి తీర్చడానికి ముసలవ్వ అడవికి వెళుతుంది. దారి మొక్కల (తులసిజాతి) గింజల్ని రాల్చితే సోలెడు వస్తాయి. వాటిని తిరుగలితో విసిరిపిండి చేస్తుంది. ఆ పిండితో జావ తయారు చేస్తుంది. జావ తయారు చేయడానికి కట్టెపుల్లలు తేవడానికి పదేళ్ళ వయస్సున్న పార్వతి సాయం చేసింది. అవ్వ ఎంతో కష్టపడి తయారు చేసిన జావను పాయ్యి దగ్గర పెట్టింది. అవ్వ నీళ్లు తేవడానికి చెలమ దగ్గరికిపోతూ జావను జంతువుల బారిన పడకుండా కాపాడమని చెప్పి బయలుదేరుతుంది. అవ్వ చెలమలో నీళ్ళు తీసుకొని వస్తూ, దారి మధ్యలో రాయిని తట్టుకొని కింద పడిపోతుంది. నీళ్ళన్నీ కింద పడిపోతాయి. అవ్వ కష్టపడి చేసిన జావ కుక్క తాగేస్తుంది. ఆకలితో ఉన్న పిల్లలు నీళ్లు తాగి ఆకలి తీర్చుకుంటారు.

కొడుకు కోడలు పనిచేసిన చోట జీతం డబ్బులు సరిగా ఇవ్వరు. కరువుతో బాధ పడుతున్నప్పటికి ప్రభుత్వం ఎటువంటి సహాయాన్ని వారికి అందించలేదు. కొడుకుని కొమరం భీం దారిలో నడవమని బోధిస్తుంది. పోరాటం చేస్తేనే ఆకలి మంటలు చల్లారుతాయి అని అంటుంది. తల్లి బోధలతో ప్రభావితుడై తిరుగుబాటు చేయాలని గట్టిగా సంకల్పించుకుంటాడు.

గిరిజనులు ఆకలి మంటలతో అలమటిస్తూ పోరాటం చేస్తేనే తప్ప ప్రభుత్వం న్యాయం చేయదని నిర్ణయించుకున్న తీరును వస్తువైవిధ్యంగా రచయిత గ్రహించారు.

ఉరులు

మండంగితాత వయస్సులో ఉన్నప్పుడు భార్య చనిపోతుంది. జాతరలో తనకంటికి నచ్చినామెకి జిలేబి తినిపించి వివాహం చేసుకుంటాడు. వీరి కొడుకు సొంబర. మండంగి తాత కష్టపడి అడవిలో లభించే చింతపెక్కు, కట్టెలు అమ్మి కొడుకుని పదో తరగతి వరకు చదివిస్తాడు. మడంగి తాత పసపుకొమ్ములు,కందులు, జొన్నలు షావుకారికి అమ్ముతాడు. మండంగి తాత షావుకార్ని గిట్టుబాటు ధర ఇమ్మని అడుగుతాడు. అందుకు షావుకారి, పోలీసులు చేత మండంగి తాతను కొట్టిస్తాడు. మండంగి తాత కొడుకు పెళ్లికి విందులు పెట్టిస్తాడు. మండంగితాత అప్పులు పాలవుతాడు. భూమిని కోల్పోతాడు. సొంబర భార్యతో పట్టణంలో కాపురం పెడతాడు. పిల్లలకు ఇంగ్లీషు చదువులు, అద్దె ఇంట్లో ఉంటే ఎంతకాలం ఉంటాం అని సొంత ఇల్లు కట్టడానికి పూనుకొంటాడు. ఇల్లు కట్టేంత డబ్బు అతని దగ్గర ఉండదు. ఇంటి పనికోసం వరసకు బావైన వ్యక్తి చేత చీటీపాటకి ష్యూరిటీగా సంతకం చేయిస్తాడు. నెలనెల డబ్బులు కట్టలేకపోతాడు. పోలీసులు సొంబర ఇంటికి వస్తారు. సొంబర ఇంటి దగ్గర ఉండడు. ప్రతి బుధవారం సంతలో కనబడేవాడు అదీలేదు. మండంగి తాత సొంబరుని చూడాలని ఇంటికి వస్తాడు. పోలీసుల్ని చూసి మండంగి తాత భయపడిపోతాడు. పోలీసుల బారి నుండి కొడుకుని రక్షించాలనుకుంటాడు. మండంగి తాత తన జీవితం కంటే కొడుకు జీవితం బాగుందని, అయితే ఏవో శక్తుల మధ్య చిక్కుకు పోయాడని, ఈ చిక్కుల్ని తొలగిస్తే కొడుకు అంతస్తు ఇంకా బాగుంటుందని భావించి, సొంబరకి చదువు చెప్పిన గురువే ఈ సమస్య నుండి తన కొడుకుని బయట పడేయగలడని అనుకుంటూ వెనుదురిగి ముందుకు సాగిపోతాడు.

నాగరికపు ఉచ్చులో పడి కష్టాల్లోవున్న కొడుకుని కాపాడుకోవాలని ఒక తండ్రి పడే తపన కథా వస్తువుగా రచయిత స్వీకరించారు.

కూసున్న కొమ్మ కొట్టుకుంటామా సారూ?

విద్యాసాగర్ చింతూరు వరరామ చంద్రపురం వెళుతూ తేకు చెట్ల మొద్దులు నరికివుండటం చూస్తారు. గిరిజనులు అడవిని అంతరింపజేస్తున్నారని అనుకొని జీపు డ్రైవరు వీరాసామిని అడుగుతాడు. వీరాసామి కోయవాడు. గిరిజనులు గుడిసె వేసుకోవడానికి , వంట చేసుకోవడానికి మాత్రమే అడవిలోని కలపను సేకరిస్తారని, తేనె తుట్టెను, ఉడతల్ని పట్టుకోవడానికి చెట్లను కొడతారని, పొట్టకూటికోసమే ఈ పని చేస్తారని చెప్తాడు. దీనివల్ల అడవి అంతరించిపోతుందని తెలియజేస్తాడు.

గిరిజనేతరులు అడవులోకి వచ్చి కలపను తీసుకెళుతున్నారు. కలపను కొట్టడానికి గిరిజనులే కూలీలు. ప్రభుత్వం అడవి అంతరించిపోతుందని గిరిజనులను అడవి నుండి పంపుతున్నారు. చెట్టు కొడితే గిరిజనులపై కేసులు పెడుతున్నారు. దీనివల్ల గిరిజనుల నోటికాడ కూడు నేలపాలవుతుంది.

ఎండిపోయిన చెట్లమొద్దులను జంతువుల నుండి రక్షణ కోసం, రాత్రి వెలుతురు కోసం వెలిగిస్తారు. అంతేగాని గిరిజనులు కూసున్న కొమ్మ కొట్టుకొనేవాళ్లు కాదని విద్యాసాగర్ తెల్సుకుంటాడు.

రచయిత మొక్కల పెంపక శిక్షణ పొందిన చినరామయ్య నర్సరీ పెంపకాన్ని చూస్తాడు. చినరామయ్య దానిమ్మ, జామ, సీతాఫలం మొక్కలకు ఎండదెబ్బ తగలకుండా పెంచుతాడు. చినరామయ్య అడవిలో అంతరించడానికి కారణం గిరిజనులు కారు. గిరిజనేతరులని వివరిస్తాడు. "సారూ, సెట్లు గొడుతున్న మాట నిజమేగానీ, ఒక్క కోయలు గొడతలేరు. సారూ. మేంగొడితే కేసులు బెడతారు, దండగేస్తరు. అయినా మేమేం అమ్ముకోను గొడతమా అడివి? ఇంటికి వాసాలకని గొడతం. కాలనీలిచ్చిండ్రు గవర్మెంటోళ్లు. దానిగ్గూడ కొయ్య గొట్టనిస్తలేరు. యిన్ని సెక్కు పాస్టులుండీ నాన్ ప్రైబు లారీలకు లారీలు సెట్లప దోల్తరు. మేం బతకడానికి పోడుగొడితె ఫారెస్టు సార్లు కేసులు బెడతారు".[36]

గిరిజనులు అడవిని పొట్టకూటికోసం నరుకుతుంటే, గిరిజనేతరులు లాభాల కోసం కలప కొట్టి, గిరిజనుల మనుగడకు గండికొట్టే తీరును విద్యాసాగర్ గారు కథా వస్తువుగా తీసుకున్నారు.

పొత్తూరివెంకటేశ్వరరావు 'భద్రాచలంమన్నెంకతలు' గంథ్రంలోని 'పరిచయం' లో 'కూసున్నకొమ్మకొట్టుకుంటామాసారూ' కథపైతమఅభిప్రాయాన్ని ఇలాతెలియజేశారు. "*అడవితల్లినికాపాడుకోవాలనే ఆందోళన నాగరికులకంటే గిరిజనులకే ఎక్కువ ఉండడం సహజం. గిరిజనేతరులు భారీయెత్తున అడవులను ధ్వంసంచేస్తున్నారని గిరిజనులుపడే ఆవేదన మన దృష్టికి రాదు. 'మా మాటయినే వాడెవుడు' అని నిర్లిప్తంగా ఊరుకోవడం తప్పించి గిరిజనులు చేయగలిగింది లేదు. తమ మట్టుకు తాము 'కూసున్న కొమ్మను కొట్టుకుండేవాళ్లం గాము' అని తమ నిజాయితీని, చిత్తశుద్ధినీ మనకు విశద పరచాలని వారు చేసే ప్రయత్నం విఫలమవుతూనే ఉంటుంది. ఎందుకంటే వారిది మౌనవేదన.*"37

అడవులను గిరిజనేతరులు నరుకుతుంటే గిరిజనులు చూస్తూ వుండడం తప్ప చేయగలిగింది ఏమీ లేదు. కూసున్న కొమ్మ నరుకుంట్టామా అని తమ నిజాయితీని తెలియజేస్తారు. గిరిజనుల సహజ జీవన చిత్రణ, గిరిజనేతరుల దౌర్జన్యం అవగతమవుతున్నాయి.

కొమరం భీం

కొమరం భీం గోండు తెగవాడు. కొమరం అనేది అతని ఇంటిపేరు. భీముడు అతని పేరు. ఆదిలాబాద్ అడవుల్లో నివసించే ఈ గిరిజనుల్లో ఎన్నో తెగలున్నాయి. గోండు, కొలామ్, పరదాన్, కోయ, అందాల్, చెంచు ఇంకా బిల్లులు అందరూ రెక్కలు వంచి పని చేస్తారు.

సంకెపల్లిలో కొమరం భీం కుటుంబం షావుకార్లు, అడవి అధికార్లతో బాధలు పడ్డారు. భీం తండ్రి చిన్ను విషజ్వరంతో వాతపడి సంకెలపల్లిలో చనిపోయిన తర్వాత కొమురం, చిన్ను తమ్ములు కుర్దు, యేసు సర్దాపూర్ వెళ్ళి పంట పండించారు.సర్దాపూర్ లో పంట చేతికొచ్చే సమయానికి తురక పట్టేదారు సిద్ధిక్ సర్దాపూర్ లోని భూములన్నీ తనపట్టా అని వచ్చాడు. గలాటలో భీం సిద్ధిక్ బట్టతలమీద కొట్టాడు. సిద్ధిక్ చనిపోయాడు. సర్దాపూర్ పోలీసుల కోపానికి బలైపోయింది. సుమారు 15 సంవత్సరాల భీం భయంతో పారిపోయి బలార్షా మీదుగా చాందా చేరుకొని అటునుండి చాయ్ పత్తదేశం (అస్సాం తేయాకు తోటల్లోకి) పారిపోయి కూలిగా అయిదు సంవత్సరాలు బతికాడు. ఈ కాలంలోనే భీంచదవడం రాయడం నేర్చుకోవడంతో పాటు దేశంలోని అప్పటి అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో జరిగిన మన్నెం తిరుగుబాటు గురించి తరచూ తమకు చెప్పేవాడని సూరి చెప్పాడు.

కుర్దు సర్దాపూర్ నాశనమైన తర్వాత పంగడిరాజు జంగుబాయి దగ్గర కౌలు చేసి బతకసాగాడు. యేసు ధనారావేవు వచ్చి మళ్ళీ అడివి నరికి జంగ్లాతువాళ్ళ ఊరు కాలబెట్టగా గూడెం నుండి గూడెం మారాడు. భీం అన్నలు కాకన్ ఘాట్ వెళ్ళి పారేర్లుగా స్థిరపడ్డారు. వాళ్ళ చరిత్ర అంతటితో ఆగిపోయింది. భీం తేయాకు తోటల్లో ఒక తిరుగుబాటులో పాల్గొని నిర్భందింపబడి తప్పించుకొని మళ్ళీ – చందా మీదుగా కాకన్ ఘాట్ చేరి దేవడం లచ్చుపటేల్ దగ్గర నౌకరి కుదిరాడు. లచ్చుపటేల్ కు జంగ్లాతువాళ్ళకు వచ్చిన ఒక తగాదాలో భీం గెలిపించాడు. ఇది మొత్తం గూడాలలోకి పాకిపోయింది.

ఇది ఇట్లా ఉండగా పంగడిరాజుతో కుర్దు వెళ్ళగొట్టబడి ధనోరాలో ఉన్న యేసుదగ్గరకి వచ్చాడు. వాళ్ళిద్దరన్నదమ్ములు తెగించి బాబెఝరి కేంద్రంగా నరకడం ఉద్యమ రూపం దాల్చింది. అప్పుడు ప్రభుత్వం రంగంలోకి దిగి అనేక కేసులు బెట్టి, గూడాలె కాలబెట్టి, పంటలు నాశనం చేస్తూ భయోత్పాన్ని సృష్టించసాగింది. ...అప్పుడు ఆ పన్నెండు గ్రామాల ప్రజలకు ప్రభుత్వంతో వ్యవహరించడానికి నమ్మకమైన వ్యక్తి కావాల్సి వచ్చింది. కుర్దు, యేసు, భీమును తీసుకువెళ్ళారు. రాత పనికి మహదును నియమించుకున్న...కేసుల చుట్టూ తిరుగుతుండగా జనకపురం సాలె పంతులు లాంటి వాళ్ళు ఈ సమస్యను నైజాం నవాబుకు ముఖాముఖి నివేదించుకోవాలని సలహాయిచ్చారు. భీం, రఘు, మహదు హైదరాబాదుకు వెళ్ళి రాజు దర్శనం దొరకక అవమానం పాలై వచ్చారు.

ఈ సారి మరింత సంఘటితంగా నిలబడి మొదటి సారిగా జోడెన్ ఘాట్ లో అడవి అధికార్ల మీద తిరగబడ్డారు. ఆ విధంగా సమస్య ప్రభుత్వానికి, గోండు-కొలాము ప్రజలకు మధ్య యుద్ధంగా రూపుదాల్చింది. ప్రభుత్వం నయానా భయానా గోండు కొలామ్ లను లొంగదీసే ప్రయత్నం చేసింది. భీం సైన్యాన్ని తయారు చేయసాగాడు. చివరి ప్రయత్నంగా ప్రభుత్వం సబ్ కలెక్టరును చర్చలకు

జోడెన్ ఘాట్ కు పంపింది. పన్నెండు గ్రామాలకు విరమించి వలసిందిగా సబ్ కలెక్టరు ప్రతిపాదించాడు. కాని కొమురం భీం పన్నెండు గ్రామాల మీద రాజ్యాధికారాన్ని డిమాండ్ చేశాడు. చర్చలు విఫలమయ్యాయి.

ఇరు పక్షాలు ప్రత్యక్ష యుద్ధానికి తలపడ్డాయి. దాదాపు ఏడు నెలల కాలం నైజాం సైన్యానికి, భీం సైన్యానికి యుద్ధం జరిగింది. చివరికి నైజాం వాళ్ళు మూడు వందలకు పైగా సైన్యాన్ని భారీ మందుగుండు సామాగ్రితో పంపగా అయిదు గంటలు యుద్ధం జరిగింది. చివరకి జోడెన్ ఘాట్ మీదకెక్కిన నైజాం సైనికులు కాల్చి చంపారు. భీం మరణించిన తర్వాత పన్నెండు గ్రామాల ప్రజలు చెల్లాచెదురయ్యారు. తర్వాత ప్రభుత్వం జోడెన్ ఘాట్ పోరాటాన్ని అన్ని రకాలుగా అణచడానికి ప్రయత్నం చేసింది. యదార్థ వస్తు నేపథ్యంగా ఒక గిరిజన వీరుడి కథను రచయిత భూపాల్ చిత్రించారు.

ప్రముఖ గిరిజనవేత్త ఆదివాసి భూసాధన ఐక్యపోరాటకమిటీ కన్వీనర్ సిడాంశంభు కొమరంభీం పై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు.“*అమరజీవి కొమురంభీం అప్పటి నైజాం ప్రభుత్వంతో ఆదివాసులకు భూమి, నీరు, అడవిపై పూర్తి హక్కు వుండాలని వీరోచితంగా పోరాడి తన ప్రాణాలర్పించిన కొమురం భీం అమరుడైనాడు. కాని నేటివరకు అతని ఆశయాలు నెరవేరలేదు. నైజాంతో పోరాడి 64సంవత్సరాలు గడిచినా ఆదివాసులకు భూమి, నీరు, అడవిపై హక్కు ప్రభుత్వం కల్గించడం లేదు.*”[38]

ఆదివాసులకూ భూమి, నీరు, అడవిపై హక్కుండాలని కొమరంభీం పోరాడి మరణించినా, అవి మాత్రం వారికి చేరకపోవడంలో ప్రభుత్వం విఫలమైనట్లు తెలుస్తుంది..

సాహు,అల్లంరాజయ్య కొమరంభీంపై తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. “*నైజాం సామంతరాజుకు వ్యతిరేకంగా, తమ ప్రాంతంలోని సర్వహక్కులు తమకే చెందాలని జోడెన్ ఘాట్ కేంద్రంగా కొమురం భీం నాయకత్వంలో జరిగిన సాయుధ తిరుగుబాటు, అదే కాలంలో భారతదేశంలోని ఇతర అరణ్య ప్రాంతాల్లో చెలరేగిన ఆదివాసుల తిరుగుబాట్లను పోలి ఉన్నది. కాని దేశంలోని మిగతా ఆదివాసుల పోరాటాల చరిత్ర తెలిసినంతగా గోండుల పోరాటాల చరిత్ర సభ్య ప్రపంచానికి తెలియలేదు.*”[39]

కొమరంభీం సాయుధ తిరుగుబాటు, ఆదివాసుల తిరుగుబాటుకు పోలికలున్నా, ఆదివాసుల ఇతర పోరాటాల గురించి లోకానికి తెలియకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

సాహు,అల్లంరాజయ్య కొమరంభీంపై తమ అభిప్రాయాన్ని తెలియజేశారు “*కొమురం భీం లాంటి వీరయోధులు తమ ప్రాణాలర్పించి పోరాడినప్పటికి ఈనాటికి ఆదివాసులకు తమ భూమిపై*

హక్కు దొరకలేదు. గిరిజన ప్రాంతాలలో భూములు సంపాదించిన గిరిజనేతరుల దోపిడి యదేచ్ఛగా సాగిపోతూనే ఉన్న ది."[40]

కొమరంభీం లాంటివాళ్లు పోరాడినా ఆదివాసులకు భూమిపై హక్కుగానీ, గిరిజనేతరుల దోపిడీ నుండి విముక్తిగానీ ఇప్పటికీ లభించకపోవడం బాధాకరం.

ఘర్మజలానికి....ఖరీదు కట్టేషరాబు....?

రతన్ ది కరీంనగర్ జిల్లాలోని కుగ్రామం. రతన్ తాతలు తండ్రులు పాలేర్లుగానే జీవించారు. అందువల్ల రతన్ కూడా పాలేరు. సంవత్సరానికి రెండువేలు అతని జీతం. జీతం పెంచమంటే దొరకి కోపం. ఐదు సంవత్సరాలు తన జీవితంలో ఎలాంటి మార్పు లేకపోవడంతో తనకున్న పొలం, పెంకుటిల్లు, అమ్మి తనఇద్దరు బిడ్డలతో పట్నానికెళ్లి చిన్న గుడిసె వేసుకునేటప్పటికే డబ్బులు అయిపోతాయి. రిక్షాని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తాడు. తన పిల్లల్ని ప్రభుత్వ స్కూల్లో చేర్చాలనకుంటే సీట్లు ఉండవు. ప్రైవేటు స్కూల్లో ఫీజులు చెల్లించలేక పోవడంతో పిల్లలు ఇంట్లోనే ఉంటారు. రిక్షా వేస్తే కొసరి కొసరి బేరం. పట్నంలోని జీవితం కూడా శ్రమ దోపిడీగా కనిపిస్తుంది. ఆకలిని చల్లార్చే డబ్బులు కూడా సంపాదించలేకపోతాడు. శ్రమదోపిడీ మాత్రమే కాకుండా ఒకతను రిక్షాలో మర్చిపోయిన బ్యాగ్ ని తిరిగిచ్చినందుకు, రతన్ దొంగతనం చేశాడని పోలీస్ స్టేషన్ లో అప్పగిస్తాడు. ఇరవై రూపాయలు చెల్లించి విడుదలవుతాడు. రిక్షాలో ముగ్గురు ప్రయాణికుల్ని ఎక్కించుకొని చెమటలు కారుస్తూ ప్రమాదాలు తప్పించుకుంటూ వెళితే ఐదురూపాయలకు మూడున్నర రూపాయలు ఇస్తారు. రిక్షాలో దిగిన చిన్న పిల్లవాడు ఐదు రూపాయలు ఇవ్వమన తండ్రికి చెప్తాడు. పిల్లవాడ్ని తల్లి లోపలకు తీసుకెళుతుంది. ధర్మంగా చిందించే ఘర్మజలానికి సరైన ఫలితం ఎవరు చెల్లించగలరు ?. రతన్ నిరాశతో వెళ్లిపోతాడు.

పేదరికం కారణంగా పల్లెల్లోవున్న చిన్నఇల్లు పొలం అమ్మి, పట్నంలో బాగా బతకవచ్చు అనుకున్న లంబాడీ వ్యక్తికి శ్రమదోపిడి కనిపిస్తుందే కాని, శ్రమకు తగిన ఫలితంలేదని రిక్షా శ్రామికుడి శ్రమని వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

నిర్ణయం

వయస్సు మీద పడిన వ్యక్తి శీడంగన్ను. ఇతను ఆకలితో పరికిపండ్లు తింటూ, పశువుల్ని మేపుతూ ఉంటాడు. ఒకరోజు చిరుతపులి ఇతని మీదకు వచ్చి ఎద్దును పట్టుకుంట్టుంది. ముసలివాడైన గన్ను ఏమీ చేయలేక అలా చూస్తుండిపోతాడు. ఒకవైపు చౌకిదార్లు చేస్తున్న అన్యాయానికి ఇప్పుడు చిరుతపులి చేస్తున్న దౌర్జన్యానికి అతని మనసు బాధపడుతుంది. ఇంటికి రాగానే గాగురతో జరిగిన

విషయాన్ని చెప్తాడు. ఆ మాటలు విన్న అతని భార్య లక్ష్మి బాధపడుతుంది. తినడానికి జొన్నలు కూడా లేక బాధపడుతుంటే చౌకిదార్లు పెట్టే బాధలను భరించలేకపోతారు.

ఆ గూడెం పెద్దలు గాగురు, మల్కు, కేసు, ఇంకా ఆ గూడెంలోని వారందరితో అందరూ కలిసి వుండాలని నిర్ణయించుకుంటారు. గూడెంలోకి ఎవర్నా వస్తే తరిమి కొట్టాలనీ, ప్రభుత్వానికి పన్ను చెల్లించకూడదనీ, తరతరాలుగా సర్కారు తరిమినా ఇక్కడే వుండి పన్ను చెల్లిస్తున్నాం కాబట్టి దున్నే వానికి భూమి కావాలని, మనమే భూమిని సాధించాలని అనుకుంటారు. నెగడు (మంట)లా ఆ గూడెం వాళ్ళందరు మండిపోతారు. నెగడు చుట్టూ అందరూచేరి కలిసిమెలిసి ఉండాలని నిర్ణయించు కుంటారు. దున్నేవానికి భూమి దక్కాలని నినాదాలతో గిరిజనులు చైతన్యంతో తిగుబాటు దిశగా కొనసాగుతారు.

పటార్ కు కొద్ది దూరంలోవున్న గూడెంలో నాలుగు గుడిసెలున్నాయి. అక్కడి గిరిజనులు భూమి ఎక్కువ లేక పశువులను మేపుతూ, పట్వాలకు, చౌకిదారులకు లంచం ఇస్తూ, ప్రభుత్వానికి పన్ను కడుతూ ఉన్నప్పటికీ భూమి గిరిజనుల సొంతం కాకపోవడంతో గిరిజనులందరూ కలిసి పన్ను చెల్లించకూడదని నిర్ణయించుకుని, దున్నేవానికి భూమి దక్కాలనే చైతన్యాన్ని గిరిజనులు పొందిన తీరును వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

పనిపిల్ల

గిరిజనులు నివాసముంటున్న కొండప్రాంతంలో గిరిజనేతరులు తట్టాబుట్టలతో వచ్చి, నివాసాలు ఏర్పరచుకుని, కొన్ని రోజుల్లో షావుకార్లుగా మారి ఎప్పటి నుండో అక్కడే వినసిస్తున్న గిరిజనులను వారి అంగడి, పిండిమిల్లు, ఆయిల్ మిల్లులలో పనిపాటలకు ఉపయోగించు కుంటున్నారు. అలాంటి వారిలో యశోదమ్మ కుటుంబం ఒకటి. ఈమె భర్త రాజకీయంలో పలుకుబడి బాగావుంది. ఈమె తమ్ముడు కృష్ణారెడ్డి . ఇతని స్నేహితుడు మహేంద్ర పనిపిల్ల కావాలంటే గిరిజనుల అమ్మాయి కావాలంటే తీసుకుపోవడానికి యశోదమ్మ ఇంటికి వచ్చివుంటాడు. మహేద్ర భార్య ఉద్యోగం చేస్తుంటుంది. అతని భార్య ఎప్పుడూ అతనిపై గొడవ పడుతుంటే పనివల్ల విసుగ్గా ఉంటుందేమోనని పనిపిల్ల చేదోడువాదోడుగా ఉంటే సమస్య పరిష్కారమవుతుందని భావిస్తాడు. యశోదమ్మ పిండిమిల్లులో నాయకపు తెగకి చెందిన శివయ్య, అతని తల్లి పని చేస్తుంటారు. తల్లిదండ్రులను కోల్పోయిఆకలితోఅలమటిస్తున్నమనవరాలినిదక్కించుకోవడంకోసం యశోదమ్మను ఏదైనా పని ఇప్పించమని ఆశతో బతిమాలుతాడు. యశోదమ్మ తమ్ముడు మహేంద్రని శివయ్య గూడెంకి తీలికెళ్లి ఆకలితో అలమటిస్తున్న ఎండిపోయిన బలహీనమైన ఒక అమ్మాయిని చూపిస్తాడు. మహేంద్ర ఆ పిల్లని తీలుకుపోవాలని నిశ్చయించుకుంటాడు.

ఆకలి దరిద్రంతో దుర్భర జీవితం సాగిస్తున్న వారికి అన్నల అండ దొరికింది. గిరిజనులందరు ఏకమై శ్రమదోపిడి చేసిన షావుకార్ల ఇళ్లపై దాడిచేసి ఇళ్లు కొల్లగొడతారు. ఆ సమయంలో మహేంద్ర మోల్కొని చూస్తాడు. దోపుడీ చేయడానికి వచ్చిన వాళ్ళలో పనిపిల్ల కూడా ఉంటుంది.

దారిద్ర్యంలో మునిగి తేలుతున్న గిరిజనులు వారి పిల్లలు భూస్వామిక వర్గంపై తిరుగుబాటు చేసి తిండిగింజలు సంపాదించుకొన్న తీరును వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

పుడింగి

నక్కలోళ్లు నెల్లూరు ఆత్మకూరు బస్టాండు రైల్వే గేటు పక్కన నివాసముంటారు. స్త్రీలు, పురుషులు పూసలు, పిన్నులు అమ్ముకుంటూ పక్షుల్ని వేటాడుతూ జీవిస్తుంటారు. మంగళూరు సింగు భార్యదబాబాయి. వీరికి ముగ్గురు పిల్లలు. పెద్ద కుమార్తె నెల్లూరు బాయి. తర్వాత ముగ్గురు పిల్లలు పురిట్లోనే చనిపోతారు. అందగత్తె అయిన నెల్లూరుబాయిని టేసిన్ సింగ్ ఐదు వందలు ఖర్చు చేసి పెళ్లి చేసుకుంటాడు. వీరి కుమార్తె సుజి. ఈమెకు యుక్తవయస్సురాగానే మేనమామ కావల్ కారికిచ్చి పెళ్లి చేస్తారు. వీరి పాప నగ్మా. ఈమెకు ఆరో కాన్పు. పదివేల ఖర్చుతో బతికుంటుంది. ఆమె తన తల్లిదండ్రులు అప్పుచేసి బిడ్డను బతికించారని ఆడబ్బు చెల్లించి తనను, బిడ్డను తీలుకెళ్లమని భర్తను అడుగుతుంది. కావలే కార్ రెండువేలు చెల్లించి నగ్మాను తీసుకెళ్లతాడు. ఆడదానికి అంత బెట్టువుంటే మగవాడికి ఎంత బెట్టుండాలని కావల్ కార్ సుజీని తీసుకుపోడు.

నాగరికులైన స్త్రీలవలే ఉండాలని సుజీ అట్టతీసుకుని అమ్ముకోవడానికి వెళ్ళదు. దబాబాయి అట్ట తీసుకుని జీవించాల్సిందేనని, ఎవరూ పోషంచరని చెప్తుంది. దబాబాయి చెల్లెలు జలకన్య భర్తను వదిలేసి అక్కభర్త మంగళూరి సింగ్ తోఉంటుంది. అతను దబాబాయితో పలకపోవడం వల్ల దబాబాయి తన పోషణ తను చూసుకోవాల్సిందే. దబాబాయిని అన్న వరసైన నెల్లనేరం, వదిన హంస ఓదారుస్తారు. నెల్లనేరం కొడుకైన ఎతిరాజా జలకన్య కూతురు మ్రనాలిని పెళ్లి చేసుకుంటాడు. ఇతను జంతువుల బొమ్మల తయారి నేర్చుకుని సొంతంగా బొమ్మలు తయారుచేసి అమ్ముకుంటాడు. ఆదాయం బాగా వస్తుంది. ఇతనికి సుజీ అంటే ఇష్టం. కావల్ కార్ కి పదిహేనువేలు డబ్బు ఇచ్చి సుజీని పొందాలి అనుకుంటాడు. కావల్ కార్ డబ్బులు తీసుకుంటాడు. సుజీని మద్రాసు వైపు వెళ్లే రైలు ఎక్కించమని చెబుతాడు. వాళ్ల ప్లాను తెలుసుకుని సుజీ కొడుకు కూతురుతో అట్ట తీసుకుని వెళ్లిపోతుంది. దబాబాయి పొద్దున్నే లేచి, సుజీతో పాటు అట్టలేకుండటం చూసి ఎక్కడో ఒకచోట పూసలు, దబ్బనాలు అమ్ముకుంటూ జీవిస్తుంటుందని తృప్తి చెందుతుంది.

నక్కలోళ్లు పేదరికం, మూఢనమ్మకాలు, శిశు మరణాలు, పోషకాహారలేమి, బతుకు దెరువు కోసం పడుతున్న బాధలనుండి విడుదల పొందాలనుకున్నా పొందలేని స్త్రీ వ్యథను వస్తు నేపథ్యంగా రచయిత్రి చిత్రించారు.

బతుకాకు

రాముడు కొడుకు సిమ్మడు. అక్క సింతల్లి. వీరితోపాటు పదిహేను మంది తునికాకు కోయడానికి వెళతారు. సింతల్లి ఆకు కోస్తున్న పొద దగ్గరకి ఫారెస్టు అధికారి వచ్చి ఆకు కోయకూడదని అంటాడు. ఒంటరిగా ఉన్న సింతల్లి మీద చేయి వేయబోతాడు. రాముడు వెటనే సింతల్లి దగ్గరకు వస్తాడు. ఫారెస్టు అధికారిని ఆకు కోసినందుకు శిక్షించవద్దని ఇప్పటికు వదిలేయమని బతిమాలుతాడు. ఫారెస్టు అధికారి బతిమాలుకున్నా కనికరించడు. రాములు ఫారెస్టు అధికారిని ఎదిరించి, అతని చేతుల్ని తాడుతో కట్టి రాముడు, సింతల్లి ఆకు తీసుకుని అడవి నుండి బయట పడాలని బయలుదేరతాడు. ఆకు సేకరించడానికి వచ్చిన పోలమ్మ భర్త సీతయ్యను పాము కుడుతుంది. అందరు తలమీద మోపులు కిందపెట్టి వివిధ రకాల పసర్లు వేస్తారు. రైలు వెళ్లిపోతుందని హడావుడిగా ఆకులు రైలులో వేసుకుని ఇంటికి చేరతారు.

ఆకుని రాత్రి అందరు కట్టలు కట్టి కాంట్రాక్టరు దగ్గరకి తీసుకెళతారు. కాట్రాక్టరు కట్టలు వంద అయితే తొంభై అని తప్పు లెక్క చెప్తాడు. సిమ్మడు లెక్క సరిగా చేయమని , ఆకులు బాగా లేకుంటే తీసేయమని శ్రమని దోచుకోవద్దని అడుగుతాడు. సిమ్మడు ఎదిరించాడని, కాంట్రాక్టరు అన్యాయాన్ని ఎత్తి చూపాడని, ఆకులు వెనక్కితీసుకుని వెళ్లమంటాడు. సిమ్మడు తన తోటివాళ్లందరిని ఆకులు అమ్మవద్దని సరిగా లెక్కిస్తేనే కాంట్రాక్టరుకు ఇవ్వండని అంటాడు. ఆకు అమ్మాలను కున్నవారందరు గొడవ ఎందుకు సర్దుకుపోదామంటారు. అంతలో ఎక్కడి నుండో ఇద్దరు వ్యక్తులు కాగితాలు పట్టుకొని వచ్చి అక్కడున్న వారికిస్తారు. సమస్య ఏమిటని పరామర్శిస్తారు. సిమ్మడ్ని ,పోర్టు చేస్తూ, గుమస్తాని సరిగా లెక్కించమని, వాళ్లు ఆకులు తెస్తేనే మీ ఉద్యోగాలు ఉంటాయంటాడు. గుమస్తాలు కాంట్రాక్టరులకు తెలిస్తే ప్రమాదమని భయపడతారు. గుమస్తాలు తునికాకు కట్టలు సరిగా లెక్కిస్తారు. ఆ ఇద్దరు వ్యక్తులు తునికాకు రేటు పెంచాలని మీటింగు ఏర్పాటు చేసుకోవాలని, ఆ మీటింగుకి అందరూ రావాలని చెప్పి వెళతారు. తునికాకు తెంపే శ్రామికులు అందరు కలిసి తునికాకు రేటు పెంచమని అడుగుతారు. ర్యాలీలో తిరుగుతారు. నాలుగరోజులు తర్వాత కాంట్రాక్టర్లు కట్టకు అర్థరూపాయి లెక్కన ఇవ్వడానికి ఒప్పుకుంటారు. తునికాకు రేటు పెరిగినందుకు ఆనందిస్తారు.

తునికాకు సేకరణకు అడవికి వెళతారు. ఆకుని తెంపుకుంటారు. రాములు చేతులు కట్టేసిన అటవీ అధికారి కనిపిస్తాడు. ఆ అధికారి చూస్తే శిక్షిస్తాడని ఆకులు మూటలు నెత్తిన పెట్టుకుని

పరుగందుకుంటాడు. మూటలు బరువు వల్ల వయస్సులో ఉన్నా వాళ్లు నడవలేక అలసిపోతారు. రాములు నీరసించి దాహంతో ఎండ తీవ్రతకి పడిపోతాడు. దగ్గర్లో ఎక్కడా నీళ్లు దొరకవు. సిమ్మడు దగ్గర్లో ఉన్న మామిడి పిందెలు తెంపి రసం తీసి తండ్రి నోట్లో పిండుతాడు. రాముడు దాహం తీరి జీవం వస్తుంది. మళ్లీ ఆకు బస్తాలు నెత్తి నేసుకుని కదులుతున్న రైలు బండిని అందుకుంటాడు. సిమ్మడు వేగం హెచ్చిన రైలు బండిని ఎక్కలేక పట్టాలపై పడిపోతాడు. రైలు ఆపి సిమ్మడ్ని ఆసుపత్రికి తీసుకుపోతారు. సిమ్మడు మంచంలో ఉంటాడు. సిమ్మడికిచ్చి పెళ్లి చేయాలనుకున్న సింతల్లి అక్క కూతురు సరస సపర్యలు చేస్తుంది. ఆకులు అమ్మగా వచ్చిన డబ్బు కొడుకుని మంచం నుండి లేపడానికి వైద్యానికి సరిపోతాయి. రాముడు బస్తా తీసుకొని ఆకుకోసం బయలుదేరతాడు. పేదవాళ్ల జీవితాలు ఎన్ని ఇబ్బందులు వచ్చినా పని చేయడం ఆపరు. పని చేస్తూనే ఉంటారు.

పేదరికం పొట్టకూటికోసం చేసే ప్రయత్నాలు , ప్రాణాలతో చెలగాటమాడుతున్న తీరును వస్తు నేపథ్యంగా చిత్రించారు

లక్ష్మీనారాయణగారు తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*పేదోడి బతుకే పెమాదం. పెమాదాలకి జడత్తే సిటం బతకలేం. పేదరికమూ, పెమాదమూ నేస్తరికం గట్టినాయి గావాల! వొకటిపోతేగాని, మరికొటి వొదల్దు. అంకదాక పెమాదాల్తోటి పందెమేసి బతికీడమే మనకి మిగిలిన తోవ!*"[41] అని బతుకాకు కథలో శ్రమజీవుల జీవిత చిత్రణ గావించాడు గౌరునాయుడు

పేదవారి జీవితం ప్రమాదకరం. ఒక ప్రమాదం తప్పితే మరో ప్రమాదం పొంచివుంటుంది. ప్రమాదాలతో బతుకీడుస్తూ శ్రమించడం గిరిజనుల జీవితం. వీరి జీవితాలు ఎప్పటికిమారేనో వేచి చూడాలి.

బియ్యం

ఎరుకల తెగకి చెందిన పాపమ్మ రోజంతా బుట్టలల్లి కుటుంబ పోషణకు పాటుపడుతుంది. ఆమె భర్త తమ్మయ్య తాగుడుకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోడు. వీరికి ఇద్దరు మగ పిల్లలు. కూతురు సరస్వతి. పనికిపోయి సంపాదించిన దాంతో జీవితం అరకొరగానే సాగుతుంది. తల్లికి సరస్వతి చేదోడు వాదోడుగా ఇంట్లో పనులు చేసిపెడుతుండి. పాపమ్మ బుట్టలల్లి సాయంత్రం అయ్యాక పందుల్ని గూటికి తోలుతుంది. అన్నం వండటానికి బియ్యం ఉండవు. బియ్యంకోసం నాలుగైదిళ్లు తిరిగి అడుగుతుంది. చివరికి ఈరమ్మ దగ్గర సేరు బియ్యం బదులు తెచ్చి వండుతుంది. అన్నంలోకి చింతపండు తొక్కు గంజి వేసుకొని తిని పడుకుంటారు. రేపటికి బియ్యం ఎలా తేవాలి, పిల్లల ఆకలి ఎలా తీర్చాలని పాపమ్మ ఆలోచిస్తుంది.

పాపమ్మ సరస్వతి అనారోగ్యం పాలైనప్పుడు నారాయణ రెడ్డి దగ్గర పుస్తె కుదువ పెట్టి యాభై రూపాయలు తెచ్చుకుంది. నారాయణ రెడ్డిని కుదువ పెట్టిన పుస్తెపై మళ్లీ యాభై రూపాయలు ఇమ్మని అడుగుతుంది. అతను వస్తువును అమ్మేశానని,ఆ వస్తువుపై తమ్మయ్య తాగుడికి డబ్బు తెచ్చుకున్నాడని, వస్తువు ఖరీదు కంటే ఎక్కువ డబ్బు బాకీ ఉన్నాడనే విషయాన్ని చెబుతాడు. పాపమ్మ బదులుగా బియ్యం ఎవరిని అడగాలన్నదే ఆమె ముందున్న ప్రశ్న.

తాగుడుకు బానిసైన భర్త చాలీచాలని సంపాదనతో కుటుంబ భారాన్ని మోస్తున్న స్త్రీ పూట గడవడానికి పడుతున్న కష్టాల తీరు వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

యాడి

విమల, రాజేంద్ర భార్యాభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు. పెద్దమ్మాయి చంద్రిక పాఠశాలకు వెళుతుంది. చిన్నమ్మాయి మూడు నెలల పాప. విమల అత్త జానకమ్మ. ఈమెకు చాదస్తమెక్కువ. ఎప్పుడు పూజలు పునస్కారాలు చేస్తుంటుంది. విమల ఉద్యోగంలో చేరడానికెళితే పాపని చూసుకోవడానికి ఎవరన్నా ఉంటే బాగుటుందని తల్లి సక్కుబాయి చెప్తుంది. సక్కుబాయి ఇంటి ముందు ఖాళీ స్థలంలో వున్న లంబాడీ కుటుంబంలో ఐదుమంది సంతానం. యజమాని తాగుబోతు. ఇద్దరు ఆడపిల్లలు బయట కూలిపని చేసి సంపాదిస్తారు. అయినా అవి కుటుంబ పోషణకు సరిపోవు. మూడో అమ్మాయి పేరు చిట్టి. సక్కుబాయితో విమల ఇంటికి పంపిస్తుంది. చిట్టిని చూసి విమల పది సంవత్సరాలమ్మాయని బాధ పడుతుంది. ఆ అమ్మాయికి నెలకి రెండు వందల రూపాయలు ఇచ్చేలా పనిలోపెట్టుకుంటారు.

విమల అత్త జానకమ్మ చిట్టి కడిగిన గిన్నెల మీద నీళ్ళుచల్లి తీసుకుంటుంది. జానకమ్మ చిట్టి పట్ల అంటరానితనం పాటించేది. చిట్టి పనుల భారం వల్ల తల్లికి దగ్గరవ్వాలని అనుకుంటుంది. విమల కుమార్తె చిన్నపాప కాళ్లలో సూదులు గుచ్చి దెబ్బలు తింటుంది. అలా అయినా తనను పంపించేస్తారని అనుకుంటుంది. స్నాన్లు, చిల్లర డబ్బులు దొంగిలించేది. జానకమ్మ మాత్రం చిట్టి బట్టలన్ని వెతికి పెట్టేది. తల్లిని చేరుకోవాలన్న ఆలోచన వల్ల చిట్టి ఇలా చేస్తుందని విమల చిట్టిని ఇంటిక పంపాలని నిశ్చయించు కుంటుంది. చిట్టి వార్తాపత్రికలో వచ్చిన లంబాడీ స్త్రీ బొమ్మను తీసి దాచిపెట్టుకుంటుంది. ఆ కాగితాన్ని జానకమ్మ చూసి డబ్బులు దొంగిలించిందేమోనని చిట్టి సంచిని సోదా చేస్తుంది. లంబాడి స్త్రీ ఫోటో తప్ప ఏమీ ఉండదు. చిట్టి అమ్మకావాలని ఏడుస్తుంది. విమల చిట్టిని ఓదార్చి పాపకోసం పాట పాడిస్తుంది. పాటలోనే తనకు తల్లి కావాలని ఏడుస్తుంది. విమల చిట్టిని తల్లి దగ్గరకే పంపడానికి నిర్ణయించు కుంటుంది.పేదరికం తల్లిబిడ్డను వేరుచేసింది.

పేదరికం కారణంగా ఒక లంబాడీ కుటుంబం పదేళ్ల పాపను ఉద్యోగస్తుల ఇంట్లో పని చేయడానికి పెడతారు. అక్కడ ఆ పాప పడే కష్టాలు, తల్లిని చేరుకోవడానికి చేసే ప్రయత్నాలను కథా వస్తువుగా రచయిత గ్రహించారు.

ప్రముఖ రచయిత జూకంటి జగన్నాధంగారు 'బచ్చేదాని' గ్రంథంలో 'పెద్ద దర్వాజ' వ్యాసంలో యాడి కథకు, సంటిది కథతో పోలికను ఇలా తెలియజేశారు. "'*యాడి ఇండ్లలో వుండే పనిపిల్ల చిట్టిపైన విమల సానుభూతి– చిట్టి ఉండలేనితనం. చిన్న బోవడం వస్తువు అయితే– 'సంటిది' లో ఇల్లిల్లు తిరిగి పనిచేసే బాలమణి నేపథ్యంలో పత్తిరైతుల ఆత్మహత్య, రైతు జీవితం భూమి నుంచి దూరం చేసిన విధం పనిపిల్ల పనిలో కొనసాగాల్సిన అనివార్యత హృదయ విదారంగా తలుక్కున మెరుస్తుంది. ఆ రెండు కథలు శ్రామికస్త్రీ సమీప బతుకుల్ని పుక్కిట పట్టాయి– మంచి కథలు.*" [42]

యాడి కథలో పనిపిల్లపై విమలకు సానుభూతి, చిట్టి ఉండలేనితనం, చిన్నబోవడం వస్తువు. సంటిదిలో పత్తిరైతుల ఆత్మహత్య, రైతు జీవితం, పనిపిల్ల పనిలో కొనసాగాల్సిన అనివార్య పరిస్థితులు కథా వస్తువని ఆయన అభిప్రాయపడ్డారు.

రక్తపింజెర

సిర్ పూర్, కాగజ్ నగర్ కాగితపు మిల్లులకు గోండులు కొండనుండి కలప అందిస్తుంటారు. కలప కంపెనీలకు సరఫరా చేయడానికి వీలుగా కొండమీద రోడ్డు వేస్తుంటారు. కలప కొట్టడానికి, రోడ్డు వేయడానికి కూలీ రేటు చాలా తక్కువగా ఉంటుంది. ఇందులో స్త్రీ, పురుషుల కూలీ రేటులో చాలా తేడా ఉంటుంది. మగవారి కూలీ 4.50 పై, ఆడవారి కూలీ 3.50 పై. చాలీచాలని డబ్బులతో గోండులు కష్టపడుతుంటారు. ఈ గోండులలో శిడాంశిత్రు కుటుంబ ఒకటి. ఇతని భార్య మల్కుబాయి. వీరికొక కూతురుంటుంది. వీరు తినడానికి తిండిలేక, కట్టుకోవడానికి బట్టలు లేక, చలికి కప్పుకోవడానికి దుప్పటి కూడా లేక జీవిస్తుంటారు. శిడాంశిత్రు భార్యకు చీరైనా కొనివ్వాలని బొంగు కొట్టించే సూపరు వైజరు దగ్గర వందరూపాయలు అడ్వాన్సు తీసుకొని సంతకెళ్లి చీరతెస్తానని భార్యకు చెప్తాడు. మల్కుబాయు కూతురితో కలిసి రోడ్డు పనికి వెళ్తుంది.

ముందుగా అడ్వాన్సు తీసుకున్న కుటుంబం నుంచి ఇద్దరు కూలీలు రావాలి. అలా రాకపోతే సూపర్ వైజర్ శర్మ చేతిలో తిట్టులు, తన్నులు ఉంటాయి. శిడాంశిత్రు ఉండా గూడేనికి చెందిన జగ్నాక బొజ్జు జ్వరంవల్ల రోడ్డు పనికి రాకపోతే శర్మ అతనిని పిలిపించి బాగా తిట్టికొడతాడు. అతను ఆ దెబ్బలకి పడిపోతాడు. అడ్వాన్సు తీసుకొని రాకపోతే అదే శిక్షని శర్మ అందరినీ బెదిరిస్తాడు. అతన్ని ఎందుకు కొట్టారని మల్కుబాయి కూతురు అడిగిన ప్రశ్నకి సమాధానం ఎవరు చెప్పక ఎవరి పనిలో వారుంటారు. ఇంతలో కూలీలందరు రోడ్డు వేయడానికి అడ్డంగా ఉన్న పెద్ద బెడని తొలగిస్తారు.

దానికిందున్న రక్తపింజెర మల్కు బాయిని కుడుతుంది. పర్ధాన్ లు పసర్లుపోసి మంత్రాలు చదువుతారు. పాములవాడిచ్చిన తాజాబు (ఆమ్లం) తెస్తారు. దాన్ని శర్మ చూడాలని ఎడమచేతిపై పోసుకోవడంతో అతని చేయి పుండవుతుంది. మందు అందక మల్కు బాయి మరణిస్తుంది.

రోడ్డుపని చేస్తున్న దాదాపు 200 మంది కూలీలు డబ్బుల కోసం సూపర్ వైజర్ శర్మ ఇంటికి వెళతారు. ప్రకటించిన కూలీ రెటు ఇవ్వకుండా డబ్బిచ్చే సమయానికి మోసం మగ కూలీలకు నాలుగు రూపాయలు, ఆడకూలీలకు మూడు రూపాయలు ఇవ్వబోయిన శర్మని ఇది అన్యాయం అని శిడాంశిత్రు ఎదురిస్తాడు. గోండులందరూ కలిసి ఒక సంఘంగా ఏర్పడి పనిబందు చేస్తారు. శర్మ బందు విరమింపచేయాలని, గోండులు తనమీద విషప్రయోగం చేశారని వారని శిక్షింపమని పోలీసులకు ఫిర్యాదు చేసి లంచమిస్తాడు. పోలీసులు గూడెంమీద పడి నక్సలైట్లకు ఆశ్రయమిస్తున్నారనే నెపంతో కనపడ్డ ప్రతివ్యక్తిని కొట్టి పోలీసుస్టేషనుకు తరలిస్తారు. శిడాంశిత్రు కూడా పోలీసు కస్టడీలోకి వెళతాడు.

పేదరికం వల్ల కుటుంబాన్ని పోషించుకోడానికి పనికి వెళ్లిన స్త్రీ, పురుషులు పడుతున్న కష్టాలనూ, గోండులు కష్టార్జితాన్ని కథా వస్తువుగా తీసుకొని రచయిత కథ రాశారు.

సుగాలీ కుటుంబం

అడవిలో నివసించే సుగాలీ కుటుంబంపై చెంచులు దోపిడీలు, దొంగతనాలు చేస్తున్నారని దయతలచి ఇంటి వసారాలో ఆశ్రయమిస్తారు.ఈ సుగాలీకుటుంబం, అటవీ పర్యవేక్షణాధికారి మునుస్వామి ఇంటికి సమీపంలోనే ఉంటుంది. మునుస్వామి ముక్కు సూటి మనిషి అనిఅందరు అంటారు. కాని లంచాలు తీసుకుంటాడు.

అడవిలో ఆకు తెంపినా, చెట్టుకొట్టినా కేసు నమోదు చేసేవాడు. మునుస్వామి కొద్ది రోజుల్లోనే అత్యధిక కేసులు నమోదు చేసిన ఖ్యాతి సంపాదించుకున్నాడు. ఒక కంసాలి బండి చక్రానికి ఆకు ఇగిరి పోయిందని, అడవిలో నల్లమద్ది కట్టె కొట్టినందుకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష వేశాడు. సుగాలీ కుటుంబం యజమాని రూపల్ నాయక్, చంద్రి అడవికిపోయి పాలపళ్ళు, దేవదారుకూర తీసుకుని మధ్యాహ్నం ఇంటికి వచ్చేవాళ్లు. మధ్యాహ్నం కొర్రన్నం తినేవాళ్ళు. కొద్దిరోజులకు ఆ ఆహారం కూడా లభించలేదు. కరువు వచ్చేసింది. కరువు సమయంలో అడవిలో లభించే చింతగింజలు, ఈతగింజలు బూడిదలో కలపుకొని ఆహారంగా తీసుకునేవారు. ఒక్కోరోజు దేవదారుఆకుతో ఈత గింజల పొట్టుతో కడుపు నింపుకునేవారు.

రూపల్ నాయక్ దేవదారు ఆకులు తెంపుతుంటే, దేవదారు కట్టె విరిచాడని మునుస్వామి అరెస్టు చేస్తాడు. చంద్రి, రూపల్ నాయక్ అడవి కి వస్తాడని ఎదురు చూస్తుంది. చంద్రి ఒక్కటే బిడ్డల ఆకలి తీర్చలేకపోతుంది.పెద్దబిడ్డకు తర్వాతపిల్లని అప్పజెప్పి చిన్నపిల్లను చంకనేసుకొని తెల్లకొండల్లో

బంధువులున్నారని వెళ్లిపోతుంది. మిగిలిన నలుగురు పిల్లలు తల్లిదండ్రులు తిరిగిరాకపోవడం వల్ల నలుగురు నాలుగు దిక్కులకు వెళ్లిపోతారు. ఆతలితో చనిపోతారు. నాలుగు సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చిన రూపల్ నాయక్ కు భార్యాబిడ్డలు కనిపించరు. చుట్టుపక్కల వాళ్లు చెప్పిన సమాచారం ప్రకారం తెల్లకొండల్లోకి వెళ్లిన భార్య ఎక్కడా కనిపించదు. సుగాలీ కుటుంబం ఆకలి మంటలతో అంతరించిపోతుంది.

మునుస్వామి భార్యకు, ఇద్దరు పిల్లలకు విషజ్వరాలుసోకి మరణిస్తారు. లంచాలు తీసుకుంటున్నాడని మునుస్వామిని ఉద్యోగం నుండి తొలగిస్తారు. ఒంటరిగా సొంత ఊరికి వెళతాడు. ఆదరించేవాళ్లు ఎవరూ ఉండరు. మునుస్వామి చేసిన అన్యాయపు సంపాదన వల్ల ఆయన కుటుంబం నశించిపోతుంది.

సుగాలీ కుటుంబం పట్ల ఫారెస్టు అధికారులు అనుసరించిన తీరు, గిరిజనేతరులు అన్యాయంగా సంపాదించిన దానికి బతికుండగానే శిక్షిపబడిన తీరు, సుగాలీ కుటుంబం ఆకలి మంటలతో అంతరించిన తీరును వస్తువైవిధ్యంగా రచయిత చిత్రించారు.

3.11. ప్రకృతి వైపరీత్యాలు కథా వస్తువు

ప్రకృతి మానవుని మనుగకు ప్రధాన ఆధారం. అయితే ప్రకృతి వైపరీత్యాలు మానవుని మనుగడకు హాని చేకూరుస్తున్నాయి. భూకంపాలు, వరదలు, తుఫాన్లు వచ్చినప్పుడు గిరిజన జీవితం స్తంభించిపోతుంది. గిరిజనులు అడవిలో నాగరిక సమాజానికి దూరంగా నివసించడం వల్ల పునరావాస కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నారు. అడవుల్లో వర్షపాతం ఎక్కువ. వర్షపునీరు పోవడానికి కాలువలు లేకపోవడం వల్ల గిరిజనులు నివసిస్తున్న గూడేల మీదుగా ప్రవహిస్తాయి. తినడానికి దాచుకున్న ధాన్యం, కుండా,తట్టా బుట్టా అన్నీ వరదల్లో కొట్టుపోతాయి. అస్థినష్టమేకాక ప్రాణ నష్టం జరుగుతుంటుంది. ప్రకృతి కన్నెర్ర చేస్తే గిరిజనుల జీవితాలు అల్లకల్లోం అవుతాయి.

వరద ప్రాంతాల్లో గిరిజనులను రక్షించాలని వెళ్లే అధికారులు వరద ముప్పుకు గురైన ప్రాంతానికి చేరుకోవడానికి పడిన కష్టాలు, ప్రాణాలు కోల్పోతున్న వారిని రక్షించలేకపోవడం, నష్టపరిహారం చెల్లించ లేకపోవడం వరద ముప్పుకు గురైన భద్రాచలం గోదావరి వరదలలో చిక్కుకున్న ప్రాంతవాసుల ప్రత్యక్ష కథనాలు గిరిజన కథలు చిత్రించారు.

ఇటూ కిన్నెరసాని– అటూ కిన్నెరసాని

భద్రాచలంలో వరద తీవ్రత ఎక్కువగా ఉంది.గిరిజనులు ఇక్కడ నివసిస్తున్నారు. వీరిని రక్షించాలని ఐ.టి.డి.ఎ.అధికారి,జాయింట్ కలెక్టర్ శ్యాంబాబు, కలెక్టరు శ్రీకృష్ణారావు ప్రయత్నిస్తారు. పాలవంచ, నాగారం, భూర్గపాడు, ఉప్పేరు మొదలైన గిరిజన ప్రాంతాల్లో నీటి ఉధృత పెరిగిపోయి

ఉంది. నాగారం బ్రిడ్జి మీద నుండి బయలు దేరాలి. బ్రిడ్జిని దాటితే నీటి ప్రవాహం ఉంది. భద్రాచలంలోని గిరిజనులు ప్రమాదంలో ఉన్నారు. బ్రిడ్జి మీద వెళితే 28 కి.మీ.లో వెళ్ళవచ్చు. బ్రిడ్జిపై నీటి ప్రవాహం ఉధృతంగా ఉంది. ప్రయాణం చేయడానికి అనుకూలంగా లేకపోవడం వల్ల ఎక్కువ దూరం అయినా వేరే రూటు మీద వెళతారు. అరగంట ప్రయాణం 18 గంటలు పడుతుంది. వరదలు వచ్చినప్పుడు గిరిజనుల పరిస్థితి ఎంతో భయాందోళనలతో కూడి ఉంటుంది.

అడవుల్లో నదీ తీరంలో నివసించడంవల్ల గిరిజనులు ప్రకృతి వైపరీత్యాల వల్ల అడవుల్లో చిక్కుకుంటున్నారు. వారిని ఎవరు కాపాడలేని పరిస్థితి, వారికి ఎటుచూసిన నీటి ప్రవాహమే కనిపిస్తున్న తీరును రచయిత కథావస్తువుగా గ్రహించి, గిరిజనుల దీనస్థితిని చిత్రించారు.

రోడ్డు మీద లాంచీ! ఆకాశవాణి నందిగామ!!

ఏటూరునాగారం గిరిజనఐ.టి.డి.ఎ.ప్రాజెక్టు అధికారిగావిద్యాసాగర్, ఏ.వో. సత్యనారాయణ, సీసీ హనుమంతరావు, జీపు డ్రైవరు జగదీష్, హైదరాబాద్ నుండి వచ్చిన శ్రీనివాస్ అందరు కలిసి జీపులో బయలుదేరారు. 1986 సంవత్సరంలో గోదావరి వరద తీవ్రత చూసి ఖమ్మం జిల్లా కలెక్టరు కృష్ణారావు రాసిన పుస్తకాన్ని మార్గ దర్శకంగా తీసుకున్నారు. వర్షం పడుతూనే ఉంది. ప్రాజెక్టు అధికారి సహాయ చర్యలు చేపట్టాల్సింది కూనవరం. కూనవరం మరీ పల్లంగా ఉండటం వల్ల వరద తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కూనవరం చేరుకోవాలంటే నందిగామ దాటిపోవాలి. గిరిజనులకు సేవలందించాలని వచ్చిన అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. రోడ్డుమీద లాంచిలో ఆకాశవాణి ఏర్పాటు చేశారు. ఆకాశవాణి ఏర్పాటు చేసిన తర్వాత నాగయ్య చనిపోయాడనే మొదటి వార్త వారికి బాధ కలిగిస్తుంది. సెట్ లో నాగయ్య చనిపోయాడనే వార్తని భద్రాచలం పంపారు. నందిగామలోనే పరిస్థితి ఇలా ఉంటే మరీ పల్లంలో ఉన్న కూనవరం ఎంత ఘోరంగా ఉంటుందో.

గోదావరి నదిని ఆశ్రయించివున్న గిరిజన గిరినజేతర ప్రాంతాలకు వరద ముప్పు ఏర్పడతుంది. గిరిజనులను రక్షించాలని బయలుదేరిన గిరిజన సంక్షేమాధికారులు గమ్యం చేరుకోలేక గిరిజనేతర ప్రాంతాల్లోనే వారి సేవలు ప్రారంభించడాన్ని కథావస్తువుగా స్వీకరించారు రచయిత.

పి.సుబ్రమణ్యంగారు 'భద్రాచలం మన్నెం కతలు' గ్రంథ్రంలో 'నామాట...'లో తన అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. *"రోడ్డుమీదలాంచీ గోదావరికోపమొస్తే భద్రాచలంలోని ఊర్లమీద తన రౌద్రాన్నెలా చూపిస్తుందో మనవాడు రోడ్డుమీదలాంచీలో చూపిస్తాడు. ఎంత చేరువో అది అంత దూరమే చాలా ఆసక్తికరంగా వుంది."*[43]

గోదావరికి కోపమొస్తే తన రౌద్రాన్ని ఊరుమీద చూపిస్తుందినీ, ఎంత దగ్గరగా వుంటుందో అది అంత దూరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

వరదలలో నాగారం

ఏటూరు నాగారం గిరిజనాభివృద్ధి ఆఫీసరుగా ఫణికుమార్ నియమితులయ్యారు. ఆదిలాబాదు జిల్లా కలెక్టరు శ్రీ చావలి వెంకట శివరామకృష్ణ ఆహ్వానం మేరకు ఫణికుమార్ గోదావరి వరదలలో చిక్కుకున్న ప్రాంతాల ప్రజలను రక్షించాలని బయలుదేరతారు. నాగారం వెళ్లి వరద బారిన పడిన వారిని రక్షించాలి. వాగుదాటి నాగారంకు చేరుకున్న తర్వాత వెంబడే వున్న వారందరిని సినిమా టాకీసుకి తరలిస్తారు. అప్పటికే రామన్న గూడెం పూర్తిగా మునిగిపోయింది. ఇంటి కప్పులపైన, చెట్లపైన చేరి ఉన్నారు. గిరిజనాభివృద్ధి అధికారి సురక్షిత ప్రాంతానికి రండని లాంచీలో ఎక్కండని పిలుస్తారు. గిరిజనులు ఎందుకు రావాలని అంటారు. ఆలస్యం చేస్తే ప్రాణానికే ప్రమాదమని ఇద్దరు పోలీసులకు విషయం చెప్పి లాంచీలోకి రాకపోతే పోలీసులు అరెస్టు చేస్తారని బెదిరిస్తారు. పోలీసులంటే భయం వల్ల అందరు గుడిసెలు దిగి లాంచీలో కూర్చుంటారు. అలా బెదిరించి వారిని రక్షించగలిగారు.

ఏటూరు నాగారం గిరిజనాభివృద్ధి సంస్థ వరదలో చిక్కుకున్న నాగారంలో రామన్న గూడెం ప్రజల్ని రక్షించిన తీరు, రామన్న గూడెం ప్రజలకు జరిగిన నష్టాన్ని వస్తు నేపథ్యంగా రచయిత ఈ కథ చిత్రించారు.

3.12. ప్రకృతి కథావస్తువు

భూమి, నీరు, గాలి, నిప్పు, ఆకాశం పంచభూతాలు. గిరిజనులకు వాటితో దగ్గర సంబంధం ఉంది. వర్షాలు పడకపోతే సంస్కృతిని పూజించి ఆరాధిస్తారు. గిరిజనులకు పోడు వ్యవసాయం జీవనాధారం. భూమిని నమ్ముకుని జీవించే గిరిజనులు కొంతమంది ఉన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నదులు ఉప్పొంగి గిరిజన గూడేలు నీటమునిగితే వారి ఆస్తిపాస్తులు వరదల్లో కొట్టుకుపోయి, భార్యాభర్తలు చెట్టుకొకరు పుట్టకొకరై ప్రాణాలు కూడా కోల్పోతున్నారు.

పేదవాడి జీవనాధారం భూమి. భూమి పై ఆధారపడి గిరిజన కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గిరిజనాభివృద్ధకోసం ప్రభుత్వం గిరిజనుల భూమిని సేకరించి ప్లాంటేషన్స్ గా చేస్తుంది. దీనివల్ల గిరిజనులు భూమిని కోల్పోయే పరిస్థితి ఏర్పపడుతుంది. స్త్రీలు భర్తను కోల్పోయి వృద్ధాప్యంలో భూమి మీద ఆధారపడి జీవిస్తుంటారు. గిరిజనేతరులు బతుకు దెరువుకోసం గిరిజనుల గూడెం దగ్గర నివాసం ఏర్పరచుకొని గిరిజనుల భూమిని కాజేస్తున్నారు. ఆర్థిక స్థితిగతులు బాగాలేక భూమిని షావుకార్ల దగ్గర కుదవ పెట్టి అప్పు తీసుకుంటారు. డబ్బు తిరిగి ఇచ్చినా ఇవ్వక పోయినా భూమిని కాజేసే పన్నాగాలు పన్నుతారు. ప్రభుత్వం గిరిజన భూమి పరిరక్షణ కోసం చట్టాలు చేసినప్పటికీ ఆ చట్టాలు గిరిజనేతరులకు మేలు చేసేవిగా ఉన్నాయి. గిరిజనులు జంతువులు అడవిలో సహజీవనం చేస్తుండటం వల్ల క్రూర జంతువులు గిరిజనులపై దాడి చేస్తుంటాయి.

కన్నీటికథ – నీటికథ

గోండుల నివాసం అటవీ ప్రాంతం. ప్రాథమిక అవసరమైన నీరు అందుబాటులో లేదు. నీటి వసతి కల్పించమని ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఒక్క చేదబావిని తవ్వించలేక పోయింది. నీటి సమస్య అలాగే ఉండిపోయింది. చెలమల నీరే ఆధారం. అదీ గూడెంకి దూరంగా బండల సందుల్లో చిన్న చెలిమెల ఊట ఊరిన కొద్దీనింపుకోవాలి. ఎండాకాలం వస్తే నీటి ఎద్దడి ఏర్పడుతుంది.

ఇంట్లో పని పూర్తి చేసుకుని నీళ్లకోసం వెళుతున్న తోటి స్త్రీలతో కలసి ఆత్రం సుక్కుబాయి వెళుతుంది. నీళ్ళు తీసుకొని గట్టెక్కుతారు. సుక్కుబాయి నిండు చూలాలు. అలసటచేత కొద్దిసేపు బండమీద కూర్చుంటుంది. మిగిలిన వాళ్లందరూ వెళ్లిపోతారు. చీకటి పడిపోతుంది. ఆహారం కోసం అటుగా వచ్చిన ఎలుగుబంటు సుక్కుబాయి మీదపడి రక్కుతుంది. ఆ దెబ్బకు పొట్ట పగిలి పసిగుడ్డు బయటపడిపోతుంది. సుక్కుబాయి తలమీద గట్టి దెబ్బ తగులుతుంది. దాంతో సుక్కుబాయి శ్వాస గాలిలో కలిసిపోతుంది. గూడెం జనాలు అరుపులు విని వచ్చినా ప్రయోజనం ఉండదు. నిండు చూలాలు నీటికోసం వెళ్ళి నిలువునా అడవి జంతువు పాలయింది. ఇలాంటి సంఘటనల్లో కడతేరిన అడవి బిడ్డల జీవితాలెన్నో?

గోండులు నీటి వసతిలేక , ఆమడ దూరంలోవున్న నీటికోసం వెళ్లి స్త్రీలు జంతువుల దాడికి గురై తమ ప్రాణాలు కోల్పోతున్న దయనీయ స్థితిని కథా వస్తువుగా రచయిత సాహు చిత్రించారు.

కొండఫలం

గిరిజనులు నివాసముంటున్న ప్రాంతంలో భూమి గిరిజనులకే చెందాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. సీతాలు గిరిజన స్త్రీ. ఈమెను గంగరాజు అనే గిరిజనేతరుడు అంటిపెట్టకుంటాడు. సీతాలు ఎస్.టి సర్టిఫికెట్ ని ఉపయోగించుకొని ఐదెకరాల మడి చెక్కను సంపాదించుకొంటాడు. సీతాలు గంగరాజు మడి చెక్కను సాగులోకి తెచ్చి జీడి మామిడి తోట వేస్తారు. తోట కాపుకు రావడంతో గంగరాజు సీతాలును ఉపయోగించుకొంటాడు. ఈ ఐదెకరాల భూమి సీతాలు కంటే ముందు గిరిజనేతరుడైన కృష్ణమూర్తి సాగుచేసుకొనేవాడు. కృష్ణమూర్తికి ఐదెరాలుందని, బతుకుదెరువు ఉండడం వల్ల సావిత్రినిచ్చి పెళ్లి చేస్తారు. గిరిజనుల భూమి గిరిజనులకే చెందాలన్న నియమం వల్ల ఈ భూమిని సీతాలుకిస్తారు. సావిత్రి భూమి కోల్పోయినందుకు టీచర్ దగ్గరకొచ్చి బాధ పడుతుంది. సీతాలు సాగుచేసుకుంటున్న భూమి తనదని హరిజనుడైన ఫక్కీర్రావు కోర్టు నుండిస్టే తెస్తాడు.గంగరాజు సీతాలుకు పొలం లేదని ఆమెను హింసిస్తాడు. భూమి కోసమే తనని ఆశ్రయించాడని తెసులుకున్న సీతాలు టీచరమ్మను ఆశ్రయిస్తుంది. టీచరమ్మ సీతాలు భూమి విషయం తెలుసుకోవాలని ఎమ్మార్వో

ఆఫీసుకి వెళుతుంది. ఫక్కీరావు ఎస్.టి సర్టిఫికెట్ సృష్టించాడని తెలుసుకుంటుంది. లాయరు దగ్గరకెళ్లి భూ తగాదా గూర్చి విషయం తెలుసుకుంటుంది.

లాయర్లు భూ వివాదానికి సంబంధించిన సీతాలు ఎస్.టి సర్టిఫికెట్ కోర్టులో దాఖలు చేయలేదు. లాయరు ఇల్లుమీద ఇల్లు కట్టిస్తుంటాడు. ఫకీర్రావు తాగి రోడ్లమీద పడుకుంటాడు. ఈయన పిల్లలు హాస్టలు నుండి వచ్చేస్తారు. సీతాలు నాలుగిళ్లలో పాచిపని చేసుకొని జీవిస్తుంది. సీతాలు కష్టాన్ని జిడిమామిడి చెట్ల ఫలసాయాన్ని ఎవరికీ చెందనీయ కుండా లాయర్లు స్వాహా చేయడానికి సిద్ధపడతారు.

గిరిజనలకు జీవనాధారమైన భూమిని చట్టాలు వచ్చినప్పటికీ గిరిజనేతరులు మోసం చేసి లాక్కోవడాన్ని కథావస్తువుగా రచయిత స్వీకరించారు.

దార్ల వెంకటేశ్వరరావుగారు కొండఫలం కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. *"కులాంతర వివాహాల పేరుతో గిరిజనుల భూములు ఇతరులెలా అనుభవిస్తున్నా రో, ఆ దోపిడీ నుండి కాపాడవలసిన చట్టాలు, న్యాయవ్యవస్థ వాళ్ళతో ఎలా ఆటలాడుకుంటుందో కళ్ళకు కట్టినట్లు వివరిస్తుంది. తెలివైన వాళ్ళు తెలివి తక్కువ వాళ్ళను దోపిడీ చేయడం తగ్గాలంటే అందరికీ విద్యావకాశాలు లభించినప్పుడే అది సాధ్యమవుతుందని రచయిత్రి భావన కావచ్చు"*[44] అని దార్ల వెంకటేశ్వరరావు తెలియజేశారు

గిరిజనేతరులు గిరిజనులను కులాంతర వివాహాల పేరుతో, బినామీల పేర్లతో, దొంగ కుల ధృవీకరణ పత్రాలతో మోసం చేయడం పోవాలంటే గిరిజనులకు విద్యావకాశాలు లభించినప్పుడే అనే జీవిత సత్యాన్ని రచయిత అభిప్రాయంగా డా.దార్ల వెంకటేశ్వరరావుగారు తెలియజేయడం వల్ల విద్యకు ఎంత ప్రాధాన్యంవుందో మనకు అర్థమౌతుంది. ఈ సందర్భంలో మనకు 'విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పురుషాళికన్'.. అనే పద్యం గుర్తురాకుండా ఉండదు.

చింతాసాలక్క

కంతనపల్లి గ్రామంతో గిరిజనాభివృద్ధి అధికారికి ఎనలేని సంబంధం ఉంది. ప్రణాళిక సంఘం కమీషన్ ఉపాధ్యక్షులు డా.మన్మోహన్ సింగ్ పునరావాస గృహ సముదాయాన్ని ప్రారంభించ డానికి వస్తారు. ఆ ప్రాంత గిరిజనాభివృద్ధి అధికారి గిరిజనుల సమస్యల గూర్చి ప్రతిరోజు చర్చిస్తుంటారు. ఈ గ్రామానికి చెందిన చింతాసాలక్క భూమి సమస్య పరిష్కరించమని కోరుతుంది. చింతాసాలక్క భర్త గుంటూరుకు చెందినవారి దగ్గర తనఖా పెట్టి అప్పు తీసుకుంటాడు. గిరిజనుల భూమిని గిరిజనేతరులు కొనకూడదు. గిరిజనుల నివాస ప్రాంతంలో గిరిజనేతరులకు భూమిపై హక్కు ఉండకూడదని చట్టం

ఉంది. చింతాసాలక్క భర్త చట్ట వ్యతిరేకంగా రెండు ఎకరాల డెభ్భై రూపాయలకే అమ్ముతాడు. భూమిని కోల్పోయిన చింతాసాలక్క భర్త చెలపాక గ్రామానికి వలసపోతాడు.

చింతాసాలక్క తన భూమిని తిరిగి తనకిప్పించమని గిరిజనాభివృద్ధి అధికారికి పొలం కాగితాలు తెచ్చి చూపుతుంది. కాగితాలు చూసిన వెంటనే జరిగిన మోసాన్ని గమనించాడు అధికారి. కొనుగోలుదారు నుంచి భూమిపై హక్కుని చింతాసాలక్క కి చెందేలా తీర్పిస్తాడు. భూమి తమ చేతికి వచ్చినందుకు చాల సంతోషిస్తాడు. గుంటూరాయన గిరిజనుల భూమిని డెభ్భై ఎకరాలు కొని తన అంగబలంతో రక్షించుకుంటున్నాడు. నెలరోజుల తర్వాత చింతాసాలక్క భూమిని కోల్పోయి గిరిజనాభివృద్ధి ఆఫీసరు దగ్గరికి వెళుతుంది. గుంటూరాయన ఏవో కారణాలు చూపి హైకోర్టు నుండి స్టే తెచ్చుకొని చింతాసాలక్క భూమిని మళ్ళి సాగు చేసుకుంటాడు. గిరిజనుల కోసం ఏర్పరచిన చట్టాలు గిరిజనులకు న్యాయం చేయడంలేదని అధికారి గ్రహిస్తాడు. చింతాసాలక్క భూమిని మాత్రం కోల్పోతుంది.

కౌలుకిచ్చిన భూమిని తిరిగి పొందలేని గిరిజనులు, వారికోసం ఏర్పాటుచేసిన చట్టాలు వారికి నిష్ప్రయోజనమైన తీరుని వస్తువైవిధ్యంగా చిత్రించారు.

నువ్ మంచిగుండు మామా.....

వరద బాధితులందరిని సురక్షిత శిబిరానికి తీసుకొచ్చి రక్షిస్తారు. ఈ శిబిరంలో కిట్టయ్య లక్ష్మీపురంకు చెందినవాడు. లక్ష్మీపురంలో వరదలో కిట్టయ్య భార్య, బిడ్డ నీళ్ళలో పడిపోతారు. వెంటనే కిట్టయ్య భార్య చేతిని పట్టుకొని నీళ్ళలో నుండి బయటపడటానికి ఈత కొడుతుంటాడు. కిట్టయ్య అక్కడి నుండి కొంచెం కూడా ముందుకు కదలటం లేదు.కిట్టయ్య భార్య భర్తనైనా రక్షించాలని కిట్టయ్య చేతినుండి తప్పించుకుని గోదావరి నీటిలో కలిసిపోతుంది. గోదావరి నీటిలో కలిసిపోతూ 'నువ్ మంచి గుండు మామా' అని చెప్పి వెళ్లిపోతుంది. కిట్టయ్య బతికాడు కాని ప్రయోజనం లేదు. కిట్టయ్య భార్యను బిడ్డను కోల్పోయిన బాధ నుండి తట్టుకోలేక మౌనం వహించాడు. నోటి మాట లేదు.

1986వ సంవత్సరంలో గోదావరి వరదల సమయంలో గిరిజనులను రక్షించే ప్రయత్నం చేసిన ఐ.టి.డి.ఎ. అధికారి తన అనుభవాన్ని ప్రజలకు తెలియజేయాలన్న నేపథ్యంలో ఈ కథ రాశారు.

భూమికోసం

గిరిజనుల్ని అభివృద్ధి చేయడానికి ఐ.టి.డి.ఎ. అధికారులు ఉద్యాన వనాలు, పట్టు పరిశ్రమలు ఏర్పరిచారు. వీటి ద్వారా గిరిజనులకు శిక్షణ ఇస్తారు. దీన్ని హార్టికల్చర్ నర్సరీ కమ్ ట్రైనింగ్ సెంటర్ (H.N.T.C) అంటారు. ఆ సెంటర్లో చింతమల్లమ్మ వయస్సు అరవై సంవత్సరాలుపైనే. ఆమె భూమి రెండెకరాలు సెంటర్ లో కలిపేస్తారు. నష్టపరిహారంగా ఏమి ఇవ్వలేదు. భూమిని కోల్పోయిన వారు

పట్నానికి కట్టెలు తీసుకెళ్ళి అమ్మి జీవనం సాగించేవారు. మళ్లీ అడవిని సాగుచేసి పంటవేయబోయే సమయంలో ఫారెస్టు అధికారులు జప్తు చేస్తారు.

చింత మల్లమ్మ కొడుకు బొగ్గు బావిలో పని చేస్తుంటాడు. వయస్సు అయిపోయి బొగ్గుబావిలో పని చేయలేనిసమయం వచ్చేటప్పటికి భూమి ఉంటే సేద్యం చేసుకుంటాడని భూమికోసం రోజు H.N.T.C లో పనిచేస్తుంది. భూమిని తిరిగివ్వలేని ప్రభుత్వ వైఖరిని గమనించిన ఐ.టి.డి.ఎ. అధికారులు చింతమల్లమ్మకి ఒక బర్రెను తీసిస్తారు. H.N.T.C గా మార్చిన 72 ఎకరాలు పంచి ఇవ్వడానికైనా భూమికి సంబంధించిన వాళ్ళు లేరు. ఏదో ఒక విధంగా భూమిని కోల్పోతున్నారు.

ఫారంలో, ఫారెస్టులో కలిసి పోయిన భూమికి నష్టపరిహారం లభించక ఎప్పటికైనా భూమి తిరిగిస్తారని ఆశించే గిరిజనుల బాధల్ని కథా వస్తువుగా స్వీకరించారు.

రాకితల్లి

ఒరిస్సా ప్రాంతం నుండి గోండు తెగవారు వలస వచ్చి కమలాపురంలోని రేయాన్స్ ఫ్యాక్టరీ దగ్గర నివాసం ఏర్పరచుకున్నారు. వీరు మాట్లాడే భాష గోండి, ఒరియా కలగలసిన మణిప్రవాళం. వరదలలో వీరికి సంబంధించిన గుడిసెలు, తిండిగింజలు కోల్పోతారు. వీరి భాష అర్థంకాకపోవడం వల్ల ప్రభుత్వం నుండి సహాయం కూడా అందదు. రేయాన్ ఫ్యాక్టరీ కూడ మూతపడడం వల్ల పనికి, తిండికి కొరత ఏర్పడుతుంది. వీరి సాధక బాధకాలను పరిశీలిస్తున్నారు ఫణికుమార్. ఈ ప్రాంతంలో బిడ్డకు పాలిస్తూ ఒక మాతృమూర్తి ఫణికుమార్ కెమెరాకి కనిపిస్తుంది. ఆమె పేరు రాకి. ఈ ఫోటోని 'మదర్అండ్ చైల్డ్' శీర్షికతో అఖిల భారత స్థాయి ఫోటో ఎగ్జిబిషన్ లో ప్రదర్శిస్తాడు. రెండు బహుమతులు లభిస్తాయి. ఆ ఫోటోకి వచ్చిన మెడల్స్ ని ఆ ప్రాంతవాసులకి చూపించాడు. కెమెరాను ఫోటోని చూసి ఫోటోలు తీయమని అధికారిని అమాయకంగా అడుగుతారు.

వరదలలో వర్షపు నీటికి నష్టపోయిన వారికి ఇళ్లు కట్టించాలని సంకల్పిస్తారు. దీనివల్ల గోండులందరికి పని దొరుకుతుందని భావించి ఆ పథకాన్ని ప్రవేశపెడితే బాగుంటుందని వారి సూచనలను సలహాలని రాసుకొని గిరిజనాభివృద్ధి అధికారి నివాస ప్రాంతానికి తిరిగి చేరుకుంటాడు. ఏటూరు నాగారం గిరిజనాభివృద్ధి ఆఫీసులో ఫణికుమార్ ఉన్న సమయంలో కాకీని ఎలుగుబంటి ముఖంపై , వక్షస్థలంపై కొట్టి చిందరవందర చేసిందని గూడెం వాసులు ఏడుస్తూ విన్నవిస్తారు. కాకీని వరంగల్ ఆసుపత్రికి చేరుస్తారు. డాక్టర్లు అతికష్టం మీద ఆమె ప్రాణాలు కాపాడ గలుగుతారు. కానీ ముఖంలో చాలా భాగం కోల్పోయి కురూపిగా తయారయింది రాకీ.గిరిజనులు అడవిలో నివసించడం వల్ల వీరికి జంతువుల వల్ల ప్రమాదం ఉంటుంది.

ఎలుగుబంటి చేసిన దాడిలో రూపాన్ని పోగొట్టుకున్న ఒక స్త్రీ దీనగాథను రచయిత చిత్రించారు.

3.13. ప్రపంచీకరణ ప్రభావం కథా వస్తువు

ప్రపంచీకరణ ప్రభావం అడవుల్లోకి, కొండల్లోకి పాకింది. ఫలితంగా గిరిజన సంస్కృతిలో మార్పు వచ్చింది. గృహోపకరణాలు, టి.వి, స్కూటర్ మొదలైవి రావడం, స్త్రీలపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతున్నాయో తెలుస్తుంది. మద్యం మత్తులో పురుషులు సౌకర్యవంతమైన సాధనాలు సమకూర్చుకోవడం, పచ్చని పల్లె వాతావరణంలో విష ప్రభావం చూపుతున్న తీరును ఈ గిరిజన కథలు తెలియజేస్తాయి.

కలలు కాలుతున్న వాసన

వాసు నిర్మలను ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. వాసు చదువుకుని టీచరు ఉద్యోగం చేస్తుంటాడు. వాసు గూడెం నుండి బస్సు ఎక్కేస్థలం వరకు నడవలేక స్కూటర్ ఇన్ స్టాల్ మెంట్ లో కొంటాడు. నిర్మలకు అప్పుచేసి కొనడమంటే ఇష్టముండదు. వాసు పట్టణవాసులు చేస్తున్న పనులు చేయడం నేర్చుకుంటాడు. తాగుడికి అలవాటు పడి ఇంటికి మత్తుగా తూలుతూ వస్తుంటాడు. స్కూటరు బాకీ తీరకముందే ఇన్ స్టాల్ మెంట్ లో టి.వి కొంటాడు. రోజు అర్ధరాత్రి వీసిడి వేసి టి.విలో కనిపించే విధంగా దుస్తులు తెచ్చి, నిర్మలను అర్ధనగ్నంగా రెడీ అవ్వమని వేధించేవాడు. నిర్మలకి ఇవి తప్పేవికావు. నిర్మల వాసు ప్రవర్తనలో వచ్చిన మార్పును గమనిస్తుంది. వాసు స్నేహితుడు ధర్మారావు అర్ధనగ్న బొమ్మలు చూస్తూ నిర్మలపై చేయి వేస్తాడు. నిర్మల తిరిగబడుతుంది. ధర్మారావు ఇంట్లో నుండి పారిపోతాడు. టి.వికి ఇన్ స్టాల్ మెంట్ లోడబ్బులు నెలనెల కట్టడంలేదని కంపెనీవాళ్లు టి.వి.ని తీసుకు పోతారు. వాసు ఇంట్లోకి డబ్బులు తేవడంలేదని నిర్మల ప్రశ్నిస్తుంది. వాసు ఇంటి స్థలం ఇన్ స్టాల్ మెంట్ లో కొన్నట్లు చెప్తాడు. ఒక బాకీ తీర్చకముందే మరొక అప్పు చేయడం బాగోలేదని, వచ్చిన డబ్బు వచ్చినట్టు తాగి ఖర్చు చేస్తున్నాడని వాసుని మందలిస్తుంది.

నిర్మల తల్లిదండ్రులు వైద్యంకోసం షావుకారి దగ్గర అప్పు చేస్తారు. ఆ అప్పు తీర్చలేక భూమిని కోల్పోతారు.తల్లిదండ్రులు చదువులేక మోసపోయారు. చదుకున్న వాసు ఎందుకిలా మారిపోయాడని ఆలోచిస్తుంది. చదువులేని తల్లీదండ్రులకు, చదువుకున్న వాసుకి ఏమీ తేడాలేదని గ్రహిస్తుంది. వాసుని ఎదిరిస్తుంది. వాసు నిర్మలను గట్టిగా తోయడంతో టేబుల్ పై బడి తలకు గాయం అవుతుంది. ఎదిరించి మాట్లాడితే చంపేస్తానని బెదిరిస్తాడు. నిర్మలకు మతి తప్పుతుంది. ఇంటి ముందు నిలిపివున్న స్కూటర్ ను బలంగా ముందుకు నెడుతుంది. స్కూటరు పక్కనేవున్న కుంపటిలోపడి కాలుతుంది. నిర్మల మునుపటిలా కలకన్న వాసుని చూడలేకపోతుంది. ఆమె మట్టివాసన, మోదుగుపూలు వాసనని కొరుకుంది. వాసు ప్రవర్తన వల్ల నిర్మల మానసికంగా క్రుంగిన దుస్థితిలోకి జారుతుంది.

ప్రపంచీకరణ ప్రభావం గిరిజన సంస్కృతి పై చూపిన ప్రభావాన్ని వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

ప్రముఖ కథారచయిత గంటేడ గౌరునాయుడుగారు 'గాయం' (కొండకథలు) గ్రంథంలో 'కథా ప్రపంచానికి కొత్త ఆశ' అనే వ్యాసంలో 'కలలు కాలుతున్న వాసన' కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*ప్రపంచీకరణ.....కమ్ముకున్న సాంస్కృతిక కాలుష్యం, దోపిడీ, దుర్మార్గం ఏదో రూపంలో కోరలు చాస్తూనే వున్నాయి. కంటికి కనిపించని నిశ్శబ్దం హింస అనుమానమూ – భయమూ గాల్లో తేలియాడుతూనే వున్నాయి. అడవి బతుకుల్ని ఛిద్రం చేస్తున్న నాగరికత వికృత రూపాన్ని అడవి పుత్రుల ఆకుపచ్చని 'కలలు కాలుతున్న వాసన' ఘాటుని మన ఇంద్రియాలకు అనుభూతం చేస్తున్నాడు.*"[45]

ప్రపంచీకరణ ప్రభావం వల్ల గిరిజనుల సంస్కృతి ఏవిధంగా కాలుష్యం చేయబడుతుందీ, అంతేగాక గిరిజనుల కలలు ఏవిధంగా కాల్చేయబడుతున్నాయో, నాగరిక వికృత రూపాన్ని మన కళ్ళముందు ఉంచుతుందీ కథ.

పొరలు

వసంతరావుని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పని చేసి డబ్బులు సంపాదించి చదివిస్తారు. అంతేగాక అతని చదువుకోసం భూమిని కూడా కోల్పోయి, అప్పుల పాలవుతారు. వసంతరావు చదువుకున్నందుకు ఐ.టి.డి.ఎ. ఆఫీసులో ఉద్యోగం కూడా వస్తుంది. పెళ్లి చేసుకొని పట్నంలో కాపురం పెడతాడు. తల్లిదండ్రులను, గూడెంను మర్చిపోతాడు. వసంతరావుకు తన సంతోషం, భార్య సంతోషం ముఖ్యం. అతనికి సేల్స్ మెన్ ఉద్యోగం నుండి చింతపండు కొనే ఇన్స్ పెక్టర్ గా ఉద్యోగం వస్తుంది. ప్రమోషన్ కోసం ఏభైవేలు అప్పు చేస్తాడు. ప్రమోషన్ వచ్చిన సందర్భంగా భార్యకు వంటినిండా నగలతో నింపాలని ముందుగా నెక్ లెస్ తెస్తానని మాట ఇస్తాడు. చింతపండుని కొనడానికి వసంతరావు ముందుగా ఆఫీసుకి వెళ్లి, మేనేజరు దగ్గర లక్షాయాభై వేలు తీసుకుంటాడు. వసంతరావు ముందుగానే కాటాలో రెండుకేజీలు తక్కువ తూగేలా ఏర్పాటు చేసుకుంటాడు. కేజీ చింతపండు ఆరు రూపాయలు.

ఒక వృద్ధుడు చింతపండు అమ్మగా వచ్చిన డబ్బుతో చావు బతుకుల మధ్యవున్న కొట్టు మిట్టాడుతున్న భార్యకు మందులు కొనాలని చింతపండు అమ్ముతాడు. చింతపండు కాటాలో మోసం ఉందని సరిగా తూచి చింతపండుకు డబ్బులిమ్మని కాటాని పట్టుకొని బతిమిలాడతాడు. వసంతరావు న్యాయాన్ని పాటించడు. వృద్ధుడు నిరాశతో వెళ్తాడు. డాక్టరు రాసిన మందులు తెచ్చుకోడానికి సరిపడా డబ్బులులేక భార్య మరణిస్తుంది.

వసంతరావు చేస్తున్న పనిని పరిశీలించడానికి వచ్చిన అధికారులకు కొంత డబ్బు, మందు ఏర్పాటు చేస్తాడు. వసంతరావు అన్ని పనులు పూర్తి చేసుకొని డబ్బుతో ఇంటికి బయలుదేరతాడు. వసంతరావుకు దారి పక్కనే ఉన్న ఆసుపత్రిలో భార్యను కోల్పోయి ఏడుస్తున్న వృద్ధన్ని చూసి గుర్తు పడతాడు. ముసలామె చావుకు తానే కారణం అయ్యానని, తన తల్లిదండ్రులను దోచుకొన్న షావుకారికి తనకి తేడాలేదని ఎందుకిలా తన వారిని దోపిడీ చేసే స్థాయికి ఎదగడానికి కారణం ఏమిటని ఆలోచించి ఉద్యోగం తన వారిని దోపిడీ చేయడానికి మార్గం అయిందని ఉద్యోగానికి రాజీనామా చేస్తాడు. వసంతరావు చుట్టూవున్న పొరలు దూరమౌతాయి. తన జీవితంలో ఎన్నడూ పొందని ఆనందాన్ని పొందుతాడు. తన జాతి శ్రేయస్సు కోసం పాటుపడాలని నిర్ణయించుకుంటాడు.

ప్రపంచీకరణ విష వలయంలో చిక్కుకొని తన జాతి వారి శ్రమను దోచుకుని జీవించాలనుకున్న వ్యక్తి మనస్సు మార్చుకుని, తాను చేస్తున్న తప్పు తెలుసుకున్న తీరును రచయిత వస్తు వైవిధ్యంగా చూపించారు.

గంటేడ గౌరునాయుడు 'గాయం' (కొండకథలు) గ్రంథంలో 'కథా ప్రపంచానికి కొత్త ఆశ' అనే వ్యాసంలో 'పొరలు' కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియ జేశారు.*"ఓ కొండ కొనమీద పడగెత్తి ఆడుతున్న ప్రపంచీకరణ విషసర్పపు భయసౌందర్యాన్ని మన కళ్ళముందు ఆవిష్కరించి కొండని కమ్ముకున్న సాంస్కృతిక కాలుష్యపు మాయ 'పొరల'ను తన కలంతో చీల్చే ప్రయత్నం చేస్తున్నాడు."*[46]

ప్రపంచీకరణ ప్రభావం వల్ల గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలపై కమ్ముకున్న కాలుష్యపు మాయపొరలను రచయిత తన కలంతో చీల్చే ప్రయత్నం చేస్తున్నాడంటారు ప్రముఖ కథా రచయిత గంటేడ గౌరునాయుడు.

3.14. ప్రభుత్వ పథకాలు కథావస్తువు

గిరిజన సంక్షేమంకోసం ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టింది. అయినా అవి గిరిజనుల అభివృద్ధికి దోహదపడకపోగా మరింత ఆర్థికలోటు అనుభవించేలా చేస్తున్నాయి. గిరిజనాభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన పథకాలు అమలులో చిత్తశుద్ధి లోపించడం, అవినీతి వల్ల పథకాల ఫలాలు గిరిజనులకు అందకపోవడం జరుగుతుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసే పథకాలు అమలు కావాలంటే గిరిజనులకు ప్రాథమికంగా కొంత ధనం ఉండాలి. ఉదాహరణకు గృహపథకం. ముందు ఇల్లు కట్టి చూపిస్తే ప్రభుత్వం డబ్బులిస్తుంది. కట్టడానికి డబ్బులుంటేనేగదా వాళ్లు ఆ పథకాన్ని వినియోగించుకొనేది.

అడవిపూలు

గిరిజన తండాలోని రాంలాల్ కి జ్వరం వచ్చి పదిరోజులైంది. ఏమాత్రం తగ్గడం లేదు. తన డెబ్భైఏళ్ళలో ఇంతటి జ్వరం ఎన్నడూ ఎరగడు. ఎనాడైనా ఏదైనా స్వస్తి చేసినా చెట్ల వేరుల కషాయం, ఆకు పసురుతో తగ్గేది. రెండవ రోజు ఉండేదికాదు. కానీ ఈసారి అలా జరగలేదు. ఆర్.ఎం.పి .ఇచ్చిన గోలీలు మింగినా జ్వరం తగ్గలేదు. టౌన్ ఆసుపత్రికి వెళ్ళలేక తన గుడిసెలోనే పడుకుంటాడు రాంలాల్.

రాంలాల్ బిడ్డ 'మోతి' తెచ్చె కూలివల్ల తండ్రిబిడ్డలకు రోజు గడుస్తూవుంది. మోతి పుట్టినప్పుడు ఆమె తల్లి బాలింతరోగం వచ్చి కన్నుమూసింది. ఆ బిడ్డే రాంలాల్ని ఇప్పుడు తల్లిలాగా సాకుతూ, రోగం వస్తే మందు ఇప్పిస్తూవుంది. మోతి కట్టెపుల్లలు , ఇప్పపూలు ఏరడం, పనికి పోవడం చేస్తూ ఉంటుంది.

ప్రస్తుతం ఆ తండాలలోని గిరిజనులు పనిలేక అలమటిస్తున్నారు. అలాంటి సమయంలో అక్కడికి ఒక కాంట్రాక్టరు వచ్చి ఇక్కడకు యాభై కిలోమీటర్ల దూరాన రోడ్డు పని జరుగుతుందని చెప్తాడు. పేర్లను రాయించిన ప్రతివానికి 50 రూపాయల నోటుయిచ్చి లారీ ఎక్కమన్నాడు. తండ్రి జబ్బు మరియు పనిలేని కారణంగా మోతికూడా పనికి నోటు తీసుకొని తండ్రి చేతిలో పెట్టి చీరె, రవిక ఓ సంచిలో సర్దుకుని పయనమైంది. దానికి రాంలాల్ కి తనబిడ్డ ఒంటరిగా వెలుతునందుకు గుండెలో నుండి దుఃఖం తన్నుకొచ్చింది. అది చూసిన మోతి నాకేంకాదని మన తండా నుండి లచ్చిమి, పార్వతి ఇంకా ఇద్దరు కూడా వస్తున్నారని జీపు ఎక్కి వెళ్లేంత వరకు ధైర్యం చెప్తుంది.

ఉన్ననాడు తిటూ, లేనినాడు పస్తులుండి, ఇంతకాలం ఈ తండాలోనే బతికి, ఈ రోజు కూలికోసం లారి ఎక్కుతువుంటే మోతికి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తన తండావాళ్లే గాక వేరే తండాకు చెందిన ఆడ,మగ వాళ్ళు ఆ లారీలో ఉన్నారు. అందరూ ఆ క్షణంలో తమ తమ కుటుంబాలను తలుచుకుంటూనే ఉన్నారు. అందులో ఎక్కున మంది ఎన్నడూ లారీ ఎక్కనివాళ్లున్నారు. పొట్టకూటి కోసం గుట్టలను దాటి పోతున్నారు గిరిజనులు. పక్షులు ఎందుకు వలసపోతాయో చెప్పలేంగానీ మనుషులు మాత్రం కూడు, గుడ్డకోసం వలస వెలుతుంటారు.

జీపు వెళ్ళి పని జరుగుతున్న వైపు ఆగింది. అక్కడకి వెళ్ళిన తర్వాత మేస్త్రి మీకు కూలికింద డబ్బులు ఇవ్వరు. ఈ పని పనికి ఆహార పథకం కింద జరుగుతుంది. బియ్యం ఇస్తారు. మీకు డబ్బులే కావాలంటే ఇస్తం, అప్పుడు నిండు డబ్బురావు, కొంత తగ్గించి ఇస్తం. అంటాడు..మేస్త్రి తలాకొంచం

బియ్యం ఇప్పించాడు. అందర్ని ఓ స్కూలు ఆవరణలో ఉంచాడు. ఎండాకాలం కనుక ఉండడానికి ఇబ్బందేమీ లేదు. స్కూలు పక్కనే బోరు పంపువుంది. దాని నీళ్లే వీరికి వాడకం. అన్నం వండితే సిందూరం రంగు కలిసినట్టుంటే ఎందుకని మేస్త్రిని అడుగుతారు. అక్కడి నీళ్లు అంతేనంటాడు మేస్త్రి. ఈ ఊరిజనం పళ్లు పచ్చగా, కొందరికి కాళ్ళు చేతులు వంకరగా కనిపిస్తున్నాయి (ఫ్లోరిన్ నీరు). ఈనీటి దెబ్బ నుండి తప్పించే మానవుడే లేడు. దానికి మేస్త్రి పూటకింత చింతపులుసు తాగండి దానికి అదే విరుగుడు అని అన్నాడు.

కొంతకాలం పని చేసిన తర్వాత ఇచ్చిన బియ్యం అయిపోయాయి. కూలీ డబ్బులుఅడిగితే లారీని తేవడానికి కాంట్రాక్టర్ సారు మండలానికి పోయాడని చెప్పాడు మేస్త్రి. అట్లా రోజు చెపుతూనే వచ్చాడు. రెండు రోజుల తర్వాత నిలదీయగా బియ్యం లారీని పోలీసులు పట్టుకున్నారని, అందుకే ఆలస్యం అయిందని కూలీలకు నచ్చచెప్పచూస్తాడు. ఆకలిని తీర్చేది ఒక్క తిండేకదా, మాటలు కాదు గదా, మాటలు మాయ చేస్తాయి. అందుకని మోతి తన ఊరు వెళ్ళిపోవాలి అనుకుంది.

కూలిడబ్బులు ఇవ్వకపోయినా పొద్దిన్నే తండాకి బయలుదేరుతుంది. పొద్దు నెత్తిమీక కొచింది. నాలుగు రోజుల నుండి తిండి లేకపోవడం వల్ల వంట్లో నడిచే సత్తాలేదు. నడిచి నడిచి కళ్లు బైర్లు కమ్మగా ఒక చెట్టుకింద కూర్చుని, మరల నడక ప్రారంభించింది. దారి మధ్యలో ఎన్నో విధాలైన సమస్యలు ఎదురైనా తండాకు పోవాలనే ఉద్దేశంతో దారి మధ్యలో ఓ పల్లెలో ఆగి కొంచం అన్నం పెట్టమని అడిగింది. వారు అవమానకరమైన మాటలతో కసిరారు. తండా చేరేసరికి పొద్దుగూకింది. తండ్రికి జ్వరం తగ్గింది కానీ మోతికి జ్వరం వచ్చింది. ఆర్.ఎం.పి తెల్లవారు జామున వచ్చి ఇంజక్షన్ ఇచ్చాడు.

మరునాడు సూర్యుడు ఉదయించాడు. కాని మోతి లేవలేదు. తానిచ్చిన ఇంజక్షన్ వక్రించింది ఏమేనని ఆర్.ఎం.పి పొలిమేరదాటాడు. రాంలాల్ గొంతు మూగబోయింది. పాము కరిచిందని కొందరు, తేలు కుట్టిందని కొందరు తండా ప్రజలు ఎవరికి వచ్చినట్లుగావారు మాట్లాడు కుంటున్నారు. ఆ తండా నాయకుడు లచ్చిరాం పోలీసులు వస్తే పంచనామా అంటారని తొందరగా బొంద పెట్టాలే అన్నాడు. కుల పెద్ద మాటవల్ల ఆచారం ప్రకారం అంత్యక్రియల ఏర్పాట్లు జరుగుతూనే ఉన్నాయి. ఇంతలో పోలీసులు డాక్టర్లు వచ్చి పంచనామా చేసి మరల శరీరాన్ని పాతిపెట్టించారు. మండల అధికారి, మానవ హక్కుల కమీషనరు మోతిని గురించి తండా నాయకున్ని అడిగారు. అడవిలో

చిరుత, ఎలుగుకొట్టి, పాముకరిచి చావడం మామూలే అన్నాడు నాయక్. అప్పుడు ధికారులు పోస్టుమార్టర్ రిపోర్టు ప్రకారం ఆమె పేగులుఎలాంటి ఆహారం లేక కాలీగా ఉన్నాయి. ఆమె తిండిలేక చచ్చిందని రిపోర్టులో ఉందని అన్నాడు కమీషనర్. కావచ్చు. చేసేదేముంది పనికి ఆహారం పనికి పోతే కూలీ చేయించుకుని వచ్చిన బియ్యాన్ని కాంట్రాక్టర్ అమ్ముకుని కూలీల నోట్లో మన్నుకొట్టాడని అన్నాడు లచ్చిరాం నాయక్. ఆ అమ్మే బియ్యపు లారీని పట్టుకుంటేనే ఈ అసలు కథ బయటకొచ్చిందని చివరికి ఆరా తీస్తే ఈ ఆకలి చావు బయటపడిందని అన్నాడు యం.ఆర్.ఓగారు.

వలసపోయిన కూతురు పనికి ఆహారం పథతం కూలికి వెళ్లి అటు బియ్యం ఇటుపైకం పొందలేక ఆకలితో కిలోమీటరు కొద్ది నడిచి ప్రాణం వదిలింది. పని చేసుకుని జీవించే హక్కు ప్రతి పౌరునికి ఉందని ప్రభుత్వం, మానవ హక్కులు, సహాయ సంఘాలు చెప్పడమేగానీ ఎటువంటి సహాయ సహకారాలు అందక గిరిజన జీవితాలు దారుణంగా ఉన్న తీరును వస్తు నేపథ్యంగా రచయిత ఆవేదనతో చిత్రించారు.

అరణ్యపర్వం

బూర్జి గూడలో సవరలు నివాసముంటున్నారు.డి.ఆర్.డి.ఏ. పీడీ గారు, బ్యాంకు ఫీల్డాఫీసర్ బూర్జిగూడలో కామధేను పథకం కింద మొర్రె గేదెల్ని ఇస్తారు. పాడితో బ్యాంకు అప్పు తీరిపోతుందని చెప్తారు. సవరబొంతూ, కొయ్యం, ఇస్రూ ఆ ముగ్గిరితో పాటు సవరలందరికి ఈ పథకం కింద గేదెల్ని పంపిణీ చేస్తారు. దాదాపు అందరిగేదేలు చనిపోతాయి. బొంతూ, కొయ్యం, ఇస్రూ ముగ్గురు గేదెపాలు రోజు పాలకేంద్రంలో పోస్తుంటారు. పాలుకు డబ్బులివ్వరు. పాలడబ్బలు బ్యాంకులో జమ అవుతుంటాయని భావిస్తుంటారు. పాల కంపెనీ వాళ్ళ చేతిలో మోసపోతారు. మరుసటి సంవత్సరానికి గేదెలు చనిపోవడంతో గేదెల వల్ల గిరిజనులకు ఎటువంటి అదాయం రాదు. 10 సంనత్సరాల తర్వాత కామధేను పథకం కింద గిరిజనులు తీసుకున్న అప్పు వడ్డీతో సహా కలిపి పదహారు వందల ముప్పై నాలుగు రూపాయలు డెబ్బైఐదు పైసలు చెల్లించాలని లేకుంటే స్థిరాస్తులు స్వాధీనం చేసుకుంటామని పోస్టుమెన్ తాఖీదు తెచ్చి చదువినందుకు అతనికి కోడి, ఇప్పసార,పెద్దకందులు ఇస్తారు.

పదిహేలు రోజుల తర్వాత కోర్టులో బొంతూ, కొయ్యం, ఇస్రూ హాజరవుతారు. కామధేను పథకాన్ని కోర్టు జడ్జికి వివరిస్తారు. ప్రభుత్వం బ్యాంకులు మిమ్మల్ని అభివృద్ధి చేయడానికి పథకాలు ప్రవేశపెడుతుందని మేజిస్ట్రేటు అంటాడు. "బావో, సీఁవలెట్టుకున్న పుట్టల్లోకి పాఁవుల్దూరితే, సీఁవల కేటవుతాదో మీకుతెలవన్దా? మాసెవటా నెత్తురు పంటలే మాకు దక్కటం నేదు. యింకా మీకు బాధేంటంతే – యేటొసెప్పాల? మా బతుకేబాధ"[47] అన్నాడు. మళ్లీ కొయ్యం సావుకార్లు నిరంతరం

గిరిజనుల్ని మోసం చేస్తున్నారు. వారి బారి నుండి కాపాడుకోవడానికి సంగం నీడలో చేరతారు. దాంతో నక్సలైట్లని వేధింపులు భరించాం. అన్ని అడవుల్లో నివసించే వారి జీవితంలో కష్టాలు వివరిస్తాడు. అలాంటా దశలో ప్రభుత్వం గిరిజన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. వాటిల్లో కామధేను పథకం కింద ఇచ్చిన గేదెలు కొండగాలులు పడక చనిపోతాయి. "కామధేను పథకం ఎవులి కడుపులు నింపిందో యెవరికి పాడి పంటని పెంచిందో? యెవల్ని వుద్ధరించినాడో?యిప్పుడు సెప్పండి బావ్ మీమింకా ఎవులికి బాకీ పడుపోనామో సెప్పండి బావో – సెప్పండి"[48]అని కొయ్యం అడవి జనుల గోస మేజిస్ట్రేట్ కు వివరిస్తాడు. న్యాయ శాస్త్రానికందని జన జీవితాన్ని విన్న మేజిస్ట్రేట్ చలించిపోయి కేసును వాయిదా వేస్తారు.

ప్రభుత్వ పథకాల వల్ల అభివృద్ధి చెందాల్సిన గిరిజనులు వాటి వల్ల మరింత నష్టపోవడం, అవి గిరిజనులకు సరిగ్గా చేరకపోవడాన్ని కథావస్తువుగా తీసుకొని రచయిత సహజ జీవితాన్ని చిత్రించారు.

అక్షరాల దారిలో

ఆశ్రమ పాఠశాలలో సన్నాయి చదువుతున్నాడు. సన్నాయికి చదువు చెప్పాల్సిన మాస్టార్లు మందు సీసాలు తెమ్మని చెప్తారు. ఈ సమయంలో స్కూలుకి ఇన్స్ పెక్షన్ వస్తుంది. హాజరు వేయగా సన్నాయి ఉంకపోవడం వల్ల సన్నాయి ఎక్కడకు వెళ్ళాడని హెడ్ మాస్టారుని అడుగుతారు. ఇన్స్ పెక్షన్ తర్వాత కనిపించిన సన్నాయిని ఎక్కడికెళ్ళావురా? ఇన్స్ పెక్షన్ కి వచ్చిన వాళ్ల చేత తిట్టించుకోవాల్సి వచ్చిందని సన్నాయినిహెడ్ మాస్టారు కొడతాడు.

వసతి గృహంలో రుచీపచీ లేని ఆహారం, చాలీచాలని నీళ్లు, మురికికాలవ శుభ్రం చేయక పోవడం వల్ల ఈగలు, దోమలు, డ్రిల్ చేయించే మాస్టారు చెప్పినట్టు చేయకపోతే దెబ్బలు, తరగతి గదిలో పాఠాలు చెప్పే అధ్యాపకులు పిల్లలకి అర్థమయ్యేలా చెప్పకపోవడం, సన్నాయికి పాఠశాలలో అందరి దగ్గర చేదు అనుభవమే ఎదురవుతుంది. కాని కథలు, పాటలు పాడించే మాస్టరంటే సన్నాయికి చాలా ఇష్టం. మిగిలిన మాస్టార్లందరు కొడితే పాటలు మాస్టారు మాత్రం సన్నాయిని ప్రేమించేవాడు. సన్నాయి ఎవరికీ చెప్పకుండా ఒకరోజు హాస్టలు నుండి ఇంటికి వెళ్లిపోతాడు.

ఇంటి దగ్గర చెరువులో హాయిగా స్నానం చేసేవాడు. ఇష్టమొచ్చినంత సేపు ఆడుకునేవాడు. సన్నాయి ఇంటికి పాటలు మాస్టారు వెళ్ళి చదువు కోవాలంటే కష్టాలనెలా ఎదుర్కోవాలో నేర్పిస్తాడు. ఉపమానాలు చెప్పి చదువుపై మక్కువ కలిగిస్తాడు. మాస్టారు చెట్టు మీద పండుని చూసి కొట్టమంటాడు. సన్నాయి ఒక్క దెబ్బకి పండు కింద పడేలా కొడతాడు. చెట్టుకింద ఎన్నో ముళ్లున్నాయి అయినా వాటిని చూడకుండా పండుని చూసి ఎలా కొట్టావో అదే విధంగా చదువుకో

ఎవరి గురించి పట్టించుకోకు అలాంటివన్నీ సహజం అని మాస్టారు బుద్ధి చెప్తాడు. దాంతో కనువిప్పై మాస్టారుతో సన్నాయి బడిబాట పడతాడు.

గిరిజనాశ్రమ పాఠశాలలోవిద్యా విధానం,పరిసరాల అపరిశుభ్రత,విద్యాబుద్ధులు నేర్పించాల్సిన కొందరు మాస్టార్లు తమ దరలవాట్లకు పని పిల్లలుగా విద్యార్థులను ఉపయోగిస్తే, బడికి వెళ్ళనని బడివదిలిన పిల్లాడికి మంచి బుద్ధులు చెప్పి సక్రమ మార్గంలో నడిపిన ఉపాధ్యాయుని గాథను రచయిత వస్తు నేపథ్యంగా చిత్రించారు.

'గాయం' (కొండకథలు) రచయిత మల్లిపురం జగదీశ్ గురించి, ఆయన రాసిన 'అక్షరాలదారిలో' కథ గురించి గంటేడ గౌరునాయుడుగారు తమ అభిప్రాయాన్ని 'కథా ప్రపంచానికి కొత్త ఆశ' అనే వ్యాసంలో ఇలా వ్యక్తం చేశారు. "*అప్పుడెప్పుడో టిక్కబాయి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఐదో తరగతి చదువుతుండగా మరో తరగతి గదిలో నేను చెబుతున్న నా పాఠం వినడానికి కిటికీ పట్టుకు వేలాడిన, పాటకోసం పాకులాడిన విద్యార్థి 'అక్షరాల దారిలోం'చి నడిచొచ్చి యిప్పుడీ కథా సంకలనంతో పాఠకలోకాన్ని పలకరించి ఆలోచింప జేయడానికి ఉత్సాహపడుతున్నాడు.*"[49]

గంటేడ గౌరునాయుడుగారి పాఠంకోసం, పాటకోసం పాకులాడే విద్యార్థి అక్షరాలదారిలోంచి నడిచివచ్చి, గాయం కథా సంకలనంతో పాటకలోకాన్ని పలకరించి, ఆలోచింపజేయడానికి ఉత్సాహ పడడం నిజంగా ఒక అద్భుత ప్రయత్నమని చెప్పవచ్చు. అంతేగాక పాటకలోక హృదయ తలుపులు తెరవడానికి గిరిజన జీవనాన్ని మన కళ్ళముందుంచారు. మంచి గురువుల వల్ల విద్యార్థి జీవితం కూడా మంచి దారిలో నడుస్తుందని తెలిపేకథ యిది.

ఉద్ధరింపు

సవర్లు, జాతాపులు నివాసముంటున్న ప్రాంతానికి ప్రభుత్వాధికారులు సంత దగ్గర కార్పొరేషన్ నిర్మిస్తారు. దీనినుండి గిరిజనులకు కావాల్సిన నిత్యావసర వస్తువులు తీసుకోవచ్చు. గిరిజనులు అమ్మదల్చుకున్న చింతపండు,పప్పులు, తేనె, ఇప్పపప్పు వంటివి అమ్మి, గిట్టుబాటు ధర పొందవచ్చు. ఉద్దేశ్యం మంచిదే అయినా ఆచరణలో గిరిజనులను దోచుకునేదిగా ఉంటుంది.

నిమ్మక సంగమ్మ నెలరోజుల నుండి ఇప్పపప్పు సేకరించి, అమ్మగా వచ్చిన డబ్బుతో ఒక చీర కొనాలనుకుంటుంది. నిమ్మక సంగమ్మ తల్లి చెంచమ్మకు జ్వరం రావడంతో చీర కొనాలన్న ఆలోచన పక్కన పెడుతుంది. ఇప్పపప్పు ఆరుకేజీలుందని, కేజీకి రూపాయి ఎనభైపైసలెక్కన పదిరూపాయల ఎనభైపైసలు, దానికి ఇరవైపైసలు కలిపి పదకొండు రూపాయలు ఇచ్చి పప్పుగోనె సంచిలో వేసుకునేంతలో కార్పోరేషను అధికారి సంగమ్మ పప్పును తీసుకెళ్లారు. షావుకారి పప్పుని వదిలి డబ్బు తీసుకొని వెళ్లిపోతాడు. సంగమ్మ పప్పును గిరిజన కార్పోరేషను అధికారి తూకం వేసి మూడుకేజీలు

ఉందని, కేజీ రూపాయి ఇరవైపైసల్లెక్కన మూడు రూపాయల అరవై పైసలు ఇచ్చి పంపేస్తాడు. సంగమ్మకు షావుకారి పదకొండు రూపాయలు ఇస్తానన్నాడు అని కార్పోరేషను అధికార్లను అడుగుతుంది. అధికార్లు ఆమెను బయటకు నెట్టేస్తారు. సంగమ్మ నెలరోజుల కష్టం పోయిందని ఏడుస్తుంది.తల్లి చెంచమ్మకి జ్వరానికి వేయాల్సిన సూదిమందుకి డాక్టరుకి మూడు రూపాయలిస్తుంది. డాక్టరు మూడు రూపాయలు తీసుకొని డిస్టిలే వాటర్ సూదివేసి వెళ్లిపోతాడు.

గిరిజనాభివృద్ధి కార్పొరేషను గిరిజనులను అభివృద్ధికి బదులు మరింత దరిద్రంలోకి నెట్టేల చేస్తున్న తీరును రచయిత వస్తునేపథ్యంగా చిత్రించారు.

కుబుసాలు

యానాది తెగ వాళ్లకు ఎలుకులు ఆహారం, పాము చర్మం వీరికి ఆదాయ మార్గం. 1894 అటవీ చట్టం వీరి పొట్టకొట్టింది. యానాదిమిట్టలో నివాసముంటున్న యానాదులందరు ఆకలితో అలమచటిస్తున్నారు. కనీసం అడుక్కుతిని జీవించాలన్నా ఎవరూ దానం చేయడంలేదు. దాంతో తరతరాలుగా వస్తున్న చిందును ఆశ్రయిస్తారు. యానాది తెగలోని వెంకటస్వామి నరసింహస్వామి వేషంలో, నాగిరోడు చెంచిత వేషంలో, ఇర్లోడు, నాగ్గాడు డముకలు వాయిస్తూ చెంచిత పాటకి అనుగుణంగా అభినయిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తాడు. ఒళ్ళు హూనమయ్యేట్టు, గొంతు బొంగురు పోయేట్లు ఊరంతా తిరిగి ఆడిపాడినా వారికి లభించిన డబ్బులు, బియ్యం అంతంత మాత్రమే. "గవర్నమెంటు రూలు పున్నెమాని పాములు బట్టి ఆడించే విద్దెమాతోనే కడైపాయ. దిపోయినాక ... ఎప్పుడో పూర్వీకుల నుంచి వస్తావుండే ఆ చిందయినా జీవనాధారమైతునందను కుంటే.. ..... పొగులంతా తిరిగినా పది రూపాయలు రాలా...ఏం బతుకులో"[50] అని ఆవేదన చెందుతారు. పాములు పట్టి ఆడించకూడదని దీనివల్ల వన్య ప్రాణులు అంతరించి పోతున్నాయని ప్రభుత్వం చట్టం చేసింది. దీనివల్ల యానాదుల నోట్లో మట్టికొట్టింది.

ప్రభుత్వ చట్టాల వల్ల జీవనోపాధి కోల్పోయిన యానాది తెగ యాతనామయ బతుకుల్ని వస్తు నేపథ్యంగా రచయిత ఈ కథ చిత్రించారు.

కొండకు కట్టెలు మొయ్య మంటరా సారూ ?

కూటూరు సర్పంచి కూతురు సున్నం చంద్రమ్మ. ఆమె కూటూరులో గిరిజనాభివృద్ధి సంస్థ ప్రోత్సహిస్తున్న వెదురు బుట్టల తయారీ కొండరెడ్లు, కోయల తరపున నిర్వహిస్తుంది. ఫారెస్టు అధికారులు గిరిజనులు వెదురు నరకడం వల్ల అడవి అంతరించిపోతుందని, కొండ కింద ఉన్న డిపోనుండి తీసుకోవాలి. దీనివల్ల రెండు పనలు అవుతున్నాయి. కొండమీద కొట్టిన వెదురును కొండకింద డిపోలో ఇచ్చి బుట్టలల్లడానికి వెదురును డబ్బు చెల్లించి తీసుకోవాలి. గిరిజనులకు బుట్టల్లల్లి

అమ్మడం జీవనాధారం మాత్రమే గాక, వ్యాపారం కాదని చంద్రమ్మ వివరిస్తుంది. గిరిజనాభివృద్ధి సంస్థ పి.వో విద్యాసాగర్ గారు వారి బాధను ఇబ్బందిని గుర్తించి అడవిలోనే ఫారం ఏర్పాటు చేస్తే సరి అని అనుకొంటాడు.

అడవి అంతరించిపోతుందన్న ఫారెస్టు అధికారులకు సున్నం చంద్రమ్మ పేపరు మిల్లు కోసం కూలీలు వెదురుకొట్టిన పొద, బుట్టలల్లకం కోసం గిరిజనులు కొట్టిన పొదనుచూపించి గిరిజనులు కొట్టిన పొద మళ్లీ చిగురిస్తుందని, తాత ముత్తాల నుండి వెదురు కొట్టి జీవిస్తురున్నారు. అపుడు అంతరించని అడవి ఇప్పుడెలా చిగురిస్తుందని విపులంగా వివరిస్తుంది. సున్నం చంద్రమ్మ ఆలోచన ప్రకారం కూనవరం దగ్గర ఫారం ఏర్పాటు చేస్తారు.

గిరిజన ప్రాంతాలలో పర్యటించిన రచయిత ఎ.విద్యాసాగర్ కొండకింద ఏర్పరచిన డిపోలు వల్ల వచ్చే నష్టాన్ని గిరిజన స్త్రీలు వివరించడం వల్ల వారి కష్టాలను ప్రత్యక్షంగాచూసిన రచయిత వాటిని కథా వస్తువుగా తీసుకుని కథ రాశారు.

పొత్తూరి వెంకటేశ్వరరావు 'భద్రాచలం మన్నెం కతలు' గ్రంథ్రంలోని 'పరిచయం'లో 'కొండకు కట్టెలు మొయ్యమంటారా సారూ' కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*కొండరెడ్ల వృత్తులలో ఒకటి బుట్టలల్లడం. కొండరెడ్లు కొండలమీదనే ఉంటారు. అక్కడే దొరికే వెదుళ్లు నరికి బుట్టలు అల్లుతారు. ఫారెస్టు డిపార్టుమెంటువారు, కొండరెడ్లను కిందికొచ్చి డిపోలనుంచి వెదుళ్లు తీసుకోమని పురుమాయించడం కాస్తంత ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించింది. కొండమీది నుంచి తెచ్చిన వెదుళ్లను మళ్లీ డిపోనుంచి కొండమీదికి మోసుకొనిపోవడం ఎందుకో వారికి బోధనపడలేదు. అదొక అర్థంలేని పని అని వారికి అనిపించింది. ఒక గిరిజన యువతి ఈ అధికారిని అడిగింది కొండకు కట్టెలు మొయ్యమంటారా సారూ అని. అందులోని వెటకారం అధికారికి అర్థంకాక తప్పదు. కొద్ది మాటలచేత ఆ యువతి ఎంత అర్థాన్ని, ఎంత వెటకారాన్ని మోయించింది ఆఫీసుల చుట్టూ తిరగలేకనే, అధికారులతో వేగలేకనే కొండరెడ్లు ఉన్న స్థితిలోనే ఉండటానికి ఇష్టపడతారు అంటారు రచయిత.*"[51] అంటూ పొత్తూరి వెంకటేశ్వరరావుగారు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

కొండమీద నుంచి తెచ్చిన వెదుళ్లను మళ్లీ డిపో నుండి కొండకు మోయడం ఎందుకో గిరిజనులకు అర్థంకాక ఉపయోగంలేని పని చేయిస్తున్నారని గిరిజనులు భావించడంలో వారికి అధికారులపై గల నిసహాయత కనిపిస్తుంది.

పి.సుబ్రమణ్యం 'భద్రాచలం మన్నెం కతలు' గ్రంథ్రంలో 'నామాట...'లో తన అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*గిరిజన జీవనవిధానం, వారి ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వ అటవీ విధానం, అధికారుల అవగాహన, పేపర్ మిల్స్ యొక్క స్వలాభాపేక్ష ఎలా వుంటాయో అన్న విషయాల్ని కొండకు కట్టెలు*

మొయ్యమంటారా సారూ?.. లో కళ్ళకు కట్టినట్లు చెప్పాడు. వివిధ వర్గాల వారి ప్రయోజనాలకున్న ఘర్షణలిలా వుంటాయనే విషయం చదువుతున్నప్పుడు మళ్ళీ గుర్తొస్తుంది. ఒకరిది బతుకు తెరువుకై పోరాటం, మరొకరిది ధనార్జనకై ఆరాటం."[52]

గిరిజనులు బతుకు తెరువుకై పోరాడుతుంటే, అధికారులు ధనార్జనకై ఆరాట పడటం వల్ల గిరిజనుల బాధలు అలాగేవుండిపోతున్నాయి. అధికారుల దోపిడీ ఎక్కువవుతూనే వుంది.

గూడు

తండాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని కలెక్టరు ఆదేశం మేరకు చందన బాధ్యత తీసుకుంటుంది. చందన కలెక్టరు ఆఫీసులో ఉద్యోగి. చందన అరవై తండావాసులకు ఇందిరమ్మ పథకం ఉపయోగాలు చెప్పి వారి చేత ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటుంది. తండాకు వచ్చిన చందనను హేమ్లీ ఆహ్వానిస్తాడు. హేమ్లీ తన తండాను చందనకు పరిచయం చేస్తాడు. హేమ్లీతోపాటు దేవులు కూడా చందనను తండాలోని ఒక్కో ఇంటికి తీసుకెళతాడు. చందన తండా వాసులందరిని ఒక చోటుకి పిలిచి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు కట్టించుకోమని చెప్తుంది. తండావాసులు పునాదులు వేయడానికి డబ్బు లేదని ప్రభుత్వమే ఈ పథకం ద్వారా ఇళ్లు కట్టించమని చందనని అడుగుతారు.

"సార్! మాతాన పైసల్లేవ్. మేం గీ ఇందిరమ్మ ఇండ్లు కట్టకోలేం. మీరే కట్టియండ్రి. నెలకింత తీసుకోండ్రి. అంతేగాని రద్దు చేయకండ్రి."[53]అని అధికారులకి విన్నవించుకుంటారు. చందన తండాలో ఒకరిచేత కూడా ఇళ్లు కట్టించలేకపోయానని బాధపడుతుంది. చందన తండా వాసులందరిని ఇందిరమ్మ పక్కా గృహాల్లో చూడాలనుకున్నది. ఆమె కోరిక నెరవేర్చాలని దేవులు కాడెద్దులు అమ్మేస్తాడు. వచ్చిన డబ్బుతోపునాది వేయించాలనుకుంటాడు. చందనకు దేవుల జీవనోపాధి కోల్పోయాడని తెల్సి బాధపడుతుంది. చందన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తండావాసులకు ఇళ్లు కట్టించాలని ఎంతో ప్రయత్నిస్తుంది. ఆ ప్రయత్నానికిగాను ఆమెకు ఉత్తమ అధికారి బహుమతిని ప్రకటిస్తారు. చందనకు ఇళ్లు కట్టించకుండా బహుమతి తీసుకోవడం ఇష్టంలేదు. కలెక్టరు ఆఫీసుకు వెళ్లి తండావాసులకు గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) ద్వారా కాని, మరింత ఏ సంస్థ ద్వారానైనా తండావాసులకు ఇళ్ళు కట్టిస్తే మంచిదని కలెక్టరుకు తెలియజేస్తుంది. ఈ పథకం అమలుకాక పోవడానికి కారణం తెలుసుకుంటుంది. మీరు చెప్పింది కరెక్టే సార్. నేనెంత కష్టపడి మూలమూలలా తిరిగి అర్హులందరిని లిస్టులో చేర్చాను. నిజంగా వాళ్లకి ఐదువేలు జమ చేయడం సాధ్యమయ్యే పనిలా కన్పించడంలేదు. ఎంత ఒత్తిడి తెచ్చినా గూడు నిర్మాణం కోసం కొత్త మార్గం కోసం ఆలోచిస్తుంది.

ప్రభుత్వం ఇందిరమ్మ పథకాలను గిరిజనులకు కేటాయించింది. కానీ గిరిజన తండాల్లో ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు ఏ మాత్రం అమలుకాకపోవడాన్ని వస్తువుగా తీసుకుని రచయిత్రి చిత్రించారు.

చెలగాటం

మంగడి ముగ్గురు పిల్లలో ఒకరు మెనింజైటిస్ వ్యాధితో, మరొకరు డయేరియాతో మరణిస్తారు. మిగిలిన ఒక్క కొడుకుని రక్షించుకోవాలన్న ఆరాటం. ఆ పిల్ల వాడిపేరు చిరంజీవి. గిరిజన ఆశ్రమపాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. హాస్టల్లో ఆరోగ్యం సరిగాలేదని ఇంట్టికొచ్చిన కొడుకునిఅక్కడ నుంచి మంచి ఆహారం లభిస్తుందని మళ్లీ హాస్టల్లో వదిలేస్తారు. మంగడు వార్డెన్ కి హెడ్ మాస్టరుకి చిరంజీవిని బాగా చూసుకోమని చెప్పి ఇంటికి వచ్చేస్తాడు. చిరంజీవి పాఠశాలలో అందరు ఆడుకుంటున్న పిల్లల్ని చూస్తాడు. అతనికి తల తిరిగినట్లౌతుంది. వార్డెన్ సీనియర్ విద్యార్థుల సాయంతో ఆసుపుత్రిలో చేరుస్తారు. హాస్టల్లో విద్యార్థులు మరణిస్తే వార్డెన్ కు చెడ్డపేరు వస్తుందని చిరంజీవి ఇంటికి కబురుచేసి పంపించేస్తాడు. చిరంజీవికి విశ్రాంతి అవసరమని డాక్టరు సలహా ఇస్తాడు. మంగడు అతన్ని ఇంటికి తీసుకెళతాడు. వారం రోజుల తర్వాత చిరంజీవి మరణిస్తాడు.

చిరంజీవి కామెర్లు ముదిరి చనిపోతాడు. హాస్టలు వార్డెన్ చిరంజీవి మరణానికి బాధ్యుడు కాదని మంగడి చేత కాగితంపై వేలిముద్ర వేయించుకుని, శ్మశాన ఖర్చుకింద పీ.వో వెయ్యి రూపాయలిస్తారని చెప్పి తన తప్పులేనట్టు వెళ్లిపోతాడు. అడవిలో ఉన్నా, ఆశ్రమ పాఠశాలలో ఉన్నా వెంటాడిన వ్యాధులు గిరిజనుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి.

గిరిజనుల పిల్లలు పోషకాహారలోపం వల్ల వ్యాధులు వస్తే చూపించుకునే స్థోమతలేక, ఆకలి మంటలు చల్లారుకోవడానికి, భయంకరమైన వ్యాధుల బారినుండి రక్షించుకోవడానికి ఆశ్రమ పాఠశాలలో చేర్చినా మరణం వెంటాడిన తీరును కథా వస్తువు గా రచయిత చిత్రించారు.

జీవితఖైదీ

సంతాల్ గిరిజన తెగకు చెందిన 'మాగన్' జీవితాన్ని, జీవితాంతం ఖైదు చేసిన న్యాయ వ్యవస్థనూ, దానికి కళ్ళుగా పనిచేసే పోలీసు వ్యవస్థనూ రచ్చకీడ్చడం కనిపిస్తుంది. క్షణికమైన ఆవేశంలో మాగన్ తన భార్య 'దానీ'ని చంపేసి, స్వయంగా పోలీసు స్టేషన్ కి వెళ్లి లొంగిపోతాడు. తన చిన్నాన్న ఆ ఎస్సైకి ఇచ్చిన ఒక జత కోడిపెట్టలూ, ఇరవై ఏడు రూపాయలూ మాగన్ కి ఉరిశిక్షను తప్పించి, యావజ్జీవ కారాగార శిక్ష పడేందుకు సహాయపడతాయి. తన మంచి నడవడివల్ల శిక్ష తగ్గి పద్నాలుగు ఏళ్ళకే విడుదలై వస్తాడు.

పుట్టిన అడవిలో పుట్టు ఖైదీలైపోయారు. సంతాల్ గిరిజనులు జమిందారుల దోపిడీని ఎదిరిస్తే గానీ విముక్తి లేదని, గిరిజనుల్లో కొత్త చైతన్యాన్ని మేల్కొల్పిన నక్సలైట్లు ప్రభావంతో మార్ఝూలూ, డోమ్ లూ (గిరిజన తెగలు) తీవ్రవాదులై జమిందారుల మీద తిరుగుబాటు చేస్తారు. ఉక్రోషంతో ఆ జమిందార్లు గిరిజనులను తగలపెడతారు. సంతాల్ తెగ నంతటినీ దొంగలుగా ముద్రవేసి, నిరంతరం వేటాడి, వెంటాడుతూ ఉంటుంది ప్రభుత్వం. దాంతో తమ అడవిలో తామే నేరస్తుల్లా, ఖైదీల్లా బతుకుగడపాల్సి వస్తుంది. పర్యవసానంగా ఆ ఖాళీ అయిన గిరిజన ప్రాంతాలన్నీ ప్రభుత్వ రక్షిత అటవీ ప్రాంతంగా మారిపోతుంది. యూకలిప్టస్ చెట్లతో అడవి నేలలో జీవన సారాన్ని పీల్చేస్తున్నారు.

ప్రపంచం నుండి వేరుపడి పోయిన సంతాల్ జీవితాన్ని, మాగన్ జీవితాన్ని, వాళ్ళ సున్నితమైన అనుభూతుల్ని చిత్రించే క్రమంలో పాఠకులకు సానుభూతిని కలిగిస్తారు. కలప దొంగ వ్యాపారం చేసే ఫాలదీ బాబు ఇచ్చే కూలీ డబ్బులకోసం చెట్లు నరకాల్సిన తప్పనిసరి పరిస్థితుల్లోని సంతాళ్ళను ఫారెస్టు అధికార్లూ, పోలీసులూ జరిమానాల పేరిట పీడించి దోచుకు తింటున్నారు. ఆ జరిమానాలు కట్టడానికి మేకో, గిన్నో, గొడ్డలో అమ్ముకోవాల్సి ఉంటుంది ఈ అమాయక గిరిజనులు. ఈ పరిస్థితుల్లో మాగన్ చివరకి కూకటి వేళ్ళతో పెకలించేసిన వృక్షంలా తన తెగ వాళ్ళతో (తన ఊరి వాళ్ళు కాకపోతేనం తన తెగవాళ్ళతో) చేరుకుంటాడు.

ఒక పక్క జమిందారుల దోపిడి, మరో పక్క పోలీసుల వేట, ఇంకో పక్క రక్షిత అటవీ సిబ్బంది తాలూకా దోపిడీ పీడన, గిరిజనులపై వేట,వాటి స్వభావాన్ని ఏ రంగులూ పులమకుండా వాస్తవికతను వస్తు నేపథ్యంగా రచయిత్రి చిత్రీకరించారు.

దారి

గిరిజన రైతాంగ పోరాటం జరిగినప్పుడు గిరిజనులకే శిక్ష. గిరిజనులు నక్సలైట్లకు ఆశ్రయం ఇస్తున్నారని గిరిజనులపై పొలీసులు దాడి చేస్తుంటారు. ఈ వేధింపులేకాక వారికి విచిత్రమైన వ్యాధి సోకి, విధినిర్వహణలో ఉన్నటువంటి వాళ్లు ఎక్కడి వాళ్లు అక్కడే చనిపోతారు. అచ్చమ్మ కొడుకు కూడా చనిపోతాడు. దహన కార్యక్రమలు పూర్తయి ఇంటికి వచ్చేటప్పటికి కడ్రకోడు గుంటడు, కూరింగి ముసిలోడు, నిమ్మక సన్నాసిగాడు పెద్దగా అరిచిపడిపోతారు. వారిని బండిమీదేసుకుని కురుపాం ఆసుపత్రికి తీసుకెళతారు. ఆసుపత్రిలో ఖాళీ స్థలం లేదని వారిని చెట్టుకిందనే ఉండమంటారు. వారికి తగిన వైద్యం అందివ్వకపోయేసరికి కడ్రకోడి కొడుకు మరణిస్తాడు. మిగిలిన వారినైనా రక్షించుకోవాలన్న తపనతో డాక్టర్లను పిలుస్తారు. డాక్టర్ల మనస్సు కరగదు. కలరావ్యాధి సోకిందేమోనని మిగిలిన వారికి టీకాలిస్తారు. అయినా నలుగురు చనిపోతారు. మెదడు వాపు

జబ్బుఅని మందులిస్తారు. చనిపోయేవారి శాతం ఎక్కువవుతుంది. దాదాపు ఆరువేల మూడు వందల మంది మరణిస్తారు.

రాజకీయ నాయకులు ఓట్లకోసం మెనింజైటిస్ వ్యాధిసోకి చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడుగుతారు. అసెంబ్లీలో గట్టిగా ప్రస్తావిస్తారు. రాజకీయ నాయకులతో కలిసి మాట్లాడాలనుకొన్నా, గిరిజనులకు అవకాశం లభించదు. రాజకీయ నాయకుల పార్లమెంటుకు వెళ్లిపోతారు. పందులవల్ల ఈ వ్యాధి వస్తుందని పల్లపోళ్లు కనపడిన పందుల్ని చంపేస్తారు. డాక్టర్లు గిరిజనులను చంపేస్తారు. అన్ని రకాలుగా నష్టపోయింది గిరిజనులే. డాక్టర్లను ఎవరూ శిక్షించరు. ఇంద్రవెల్లి సమావేశం ఏర్పాటు చేసినందుకు గిరిజనుల్ని శిక్షిస్తారు. జంగయ్య తమకి జరిగిన అన్యాయాన్ని లాయరుతో చర్చిస్తాడు. గిరిజనులు సామాజిక న్యాయంకోసం పోరాటాన్ని మార్గంగా ఎంచుకుంటారు. అదే మార్గంలో పయనించడానికి నిర్ణయం తీసుకొని ముందుకు సాగుతారు.

గిరిజనులు ప్రత్యేక జన సమూహంగా ఉండటం వల్ల ప్రభుత్వం అమలు చేసే సౌకర్యాలు వారికి అందటంలేదు. వైద్య సౌకర్యం అందక గిరజనులు చనిపోయిన కొద్దిరోజులకు ప్రభుత్వం వ్యాధిని కనుగొనడం, ఆ చనిపోయిన వారికి ఎటువంటి ఆర్థిక సహాయం ఇవ్వకుండావున్న తీరు, పోరాటానికి దారితీసిన వైనాన్ని రచయిత వస్తు నేపథ్యంగా స్వీకరించి రచించారు.

దివికుమార్ దారి కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. *"1990లో సువర్ణముఖి రాసిన రెండవ కథ దారి. గిరిజన గూడేల్లో రోగాలొచ్చి ఒక్కసారిగా 60 మంది చనిపోయిన భయంకర విషాద చిత్రం ఈ కథలో వుంటుంది. ఆసుపత్రిలో డాక్టర్లు సమయానికి వైద్యం చేయక, సరైన మందులు లేక, వున్నా వాడక గిరిజనులపట్ల ప్రదర్శించే నిర్లక్ష్యం ఎలా వుంటుందో రచయిత కళ్లకు కట్టిస్తారు."*[54]

ఇలా దివికుమార్ గిరిజనులు రోగాలు వచ్చి చనిపోతే వారిని పట్టించుకునేవారు కూడా లేరనే బాధను వ్యక్తం చేశారు.

నా మొకం మల్లొచ్చింది సారూ

అడవిలోపల యనంబైలుకుపైన ఉందావూరు. సీతమ్మ భర్త కట్టెలు కొట్టడానికి అల్లుడుతో కలిసి అడవికి వెళ్తాడు.ఎలుంగొడ్డు సీతాలు భర్త మొకంపై గాయపరుస్తుంది. అల్లుడు వచ్చి రక్షించబోయే సమయానికి ఎలుంగొడ్డు దెబ్బతీసి వెళ్లిపోతుంది. అడవిలో లభించే పసర్లతో వైద్యం చేయిస్తారు. మూడు రోజులు తర్వాత ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి కట్టు కట్టిస్తారు. ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లమని డాక్టరు సలహా ఇస్తారు. రాత్రి రెండున్నర గంటల సమయంలో ఐ.టి.డి.ఎ. ఆఫీసరు ఇంటికి వస్తారు. ఆఫీసరు పొద్దున్నే కొంత డబ్బిచ్చి ఖమ్మం ఆసుపత్రికి పంపిస్తాడు. ఆసుపత్రిలో మంచం లేదని కిందనే

పడుకోబెట్టి, పొద్దున్నే డాక్టరువచ్చి చూస్తారని చెప్పి వెళతారు. తర్వాత వారినెవ్వరు పట్టించుకోరు. ఊరుకాని ఊర్లో చనిపోవడం ఇష్టంలేక సీతమ్మ భర్త తొందర పెట్టి ఇంటికి వెళ్లిపోతారు. ఐ.టి.డి.ఎ. ఆఫీసరు వారికి న్యాయం చేయలేకపోయానని బాధపడతాడు. ఆసుపత్రినుండి సీతమ్మ అల్లుడు డబ్బు కోసం గూడెం వెళ్లాలని అనుకుంటాడు. ఎలాగైనా డబ్బిచ్చి మళ్లీ ఆసుపత్రికి పంపాలని ఆఫీసరు అనుకుంటాడు. రాత్రికి రాత్రే గూడెం వెళ్లిపోతారు. ఉదయాన్నే అధికారికి వాళ్లు కనిపించరు. ఆరు నెలల తర్వాత సీతమ్మ భర్తకు అధికారి కనపడినప్పుడు ముఖం మల్లొచ్చింది సారూ ఆ కొంచెం తొర్రు ముఖంతో కనిపిస్తాడు. అధికారి సంతోషిస్తాడు.

పొట్టకూటికోసం కట్టెలు కొట్టడానికి వెళ్లి జంతువు చేసిన దాడిలో ముఖాన్ని కోల్పోయిన వ్యక్తి దీనగాథను కథావస్తువుగా తీసుకుని రచయిత రాశారు.

పయనం

అడవిలోని పక్షుల్ని వేటాడుతూ జీవించే నక్కలోళ్ల జీవితంలో విషాదం అలుముకుంది. ప్రభుత్వం అడవిలోని జంతువులు, పక్షులు వేటాడకూడదని శాసనం చేస్తుంది. నక్కలోళ్లను అడవి నుండి తరిమేస్తుంది. అడవి నుండి వచ్చిన నక్కలోళ్లు కల్లూరు సమీప అడవిలో నివాసాన్ని ఏర్పరచుకుంటారు.అడవిలో నివసించడం వల్ల, ఒంటరిగా ఉన్న ఆడవాళ్లను గిరిజనేతరులు లైంగికంగా వేధిస్తుంటారు. నక్కలోళ్లు వేటకుపయోగించే నాటు తుపాకీకి లైసెన్సు లేకపోతే వారిని పోలీసులు అరెస్టు చేస్తుంటారు. అక్కడ పరిస్థితులు అనుకూలంగా లేవని నాగప్ప పట్నానికి వెళ్ళాలనుకుంటారు. నాగప్ప కొడుకు నరసప్ప తిరుపతి పట్టణానికి వెళ్లి పూసలు, పిన్నీసులు అమ్ముకొని జీవిస్తుంటాడు. పట్టణంలో వ్యాపారం సరిగ్గా సాగక, ఉండటానికి నివాసం లేక సతమతమై జీవనాన్ని సాగిస్తున్న విధానాన్ని తల్లిందండ్రులకు వివరిస్తాడు. స్థిరనివాసంలేక జీవితంలో అభద్రత జీవితాన్ని గడుపుతుంటాడు. కల్లూరి సమీపంలో ఉన్న నక్కలోళ్లకు అడవి అంతరించి పోతుందనీ, ఖాళీచేయమని అటవీశాఖాధికారులు ఆదేశాలుజారీ చేస్తారు.గమ్యం తెలియని పయనం మొదలవుతుంది.

గిరిజనులైన నక్కలోళ్ల సంక్షోభితమైన వారి జీవన పరిస్థితుల్ని, దయానీయమైన వారి బతుకులను కథా వస్తువుగా చిత్రించారు.

మకర సవర

ఒక అమాయక గిరిజనుడి విషాద జీవితం ప్రధానాంశంగా మహాశ్వేతాదేవి రాసిన కథ మకర సవర. ఈ కథలో మరో రెండు ముఖ్యాంశాలు కూడా పెనవేసుకుని ఉన్నాయి. బిడ్డకు జన్మనివ్వాలనే తల్లి హృదయంతో – ఒక భర్తకు దూరమైన ముగ్గురు స్త్రీల మనోవేదన ఒక అంశమైతే, చెట్లు నరకడం

నేరమనే చట్టాన్నితెచ్చిన ప్రభుత్వంలోని అధికారుల అండదండలతో అడవులకు అడవులు దొంగ రవాణా అయిపోతున్నా, రెండు రోజుల నుండి భోజనం లేని ఒక గిరిజనుడు రోడ్డుకడ్డంగా పడివున్న చెట్టును నరికినందుకు పోలీసులు అతన్ని చిత్రహింసలు పెట్టిన అంశం మరొకటి.

ప్రభుత్వ నిరంకుశ విధానాల్నీ, దోపిడీ పద్ధతుల్నీ, ఆకరికి కుటుంబ సంబంధాల్నీ, స్త్రీ పురుష సంబంధాల్నీ కూడా విచ్ఛిన్నం చేసే దారుణ క్రమాన్ని కథా వస్తువుగా చూపించారు రచయిత్రి.

రక్తాశ్రువు

సంగమేసు పదో తరగతి ముగించాడు. పై చదువులకు వసతి గృహంలో భోజన సౌకర్యం లేకపోవడంతో అంతటితో చదువు ఆపవలసి వస్తుంది. సంగమేను రాజకీయ నాయకుల సభా సమావేశానికి ఒకరోజు హాజరవుతారు. నాయకుడు గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అభివృద్ధి పథకాలు, ప్రాజెక్టులు వివరిస్తుంటాడు. సంగమేసు అధికారి మాటలకు అడ్డుతగిలి ప్రభుత్వం ఏర్పాటు చేసే పథకాల వైఫల్యాన్ని వివరిస్తాడు. నియోజక వర్గ ఎమ్మెల్యే సంగమేసుని పక్కకు పిలిచి భూములు సంగతి వదిలేయమని అంటాడు. ఉద్యోగాన్ని ఎర చూపిస్తాడు. సంగమేసు తన తల్లిదండ్రులను చెల్లిని బాగా చూసుకోవాలని ఉద్యోగాన్ని అంగీకరిస్తాడు. టీచరుతో సన్నిహితంగా ఉండి టీచరు రాసే కథలు, పాటలు నేర్చుకుంటాడు. హాస్టలు ఆఫీసులో పనిచేసే గుమాస్తా నాసిరకం వస్తువులు తెచ్చి ఎక్కువ బిల్లు పెట్టినాడని పేపర్లో వార్త వచ్చిన వ్యక్తికి సంగమేసు నమస్కరించడు. గుమస్తాకు కోపం వచ్చి సంగమేసుని తిడతాడు. తన జాతికి జరిగే అన్యాయాన్ని ఎదిరించే విల్లుగా తయారవ్వాలనుకుని ఉద్యోగానికి స్వస్తి పలుకుతాడు.

సంగమేసు చెల్లెలు కిరవమ్మ హాస్టల్లోవుండి చదువుకుంటుంది. తెలివైనది. హాస్టల్లో అన్నం సరిగా లేకపోయినా, మెనూ ప్రకారం వండకపోయిన, వార్డెన్ ని అడిగేది. వార్డెన్ కిరవమ్మని తెంక పిండిజావ తాగడానికి గతిలేనివాళ్లని హేళనగా మాట్లాడేది. ఏదో ఒక తప్పు చూపించి కిరవమ్మని కొట్టేవాళ్ళు. మేట్రిన్ బస్తా బియ్యం ఇంటికి పట్టుకెలుతుంటే కిరవమ్మ కొంతమంది అమ్మాయిలు కలిసి పట్టుకుంటారు. కిరవమ్మని హాస్టల్ నుండి పంపాలని అధికారులు పథకం ప్రకారం ప్రేమలేఖలు సృష్టించి హాస్టల్ నుండి పంపిస్తారు. కిరవమ్మ చదువులేక ఇంటి దగ్గరే ఉంటుంది.

కిరవమ్మ అన్న తన జాతికి జరిగిన అన్యాయాన్ని గుర్తిస్తాడు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు బనియన్ల తయారీ కేంద్రం. బుక్ బైండింగ్ సెంటర్, టైలరింగ్ శిక్షణ కేంద్రం మొదలైన వాటిలో శిక్షణ పొందిన అమ్మాయిలు నెలకు ఐదారువందలు తీసుకునేవారు. శిక్షణ కేంద్రాన్ని కొనసాగించక పోవడం వల్ల పట్టణానికి అలవాటు పడిన అమ్మాయిలు కొండ ప్రాంతంలో జీవించలేక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని సంగమేసు గ్రహిస్తాడు. శిక్షణ కేంద్రాలలో పరిచయమైన కారు డ్రైవర్లు చెప్పే

మాయమాటలు నమ్మిఅమ్మాయిలు మోసపోతున్న తీరుని, భూస్వాముల దగ్గర యాభై రూపాయలు తీసుకొని భూమిని కోల్పోయిన గిరిజన రైతు సమస్యలు చూసిన సంగమేసు తన జాతి వారిని జాగృతి చేయడానికి పూనుకుంటాడు. కొంతమంది యువకులతో సమూహంగా పాటలు పాడి, ఉపన్యాసాలిచ్చి చైతన్యపరచాలని నిశ్చయించుకుంటాడు. సంగమేసు ఉద్యోగంలో చేరమని చెప్పడానికి వచ్చిన టీచరు సంగమేసు నిర్ణయాన్ని తెలుసుకొని అతన్ని అభినందించి వెను దిరుగుతాడు.

గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటు చేసే పథకాలు వారి సంక్షేమానికి దోహదపడని తీరు, ప్రభుత్వ పథాలు అమలు చేసే వారి అన్యాయాలు ప్రశ్నించినందుకు ఉద్యోగాలు, చదువులు పోగొట్టుకోవడాన్ని, నాగరికతకు అలవాటు పడిన వారు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడే స్థితిని రచయిత వస్తు వైవిధ్యంగా తెలియజేశారు.

రాజుల మడుగు

రాజుల మడుగును విభజిస్తూ ఏరువుంది. ఏటికిరువైపుల గోండులు, కొలాములు నివసిస్తుంటారు. చిన్న చిన్న గుడిసెలు శిథిలావస్థలో ఉన్నాయి. చెట్లమధ్య అక్కడక్కడ గుడిసెలు ఉన్నాయి. వారికి సాయం చేయాలను కొన్న ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి ఉట్నూరుకు రమ్మని , అక్కడ అన్ని రకాల ప్రయోజనం చేకూరుతుందని ఆహ్వానిస్తాడు. గిరిజనులు ఈ ప్రాంతం నుండి తరమడానికి వచ్చిన వాళ్ళని భయపెడతారు. ప్రాజెక్టు అధికారి గిరిజనులు మూర్ఖులని కోప్పడతాడు.

అడవిలో సేకరించిన బంకను కాప్రోరేషను దగ్గరకు తీసికెళ్లి అమ్ముకోవడానికి, ప్రాజెక్టు అధికారిని బళ్లూ,ఎద్దులు కావాలని అడిగారు. ఇళ్లు కట్టించమని అడుగుతారు. అవేమి కట్టించ లేకపోతాడు. కొద్దిరోజుల తర్వాత వెళ్లిన అధికారికి రాజుల మడుగులో రాజులు కనిపించరు. మడుగు మాత్రమే కనిపిస్తుంది.

గిరిజనాభివృద్ధి సంస్థ అధికారి ఉట్నూరుకు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజుల మడుగుకు తెలిసిన రాజనరసయ్యతో ఫణికుమార్ జీపులో వెళ్ళి, గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా గిరిజనులకు సాయం చెయ్యాలనుకుని, వారికి సేవలు అందించలేకపోవడాన్ని వస్తు వైవిధ్యంగా చిత్రించారు.

వేట

ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు యానాదుల స్థిర నివాసానికి ఆటంకం కలిగిస్తున్నాయి. వెంకటస్వామి భార్య పెద్దగంగి. వీరికి నలుగురు సంతానం. పెద్దకూతురు శాంతమ్మ. టీచర ఇంటిలో పాచిపనిచేసి గంజి ఇంటికి తెచ్చేది. ఈ గంజి ఇంట్లోవున్నవారందరు తాగి, ఆకలి మంటను

చల్లార్చుకున్నారు. శాంతమ్మ పని చేస్తున్న టీచరు ఇంటికి వచ్చిన బంధువు శాంతమ్మ కులం ఏంటో కనుకుంటుంది. కక్కసుకడుక్కొనేవారనీ, అంటరానివారని పని మాన్పించేయమని టీచరుకు చెప్తుంది.శాంతమ్మ ఇంటికి తెస్తున్న గంజినీళ్లు బంద్గెనాయి. శాంతమ్మకు పనిలేదు. ఇంట్లో ఆకలి మంటలు. ఆకలికోర్వలేక పిల్లలు ఊరిమీదకెళ్లి అడుక్కోగా వచ్చిన గంజితాగి కడుపు నింపుకుంటారు. జంతువుల్ని చంపకూడదని ప్రభుత్వ అటవీ చట్టం వల్ల యానాదులు జీవనోపాధి కోల్పోతారు. రోడ్లు విస్తరణ చేయాలనే కారణంతో రోడ్డుకిరువైపులున్న యాభై యానాదుల గుడిసెల్ని పడగొడతారు. ప్రభుత్వం వారికి పునరావాసం కల్పించలేదు.

బాటకాడపల్లెలో నివాసమేర్పరచక పూర్వం అడవిలో నివసించేవారు. అడవిని నాశనం చేస్తున్నారని ఫారెస్టు అధికారి అడవి నుండి తరిమేయగా, రోడ్డుకిరువైపుల గుడిసెలు వేసుకుంటారు. రోడ్లువెడల్పు చేయాలంటూ గుడిసెల్ని కూల్చుతారు. మళ్లీ నివాసమెక్కడ అన్నది వారి ముందున్న ప్రశ్న. అడవి జంతువులకు సంరక్షణ కల్పించే ప్రభుత్వం అడవుల్ని నమ్ముకొని బతికే మనుష్యుల్ని పట్టించుకోకపోగా వాళ్లని ఇక్కడతీసి అక్కడపెడుతున్నారు.

గిరిజన తెగలు ఏ ప్రాంతంలో నివాసమున్నా ఏదో కారణంతో ఖాళీ చేయిస్తూ వారి మనుగడకు గండి కొడుతున్న ప్రభుత్వ వైనాన్ని కథా నేపథ్యంగా రచయిత చిత్రించారు.

శాపలు దాగితే సెరువెండుద్దా సారూ?

లక్ష్మీపురంకు చెందిన మహిళలు, పాయం పున్నమ్మ అనే గిరిజన మహిళ నాయకత్వంలో ఐ.టి.డి.ఎ. అధికారిని లోను ఇప్పించమని అడుగుతుంది. బర్రెలు మేపుకొని పాలు అమ్ముకుంటే ఆదాయం వస్తుందని, ఐ.టి.డి.ఎ.అధికారికి వివరిస్తారు.అందరికి బర్రెలు ఇవ్వడం కుదరదన్న అధికారిని కొంత మందికి మేకలిమ్మని అడుగుతారు. అధికారి మేకలు మేపడం వల్ల అడవి అంతరించి పోతుందని ప్రభుత్వం ఏర్పరచిన శాసనాన్ని వివరిస్తాడు. పాయం పున్నమ్మ "బాగ జెప్పినవు సారు ఫారెస్టు సాక్లొచ్చిం తరవాత బుట్టినాయి మేకలు ? తాతలు ముత్తాతల నాట్నుంచి మేకల్లేవు? అయి అడవిలో మేస్తే లేవు? యిప్పుడు ఫారెస్టుసార్లు మేకలు మేస్తే అడివి దరుగుదంటే శాపలు దాగి సెరువెండిందన్నట్టున్నది నాయనా"[55]అని అంటుంది. ఆమెకు అధికారులు ఎటువంటి సమాధానం చెప్పలేకపోతారు.

పాల్వంచ ఐ.టి.డి.ఎ గిరిజనాభివృద్ధి సంస్థ ప్రవేశపెట్టిన పథకాల వల్ల అడవులు అంతరిస్తాయని ఆ సంస్థ అధికారి అన్నప్పుడు గిరిజన మహిళ చెప్పిన సమాధానం కథా వస్తువు.

పొత్తూరి వెంకటేశ్వరరావు 'భద్రాచలంమన్నెంకతలు' గంథ్రంలోని 'పరిచయం'లో శాపలు దాగితే సెరువెండుద్దాసారూ కథపై తమ అభిప్రాయాన్నిఇలా తెలియజేశారు."సుతిమెత్తని మాటలతో

గట్టిగా మందలించగల నేర్పు గిరిజనులకు ఉంది. తిరుగులేని వాదనా పటిమ ఉంది. కొందరు గిరిజనుల మాటలు గమనిస్తే బుద్ధి కుశలతకు విద్య అంత ముఖ్యం కాదేమో అనిపిస్తుంది. మాటకారితనంలో గిరిజన మహిళలు మగవాళ్లకు తీసిపోరు. నాలుగాకులు ఎక్కువే 'చదివార'ని కూడా చెప్పవచ్చు. మేకల్ని మేపుకోనిస్తే అడవులు తరిగిపోతాయనే వాదాన్ని ఒక గిరిజన మహిళ ఎలా చీల్చి చెండాడిందో గమనించండి. యిప్పుడు పారెస్టు సార్లు మేకలు మేస్తే అడివి దరుగుతదంటే శాపలు దాగితే సెరువెండింనదన్నట్టున్న ది నాయనా."[56] అని అంటుంది.

పొత్తూరి వెంకటేశ్వరరావుగారు గిరిజనులు చదువుకోకపోయినా నాలుగాకులు ఎక్కువే చదివారనీ , మేకలు మేపితే అడవి తరిగిపోతుందనే దానికి గిరిజన స్త్రీ చెప్పిన సమాధనం గిరిజన స్త్రీల వాదనా పటిమ ఎలాంటిదో తెలుస్తుంది.

సంబూ అక్క

మత్తడి గ్రామం అడవిలో ఉంటుంది. అర్ధరాత్రి సంబూ అక్కకి ప్రసవ సమయం దగ్గర పడుతుంది. నొప్పులు తీవ్రమై, సంబూ అక్క స్పృహ తప్పిపోతుంది. సంబూ పరిగెత్తుకుంటూ వచ్చి ఫణికుమార్ ని రక్షించమని ప్రాధేయ పడతాడు. ఆ గూడెంకు రోడ్డు వసతి లేకపోయినా, సంబూ అక్కని గూడెం నుండి జీపు ఎక్కిస్తారు. జీపులో తాలూక ఆసుపత్రికి తీసుకెళతారు. అక్కడ తగు సౌకర్యాలు లేనందువల్ల ఆదిలాబాద్ ఆసుపత్రికి తీసుకెళతారు. సమయం రాత్రి మూడు గంటలు అవుతుంది. ఆపరేషన్ చేయడానికి రక్తం అవసరమవుతుంది. ఎలాగోలా రక్తం సంపాదిస్తారు. సంబూ అక్క కోలుకుంటుంది. సంబూ ఆనందానికి అవధులు లేవు. సంబూ ప్రయత్నం మేరకు అధికారి ద్వారా వైద్య సౌకర్యం లభిస్తుంది. వైద్య సౌకర్యం సరైన సమయానికి అందక ఎంతమంది మరణిస్తున్నారో, వారు పడుతున్న బాధలు తెలియజేయడానికి చేసిన ప్రయత్నమే సంబూ అక్క.

ఏటూరు నాగారం ప్రాంతంలోని గిరిజనులు వైద్య సౌకర్యం లేక వారు పడే కష్టాలను రచయిత కథా వస్తువుగా తీసుకుని చిత్రించారు.

3.15. ప్రాజెక్టుల నిర్మాణం కథావస్తువు

ప్రాజెక్టులు గిరిజన నివాస ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల గిరిజన సంస్కృతి అంతరించే ప్రమాదముంది. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన తర్వాత పునరావాసం చూపకపోవడం వల్ల గిరిజనుల మనుగడ అగమ్యగోచరంగా తయారవుతుంది. ప్రాజెక్టు నిర్మాణం వల్ల కొండల అందం, పచ్చదనం, గిరిజనుల సంస్కృతి అంతరించిపోతుంది. ప్రాజెక్టులు గిరిజనులకు ఉపయోగపడడంలేదు. అవి బహుళ జాతి కంపెనీల ప్రయోజనాన్ని ఆశించి ఏర్పాటుచేస్తున్నారని ఆందోళనలు కూడా

జరుగుతున్నాయి. ఫ్యాక్టరీల వల్ల నీరు, గాలి కలుషితం అవుతున్నాయి. దీనివల్ల గిరిజనుల ఆరోగ్యానికి హాని కలుగుతుంది.

అరణ్యరోదన

పోచారంలో టీచరు ఉద్యోగం నిమిత్తం శ్రీమతితో బయలుదేరారు. టేకూరు, కరకు గూడెం, నందిగాం, కోయిద, తోగ్గూడెం, పోచారం ఇవన్నీ కోయ గూడేలే. ప్రాజెక్టు నిర్మిస్తే ఇక్కడి వాళ్ళంతా ప్రభుత్వం కల్పించే పునరావాసంలో తలదాచుకోవాలి. ఈ ప్రాంతపు అందాల్ని చూడటానికి నాగరికులు వస్తుంటారు. టీచరును పోచారం డూడెం ప్రజలు బాగా పలకరిస్తుంటారు. సాత అనే అమ్మాయి వాళ్లకి గోవింద గడ్డలు తెచ్చిపెడుతుండి. సీత స్నేహితురాలు కనకమ్మ. సాతకి తోగ్గూడం పిల్ల సీతగూడెం పరిస్థితిని తెలియజేస్తుంది. కొర్సకోనమ్మ వూకేపొమ్మయ్య ఒకర్ని ఒకరు ఇష్టపడతారు. ఆ విషయమై ఇరుపక్షాలవారు తలపడతారు. పంచాయితీ పెట్టించి ఇద్దరి ఇష్టంతో పెళ్లి చేస్తారు. టీచరు పెళ్లితంతు చూసిన తర్వాత నాగరికుల పెళ్లి పేరుతో డబ్బు ఖర్చు , సమయం వృధా చేస్తుంటారనుకుంటారు. పెళైన తర్వాత విందులు, ధింసా నృత్యం చేస్తారు. కన్నయ్య ఇప్పసారా కాయడంలో దిట్ట అని గుంపులో నుండి టీచరుకి పరిచయం చేస్తారు. టీచరు లచ్చిదేవమ్మ గుడి మహాత్మ్యాన్ని అగిడి తెలుసుకుంటాడు. కన్నయ్య ఇంట్లో భోజనాలు మూడు గంటల సమయంలో చేస్తుంటారు. అంతలో గొర్రెల దగ్గరకు పోయిన పిల్లవాడ్ని పాము ముట్టిందని పడుకోబెడతారు. పాయం నరస్సయ్య ఆకుపసరు పోసి పిల్లవాడ్ని పైకి లేపుతాడు. నర్సయ్య ఆ గూడెంకి డాక్టరు.

అడవిలో పండించే కొర్రలు,రాగులకు గిట్టుబాటు ధర లభించదు. దళారీలు ఇష్టారాజ్యంగా గిరిజనులను దోచుకొంటారు. పోచారం గూడెంలో సూరయ్య డోలు వాయించడంలో నిపుణుడు. డోలు వాయించుతూ పాటందుకున్నాడు. పాటవింటూ రాత్రి గడిచిపోయింది. నాగులు టీచరుకు అడవిలోని ప్రకృతి అందాలు చూపిస్తున్న సమయంలో పులిగాండ్రింపు వినబడుతుంది. నాగులు చెట్టెక్కేస్తాడు. టీచరు పరుగందుకుంటాడు. పులిదగ్గర పడుతున్న తరుణంలో కొర్స ఈరయ్య పులిని బాణంతో చంపేస్తాడు. టీచరు ప్రాణాలతో బయటపడతాడు. పోలవరం ప్రాజెక్టు కడితే పునరావాస ప్రాంతాలకు వెళ్లవచ్చు కదా అని టీచరుతో పాటు ఉన్న కాంతారావు పోచారం గూడెం వాసుల్ని అడుగుతాడు. కొర్స ఈరయ్య, సీత తండ్రి, పాయం నర్సయ్య అందరు అడవిని వదిలి జీవించంలేం, ప్రాజెక్టు కడితే అందులో పడి చనిపోతాం అని బాధతో అంటారు. అడవిలో సంతోషంగా వున్న గిరిజనులు పట్నంలో ఎలా జీవిస్తారో. పునరావాసం పేర పట్టానికెళ్లిన గిరిజనుల జీవన స్థితి ఎలా ఉంటుదోనని ఊహించుకుంటాడు.

వేటలో నిపుణుడు ఈరయ్య బువ్వ దొరక్క జేబుదొంగగా మారినట్లు, అతన్ని పోలీసులు పట్టుకున్నట్లు, ఇప్పసారాకాసే కనకయ్య పట్నంలో సారాయి కాస్తున్నట్లు , నాగులు బార్ లో సీసాలు అందిస్తూ గ్లాసు చేజారి కిందపడి పగిలినందుకు యజమాని నాగుల్ని చితకొట్టినట్లు, ధింసా నృత్యం చేసిన మహిళలకు పట్నంలో ఎక్కువ డబ్బు ఇస్తామని ఆశ చూపి బట్టల్లేకుండా ధిసానృత్యం చేయిస్తున్నట్లు, ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు గురవుతున్న భూమిని ఎవరు కొనకపోవడం వల్ల కనకమ్మ పెళ్లి ఆగిపోయి ఆమె తల్లిదండ్రులు విషాదంతో ఉన్నట్లు ఊహించుకొంటాడు.

అడవిలో నాగరికత సమాజానికి అందని మానవత్వపు విలువలున్న గిరిజన గూడెం వాసులు గూడెం వదిలితే వారి జీవితం నరకమని తెలుస్తుంది. ప్రాజెక్టు వల్ల మానవ సంబంధాలు, సంస్కృతి అంతరిస్తున్న విధానాన్ని, అడవిని వదిలిన గిరిజనులు పట్నంలో ఎలా మోసగింపబడుతున్నారు అనే దాన్ని కథా వస్తువుగా రచయిత చిత్రించారు.

నెగడు

డభ్భై ఏళ్ళ కొండాబుజ్జి భార్య సోమలమ్మ చనిపోతుంది. మనవడి పెళ్లి సంతోషం ఒకపక్క, మరోపక్క ప్రాజెక్టు నిర్మాణం వల్ల పునరావాస ప్రాంతానికి వెళ్లాలనే దిగులు మరొపక్క ఉంటుంది. గూడెంలో పెళ్ళైనా, చావైనా, పండుగైనా అందరూ కలిసే చేసుకుంటారు. కొండాబుజ్జి వివాహ పద్ధతికి మనవడి వివాహ పద్ధతికి చాలా మార్పులు వచ్చాయని తన వివాహ పద్ధతులను గుర్తు తెచ్చుకుంటూ, మారుతున్న పరిస్థితిని తన తరానికి తర్వాత తరానికి బేరీజు వేసుకుంటుంది. కొండాబుజ్జి మనవడి పెళ్లికి నాగబెల్లి ఆడతారు. నాగబెల్లి అంటే భార్యాభర్త ఎవరిసాయం లేకుండా భూమిని దున్నాలి. పందులు గందరగోళం చేస్తే పొలాన్ని సదరం చేసుకోవాలి. వెంకన్న భార్య రేలా తెచ్చిన అన్నాన్ని ఇద్దరు సమంగా తింటారు. కొండాబుజ్జి భద్రాచలం హాస్టల్ నుండి వచ్చిన విద్యార్థులు వారిసాధక బాధల్ని అడిగి తెలుసుకుంటారు. వరద తీవ్రతను పసిగట్ట ముందుగానే సురక్షిత ప్రాంతానికి వెళతారు. రెండుసార్లు వచ్చిన వరదల్లో తమ పిల్లలిద్దర్ని తీసుకెళ్లింది అని వివరిస్తాడు. వరదలు వచ్చిన నాలుగు రోజులు తర్వాత సద్దలు, కందులు చల్లుకొంటే పంట చేతిలోకి వస్తుందని సంతోషంగా తెలియజేస్తాడు. పెరంబోయిన రాజు, పరసామంగన్న కొండాబుజ్జి వయస్సు వాళ్లు ఇదే బాధను వ్యక్తం చేస్తారు.

ఈ ప్రాంతాన్ని వదిలి వెళితే పునరావాసం కల్పిస్తారన్న నమ్మకం లేదు. ఇంతకుముందు వెళ్లిన రెండు మూడు గుంపులకు పునరావాసం కల్పించలేకపోయింది. ప్రభుత్వం పునరావాసం కల్పించే మాటలు నీటి మాటలైనాయి. కొండాబుజ్జి మాత్రం ఈ ప్రాంతాన్ని సంప్రదాయాన్ని సంస్కృతిని వదిలి ఎక్కడో తెలియని ప్రాంతంలో జీవించలేరని అనుకుంటాడు. రాత్రి అందరు నెగడు చుట్టు వెచ్చగా

పడుకుంటారు. ఈప్రాంతాన్ని వదలడానికి వారు ఇష్టపడరు. వారు కష్టమైన, నష్టమైన అక్కడే ఉండాలి అనుకుంటారు.

వలస జీవితాన్ని అవలంభించే తీరులో గిరిజనుల నివాస ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం తీరు, దీనివల్ల సంస్కృతి, సంప్రదాయానికి తీవ్రమైన ఆటంకం కలిగించే తీరును వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

పోటెత్తిన జనసంద్రం

వయస్సులో చాలా పెద్దవారైన ఎంకయ్య, రాజవ్వ దంపతులు గోదావరి అందాలు, కొండల పచ్చదనం చూస్తూ తాతముత్తాల కాలం నుండి అక్కడే జీవిస్తున్నారు. వీరి జీవనోపాధి వేట. సోయం ఎంకయ్య తండ్రి రాముడు వేటాడడంలో దిట్ట. సోయం ఎంకయ్యకు తండ్రి నేర్పిన విద్య బాగా అబ్బింది. ఒకసారి రాముడు ఒకే దెబ్బతో చిరుత పులిని చంపుతాడు. అప్పటి నుంచి పులి రాముడని పిలుస్తారు. ఎంకయ్యకు జలయజ్ఞం పేరుతో పోలవరం దగ్గర ప్రాజెక్టు నిర్మించాలని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటినుండి మనస్సు కలవరపెడుతుంది. మనసు మనస్సులో ఉండదు. రాజవ్వ ఇచ్చిన గంజితాగి అడవికి వెళతాడు. పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తే మూడు వందలకు పైగా గిరిజన గూడేలు నేలమట్టమవుతాయి. సోయం ఎంకయ్యకు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ఇంతకు ముందు నైజాం నవాబులు గిరిజనులపట్ల వ్యవహరించిన తీరుని తలపింపజేస్తుంది. కొండరెడ్లు ఆ ప్రాంతంతో విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకొని జీవిస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి భూమిని కోల్పోతున్న వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని హామీ ఇస్తారు. ఇంతకుముందు ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల వల్ల పునరావాసం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న తీరుని గమనిస్తాడు. సోయం ఎంకయ్య నివాసముంటున్న ప్రాంతంలో పాయంకనకయ్య చదువుకున్నోడు, తెలివైనోడు. కనకయ్య మాటమీద గౌరవం.

కనకయ్య ప్రాజెక్టు నిర్మాణం వల్ల వచ్చే నష్టాలను గిరిజనులకు వివరిస్తాడు. ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు నిర్మాణం ఆపాలంటే అందరు కలిసి ఒక్కటిగా పోరాడాలని ఉద్బోధిస్తాడు. ఈ మాటలు సోయం ఎంకయ్యను ప్రేరేపితం చేస్తాయి. తాతముత్తాతల నుండి ఆ మట్టితో ఉన్న సంబంధాన్ని బట్టి తన ముందున్న భావితరం అదే కొండల్లో నివసించాలని ఆరాటపడతాడు. కట్టెలు కొట్టుకొంటూ, వేటాడుతూ జీవించే అమాయక కొండరెడ్లు ప్రభుత్వం కల్పించే పునరావాస ప్రాంతంలో నివసించగలరా అని ఆవేదన చెందుతాడు. ప్రాజెక్టు వల్ల జరిగే నష్టాన్ని తలచుకొని దిగులుపడతాడు.

గూడెం ప్రజలందరూ ఏకమై తుడుంమోత మోగిస్తారు. వారి సంప్రదాయక వేషధారణలో ఆటపాటలతో కూనవరం చేరతారు. పాయం ఎంకయ్య ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి ప్రాజెక్టు పనులు

ఆపవచ్చని,తన ప్రాంతాన్ని దక్కించుకోవచ్చని ఆటపాటలతో సంతోషంగా పాల్గొంటాడు. ఆదివాసుల ఐక్యత, పోరాటం ప్రభుత్వానికి తెలిసింది. అధికారులు వస్తారు. తుపాకులు మూగ పోతాయి. గిరిజన జనాభా ఉవ్వెత్తున ఎగసిపడుతుంది.

గిరిజనులు ప్రాజెక్టు కడితే తమ సంస్కృతి కాలగర్భంలో కలిసిపోతుందని సంస్కృతిని రక్షించుకోవాలని చేసే ప్రయత్నంలో ఒక వృద్ధుడు తమవారి మనుగడ కోసం ఆలోచించే తీరు, గూడెం ప్రజలను తిరుగుబాటుకై ఏకం చేయడాన్ని కథా వస్తువుగా రచయిత స్వీకరించి కథ రాశారు.

షా

ప్రళయావతీ ప్రాంతంలో రిజర్వాయర్ కట్టాలని ఇంజనీర్ చంద్రశేఖర్ గారు ప్లాన్ వేస్తాడు. ప్రళయావతీ నీటి వల్ల ఆదివాసులు, రైతులు జీవనాధారం పొందుతారు. వీరి ప్రయేజనాన్ని పక్కనపెట్టి విశాఖ, కోమలి కంపెనీలకు నీటి వసతి కల్పించడం కోసం మంత్రి వంతపాడతాడు. ప్రళయావతీ నదీ పరివాహక ప్రాంతానికి చెందిన శంభునాయుడు, ఉమామహేశు, కర్రి అప్పలరెడ్డి, పాత్రుడు మందుమైకంలో ప్రళయావతీ నదిపై నిర్మించే రిజర్వాయరు ప్రయోజనకరమైందని ఆనందంగా ఉంటారు. శంభునాయుడు మంత్రిగారి అతిథి గృహంలో ఉన్నప్పటికి ఆదివాసులకి అన్యాయం జరుగుతుందని బాధ పడతాడు. మంత్రి, రియలెస్టేటు వ్యాపారి ఉమామహేశు అందరు ప్రళయావతీ నది దగ్గరకి వెళతారు.

గిరిజన సంఘం అభ్యర్థి కిరణ్ రిజర్వాయరులోని నీళ్లు ఆదివాసులకి ఉపయోగపడేలా ఉండాలని, ప్రతిరైతుకి ఉపయోగపడాలని, బహుళజాతి కంపెనీలకి లాభదాయకంగా ప్లాన్ మార్చకూడదని అభ్యర్థిస్తాడు. కిరణ్ తో పాటున్న ముగ్గురు వ్యక్తులు మంత్రి దగ్గర నుండి మాట తీసుకుని వెళ్లాలనుకుంటారు. మంత్రి మాట చెప్పకుండా వెళ్లాలనుకుంటాడు. ఆదివాసులందరు ప్లకార్డులతో వచ్చి గుమిగూడతారు. వారిని తప్పించుకొని మంత్రి బయలుదేరతాడు. కిరణ్ మాట్లాడిన తీరులో శంభునాయుడు మాట్లడలేక తన అంగీకారాన్ని తెలియజేస్తాడు. శంభునాయుడు తండ్రి మాత్రం ఈ ప్రళయావతీనది మాదని నినదిస్తాడు. తను చేయలేని పనిని తండ్రి చేస్తునందుకు శంభునాయుడు మురిసిపోతాడు.

ఆదివాసుల మనుగడకు ముప్పుకలిగిస్తూ బహుళజాతి కంపెనీల ప్రయోజనం ఆశించే మంత్రులతో ఆదివాసులు ఎదురుతిరిగే తీరును రచయిత వస్తు నేపథ్యంగా చిత్రించారు.

3.16. భూమి సమస్య కథావస్తువు

గిరిజనులకు జీవనాధారంభూమి. ఆకలి మంటను చల్లారుస్తున్న భూమిని దేవతగా, తల్లిగా పూజిస్తారు. గిరిజనులు అడవిలో నివాసాలు ఏర్పరచుకొని అభివృద్ధికి దూరంగా ఉన్నారు. పోడు

వ్యవసాయ పద్ధతిని అనుసరిస్తారు. భూసారం తగ్గిపోతుందని అటవీ శాఖాధికారులు గిరిజనుల భూమిలో తుమ్మచెట్ల ప్లాంటేషన్ను చేయడం ప్రారంభించారు. దీనివల్ల గిరిజనులు జీవనాధారం కోల్పోతూ, సంకట స్థితిలో పడుతున్నారు. గిరిజనేతరులు వ్యాపార నిమ్మిత్తం గూడేలలోకి ప్రవేశించి ఖండన కింద బాకీలు వసూలు చేస్తుంటారు. బాకీ కింద గిరిజనులు భూమిని కోల్పోతున్నారు. గిరిజనేతరులు బినామీ పేరుతో పట్టాలు సంపాదించి, కష్టపడి సాగులోకి తెచ్చిన గిరిజనుని భూమిని ఆక్రమిస్తున్నాడు. కోల్పోయిన భూమిని సంపాదించుకొనే ప్రయత్నంలో కోర్టుల సహకారం కూడా అంతంత మాత్రమే.

అన్నలొచ్చిన్రు

బాబ్జిపేటలో మడావి జంగు, భార్య లచ్చిమి, తమ్ముడు సోము ఉంటారు. బాబ్జిపేట వాసులు భూ సమస్యలు, రుణ సమస్యలు అన్నలు (నక్సలైట్లు) వస్తే విన్నవిస్తారు. వాళ్లు కొన్ని కేసులు పరిష్కరిస్తారు. లచ్చిమి అన్నలు చేస్తున్న పని తీరుని చూస్తుంది. భూస్వామి మాధవరావు తమ భూమిని ఆక్రమిస్తాడు. అన్నలు అయితే తమ భూమిని తమకు ఇప్పిస్తారని అనుకుంటుంది. ఈమె భర్త జంగుకి అన్నలు ఆ పని చేస్తారన్న నమ్మకం తక్కువ. జంగు చెల్లి పెళ్లి చేయడానికి షావుకారి మాధవరావు దగ్గర భూమిని తాకట్టు పెట్టి డబ్బు తీసుకుంటాడు. ఆ డబ్బుతో చెల్లికి పెళ్లి చేస్తాడు. జంగు కూడా పెళ్ళి చేసుకుంటాడు. జంగుకి వచ్చిన కట్నం డబ్బుతో మాధవరావు అప్పు చెల్లించి భూమిని విడిపించుకోవాలి అనుకుంటాడు. మాధవరావుపై పిటీషను వేస్తాడు. కోర్టులో జంగు వాదనను విన్న డిప్యూటి కలెక్టరు జంగుకు అనుకూలంగా తీర్పునిస్తాడు. జంగు తన భూమి తనకు వచ్చినట్లు తెలిపే కాగితాన్ని తీసుకొని ఇంటికి వస్తాడు.

జంగు కోర్టులో జరిగిన సంగతులు అందరికీ చెప్పి తనకు న్యాయంగా తీర్పు నిచ్చినట్లు చూపిస్తాడు. మాధవరావు ఆ కాగితాన్ని చింపేస్తాడు. మాధవరావు కాగితాన్ని చింపాడన్న కోపంతో జంగు మాధవరావుపై తిరగబడతాడు. మాధవరావు మనుషులు జంగుని చితక్కొడతాడు. జంగుకు తీవ్ర గాయాలు అవుతాయి. జంగుని ఇంటికి తీసుకెళతారు. అన్నలను పిలిపించి వైద్యం చేయిస్తారు. అన్నలు జంగుకు భూమిని తిరిగి సంపాదించుకోవచ్చని ధైర్యాన్ని ఇస్తారు. జంగు భూమిని జంగుకి తిరిగి ఇప్పించడానికి చట్టాలు ఏ మాత్రం సహకరించలేదు.

గిరిజనేతరులు ఆక్రమించిన గిరిజనుల భూమిని వారికి ఇచ్చేయమని కోర్టు తీర్పు ఇచ్చినా ఆచరణలో అమలుకాని తీరుని ఫణికుమార్ వస్తునేపథ్యంగా చిత్రించారు.

ఎన్ కౌంటర్

నక్కలోళ్లు కల్లూరి సమీపంలో గుడిసెలు ఏర్పాటు చేసుకుని ఉన్నారు. వీరిలో కొంతమంది పక్షులను వేటాడటం, మరికొందరు పూసలు, పిన్నులు అమ్ముతుంటారు. అభివృద్ధికి వెనకబడిన వీరికి ప్రభుత్వం రెండెకరాల చొప్పున భూమి పట్టాలిస్తుంది. ప్రభుత్వ పట్టాలిచ్చిన భూముల దగ్గరే చౌదరి పొలం ఉంది. పలుకుబడి కలిగిన చౌదరి భూమిని కాజేయాలనుకుని విఫలమౌతాడు. ఎటూతోచని స్థితిలో నక్కలోళ్లని నమ్మించి తెల్ల కాగితాలమీద సంతకాలుపెట్టించుకుని మోసం చేస్తాడు.

సేద్యం చేయడంరాని నక్కలోళ్లకు, చౌదరి సేద్యం చేయడం నేర్పిస్తాడు. వేరుశనగ వేస్తారు. పంట బాగా పండుతుంది. పండిన పంటని రేటు వచ్చే వరకు సరైన సదుపాయంలేదనే సాకుతో చౌదరి ఇంట్లో భద్రపరిచి శనక్కాయలు మంచి ధర పలికినప్పుడు అమ్మేస్తాడు. నక్కలోళ్లకి అతని స్వభావం తెలుస్తుంది. చౌదరి భూమి తనదేనని నక్కలోళ్లు తెల్లకాగితాలు మీద వేలిముద్ర వేసినవి చూపిస్తాడు. నక్కలోళ్లు చౌదరిని నమ్మి భూముల్ని కోల్పోయి మోసపోతారు.

నక్కలోళ్లలో తెలివైనవాడు వెంకజ్జు కొడుకు గంగజ్జు. ప్రభుత్వ కలెక్టరు దగ్గర విన్న వించుకుంటారు. చౌదరి అక్రమాన్ని ఎదిరించిన గంగజ్జుని వేట తుపాకీకి లైసెన్సు లేదని పోలీసులచేత అరెస్టు చేయిస్తాడు. వేటకి వెళ్లిన కొడుకు కల్లూరి పోలీసు స్టేషనులో ఉన్నాడని తెలుసుకుని వెకజ్జు, గంగజ్జు భార్య వల్సమ్మ జైలుకెళ్లి పలకరించి ఇంటికెళతారు. గంగజ్జున్ని బాగా కొట్టడంవల్ల సెల్లోనే చనిపోయిన గంగడ్డున్ని అడవిలో పడేస్తారు. పొద్దున్నే పత్రికలో ఎన్ కౌంటర్ గా వార్త వస్తుంది. నక్కలోళ్లందరు ధర్నాచేస్తే ప్రభుత్వం న్యాయం చేస్తానని హామీ ఇస్తుంది. నక్కలోళ్ల జీవితంలో ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్ గ్రేషియా అందదు, భూములు తిరిగిరావు.

సంచార జాతులైన నక్కలోళ్లకు ప్రభుత్వం సేద్యం చేసుకోమని భూమిని ఇవ్వడం, సేద్యం చేయడంరాని నక్కలోళ్లు షావుకారిని నమ్మి భూమిని అప్పజెప్పడం, నక్కలోళ్లు షావుకారి చేసిన మోసాన్ని తిరిగి అడిగినందుకు వారిని ఎన్ కౌంటర్ చేసిన తీరును వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

చీకటి మండలం

పి.వో. ఎ.విద్యాసాగర్, అటెండరు భూషయ్య, డ్రైవరు వీరాస్వామితో కలిసి శంభుని గూడెం చెట్టిపల్లె ఎన్నెలబైలు చూడాలని వెళ్తారు. ఈ ప్రాంతం వర్షాకాలంలో మునిగిపోతుంది. డ్యామ్ లులేవు. ఎంత సాగుభూమి కిందకి వస్తుందో తెలియదు. ఈ ప్రాంతాన్ని ఫారెస్టాఫీసర్లు, పోలీసులు వచ్చి చూస్తుంటారు. అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఎవ్వరికి లేదు. గిరిజనుడైన బాటన్న ఆ ప్రాంతం గూర్చి వారికి తెల్పుతాడు. "మండలం నీటిబుగ్గ సార్ వానా కాలంలో ఎన్ని నీళ్లుదండగ బోతయో సెప్పలేం.

ఆ భీముని పాదం సెరువు బోస్తే వెయ్యెకరాలు పారుద్ది యింగ ముత్తాపురం దగ్గర నిమ్మవాగుకు సెరువు బోస్తే కనీసమంటె ఐదువందల ఎకరాలు బారుద్ది పోళ్లు గొట్టి సేస్తున్న బూవులు శానా ఉన్నాయి. వాటికి పట్టాలియ్యాలె ఫారెస్టోల్లు యిప్పటికే పంట చెయ్యనిస్తలేరు. యిక్కడందరు కోయలె"[57]అని బాటన్న వివరిస్తాడు. భూమిని ఎలా సాగులోకి తెచ్చుకోవాలో నీటి ఎద్దడిని, నీటి వనరులను ఎలా సేద్యానికి ఉపయోగించుకోవచ్చో వివరిస్తాడు. గిరిజనుల సలహాను పాటించి పనులు ప్రారంభిస్తే చీకటి మండలాన్ని వెలుగు మండలంగా చేయొచ్చని అధికారులు ఇందుకు సహకరించాలని గిరిజనులు కోరుకుంటారు.

అడవిలో నివాసముంటున్న గిరిజనుల దయనీయ జీవితం అభివృద్ధికి దూరంగా ఉండటాన్ని కథా వస్తువుగా తీసుకొని రచయిత విద్యాసాగర్ చీకటి మండలంగా చిత్రించారు.

తల్లీకూతుళ్లు

గౌరి,జమ్మడు భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు. వీరు దళితులు. నాగావళి నది ఒడ్డున ఇందిరా నగర్ కాలనీలో ఉంటున్నారు. జమ్మడికి పెద్ద మనిషిగా గౌరవం ఉంది. వీరి పెద్ద కుమార్తె దాసు. వీరికి ఇద్దరు పిల్లలు. దాయు భార్య చనిపోతుంది. గౌరి రెండవ కుమార్తె సరస్వతి. నాయుళ్ల కులంకి చెందిన జగదీష్ ని ప్రేమించి, పెళ్లి చేసుకుంది. వీరికి కుమారుడు. రైలు ప్రామాదంలో జగదీష్ చనిపోతాడు. గౌరి భర్త చనిపోతాడు. గౌరి అల్లుడు దాసు సరస్వతినిచ్చి పెళ్లి చేయమని అడుగుతాడు. దాసు గోవర్ధన నాయుడు కొడుకు మధునాయుడు కొమ్ము కాస్తుంటాడు. ఇతని ప్రవర్తన గౌరికి నచ్చదు. మధునాయుడు ప్రయోజనం కోసం దాసుని, సరస్వతిని పెళ్లి చేసుకుని సరస్వత్ని పంచాయితీ ఎలక్షన్ లో పోటీ చేయించమని కోరతాడు. రిజర్వేషను ప్రాతిపదికన పదో తరగతి చదువుకున్న సరస్వతి ప్రెసిడెంట్ పదవికి అర్హురాలు. గౌరితో దాసు సరస్వతి తన పిల్లలకు అండగా ఉంటుందని పంపించమని బెదిరిస్తాడు. దాసు బెదిరింపులకు గౌరి దడవదు. గౌరిలో మార్పు రానందుకు ఫలితంగా తన పిల్లలను గౌరి ఇంటికి తరిమేస్తాడు.

మధునాయుడు గిరిజన తెగకు చెందిన జన్నోడి పొలాన్ని ఆక్రమించి అన్యాయంగా భూమిని దున్నిస్తాడు. జన్నోడు తన భూమి ఇప్పటిదికాదని జమీందారి ఉన్నప్పుడు జమీందార్లు ఇచ్చిన భూమిని, ఆ భూమిలో చీపుర పల్లె గూడెం వాసులందరు పండించుకొని తింటున్నారని, గూడెంకు వచ్చిన రెవెన్యూ అధికారులకు వివరిస్తాడు. గిరిజనుల భూమిని కాజేయాలనుకొన్న మధునాయుడు, గౌరి అల్లుడు కొంతమందిని తీసుకొని గిరిజనులను మట్టికరిపించాలని వెళతాడు. గూడెం వాసులు అడవిలో అన్నల సాయంతో వారిని తిప్పి పంపుతారు.

గిరిజనుల భూమిని ఆక్రమించుకోవాలి అనుకొన్న అగ్రవర్ణాలకు మద్ధతు పలికిన దళితుడు, వారిపై గిరిజనులు తిరగబడిన తీరును కథా వస్తువుగా తీసుకుని రచయిత చిత్రించారు.

కమల తల్లీకూతుళ్ళు కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*తల్లీకూతుళ్ళు కథ అత్యంత సంక్లిష్టంగా ఉన్న దేశ పరిస్థితులకు ఒక ఉదాహరణలా నిలుస్తుంది. దళిత కుటుంబాలకు రిజర్వ్ చేయబడ్డ పంచాయితీని దక్కించుకోవడానికి జరిగే ప్రయత్నాలు మరోవైపు ఈ కథలో కన్పిస్తాయి. ఆదిమవాసుల భూమిని గుంజేయడానికి చేసే ప్రయత్నాలకు దళిత దళారీగా మారిన దాసు అండగా నిలవటం, దాన్ని ఎదిరించటాన్కి ఆదివాసులు ఐక్యంగావటం జరుగుతుంది. దళిత దళారీగా మారి ఆదివాసులకు ద్రోహం చేస్తున్న దాసు, ఎన్ని ఒత్తిళ్ళు తెచ్చినా లొంగని అత్త పాత్ర (తల్లీకూతుళ్ళలోతల్లి) చివరి వరకూ లొంగకుండా నిబద్ధతతో నిలుస్తుంది.*"[58]

ఈ కథలో దేశ పరిస్థితుల్ని, రిజర్వ్ చేయబడ్డ పంచాయితీని దక్కించుకోవడానికి జరిగే ప్రయత్నాలనూ, ఆదివాసుల భూమి తీసుకోవడానికి జరిగే ప్రయత్నాలను ఆదివాసులు తిప్పికొట్టడం మొదలైన విషయాలను కమలగారు తెలియజేశారు.

దాడి

ఛత్తీసి గడ్ ప్రాంతంలో నివసించే గొత్తికోయల పెద్ద దాదా. దాదా తమ్ముడు ముత్తాల్. వీరి పది కుటుంబాలు దాదాపు నలభై మంది ఉంటారు. వీరిపై సల్వాజుడుం మూకలు సృష్టించిన భీభత్సం వల్ల అడవిలోనే ఉంటూ ఆకలితో అలమటిస్తుంటారు.ఈ బాధలు తట్టుకోలేక అడవిదారి పట్టి పిల్లలు పెద్దలు వలస వచ్చి రెడ్డిగూడెం అడవుల్లో పాకలు వేసుకుంటారు. పోడుకొట్టి, పాతిక ఎకరాల భూమిని సాగులోకి తెచ్చుకుంటారు. గొత్తికోయలు సాగుచేసిన పాతిక ఎకరాల భూమిని సొంతం చేసుకోవాలని ఫారెస్టురేంజర్ వెంకయ్య ఆలోచిస్తాడు. పాల్వంచ రూరల్ ఎస్.ఐ ప్రభాకర్, వెంకయ్య కోయతెగ పెద్ద అయిన సిరియప్పతో గొత్తికోయలు నాన్ లోకల్ అని, వారు అడవిని నాశనం చేస్తున్నారని, వారిని తరిమేయమని ఆదేశిస్తారు.

గొత్తికోయలు గిరిజనులే కదా, కోయల భూమికి పట్టాలిచ్చినట్టు గొత్తికోయలకిమ్మని అంటాడు. సిరిమప్ప, వెంకయ్య గొత్తికోయలకి, కోయలకి గొడవపెట్టి పాతికెకరాలు స్వాధీనం చేసుకోవాలనే ఆలోచనను సిరిమప్ప పసిగడతాడు. సిరిమప్ప అంగీకరించకపోయేసరికి ఎస్.ఐ కోయల ఆవులు గొత్తికోయల పొలంవైపు వెళ్లటం చూపించి, ఆవులు గొత్తికోయలు కోసుకు తిన్నట్టు కుట్రపన్ని కోయలకి కోపం తెప్పించి గొత్తికోయల్ని తరిమేయవచ్చని కుట్రపన్నుతారు. ఆ ప్రకారమే కోయల ఆవులు అంతరించిపోయేల చేస్తారు. సిరిమప్ప పశువులదగ్గర వున్న పిల్లల్ని అడుగుతాడు. వారు తెలియదంటారు. వారికి తెలియకుండా ఎటు వెళుతున్నాయని సిరిమప్పపశువులు పోయే స్థలం

పరిశీలిస్తాడు. గొత్తికోయల భూమికి దగ్గరగా ఉన్న కొండకింద ఆవుల ఎముకలను సిరిమప్ప చూస్తాడు. సిరిమప్ప ఇది ప్రభాకర్ , వెంకయ్య పన్నిన పథకం అని తెలుసుకుంటాడు. సిరిమప్ప ఈ పథకాన్ని అనుకూలంగా మార్చుకుని గొత్తికోయలే తమ ఆవుల్ని చంపేశారని కోయల్ని నమ్మిస్తాడు. కోయలు ఆవులు పోయాయని కత్తులు, కర్రలు తీసుకొని గొత్తికోయల మీదకు దాడి చేస్తారు. గొత్తికోయలు చెట్టుకొకరు పుట్టకొకరు అవుతారు. అంతా భీభత్సం అవుతుంది. సిరిమప్ప పాతికెకరాల ఆసామి అవుతాడు.

భూమి కోసం గిరిజనులపై గిరిజనేతరులు, గిరిజనులుపై గిరిజనులు చేసే దాడిని కథావస్తువుగా రచయిత పి.విద్యాసాగర్ చిత్రించారు.

దారి

అడవిలో గిరిజనేతరుల చేతిలో మోసపోతూ కొంతమంది గిరిజనులు నివసిస్తుంటారు. కురవయ్య తన భార్యకు అనారోగ్యంగా ఉందని వైద్యం చేయించడానికి షావుకారి దగ్గర వంద రూపాయలు బాకీ చేస్తాడు. బాకీ తీరక ముందే కొడుకు పెళ్లికి మూడు వందలు అప్పు చేస్తాడు. బాకీ కింద పన్నెండు సంవత్సరాలు కష్టార్జితాన్ని సమర్పించినా బాకీ తీరదు. కురవయ్య భూమిని తెల్లకాగితం మీద వేలిముద్ర వేయించుకొని షావుకారి స్వాధీనం చేసుకుంటాడు. గిరిజనులు ఏదో విధంగా భూమిని కోల్పోతున్నారని కురవయ్య కొడుకు భూపోరాట ఉద్యమం చేస్తాడు. భూపోరాటాన్ని ఆపాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉద్యోగాన్ని ఎరగా చూపిస్తుంది. భూపోరాటం చేయకుండా ఆపితే వచ్చే ఉద్యోగాన్ని నిరాకరిస్తాడు. ఈయన కొడుకు తవిటయ్య. తండ్రి నడిచిన దారిలో కొడుకు నడుస్తాడని భయపడిన ప్రభుత్వం తవిటయ్యకి ఉద్యోగం ఇస్తుంది. జీసీసీలో సేల్స్ మెన్ గా ఉద్యోగ బాధ్యతలు చేపడతాడు. కురవయ్య మనవడు తవిటయ్య తండ్రిలాగే తన తోటివారికి సహాయ సహకారాలు అందించేవాడు. గిరిజన పండుగకయ్యే ఖర్చులు తవిటయ్య భరించేవాడు. గిరిజనులు నక్సలైట్లకి ఆశ్రయమిస్తున్నారని పోలీసులు దాడి చేసి, జైల్లో వేసినప్పుడు తన పరపతితో విడిపించేవాడు. ముసలివాళ్ళందరికి పెన్షన్లు రాయిస్తాడు. తవిటయ్య గిరిజనుల నమ్మకాన్ని పొందుతాడు. ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయంలోకి వస్తాడు. తన వాళ్లందరు కలిసి తవిటయ్యను ఎంపిటిసిగా ఎంపిక చేస్తారు.

తన జాతి అభివృద్ధి కోసం డైరీ ఫాం ఏర్పాటు చేయాలని గిరిజనులందరి భూమిపట్టా కాగితాలపై లోను తేవాలంటాడు. తవిటయ్య లోనుడబ్బులు తీసుకుంటాడు. తవిటయ్య వారి భూములకు, లోను డబ్బులిచ్చి భూమితో వారికి ఎటువంటి సంబంధం లేకుండా చేసుకుంటాడు. తవిటయ్య చేసిన మోసం కొన్ని సంవత్సరాల తర్వాత బయట పడుతుంది. గిరిజనులు భూమిమీద

తీసుకున్న లోను డబ్బులే వారికి చెల్లించారని తెలుసుకుంటారు. అందరూ కలిసి మండల ఆఫీసుకువెళ్లి తవిటయ్యను తమ భూములు తమకిమ్మని అడుగుతారు. తవిటయ్య అధికారాన్ని ఉపయోగించి ఆఫీసు నుండి గెంటేయమని ఆఫీసు సిబ్బందికి ఆర్డరు జారీ చేస్తాడు. గిరిజనేతరుల చేతిలో మోసపోయిన తీరుకంటే భిన్నంగా వున్న సాటి గిరిజనుని మోసాన్ని కురవయ్య ప్రశ్నిస్తాడు. తవిటయ్య తన వారినుండి వేరై దోపుడీ మార్గాన్ని ఎంచుకొంటే, మోసపోయిన అమాయక గిరిజనులు పోరాటమార్గాన్ని ఎంచుకుంటారు.

గిరిజనేతరుల వల్ల మోసపోయే గిరిజనులను గిరిజనుడే మోసం చేసి వారి భూమిని కాజేయడం వస్తునేపథ్యంగా రచయిత మల్లిపురం జగదీశ్ చిత్రించారు.

పంట

జంబిరి గ్రామానికి చెందిన కొండగొర్రి బిక్కుం. వయస్సు నలభై సవంత్సరాలు. భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. బిక్కుం భీడు భూమిని చదును చేసుకుంటాడు. కొండలు బండలు బద్దలు కొట్టి భూమిని సాగులోకి తీసుకొస్తాడు. ఈ భూమిలో పండిన పంటతో ఒక సంవత్సరం ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగిపోతుంది. మరుసటి సంవత్సరం కరుణంతిరుపతి పట్నాయక్ బిక్కుం భూమి ప్రభుత్వ స్థలమని, ప్రభుత్వాధికారులకి తెలిస్తే కేసు అవుతుందని భయపెడతారు. బిక్కుం కాళ్లావేళ్లపడి బతిమాలుకుంటాడు. పంటలో కొంత ధాన్యాన్ని సమర్పించుకునేలా ఒప్పందం చేసుకుంటాడు. కరణం సృష్టించిన సమస్యని ఎదిరించలేదు.

బిక్కుం రెండో సంవత్సరం పంటను అతికష్టంమీద పండించుకుంటాడు. మూడో సంవత్సరం పంటను పండిస్తాడు. బిక్కుం భూమిని ఆనుకుని ఉన్న గిరిజనేతర బుగతబాబు బిక్కుం భూమి తనదని కరణంచేత బిక్కుంకి చెప్పిస్తాడు. కష్టపడి సాగులోకి తెచ్చుకున్న భూమిని అన్యాయంగా తీసుకోవడం బిక్కుంకి బాధ కలిగిస్తుంది. కరణం కరుణించడు. బిక్కుం గిరిజనేతర రైతుని కలిసి భూమిని ఎలా సాగులోకి తెచ్చుకున్నాడో, ఆ భూమి పంటపై తన బిడ్డలు ఆధారపడి ఉన్నారని, కడుపు కొట్ట వద్దని బతిమాలుకుంటాడు. బుగతబాబు బిక్కుంకి బూమిపై హక్కులేదని అంటాడు. బుగతబాబు చేసేది అన్యాయమని పెద్దలందరు ఒక రోజు తిరగబడతారని చెప్పి బిక్కుం ఇంటికొస్తాడు. బుగతబాబుకి బిక్కుంపై కోపం వస్తుంది.

బుగతబాబు బిక్కుంతో పాటు గూడెంలోని ఐదుమందిని పోలీసుల చేతకొట్టించి అరెస్టు చేయిస్తాడు. గిరిజన రైతుకూలీ సంఘం నాయకుడు టీచరు బెయిలు తెప్పించి విడుదల చేయిస్తాడు. గిరిజన రైతుకూలీ సంఘం అండతో బిక్కుం భూమిలోని పంట కోయిస్తాడు. బిక్కుం, బిక్కుం భార్య పంట కోయవద్దని బతిమాలుతారు. బిక్కుంపై బుగతబాబు మనుషులు కర్రలతో దాడి చేస్తారు. బిక్కుం

భార్యతల పగులుతుంది. బిక్కుంపై బుగతబాబు మనుషులు దాడి చేస్తున్నారని తెలుసుకొన్న గిరిజన రైతుకూలీ సభ్యులు కత్తులు, కర్రలు పట్టుకొని పంట పొలం దగ్గరకి వస్తారు. కరణం మనుషులు పారిపోతారు.

కరణంని పట్టుకొని గిరిజన రైతుకూలీ సంఘ నాయకుడు దగ్గర హాజరు పరుస్తారు. గిరిజన రైతుకూలీ సంఘ నాయకుడు బిక్కుం పంటనంతటిని కరణం చేతకోయించి కుప్పవేయిస్తారు. బుగతబాబు, షావుకార్లు గిరిజనుల భూమిని అన్యాయంగా ఆక్రమించిన పంటని రెండు రోజుల తర్వాత గిరిజనులందరు కోసుకుంటారని, బుగతబాబుకి చెప్పమని పంపిస్తారు,. కరణం తిరుపతి పట్నాయక్ తెచ్చిన చేదువార్తతో బుగతబాబుకి, షావుకార్లకి నిద్రపట్టదు. గిరిజన రైతుకూలీ సంఘ నాయకుడు టీచరు పాటలు పాడి గిరిజనులను చైతన్య పరుస్తుంటాడు. కాబట్టి ఈఉపాధ్యాయుడు వచ్చినప్పటి నుండి గిరిజనులు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ధైర్యంగా ఎదుర్కొంటున్నారు.

అమాయకులైన గిరిజనుల సొమ్మును అప్పనంగా కాజేయలేక పోవడానికి కారణమైన టీచర్ని చంపాలనుకుంటాడు. బుగతబాబు దగ్గర పని చేసే పాలేరు పుల్లయ్య వింటాడు. అర్ధరాత్రి ఎవరికి కనిపించకుండా జంబిరి గ్రామానికెళ్లి బుగతబాబు తమ నాయకున్ని చంపాలనుకుంటున్నాడనే కుట్రని వివరించి తిరిగి బుగతబాబు ఇంటికి వచ్చేస్తాడు. తెల్లారి బుగతబాబు మనిషి జంబిరి గ్రామానికొచ్చి గిరిజన రైతుకూలీ సంఘ నాయకుడ్ని ఆర్.డీవో. రమ్మంటున్నాడని తెలియజేస్తాడు. బుగతబాబు కుట్ర ముందుగా తెలుసుకొన్న గిరిజనులలో నుండి బిక్కుం ముందుకొచ్చి " ఇదిగో! మీ బుగతకి చెప్పు ! యీ కెడోలు గొర్రెలు కారనీ, ఆడుపులీ కాడనీ! యీ కొండలు మండుతున్నాయని చెప్పు అడివి అంటుకున్నాదని చెప్పు !"[59] అంటాడు. గిరిజనులందరు కొడవళ్ళు, కర్రలు తీసుకొని గిరిజన రైతుకూలీ సంఘం వర్ధిల్లాలని నినదించుకుంటూ పంటను కోసుకోవడావికి బయలుదేరతారు. ఈ క్రమంలో ఎదురొచ్చిన వారని ఎదుర్కోడానికి సిద్ధంగా ఉంటారు.

గిరిజనులుసాగులోకి తెచ్చిన భూమిని, భూమిలో వేసిన పంటను దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్న గిరిజనేతర రైతు దౌర్జన్యాన్ని, గిరిజన రైతులు ఎదిరించి తమ పంటను రక్షించుకున్న తీరును రచయిత వస్తువైవిధ్యంగా చిత్రించారు.

కమల పంట కథపై ఇలా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "*ఏజెన్సీ పరాయికరణ చెందిన తన భూముల నుంచి భూముల్ని తిరిగి స్వాధీన పరచుకొన్న క్రమానికి అక్షర రూపం పంట కథ. తాము వేసుకున్న పంటలను రక్షించుకోవడమేకాకుండా, గిరిజన సంఘ నాయకుల్ని రక్షించుకోవడాన్కి సైతం ఆదివాసులు కదిలిన క్రమాన్ని కూడా ఈ కథ తెలియజేస్తుంది.*" [60]

పరాయీకరణ చెందిన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడమేకాకుండా, గిరిజన సంఘం నాయకున్ని కూడా రక్షించడానికి ముందుకు కదలిందని కమలగారు అభిప్రాయపడ్డారు. ఇది గిరిజనుల అభివృద్ధికి మూలంగా చెప్పవచ్చు.

బిగిసిన ఆ పిడికిళ్లు

మగలి గుట్టలో కోయలు నివసిస్తుంటారు. కోయ గూడెం పెద్ద కొమరం రామన్న. ఈయన భూమిని సాగుచేసుకొని జీవిస్తుంటారు. బుచ్చన గూడెం పై భూస్వామి కోదండయ్య కరణంగా పనిచేశాడు. మంగలిగుట్ట కోయల భూమిని స్వాధీనం చేసుకొని, గిరిజనులు వద్దన్నా బ్యాంకు అధికారులతో కలుసుకొని వారికి లోన్లు ఇప్పించాడు. లోనులో సగం డబ్బు బ్యాంకు ఖర్చులకు అయ్యిపోయాయి. బావి తవ్విస్తే నీళ్ళు పడవు. బర్రెలు పెట్టుకుంటే బర్రెలు చనిపోతాయి. అప్పులు మాత్రం మిగిలిపోతాయి. బ్యాంకు అధికారులు కోయలను లోను తీర్చమని లేకపోతే భూములు జప్తు చేస్తామంటారు. గూడెం పెద్ద కోయ గుంపు కలిసి కోదండయ్య దగ్గరికి వెళ్లి బ్యాంకు బాకీ తీర్చే మార్గం చెప్పమని ప్రాధేయపడతాడు.

కోదండయ్య మంగల గుట్టవాసుల పంటలు తన దగ్గర ఉంచుకుని బ్యాంకు బాకీ చెల్లించేటట్లు ఒప్పందం కుదుర్చుకుంటాడు. కోదండయ్య బ్యాంకులో చెల్లించిన బాకీకి సంవత్సరం పొలంలో పండిన పంటను ఇచ్చేలా కొమరం రామన్న కోదండయ్యతో ఒప్పందం కుదుర్చుకుంటాడు. కొద్ది సంవత్సరాలైన తర్వాత కోదండయ్య భూమిని స్వాధీనం చేసుకోవాలన్న తలంపుతో మీ భూమి పట్టాలు తీసుకొని డబ్బు చెల్లించమని అడుగుతాడు. ఇంతకాలం కొలిచిన పంట ఏలెక్క కింద జమైనాయో కోయలకి అర్థంకాదు. డబ్బు చెల్లించలేక భూములు తీసుకోమంటారు. ఆ భూముల్లో కోదండయ్య పండ్ల తోటలు వేస్తాడు. కోయలందరూ కూలీలుగా మారిపోతారు. భూమి మీదున్న మక్కువ కొద్ది కోయల్లో ఒకడైన గడ్డన్న రోజు పనిచేసి డబ్బులుపోగేసి కోదండయ్య దగ్గరకెళ్లి డబ్బులు చెల్లించి భూమి పట్టాలు ఇమ్మని అడుగుతాడు. కోదండయ్య లెక్కలు చూసి బ్యాంకు కాగితాలు నీ దగ్గర పెట్టుకోమని, ఇంకా ఐదువేలు బాకీ ఉన్నట్లు కాగితంపై వేలుముద్ర వేయించుకుంటాడు. గడ్డన్న భూమి దక్కిందని నిర్ణయించుకుని కారొసె చెక్కతిని చనిపోతాడు. గడ్డన్న భార్య నిండు గర్భిణి. ఇద్దరు పిల్లల్ని కని భర్త దగ్గరకు పోతుంది. ఆ ఇద్దరు పిల్లలు రమేష్, కోటన్నలు. వీరు తెలివైనోళ్ళు, చదువుకున్నోళ్ళు. హైదరాబాద్ నిజాం కాలేజిలో పి.జి చదువుతున్నారు. వారిద్దరు తమ తల్లిదండ్రులు భూస్వాముల చేతిలో మోసపోయిన భూమిని దక్కించుకోవాలంటే భూసాములపై తిరగబడాలని గూడెం వాసులకు ప్రబోధిస్తారు. కోదండయ్య మరణిస్తూ తనని అంటి పెట్టుకొని జీవిస్తున్న అచ్యుత రామయ్యకు అప్పజెప్పి చనిపోతాడు. కోందడయ్య భార్య పిల్లలు హైదరాబాలుకు వెళ్తారు.

కోదండయ్య భూమిలో నాటివున్న మామిడి చెట్లను కోయ యువకులు నరుకుతారు. అచ్యుత రామయ్య, కోదండయ్య కొడుకు యోగిరావు కోయలు చేసిన దాడిని పోలీసులకు వివరించి ఫిర్యాదు చేస్తారు. పోలీసులు మంగలునగుట్టలోని కోయలందరినీ జీపులో ఎక్కించుకుని అచ్యుతరామయ్య ఇంటికి తీసుకెళతారు.

రమేష్, కోటేష్ అచ్యుతరామయ్య ఇంటికి తీసుకురావడం ఎందుకని తప్పు చేసివుంటే పోలీసు స్టేషనుకు తీసుకెళ్లమని ప్రశ్నిస్తారు. ఎప్పటినుంచో భూమిసాగు చేసుకుంటూ జీవించే కోయలకులేని భూమి గిరిజనేతరుడైన అచ్యుతరామయ్యకు ఎలా వచ్చింది?కోల్పోయిన భూమిని తిరిగిపోందే వరకు పిడికిళ్లు బిగిస్తామని పోలీసులకు, అచ్యుతరామయ్యకు చెప్తారు.

కోయల అమాయతక్వం వల్ల గిరిజనేతరులు భూమిని కాజేస్తున్నారు. ఆ భూమిని తిరిగి సంపాదించుకోవాలన్న చైతన్యాన్ని, భూస్వాములపై తిరుగుబాటుని రచయిత కథావస్తువుగా చిత్రించారు.

బుగతోడు గూడుబండి

గెడ్డొలస ప్రాంతానికి బూగన్న పెద్ద. అతనంటే అందరికి గౌరవం. అతనికి ఇద్దరు కొడుకులు. రెండెకరాల పల్లుపు భూమి, మూడెకరాల మెట్టభూమి, బండీ, పశువులు ఉన్నాయి. గురవయ్య ఉప్పు, పొగాకు, కిరస నాయిలు అమ్ముకొని జీవించే వ్యాపారి. అతనికి ఆదాయం అంతంత మాత్రమే. గుమడ సంతలో గురవయ్యకి బుగన్నతో పరిచయం ఏర్పడుతుంది. బూగన్న పరిచయాన్ని పెంచుకోవడానికి ఆలమండ, పొగాకు, అగ్గిపెట్టె తీసుకొని గెడ్డొలసకి వచ్చి ఇస్తాడు. గెడ్డొలసలో అంగడి పెడితే గెడ్డొలస చుట్టూ ఉన్న ఊర్ల నుండి బాగా సంపాదించుకోవచ్చన్న ఆశతో బూగన్నని సెంటిమెంట్ గా లొంగదీసుకుంటాడు. గురవయ్య బూగన్నకు స్నేహితుడవుతాడు. బూగన్న గెడ్డొలస జనాల్ని పిలిచి గురవయ్య షావుకారి దగ్గర సరుకులు కొనాలని, మనందరి నేస్తం అని తెలియజేస్తాడు. గూడెం వాసులందరు అంగీకరిస్తారు. గురవయ్య పట్నం నుండి చక్కెర, ఉప్పు, పప్పులు మొదలైన సరుకులు బూగన్న గూడుబండిలో తీసుకొచ్చేవాడు. గెడ్డొలస నుండి గుమడ బస్సు మార్గం వరకు వెళ్లేటప్పడూ, వచ్చేటప్పుడూ బూగన్న బండిలో వెళ్లేవాడు.

గురవయ్య గెడ్డొలస వాసులకి అప్పులు ఇచ్చేవాడు. ఆ అప్పులకి వడ్డీలమీద వడ్డీలు వేసి వారి దగ్గరున్న భూమి, సరుకులు, ఎద్దులు బళ్ళు అన్నీ స్వాధీనం చేసుకునేవాడు. గెడ్డొలసలోని పువ్వల సన్యాసి, గురవయ్యకు బాకీ కింద పోతులు కోల్పోయాడు. ఉయ్యికోడు పాలేరుగా పని చేస్తుంటాడు. అలాగే గురవయ్య కడ్రకోడి బాకీ మూడు వందలు. కడ్రకోడి బకీ కింద ఎద్దుల్ని భూమిని స్వాధీనం చేసుకోవాలనుకుంటాడు. వడ్డీమీద వడ్డీ పెరిగిపోతుంది. కడ్డకోడి శ్రేయస్సు కోరినట్లుగా బూగన్నతో

అంటాడు. బూగన్న గెడ్డొలస పెద్దగా గురవయ్య బాకీ తీరిపోయేలా తీర్పునిస్తాడు. గురవయ్య గెడ్డొలస వాసులతో నేస్తరికం చేసి అప్పులు ఇచ్చి వారి కష్టాన్ని సొమ్ము చేసుకుంటాడు. కొద్ది రోజులకు బూగన్నతో పనిలేకుండా గురవయ్యే బాకీలు వసూలు చేసుకునేవాడు. పెద్ద కాంట్రాక్టరు అయిపోతాడు. భర్తను వదిలేసిన వచ్చిన చెల్లిని అంగడిలో పెడతాడు. గురవయ్య సంపద పెరుగుతుంటే బూగన్న పరిస్థితి భిన్నంగా ఉంటుంది.

బూగన్న పెద్ద కొడుకు పొలంలో పందుల్ని బాంబులు పెట్టి చంపడానికి బయలుదేరాడు. పందులు ఎదురుగా పొలాన్ని కుళ్లగిస్తుంటే ఆత్రుతగా పరిగెత్తడంతో బాంబులు చేతిలో పెలి చనిపోతాడు. బూగన్న చేతికందిన కొడుకు చనిపోయాడని ఏడుస్తుంటే బాంబువేసి చంపారని ఇద్దరు పోలీసులు వస్తారు. బూగన్నని అరెస్టు చేస్తారు. కొడుకుపోయి బాధపడుతుంటే పోలీసులు చేసే అన్యాయం అర్థంకాక పోలీసుల్ని ప్రశ్నిస్తాడు. తమ నాయకునికి బేడీలేసి బంధించినందుకు గెడ్డొలస వాసులందరు బాధ పడతారు. షావుకారి గురవయ్య పోలీసుల్ని దూరంగా తీసుకెళ్లి రహస్యంగా మాట్లాడతాడు. గురవయ్య బూగన్న దగ్గరకొచ్చి పోలీసులకు వెయ్యి రూపాయిలిస్తే వెళ్లిపోతారు, లేకుంటే గూడెం వాసులందర్ని కూడా కూనీకేసు కింద అరెస్టు చేస్తారని మరింత నమ్మకం కలిగించేలా మాట్లాడతాడు. బూగన్నకు షావుకారి చేసే మోసం అర్థమైంది. వెయ్యి రూపాయలు ఇచ్చేలా గురవయ్య ఒప్పిస్తాడు. డబ్బులు గూర్చి బెంగపడొద్దని ధైర్యానిస్తాడు. పోలీసుల్ని గురవయ్య ఇంటికి తీసుకెళ్తాడు. గురవయ్య బూగన్న చేతిలో వంద రూపాయలు పెట్టి కొడుకు శవదహన కార్యక్రమాన్ని చేసుకోమంటాడు.

బూగన్న కాడెద్దులు, గూడుబండి షావుకారి స్వాధీనం చేసుకుంటాడు. బూగన్న సంవత్సరం గడిచిన తర్వాత చిన్న కొడుకు వివాహానికి , వ్యవసాయ ఖర్చులకు షావుకారి గురవయ్య దగ్గర అప్పు చేస్తాడు. ఫలితంగా బూగన్న పిల్లలు భూమి రెండున్నర ఎకరాలు పోగొట్టుకుంటాడు. బూగన్న బతుకుపోరాటంలో ఒంటరిగా ఉంటాడు. గూడెంలో ఉన్న గిరిజనులు అన్యాయాన్ని ఎదిరించే వాళ్ళుగా తయ్యారయ్యారు. గురవయ్య ఖండన కింద బాకీలు వసూలు చేసుకునేవాడు. గెడ్డొలసకి చెందిన పువ్వుల సన్యాసి, కడ్రకోడు ఖండన కింద బాకీలు చెల్లించం అని ఎదురు తిరుగుతారు. గురవయ్య దగ్గర కొనడంలేదు. అతని వ్యాపారం స్తంభించింది. కడ్రకోడు, పువ్వుల సన్యాసి, భీము కందుల్ని పట్నంలో అమ్ముకోవడానికి కావిళ్ళతో బయలదేరతారు. గురవయ్య దారికాచి దెబ్బ తీయడానికి గూండాలను నియమిస్తాడు. కడ్రకోడు, పువ్వుల సన్యాసి భయపడకుండా కావిడ బద్దలు తీసుకొని గూండాలను కొడతారు. గూండాలు పారిపోతారు.

గురవయ్య ఇక తన కుతంత్రాలు ఫలించవని గ్రహించి వారం రోజుల తర్వాత గూడు బళ్ళు, ఇద్దరు పోలీసులను పెట్టుకొని గెడ్డొలసలకి వస్తాడు. గూడుబళ్ళలో గెడ్డొలస జనుల రక్తాన్ని సంపదగా చేసుకొన్నవన్నీ ఎక్కిస్తాడు. బూగన్న ఇంటి దగ్గర లేడు. గురవయ్య సర్దుకోవడం చూసి కడ్డకోడు సన్యాసి, భీము పలకరించడానికి గురవయ్య దగ్గరకి వస్తారు. గురవయ్య మనం వెతుకుతున్నవాళ్లు వీరేనని పోలీసుల చేత అరెస్టు చేయిస్తాడు. గెడ్డొలస వాసులందరు పోలీసులు బారి నుండి తప్పించుకోవడానికి చెట్టుకొకరు పుట్టకొకరుగా పారిపోతారు. పోడుమీదున్న బూగన్న తనవాళ్లు అరెస్టు అయ్యారని తెలుసుకుంటాడు. షావుకారి గురవయ్యను ఎదిరిస్తాడు. గురవయ్య చేసిన దుర్మాగపు వ్యాపారాన్ని దిక్కరించినందుకు గెడ్డొలస వాసుల్ని అరెస్టు చేస్తావా అని అడుగుతాడు. బూగన్న ఆవేశంతో గురవయ్య మీద తిరగబడతాడు. గురవయ్య తీసుకొచ్చిన గూండాలు బూగన్నను కొట్టి పడేస్తారు. బూగన్న మీదగా గురవయ్య సంపద బళ్ళు కదులుతాయి. బూగన్న చచ్చిపోతాడు. గురవయ్య గూడుబళ్లు సంపద పట్నం చేరుతుంది. పొద్దున్నే గెడ్డొలసలో షావుకారి గురవయ్య పై దాడి, నక్సలైట్లు అరెస్టు, ఒక నక్సలైటు మృతి అని పత్రికలో వార్త వస్తుంది. ఈ వార్త గెడ్డొలస వాసుల హృదయాలకు తృప్తినిస్తుంది.

వ్యాపార నిమిత్తం గిరిజనేతరులు గిరిజనుల నివాస ప్రాంతాలకొచ్చి, వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని సొమ్ము చేసుకొన్న తీరును రచయిత వస్తు నేపథ్యంగా చిత్రించారు.

కమల బుగతోడు-గబడుబండి కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*మైదాన ప్రాంతం నుండి వడ్డీ వ్యాపారిగానూ, కిరాణ వర్తకులుగానూ ప్రవేశించి గిరిజన గూడేల పెద్దలను నమ్మించి, ఆప్తమిత్రులుగా మెలిగి వాళ్ళ భూములను కాజేసే క్రమాన్ని బుగతోడు-గూడుబండి కథ తెలియజేస్తుంది. భూములను స్వాధీనం చేసుకున్న సావుకారే ప్రభుత్వ కాంట్రాక్టులు సైతం సంపాదించి కాంట్రాక్టరై పోవడం, అప్పలిచ్చి గిరిజనుల్ని తమ చెప్పుచేతల్లో ఉంచుకొని మైదాన ప్రాంత రాజకీయ నాయకులకు ఓటు బ్యాంకుగా మారిపోవడం, ఇలా ఒక వ్యక్తి భూస్వామిగా, వడ్డీ వ్యాపారిగా, కాంట్రక్టార్ గా మైదానప్రాంత రాజకీయ నాయకుల ఏజెంట్ గా అవతారమెత్తడాన్ని కథలో చూస్తాం*".[61]

కమల గిరిజనేతరులు వడ్డీ వ్యాపారులుగా, కిరాణ వర్తకులుగా ప్రవేశించి గిరిజన పెద్దలను, గిరిజనులను మోసగించి, వారి సంపదను దోచేసి, మైదాన ప్రాంత రాజకీయ నాయకుల ఏజెంటులుగా మారుతున్నారనే నగ్నసత్యాన్ని తెలియజేశారు.

బెడ్డ శిస్తు

శ్రీకాకుళ ఉద్యమ పోరాటంలో గిరిజన రైతులందరు పారిపోతారు. పోరాటం ఆగిపోగానే పల్లపు ప్రాంతవాసి శ్రీరామరాజు మాత్రం ముందుగా వచ్చి గిరిజనుల భూమినంతటిని ఆక్రమిస్తారు. భూమి పట్టాపేర్లు మీదనే ఉంచి సంవత్సరానికి నాలుగు వందల్లెక్కన గిరిజనులు చెల్లించాలని ఆదేశిస్తాడు. గిరిజనులు అప్పటి నుండి శ్రీరామరాజుకు సంవత్సరానికి ఎకరానికి నాలుగు వందలు చెల్లిస్తారు. మొఖలింగం రెండుకావిళ్లు చింతపండు తీసుకుని పట్నం బయలుదేరుతాడు. గిరిజన కార్పొరేషను వ్యక్తుల కంటపడకుండా షావుకారి కంటపడకుండా జాగ్రత్త పడతాడు. ఈ చింతపండు అమ్మి కుమార్తె పెళ్లికి బట్టలు తేవాలనుకుంటాడు. గిరిజన కార్పొరెషనులో తక్కువధర, తక్కువ తూకం, కడతారని పట్నం వెళ్లి అమ్మితే ఒక రూపాయి ఎక్కువ వస్తుందని ఆశతో మొఖలింగం కొండమీద నుండి చింతపండుని దింపి బస్సుకోసం ఎదురుచూస్తాడు. అంతలో గిరిజన కార్పొరేషను అధికారులు రానే వస్తారు. మొఖలింగం చింతపండు తీసుకెళ్లిపోతారు. మొఖలింగం కుమార్తె పెళ్లి ఉందని కాళ్లావేళ్ళాపడినా అధికారులు కరుణించరు. మొఖలింగం నిస్సహాయతతో ఇంటిదారి పడతాడు. అతను బాధ పడపతూ వెళుతుంటే ఇద్దురువ్యక్తులు రాత్రి మీటింగు ఉందని, దానికి రావాలని చెప్తారు. మొఖలింగం రాత్రి మీటింగుకు వెళ్తాడు. కమాండర్ అడవుల్లో గిరిజనులపై బోగబంద, ఖండగుత్తల దోపిడీ పెరిగిపోతుందని, మీరు కడుతున్నంతకాలం కట్టించుకుంటారని , కట్టకుండా ఉంటే ఏమి చేయగలరో చూడండని ధైర్యాన్ని నూరిపోస్తారు. మొఖలింగం లేచి ఎర్రజెండా ముందు దీపం వెలిగించి దోపిడీని ఎదిరిస్తాం అనే వాళ్ళు ముందుకు వచ్చి ప్రమాణం చేయమని అంటాడు. అందరు కలిసి పోరాడితే శ్రీరామరాజు బెడ్డశిస్తుపోతుంది. గిరిజన కార్పొరేషను వారి దోపిడీ తగ్గుతుందని ఒక నిర్ణయానికి వస్తారు.

శ్రీరామరాజు పొద్దు పొడుస్తూనే పన్ను వసూలు చేయడానికి వచ్చిన గుమస్తాని తరిమి పంపుతారా? తాగి మాట్లాడుతున్నారా? అంటూ అరుస్తూ ఊరిలోకి వస్తాడు. దశింగాడు, మొఖలింగం అందరు లేచి షావుకారి శ్రీరామరాజును చుట్టుముడతారు. శ్రీరామరాజు నక్సలైట్లు ఉన్నారేమోనని భయపడుతూనే మాట్లుతుంటాడు. మొఖలింగం శిస్తులు ఎగగొట్టడం కాదు భూములు మావి శిస్తు ఇంక కట్టం అని తెగేసి చెప్తాడు. కేసులు ఏమన్నా పెడితే అన్నలు కొట్టి చంపేస్తారు. ఇక ఇటు వైపు రావద్దు అని అందరూ కలిసి బెదిరిస్తారు. శ్రీరామరాజు బతుకుజీవుడా అని బయట పడతాడు. మొఖలింగం చింతపండును కూడా గిరిజన రైతుకూలీ సంఘం ద్వారా తిరిగి తెచ్చుకోవచ్చని ధైర్యంగా ఉంటాడు.

శ్రీకాకుళ ఉద్యమంలో గిరిజన రైతులు వదిలి వెళ్లిన భూమిని గిరిజనేతరుల వ్యక్తి స్వాధీనం చేసుకుంటాడు.తిరిగొచ్చిన గిరిజనులు అతనికి పన్ను చెల్లించి భూమిని సాగు చేసుకుంటారు.

గిరిజనులు భూమికి గిరిజనులే పన్ను కట్టడాన్ని ఎదిరించే తీరును రచయిత వస్తు నేపథ్యంగా వివరించారు.

దివికుమార్ బెడ్డశిస్తు కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు.*"1992లో రాసిన బెడ్డశిస్తు అనే కథలో కూడా చింతపండు అమ్ముకోవటానికి గిరిజనులు పడే అవస్థలుంటాయి. మొఖలింగం చాటుగా చింతపండమ్మి పిల్ల పెళ్లికి లంగా కొందామనుకుంటే, గిరిజన కార్పొరేషన్ అధికార్లు జీపులో అడ్డుకుని చింతపండు లాక్కుంటారు. మాటలతో హింసిస్తారు. అవమానిస్తారు. గిరిజన కార్పొరేషన్ వాళ్లు చింతపండు తమకు మాత్రమే అమ్మాలంటారు. కానీ రేటు కిలోకి 3 రూపాయలు తక్కువిస్తారు. అప్పటికి పట్టణాల మార్కెట్లో కిలో 15 రూపాయలు (గింజ తీసినది)కి ఎక్కువే అమ్మేవారు. కిలోకి 5 రూపాయలయినా యివ్వాలని గిరిజన సంఘాల.. '1969 నాటి పోరాటం అణచివేత కాలం నుండి గిరిజనులు సాగుచేసే భూమికి 'బెడ్డశిస్తు' పేరుతో ఎకరానికి 400 రూపాయల చొప్పున 400 ఎకరాల భూమికి గత 25 సంవత్సరాలుగా శ్రీరామరాజు అనే షావుకారు దౌర్జన్యంగా వసూలు చేస్తున్నాడు. అంటే ఇప్పటికి 40 లక్షల రూపాయలు అప్పన్నంగా కాజేశాడన్నమాట. దళం పెట్టిన మీటింగు ధైర్యంతో మొఖలింగం , ఇతర గిరిజనులు షావుకారి కెదురుతిరిగి బెదిరిస్తారు.'"*[62]

షావుకారి గిరిజనులను అణచివేస్తూ, వ్యాపార సరుకులు అమ్ముకుంటూ వారి శ్రమను దోచుకున్నాడు. అంతేగాక గిరిజన కార్పోషన్ వారుకూడా గిరిజనుల శ్రమను దోచుకుంటారు. ఇలా ఒకరినుంచి ఒకరు మరొకరుగా గిరిజనులను దోచుకోవడం కనిపిస్తుందని దివికుమార్ పేర్కొన్నారు.

దివికుమార్ అభిప్రాయం ఇలావుంది. బెడ్డశిస్తు కథలో వర్గకసి నిండిన ఒక ముసలి గిరిజన స్త్రీ *"మేరిది సత్తిమేగాడ్ని కామ్రే...చంపెయ్యాలి కామ్మే, కామ్రే బూములొద్దు కామ్రే... మేరిది సత్తిని చంపండి కామ్రే అన్నది కొంచెం బాధగా, విసుగ్గా, కసిగా ప్రజలకు ఆ కసి వుండటం చాలా న్యాయం. దాన్ని వ్యవస్థ మీద కసిగా చైతన్యవంతం చెయ్యాల్సిన బాధ్యత రాజకీయోద్యమానిది. సామాజిక వ్యవస్థ యొక్క సారం వ్యక్తుల, కులాల, మతాల రూపం (ఫామ్)లో వ్యక్తమవుతూ వుంటుంది. కోరన్న, మంగన్న లను 1967లో చంపించిన మేడిద సత్యం – ఆనాడు ఏజెన్సీలో ఒకే సత్యం (తానో- వెంపటాపో) మాత్రమే ఉండాలని అహంకరించినవాడే. కానీ ముసిలాడయి కోరలేకాదు, బుసకూడా వదలలేని స్థితి ఏర్పడిన తర్వాత మన 'దళవీరులు' 80 ఏళ్ల మేడిద సత్యాన్ని 'ఖతం' చేశారు. దళాల చైతన్యస్థాయిని పట్టించే సంఘటన ఇది. దానికి నేపథ్యం ఈ కథల్లో మేడిద సత్యాన్ని చంపడమనేది కసిని సువర్ణముఖి చిత్రించారు."* [63]

పైవిధంగా దివికుమార్ కుల,మతాల రూపంలో వ్యక్తమయ్యే సామాజిక వ్యవస్థ యొక్క సారాన్ని, దళాల చైతన్యస్థాయిని పట్టించే సంఘటనపై తమ అభిప్రాయాన్ని తెలియజేశారు

భూమికొరకు

గిరిజనులు ఆది నుండి భూమికోసమే పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వం అటవీ సంరక్షణలో భాగంగా గిరిజనులు సేద్యం చేసుకుంటున్న భూమిని స్వాధీనం చేసుకొని తుమ్మ చెట్ల ప్లాంటేషన్స్ గా చేస్తుంది. తుంబాగూడెంలో భూమి తుమ్మ చెట్ల ప్లాంటేషన్స్ కిందికి మీరిపోతుంది. సర్కారు నుండి భూమిని రక్షించుకోడానికి ఇంద్రవెల్లి పోరాటంలో గిరిజనులు ప్రాణాలు అర్పించారు. కొమురం భీం కూడా ప్రాణాలు అర్పించాడు. భూమి కోసం గిరిజనుల పోరాటం అంతటితో ఆగిపోలేదు. గిరిజన రైతాంగ పోరాట సంఘం ఏర్పడింది. ఈ పోరాటంలో కోరన్న, మంగన్నను భూస్వాములు చంపుతారు. రెంజిమ్ ను పోలీసులు చంపుతారు.ఈ తుమ్మచెట్ల ప్లాంటేషన్స్ మన్నెగూడెంలో వేస్తుంటే సిడాం పావుర తిరగబడి మట్టిలో కలిసిపోతాడు. తుమ్మ చెట్ల ప్లాంటేషన్స్ గా మార్చే అటవీశాఖ పై తిరుగుబాటు చేస్తారు.

"భూమి కొరకు నెత్తురంతా
కాల్వలైనా కదిలిపోదుము
జైల్లోన మమ్ములేసిన
అసలుకే వెను తిరిగిపోము"[64]

అని తుంబాగూడెం పాడిన గీతం అడవంతా చుట్టుముట్టింది.

గిరిజనులకు భూమిలో వచ్చే పంట అహారంగానే సరిపోవడం లేదు. ప్లాంటేషన్స్ చేస్తే జీవనం ఎలా సాగుతుంది. ప్రభుత్వం, షావుకార్ల గోడౌన్లలో ధాన్యం దాచుకుంటూ పేదవారికి పంపిణీ చేయకుండా, అన్యాయం చేస్తున్న వారిని శిక్షించకుండా, అడవుల్లో భూమిపైన ఆధారపడి జీవించే వారిని శిక్షిస్తుంది.

ప్రభుత్వం అటవీ సంరక్షణలో భాగంగా గిరిజనుల భూమిని ఆక్రమించి తుమ్మచెట్టు ప్లాంటేషన్స్ గా మారుస్తున్న భూమిని రక్షించుకోడానికి గిరిజనులు రైతుకూలీ సంఘంగా ఏర్పడి చేసిన పోరాట నేపథ్యంగా వివరించారు.

సాహు భూమికొరకు కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*పదహేనేళ్ళుగా సేద్యం చేసుకొంటున్న భూములకు పట్టాలివ్వక ఎమర్జెన్సీలో ఆ భూముల్ని ఆక్రమించుకొని ప్లాంటేషన్స్ చేసింది ఇందిరమ్మ ప్రభుత్వం ఉట్నూరు తాలూకాలో భూమికోసం ప్రతిఘటించిన*

గిరిజనుల్ని నైజాం సర్కారుకన్నా ఎక్కువ ముష్కరత్వే జరిపి తరిమివేసింది. అయితే ఆనాడు అడవిలో కొమరంభీం నిప్పురవ్వయితే, ఇవాళ అడవిలో పొరకల పార్టీ నిప్పురవ్వయింది." [65]

గిరిజనుల భూములకు పట్టాలివ్వకుండా ఆక్రమించుకుని ప్లాంటేషన్ చేసి వారిని తరిమేసింది. ఒకప్పుడు కొమరంభీం నిప్పురవ్వ, ఇప్పుడు అడవిలో పొరలు పార్టీ నిప్పురవ్వని సాహు పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదురించడానికి కొమరంభీలాంటి వ్యక్తులు, పొరలు పార్టీలాంటి వాళ్ళు వస్తుంటారని తెలుస్తుంది.

మరుట్ తుడుం పాయానా

బొగడ గూడెంలో గిరిజనులు పోడుచేసి సాగుభూమిగా చేసుకొని కష్టాలు, కన్నీళ్లతో జీవనం సాగిస్తుంటారు. వీళ్ల సాగుభూమిని తుమ్మ చెట్ల ప్లాంటేషన్స్ గా ప్రభుత్వం మారుస్తుంది. ప్రభుత్వం పై తిరుగుబాటు చేసి తుమ్మ చెట్లుపెరికి సేద్యం చేసుకుంటారు. రెండు సంవత్సరాల తర్వాత సేద్యం చేసుకుంటున్న భూమిని ఖాళీ చేయమని పోలీసులు గూడెంకి వచ్చి నోటీసులు ఇస్తారు. లింగుకి వచ్చిన నోటీసును లింగు భార్య తీసుకుంటుంది. లింగు పని నుండి రాగానే నోటీసు విషయం తెలియజేస్తుంది. లింగు ఈ విషయం విని తను గతంలో భూమికోసం జరిగిన పోరాటాన్ని గుర్తు చేసుకుంటాడు.

నోటీసులొచ్చిన విషయం గూడెమంతా పాకిపోతుంది. గూడెం పెద్ద సోనేరావు గిరిజన రైతు కూలీ సంఘం నడిపిన లింగుతో భూమిని దక్కించు కోవాలని, లింగు గిరిజన రైతుకూలీ సంఘం ద్వారా సాధించిన విజయాలు, నక్సలైట్లు భూమిని దక్కించుకోడానికి సహాయపడిన తీరుని వివరిస్తాడు. మరల తుడుం కొట్టి ప్రతి గూడెం వాసి కలిసి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని ప్రోత్సహిస్తాడు. అన్నీ గూడేలలోను తుడుం మోగుతుంది. తుడుం మోత విన్న ప్రతి గోండు, కొలామ్ రైతులు బొడగగూడెం బంగ్లా దగ్గర జమవుతారు. గిరిజన రైతుకూలీ సంఘం పెద్ద హన్మంతరావుని లింగు తీసుకువస్తాడు. గిరిజన రైతు హన్మంతరావు అక్కడ పోగైన గోండులను ఉద్దేశించి ప్రసంగిస్తాడు. గతంలో భూమిరోసం ప్రాణాలర్పించిన పోరాట యోధుల్ని గుర్తుచేస్తాడు. భూమిని సంపాదించు కోవాలంటే పోరాటమే మార్గమని అందుకోసం తుపాకి పట్టాలని వివరిస్తాడు. తమకంటూ ఒక రాజ్జెం కావాలని, దున్నేవారికే భూమి చెందాలని పాటలు పాడి చైతన్య వంతుల్ని చేస్తాడు. ప్రతిగోండు రైతు భూమిని దక్కించుకోడానికి పోరాటం చేయాలని సంసిద్ధులవుతారు. భూమి కోసం తుడుం మోగుతూనే ఉంటుంది.

బీడుభూమిని సాగుభూమిగా చేసుకున్న గిరిజనుల భూమిని ప్రభుత్వం తుమ్మచెట్ల ప్లాంటేషన్స్ గా మార్చాలనుకున్న ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నష్టం జరుగుతుందని సాగుభూమి తమకే దక్కాలని గిరిజనులందరు ఏకమై పోరాటానికి సిద్ధమైన తీరును కథా వస్తువుగా రచయిత చిత్రించారు.

సాహు అభిప్రాయం ఇలావుంది. "*గోండుల ఎదలబాధ తుడుం మోగించింది. అదే భూమికోసం ఇంద్రవెల్లి 1981 ఏప్రిల్ 20న గిరిజన రక్తంతో తడిసింది. ఇంద్రవెల్లిలో గిరిజనులు ఇందిర ప్రభుత్వం గుండెల్లో తుడుంమోగిస్తే ఇందిర ప్రభుత్వం గిరిజనుల గుండెల్లో గుండ్లు దించింది. తరతరాల సుఖదుఃఖాల విముక్తికై వీరోచిత మృత్యుగీతాన్ని ఆలపించిన కొమరం భీం వారస హృదయం మళ్ళీ ఇంద్రవెల్లిలో రక్తగానం చేసింది.*" [66]

ఇంద్రవెల్లిలో జరిగిన సంఘటన సుఖదుఃఖాల విముక్తికై కొమరంభీ వారసత్వ హృదయం మళ్లీ ప్రతిఫలించింది.

రగల్ రాజ్జెం మైసివాకట్ (ఎర్ర రాజ్యం గెలిచివస్తాం)

గోండుల గూడెం పెద్ద ఎదిగోరావు. ఈయన గూడెంలో వచ్చే ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ఉంటాడు. ఇస్రూ అనే యువకుడితో తుడుం గొట్టిస్తాడు. గిరిజనుల భూములు గిరిజనేతరులు ఆక్రమిస్తారు. గిరిజనేతరుల్లోని పేదవాళ్ల భూములు, గోండులు , లంబాడీల భూములు, ఒకరికి మార్చి ఇంకొకరికి ప్రభుత్వాధికారులు ఇస్తుంటారు. దీని విషయంపై చర్చించడానికి గిరిజన రైతుకూలి సంఘ నాయకులు కూడా వస్తారు. తుడుం మోత విన్న గిరిజనేతరులు గోండుల, లంబాడీలు, మరాఠీల తెలుగు వాళ్లు వచ్చి సమావేశమవుతారు.

గోండులు పంట భూమిని కోసుకుపోయారని నారాయణ అనే రైతు అంటాడు. భగవతీరావు గోండుల నాయకుడు. పొరకల సార్లు వస్తారు. ఎగోదిరావు చాలా ముసలివాడు. తన జీవితానుభవంతో జరిగిన సన్నివేశాలు సభాముఖంగా అందరికి తెలియజేస్తాడు. వచ్చిన జనం రెండు పక్షాలుగా చీలిపోతారు. ఎగోదిరావు మొదట నివాసం ఏర్పరచుకున్న సమయంలో సాలె లచ్చుమయ్య , మరాఠీ బాబన్న మాత్రమే ఉండేవారు. అడవి నరికి కొంతభూమిని పొలానికి ఇంటి నిర్మాణానికి ఉపయోగిస్తారు. గిరిజనేతరుడైన హైదరాలీ పటేల్ తండ్రి అడ్డుపటేల్ ఈ భూమి తనదని వారిని తరిమేస్తాడు. అడవిని నరుక్కుటావెళితే ఆ భూమిని కూడా ఆక్రమిస్తారు. మక్తేదార్లు గోండుల పేరు మీదున్న భూమిని మరాఠివాళ్ళకి, లంబాడీ వాళ్లకి అమ్ముతారు.

మరాఠీ,బాబన్ తాము ఏ విధంగా నష్టపోయింది వివరిస్తాడు. గిరిజనేతరులు ఆక్రమించిన భూమిలో గోండుల పంట్టలున్న భూములు వంద రూపాయలకు మరాఠి వాళ్ళకు అమ్ముతారు. కొన్న తర్వాత అధికార్లు ఈ భూములు మీవి కాదన్నందుకు లంచాలు ఇస్తారు. ఫారెస్టు అధికారులు రిజర్వు

భూమి అంటే వారికీ లంచాలు ఇస్తారు. ఎటూ తేలని పరిస్థితిని పొరకుల సార్లకు వివరిస్తాడు. గిరిజనుల భూమి గిరిజనులకే చెందాలన్న చట్టం ఉంది. గిరిజనేతరుల కోర్టుకు వెళ్లిస్టే తెచ్చుకున్నారని పొరకల సార్లు వివరిస్తారు. భూమి విషయంలో పేదవాళ్లకి మధ్య వున్న సమస్య ఎటూ తేలకుండా ఉంటుంది. ఈ భూమిని పొందటానికి గిరిజనులందరు ఏకమై పోరాటం చేస్తే పోలీసులు వచ్చి గిరిజనులపై దాడి చేస్తారు. అయినా వెనుకడుగు వేయవద్దని గిరిజనులకు పిలుపునిస్తారు. పొరకల సార్లు వారం రోజుల తర్వాత అహమ్మదాలి గిరిజనులు తన మొక్కజొన్న పంట కోసుకుపోయారని, ఫారెస్టు అధికారులు రిజర్వు ఫారెస్టుని నరుకుతున్నారని ఆదిలాబాదు ఎస్.పి.కి ఫిర్యాదు చేస్తారు.

మార్వాడీ చున్నిలాల్ గోండుల భూముల్లో మాంగనీసు తవ్వడానికి కూలి 27 రూపాయలిస్తాడు. లారీలో కూలీలను తీసుకొచ్చి మాంగనీసుని తరలించుకుపోవాలని వస్తాడు. గోండులు చుట్టుముట్టి ఇవ్వాల్సిన కూలీలు ఇచ్చేవరకు లారీ ముందుకు కదలదని గట్టిగా పట్టుపడతారు. చున్నీలాల్ వచ్చిన దారిన తిరిగి వెళ్తాడు. ఇవ్వాల్సిన కూలీ డబ్బులు ఇవ్వమని అడిగినందుకు చున్నీలాల్ ఆదిలాబాద్ ఎస్.పి.కి ఫిర్యాదు చేస్తాడు. రెండు కొండల నడుమ సాత్నాల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. భూమిక నష్టపరిహారంకాని, పునరావాసం గాని ప్రభుత్వం కల్పించదు. ప్రాజెక్టు నిర్మాణపు పనులకు గిరిజనులు ఆటంకం కలిగిస్తారు. ప్రభుత్వం కల్పించే పునరావాసం నీటి మూట అని,భూమిని కోల్పోయిన రైతు నిరసన భావాన్ని తెలియజేస్తారు. కలెక్టర్లు నష్టపరిహారం తప్పకుండా ఇస్తామని అంటారు. అంబటిరావు ప్రభుత్వ వైఖరిని వారికి తెలియజేస్తాడు. కలెక్టరు మాత్రం తప్పకుండా పునరావాసం కల్పిస్తామని చెప్పి వెళ్ళిపోతాడు.

ఆదిలాబాద్ ఎస్.పి పోలీసుల లారీలతో గిరిజనుల పైబడతాడు. పోలీసులు, గోండులు కలబడతారు. గోండులు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తారు. పోలీసులు గోండులు అధిక సంఖ్యలో రావడంతో పోలీసులు వెనుదిరిగి వెళ్ళిపోతారు. పొద్దునే పత్రికలో పోలీసు బలగంతో అర్ధరాత్రి సాత్నాల ప్రాజెక్టు ప్రాంతంలో జీపులు ఆపి, గోండుల మీదకి తుపాకీలతో వస్తారు. తెల్లవారు జామున 4గంటలకి సాగిన యుద్ధం ఉదయం 10 గంటల వరకు సాగుతుంది. పోలీసులు 150 మందిని అరెస్టు చేస్తారు. 20 మంది పోలీసులకు గాయాలవుతాయి. గూడెం వాసులందరు ప్రభుత్వ తీరు మారాలని, రైతుకూలి సంఘం వర్ధిల్లాలని, తమకంటూ ఒక రాజ్యం కావాలని నినాదాలు చేస్తారు.

గిరిజనులు వ్యక్తుల ద్వారా ప్రభుత్వాధికారుల ద్వారా వచ్చే సమస్యలను ఎదుర్కోవడానికి చేసే పోరాట తీరును వస్తు వైవిధ్యంగా రచయిత చిత్రించారు.

3.17. రాజకీయం కథా వస్తువు

ప్రభుత్వం గిరిజనాభివృద్ధికై స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. స్థానిక సంస్థల్లో గిరిజనులు పోటీచేసే అధికారం కల్పించింది. సొమ్మొకడిది, సోకొకడిది, పదవిఒకరిది, అధికారాలు మరొకరివి. రాజకీయనాయకుల అండలో నిరక్షరాస్యులైన గిరిజనుల అధికారం చెల్లేది మాత్రం నామ మాత్రం. పదవిలో గిరిజనుడు పాలనాపగ్గాలు గిరిజనేతరులైన నాయకుల చేతిలో ,కూడూ, గుడ్డ లేక పేదరికంతో కొట్టుమిట్టాడుతూ నాయకుల పాలనలో ఉన్నవారికి పదవిదక్కింది. గిరిజనులు విద్యావంతులై స్వయం నిర్ణాయక శక్తికలిగిననాడే రిజర్వేషన్ల ఫలితముంటుంది.

ఫిరంగిలో జ్వరం

సుగాలీ తెగకు చెందిన గణేనాయక్ పన్నెండు తండాలకు నాయకుడు. ఇతను చేసే సారా వ్యాపారాన్ని నాశనం చేయాలని తరచుతండాలపై ఎక్సైజు అధికారులు దాడి చేస్తుంటారు. వెంకునాయుడి ప్రత్యర్థి నాయకుడైన వెంకునాయుడు రాజకీయ బలాన్ని తగ్గించాలని గణేనాయక్ కి ప్రణాళిక తెలియజేస్తాడు. వెంకునాయుడిపై ఎవరైనా దాడిచేయడానికి వస్తే తన కారాగారంలోని కత్తులు గణేనాయక్ కిచ్చి ఎదుర్కొనేవాడు. గణేనాయక్ తండా సారాయి కాగులపై ఎక్సైజు దాడులు తగ్గించినందవల్ల వెంకునాయుడుతో స్నేహం పెంచుకుంటాడు.

వెంకునాయుడు సారా వ్యాపారంలో నాలుగోవంతు గణేనాయక్ కి ఇస్తానని ఇవ్వకుండా మోసం చేస్తాడు. అందుకు ప్రతిఫలంగా గణేనాయక్ గుణపాఠం చెప్పాలని వెంకునాయుడి సారాయి, ఇనుము ఫ్యాక్టరీలను ధ్వసం చేసి, నిమ్మతోటను నాశనం చేస్తాడు. గణేనాయక్ కంటే వెంకునాయుడికి బలం ఎక్కువ. గణేనాయక్ ని పట్టుకోవడానికి తండాతండానే ధ్వంసం చేస్తాడు. వెంకునాయుడు గణేనాయక్ ని ఎదుర్కొవడానికి ప్రత్యర్థి వీరారెడ్డి సహాయాన్ని పొందుతాడు. వెంకునాయుడు రాజకీయ స్వలాభంకోసం, గణేనాయక్ ఆర్థిక ప్రయోజనం కోసం ఇంకా చెప్పాలంటే స్వార్థ ప్రయోజనాలకు నష్టపోయింది తాండావాసులే.

సమాజంలో పదవీ పలుకుబడి ఉన్న గిరిజనేతర రాజకీయ నాయకుడు ఆధిపత్యాన్ని నిల్పుకోడానికి, లంబాడీ నాయకుడు తన ఉనికిని కాపాడుకోవడానికి చేసే స్వార్థ పూరిత వ్యాపార ప్రయోజనాల కోసం, అమాయక గిరిజనులతో, వారి ప్రాణాలతో చెలగాటమాడే తీరును వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

3.18. రుణభారం కథావస్తువు

గిరిజనుల్ని వెంటాడి వేటాడుతున్న సమస్య రుణభారం. వడ్డీ వ్యాపారం గిరిజనుల నడ్డి విరిచింది. గిరిజనుల నివాస ప్రాంతంల్లోకి గిరిజనేతరులు వచ్చి పప్పులు, బెల్లం, చక్కెర అమ్మి గిరిజనుల్ని ఋణగ్రస్తులుగా చేస్తున్నారు. అసలు వడ్డీ పెరిగిపోగానే గిరిజనుల భూమి, బండి ఎద్దులు జమ చేసు కుం టు న్నారు.

అప్పు చేయడానికి ప్రధాన కారణాలు పండుగలు, వివాహాలు, విందులు, ఆహార పదార్థాల కొరత, జరిమానాలు, దేవతల పూజలు. అవసరాలకు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పు తీసుకుని, వడ్డీలు కట్టలేక అప్పు తీర్చలేకపోతున్నారు. నిరక్షరాస్యులవడం వల్ల కూడా వడ్డీ వ్యాపారుల లెక్కలకు జీవితాంతం వడ్డీలు కట్టలేకపోతున్నారు. అవసరాలకు అప్పుచేసి ఊబిలో చిక్కుకున్న గిరిజనుల బాధల్ని చిత్రించిన కథలివి.

అనామతు ఖాతా

సాయిలు , అతని భార్య కష్టజీవులు, సంపాదించిన తిండిగింజలు కడుపుకే సరిపోయోవి. ఆరు నెలల కిందట సాయిలు తండ్రి వయస్సు పై బడి చనిపోతాడు. తల్లిపోషణాభారం సాయిలు పై బడుతుంది. షావుకారు సాయిలు ఇంటికి వచ్చి సాయిలు తండ్రి పన్నెండు వందలు బాకీ ఉన్నాడని బాకీ చెల్లించమంటాడు. ఈ విషయం తెలియని సాయిలు తల్లిని అడిగి తెలుసుకుంటాడు. సాయిలు పెళ్లికి రెండు వందలు అప్పు తీసుకున్నాడనీ, అందుకు రెండు గోనెలు జొన్నలు, గోడుడు (బస్తా) అవిశలు, గోడుడు (బస్తా) నువ్వులు తన తండ్రి చెల్లించాడనీ, షావుకారి ఇంక బాకీ గురించి ఆగనందున బాకీ తీరిందని హాయిగా చనిపోయాడని తల్లి వివరిస్తుంది.

అప్పు ఉండడం ఇష్టంలేని సాయిలు దాన్ని వెటనే తీర్చాలన్న దృఢ సంకల్పంతో షావుకారు మోసం చేస్తున్నాడని తెలిసినా దాచుకున్న సొమ్మును, తల్లి గొలుసులు పన్నెండు వందల బాకీ కింద చెల్లిస్తాడు. బాకీ తీరిపోతుంది.

షావుకారి సంప్రదాయం ప్రకారం తెల్లకాగితంపై ఐదు రూపాయలు బాకీ ఉన్నట్లుగా రాసి సాయిలు చేత వేలిముద్ర వేయించుకుంటాడు. షావుకారి బాకీ తీరిపోయిందని సాయిలు సంతోష పడతాడు. సాయిలు పనిచేస్తూ నాలుగు రాళ్లు వెనకేసుకుంటాడు. షావుకారికి బాకీ ఉన్నట్లు వెంటనే చెల్లిచాలనీ, లేకుంటే శిక్షపడుతుందనీ కోర్టు నుండి నోటీసు వస్తుంది. సాయిలు అదిచూసి మళ్లీ మోసపోయానని గ్రహిస్తాడు. ఏడు సంవత్సరాల క్రితం ఐదు రూపాయలు తీసుకున్నట్లు వేలిముద్ర వేసిన ఫలితం ఏడు సంవత్సరాల కష్టార్జితం షావుకారి వశమవుతుంది.

చదువులేని గిరిజనులను చదువుకున్న షావుకార్లు వడ్డీ పేరుతో అప్పులిచ్చి, జమ చేసుకుని కూడా ఇంకా అప్పున్నారంటూ డబ్బు వసూలు చేస్తూ గిరిజనులను మోసం చేస్తున్న వైనాన్ని రచయిత కథా వస్తువుగా తీసుకున్నారు.

ఇదేదారి

సవరలు, జాతపులు కోందులు నివాసం ఉంటున్నన గూడేనికి నాయకుడు పువ్వుల రాజన్న. అతని భార్య గుత్తిలమ్మ. పువ్వులరాజన్నకు పల్లంప్రాంతంలో మంచి భూమి ఉంది. తన భార్య గుత్తిలమ్మకు జబ్బుచేసి మంచంలో ఉన్నప్పుడు పల్లంలోని షావుకారి సిద్ధాంతి దగ్గర యాభై రూపాయలు అప్పు చేస్తాడు. ఎద్దు జబ్బుచేసి చనిపోవడంతో కొత్త ఎద్దుకొనడానికి మళ్లీ వంద రూపాయలు అప్పు చేస్తాడు. పువ్వుల రాజన్న తీసుకున్న మొత్తం అప్పు నూటయాభై రూపాయలకు వడ్డీకింద ఐదు సంవత్సరాలు పండిన పంటంతా సిద్ధాంతికి చెల్లిస్తాడు. ఇంకా అసలు చెల్లించాలి. పువ్వుల రాజన్న ఎన్ని సంవత్సరాలు ఇలా చెల్లించాలని ఒక నిర్ణయాని కొచ్చి షావుకారితో ఇంక ఫాయిదాలు చెల్లించలేను మొత్తం ఎంత చేల్లించాలో చెప్పండి అది పూర్తిగా చెల్లిస్తాను అని అంటాడు. పువ్వుల రాజన్న ఫాయిదా చెల్లించినప్పుడల్లా సిద్ధాంతి తెల్లకాగితం మీద వేలిముద్ర వేయమన్న చోటల్లా వేసేవాడు. పువ్వుల రాజన్న షావుకారి ఇంటికి వెళ్ళినపుడల్లా ఆరోగ్యం బాగాలేనప్పుడు డబ్బులు అందించాడని కృతజ్ఞతా భావంతో గుత్తిలమ్మ కోడిపిల్లను, కందులను ఇంకా ఏవైనా ధాన్యాలను మూటగట్టి ఇచ్చేది. షావుకారి సిద్ధాంతికి అవేమిపట్టక పువ్వల రాజన్న దగ్గర వడ్లు కొలిపించుకొని వెళ్లేవాడు.

ఒక రోజు పువ్వల రాజన్న షావుకారి ఇంటికి వెళ్ళేటప్పటికి ఆ వూరి కరణం, నలుగురు రౌడీలు సిద్ధాంతి ఇంటి దగ్గర ఉంటారు. షావుకారి పువ్వుల రాజన్నకి కడుపునిండా అన్నం పెడతాడు. షావుకారి పువ్వులరాజన్న తీసుకున్న అప్పు కాగితాలు తీసి వెయ్యి రూపాయలు బాకీ ఉందని, బాకీ కింద పువ్వుల రాజన్న భూమిని అప్పగించమని అడుగుతాడు. పువ్వుల రాజన్న నూట యాభై రూపాయలే తీసుకున్నట్లు చెప్తాడు. షావుకారి పువ్వుల రాజన్న వేలిముద్రలు వేసున్న కాగితాలు కరణంకి చూపుతాడు. ఆ కాగితాలపై భూమిని అసలుకు రాసిస్తున్నట్లు రాసి ఉంటుంది. పువ్వుల రాజన్నని వేలిముద్ర వేయమంటాడు. పువ్వుల రాజన్న వేయడానికి నిరాకరిస్తాడు. అక్కడే ఉన్న నలుగురు రౌడీలు పువ్వుల రాజన్నను పట్టుకొని కట్టేసి వేలిముద్ర వేయించుకుంటారు. రాజన్న గాయాలతో ఇంటిదారి పడతాడు.

షావుకారి సిద్ధాంతిని ప్రాణాలతో ఉంచకూడదని, ఉంటే ఎంతోమంది అమాయకుల కష్టాన్ని సొమ్ము చేసుకుంటాడని భావించి పువ్వుల రాజన్న గిరిజన రైతుకూలీ సంఘం ద్వారా విజయం

సాధిస్తాడు. తన వాళ్లందరు కలిసి అర్థరాత్రి షావుకారి సిద్ధాంతి ఇంట్లోని ప్రామిసరీ నోట్లు కాల్చేస్తారు. కూడబెట్టిన సమస్తం పేదల పరమవుతుంది. శ్రమ జీవులపై సాగే దోపిడీ నిరోధించడానికి రాజన్న దారి చూపాడు.

గిరిజనులను ఋణగ్రస్తులుగా చేసి వారి భూమిని కష్టాన్ని దోపిడీ చేసిన ,షావుకారి గిరిజనుల పోరాటాన్ని, ఏజెన్సీ ప్రాంతంలోనే గాక మైదాన ప్రాంతాలకు విస్తరింపజేసిన తీరును వస్తు నేపథ్యగా రచయిత చిత్రించారు.

సింహాద్రి తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు.*"పోరాటాన్ని ఏజెన్సీయేగాక, మైదానానికీ విస్తరింపచేయాలన్న దృష్టితో సాగిన ఘటనను ఇదేదారిగా కథనం చేశారు భూషణంగారు."*[67]

ఇలా పోరాటం ఏజెన్సీకేగాక మైదానానికి కూడా సాగిన సంఘటనయే ఇదేదారి కథ. పోరాటం అనేది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితంకాదు. అవసరం అన్నీ నెర్పుతుందన్నట్టుగా మోసపోయిన జనం పోరాటంచేసే వారితో చేతులు కలపటం ఒక సువర్ణ ఆధ్యాయానికి తెరదించడంలాంటిదే.

ఐదు రూపాయలు కథ

ఆదిలాబాద్ గోండు గూడెంలో దాదాపు పది గుడిసెలు ఉన్నాయి. పేదరికం కారణంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. గిరిజనులు అవసరం నిమిత్తం గిరిజనేతరుల దగ్గర అప్పు తీసుకొంటే చనిపోయే లోపల తీసుకున్న అప్పుని చెల్లించే స్వభావం కలవారు. గిరిజనులు అక్షర జ్ఞానం లేనందు వల్ల షావుకారి మాటే నమ్మకమైన రాత ప్రతి. షావుకారు వ్యాపారం గూడెంకి పువ్వాకుకాడ, బెల్లం ముక్క అప్పులు ఇచ్చి వడ్డీలు గడించేవాడు. గిరిజనుల కష్టార్జితంతో గూడెం దగ్గరలో ఉన్న పల్లెలో పెద్ద బంగ్లా కడతాడు. పదిమంది జీతగాళ్లను పోషించే స్థాయికి ఎదుగుతాడు. సొంత దుకాణం ఒకటి పెట్టుకొంటాడు. అమాయక గిరిజనుల కష్టాన్ని అప్పు పేరుతో దోచుకొంటుంటాడు.

కొమరం జంగు షావుకారి దగ్గర రెండు వందలు అప్పుగా తీసుకొంటాడు. ఎప్పటికప్పుడు వచ్చిన పంటలో కొంతభాగం షావుకారికి బాకీ కింద జమ చేసేవాడు. అయినా బాకీ తీరకపోగా పన్నెండు వందలు అప్పుందని షావుకారికి చెప్తాడు. వెయ్యి రూపాయలు చెల్లిస్తాడు. మిగిలిన రెండు వందలకు షావుకారి కోరిక మేరకు ఐదు మేకల్నిస్తాడు. అప్పు నుండి విముక్తి అయ్యానని ఆనందంగా ఉంటాడు. ఋణం తీరిపోయిందంటే షావుకారికి రాబడి వచ్చే మార్గం కోల్పోయినట్టే ముందు చూపుతో ఎప్పుడైనా డబ్బులు అవసరమై వస్తారని ఐదు రూపాయలు బాకీ ఉన్నట్లుగా కొమరం జంగు పేరుతో రాసి ఉన్న కాగితంపై వేలిముద్ర వేయమంటాడు. బాకీ తీరిపోయిన ఆనందంలో ఉన్న కొమరం జంగు వేలిముద్ర వేసి వెళ్లిపోతాడు. కొద్ది రోజులకు కొమరం జంగు చనిపోతాడు. కొమరం జంగు కొడుకు

రాంసావుకి అప్పు ఉరిబిగిసింది. తండ్రి చేసిన అప్పు ఐదు వందలు చెల్లించాలని, చెల్లించకపోతే జైల్లో వేస్తానని షావుకారి బెదిరిస్తాడు. రాంసావు భయపడి బాకీ చెల్లించడానికి సిద్ధపడతాడు. రాంసావు ఇల్లు గుల్లైంది. గేదెలు, పంట షావుకారి వశమైనాయి. తీసుకోని బాకీకి ఎంత చెల్లించినా తీరుతుందనే నమ్మకం లేదు. తర్వాత తరానికి కూడా ఈ ఉరి బిగిసుకుంది. తరతరానికి సంక్రమిస్తున్నఋణబాధ నుండి విముక్తిలభించేదెన్నటికి?

ఎలాంటి రాతకోతలు లేకుండా గిరిజనులు అప్పు తీసుకోవడం వల్ల వారేగాక తమ సంతానం కూడా అప్పుల ఊబిలో కూరుకుపోతున్న తీరుని నేపథ్యంగా తీసుకుని రచయిత చిత్రించారు.

కొండపందికొక్కు

శ్రీకాకుళం కొండల్లో కోందుతెగకు చెందిన అన్నిగాడు, తన భార్య పిల్లలతో నివాసముంటాడు. ఇతను కడు బీదరికంలో ఉంటాడు. కొండమీద బీడు భూమిని పోడు చేయడానికి తన పిల్లల సాయంతో నేలని చదరం చేసుకుంటాడు. అన్నిగాడు ఇంట్లో దాచిన వంద కేజీల చింతపండును తీసుకుని వంద రూపాయలు ఇమ్మని అడుగుతాడు. షావుకారి ధర్మకాటా మీద చింతపండు పెట్టగానే యాభై కేజీలు ఉందని మోసం చేస్తాడు. షావుకారి దయతలచి యాభై రూపాయలు అప్పుగా ఇస్తాడు. మొత్తం వంద రూపాయలు అన్నిగాడి చేతిలోకి వచ్చింది. షావుకారి యాభై రూపాయలకు పట్నం రేటు మూడు రూపాయిలు లెక్కన ఆరు కావిళ్ల చింతపండు తిరిగి ఇవ్వాలని లెక్కలు వేస్తాడు. ఆరు కావిళ్లకు, ఆరొందల కేజీలు డబ్బు రూపంలో అయితే పద్దెనిమిది వందలు బాకీ అని తేల్చుతాడు. అన్నిగాడు షావుకారి చెప్పేలెక్కలు తెలియకపోవడం వల్ల షావుకారి చెప్పిన ప్రతి లెక్కకి అవును గావాల అని సమాధానం ఇస్తాడు. ఇంతమొత్తం బాకీ తీరే మార్గం కూడ షావుకారే సూచిస్తారు. అన్నిగాడికి ఉన్న కోడెదూడలను జమ చేయమంటాడు. ఇంకా నూట యాభై రూపాయలు అప్పు ఉన్నట్టు షావుకారి తెలియజేస్తాడు.

షావుకారి చెప్పే ప్రతిలెక్క అన్నిగాడు వింటూనే ఉంటాడు. షావుకారి నూటయాభై రూపాయిలకి పట్నం రేటు మూడు రూపాయిలు ప్రకారం మూడు వందల రూపాయలు బాకీ అయిందని అంటాడు. మూడు వందలకి వడ్డీ నూటికి ఐదు రూపాయిలు లెక్కన సంవత్సరానికి నూట ఎనభై రూపాయలు. నూట ఎనభై కేజీల చింతపండు మూడు రూపాయిలు లెక్క ఐదు వందల వలభై రూపాయిలైంది. అసలు, వడ్డీ ఎనిమిది వందల నలభై రూపాయిలు అయిందని లెక్కలు వేస్తాడు.

ఇట్లా అన్నిగాడికి అర్థంకాని లెక్కలు వేసి అతని శ్రమని దోచుకుంటాడు. జీవనాధారమైన ఎద్దుల్ని తీసుకుంటాడు. షావుకారి యాభై రూపాయలకు అన్ని రకాల లెక్కలు వేసి పన్నెండు వందల రూపాయలు బాకీ ఉందని తేల్చుతాడు. అన్నిగాడు అంగీకరించలేక అంగీకరించి ఇంటిదారి

పడతాడు. గిరిజన రైతుకూలీ సంఘ సభ్యుడు షావుకారిని కొండపందికొక్కుగా వర్ణిస్తాడు. అన్నిగాడికి జరిగిన అన్యాయాన్ని గిరిజన రైతుకూలి సంఘం తెలుసుకుంటుంది. షావుకారి చేత అన్నిగాడి దగ్గర దోచుకున్న బాకీ డబ్బంతా అప్పిస్తారు. అన్నిగాడు సంఘంలో సభ్యుడవుతాడు.

గిరిజనుల అమాయకత్వం, నిరక్షరాస్యత వల్ల గిరిజనేతరుల మోసాన్ని గ్రహించలేక ఋణభారంపెరిగిన గిరిజనుడు రైతుకూలీ సంఘంఅండతో తిరిగి కష్టార్జితాన్ని దక్కించుకున్న తీరును రచయిత కథా వస్తువుగా గ్రహించారు.

ఖండగుత్త

ఉయ్యికి భీముడు బట్టల నివాసి. అతని కాడెద్దుల్లో ఒక ఎద్దుని పులి చంపేస్తింది. ఇతనికి ఎద్దులు లేకుండా సేద్యం చేయడం కష్టం. పండిన పంటను అమ్మి ఎద్దు కొనుక్కోవాలనుకుంటాడు. అయితే షావుకారి తిరుపతయ్యకు బాకీ ఉండటం వల్ల వచ్చే సంవత్సరం బాకీ చెల్లిస్తామని తిరుపతయ్య బతిమాలుకుంటాడు. ఉయ్యికి భీముడు గిరిజన రైతుకూలీ సంఘంలో సభ్యుడుగా చేరతాడు. షావుకారి తిరుపతయ్యకు ఉయ్యికి భీముడు సంఘంలో చేరిన విషయం తెలిసినప్పటి నుండి ఉయ్యికి భీముడి పై కోపంగా ఉంటాడు. గిరిజన రైతుకూలీ సంఘంలో సభ్యుడు కావడం వల్ల భీముడు షావుకారిని గిట్టుబాటు కూలీ కావాలని, ఎట్టి పనులు చేయమని షావుకారితో అంటాడు. షావుకారి భీముడు అన్న మాటల్ని ఎత్తి పొడిచి బాకీ ఖచ్చితంగా చెల్లించాలని భీముడ్ని అడుగుతాడు.

భీముడు తిరుపతయ్య దగ్గర ఐదు సంవత్సరాల కిందట వంద రూపాయలు తీసుకుంటాడు. వంద రూపాయలకి ఖండగుత్త ద్వారా నూటయాభై కేజీలు చింతపండు బాకీ ఉందని, ఒక సంవత్సరం యాభై కేజీలు చింతపండు, మరుసటి సంవత్సరం వంద కేజీలు, మూడో ఏడు నూటముప్పై కేజీలు, ఇలా మొత్తం ఐదు సవత్సరాలకి పదకొండు వందల యాభై ఐదు కేజీలు చింతపండు అప్పుందని తేల్చాడు. ఇంకా ఆరు వందల డెభ్భై కేజీలు బాకీ ఉన్నట్లు చిట్టా చదువుతాడు. తిరుపతయ్య చిట్టాలో వున్న మోసాన్ని గమనించిన కామ్రేడ్ భీముడు బాకీ ఎప్పుడో చెల్లిపోయిందని, ఐదు సంవత్సరాలు భీముడు కష్టాన్ని దోచావు ఇక దోపిడీ సాగదని ఖరాఖండిగా చెప్తాడు. తిరుపతయ్య ఆక్రమించిన గిరిజనుల భూమిని తిరిగివ్వాలని, చిట్టా పద్దుల పుస్తకం చించాలని, కామ్రేడ్ ని అడుగుతారు. గిరిజనులందరు భీముని కుటుంబ సభ్యుల్ని అసభ్యంగా తిట్టినందుకుగాను తిరుపతయ్యను రోజంతా చెట్టుకు కట్టేసి కొడతారు.

గిరిజనేతరులు గిరజనులను ఋణ ఊబిలో కూర్చడం, షావుకారి చేస్తున్న మోసాన్ని గిరిజనులు సంఘంగా ఏర్పడి ఎదిరించినవైనాన్ని రచయిత వస్తు వైవిధ్యంగా చిత్రించారు.

కమల ఖండగుత్త కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*ఖండగుత్త అనేది ఏజెన్సీలో ఆ కాలంలో సాగిన దుర్మార్గమైన దోపిడీ రూపాల్లో ఒకటి. గిరిజనులు బాకీ తీర్చలేకపోతేఅతని భూమి 20 నుంచి 25 ఏండ్లపాటు వడ్డీ వ్యాపారికి కుదవ పెట్టాలి. 25 సంవత్సరాల తర్వాత ఇక ఆ భూమిని తిరిగి అడిగేశక్తి ఎటూ ఆ గిరిజనులకు లేకపోవడంతో భూమి వడ్డీ వ్యాపారుల చేతుల్లోకిపోయేది. ఏజెన్సీలో గిరిజన సంఘాలు ప్రారంభమైన తర్వాత 'అప్పులరద్దు' అనేది ఒక ఉద్యమంలా సాగింది. దీనికి అక్షర రూపమే 'ఖండగుత్త*".[68]

దుర్మాగమైన దోపిడీల్లో ఖండగుత్త ఒకటి. గిరిజనేతరులు గిరిజనుల భూమిపై అప్పు ఇచ్చి, వడ్డీలు పెంచి వారి భూమిని కాజేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రారంభమైన అప్పురద్దు ఉద్యమమే ఖండగుత్త అని తెలుస్తుంది. ఈ ఉద్యమం వల్ల గిరిజనులు అప్పుల బాధను కొంతవరకైనా తప్పించుకోగలిగారు.

తీర్పు

సిగన్నపాలెకి చెందిన శివ్వాల సత్తిగాడు చివరి వీధిలోవున్న చివరి ఇంట్లో ఉంటాడు. అతనికి తల్లితండ్రి తోబుట్టువులు ఎవరులేరు. రోజూకూలిపని చేసుకొని జీవిస్తుంటుంది. కంబారిగా పనిచేయడానికి ఇష్టపడడు. ఆ ప్రాంతానికి చెందిన పాపినాయుడు నాలుగు సార్లు శివ్వాలసత్తిగాడ్ని పాలేరుగా పనిచేయమని ఒత్తిడి చేస్తాడు. శివ్వాల సత్తెగాడు ససేమిర ఒప్పుకోడు. శివ్వాల సత్తిగాడ్ని సరస ప్రేమిస్తుంది. ఆమె పొట్టిగా ఉంటుంది. సత్తిగాడు, రాగాల గున్నిగాడు, గురవయ్య బుగత పొలంలో పని చేస్తుంటారు. రాగాల గున్నిగాడు శివ్వాల సత్తిగాడ్ని కరెంటు స్తంబం ఎక్కి తీగలు పట్టుకోమంటాడు. సత్తిగాడికి కరెంటు తీగలు పట్టుకోగానే షాక్ తగిలి కింద పడిపోతాడు. అప్పటి నుండి పొట్టిసరస సత్తిగాడికి పరిచర్యలు చేస్తుంది. సత్తిగాడు మూడునెల్లకి మంచం నుండి కోలుకుంటాడు. సత్తిగాడు తన యజమాని పాపినాయుడు మంచివాడు అని అనుకుంటాడు. పాపినాయుడు అంటే నమ్మకం. సత్తిగాడు ఇల్లు మరమత్తుకోసం కొయ్యను పాపినాయుడ్ని ఆడగకుండా తీసుకుంటాడు. పాపినాయుడు కొడుకు సత్తిగాడ్ని కొయ్య ఎవర్ని అడగకుండా ఎందుకు తీసుకున్నావని ప్రశ్నిస్తాడు. పాపినాయుడు కొడుక్కి ఏదో సర్దిచెప్పి పంపిస్తాడు. పాపినాయుడు చాల మంచోడని సరసతో అంటాడు. పాపినాయుడ్ని బుగతల్ని నమ్మకూడదని సరస సమాధానం ఇస్తుంది.

సరస రైతుకూలీ సంఘంలో సభ్యురాలిగా ఉంటుంది. సత్తిగాడికి సంఘం అంటే ఇష్టం ఉండదు. గర్భవతి అయిన సరస కింద పడుకొని లేవలేక ఉంటుంది. అందువల్ల విరిగిపోయిన మంచానికి కోడు బిగించమని చెప్తుంది. సత్తిగాడు పాపినాయుడు ఇంట్లో మంచంకోడుకు ఒక కొయ్య మళ్లీ

తీసుకుంటాడు. దాన్ని కంసాలి దగ్గర ఇచ్చి యథావిధిగా పాపినాయుడి పొలంపనికి వెళ్లతాడు. సత్తిగాడు కొయ్య తీసుకున్నది పాపినాయుడు చూశాడు. ఫలితంగా పాపినాయుడు కొడుకు వచ్చి సరసని ఇంటికి బలవంతంగా తీసుకుపోయి చెట్టుకి కట్టేస్తాడు. అక్కడే ఉన్న ఇద్దరు పోలీసులు సరస చేతులు గట్టిగా పట్టుకుంటారు. సరసని కించపరిచే విధంగా పాపినాయుడు మాట్లాడతాడు. పాపినాయుడు తన కోడలితో సంబంధం ఏర్పరచుకున్న విషయాన్ని సత్తిగాడు అందరి ముందు చెప్పి పాపినాయుడ్ని కించపరుస్తాడు. పాపినాయుడికి కోపం వస్తుంది.

సత్తిగాడు కంబారీగా మూడొందల అప్పుకు ఆరుపుట్లు వడ్లు పాపినాయుడుకిచ్చిన విషయాన్ని అడుగుతాడు. పాపినాయుడు సత్తిగాడ్ని చంపేయాలని తీర్పు ఇస్తాడు. సత్తిగాడు పోలీసుల చేతుల్లో నుండి విడిపించుకుని కర్రపైకెత్తే ధైర్యం ఉంటే ముందుకు రండని ఉగ్రనరసింహుడు అవుతాడు. సత్తిగాడి ఉగ్రరూపాన్ని, ధైర్యాన్ని చూసి భయపడి ముందకెవరూపోరు. సత్తిగాడు సరసకు కట్టిన కట్లు విప్పి ఇంటికి తీసుకెళతాడు. కంబారీల మీద బుగత తీర్పు చెల్లవు అని, కంబారీలే తీర్పు చెప్తారని, సత్తిగాడు కొత్త తీర్పు చెబుతాడు.

సింహాద్రి తమ అభిప్రాయాన్ని ఇలా పేర్కొన్నారు.“ *కప్పల బతుకుల మీద పాములు తీర్పులు చెప్పరాదు. మేకల బతుకుల మీద పులులూ, సింహాలూ తీర్పులు చెప్పడం పనికిరాదు. ఇయ్యాల్టి నుండి బుగతల బతుకుల మీద మనం తీర్పు చెపుదాం...’ అని కష్టజీవుల తీర్పును అమలు చేయడానికి సాగిన ఉద్యమాన్ని తీర్పు’ కథలో తెలియజేశారు.*[69]

కప్పల బతుకుమీద పాములు తీర్పు చెప్పరాదు. మేకల బతుకుల మీద పులులూ, సింహాలు తీర్పు చెప్పరాదు, ఇప్పటి నుండి బుగతల జీవితాలమీద మనమే (కంబారీలే) తీర్పు చెబుతారనడంలో షావుకార్ల ఆగడాలు, దురాక్రమణలు ఇక సాగవని తెలియజేయడం. అంతేగాక అన్యాయం జరిగితే, వారి జీవితాలపై తీర్పు చెప్పేది కంబారీలే. ఇది కంబారీల జీవితంలో గొప్ప మార్పనే చెప్పాలి.

సికాకొలం

జిజారు, అతని భార్య అచ్చెమ్మకు కష్టపడి, పని చేసుకోవడం ఇష్టం. వీరికి ఐదుమంది ఆడ పిల్లలు. పెద్దమ్మాయిని పాలకొండకి, రెండో అమ్మాయిని జియ్యమ్మ వలసకి, మూడో అమ్మాయిని మేనరికానికిచ్చి పెళ్లి చేస్తారు. రెండో అమ్మాయి భర్తనొదిలేసి మేనమామ దగ్గరే ఉండటానికి పుట్టింటికి వచ్చేస్తుంది. మంచం తప్పు కింద కులపోలందరికి విందులు (బోజీ)పెట్టించాలి. డబ్బులు లేక జిజారు నిస్సహాయ స్థితిలో ఉంటాడు. జిజారు కొడుకు యెంకటి చదువుకున్నోడు ఉద్యోగం కోసం ఎదురుచూస్తుంటాడు. యెంకటికు ఉద్యోగం లంచం ఇస్తే వస్తుంది. లంచం ఇవ్వడానికి డబ్బులుండవు. యెంకటికు ఉద్యోగ ప్రయత్నంలో ఉంటాడు. జిజారు కుటుంబ పోషణకు షావుకారి కృష్ణమూర్తి

హర్నాదు దగ్గర అప్పు చేసుంటాడు. అప్పు తీర్చడానికి జిజారు కొండమీద కెళ్లి చింతపండు సేకరిస్తాడు. కట్టెలు కొడతాడు. చింతపండుకి గిట్టుబాటు ధర కల్పించాలని యాభైపైసల నుండి రెండు రూపాయలకు పెంచాలని చింతపండు ఎవరికి అమ్మకూడదని గిరిజన రైతుకూలీ సంఘ సభ్యులు చుక్కడు, తురకయ్య, సోమయ్య భావిస్తారు.

యెంకడు బస్సు ప్రమాదానికి గురై చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటాడు. జిజారు కొడుకుని ప్రాణాలతో దక్కించుకోవాలని కృష్ణమూర్తి దగ్గర రెండెకరాల భూమిని మూడు సంవత్సరాలు పంట పండించుకునే విధంగా ఒప్పందం కుదుర్చుకుని రెండువేలు అప్పుగా తీసుకుంటారు. ఆసుపత్రికి వెళతాడు. యెంకటి చనిపోతాడు. జిజారు ఒకేసారి భూమిని కొడుకుని పోగొట్టుకుంటాడు. జిజారు కొడుకు కర్మ చేయడానికి బంధువులందరికి విందు ఏర్పాటు చేస్తాడు. గూడెం వాసులందరు యాభై రూపాయల వంతున సాయం చేస్తారు. ఒక్కొక్కరు ఒక్కోపని చేస్తూ ఉంటారు. జిజారు భార్య పుత్రశోకంతో ఉంటుంది. అక్కడ పని చేసే వారందరు బాధతో ఉంటారు. ఈ సమయంలో పోలీసులు వీరిని చూసి చింతపండు గిట్టుబాటు ధరకోసం పారాటం చేయడానికి కూడుకున్నారని, నక్సలైట్లు ఇక్కడికి వస్తున్నారని ఊహించుకుని జిజారుతో పాటు ఆరుమందిని అరెస్టు చేస్తారు. జిజారుకొడుకు చదువుకున్నోడని సుబ్బి పెళ్ళి చేసుకోవాలి అనుకుంటుంది. యెంకటి చనిపోయేక తురకయ్యను పెళ్లి చేసుకుని కమ్యూనిస్టు పార్టీ సంఘంలో చేరిపోతుంది.

శ్రీకాకుళ ఉద్యమం తర్వాత గిరిజనుల బాధల్ని కమ్యూనిస్టు పని చేసిన తీరును వస్తు నేపథ్యంగా తీసుకుని రచయిత చిత్రించారు.

దివికుమార్ అభిప్రాయం ఇలావుంది. "*సవర తెగల వారి ఆచార వ్యవహారాలలోని విలక్షణాల్ని కూడా కొన్నిటిని సువర్ణముఖి పాఠకులకందించాడు. ఈ కథలో జిజారు కొడుకు యెంకటి ఆ గూడానికంతా చదువుకున్నోడు. ఉద్యోగం వెతుకులాటలో తెల్లవారకముందే లేచెళ్లి ఆర్టీసీ బస్సు డ్రైవరు దూకుడుతనం వల్ల చచ్చిపోతారు. సవర గిరిజనుల ఆచారం ప్రకారం ఏజెన్సీకి బయట చనిపోతే ఆ శవాన్ని ఏజెన్సీ వెలుపలే దహనపర్చాలి. కానీ 1967 అక్టోబరు 31న లేవిడి వద్దమేడిద సత్యం అనే భూస్వామి నాయకత్వాన మొండెంఖల్లు బహిరంగ సభకు తరలివెడుతున్న వారిపై కాల్పులు జరిగాయి. కోరన్న, మంగన్న అనే ఇద్దరు గిరిజన కామ్రేడ్స్ కాల్పుల్లో మరణించారు*".[70]

సవర తెగలలోని ఆచార వ్యవహారాల విలక్షణత కనిపిస్తుంది. కానీ కాల్పుల్లో మరణించిన కామ్రేడేస్ కి మాత్రం ఇవి వర్తించకపోవడం సోచనీయం.

దివికుమార్ సికాకొలం కథను గూర్చి ఇలా అభిప్రాయపడ్డారు. ఈ కథలో జిజారికి ఆరుగురు సంతానంలో నాల్గవ వాడొక్కడే మగ పిల్లగాడు. పెద్దపిల్లని పాలకొండ పక్కన ఇచ్చి పెళ్లి చేస్తే "*ఏడాది*

తిరక్క మునుపే ఆ పిల్ల మనువు యిర్సుకుని ఎలిపొచ్చింది. మేనరిక మిచ్చిన (రెండవ) చెల్లెలి మీదే నానూ మేనమేమకే ఎలిపోతానంతంది. ఆ మేనమామ కూడ తీసికెలిపోతానంతన్నాడు.చెల్లెలు ఎలిపోరమ్మన్నాది. జాజిరుకీ యిట్టమేగాని మంచం తప్పుకింద కులపోలందరికీ బోజీ పెట్టాలి. కల్లు యివ్వాలి. ఇవన్నిటికీ కలిసి ఐదారొందలు కరుసు, ఆ కరుసు అల్లుడే పెట్టుకోవాలా....గాని పైయ్యోడా? పక్కోడా? మేనల్లుడే గాబట్టి, కొంతసాయం చెయ్యాలి. అది లేక కరుసుకి భయపడి ఇంటి దగ్గరే వుంచేవాడు.[71]

సవరల వివాహానికి ఖర్చు ఎక్కువగానే అవుతుంది. దీనిని అల్లుడు భరించాలి. అదీ మేనల్లుడే అల్లుడయితే తప్పని పరిస్థితిగా చెల్లించాల్సివుంటుంది.

దివికుమార్ తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. *"గిరిజన తెగల్లో వ్యభిచారం, అత్యాచారాలు వుండవు. వారిలో కుటుంబ వ్యవస్థ బలహీనంగానూ, సంఘ (తెగ) వ్యవస్థ బలీయంగా వుంటుంది. సంఘం అనుమతి లేకుండా (లోపాయికారీ, రహస్య) శారీరక సంబంధాలు స్త్రీ, పురుషుల్లో సాగవు. ఈ విషయంలో నాగరీక సమాజం గిరిజనుల జీవనంలోని బాహాటతకు, స్వచ్ఛతకు ఈర్ష్యపడవలసిందే."* [72]

గిరిజనుల జీవనం నాగరిక సమాజానికి ఆదర్శంగా ఉంటుంది. వీరిలో అత్యాచారాలు వ్యభిచారం మొదలైనవి ఉండవని దివికుమార్ అభిప్రాయపడ్డారు.

1.19. సంస్కృతి– ఆచారాలు కథావస్తువుగా స్త్రీ

సంస్కృతి ఒక జాతి, సంఘం సంస్కారాన్ని తెలియజేస్తుంది. గిరిజనులు ప్రత్యేక సంస్కృతి కలిగివున్నారు. గిరిజన సంస్కృతిలో గిరిజనేతరుల మతం ప్రభావం కనిపిస్తుంది.పరిస్థితిని గిరిజన సంస్కృతి అభిమానించే గిరిజన స్త్రీలు జీర్ణించుకోలేకపోతున్నారు. క్రైస్తవ మత ప్రభావం గిరిజన కొండమీదకి ఎక్కి మతమేలేని గిరిజనులకు మతం రంగు పులిమింది. దీనివల్ల కుటుంబాల మధ్య అంతరాలు ఏర్పడినాయి.

గిరిజన సంస్కృతిలో వివాహం ప్రధాన పాత్ర పోషిస్తుంది. గిరిజనుల వివాహ సంప్రదాయాలు గిరిజనేతరులకు తెలియకపోవడం గిరిజన స్త్రీలకు సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. కొన్ని ఆచారాలు గిరిజన మహిళలకు కష్టాలనుస హింసను కలిగిస్తున్నాయి. గిరిజన సంస్కృతి వల్ల మహిళలు పడే ఇక్కట్లు కథల్లో కథావస్తువుగా ప్రతిబింబించిన తీరును పరిశీలిద్దాం.

భారతీయ సమాజంలో ఆచారాలకు, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఉంది. సంప్రదాయాన్ని అనుసరించకపోతే దేవుడు ఆగ్రహిస్తాడనే నమ్మకం ఉంది. దేవుడి ఉగ్రత తమపై పడకుండా ఉండటానికి ఎన్ని కష్టాలు అయినా భరించి సంప్రదాయాలను పాటిస్తుంటారు. పుట్టుక నుండి మరణం వరకు అనేక

సంప్రదాయాలు పాటిస్తుంటారు. గిరిజనుల్లో కూడా బిడ్డపుడితే సంప్రదాయం, పెళ్లి చేయాలంటే సంప్రదాయం, అయినా సంప్రదాయాన్ని ఎదిరించకూడదు.

గిరిజన వివాహాచారాలు మహిళలకు మానసిక వ్యధను కలిగిస్తాయి. మహిళ అభిప్రాయం కంటే పురుషుడు చెల్లించే డబ్బుకే ప్రాధాన్యత ఉంటుంది. గిరిజనుల ఆచారం ప్రకారం వివాహం అయిన స్త్రీ భర్తని కాక వేరే వ్యక్తిని ఇష్టపడితే ఆ వ్యక్తి పంచాయితీలో చెల్లించమన్న మొత్తం చెల్లించాలి. అలా చెల్లిస్తే ఆమె ఇష్టమైన వ్యక్తితో ఉండవచ్చు. డబ్బు చెల్లించలేని పరిస్థితుల్లో అతని తరపున సాయంచేస్తే ఆ సాయం చేసిన వ్యక్తితో ఉండిపోవాలి. గిరిజనులు అనుసరిస్తున్న వివాహ సంప్రదాయమిది.

ఇద్దరుండాల సారూ

గిరిజనాభివృద్ధి సంస్థ గిరిజనులకు పలురాకల అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెడుతుంది. చిన్న తరహా కుటీర పరిశ్రమలు మంజూరుచేసి వారి అభివృద్ధికి తోడ్పడుతుంది. పైడి గూడెంలో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రంలో వ్యవసాయాధికారి నాగేశ్వరరావు భూములు పంచాలని సూచిస్తారు.

పి.వో.గారు సమావేశానికి వస్తారు. సమావేశానికి వచ్చిన స్త్రీ, పురుషులు పి.వో గారికి నమస్కారం చేస్తారు. మీటింగుకు సొందల గంగిరెడ్డి ఇద్దరు భార్యలను తీసుకువస్తారు. ఇద్దరు భార్యలుండటం వీరికి ఏమాత్రం నేరంకాదు. ఇంటిని కనిపెట్టుకొని ఉండడానికి ఒకరు, పొలం వెళ్లినప్పుడు బయట పనికి ఒకరిని ఉపయోగించుకుంటాడు. మీటింగుకు ఇద్దర్ని తీసుకొచ్చారేమి అని అడిగినందుకు ఒక్కర్నే తీసుకురమ్మని చెప్పలేదు కదా అని అంటాడు. రచయిత విద్యాసాగర్ నాగరిక సమాజ ఆచారాలకు, గిరిజనుల ఆచార సంప్రదాయాలకు ఎంతో తేడావుందని గ్రహిస్తాడు. ఇద్దరుంటే తప్పులేదని, ఇద్దరున్నారని ఒప్పుకున్న గంగిరెడ్డి అమాయకత్వం తెలుస్తుంది.

చట్టాలు తెలియని గిరిజనులు అవసరం అనిపిస్తే ఇద్దరు స్త్రీలను వివాహం చేసుకుంటారు. వారు నివసించే ప్రాంతంలోని పరుసరాలను బట్టి వారు అనుసరిస్తున్న వివాహ పద్ధతిని రచయిత కథా వస్తువుగా తీసుకున్నారు.

పొత్తూరి వెంకటేశ్వరరావు 'భద్రాచలం మన్నెం కతలు' గంథ్రంలోని 'పరిచయం'లో 'ఇద్దరుండాల సారూ' కథపై తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు. "*ఇద్దరు భార్యలు ఉండటం తప్పుకాదు సరికదా అవసరమని నమ్ముతారు కొండరెడ్లు. ఊరు బయలు ఎల్లినప్పుడు వెంట ఉండే దానికొకరు, ఇల్లుజూసే దానికొకరు, ఇద్దరుండాల అని కొండరెడ్ల సమర్థన. నాగరికులలోనూ ఇది సమంజసంగా ఉందనుకొనేవారు కొందరైనా ఉంటారు. కాని అలా బయటికి చెప్పరు. "ఒకజాతి నమ్మకాలు, ఆచారాలు తప్పుఒప్పు అని చెప్పడానికి మనమెవరం? అని ప్రశ్నించారాయన*

'ఇద్దరుండాల సారూ' అనే వ్యాసంలో అలాగని తాను బహుభార్యత్వాన్ని ఎంత మాత్రం సమర్థించడం లేదనీ స్పష్టంచేశారు."[73]

కొండరెడ్లకు ఇద్దరు భార్యలుండటం తప్పుకాదనీ, ఎవరి ఆచారాలు నమ్మకాలు వారివనీ తెలియజేశారు. అంతేగాక వారి బహుభార్యత్వాన్ని రచయిత సమర్థించలేదు. దీనిని నాగరికులు సమర్థించినా బయటకు చెప్పరని పొత్తూరిగారు అభిప్రాయపడ్డారు.

గాయం

జిల్కి థింసా నృత్యానికి అనుగుణంగా డప్పు కొట్టడంలో అందెవేసిన చెయ్యి. జాకరమ్మ జాతరలోథింసా నృత్యానికి అనుగుణంగా డప్పు కొడుతుంటాడు. మిలంతి నృత్యంలో లీనమవుతుంది. జిల్కి చూపులు మిలంతిని వెన్నంటాయి. జాతరలో పరస్పరం ఇష్టాన్ని వ్యక్తం చేసుకుంటారు. జిల్కి మిలంతి చేతిలో రూపాయి పెడతాడు. ఆ రూపాయితో మిలంతి కజ్జం (మైదా చక్కెర పాకం ఉండ) కొని జిల్కికి తినిపించి తను మిగిలింది తింటుంది. మిలంతి జిల్కి జీలుగు కల్లు తాగి జాతరలో రాసుకుపూసుకు తిరుగుతారు. మిలంతికి టీచరు ట్రైనింగ్ కు అరకులో చేరమని కాల్ లెటరు వస్తుంది. మిలంతి అరకులో చేరుతుంది.

జిల్కిక్రైస్తవ మత ప్రచార ప్రభావానికి లోనై ఫాస్టర్ గా ట్రైనింగ్ తీసుకుంటాడు. మిలంతి ట్రైనింగ్ పూర్తిచేసుకొని వచ్చి జిల్కిని చూసి ఆశ్చర్య పడుతుంది. ఏ సంప్రదాయం నమ్మకాల మాటున అతన్ని చూసి ఇష్టపడిందో అవేమి అతనిలో కనిపించలేదు. ఏసుని నమ్ముకోమని జాతరలు చేయడం వ్యర్థమని ప్రచారం చేస్తుంటాడు. మిలంతిని కూడా ప్రభువుని నమ్ముకోమని ప్రభువు ఆశీర్వదిస్తాడని చెప్తాడు. జిల్కి మత ప్రచారం చేస్తూ మామిడిమాను గూడెం ప్రజలను డప్పు కొట్టొద్దనీ, దరువు వేయొద్దనీ చెప్తాడు. జిల్కిని మామిడిమాను గూడెం ప్రజలు చితక్కొడతారు. ప్రాణాపాయ స్థితిలోవున్న జిల్కిని అతని తండ్రి ఆసుపత్రిలో చేర్పిస్తాడు.

మిలంతి అన్నా, వదిన కూడా క్రైస్తవ మతంలోకి మారిపోతారు. గూడెంలో క్రైస్తవులుగా మారిన వారందరు ఒకే చోట ఉండాలన్న ఆలోచనతో ఫిలిప్పు నగరం నిర్మించాలనుకుంటారు. క్రైస్తవులుగా మారిన గిరిజనులు, మారని గిరిజనులు ఒకరికొకరికి సంబంధం ఉండదు. మిలంతికి బాధ కలిగిస్తుంది. జిల్కికి తగిలిన గాయాలకంటే , అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, గిరిజనుల అనైక్యత మిలంతి హృదయానికి ఎక్కువ గాయం చేస్తాయి. డప్పు వాయించే నైపుణ్యం చూసి జిల్కిపై మనసు పారేసుకుంది. ఇప్పుడు జిల్కి డప్పుకొట్టడు. జిల్కిలో వచ్చిన మార్పు వల్ల మిలంతి గుండెకు గాయమవుతుంది.

గిరిజన గూడెంలో క్రైస్తవ మత ప్రచారం వల్ల గిరిజన సంస్కృతి , ఆచారాలు సంప్రదాయాలు కనుమరుగవడమే కాకుండా వారిలో అనైక్యతకు కూడా దారి తీస్తున్న పరిస్థితుల్ని వస్తునేపథ్యంగా రచయిత చిత్రించారు.

'గాయం' (కొండకథలు) రచయిత మల్లిపురం జగదీశ్ గురించి, ఆయన రాసిన గాయం కథ గురించి గంటేడ గౌరునాయుడుగారు తమ అభిప్రాయాన్ని ఇలా వ్యక్తం చేశారు. "*తన గుండె చప్పుడు తన గొంతుతోనే వినిపించాలని తపన పడుతున్నట్టుంది, ఆ కోరికను సాకారం చేస్తూ యిప్పుడు మన ముందుకు వస్తున్న మూడు కథలున్న చిన్ని పుస్తకం గాయం. 'తన సాంస్కృతిక మూలాల నుండి తనను వేరుచేస్తున్న దెవరో అది ఎందుకో ఎరగక తనకు తాను పరాయిగా మారిపోతున్న దుఃఖాన్ని దిగమింగుకుంటున్న కొండగుండె 'గాయం' మనకు పట్టి చూపుతున్నాడు.*"[74]

గిరిజనులను వారి సంస్కృతీ సంప్రదాయాలనుండి వేరుచేస్తున్నది ఎవరో, ఎందుకో తెలియక తమకు తాము పరాయిగా మారిపోతూ, వారి దుఃఖాన్ని వారే దిగమింగుకుంటున్న వారి కొండ గాయాన్ని మనకు తెలియజేస్తున్నాడనీ రచయిత అభిప్రాయాన్ని గౌరునాయుడుగారు చక్కగా తెలియజేశారు..

చెంచురాణి

శ్రీశైలం వెళ్లే మధ్యదారిలో నాగలూటి గ్రామంలో ఉన్న చెంచులు దారి దోపిడి చేస్తూ, వేటాడుతూ జీవిస్తుంటారు. ధైర్య సాహసాలు కలిగిన లచ్చి అనే అమ్మాయి పురుషునితో సమానంగా పనిచేస్తుంది. ఈమె చెంచుతెగకి చెందిన గంగడ్ని ప్రేమిస్తుంది. చెంచులందరికీ ఆమె మీదనే కన్ను. చెంచుల కష్టార్జితాన్ని అధికారులు దోచుకుంటుంటారు. అధికారుల నుండి పంటను రక్షించిన వారికి లచ్చినిచ్చి పెళ్లి చేస్తామని చెంచు పెద్దలు నిర్ణయిస్తారు. గురవడు ముందుకొచ్చి పంటను రక్షించడం వల్ల లచ్చితో వివాహమవుతుంది. గురవడు, గంగడు స్నేహితులు. వివాహం అయిన తర్వాత కూడా లచ్చి గంగడితో స్నేహంగా ఉంటుంది. ఇది ఇష్టంలేని గురవడు పంచాయితీ పెట్టిస్తాడు. గురవడిని పదిహేను రూపాయలు కట్టి లచ్చిని తీసుకెళ్ళమని పెద్దలు నిర్ణయిస్తారు.

చెంచు ప్రాంతంలో వున్న బ్రిటీషు దొరకి వీరి సంప్రదాయం తెలియక గంగడికి సాయపడదామని పదిహేను రూపాయలు చెల్లిస్తాడు. డబ్బులిచ్చిన వారికే వివాహం చేయడం వీరి సంపద్రాయం. చెంచులందరూ కలిసి ఇంగ్లీషు దొర దగ్గరికి లచ్చిని తీసుకెళ్లి ఇకనుండి ఆమె నీ భర్యని వదిలేసి వస్తారు. చాలా రోజుల వరకు అలవాటు పడలేకపోతుంది. దొర ప్రేమని తొందర్లోనే పొందుతుంది. ఆమెను బెస్సీ అని ముద్దుగా పిలిచేవాడు. బ్రిటీషు దొరని పెళ్లి చేసుకోవడం వల్ల చెంచురాణి అవుతుంది. ఇంగ్లీషు దొర ఆరునెలల తర్వాత అతని ప్రాంతానికెళ్లి తిరిగి రాడు. చెంచురాణి ఒక్కగానొక్క కొడుకు వీరభద్రుడు.

చెంచురాణి సముద్రాలు దాటిపోవాలని, ఎప్పుడైన వచ్చి తనను తీసుకుపోతాడని ముసలిప్రాయంలో కూడా కలవరిస్తూ చనిపోతుంది. కొడుక వీరభద్రుడు చెంచుపిల్లని వివాహం చేసుకున్నాడు. సంప్రదాయం కారణంగా ఇష్టమైన వాళ్లకి దూరమై, భర్త లేకుండా చెంచురాణి, తండ్రి లేని బిడ్డగా వీరభద్రుని జీవితాలను కథా వస్తువుగా తీసుకొని చింతాదీక్షితులు చెంచురాణి కథలో చిత్రించారు.

దార్ల వెంకటేశ్వరరావు చెంచురాణి కథపైన తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. గిరిజన ఆచారాలకు బలైపోయిన ఒక ప్రేమమూర్తి జీవితమే ఈకథ. "*కర్నూలు పరిసరాల్లోని గిరిజన తెగల్లో చెంచుల్ని ఊచకోతకోసిన చారిత్రక సంఘటనల్ని చిత్రిస్తూ రచయిత సామాజిక వాస్తవికతతో గిరిజనుల పక్షం వహించాడు. గిరిజనేతర రచయిత అయినప్పటికీ ఆ సంస్కృతిని, సంప్రదాయాన్నీ, అన్నింటికీమించి ఆ జీవితాన్ని గొప్పగా ఆవిష్కరించాడు. చెంచురాణి ప్రేమకథను సామాజిక సమస్యతో ముడిపెట్టి నడిపించడంలో గొప్పనైపుణ్యాన్ని సాధించాడు.*"[75]

చెంచురాణి కథా రచయిత గిరిజనేతరుడైనా గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలనూ, గిరిజన జీవితాన్ని గొప్పగా ఆవిష్కరించడాన్నీ, సామాజిక వాస్తవికతతో గిరిజనుల పక్షం వహించాడనీ, ప్రేమకథను సామాజిక సమస్యతో ముడిపెట్టి నడిపించడంలో గొప్ప నైపుణ్యం వున్న వ్యక్తి అని దార్ల వెంకటేశ్వరరావుగారు సూక్ష్మంలో మోక్షంలాగా తెలియజేశారు.

జంగుబాయి

ఆదిలాబాద్ గోండు నివాస ప్రాంతంలో టీచరుగా ఉద్యోగంలో చేరడానికి భార్య గోపి భాగ్యలక్ష్మిని, భార్య తమ్ముడు రాజుతో వస్తారు. టీచరు కోసం గోండులు ప్రత్యేక ఇంటిని బాత్ రూమ్ ని ఏర్పాటు చేస్తారు. రచయిత చుట్టు పరిసరాల్ని గమనించి వారి సాధక బాధకాలను ఆచారం పేరుతో స్త్రీలు పడే బాధల్ని కథారూపంలో తెలియజేశారు.

జంగుకు పదహారేళ్ళ వయస్సు. జంగుబాయి తల్లి లచ్చుంబాయి . తండ్రి భీము. చెల్లి రుక్కు, ఒక అక్క ఉన్నారు. జంగుబాయి రజస్వల అవుతుంది. అమ్మాయి రజస్వల అయినా, స్త్రీ బహిష్టు అయినా ఐదు రోజులు ఇంటి బయటపెడతారు. వారికి తిండీతిప్పలు అక్కడే. ఆ సమయంలో ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా, జంతు ప్రమాదాలు జరిగినా పట్టించుకోరు. జంగుబాయు అత్త ఇలాంటి సమయంలోనే జ్వరం వచ్చి చనిపోతుంది. వర్షం జోరుగా కురిసినా, చలికి జంగూబాయి వణుకుతున్నా తల్లి పట్టించుకోక ఆచారం అని ఊరు కుంటుంది. రచయిత తోడుకోసం ఇంటి లోపలికి తీసుకెళ్లుతుంది. ఈ విషయం తెసులుకొన్న జంగుబాయి ఆచారం తప్పినందువల్లే రాత్రి పూట పులి వచ్చి మేకనుపట్టుకు పోయిందనీ, పులిని దేవర పంపాడని గ్రామపెద్దలు అంటారు. భీము జంగుబాయి అక్కకి వివాహం చేయడానికి ఉన్న పొలాన్ని షావుకారి దగ్గర కుదువపెట్టి ఏడువందలు రూపాయలు

తెచ్చుకొంటాడు. షావుకారి వేసిన వడ్డీని కట్టలేక భూమిని వదులుకుంటాడు. బిడ్డ పుట్టిన మూడో రోజు తలవెంట్రుకలు తీయడం ఆచారం. జంగుబాయి అక్క కొడుక్కి పుట్టెంట్రుకలు తీయడంలోవల్ల తెల్లవారే సరికి పిల్లాడికి జ్వరం వచ్చి వైద్యం అందక చనిపోతాడు.

బాల్య వివాహాలు చేయడం ఆచారం. బాల్యవివాహమైన జంగుబాయికి యుక్త వయస్సు రాగానే అత్తగారు ఆమెను తీసుకుపోవడానికి వస్తారు. కానీ జంగుబాయి మరో వ్యక్తిని ప్రేమిస్తుంది. అతను ఒకరోజు ఇంట్లో చొరబడతాడు. ఆ విషయం తెలిసిన జంగుబాయి తండ్రి భీము వచ్చిన వారికి మూడు వందలు రూపాయలు పటేల్ కి (పెద్దకి)చెల్లిస్తాడు. జంగుబాయి తనకు ఇష్టమైన వాడిని పెళ్లి చేసుకుంటుంది.అంటరానితనం బడుగు వర్గాల మధ్య కనిపిస్తుంది. పాఠశాలలో గోండు పిల్లలతోపాటు దళితుల పిల్లలు కూర్చుంటే మైల పడతారని, వారిని అలా కూర్చోనివ్వద్దని టీచరుకు గ్రామ పెద్దలు చెప్తారు.

అమాయకులైన గోండులు జీవితంలో పలురకాల బాధలతో సతమతమవుతూ, ఆచారాల పేరుతోస్త్రీలు,పసిబిడ్డలు కష్టనష్టాలు పడడమేకాక,కొన్నిసందర్భాల్లోప్రాణాలు కూడా కోల్పోవడాన్ని, అంటరానితనం బడుగువర్గాలమధ్య పాటింపబడటాన్ని కథావస్తువుగాతీసుకొని రచయిత్రి యదార్థంగా చిత్రించారు.

మూగబోయిన శబ్దం

కోయతెగలో చదువుకొని టీచరు ఉద్యోగం చేస్తుందా పద్దం అనసూయ. కోయజాతిలో చనిపోయిన వ్యక్తి 'పూర్భం' గానం చేయడం, డోలు కొట్టడం ఆనవాయితీ. తండ్రి కర్మకి కన్నప్ప పూజారి కోడి గుండెను కాల్చి ఐదు భాగాలుగా చేసి దేవతలకి అర్పిస్తాడు. బలి ఇచ్చిన కోడిని వండి డోలోళ్లకు పెట్టిన తర్వాత, గుంపు పెద్దలు తింటారు. కన్నప్ప పూర్భం గానం చేస్తుంటాడు. కోయ వాళ్ళ దేవతల నామాలు, గోత్ర నామాలు, ఇంటి పేర్లు అన్నీ వేకువజాము వరకు పాడి వెళ్లిపోతారు.

పాల్వంచలో టీచరుగా పని చేస్తున్న ఆమె ఇంటికి కోయగూడెం నుండి ఎనభైయేళ్ళ పెద్దయ్య కొడుకు కర్మకి రమ్మని ఆహ్వానిస్తాడు. పెద్దయ్య ఇంటికి తెల్లారి వెళుతుంది. పెద్దయ్య కొడుకు చనిపోయిన దిగుల్తో తగ్గిపోయి ఉంటాడు. తల్లి ఏడుస్తుంటుంది. టీచరు డోలు వాళ్లని పిలుస్తున్నారని అడుగుతుంది. టీచరు చిన్నన్నని డోలు తేలేదా అని అడుగుతుంది. చిన్నన్న మతం మార్చుకొన్నానని అంటాడు. టీచరు కోయజాతికి మతమే లేదు. అలాంటిది మతం ప్రవేశించింది. డోలోళ్ళ పూర్భంకు కాలం చెల్లి పోయినందుకు పెద్దనాన్న , టీచరు బాధ పడతారు.

గిరిజన సంస్కృతిలో క్రైస్తవ మతం ప్రవేశించడం వల్ల వారి ఆచార వ్యవహారాలు ధ్వంసం అవడాన్ని రచయిత్రి కథా వస్తువుగా తీసుకున్నారు.

వాళ్ళ అల్లుళ్ళా వద్దూ– కోడళ్ళా వద్దూ

కొత్తగూడెంకి చెందిన గిరిజనుడు, చలవాల గ్రామానికి చెందిన గిరిజనేతర అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయిని ప్రాజెక్టాఫీసరు సమక్షంలో వివాహం చేసుకోవాలని వివాహానికి ప్రాజెక్టాఫీరలుని ఆహ్వానిస్తారు. ప్రాజెక్టాఫీసరకు ఈ వివాహానికి అధ్యక్షత వహించడం ఏ మాత్రం ఇష్టపడడు. ఇలాంటి వివాహాల వల్ల నష్టపోయేది గిరిజనులేనన్న అభిప్రాయం అతనిది. వివాహానికి హాజైన కొత్తగూడెం మండలాధ్యక్షుడు వెంకటయ్య గిరిజనుడు. ఆ వివాహాన్ని సమర్థిస్తాడు. ఆ అభిప్రాయం తప్పని, గిరిజనేతర వ్యక్తిని వివాహం చేసుకొన్న గిరిజన స్త్రీని పనిమనిషిగా చూస్తున్నారని, వారి భూమిని స్వాధీనం చేసుకుంటున్నారని వివరిస్తాడు. చివరకు మండలాధ్యక్షుడు గిరిజనేతరులతో వివాహ సంబంధం ఏర్పాటు చేసుకుంటే నష్టపోయేది గిరిజనులే అని వివరించి చెప్పిన ప్రాజెక్టు ఆఫీసరు అభిప్రాయాన్ని అంగీకరిస్తారు. వివాహం మాత్రం జరిగిపోతుంది.

గిరిజనుల అమ్మాయిల్ని గిరిజనేతరులు వివాహం చేసుకున్నా, గిరిజనేతరుల అమ్మాయిల్ని గిరిజనులు వివాహం చేసుకున్నా నష్టపోయేది గిరిజనులేనని, దాని వల్ల ఒక వ్యక్తిలో వచ్చిన మార్పు నేపథ్యంగా చిత్రించారు.

సీతమ్మకు ఒకసారే– చెంచితకు ప్రతిరోజు కథ

'సీతమ్మకు ఒకసారే – చెంచితకు ప్రతిరోజు' అనే కథలో చెంచులో పెళ్లి పద్ధతిలో అమ్మాయి తండ్రికి సారాతాగించి, తాగినమైకంలో పిల్ల తండ్రి పిల్లనిస్తానని ఒప్పుకుంటే పెళ్లి నిశ్చయమైనట్టే.

ఈ విధంగా చెంచువాళ్ల అన్యాయానికి గురియైన లచ్చిమి అనే అమ్మాయికి ఇష్టం లేకుండా పెళ్లి చేశారు. ఈ ఇష్టంలేని అమ్మాయి భర్తతో కాపురం చెయ్యనంటుంది. అందువల్ల ఆమెను అనేక రకాలుగా బాధపెడతారు. దానివల్ల ఆమె అడవికి పారిపోతే రెండు మూడు సార్లు తీసుకొచ్చి, కాపురం చేయించడానికి ప్రయత్నిస్తారు. ఆమె దానికి ఒప్పుకోకపోయేసరికి ఊరివాళ్ల ముందు ఆమెను నిలబెట్టి ఇంకా ఎవరినైనా ప్రేమిస్తున్నావా? నువ్వు నిజం చెప్తే అతనితో పెళ్లి జరిపిస్తామని చెప్తారు.

ఆమె అది నమ్మి తాను మనసుపడినవాని గురించి చెప్పేసరికి పుట్టినిల్లు, మెట్టినిల్లు రెండింటిలో కూడా ఆమె పరిస్థితి దారుణమైన స్థితికి దిగజారుతుంది. అది భరించలేని ఆమె శాశ్వతంగా అడవిలోకి పారిపోయి, అడవి మృగాల మధ్య బతుకుతూ, దొరికింది తిని,తన కాలాన్ని వెల్లబుచ్చుతుంది. ఆచారా లపేరుతో గిరిజన స్త్రీ జీవితం కష్టాలపాలైన తీరును వస్తు నేపథ్యంగా రచయిత చిత్రించారు.

పాదసూచికలు

1. దక్షిణామూర్తి, పోరంకి.కథానిక స్వరూప స్వభావాలు, 1988, పుట.239
2. శివశంకర్, పాపినేని. సాహిత్యం- మౌలికభావనలు,1996, పుట. 78
3. లక్ష్మీకాంతం, పింగళి. సాహిత్య శిల్పసమీక్ష,1986,పుట.39
4. మధుసూదనరావు,త్రిపురనేని, సాహిత్యంలో వస్తు- శిల్పాలు , 1993, పుట.15
5. శివశంకర్, పాపినేని. సాహిత్యం- మౌలిక భావనలు,1996, పుట.78
6. దక్షిణామూర్తి, పోరంకి. కథానిక స్వరూప స్వభావాలు,1988, పుట.186
7. సాహు , కాయిదా, అడవిలో వెన్నెల గిరిజన పోరాట కథలు,1985, పుట.23
8. వెంకటేశ్వరరావు, దార్ల.సంచార తెగల దయనీయ దృశ్యమాలిక, సూర్యపత్రిక, 18-01-2010
9. శాంతినారాయణ,నమ్ముకున్న రాజ్యం, నమ్ముకున్న రాజ్యం కథల సంపుటి, 2004, పుట.123
10. శాంతినారాయణ,నమ్ముకున్న రాజ్యం, నమ్ముకున్న రాజ్యం కథల సంపుటి, 2004, పుట.123
11. వెంకటేశ్వరరావు,పొత్తూరి. భద్రాచలం మన్నెంకతలు, 1993, పుట.X
12. సుబ్రమణ్యం,పి. భద్రాచలం మన్నెంకతలు, 1993, పుట.XIV
13. రాంబాబు,నూనావత్.ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సమాలోచనం,2011, పుట.203
14. విద్యాసాగర్, ఎ. ప్రొఫెసర్ హేమండార్ఫ్, భద్రాచలం మన్యం కతలు, 1993, పుట.86
15. సుబ్రమణ్యం,పి. భద్రాచలం మన్నెంకతలు, 1993, పుట.XV
16. విద్యాసాగర్, ఎ. మనలోమాట, భద్రాచలం మన్యం కతలు, 1993, పుట.50
17. లక్ష్మీనారాయణ, పెనుగొండ. ఉత్తరాంధ్ర కథా వెలుగు, సాహితీ విమర్శ, 2006, పుట.107
18. విద్యాసాగర్, ఎ. కోయకన్నె, భద్రాచలం మన్యం కతలు, 1993, పుట.122
19. తిరుమలరావు, జయధీర్. ఇప్పపూలు, 2009, పుట.XIV
20. వెంకటేశ్వరరావు, దార్ల.సంచార తెగల దయనీయ దృశ్యమాలిక, సూర్యపత్రిక, 18-01-2010
21. నిర్మలానంద(అను). శనీచరి, 1999, పుట. 32
22. వీరలక్ష్మీదేవి, వాడ్రేవు. పేరంట్, కొండఫలం, 2009, పు.40
23. జగదీశ్, మల్లిపురం. శిలకోల, గాయం (కొండకథలు) 2008, పు.10
24. రాజయ్య,అల్లం. సువర్ణముఖి కథలు, 1996, పుట. IV
25. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు, (సాహితీ విమర్శ) 2006, పుట.125
26. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు, (సాహితీ విమర్శ) 2006, పుట.129

27. సాహు,అడవిలోవెన్నెల గిరిజన పోరాట కథలు,1985, పుట.17
28. కమల,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.96
29. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.126
30. లక్ష్మీనారాయణ, పెనుగొండ. ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.108
31. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.127
32. సింహాద్రి,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.32
33. కమల,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.103
34. రాజయ్య, అల్లం. మలుపు, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.290
35. భూషణం,విత్తనం, కొండగాలి కొన్ని కథలు, 1987, పుట.36
36. విద్యాసాగర్, ఎ. కూసున్న కొమ్మ కొట్టుకుంటమా సారూ? ,భద్రాచలం మన్యం కతలు, 1993, పుట.129
37. వెంకటేశ్వరరావు,పొత్తూరి. భద్రాచలం మన్నెంకతలు, 1993, పుట.X
38. సిడాంశంభు,కొమురం భీము,2010, పుట.III
39. సాహు, రాజయ్య, అల్లం. కొమురం భీము,2010, పుట.I
40. భూమయ్య,ఆకుల.కొమురం భీము,2010పుట.II
41. లక్ష్మీనారాయణ, పెనుగొండ. ఉత్తరాంధ్ర కథా వెలుగు, సాహితీ విమర్శ, 2006, పుట.107
42. జగన్నాథం,జూకంటి. బచ్చేదానీ.2003, పుట.IX
43. సుబ్రమణ్యం,పి. భద్రాచలం మన్నెంకతలు, 1993, పుట.XV
44. వెంకటేశ్వరరావు, దార్ల.సంచార తెగల దయనీయ దృశ్యమాలిక, సూర్యపత్రిక, 18-01-2010
45. గౌరునాయుడు, గంటేడ. గాయం (కొండకథలు), 2008, పుట.IV
46. గౌరునాయుడు, గంటేడ. గాయం (కొండకథలు), 2008, పుట.IV
47. అప్పల్నాయుడు, అట్టాడ. అరణ్య పర్వం, పోడు-పోరు, 1988, పుట.266
48. అప్పల్నాయుడు, అట్టాడ. అరణ్య పర్వం, పోడు-పోరు, 1988, పుట.268
49. గౌరునాయుడు, గంటేడ. గాయం (కొండకథలు), 2008, పుట. III
50. రాసాని, వి.ఆర్. కుబుసాలు, పయనం, 2007, పుట.126
51. వెంకటేశ్వరరావు,పొత్తూరి. భద్రాచలం మన్నెంకతలు, 1993, పుట.X
52. సుబ్రమణ్యం,పి. భద్రాచలం మన్నెంకతలు, 1993, పుట.XIV
53. సత్యవతి, కొండవీటి, గూడు, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.237

54. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు, సాహితీ విమర్శ,2006, పుట.126
55. విద్యాసాగర్ ,ఎ. శాపలు దాగితే సెరువెండుద్దాసారూ?,భద్రాచలం మన్యం కతలు,1993, పుట.104
56. వెంకటేశ్వరరావు,పొత్తూరి. భద్రాచలం మన్నెంకతలు,1993, పుట.VII
57. విద్యాసాగర్, ఎ. చీకటి మండలం, భద్రాచలం మన్యం కతలు,1993, పుట.138
58. కమల,ఉత్తరాంధ్ర కథా వెలుగు, సాహితీ విమర్శ,2006, పుట.100
59. అప్పల్నాయుడు, అట్టాడ. పంట, పోడు-పోరు, 1988, పుట.52
60. కమల,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.96
61. కమల,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.96
62. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.127
63. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.131
64. సాహు ,భూమికొరకు,అడవిలో వెన్నెల గిరిజన పోరాట కతలు, 1985, పుట.27
65. సాహు,అడవిలోవెన్నెల గిరిజన పోరాట కథలు,పుట.17
66. సాహు,అడవిలోవెన్నెల గిరిజన పోరాట కథలు,పుట.18
67. సింహాద్రి,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.33
68. కమల,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.96
69. సింహాద్రి,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.32
70. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.124
71. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.125
72. దివికుమార్,ఉత్తరాంధ్ర కథా వెలుగు (సాహితీ విమర్శ) 2006, పుట.125
73. వెంకటేశ్వరరావు,పొత్తూరి. భద్రాచలం మన్నెంకతలు,1993, పుట.X
74. గౌరునాయుడు, గంటేడ. గాయం (కొండకథలు), 2008, పుట.IV
75. వెంకటేశ్వరరావు,దార్ల.సంచార తెగల దయనీయ దృశ్యమాలిక, సూర్యపత్రిక,18-01-2010

4. గిరిజన కథలు– కథన శిల్పం

4.1. శిల్ప నిర్వచనం

"సాహిత్య చర్చల్లో పది మంది అలవోకగా ప్రయోగించేదీ, కొందరి నిరసనకు గురవుతున్నదీ 'శిల్పం' అన్న పదం. తెలుగువాళ్ళ దైనందిన వ్యవహారంలో చాలా తరచుగా వినవచ్చే ఈ పదానికి 'రాతితో చెక్కిన బొమ్మ' అని అర్థం. ఈ చెక్కడపు పనికి సంబంధించిన శాస్త్రం శిల్పశాస్త్రం. కాని సాహిత్య పరిభాషలో ఈ శబ్దం ఆంగ్లంలోని Technique అన్న శబ్దానికి సమానార్థకంగా వ్యవహృతం అవవుతున్నది."[1] అని పోరంకి దక్షిణామూర్తిపేర్కొన్నారు.

ఒక వ్యక్తి తాను చేసే పనిలో నేర్పును కలిగి, ఒక వస్తువును అమర్చినప్పుడు ఆ వస్తువులో ఒక కళ ఉట్టిపడుతుంది.అనగా తానుచేసేపనిలో ఒకరకమైన నైపుణ్యాన్ని, సమర్థతను, ప్రతిభను పాటిస్తాడు. ఆ నైపుణ్యమే అతనికి శిల్పంగా వన్నెకెక్కుతుంది.

శిల్పంకు ఈ క్రింది నిర్వనాలు ప్రసిద్ధంగా కనిపిస్తున్నాయి.

1. "వస్తువు ఏ రూపం అభివ్యక్తమవుతుందో ఆ రూపాన్ని శిల్పం అంటారు.

ప్రక్రియ, భావప్రతిమలు, భాషా, శిల్పంలో ముఖ్యమైన అంగాలు. ఈ మూడు అంశాలను కలిపి శిల్పం అంటారు."[2] అని పాపినేని శివశంకర్ పేర్కొన్నారు.

2. "కథా విలువ వస్తువునుబట్టి కాక శిల్పాన్ని బట్టి ఉంటుంది. కథాఎత్తుగడలో, ముగింపులో, సంభాషణ శైలిలో, పాత్రచిత్రణలో, భాషా ప్రయోగంలో, సన్నివేశ కల్పనాది వివిధ అంశాలలో రచయిత తనదైన ప్రత్యేకమైన నేర్పును ప్రదర్శిస్తాడు. అదే శిల్పం. శిల్పం మూలంగా కథలోని అంశాలన్ని పరిపక్వం చెందాలి." [3]

పై నిర్వచనాలనుబట్టి చూస్తే రచయిత రచనకు సంబంధించిన వస్తువు ఎంతటి సమస్యా పూరితమైన దానిని ఒక క్రమపద్ధతిలో లేదా ఒక మార్గానుసారంగా లేదా ఒక విధానం ద్వారా నడిపిస్తూ అది అందరి సమస్యగా అనుకునేటట్లుగా చెప్పే తీరును శిల్పం అనవచ్చు.

శిల్పం సాహిత్యంలో ఒక భాగం. దాని యొక్క ప్రాధాన్యతను చూసినట్లైతే అంపశయ్య నవీన్ కథావార్షిక 2003లో శిల్ప ప్రాధాన్యతను గూర్చి చెప్తూ "కథ రాసేముందు కథకుడు రెండంశాలు గురించి ఆలోచించాల్సి ఉంటుంది. అందులో ఒకటి దేన్ని గూర్చి రాయాలి అన్నది ! దీన్నే కథా వస్తువు లేక ఇతివృత్తం లేదా కథాంశం అని,రెండవది ఏలా! రాయాలి అన్నది ! దీనినే శిల్పం లేక అభివ్యక్తి లేదా సంవిధానం అంటారని పేర్కొన్నారు. ఇంకా శిల్ప ప్రాధాన్యతను తెల్పుతూ కథ వస్తువు కథకు శరీరం లాంటిదైతే, శిల్పం ఆ శరీరానికి చేయబడే అలంకరణ లాంటిది" [4]అనిపేర్కొన్నారు.

అదే విధంగా ముదిగొండ వీరభద్రయ్య శిల్ప ప్రాధాన్యాన్ని వివరిస్తూ "శబ్దాన్ని, అర్థాన్ని, అర్థాంతరాలని ఎంత నిశితంగా పరిశీలించుతాడో, శిల్పాన్ని అంతచక్కగా పరిక్షించాలి. స్థూలంగా చెప్పాలంటే కవి పనితనం ఎక్కడ ఉంటుందో అక్కడ శిల్పం ఉంటుంది. అది ప్రధానంగా వస్తువునాశ్రయించి ఉంటుందనుకోవచ్చు. ఇతివృత్త నిర్వహణలో కవి సాధించిన సౌష్టవం, అంగాంగి భావం, ప్రతిధ్వనులు కథలను కూర్చిన, పేర్చిన పద్ధతులు ఇవన్నీశిల్పానికి సంబంధించినవి."[5] అన్నారు.

4.2. కథాకథనం

"కథనం అంటే కథ చెప్పే పద్ధతి."[6] అని వల్లంపాటి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. "కథను నడిపించే విధానమే కథాకథనమని స్థూలంగా చెప్పవచ్చు. ఇతివృత్తాన్ని వివరించేందుకు రచయిత స్వీకరించే దృష్టికోణమే కథా కథనం."[7] అని ఉమ్మెతుల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

ప్రాచీన కాలంలో కథలు ఒక ఊళ్లో.....అంటూ ఒకే రకమైన విధాన పద్ధతి ఉండేది. ఇది ఒక సమాచారాన్ని మాత్రమే తెల్పుతున్నట్టుగా ఉండేది. ఆధునిక తెలుగు కథలలో వస్తువు మరియు ఇతర విషయాల్లో కొత్తదనం వచ్చినట్లుగా కథన పద్ధతిలో కూడా మార్పులు వచ్చాయి. ఇంతకుముందు ప్రాచీన కథన పద్ధతి కేవలం తెలియని విషయం తెలుసుకోవడంలో ఉండే ఆనందంతోపాటు రచయిత కథను నడిపిన తీరు కూడా ఒకింత ఎక్కువ ఆనందాన్ని, కుతూహలాన్ని కల్గించేదిగా మారింది. ఆధునిక కథన పద్ధతుల ప్రకారం గిరిజన కథలలోని కథాకథనల విధానాలు పరిశీలిస్తే క్రింది విధంగా ఉన్నాయి.

1. ఉత్తమ పురుష కథాకథనం
2. ప్రథమ పురుష కథాకథనం
3. ఫ్లాష్ బ్యాక్ కథాకథనం
4. సందర్శన కథాకథనం

4.2.1. ఉత్తమ పురుష కథాకథనం :

ఈ మధ్య కాలంలో ఉత్తమ పురుషలో ఉండే కథలు ఎక్కువగా వస్తున్నాయి. ఉత్తమ పురుష కథాకథనం అంటే "రచయిత కథ చెప్పడం కాకుండా కథలోని ఒక పాత్రతో కథ చెప్పించడం."[8] అని అంపశయ్య నవీన్ పేర్కొన్నారు.

ఈ ఉత్తమ పురుష కథాకథన పద్ధతిలో 'నేను', 'మేము' అంటూ కథ చెప్పడం ప్రారంభం అవుతుంది. ఈ 'నేను' అనేది రచయితకి సంకేతం కాదు. కథలోని ఒక ప్రధాన పాత్రకి సంకేతం. ఒకవేళ నేను అనేది పూర్తిగా రచయితనే తెలియజేసిన అది రచయిత ఒక పాత్రగా మాత్రమే కథలో ప్రవేశించి

చెప్పేదే కాని ప్రత్యక్షంగా చెప్పేది కాదు. కొనిసార్లు ప్రధానపాత్ర కాకుండా జరుగుతున్న సంఘటనలకు ఆ సంఘటనలకు కారకులుగా సాక్షిగావున్న మరొక పరిశీలకుడు ఎవరైనా కావచ్చు.

ఈ ఉత్తమ పురుష కథనం 'నేను' అనేది ఒక సమాచారాన్ని తెల్పుతున్నట్టుగాక ఒక అనుభవాన్ని పంచుతున్నట్టు ఉండటం వలన ఆ పాత్రకి పాఠకునికి మధ్య సానిహిత్య భావం పెరుగుతుందనీ, ఆపాదింతబడుతుందని కూడా చెప్పవచ్చు. గిరిజన, గిరిజనేతరులు రాసిన కథలలో ఉత్తమ పురుష కథలను ఈ క్రింది విధంగా చేర్చడం జరిగింది.

'మూగబోయిన శబ్దం' కథను రచయిత పద్దం అనసూయ ఉత్తమ పురుష కథనంలో నడిపారు. "స్కూల్ నుండి ఇంటికి వచ్చి బడలిక తీర్చుకుంటుండగా తలుపు కొట్టిన శబ్దం వినిపించింది. తలుపు తీస్తే ఎదురుగా పెద్దయ్య. బాగా అలసి పోయినట్టున్నాడు. .....పెద్దయ్యా ఆరోగ్యం ఎలా ఉంది అన్నాను ఆయన పక్కన కూర్చుంటూ..."[9] ఇక్కడ ప్రత్యక్ష కథనంలో కథను రచయిత్రి నడిపించారు

మల్లిపురం జగదీశ్ రాసిన 'పొరలు' కథ ఉత్తమ పురుష కథనంలో వుంది. " కళ్లు తెరిచి కిటికీ అవతలకి చూసేను. ఎండ తీవ్రత కొంచెం ఎక్కువయ్యేటట్టుంది. వేసవి ఆరంభమని అందరూ అనుకుంటారుగాని నాకివి పండుగ రోజుల్లా అనిపిస్తాయి.మంచం మీంచి లేచేను. 'టీ' గ్లాసుతో ఎదురొచ్చింది నా శ్రీమతి. ఎప్పుడో లేచి తన పనులన్నీ చేసుకొని నేనెప్పుడు లేస్తానా అని ఎదురు చూస్తున్నట్టుంది, 'టీ' గ్లాసు అందుకుంటూ ఆమె వైపు చూసేను. నవ్వింది తను అదే నవ్వు, నన్ను ప్రలోభానికి గురిచేసే నవ్వు."[10] పరోక్ష కథనంలో కాక రచయిత ప్రత్యక్ష కథనంలో కథను నడిపించారు. కావున ఇది ఉత్తమ పురుష కథనం అవుతుంది.

'జంగుబాయి' కథను రచయిత గోపి భాగ్యలక్ష్మి పరోక్ష కథనంలోగాక ప్రత్యక్ష కథనంలో అనగా ఉత్తమ పురుష కథనంలో నడిపారు. " బండి గుట్ట మలుపు తిరిగింది. అక్కడకి కొద్ది దూరంలో ఊరు-ఊళ్లోని గుడిసెలు కన్పిస్తున్నాయి. ఊళ్లోకి వచ్చి రావడంతోటే గుడ్డలు ఒంటి నిండాలేని పిల్లలు బండి వెంటబడి నాకు అర్థం కాని భాషలో ఏదో అంటూ అరుస్తూ బండివెంట పరుగెత్తారు. మావారి స్కూల్ వాచ్ మెన్ ఎదురొచ్చి 'రాంరాం సార్!' అన్నాడు. నేను ప్రశ్నార్థకంగా ముఖం పెట్టేసరికి వాచ్ మెన్ అర్థం చేసుకొని 'నమస్తే అమ్మా!' అన్నాడు. నేను కలుపుగోలుగా నవ్వాను."[11] ఇలా రచయిత ఈ కథను ఉత్తమ పురుష కథనంలో నడిపారు.

ఎ.విద్యాసాగర్ 'కొండకు కట్టెలు మొయ్యమంటరా...సారూ?' కథను ఉత్తమ పురుష కథనంలో నడిపారు. "ఆ రోజు 1990 సం. నవంబరు నెల శనివారం. గల్ఫ్ సంక్షోభం పుణ్యమాని శని, ఆదివారాలు శెలవు మాకు. అందుకనే వారాంతంలో మా శ్రీమతి కలెక్టరుగీ పనిచేసే రాయచూరు జిల్లా (కర్ణాటక) వెళుతూ ఉండేవాణ్ణి. అలాంటి ఓ వారాంతంలో రాయచూరు జిల్లాలోని తుంగభద్రా డామ్

మునీరాబాద్ వెళ్లడం తటస్థించింది. ....మా శ్రీమతి ఏదో మీటింగ్ కోసం వెళ్లింది. ...బాల్కానీలో కూర్చుని తుంగభద్ర జలాశయం వైపు దృష్టి సారించాను."[12] రచయిత ఈ కథను ఉత్తమ పురుష కథనంలో నడిపారు.

వాడ్రేవు వీరలక్ష్మి రాసిన 'కొండఫలం' కథ ఉత్తమ పురుష కథనంలో నడిచింది. "ఆ తోట చూపిస్తేనే గాని కథ చెప్పవా?అంది పద్మిని. 'ఇదిగో!నాలుగు అడుగులు'అంటూనే వంద అడుగులు నడిపించాను. 'అంత'దూరం నించీ జీడిమామిడి పూల సువాసన స్వాగతం పలుకుతూ ఉంది. మత్తెక్కించేలాంటి సువాసన ఆ పూలది. అందుకేనేమో ఆ పలుకులకి అంత రుచి ఉంటుంది.....పద్మిని ఆ ఉదయమే వచ్చింది. నాకు మంచి మిత్రురాలు."[13] ఈ కథలో నాకు, నేను అని సంబోధించుకుంటూ కథని నడిపించారు కావున ఇది ఉత్తమ పురుషలో నడిచిన కథగా చెప్పవచ్చు.

సాహు రాసిన 'కన్నీటి కథ – నీటికథ' ఉత్తమ పురుషలో ఉంది. "ఆ కొండ కోనల్లోని గిరిజనులు కథలు ఎన్నని ఏ కరువు పెట్టను, హద్దులేనన్ని గాథలు, అది వేసవి కాలం. సూర్యునితో పాటు మేము ప్రయాణం చేస్తున్నాం. అడవి అందంగా వుంది. నిశ్శబ్దంగా భయంకరంగావుంది. గంభీరంగా వుంది. ఎత్తయిన కొండలు, ఆ కొండల్ని చూస్తే మానవ మాత్రులు ఆ కొండలపైన వున్నారని వుంటారని వూహించలేం."[14] ఈ కథలో పాత్రకు బదులుగా రచయిత మేము అని సంబోధించుకుంటూ కథని నడిపించాడు కాబట్టి ఈ కథ ఉత్తమ పురుషలో నడిచిన కథగా చెప్పవచ్చు.

కాంతి తుషార్ భట్టాచార్య రాసిన 'గంగజిమ్మ' కథ ఉత్తమ పురుష కథనంలో నడిచింది. ఈ కథలో చిన్నన్న వాళ్ళు దళ సభ్యులతో "నేను వెంటనే ఆయనతో వెళ్ళాలి. మనం వచ్చినట్లు తెల్సి అవ్వ పాపన్నను నన్ను తోలుక రమ్మని పంపింది. ఇవ్వాల పొద్దటి నుంచి అంకులు అసలు కండ్లు తెరువనే లేదట! నేను మన చెల్లెను చూసి రావటం చాలా అవసరం మీరే మంటారు కామ్రేడ్స్"[15] అని అడిగాడు. ఇక్కడ నేను అని చెప్పడం వల్ల ఉత్తమ పురుష కథగా చెప్పవచ్చు.

దిలావర్ రాసిన 'అరణ్యరోదన' ఉత్తమ పురుష కథనంలో నడిచింది. "అనుకున్న ప్రకారం రెండు టాటాసుమో బండ్లలో ఇరవైమంది కవులూ, రచయితలు కలిసి బయలుదేరాం. మాతో ముగ్గురు మహిళలు కూడా వచ్చారు. పొలవరం ముంపు ప్రాంతంలో నిజానిజాలు ఏమిటో తెలుసుకోవడమే మా పర్యటన ఉద్దేశ్యం.....ఒంటరి నక్షత్రాల్లా బిక్కుమంటూ కనిపిస్తున్నాయి. పోచారం సమీపిస్తున్నది. ... నేను అసంకల్పితంగా ఏదో తెలియని భావోద్వేగానికి లోనయ్యాను."[16]

భూక్యా తిరుపతి 'కాక్లా' కథను ఉత్తమ పురుషలో రాశారు." 'అంతేనా?!' 'ఇంకేం కావాలి?' 'వీలైతే మాలుగు మాటలు..కుదిరితే కప్పు కాఫీ..'మొబైల్ రింగ్ టోన్ లో వినిపించే మాటలవి. సంగీతం కలిసిన మాటలవి. తెల్లవారు జామున నిద్రలో ఏవేవో కలలు కలవరపెడుతుంటే తల పక్కనే ఉన్న

మొబైల్ రింగ్ టోన్ పిలుస్తుంది. ఫోన్ ఎత్తడానికి మా ఆవిడ కూడా ఇంట్లో లేదు...నేనింకా ఏదో అడిగేలోపే ఫోన్ కట్ అయింది..."[17]

'కొండమల్లె' కథను రచయిత గంటేడ గౌరునాయుడు ఉత్తమ పురుష కథనంలో నడిపారు. "బయట విప్పచెట్టు కింద రాలిన మొగ్గలు ఏరుతోంది బూది. చెట్టు కొమ్మ మీద తలవూపుతోన్న కొండపిల్ల మీదికి రాళ్లు విసురుతూ..దిస మొలతో ఆడుతోంది బూది నాలుగేళ్ళ కూతురు. పాపం బూది. అసలు బూది ఎవరితోనూ మాట్లాడేదికాదు. అది అమాయకురాలు. మా గూడ నుండి ప్రతి గురువారం అందరూ కురుపాం సంతకెళ్ళి కావలసిన సరుకులు కొనుక్కొని సినిమా చూసి వస్తారు. మా గూడ జనాలకున్న ఒకే ఒక్క వినోదమది. బూది అలా కూడా వెళ్ళేది కాదు. అటువంటి బూది ఆ సుక్కడి చూపులకి ఎలా చిక్కుబడిపోయిందో. సుక్కడు మా స్కూలు హాస్టల్ కుక్ గా చేరేడు. ..అప్పుడు నేను పదో తరగతి చదువుతున్నాను. .....బూదికీ నాకూ..రెండేళ్ళ తేడా వుంటుంది వయసులో. నేనూ..బూదీ కలిసే తిరిగేవాళ్ళం."[18]

'రక్తాశ్రువు' కథను రచయిత గంటేడ గౌరునాయుడు ఉత్తమ పురుష కథనలో రాశారు. "అలుపు తీర్చుకుని మళ్ళీ నడక సాగించేను. దూరంగా కొండమీద ఓపాక. ఒక గిరిజనుడు తుప్పలు నరుకుతున్నాడు. .....కొండ ఎక్కడానికి నేను పడుతున్న శ్రమకు నాకే సిగ్గేసింది. ....నేను కూర్చున్నాక అక్కడున్న అందర్ని పిలిచేడు. నన్ను తనన్నగా పరిచయం చేశాడు. వారిలోని సంశయాలేవో తొలగిపోయినట్టు అంతా నా చుట్టూ చేరేరు. ...నన్ను ఆప్యాయంగా పలకరించేరు."[19]

రచయిత ఎ.విద్యాసాగర్ 'ఇటూ.....కిన్నెరసాని అటూ...కిన్నెరసాని' కథను ఉత్తమ పురుష కథనంలో రాశారు. "పీ.వో.గారూ, పీ.వో గారూ, అమ్మ ఆఫీసు కెళుతున్నది. నిన్ను లెమ్మంటుంది. అంటూ మూడున్నర్ర సంవత్సరాల మా పాప నీహారిక లేపడంతో లేచాను. ఆఫీసుకు వెళ్లే వేళ దాకా పడుకున్నానా? అని ఆశ్చర్యపోయాను. యింతలో మా శ్రీమతి వచ్చి నిద్రపోయిందా లేక యింకా కలలు కనడం మిగిలిపోయిందా అనడంతో సిగ్గేసింది నాకు. ఉదయాన్నే యింటి చుట్టూ ఉండే గిరిజనుల కోసం ఆరు గంటలకే లేవడం అలవాటయిన నేను ఈ రోజు యిప్పటి దాకా ఎలా పడుకున్నావా అనుకుంటూనే, 'టైమెంతైందని' అడిగాన."[20]

'రోడ్డుమీద లాంచీ! ఆకాశవాణి నందిగామ!!' కథను ఎ.విద్యాసాగర్ ఉత్తమ పురష కథనంలో రాశారు. "నేను భద్రాచలం వస్తుపోతూ వుంటాను. జాయింట్ కలెక్టరు శ్యాంబాబు భద్రాచలంలో ఉంటారు. సబ్ కలెక్టరు భట్టాచార్య వెంకటాపురం ప్రాంతం చూస్తారు. ప్రాజెక్టు అధికారి సాగర్ కూనవరం ప్రాంతంలో ఉంటారు అని అధికారులకు విధులు అప్పజెప్పారు."[21]

'మనలోమాట' కథను రచయిత ఉత్తమ పురుష కథనంలో రాశారు. "భూమి, నీరూ, మొక్కలూ యిదే వరసలో అభివృద్ధి జరిగితే బాగుంటుందని నేనూ నమ్ముతాను గాబట్టి వారితో భావసారూప్యమేదో కుదురుతుంది గాబట్టి ఫరవాలేదనుకున్నాను. ఎంతైనా బాస్ కదా! భయం తప్పలేదు. కానీ ఓ చిన్న తిరకాసొచ్చింది. పాలవంచ వచ్చి మేం చేస్తున్న దేదో చూస్తే ఆ తరువాత... అప్పటికే వేలాది ఎకరాల్లో జీడి, మామిడి మొక్కలు నాటించేశాం. .....పాలవంచ నుంచి ఏటూరు నాగారం రోడ్డు చూసిన నాకు శాస్త్రిగారు ఆ దారిన వస్తే ఖచ్చితంగా మూడ్ పాడయి నన్ను ఏదో ఒకదానికి చీవాట్లుపెడతారనుకున్నాను."[22]

'చెట్టుకింద ఆఫీసు' కథను రచయిత ఉత్తమ పురుష కథనంలో రాశారు. "వాస్తవానికి మేమా ప్రాంతం చేరుకున్నప్పుడు ఆ వాతావరణం చూసి నాకు అస్సాంలోని దట్టమైన అడవి ప్రాంతాలు గుర్తొచ్చాయి. ఆ ప్రాంతమంతా పెద్ద పెద్ద చెట్లతో, వెదురు పొదలతో కిరకిర శతాబ్దాలతో నిండి ఉంది. అక్కడోటీ, అక్కడోటీ చిన్న సన్నవి కాలిదారులు ఆ అడవిలో అదృశ్యమైపోతున్నాయి. బావి మలుపు దగ్గర వాగుంది. వాగు గలగలలు చెట్ల కిరకిరలూ అదో వింత అనుభూతిని కలిగించాయి. యిలాంటి ప్రాంతంలోనూ సాటి మానవులు శాశ్వతంగా నివాసముంటూ వుంటే మనం ఆ ప్రాంతానికి వెళ్లడానికే సందేహింటడమా?."[23]

'ఇద్దరుండాల సారూ' కథను ఉత్తమ పురుష కథనంలో రాశారు రచయిత. "సార్,జూన్ యిరవయ్యో తారీఖు మంచిరోజట అంటూ ఆగిపోయాడు నాగేశ్వరరావు. దేనికి అన్నానేను. భూమి పంచడానికి సార్. అంటే నేను పైడిగూడెం తప్పకుండా రావాలి అని పరోక్షంగా చెప్తున్నారన్నమాట అన్నానేనను."[24]

'భూమికోసం' కథను రచయిత ఉత్తమ పురషలో రాశారు. "మరి దున్నెటోడు లేక, కొడుకు బొగ్గు బాయల పని జేస్తుంటే భూమి గురించి నీకెందుకింత ఆశ? అన్నాను నేను ఆమె ఏమంటుందో చూద్దామని."[25]

'శాపలు దాగితే సెరువెండుద్దా...సారూ?' కథను రచయిత ఉత్తమ పురుష కథనంలో రాశారు. "ఒక్క అమరారపు వాళ్లకే గాదు, కోమట్లగూడెం వాళ్లకు కూడా యిచ్చారు. సరే, మీ వూళ్లో కూడా మిగులు భూమి ఉందా?అ ని అడిగాను నేను."[26]

'కోయకన్నె' కథను రచయిత ఉత్తమ పురుష కథనంలోనే రాశారు. "సాంయంత్రం నాలుగున్నర గంటలై ఉంటుందనుకుంటాను. ఓ గంట కిందటే క్యాంపు నుండి వచ్చి భోంచేసి అలా తీరిగ్గా క్యాంపు ఆఫీసులో కూర్చున్నాను టపాల్ తిరగవేస్తూ, సార్, నా భర్తను నాకు దక్కించండి సార్ అంటూ దాదాపు 30 ఏళ్లున్న ఓ సత్రీ వచ్చింది. నేను పూర్తిగా అయోమయంలో పడిపోయాను.

ఇంతవరకూ కోయలూ, లంబాడీలు, కొండరెడ్లూ రకరకాల సమస్యలను నాకు చెప్పడం విన్నాను. కానీ ఓ స్త్రీ నా భర్తను నాకు దక్కించమనడం యిదే మొదటిసారి. తనను చూస్తే గిరిజన స్త్రీలా లేదు. మరి గిరిజన సంక్షేమం కోసం పని చేసే నేను తన భర్తను రక్షించడ మేమిటనుకొంటూ..... "[27]

'కూసున్న కొమ్మ కొట్టుకుంటమా..సారూ?' కథను రచయిత ఉత్తమ పురుష కథనంలో రాశారు. "మంచి టేకుమొద్దులు దగలబెడతరు సలిగాసుకోవడానికి కోయలు యిది అమాయకత్వమో, నిర్లక్ష్యమో! దీనకంతం లేదనిపించి నాకింకేం మాట్లాడాలనిపించలేదు. యింతలో వరరామచంద్రపురం చేరాం. శబరి దాటి కూనవరం చేరాం. కూనవరంలో రాత్రి బసచేసిన నాకు ఆలోచనంతా ఈ అడవి తరిగిపోకుండా చూడ్డమెలా అనే దానిపై ఉండిపోయింది. అంతే కాకుండా కోయలు అడివి పాడుచేస్తున్నారనేది నమ్మబుద్ధి కాలేదు. అందుకనే యీ విషయంలో మరికొంత మంది కోయలతోనే చర్చించాలనిపించింది. దీన్ని గురించి కోయలతో వివరంగా మాట్లాడే అవకాశం లభించింది."[28] నాకు, నేను అని ఉండడంవల్ల ఈకథ ఉత్తమ పురుషకథనంలోవుంది.

'చీకటి మండలం' కథను రచయిత ఎ. విద్యాసాగర్ ఉత్తమ పురుష కథనంలో నడిపించారు. "ప్రాజెక్టు అధికారిగా నేను చార్జి తీసుకుని నెల దాటింది. ఈ నెల రోజుల్లోనే గోదావరి వరదల ప్రభావం చూశాను.ఖమ్మంజిల్లాలోపూర్తిగా వెనుకబడిన మండలాలు వర్షాకాలంలో దీవుల్లాగా తయారవు తాయి. అటువంటి వాటిలో గుండాల మండలం ఒకటని తెలిసింది. వర్షాలు ముదిరిగే నవంబరు దాకా వెళ్ళడం సాధ్యం కాదనికూడా తెలిసింది. అందుకే వర్షాకాలంలో మొదట్లోనే గూండాల మండలం చూడాలనుకున్నాను."[29]

'నా మొకం మల్లొచ్చింది సారూ!' కథను రచయిత ఉత్తమ పురుష కథనంలో రాశారు. ! "పాలవంచ మండలంలోని ఉలవనూరు గిరిజన సదస్సులో ముఖంపై కొంచెం మొర్రి ఉన్న ఓ ములతన్ని చూడగానే యితను అర్నెల కిందట ఎలుగ్గొడ్డు గొట్టిందని అర్ధరాత్రి వచ్చిన ముసలతను కాదు గదా అని నేననుకుంటుండగా తాను మోనంగా నా దగ్గరకొచ్చి ....."[30]

'వరదలలోనాగారం' కథను రచయిత ఉత్తమ పురుష కథనంలో రాశారు. "రెణ్నెల్ల సెలవులో ఉన్న నన్ను ఏటూరు నాగారం ఐ.టి.డి.ఎ.లో పని చేయడానికి రమ్మని అక్కడ ప్రాజెక్టు ఆఫీసరు (తర్వాత ఆదిలాబాదు కలెక్టరు) శ్రీ చావలి వెంకట శివరామకృష్ణ శర్మగారు ఆహ్వానించారు. మేమిద్దరం గతంలో ఆదిలాబాదు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలో కలసి పనిచేశాం.."[31]

'నువ్ మంచిగుండు మామా' కథ ఉత్తమ పురుష కథనంలో నడవడం వల్ల ఈ కథ ఉత్తమ పురుష కథనం అవతుంది. "శర్మగారూ నేను ఆ రోజు పరిస్థిలి సమీక్షించుకున్నాం విపులంగా. సమీక్ష

ముగిసిన తర్వాత నేను లక్ష్మీపురం వెళ్లడానికి నిర్ణయించుకున్నాను. చిన్న పడవ ప్రమాదం జరిగిన తర్వాత కాలినడకన వెళ్లవలసి వచ్చింది."[32]

రతయిత 'చింతాసాలక్క' కథ ఉత్తమ పురుష కథనంలో నడిచింది. "కంతనపల్లి గ్రామమంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. నేను వరదలలో లక్ష్మీపురం వెళ్ళేప్పుడు లాంచీని పడవేసింది. కంతనపల్లి తీరమే. ఈ గ్రామం నుంచే నా నడక ప్రారంభమయింది. వారం రోజుల తర్వాత తిరిగి వచ్చేప్పుడు నడవలేకపోతే నేను విశ్రమించింది ఇక్కడే. వరదలలో అన్నీ పోగొట్టుకున్నా నాకు నాతో వచ్చిన ఇతరులూ ఆప్యాయంగా భోజనం పెట్టింది ఈ గ్రామవాసులే."[33]

'గోండ్వానా భీష్ముడు' కథ కూడా ఉత్తమ పురుష కథనంలోనే వుంది. "ప్రాజెక్టు ఆఫీసరు శాస్త్రిగారు, నేను మరుసటి రోజు గాదిగూడ వెళ్లాం. దేవధన్ కమిటీ ప్రారంభించడానికి.."[34]

ఉత్తమ పురుష కథనంలో రాయబడిన మరో కథ 'రాజాసాబ్'. "నేను వాణ్ణి. మారుమూల గ్రామాలలో వుండే నాకు ఏ పెద్ద అధికారితోనూ, నాయకులతోనూ పనిబడదు. పోనీ ప్రతిఫల నిరపేక్షంగా బహుమతి యిద్దామంటే అన్ని వస్తువులు చేసే ఓపికా నాకులేదు."[35]

'రాకితల్లి' కథలో ఉత్తమ పురుష కథనం ఇలావుంది. "నేను చూసిన విషయాలూ, అక్కడి పరిస్థితులూ నోటు బుక్కులో రాసుకుని,అక్కడి పరిస్థితిని ఫోటోలు కూడా తీశారు.ఇలాంటి ఫోటోలు నా దగ్గర వున్నంతకాలం పొరపాటున కూడా యీ పరిస్థితులు మరచిపోవడానికి వాల్లేదు"[36].

ఉత్తమ పురుష కథనంలోవున్న కొన్నికథలు ఇలా ఉన్నాయి.

ఆకలి	రాజుల మడుగు	శాస్త్రిగారు
రాకాసితల్లి	సంబూ అక్క	వాళ్ల అల్లుళ్లువద్దు – కోడళ్ళు వద్దు

4.2.2. ప్రథమ పురుష కథాకథనం :

"కథలో ప్రత్యక్ష ప్రమేయం లేకుండా కేవలం సాక్షీభూతుడుగా నిల్చి కథకుడు చెప్పేది ప్రథమ పురుష."[37] ప్రథమ పరుష కథనంలో కథకుడు కొన్ని సార్లు పాత్రలను పేర్లతో కాకుండా అతడు, ఆమె, వారు, వాళ్ళు, వీరు మొదలైన సర్వ నామాలతో సూచించి కథను ముందుకు నడిపిస్తారు. కథకుడికి స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుంది. పాత్రల ముఖతః తన దృక్పథాన్ని తెలియజేస్తాడు. అంతేకాకుండా రచయితలకు సందర్భోచితంగా వ్యాఖ్యానించడానికి వీలుగా ఉంటుంది. ప్రథమ పురుషలో కొన్ని కథలను పరిశీలించినట్లైతే ఈ విధంగా ఉన్నాయి.

సాహు రాసిన 'నిర్ణయం' కథ ప్రథమ పురుష కథనంలో ఉంది. "అతని వయస్సు చెప్పలేం కాని వృద్ధుడుగా కన్పిస్తున్నాడు. ఎండిపోయిన చెంపలు, లోతుకుపోయిన కళ్లు,చిరగిన రుమాలు..... నెత్తిమీదికొచ్చిన సూర్యునివేడి తట్టుకోవడానికి అతన్ని ఆచ్ఛదించే వస్త్రాలు ఏమీలేవు. మొలకున్న దోతి

పేగు, రుమాలే. అతన్ని అంత వేడి నుండి కాపాడేది అడవితల్లే.....కండలేని అస్థిపంజరం గూడ అయిన ఆ చేతుల్లో ఓ మార్పు (గొడ్లలి) నోరు ఉంది కాబట్టి ఈ పశువులు ఇతని ఆజ్ఞల్నీ పాటిస్తున్నాయి."[38] ఇందులో కథకుడు కథలో ప్రత్యక్షంగా కనిపించకుండా పరోక్షంగా కథను నడిపిస్తాడు. కాబట్టి ఈ కథ ప్రథమ పురుష కథనం అవుతుంది.

చితాదీక్షితులు రాసిన 'చెంచిరాణి' కథను పరిశీలిమచినట్లైతే "ముసలదానికి చిన్నతనములో తల్లిదండ్రులుంచిన పేరు లచ్చి, మధ్య కాలములో వచ్చిన పేరు బెస్సీ. అంత్య కాలములో వచ్చిన పేరు చెంచురాణి. ఆమె కొడుకు పేరు వీరభద్రుడు. ఆమె ఇతరులతో ఎప్పుడూ మాట్లాడకపోయినప్పటికీ కొడుకుతో అప్పుడప్పుడు ప్రసంగించేది."[39] కథకుడు ప్రత్యక్షంగా కనిపించకుండా పరోక్షంగా కథను నడిపిస్తున్నాడు కావున ఈ కథకూడా ప్రథమ పురుష కథనం అవుతుంది.

'రక్తపింజెర' కథను పరిశీలించినట్లైతే "శితృ చుట్ట ముట్టించుకున్నాడు. పొగతో పాటు గొంతు పెకిలి మాటొచ్చింది. వానపాయె, పంటపాయె. ఇంగ నీయవ్వ తిననికైతె లావు పీల్చి 'ఎందుకు పెన్కు గెట్ల సూత్తాందేబాయి' అని ఆరిపోయిన చుట్ట మళ్ళీ ముట్టంచుకున్నాడు."[40] ఇక్కడ కూడా రచయిత పరోక్షంగా కథను నడిపిస్తాడు. కావున ఈ కథ కూడా ప్రథమ పురుష కథనం అవుతుంది.

కరుణకుమార '512' కథను ప్రథమ పురుష కథనంలో నడిపారు. "హాల్ట్! హు కమ్స్ దేర్? ('ఎవరావచ్చేది? నిలు' అని అర్థము) సర్కారు ఖజానాలోని గడియారం టంగుటంగున పద్నార్లు బదులు పలికింది. వొట్టి భ్రమేనా?? ఒక విధమైన రిచ్చపోలో పడ్డాడు 512. ఆ స్టేషనుకు కొత్తగా ట్రాన్సుఫరయి వచ్చిన పోలీసు జవాను అతడు. అసలు పోలీసు నైకరీకే కొత్త అని చెప్పవచ్చు. అతనికి హితవు లేకపోయినా వచ్చిపడిందీ ట్రాన్సుఫరు"[4.1] రచయిత ప్రత్యక్ష కథనంలో గాక పరోక్ష కథనంలో ఈ కథను నడిపారు.

'గోరపిట్ట' కథను రచయిత ఎ.విద్యాసాగర్ ప్రథమ పురుష కథనంలో నడిపించారు. "కంది కొత్తల రేపే అనుప్పండగ. 'అవునూ...మీ మణెక్క ఇప్పుడెందుకు కోర్టుకి వస్తందే?' అడిగాడు మల్లు. నాకేటి తెలుసు అసలు అక్క వస్తున్న భోగట్టా ...అమ్మగారు సెప్పబట్టి తెలిసింది. శిరిమెల నడుస్తూనే జవాబిచ్చింది."[42] రచయిత ఈ కథను ప్రథమ పురుష కథనంలో నడిపారు.

'ఆర్తి' కథను గంటేడ గౌరునాయుడు ప్రథమ పురష కథనంలో రాశారు. "సన్నాయి.... సన్నాయి.. ... సన్నాయి... గోచీ తప్ప అచ్ఛాదన లేని ముసిలోడొకడు పాక దగ్గరకు వచ్చాడు. వొంగని నడుమూ, చత్వారం రాని కళ్ళూ, వయసును జయించిన బిగి సడలని కండరాలు, మొహం మీద ముడతలీ ఎనభయ్యేళ్ళ వృద్ధాప్యాన్ని చూపిస్తున్నాయి. జీలుగుకల్లు బాగా తాగినందువల్లనేమో

అతని కళ్ళు ఎర్రగా వున్నాయి.చుట్టూ పరిశీలనగా చూశాడు."[43] రచయిత ప్రత్యక్ష కథనంలో రాశారు ఈ కథ.

'కలలోని వ్యక్తి' ప్రథమ పురుష పద్ధతిలో నడిచింది. "చనిపోయిన తన అన్న భార్య సజ్జాని పొగాకు అడిగితే యివ్వలేదని దండోబా ఆమెని హత్య చేశాడు."[44]

కొండవీటి సత్యవతి రాసిన 'గూడు' కథ ప్రథమ పురుష కథనో నడిచింది. "కలెక్టరేట్ లో కాన్ఫరెన్సు హాలు. ఇందిరమ్మ ఇండ్ల టార్గెట్లు పూర్తవ్వని అధికారుల్ని చెడామడా తిడుతున్నాడు కలెక్టర్. అతని ముఖం కోపంతో తొక్కతీసిన కందగడ్డలా ఉంది. అంతవరకూ హాలు బయట గుమిగూడి ఉన్న తండాల జనం తమకు మంజూరైన ఇండ్లు రద్దయిపోతున్నాయని తెలిసి కాన్ఫరెన్స్ హాల్లోకి దూసుకువచ్చారు."[45]

రచయిత శిరంశెట్టి కాంతారావు 'బిగిసిన ఆ పిడికిళ్లు' కథను ప్రథమ పురుషలో రాశారు. "అనుకోకుండా ఓ రోజు నిద్రలోనే గుండె ఆగి కోదండయ్య చనిపోవడంతో, అతని భార్య ఆస్తిపాస్తుల వ్యవహారమంతా అచ్యుతరామయ్యకే అప్పగించి చిన్నపిల్లలైన కొడుకును, కూతురుని వెంట బెట్టుకుని సికింద్రాబాద్ లో రైల్వే కాంట్రాక్టరైన ఆమె అన్నగారి ఇంటికి చేరుకుంది."[46]

మల్లిపురం జగదీశ్ రాసిన 'దారి' కథ ప్రథమ పురుష కథనంలో వుంది. "కురవయ్య కొండ దిగుతున్నాడు. అతని వెనుక ఆ ఊరి జనం. నడుస్తున్న దారి క్రింది నుంచి చూస్తే కొడవలిలా వుంటుంది. ఇంకా దూరం నుంచి చూస్తే కొండకు చుట్టుకున్న కొండచిలువులో కనబడుతుంది. దారికానుకొని పోడు వ్యవసాయం. కంది, జొన్న, సామ, గంటి చేలతో కొండ దిగంతాలకు విస్తరించి ఆకు పచ్చని ప్రవాహంలా కనువిందు చేస్తోంది...."[47]

'దాడి' కథను రచయిత పి.విద్యాసాగర్ ప్రథమ పురుష కథనంలో రాశారు. "చూస్తున్నాడు... అతనలా చూస్తూనే ఉన్నాడు. చిన్నప్పటి నుండి ఆ ప్రాంతాన్ని ఎన్నోసార్లు చూశాడు...."[48]

గంటేగ గౌరునాయుడు 'బతుకాకు' కథను ప్రథమ పురుషలో రాశారు. "రాములు ఆత్రంగా ఏరుతున్నాడు. తొందరగా సంచి నింపాలి. యిదీ అతని ఆలోచన. తుప్పల్లో...డొంకల్లో అటుయిటూ వెదుకుతూ తునికాకులు గుర్తు పట్టి చకచకా ఏరుతున్నారు. ఓ కుందేలు పిల్ల చెంగున దూకింది. అతని ముందు నుంచి తుళ్ళిపడి చూసేడు. గుండెమీద తుప్ తుప్ మని ఉమ్మి....."[49]

'రాగాల చెట్టు' కథను రచయిత ప్రథమ పురుషలో రాశారు. "లేత ఎండలో నీళ్ళకు వచ్చి మట్టికుండ ఒడ్డున పెట్టి ఆ చెట్టు దగ్గరకి వెళ్ళి రాతిమీద కూర్చుంది ఓ గిరిజన స్త్రీ. నెలలు నిండిన కడుపుతో వుందేమో..నడిచొచ్చిన చిన్న కొండలా వుంది. అక్కడ చెట్టును ఆనుకుని పిల్లంగ్రోవి వూదుతున్నాడు ఓ ముప్పయేళ్ళ సవర యువకుడు."[50]

'సావుకర్చు' కథను రచయిత ప్రథమ పురుష కథనంలో రాశారు. "ఆగాటీకొంచెం పైకి ఎక్కి వంపు తిరిగేసరికి గూడెంలో ఇంటిముందు చిన్నమంట కనిపిస్తుంది. గూడెమంటే గూడెమే. మూడే మూడిల్లు. ఆ మూడు ఒక్క కుటుంబమే. కుటుంబం పెద్దే గూడెం పెద్ద. పేరు బిడ్డకి యెంకన్న ఇంటికి ఇవతలింటిలో వాళ్ల తమ్ముడు ఉండేవాడు. లేడు చనిపోయాడు. తని పెళ్లం పిల్లలు వుంటున్నారు. అవతల పక్కింటిలో యెంకన్న పెద్ద కొడుకు యేరుపాటుగా కాపరమెట్టాడు. ఇసిరేసినకూడు మీదకి కుక్కలు కలబడినట్టు ఎల్లి మూడిళ్లు మీదా పడ్డారు పోలీసులు. ..."[51]

'తగువులు' కథను రచయిత ప్రథమ పురుష కథనంలో రాశారు. "కన్నెత్తి సూరీడు దుక్కుసూత్తే కస్సుమని తుమొత్తాది. మెరుగు పెట్టిన రోల్డ్ గోల్డ్ లావుంది అతగాడి చూపు."[52]

'బెడ్డశిస్తు' కథను రచయిత ప్రథమ పురుష కథనంలో రాశారు. "పొద్దు దూరనేదు తొలికోడైనా కుయ్యనేదు మొఖలింగం చింతపండు కావిడి తోటి పట్నంకేసి బయిలెల్లాడు. ఏరు దాటి ఉయ్యకోడిపోడు అంచులెల్లి నడుస్తుంటే వొంట్లో వణుకు పుడుతుంది....."[53]

సువర్ణముఖి 'అన్నలొస్తున్నారు' కథను ప్రత్యక్ష కథనలో కాకుండా పరోక్ష కథనలో రాశారు. "సావుకారు చంద్రయ్య తిన్నగా వచ్చి ఆదయ్య గుడిసె ముందాగాడు. కొత్తబిచ్చగాడు పొద్దెరగడన్నట్టు చంద్రయ్యకు వేళాపాళా ఉండదు. ఎంతసేపు కురుపాం సావుకారు వీర్రాజంత ధనము సంపాదించాలనే తపనే తప్ప, ఇది ధర్మము ఇది న్యాయమూ, చివరకిది పగలు, రాత్రా అని కూడ చూడ్డు అందులోకి నిన్న ఆదయ్య కర్రలమ్మినట్టు తెల్సింది. అందుకే అగ్గిమీద గుగ్గిలం లాగ తెల్లారకముందే వచ్చి పడ్డాడు."[54]

'కొండపందికొక్కు' కథను రాసిన వంగపండు కథను పరోక్ష కథనంలో రాశారు. "అన్నిగాడు శ్రీకాకుళం కొండల్లో ఒక సిన్న కొండగుడిశలో వుంటున్నాడు. ఆడు, ఆడి పెళ్ళం పిల్లలూ కలిసి ఎగువుని కొండమీద – పోడు భూమిని కొత్తగా సాగుజేస్తుననారు.....ఎత్తెత్తుగా వున్న దెప్పల్నీ దిబ్బల్నీ అన్నిగాడు గుణపాముతో తవ్వుతుంటే భార్యా పిల్లలు తట్టలతో ఆ మట్టిని మోసి చిన్న చిరతగుట్టలు పోస్తున్నారు. ఎంత కష్టపడుతున్నా అతని కష్టం అతనికి బాధనిపించడం లేదు. తన బాధల్లా షావుకారి కోటేశం ఇంట్లోవున్న చింతపండు ఎంతకీ అమ్మడం జరగకుంటుందని అతని బాధ.."[55]

'యాడి' కథను రచయిత్రి ప్రథమ పురుష కథనంలో రాశారు. "తలుపు కొట్టిన చప్పుడు విన్పించింది. అత్తమ్మ పూజ చేసుకుంటోంది. విమల వెళ్ళితలుపు తీసింది. తలుపు బయట విమల తల్లి సక్కుబాయి, పక్కనే పదేళ్ళ పాప ఉన్నారు. సక్కుబాయి సాధించుకొచ్చిన గర్వంతో చూస్తోంది విమలని..."[56]

'తండ్రి' కథను రచయిత ప్రథమ పురుష కథనంలో రాశారు. "అతను భూక్యానాయక్ మనువడు. ఊరు నరిసినేకుంట తాండా. తల్లీదండ్రీ కాపుసారాయి కేసుల్లో, కొండల్లో, గుట్టల్లో కొన్నాళ్ళు, ఎక్సైంజ్ పోలీసులు ప్రొహిబిషన్ స్టెషన్లలో కొన్నాళ్ళు, ఎప్పుడన్నా తాండాలో కాన్నాళ్ళు జీవించి, సారాయి దెబ్బకో, పోలీసుల దెబ్బకో ఆంజనేయుల్ని కన్న నాలుగేళ్ళకే గతించిపోయారు."[57]

సాహు రాసిన 'కాయిదా', 'జెండాకథ', 'గెరిల్లా', 'పెళ్ళికావాలి', 'రగల్ రాజ్జెం మైసివాకట్' కథలు మల్లిపురం జగదీశ్ రాసిన 'కలలు కాలుతున్న వాసన' కూడా ప్రథమ పురుష కథనాన్ని కలిగి ఉన్నాయి. అంతేగాక ఈకంది కొన్ని గిరిజన కథలు కూడా ప్రథమ పురుష కథనంలో నడిచాయి.

అడవిపూలు	జీవితఖైదీ	భీకర యుద్ధం తర్వాత
అనామతుఖాతా	తండ్రి	మకర సవర
అన్నలొచ్చిన్రు	తల్లీకూతుళ్లు	మలుపు
అన్నలొస్తున్నారు	తీర్పు	మళ్ళీ నచ్చలైట్లు
అయిదు రూపాయల కథ	దండారి	మాబడి
ఇప్పపూలు	దారి	యాడి
ఎన్ కౌంటర్	దొంగతనం	విత్తనం
ఒక పొట్టివాడు – కొందరు పొడుగు వాళ్లకథ		శనీచరి
కంసావతారాలు	పంట	సికాకొలం
కొమరం భీమ్	పయనం	సుగాలీ కుటుంబం
ఖంగుత్త	పొటెత్తిన జనసంద్రం	
గాయం	పోడు-పోరు	
చెంచి	ప్రజాకోర్టు	

4.2.3. ఫ్లాష్ బ్యాక్ కథాకథనం:

ఆధునిక కథన పద్ధతుల్లో విశేషంగా చెప్పుకోదగినది ఫ్లాష్ బ్యాక్ పద్ధతి, కథాశిల్పంలో ఒక వైవిధ్యాన్ని ప్రదర్శించడానికి ఇది ఉపయోగపడుతుంది. 'ఫ్లాష్ బ్యాక్'అనేది ఆంగ్లపదం. దీనికి సమానార్థకంగా 'గతం'ను ఉపయోగిస్తారు. కాని విమర్శకులు ఫ్లాష్ బ్యాక్ 'Technique' అనే దాన్ని గతస్మరణ శిల్పం, కథాకృత స్వప్నం అని విమర్శకులు పిలిచారు. గతాన్ని చెప్పడం కన్నా గతాన్ని స్మరించుకోవడం ఉంటుంది. కనుక గతస్మరణ శిల్పం అనే పేరు సరైనది.

ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో కథ ఎక్కడో ఒకచోట ప్రారంభమవుతుంది. అలా ప్రారంభించబడి కథ కొనసాగుతున్నప్పుడు దాని క్రమంలో గతంలో జరిగిన వృత్తాంతాలను (సందర్భాలను) చెప్పడం జరుగుతుంది. ఈ గతాన్ని చెప్పడమనేవి ఒక పాత్ర స్మరించుకోవడం రూపంలో ఉండొచ్చు లేదా ఒక పాత్ర ఇతర పాత్రలకి చెప్పడం రూపంలో ఉండొచ్చు. ఆ పద్ధతి ఎక్కువగా పాఠకులలో ఉత్కంఠతను పెంచడానికి, కథలో ఆసక్తికరమైన సన్నివేశాలతో, కథను ప్రారంభించి కథ మధ్యలో జరిగిన వృత్తాంతాన్ని రచయిత చెప్తాడు. ఎక్కువ కథల్లో ఈ ప్రయోజనాన్ని ఆశించే ఫ్లాష్ బ్యాక్ కథనం ఉండటం గమనించవచ్చు.

గతంలో జరిగిన ఒక సంఘటనని కళ్ళకు కట్టినట్టు రచయిత మాటల్లో కాకుండా ప్రత్యక్షంగా ఆ సంఘటనను చూపించడమే ఫ్లాష్ బ్యాక్ పద్ధతి. అయితే ఆ పద్ధతిని గిరిజన కథల్లో రచయితలు సమర్థవంతమగా చిత్రించలేకపోయారు.

'పెళ్ళికావాలి' కథ ఈ ధోరణిని కలిగివుంది. "అయితే మళ్ళ ఈ భూముల్ల పిచ్చి తిమ్మల ప్లాంటేషను చేస్తారన్నమాట' తన బాల్యం గుర్తుకువచ్చింది. 'కొడుకుపెళ్ళి చెయ్యమన్నాడు. పొద్దున్నే, అప్పటి నుండి అతని కోపం పెరిగిపోతుంది. తన గతం గుర్తుకువస్తుంది. తన తండ్రి తనకు పెళ్ళి జెయ్యనందుకు ఇల్లువిడిచి ఇల్లకితం వచ్చాడు. తన కొడుకు అలా పోకూడుదు. పోనివ్వద్దు"[58] అనడంలో పూర్వ జ్ఞాపకాలే కారణం. ఇలా గతంలో జరిగిన సంఘటనలను గుర్తుకు తెప్పించి కథను ముందుకు నడిపించడాన్ని ఫ్లాష్ బ్యాక్ కథాకథనం అంటారు.

'పొరలు' కథలో రచయిత ఫ్లాష్ బ్యాక్ కథన పద్ధతిని సందర్భానుగుణంగా ఒక పాత్ర గుర్తుతెచ్చుకువే విధంగా రాశారు. ఇక్కడ ప్రత్యక్ష కథనంలో ఉన్న రచయిత మేనేజరు చాంబర్ లో గోడమీద ఒక గిరిజన మహిళ తల మీద తట్టతో అడవి ఫలాలు మోసుకొస్తున్న దృశ్యం చూసి తన తల్లిని ఇలా గుర్తు తెచ్చుకుంటాడు. "వాలులో ఏపుగా పెరిగిన చింతచెట్టు ఆ చెట్టెక్కి చింతబొట్టలు దులపడమంటే ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకోవడమే. చిట్ట చివర కొమ్మనెక్కి దొనికర్ర(చింతపండు రాల్చే ఒకరకమైన కర్ర) సాయంతో చింతకాయల్ని దులపడం ఎంతో నైపుణ్యంతో కూడుకున్న సాహసమది. పట్టుతప్పినా, కాలు జారినా కొండలోకి పడిపోతాం. ఎముకలు కూడా మిగలవు. చెమట పట్టిన శరీరంతో తదేక దృష్టితో చింతబొట్టల్ని దులుపుతున్న నాన్న కళ్ళలో ఆశల్ని చూసేనా రోజు, కింద రాలిన చింతబొట్టల్ని ఏరి బుట్టల్లో నింపుతున్న అమ్మ మనసులోని ఆవేదనని అర్థం చేసుకోగలిగేనా రోజు. పరీక్ష ఫీజు కోసం డబ్బులడగడానికి ఇంటికొచ్చిన రోజది.....ఎలాగైనా కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించాలనుకున్న పట్టుదల మాత్రం ఎక్కువైంది అమ్మ,నాన్నల్ని నీడ పట్టున కూర్చుండబెట్టి ఇంత బువ్వ తినిపించాలని, వాళ్లని చక్కగా చూసుకోవాలని అనుకున్నా." [59]

"ఒక్క సారిగా నాన్న గుర్తొచ్చేడు. నాన్న భుజాలపై కూర్చుని.....చెప్పడం గుర్తొచ్చింది."[60] ఇలా తన తండ్రి కాలంనాటి షావుకార్ల దోపిడీని, తన తండ్రి పడిన బాధలను రచయిత గుర్తు తెచ్చుకున్నాడు. గతంలో జరిగిన సంఘటన గుర్తుకు తెప్పించి కథ ముందుకు నడవడానికి తోడ్పడుతుంది.పొరలు కథలో ఎక్కువగా ఫ్లాష్ బ్యాక్ కథనంతోనే కథ నడిపించారు రచయిత.

'గాయం' కథలో రచయిత ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలోనే కథ ఎక్కువగా నడిపారు. "ఏటవాలు కొండ, కొండమీద.....ఆ మాధుర్యం ఇద్దరమొక్కటే అన్న భావాన్ని కలిగించింది ఇద్దరిలో"[61]"ఆ రోజు సాయంత్రం...పోస్టులో తనకి వచ్చిన కవర్ విప్పి చదివింది. టీచర్ ట్రైనింగ్ సీటొచ్చింది.....ఆ రోజు ...అన్నా వదిన కలసి పార, గునపం, తట్టల్తో బయల్దేరేరు."[62] ఈ కథంతా ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలోనే నడిచింది.

'అరణ్యపర్వం' కథ ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో నడిచింది. "సోదరులారా! ప్రయమైనప్రజల్లారా! మీ కోసం యిప్పుడు యిక్కడకు ప్రభుత్వమే తరలివచ్చింది. మిమ్మల్ని ఉద్ధరించడానికి పథకాలెన్నో పెట్టింది.....నిజమే గవాల, నేపోతే యీ ఆఫీసర్లూ, యీ నాయకులూ యింత కష్టపడి యిక్కడ కేలవొత్తారు నిజంగ...."[63] తమకు ప్రభుత్వం పథకాల పేరుతో ఎలా మోసంచేసిందో గుర్తు తెచ్చుకున్నారు. రచయిత ఈ కథను ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో నడిపారు.

వాడ్రేవు వీరలక్ష్మి రాసిన 'కొండఫలం' కథ చాలా వరకు ఫ్లాష్ బ్యాక్ కథన పద్ధతిలో నడిచింది..పద్మిని అన్న మాటతో గుర్తు చేసుకున్నాను మళ్లీ . "ఒకనాడు సీతాలు పొద్దున్నే ఏడుస్తూ వచ్చి వాకిట్లో నిలబడింది. చేస్తున్న పని మధ్యలో ఆపి అరుగుమీంచే అడిగాను..... అయిదేళ్ళ క్రితం కిష్టమూర్తి రాజు పెళ్లాం ఇలాగే ఏడ్చింది.....ఇదీ జీడిమామిడి తోట కథ అన్నాను పద్మినితో"[64] రచయిత్రి ఆ కథను అంతా ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలోనే నడిపారు.

'కలలోని వ్యక్తి' కథను శ్రీరామకవచం సాగర్ ఫ్లాష్ బ్యాక్ కథనంలో రాశారు. "ఇది యిప్పటి విషయం కాదు. 1985 చలికాలం నాటి రోజుల సంగతి. అప్పట్లో నా రాజకీయ సాహిత్యాల మూలంగా పోలీసులు అరెస్టు చేసి వారం రోజులపాటు లాకప్ లోను, అనంతరం బాంబుల కేసులో నన్నుజైల్లో పెట్టిన రోజుల నాటి ముసురిది. ఆ జ్ఞాపకాల నుంచి నేను ఎప్పటికీ మర్చిపోలేని వ్యక్తి కుర్సా దండోబా. ఆతని కథ యిది. కథ కాదు ఒక జ్ఞాపకం. అంతకన్నా మించిన వాస్తవం."[65] ఈ కథ ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో నడిచింది.

దిలావర్ 'అరణ్యరోదన' ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో కూడా నడిచింది. "లోతుగా వున్న బావిలో పాతాళగరిగ వేసి బకెట్టును పాకి తీసినట్టు గతం పొరలలోంచి మనసు, జ్ఞాపకాలను చేదుకుంటున్నది.

..ఉద్యోగ విరమణ చేయకముందు సంగతి...టీచర్ గా అపాయింట్ మెంటు ఆర్డరు చేతికందగానే పెట్టి బేడా సర్దుకొని నా శ్రీమతి అంజలితో సహా బయలుదేరి పోచారంలో మకాం పెట్టాము."[66]

'ప్రొఫెసర్ హేమండార్ఫ్' కథను రచయిత ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో రాశారు. "ఆ రోజు 1989 జనవరి పదో తేదీ అనుకుంటాను. మా కలెక్టరు కృష్ణారావు గారు ఫోన్ చేసి హేమండార్ఫ్ గారు పన్నెండో తారీఖు ఖమ్మం జిల్లా వస్తున్నారట. పదమూడో తారీఖున గిరిజన ప్రాంతాలు చూస్తారట దానికోసం ఏర్పాటు చేయండి. నేను కూడా వస్తాను అని చెప్పారు."[67]

'నామొకంమల్లొచ్చింది సారూ!' కథలో రతయిచ ఫ్లాష్ బ్యాక్ కథన పద్ధతి ఉపయోగించారు. "కానీ నిజానికి యితనికి చేయగలిగినంత సాయం చేశామా మనం?తను తమమీద గవర్మెంటుకు శ్రద్ధ ఉందని అభిమానంతో చెప్తూంటే అవునని సంతోషపడాలో, నిజానికి మనం పెద్దగా చేసిందేమీ లేదని అవమానంగా భావించాలో తోచని స్థితిలో పడిపోయాను. ఏ కొంచం సాయమందినా దాన్ని తమ జీవితాంతం గుర్తు పెట్టుకుంటారేమో యీ కల్మషమెరుగని అమాయకులు! నా అసహాయతా, అసమర్ధతను ఎత్తి చూపించిన సంఘటనలు ఒకదాని వెంట ఒకటి గుర్తొచ్చాయి. అరు నెలల కిందట జరిగిన సంగతి."[68]

మహాశ్వేతాదేవి రాసిన 'జీవితఖైదీ' కథ ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో నడిచింది. "తిరిగి చామరి వేపు నడకసాగించాడు మాగన్. అక్కడ ఈ నాటికీ చెరువు అలాగే వుంది. గతం గుర్తుకొచ్చింది. అతనికి చాలాకాలం క్రితం తనూ, పెళ్లాం దానీ అక్కడికొచ్చినపుడు ఈ చెరువులో నీళ్ళే తాగారు ఇద్దరూ. ఇప్పుడు దానీ మొహం కూడా గుర్తుకి రావటంలేదు. పరమ ఛండాలమయినది కోపం. తన కెందుకంత కోపం రావాలి? దానీ తనకెందుకంత కోపం తెప్పించాలి?లిప్తపాటులో ఒక ప్రళయమే జరిగిపోయింది. ఆనాడు తనకి అంత పిచ్చికోపం వచ్చి వుండకపోతే దానీ ఈనాటికీ బతికి వుండేదిగదా. తన తెగవాళ్లతోనే వుండేది."[69]

'మరట్ తుడుం పాయానా' కథ కూడా ఈ పద్ధతిని కలిగివుంది.

4.2.4. సందర్శన కథాకథన పద్ధతి:

" ఒక ఊరికి చెందిన వ్యక్తి జీవనం కోసం తన ఊరిని వదిలిపోయి మరో ప్రాంతంలో కొంతకాలం నివశించి ఆ త్రావత చుట్టపు చూపుగా గానీ, స్వస్థలంలో స్థిరపడటానికి గాని, ఊరికి తిరిగి వచ్చి ఆ మధ్య కాలంలో ఆ ఊరిలో, ఆ ప్రాంతంలో వచ్చిన పరిణామాలను, వాటికి కారణాలు తెలుసుకొన్నట్లు కథను నిర్మించటం ఒక పద్ధతి."[70]

ఈ పద్ధతి మహాశ్వేతాదేవి రాసిన 'జీవితఖైదీ' కథలో ఈ పద్ధతి కనిపిస్తుంది. ఈ కథలోని పాత్ర మాగన్ భార్యను చంపి, జైలుకెళ్లి వచ్చిన తర్వాత తను ఊహించిన కలలుగన్న పద్నాలుగు

సంవత్సరాల తన ఊరు పరిస్థితుల మార్పులను తట్టుకోలేకపోతాడు. అతనికి జైల్లో ఉన్నప్పుడు ఒక నమ్మకం ఉండేది. విశ్వాసం వుండేది. తనకీ (మాగన్) తనదైన ఓ జీవితం ఉందనీ, తన వారు తనకోసం ఎదురు చూస్తూ వుంటారనీ. కానీ ఈ పద్నాలుగేళ్ళ కాలంలో బయట ప్రపంచంలో జగిరిన సంఘటనల పర్యవసనాలు అతని నమ్మకాన్ని నాశనం చేస్తాయి. పుట్టిన అడవిలోనే పుట్టు ఖైదీలైపోయారు సంతాల్ గిరిజనులు. జమీందారుల దోపిడీని ఎదిరిస్తే గానీ విముక్తి లేదని – గిరిజనుల్లో కొత్త చైతన్యాన్ని మేల్కొల్పిన నక్సలైట్లు ప్రభావంతో మారుూలూ, డోమ్ లూ (గిరిజన తెగలు) తీవ్రవాదులై జమీందారుల మీద తిరుగుబాటు చేస్తారు. ఉక్రోషంతో ఆ జమిందార్లు గిరిజనులు కూడా బలైపోతారు. సంతాల్ తెగ నంతటినీ దొంగలుగా ముద్రవేసి, నిరంతరం వేటాడి వెంటాడుతూ వుంటుంది. పర్వసానంగా ఆ ఖాళీ అయిన గిరిజన ప్రాంతాలన్నీ ప్రభుత్వ రక్షిత అటవీ ప్రాంతం అయిపోతుంది.

4.3. వర్ణనలు

సాహిత్యం ఆరంభం నుండి వర్ణనలు ప్రాధాన్యం వహిస్తూనే వస్తున్నాయి. ప్రబంధ ప్రక్రియ వర్ణనలకు అగ్రతాంబూలం ఇచ్చింది. అష్టాదశ వర్ణనలు ప్రముఖంగా సాహిత్యంలో పెరిగాయి. అయితే వర్ణనలు కావ్యాలలో విస్తృతంగా ఉంటాయి. కాని కథల్లో ఇవి అంత విస్తృతంగా కనిపించవు.కథల్లో విస్తృతంగా ఉండవు అనే మాట నిజమే కాని, సందర్భోచితంగా వర్ణనలు లేని కథలు అంటూ ఉండవు. ఔచిత్యవంతంగా చేసే వర్ణనలు కథకు పుష్టిని చేకూర్చుతాయి. సందర్భోచితంగా అవసరమైన వర్ణనలు చేయడమనేది కథాశిల్పానికి సంపూర్ణత్వమే తప్ప లోపంకాదు.

కొన్ని గిరిజన కథలలోని వర్ణనలు ఎక్కువ నిడివి లేకుండా సూక్ష్మంలో మోక్షంలాగా ఉంటాయి. ఇవి చాలా వరకు విషయానికి ప్రాధాన్యం ఇచ్చేవే తప్ప, విషయాన్ని పక్కదోవ పట్టించేవి కావు. గిరిజన కథా రచయితలు వర్ణనలు అవసరమైనంత మేరకు మాత్రమో చేశారు. ఈ విషయం ఇక్కడ ఎందుకు? అని పాఠకులు విసుగుచెందే వ్యర్థమైన వర్ణనులు ఉండవు. గిరిజన కథలలోని వర్ణనలను ఈ కింది విధంగా వర్గీకరించి పరిశీలించవచ్చు. అవి సన్నివేశ వర్ణన, స్వరూప వర్ణన, ప్రకృతి వర్ణన మొదలైనవి.

4.3.1. సన్నివేశ వర్ణన:

కథలో ఇతివృత్తం కథను చదువుతున్నట్టు కాక, తన చుట్టూ జరుగుతున్న వృత్తాంతంగా, పాఠకుడికి అనిపించడంలో సన్నివేశ వర్ణన తోడ్పడుతుంది. కథను కన్నులకు కట్టినట్లుగా వుండే నాటకీయ లక్షణాలు సన్నివేశ వర్ణనల ద్వారా సిద్ధిస్తాయి. సన్నివేశ వర్ణనలో అతిశయోక్తులు ఉండకూడదు. చాలా సహజంగా ఈ వర్ణనలు ఉంటే కథలో పాఠకుడు ఎక్కువగా లీనంకావడానికి అవకాశం ఉంటుంది.

గూడూరి రాజేంద్రరావు రాసిన 'చెంచి' కథలో రచయిత సన్నివేశ వర్ణన ఇలావుంది. "చిమ్మ చీకటి. పుటపుట చినుకులు రాలుతున్నాయి. ఆకాశం వంక జూచింది. , చెంచి నడుస్తూ. చిన్న తెల్లమబ్బొకటి కుందేలులాగా గునగున బోతూంది. దాన్ని తరుముతున్నట్టు కారుమేఘం ఒకటి వెంబడిస్తూంది. తుటి కాలంలో తెల్లమబ్బు మాయమయింది. కారుమబ్బుల్లో మిళితమైపోయింది. చెంచికి జాలేసింది. 'పాపమా చిన్న మొబ్బును మింగేసింది గామాల' అనుకొంటూ అడుగుపెట్టింది. కాలిక్రింద చిన్ని కప్పపడి కీచుమన్నది. దేహం జలదరించి మిడిసి ఆవలబడ్డది చెంచి. చీకట్లో నిదానించి చూసింది. కప్ప కొంత తెప్పరిల్లి, ఆలస్యంగా ఆఫీసుకు బోయే గుమస్తాలాగా, గంతులు వేస్తూపోయింది. వెనకన్నే మరోక పెద్దకప్ప వాయువేగంతో దానిమీదకి పోతూంది. రెప్పపాటులో చిన్న కప్ప నేలకరుచుపోయింది. దాని చిన్న మూలుగు పెద్దకప్ప బెకబెకల్లో లీనమైపోయింది."[71] ఇలా చెంచికి జరగబోయే ప్రమాదాన్ని స్ఫురించే విధంగా వర్ణించిన రచయిత సన్నివేశ వర్ణనలో సహజత్వం ఉట్టిపడుతుంది.

సాహు రాసిన 'రక్తపింజెర' కథలో సన్నివేశ వర్ణన ఇలావుంది. "శితృ చుట్ట ముట్టించు కున్నాడు. పొగతో పాటు గొంతు పెకిలి మాటొచ్చింది. వానపాయె, పంటపాయె. ఇంగ నీయవ్వ తిననికైతె లావు తిప్పలు గాలిపాయె, తక్లీబున్నది బయి ఎట్లనో ఏందో ఆరిపోతున్న చుట్టను పీల్చి 'ఎందుకు పెన్కు(దేవుడు) గిట్ల సూత్తాండే బాయి' శితృ చుట్ట ముట్టించుకున్నాడు. పొగతో పాటు గొంతు పెకిలి మాటొచ్చింది. వానపాయె, పంటపాయె. ఇంగ నీయవ్వ తిననికైతె లావు పీల్చి 'ఎందుకు పెన్కు గెట్ల సూత్తాందేబాయి' అని అరిపోయిన చుట్ట మళ్ళి ముట్టంచుకున్నాడుఅని అరిపోయిన చుట్ట మళ్ళి ముట్టంచుకున్నాడు.అలానే కూలీలంత రోడ్డు పనిచేస్తున్నారు. అడ్డంగా ఉన్న చెట్లు, తుప్పలు నరికేవారు నరుకుతున్నారు. బండలు పెకలించేవాళ్లు ముక్కుతూ మూలుగుతూ పెరికేస్తూనే ఉన్నారు. ఒక్కొక్క బండకు గూటనరాలు చిటచిట లాడుతున్నాయి. మాగిన కుండల్లాంటి చెత్తల్లోంచి చెమట ధారలు కడుతోంది. మట్టి మోసేవాళ్ళు మోస్తూనే ఉన్నారు. అట్లా పనిచేస్తున్న వాళ్ల పనితీరు చూసితే ఆకాశ మార్గం కూడా స్వర్గం చేరేటట్లున్నారు."[72] శితృ కుటుంబం నిరుపేద కావున పాత్రకు అనుగుణంగా పరిసర పరిస్థితులను రచయిత చిత్రించారు. ఈ సన్నివేశ కల్పన వల్ల ఇందులో సహజత్వం ఉట్టిపడుతుంది.

'కన్నీటికథ – నీటికథ'లో సక్కుబాయి నీటికోసం వెళ్లడం, ఎలుగుబంటి దాడి చేయడం, గర్భం నుండి పిండం బయటపడటం, పుర్రె లేచిపోవడం, కిందపడిపోవడం, గూడెం కదలడం మొదలైన సన్నివేశ దృశ్యాలు భీభత్సరసంతోఉన్నాయని చెప్పవచ్చు.

'అడవిలో వెన్నెల' కథలో "అడవిలో కాస్తున్న ఎండకూడా చల్లగా వెన్నెలలా ఉంది. ఎండ తగలకుండా ఆకాశమంత ఎత్తు ఎదిగిన వృక్షాలు వారికి గొడుగు పడుతున్నాయి. అక్కడక్కడ వనంలోని పురుగుల రొద, ఉడతల పరుగులు, కిచకిచలు లయగా విన్పిస్తున్నాయి. అలా వీస్తున్న గాలిలో వాతావరణం అడవిలా గంభీరంగా వుంది."[73] ప్రకృతిలోని మార్పును రచయిత సన్నివేశ గతంగా వర్ణించారు.

'గంగజిమ్మ' కథలో సన్నివేశ వర్ణనను రచయిత ఇలా వర్ణించారు. "ఇంతలో గుడిసె బయట అడుగు చప్పుడైంది. సమ్మన్న సప్పున లేచి బయటికిపోతూ తడక బెట్టి వాకిట్లో నిలబడ్డాడు. ఇస్తారక్క లేచి సంకల బిడ్డను గడంచల పండుకోబెట్టి నెగడి కట్టెలు గుంజి మంట తగ్గించింది. గుడిసెంత ఇంకా చీకటైంది. సంచిని గుడిసె ఎనక దిక్కు తడక దగ్గర బెట్టి మొగరానికి కట్టిన నారకట్టు విప్పి తడక సందు జేసింది. చిన్నన్న యింటెన్నకు పెరట్ల కు పోవడానికి దారిజేస్తూ ఇదంతా జేయడానికి గడియ పట్టలేదు. చిన్నన్నను అవసరమొస్తే తప్పించడానికి ఆమె చొరవ ప్రయత్నాలు. చిన్నన్న మనసు కృతజ్ఞతతో నిండిపోయింది."[74] ఇలాంటి సన్నివేశ వర్ణనలు కథకు బలానిస్తయని చెపొచ్చు.

4.3.2. స్వరూప వర్ణనలు:

ఒక వ్యక్తి మొక్క రూపాన్ని వర్ణించడమే స్వరూప వర్ణన. అంతేగాక ఒక అంశాన్ని, వాతావరణాన్ని వర్ణించడం కూడా స్వరూప వర్ణన అవుతుంది. స్వరూప వర్ణన కథలో ప్రధానమైంది. ఒక పాత్ర స్వరూప వర్ణన ఆ పాత్ర చిత్రీకరణలో కూడా ప్రముఖ స్థానం వహిస్తుంది.

గూడరు రాజేంద్రరావు 'చెంచి' కథలో కాబూలాడు స్వరూపాన్ని ఇలా వర్ణించాడు. "చచ్చిన సిపాయి బూడ్సులు, చాకలాడి మొగంజూడని బొంత నిజారు, మాసికలు వేసిన చొక్కా, దానిపై వొక అరచొక్కా, మెడలో నల్లనిదారం, చేతిలో ముళ్లదుడ్డుకర్రతోటి తెల్లని కాబూలాడు ప్రత్యక్షమైనాడు. వాడు చెంచికేసి కన్నార్పకుండా చూడడం ఆరంభించాడు."[75] ఇలాంటి భయంగొలిపే వ్యక్తి కావుననే చివరకి చెంచికి కుక్కభయంకన్నా మనిషి అయిన కాబూలాడి భయం ఎక్కువై, అతనిచే మానభంగం చేయబడి పిచ్చిదై చనిపోతుంది.

'512' కథలో రచయిత కరుణకుమార పోలీసు స్వరూపాన్ని ఇలా వర్ణించారు. "ఖాకీ యూనిఫారం, నెత్తిన 512 నెంబరు ఎర్రటోపీ, నడుముకు సరికొత్త తోలుబెల్టూ, బెల్టుకు తగిలించిన మూడు జానల పొడుగులాఠీ, కుడిభుజంమీద బాయ్ నట్టు తగిలించిలోడ్డు చేసిన వొంటి నల్లికేపు తుపాకీరైట్, లెఫ్ట్!రైట్,లెఫ్ట్! అడుగులు కొలుచుకొంటూ, మిసమిసలాడే త్రాచుపాము చురుకుదనంతో సబ్ జెయిలుకూ, సర్కారు ఖజానాకు పారాయిస్తున్నాడు 512. ....."[76] పోలీసు స్వరూపాన్ని రచయిత వర్ణించారు.

4.3.3. ప్రకృతి వర్ణన:

అష్టాదశ వర్ణనలలో ఎక్కువ వర్ణనలు ప్రకృతివే ఉండటం వలన సాహిత్యంలో ప్రకృతి వర్ణనలకున్న ప్రాముఖ్యాన్ని చెలియజేస్తుంది. ప్రకృతి అనాదిగా మానవుని జీవితంలో ఒక భాగంగా మారింది. ఆధునిక కథలలో సన్నివేశ వర్ణనలు తప్ప, ప్రకృతి వర్ణనలు ఎక్కువగా కనిపించడం లేదు. కాని ప్రకృతి వర్ణనలు సందర్భోచితంగా చేస్తే కథలోని విషయానికి దోహదకారిగా ఉంటాయి. తెలుగులోని గిరిజన కథల్లో ప్రకృతి వర్ణన కథ వాతావరణాన్ని స్పష్టం చేసేందుకు దోహదపడుతుంది. ఆ కథలలోని ప్రకృతి వర్ణనలు కథాంశాన్ని వేరుగా ఉన్నట్లుగాక, కథలోని పాత్రల ప్రవర్తనని , కథలో ప్రధాన అంశాన్ని చెలుపుతున్నట్టుగా ఉన్నాయి.

'చీకటి మండలం' కథలో రచయిత ఎ.విద్యాసాగర్ శంభుని గూడెం చెట్టిపల్లె ఎన్నెలబైలు పరిసర ప్రాంతాలను ఇలా వర్ణించారు. "మండలం నీటిబుగ్గ సార్ వానా కాలంలో ఎన్ని నీళ్లుదండగ బోతయో సెప్పలేం. ఆ భీముని పాదం సెరువు బోస్తే వెయ్యెకరాలు పారుద్ది యింగ ముత్తాపురం దగ్గర నిమ్మవాగుకు సెరువు బోస్తే కనీసమంటె ఐదువందల ఎకరాలు బారుద్ది పోళ్లు గొట్టి సేస్తున్న బావులు శానా ఉన్నాయి. వాటికి పట్టాలియ్యాలి ఫారెస్టోల్లు యిప్పటికే పంట చెయ్యనిస్తలేరు. యిక్కడందరు కోయలే."[77]

'చెంచి' కథలో రచయిత గూడూరు రాజేంద్రరావు కలిగిరి చెరువును ఇలా వర్ణించారు. "చెరువులన్నింట్లో కలిగిరి చెరువు మృగాల్లో మృగరాజులాంటిది, వృక్షాల్లో అశ్వత్థామంటిది. ఆ కలిగిరి చెరువు నడివేసవిలో ఒక సాయంకాలం, కడుపు నిండా కుడిచిన లేగదూడలాగా, గట్లు నాక్కొంటూ, యెరిగి గంతులు వేస్తూ, ప్రకృతతో ఆడుకుంటుంది."[78]

'చెంచురాణి' కథలో రచయిత నాగలూటి గ్రామ పరిసర ప్రాంతాలను ఇలా వర్ణించారు. "నాగలూటి గ్రామము అడవుల మధ్య ఉన్నది. మామిడి చెట్లూ, వెదురు దుబ్బలూ అక్కడ ఎక్కువగా పెరిగి ఉన్నవి. మాఘమాసంలో తాండ్ర చెట్లు బాగా పుష్పిస్తవి. ఆ పువ్వుల సౌరభము రాత్రివేళ నాగలూటి ప్రాంతాల వ్యాపిస్తుంది. అప్పటికే మామిడికాయ చిలకకొట్టులూ రాలడం ఆరంభం. ..... నాగలూటి దగ్గర చిన్న నీళ్ళకుండు (పుశ్కరిణి) ఉన్నది. కుండులో పాతాళగంగ ధారగా వచ్చిపడుతూ ఉంటుంది. ఆ కుండులోనే యాత్రికులు స్నానము చేయడమూ, ఆ నీళ్ళే గ్రామస్థులు తాగడము,ఆనీళ్ళ కోసమే పెద్దపులులు రాత్రి రావడమూకూడాను. నల్లమల కొండలు అరణ్య మయము.....శ్రీశైలము మీది రాళ్ళన్నీ శివలింగములేనట. ....సంజీవినికున్న ప్రభావము నల్లమల్ల కొండల మీది కొన్న చెట్లకు కలదట....."[79] ఇలా నాగలూటి గ్రామ ప్రాంతాలను, శ్రీశైలప్రాంతాలను నల్లమల్ల అడవుల ప్రకృతిని వర్ణించారు రచయిత. ఈ ప్రకృతి వర్ణన కథా ప్రారంభంలోనే వర్ణింపబడింది.

'గాయం' కథలో రచయిత ప్రకృతిని ఇలా వర్ణించారు. "ఏటవాలు కొండ, కొండ మీద నుంచి రాళ్ళు నిండిన దారి, అక్కడక్కడా ఎదురొస్తున్న వాగులు. దారిపక్కన ముళ్ళకంపలు,తుప్పలు, డొంకలు కంది కొండ కాపుకి ఏర్పాటు చేసిన ఎత్తయిన మంచెలు. మంచె మీద నుండి పిట్టలు, కొతులు పంట మీదకి రాకుండా టొణప శబ్దాలు. ఏ దొంగవు మెడలో నుంచో డిడగ సవ్వడి...కొండ మలుపు లోంచి పిల్లన గ్రోవి పాట. దూరాన్నుంచి డ్పపు దరువులు..." [80]ఇలా వర్ణన సాగుతుంది. ఇది గిరిజనుల అడవిని, ధింసా నృత్యాన్ని వర్ణిస్తుంది.

సాహు 'కన్నీటికథ – నీటికథ'లో పరిసర వర్ణన ఇలావుంది. దళకమాండర్ గా పర్యటిస్తూ తెలుసుకున్న ఆదివాసీల జీవితాలను మనకు వివరించే తీరులో కథ చెపుతూ....వర్ణనతో ఇలా ప్రారంభిస్తారు. "అది వేసవికాలం, సూర్యునితో పాటు మేము ప్రయాణం చేస్తున్నాం. అడవి అందంగా వుంది. నిశ్శబ్దంగా భయంకరంగా ఉంది. గంభీరంగా వుంది. ఎత్తయిన కొండలు....ఆ కొండల్ని చూస్తే మానవ మాత్రులు ఆ కొండలపాన వున్నారని, వుంటారని వూహించలేం....అక్కడ అడవి వుంది.... మనుషులు వున్నారు."[81]

'అరణ్యపర్వం'కథలో రచయిత ప్రకృతిని ఇలా వర్ణించారు."పొద్దు పూరాగా కొండల మాటున మలిగింది. బూర్జగూడలో చీకటి పరుచుకుంది. అక్కడక్కడా – పంట పొయ్యిల మంటలూ, యిళ్లల్లోని ఆముదపు దీపాలూ చీకటి ఆకాశంలో మసగ్గా వెలిగే చుక్కల్లా వున్నాయి! కొండ పోడుల మీద డబ్బాల శబ్దాలు, చింతగేరుల అరపులూ ఎవరో కొట్టిన దెబ్బలకు అరుస్తోన్న ఆవుదూడ అరుపుల్లా వున్నాయి. కొండల మధ్య బూర్జుగూడ –చెట్లకాండాల మధ్య లేచిన తేనెపట్టులా వుంది! అక్కడ్నిండే తేనె పల్లానికీ, పట్నానికి ప్రవహించగా – మళ్లీ పట్టు పెట్టీ ఈగల్లా అక్కడి గిరిజనులు వున్నారు."[82] అని రచయిత వర్ణించారు.

సాహు రాసిన 'జెండాకథ' కూడా పరిసర ప్రాంత వర్ణనతో ప్రారంభమవుతుంది. "ఉట్నూరు నుంచి ఈశాన్యంగా నలభై కి.మీ. నడిస్తే డాబిలొద్ది మధ్య నుంచి కుడేరు (వాగు)పారుతుంది. కుడేరుకు ఆ పక్క ఈ పక్క పంట భూములు. ఆ భూములల్ల లొద్ది నానుకొని పిట్టగూళ్ల తూరు ఎనిమిది గూడాలు. అది వివడి (అక్టోబరు) మాసం. వానాకాలం గడిచి పోయినా వానలు బాగా పడలేదు. మక్కకర్రలు నీల్గినీల్గి పీనులయినంక వగ్గి (ఎండి)పోతున్నయ్. మక్కలు పండుతె నాలుగు పూటలన్నా గడుక దొరుకుద్దనుకున్న జనానికి గుండెల్ల బండపడ్డది.....పడ్డ వానలైనా బుడ్ బావే (జూన్ లో) పడిపోయినయి. ఆ తరువాత అడపాదడపా వానలు గొట్టినా పంటలు పండనే లేదు – రబీ(వేసంగి) పంటకోసం దున్ని భూములు నల్లగా గొంగడి పరిచినట్టున్నయ్.....వానలు గొట్టాలని పెరుసపేనుకు (పెద్ద దేవునికి) కొలువాలని పెద్ద గూడెంలోని మెటపం (దేవునికాసం కప్పుతప్ప పక్కల

కేమీ లేని గుడిశె) వాపు కదిలి వస్తున్నారు... డబ్బులు దడదడలాడుతున్నాయి. డోళ్ళు జమిడి కెడిమిడికేమంటున్నాయి. జనం ఆడుతూ పాడుతూ వస్తున్నారు."[83] ఇలా అక్కడ వున్న పరిసర ప్రాంత వర్ణనతో ఈ కథ ప్రారంభమవుతుంది.

'అడవిలో వెన్నెల' కథలో వర్షం పడిన తర్వాత ఉన్న ప్రకృతిని రచయిత ఇలా వర్ణించారు. "వర్షం కురిసి కురిసి ఆ రోజు వుదయాన్నే తెపిపుయిచ్చింది. ఆకాశం పండిన పత్తిచేను గాలికి కదులుతున్నట్టుగా వుంది. గాలికి టేకు ఆకులు కదలాడాయి. ఏనుగు చెవుల్లాంటి ఆ ఆకుల మొరటు నారలలో అంటుకొని గిపోయిన చినుకులు తంపరగా రాలుతున్నాయి. ఏపుగా పెరిగిన పచ్చగడ్డిలో రాలిన చినుకులు గడ్డిపోసలపై అమరిన ముత్యాల్లా మెరుస్తున్నాయి. అందమైన ప్రకృతి దృశ్యాల మధ్య పడుకొన్న పెద్ద మేకలు లేచి నిలబడి ఒళ్ళు విరుచుకున్నాయి."[84] ఈ వర్ణనతోనే కథకూడా ప్రాంరంభమైనట్టు తెలుస్తుంది.

'గంగజిమ్మ' కథలోని ప్రకృతి వర్ణన, పరిసరాల వర్ణన మనం ఆ ప్రాంతాల్లో పర్యటిస్తున్న భావాన్ని, వారి జీవితాల్లోకి వెళ్ళినట్టి అనుభూతిని కలిగిస్తుంది. "పచ్చగా ఒక గీత గీసినట్లు కనిపిస్తన్నది. ఆవలువడ్డు – బీరమాయ గుట్ట కింద ప్రదేశం. గోదావరి నది ఇక్కడ ఆవలి వడ్డుకు ఈవలి ఒడ్డుకు నడుమ దాదాపు మైలున్నర దూరం వుంటుంది. బీరమాయ గుట్టకు కుడిచేతివైపు వరుసగా మద్దిగూడెం, గంగవల్లి, రాళ్ళపేట వూర్లు వున్నాయి. ఈవలి వడ్డు మీద వుండి చూస్తే ఆ గ్రామాలు బొమ్మరిళ్ళ లాగా కనిపిస్తున్నాయి. గుట్టమీద నుండి పోయె తోవకటీటు పల్చగా వున్న చెట్లు – దిట్టంగా పెరిగిన అడవి మధ్యన తోవ వున్నట్లు సాడి చెప్పుతున్నై...ఇక్కడ గోదావరి పెద్ద మలుపు తిరిగింది. పడమట నుండి వస్తున్న గోదావరి ఎగువన మూడు మైళ్లు పైకి వూరెల్క గుట్ట, దుర్గం గుట్టలు రెండు దిక్కుల నుండి అడ్డం వచ్చినందుకు ఇరుకులో పడి ఉత్తరంవైపు తిరిగి ఈ బీరమాయ గుట్టకు తాకి మళ్లీ దక్షిణానికి మరలింది గోదావరి. వానాకాలంలో దుర్గంగుట్ట,ఊరెల్క గుట్టల నడుమ పెద్ద పెద్ద సుడులు తిరుగుతుంటై."[85] ఈ ప్రకృతి పరిసర వర్ణనతోనే ఇందలి కథ ప్రాంరంభమవతుంది.

'రక్తపింజెర' కథలో ప్రకృతి వర్ణన ఇలావుంది. "చలికాలం బయటనిలబడితే దాదాపు ఇరవై నిమిషాల్లో తడిసి ముద్దయి వజవజ వెన్ను పొంట వణుకొస్తంది. గోండుల బతుకుపోరాటమంత దీర్ఘచలి రాత్రి. భయంకరంగా గడ్డకట్టుకుపోయిన నిశ్శబ్దం....అలాంటి భయంకరమైన చలి రాత్రి. చుట్టూ కొటగోడల్లాగా ఎత్తయిన కొండల మధ్య నాలుగు గూడాలు– ఆ నాలుగు గూడాల్లో మిగిలిన వాటికన్న కాస్త పెద్దదైన గూడెంలో పదిహేను గుడిసెలుంటాయి. ఇప్పుడో అప్పుడో కూలిపోవడానికి సిద్ధంగా ఉండి తలుపు గొళ్లెంలేక కాటికి కాళ్లుబారజాపుకొని గోండు ముసలోళ్లలాగా గుడిసెలు

కూరుతున్నాయి. ఏ గుడిసెలో కూడా దీపంలేదు. దీపాలు లేకకాదు. దీపాల్లో సమురు లేక సమరు కొనేందుకు కొత్తల్లేక....."[86] ఈ ప్రకృతి వర్ణనతోనే కథ ప్రారంభమవుతుంది.

'బెడ్డశిస్తు' కథలో రచయిత ప్రకృతిని ఇలా వర్ణించారు. "చుట్టూ చీకటిగుంది. మొక్కాచెట్టూ కనబడకుండాఅంతా చీకట్ల కలిసిపోయింది. కొండలన్నీ ఏనుగులు తొంగున్నట్టుగ కనబడతున్నయ్. ఎదురుగున్న బోడికొండ సిగిలిం మీద మాత్రం ఈరగొట్టాపు (వీరఘట్టం) సావుకారి పట్టబుర్ర మీద నిక్కబొడిసి కూకున్న నాలుగు పుంజీల ఎంట్రుకుల్లాగే కనబడుతున్నయ్ ఆ కొండమీదున్న రెండు చెట్లేవో...."[87] అని ప్రకృతిని వర్ణించారు రచయిత.

'జంగుబాయి' కథలో ప్రకృతి వర్ణన ఇలావుంది. "ఆ ఒడ్డు ఈ ఒడ్డు మీద పెరిగిన వృక్షాలు. వృక్షాల మీద కేరింతలు కొట్టే పక్షులు. వాగునీటి గలగల. జంగుబాయి గొంతులాగా మోగే గాలి.సుకలో కూలబడి పైకి చూశాను. వీటన్నిటి మీద నీలంగా బోర్లించిన ఆకాశం. నాకెంతో హాయిగా ఉన్నట్టనిపించింది."[88] "బంగాళాఖాతంలో వాయుగుండం లేచిందట – ఆకాశంలో చిక్కటి మబ్బులు కుమ్ముకున్నాయి. భారీ వర్షం. దానికి తోడు చెట్లు గుయ్యిమంటుండగా ఈదురు గాలి – అసలే ఆ ప్రాంతం రేగడి నేల. నాలుగు చినుకులు పడితే బురద. అడవి కనుక చలికాలం చలి ఎక్కువ. దట్టమైన మంచు చెర కప్పుకొని కొండ కోనలు గజగజలాడుతున్నాయి. నాగరిక ప్రపంచం వెచ్చటి రగ్గుల్లో నులివెచ్చని బతుకుతే ఇక్కడి చీకటి రాత్రులు ప్రకృతితో పోరాటం సాగించడమే. ఎముకలు కొరికే చలి."[89]

'ఆర్తి' కథలో రచయిత ప్రకృతిని ఇలా వర్ణించారు. "ఎన్ కొంటర్ జరిగేక మృతులతో నిండిన అడవి నేలలా మబ్బులు నిండిన ఆకాశం. మృతుల్ని గుర్తు పట్టడానికి వచ్చి రోదించే ఒంటరి బంధువులా వేకువ చంద్రుడు. ఆరిన నెత్తుటి మరకల్లా చెట్ల నీడల చీకటి జాడలు. పక్కనే కొమ్మల్లోంచి ఏదో పక్షి హృదయవిదారకంగా అరుస్తోంది."[90]

బోయజంగయ్య 'ఇప్పపూలు' కథలో ప్రకృతి వర్ణన ఇలావుంది. "అడవితల్లి ఒడిలో వాగులు వంకలు. వాటి ఒడ్డున మంకీక్యాపులాంటి వనవాసుల గుడిసెలు. వాటి ఎదురుగా ధాన్యము దాచుకునే గుమ్ములు. వాటికి మూడు వైపులా పలువరసలాగ రాళ్ళు పేర్చిన గోడలు. వాటి ముందు చింతచెట్లు, వేపచెట్లు. పక్కమ్మటే పశువుల సన్నజీవాల దొడ్లు. తండ నుంచి తండకు పిల్లబాటలు. చుట్టుపట్టు ఊళ్ళకు ఎగుడు దిగుడు బండ్లబాటలు...దొర్ల ముందు నెగళ్ళు.....కుక్కలు...అప్పుడప్పుడు దాడులు చేసే తోడేళ్ళు, పులులు, చిరుతలు..."[91]

జీవన రాసిన 'పొటెత్తిన జనసంద్రం' కథలో ప్రకృతి వర్ణన ఇలావుంది. "రకరకాల పక్షుల కిలకిల రావాలతో గూడెం నిద్రమేల్కొంటున్నది. అప్పుడే కొంగల గుంపొకటి బారులు తీరి ఆకాశ మార్గంలో

వేటకు బయల్దేరింది. చింతచెట్టు మీది గోరింకలు సందడి చేస్తూ ఒక కొమ్మ మీంచి మరో కొమ్మ మీదకీ, ఒక చెట్టు మీంచి మరో చెట్టు మీదికీ ఎగురుతున్నయ్. ఎక్కడో నెమలి పిట్ట క్రీంకారం చేస్తున్నది. ఎర్రటి ముక్కులూ, పచ్చటి దేహాలతో చిలుకల గుంపొకటి కొండ మామిడి చెట్టు మీద కబుర్లు చెప్పుకుంటున్నది. మాటలు నేర్చిన మైనా ఒకటి ఓ గుడిసె ముందున్న తడికెల మీద గెంతుతూ 'రాజవ్వా రాజవ్వా' అని గోల చేస్తున్నది. గుడిసెలోంచి ముసల్ది 'కొంటె ముం' అని గారాబు చేస్తూ దానికి కొన్ని జొన్న గింజలు చల్లింది. .....దూరాన ఎక్కడో పులి గర్జనకు కొండలు ప్రతి ధ్వనిస్తున్నయ్. దొడ్డి దోలిన మేకలు భయం భయంగా మే మే అని అరుస్తున్నయ్. తూర్పు కొండల మాటు నుంచి మెల్లగా బయటపడ్తున్న సూర్యుడు అడవిమీద ప్రభాత కిరణాలు ప్రసరిస్తున్నాడు. గుడిసెల ముందున్న నెగళ్ళు మెల్లమెల్లగా చల్లారిపోతూ గాలికి బూడిదను వెదజల్లుతున్నయ్..."[92]

దిలావర్ 'అరణ్యరోదన' కథలో ప్రకృతిని ఇలా వర్ణించారు. "అడవిగాచిన వెన్నెల" అని నాగరికులు పెదవి విరుస్తారు గాని అసలు వెన్నెల అందాలను కనుల పండగ్గా చూడాలంటే అడవిలో కాచే వెన్నెలనే చూడాలి. అడవి తల్లి విరబోయసుకున్న కురులలాగ మంచుపొగ అలుముకొని వుంది. ఆ కురులమీంచి కప్పుకున్న వెండి జలతారు మేలిముసుగులా వెన్నెల ఆవరించి ఉంది. గుబులు పుట్టించే నిశ్శబ్దం. ఎక్కడో జత బాసిన కొంజు పిట్ట ఆక్రందన. ఉండి ఉండి పికిలిపిట్టలు చేసే చిరుసవ్వడి...." [93]

బిగిసిన ఆ పిడికిళ్లు కథలో రచయిత శిరంశెట్టి కాంతారావు ప్రకృతిని ఇలా వర్ణించారు. "పాములేరు సవ్వడి లేకుండా సాగిపోతోంది....ఏటి ఒడ్డున మామిడి తోటల్లో అమరజవాన్లకు శల్యూట్ చేస్తున్న సిపాయిల్లా ఉన్నాయి. మబ్బులు కమ్మిన సూర్యుడు ఆవిరి సోకిన అద్దంలా మసక, మసగ్గా కన్పిస్తున్నాడు."[94]

మల్లిపురం జగదీశ్ రాసిన 'దారి' కథలో ప్రకృతి వర్ణన ఇలా వుంది. "కురవయ్య కొండ దిగుతున్నాడు. అతని వెనుక ఆ ఊరి జనం. నడుస్తున్న దారి క్రింది నుంచి చూస్తే కొడవలిలా వుంటుంది. ఇంకా దూరం నుంచి చూస్తే కొండకు చుట్టుకున్న కొండచిలువులో కనబడుతుంది. దారికానుకొని పోడు వ్యవసాయం. కంది, జొన్న, సామ, గంటి చేలతో కొండ దిగంతాలకు విస్తరించి ఆకు పచ్చని ప్రవాహంలా కనువిందు చేస్తోంది... ఆ దారి ఒకప్పుడు అడవి మధ్య సాగే సన్నని కాలిబాట. ఇరువైపులా ఇరిడి, మామిడి, విప్ప, పనస, మద్ది చెట్ల నీడలో చల్లగా సాగేది. ఎక్కడెక్కడో మొదలై, ఎన్నో రహస్యాల్ని తమలో దాచుకుని, అక్కడే...ఆ గెడ్డ దారిలోనే కలిసేవి అన్ని దారులూ. ఆ దారులు మీదుగానే ఎన్నో కొండ శిఖరాలను చేరాల్సిన పయనాలు సాగేవి. ఆ దారుల గుండానే క్రూర జంతువుల్ని వేటాడి ఆ గెడ్డ ప్రక్కనే వండుకు తినే సన్నివేశాలు..."[95]

'కొండమల్లె' కథలో రచయిత గంటేడ గౌరునాయుడు ప్రకృతి వర్ణన ఇలావుంది. "కిటికీలోంచి ఏటవాలుగా పడుతోంది. కొండవెనుక సూర్యుడు మెల్లగా పైకి లేస్తున్నాడు. ప్రత్యూష పవనాలు అడవిపూల పరిమళాన్ని మోసుకొస్తూ రకరకాల పిట్టల అపురుల్తో కలిసి ఉదయ రాగాలు అలపిస్తున్నాయి. ఎత్తైన చెట్లు...కొండ శిఖరం..ఎగురుతున్న పక్షులుప్రేం కట్టినట్టు కిటికీలోంచి అద్భుత వర్ణచిత్రంలా కన్పిస్తోంది ప్రకృతి. రాళ్ళను ఒరుసుకుంటూ ప్రవహిస్తున్న గెడ్డనీళ్ళ సందడి.అలల సవ్వడి నేపథ్య సంగీతంలా...లీలగా వినిపిస్తోంది..."[96]

'బతుకాకు' కథలో రచయిత గంటేడ గౌరునాయుడు ప్రకృతి వర్ణన లా వుంది. "వెలుగు నీళ్ళతో మొహం కడుక్కుని చిరుగాలి తువ్వాలుతో ఒత్తు కుంటోంది అడవి. దూరంగా ఎత్తైన కొండ, ఆపదలకు చలించని అనుభవాలు పండిన పల్లెటూరి మనిషిలా నిశ్చలంగా వుంది. అతడి పెదాల మీద చెరగని నవ్వుల్లా పక్షుల కిలకిలలు. వేసవిని సూచిస్తూ అప్పటికే వేడెక్కిన ఉదయపు గాలి...బరువు మోస్తున్న మనిషి ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లా ...బరువుగా వీస్తోంది. కొండ వెనుక సూర్యుడు తునికాకు చిగురులా ఎర్రగా ఉన్నాడు. కిరణాల చూపులు పడి చెట్ల ఆకులు మిలమిల మెరుస్తున్నాయి. ఆ నునువెచ్చని అరుణ కిరణాలలో తునికాకులు పొదలకు కాచిన రూపాయి కాగితాల్లా రెపరెప లాడాయి. బాగా విప్పారిన రకరకాల పువ్వులు అడవి ముఖానికి నవ్వులు అద్దుతున్నాయి"[97]

'రాగాల చెట్టు' కథలో రచయిత ప్రకృతిని ఇలా వర్ణించారు. రాగాల చెట్టు. తొలిపొద్దు వెలుగులో కరిగిన బంగారంలా కదిలిపోతున్న కొండవాగు ఒడ్డున పలుచని సన్నని దారాల్లా ఆకులు గాలి తాకిడికి కంపించి ప్రతి కదలికా ఒక పదమై పలికే రాగాల చెట్టు. చెట్టు మొదట్లో ఓ కొయ్య. కొయ్య చివర వాడిగా చెక్కి వుంది బల్లెంలా. ఆ కొయ్యకు...గొడుగులా ఇంటి కప్పుకు నేత నేసినట్టు అరిక గడ్డినేత. గిరిజన గూడేల్లో ప్రతి చోటా కనిపించే ఆ కొయ్య గిరిజనులు నమ్మే దేవతకు గుర్తు. చెట్టు చుట్టూ ముళ్ళ కంపలతో ఓ కంచె. కంచెననుసరించి రంగురంగుల పూలమొక్కలు. చెట్టు మొదట్లో ఎవరైనా కూర్చునేందుకు అనువుగాపేర్చిన రాళ్ళు....."[98]

'రక్తాశ్రువు' కథలో ప్రకృతి వర్ణన ఇలా వుంది. "మబ్బుల్ని తాకుతూ మహోన్నతంగా నిలబడ్డ కొండలు.ఒక్కొక్క కొండా గిరిజనుల అభ్యునతి కోసం పోరాడిన ఒక్కో అమరవీరుణ్ణి గుర్తు చేస్తున్నట్టుగా కోదన్నలు నిలబెట్టుకున్న స్మారక స్థూపాల్లా ఉన్నాయి. పచ్చని చెట్టు హరిత పత్రాలతో విజయకేతనాలు ఎగరేస్తున్నట్టున్నాయి. నడక శ్రమే అయినా..అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా వున్నా కళ్ళ ముందుపరుచుకున్న ప్రకృతి సౌందర్యం శ్రమను తెలియనివ్వడం లేదు. కొండమీది నుండి సన్నగా జారే 'నీటిపోయ'గలగలలతో...దూరంగా కొండ లోయల్లోంచి,

పొలాలలోంచి గాల్లో తేలియాడుతూ సవర పడుచుల 'ఉడుపుల పాట'. అద్భుత సంగీతమై నావెంటే వస్తున్నది. ఎక్కడో...చెట్ల గుబురుల్లో నెమళ్ళ అరుపులు."[99]

'చెట్టుకింద ఆఫీసు' కథలో రచయిత ప్రకృతిని ఇలా వర్ణించారు. "గిరిజన ప్రాంతాల్లో కొండలకూ గుబురు చెట్లకూ, అడవులకూ, కొండల్లోంచి పారే సెలయేళ్లకూ కొదవ ఉండదు. దట్టమైన అడవిలో చెట్ల కిరకిరలూ, పక్షుల కలకలారావాలు వింటుంటే అదో వింత అనుభవం. దట్టమైన అడవుల్లో నడిచేటప్పుడు నిర్జీవమైన భవంతులమయమైన నగరాల్లో, జనారణ్యాల్లో మనమెంత సంకుచితంగా బతుకుతున్నానా అనుపిస్తుంగది."[100]

'కూసున్న కొమ్మ కొట్టుకుంటమా..సారూ?' కథలో రచయిత ప్రకృతి వర్ణన ఇలా చేశారు. "మట్టి రోడ్డు. రోడ్డుకు యిరుప్రక్కలా చిన్నచిన్న పొదలు. కొంచెం లోపలకి వందలకొద్దీ నరికేసిన చెట్ల మొదళ్లు. కాస్తంత చలిచలిగా వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది. దారి పక్కన ఎకరాలకొద్దీ చాల ఏపుగా పెగిరిన నల్లమద్ది గుబురుపొదలు గాలికి తలలూపుతున్నాయి....."[101]

'చీకటిమండలం' కథలో రచయిత ప్రకృతిని లా వర్ణించారు. "వర్షాకాలం. వాగులు పొంగే రోజులు. దట్టమాన అడవి. ఆ అడవి మధ్య వళ్లంతా తడిసిన కాలిబాటలు. ఏవో ఒకటి రెండు మాత్రమే జీపు వెళ్లగలిగేంత విశాలంగా ఉన్నాయి. దారి కిరుపక్కలా చాలా ఎత్తుగా పెరిగిన చెట్లూ. ఆ చెట్ల మొదళ్ల నుంచి పెరిగి దారికడ్డంగా అల్లుకుంటున్న పొదలు. వీటిని నెట్టుకుంటూ జీపు ముందుకుపోతుంది...."[102]

'సావుకర్చు' కథలో రచయిత పరిసర ప్రాంతాలను ఇలా వర్ణించారు. "నల్ల సిమిడిపిక్లాగ, దానోలని సిమిడిలాగ, కల్లకాటుకలాగ, బండి కెందేన లాగచిక్కటి చీకటి. చిక్కటి చీకట్లో సూరమ్మ నుదుటిన బొట్టూలాగేవుంది జాతపోల్ల వీదిలో కరెంటు బుడ్డీ. దాని వెలుతురు దేనిమీద పడలేదు, దాని మీదకూడ. వెండి పోతలాగ పార్తంది ఏరు. కెడమీదున్న సవరోళ్ల సెమటే గావలపూటల్లాగ అలగ కారికారి ఒక దగ్గర చేరిచేరి ఇలా నార్లంది. ది తిన్నగా వనజ పండివోడి భూమిలోకి, దాన్నించి జియ్యమ్మవల్స మండలాది కొరిగోరి భూమిలోకి ఎల్లిపోతాది. సవరోళ్ల సెమట అక్కడ సరుకైపోద్ది. సంపదొచ్చి ఆల టంకుపెట్టిల చేరిపోద్ది. ఇక సరుకు అంచెలంచెలుగా అమెరికా ఎలిపోద్ది. నేప్పోతే రయ్యిమని రష్యా ఎలిపోద్ది. ఏటైతే మనకు ఎందుకుగాని.....నిన్నటిదాకి పాలమీగడలాగ మాసిన పంచులోరి పంచిలాగ మరీ తెల్లగాకాక పోయినా, సవరోడి గోసిలాంటి మాసిన తెలుపులాగైనా వుండేది వెన్నెల. అమావాస్య రోజులు వచ్చిసినాయి. కల్లు చీరుకుంటే ఎలాగ కనబడదుగాని కంట్లో వత్తులేసుకున్నా కనబడ్డంలేదు...! పాలవంచ మండలంలోని ఉలవనూరు గిరిజన సదస్సులో ముఖంపై

కొంచెం మొర్రి ఉన్న ఓ సలతన్ని చూడగానే యితను అర్నెల కిందట ఎలుగ్గొడ్డు గొట్టిందని అర్థరాత్రి వచ్చిన ముసలతను కాదు గదా అని నేననుకుంటుండగా తాను మోనంగా నా దగ్గరకొచ్చి ....."[103]

'బెడ్డశిస్తు'లో రచయిత సువర్ణముఖి ప్రకృతిని ఇలా వర్ణించారు. "చుట్టూ చీకటిగుంది. మొక్కా చెట్టూ కనబడకుండా అంతా చీకట్ల కలిసి పోయింది. కొండలన్నీ సిగిలిం మీద మాత్రం ఈరగొట్టాపు (వీరఘట్టం) సావుకారి పట్టబుర్ర మీద నిక్కబొడిసి కూకున్న నాలుగు పుంజీల ఎంట్రుకుల్లాగే కనబడుతున్నయ్ ఆ కొండమీదున్న రెండు చెట్లేవో.."[104]

సువర్ణముఖి 'అన్నలొస్తున్నారు' కథలో ప్రకృతిని ఇలా వర్ణించారు. "చంద్రుడు వట్టిగెడ్డ అంచునున్న తుప్పల్లోకి దిగుతున్నాడు. సూర్యుడు రావడానికి ముస్తాబవుతున్నాడు. పెద్దొలస కోడి కూసింది"[105]

'మళ్ళీ నచ్చులైట్లు' కథలో రచయిత సువర్ణముఖి అడవిని ఇలా వర్ణించారు. "ఒకప్పుడు కొండలమీద కూడు ఉడికీదట...ఆ కొండలమీద మొనదేలిన రాళ్లు చూస్తుంటే.. ఆ సూది రాళ్లు సుత్తుతే... కొండతల్లి కొడుకుల జ్ఞాపకానికి కట్టిన స్థూపాల్లా వున్నాయి. రాళ్ల మీదున్న మరకలు సూస్తే ఆ మరకల అప్పటి రక్తాలా? కాపోతే ఆ రక్తానికి కొండ కార్చిన కన్నీళ్ళా.. మనసు తేల్చుకోలేక కళ్లని మరిపిస్తన్నయి....."[106]

'సుక్కి' కథలో రచయిత సువర్ణముఖి ప్రకృతిని ఇలా వర్ణించారు. "చిన్న దోమకాటుల్లాగ సినుకులు పడతన్నయ్. యమకల నుంచి అలాగే నిలిపి పడతన్నయ్ కొండగొర్రి కురమయ్య – ఊష్టంలాగ. వేసవి సినుకు పిచ్చోడి చేతిలో రాయిలాటివి. మరోసిటంపోతే రోలు బద్దలు కొట్టిన ఎండెక్కి పోద్ది...కోటేసిగాడి టక్కుల ఊష్టంలాగ... మేగాలన్నీ మేతకు దిగినాయి. దూది కుప్పల్లాగ ఆకాశాన్ని పెనవేసుకొనే ఉన్నాయి. ..."[107]

4.4. పాత్రచిత్రణ శిల్పం

"కథను నడిపించేవాడు, కథావస్తువును భరించేవాడు. కథాంశాన్ని సూచించేవారు పాత్రలు"[108] కథలో ఇన్ని పాత్రలే ఉండాలనే నియమంలేదు. ఒక కథలో ఎన్ని పాత్రలైనా ఉండవచ్చు. ఆ పాత్రలో కొన్ని ముఖ్యపాత్రలు, కొన్న అముఖ్య పాత్రలు కూడా ఉంటాయి. ఒక పాత్రకి సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించి ఆ పాత్ర స్వభావాన్ని, నిర్వహణ తీరును చర్చించి దాని ప్రత్యేకతను స్థాపించడాన్ని పాత్రచిత్రణ అంటారు.

"కథలో 'పాత్రచిత్రణ'ను పరిశీలించినపుడు ఒకే కథలో అనేక పాత్రలు వస్తున్నప్పటికి వేటికుండే ప్రత్యేకత వాటిలో కనిపిస్తూనే, ఆ పాత్ర స్వభావాన్ని ఆద్యంతమూ కాపాడుకోగలగడాన్ని పాత్రచిత్రణ అంటారు"[109]. ఈ నిర్వచనంలో పేర్కొన్నట్లుగా మొదటి నుంచి దాని సమభావాన్ని

కాపాడుకోవాలి. అంతేగాక ఆ పాత్ర ప్రత్యేకతని నిలుపుకోవాలి. అలాంటి పాత్రలే పాత్రచిత్రణకు అర్హమైనవి.

"తెలివి, చాకచక్యం, చొరవ, చురుకుదనం, సాత్విక, రాజస, తామస గుణాలు, హృదయ సౌకుమార్యం, తిరుగులేని తెగువ మొదలైన లక్షణాలు ఆయా పాత్రల్లో తీరుతీరులుగా వ్యక్తమవుతూ ఉంటాయి. చైతన్యంతో జీవిస్తూ ఉంటాయి. ఈ మాదిరి పాత్రలకు రూపకల్పన చేసి రమ్యంగా చిత్రీకరించడంలో ఆయా రచయితల కల్పనా శిల్ప సామర్థ్యం వెల్లడవుతూ ఉంటుంది."[110]

పాత్రచిత్రణ అనేది శిల్పంలో ఒక ప్రధాన భాగమవుతుంది. పాత్రలను ఎలా రూపొందించాలి, ఎలా నిర్వించాలి అనే విషయంలో రచయిత అసమర్థుడైతే కథా శిల్పమే దెబ్బతినే ప్రమాదం ఉంది.

ఒక పాత్ర పరిశీలనలో రూపం, మనస్తత్వం రెండు ప్రాధాన్యత వహిస్తాయి. వస్తువు స్వభావాన్ని బట్టి లేదా రచయిత జీవితానుభవాన్ని అనుసరించి చెప్పదలుచుకున్న భావానికి అనుగుణంగా ఒక పాత్రను సృష్టించడం జరుగుతుంది. అలాంటి రూపం, మనస్తత్వ పాత్రలను చాలా చాకచక్యంగా తమ నైపుణ్యాలను ప్రదర్శింపజేశారు గిరిజన కథారచయితలు.

'కన్నీటికథ – నీటికథ'లో సుక్కుబాయి జీవితం హృదయ విదారకంగా చిత్రింపబడింది. "ఏమె ఏడుస్తుంది. – కడుపుమంటతో కన్నవారిని తిట్టింది – కట్టుకొన్న వారిని చిట్టింది – జులుంతో పన్నులు గుంజే సర్కారును సత్తెనాసనమైపోను అని శాపం పెట్టింది...ఏదో అలికిడి అటు చూసింది. గుడ్డేలుగు, అరిచింది – పెడబొబ్బలు పెట్టింది. లాభంలేదు.కొట్లాడింది. రాయిరప్ప ఏదిదొరికితే అది విసిరింది. కొరికింది. వాడగోళ్ళు కండల్ని పీకాయి. పుర్రె మీద కొట్టింది. అప్పటికే ఆ యుద్ధభూమి రక్తసిక్తమైంది. గుడ్డెలుగు కొట్టిన దెబ్బకు పొట్ట పగిలి కడుపులో బిడ్డ, రక్తం ముద్ద నేలతల్లి వొడిలో పడింది. అది ఘోరమైన చావు."[111]

'ఐదు రూపాయలు' కథలో షావుకారి పాత్రను పరిశీలించినట్లైతే పట్టణాల నుండి అడవుల్లోకి ఉప్పు, పప్పు, కారం అనే పేరుతో వచ్చి గిరిజనులను ఏ విధంగా మేసం చేస్తున్నారో అవగతమవుతుంది. "షావుకారు కాసం రామయ్యకు ఆ గూడేల మీద కన్ను పడింది. ఒకటా రెండా లెక్కలేదు గంప నెత్తినేసుకుని కొండలు కోనలు తిరిగాడు....పొగాకు రిక్కిచ్చి తవ్వెడు కందులు తీసుకునేవాడు. చిన్న బెల్లం ముక్కిచ్చి సోడు నువ్వులు తీసుకునే వాడు.సోలెడు బియ్యమిచ్చి అడ్డెడు అవిశెలు తీసుకునే వాడు...ధరలు అతని ఇష్టం. చిన్న చిన్నగా అప్పులిస్తూ ఆ గూడేలకు దగ్గరలో పెద్ద పల్లెలో పెద్ద బంగ్లా కట్టుకున్నాడు. వంద ఎకరాల భూమికి ఆసామి అయ్యాడు. పది మంది జీతగాళ్ళు. పెద్ద కిరాణా దుకాణం. వెండి బంగారం కుదవ పెట్టుకున్నదెంతో వాళ్ళకిచ్చిన అప్పు ఎంతో, దానికి దప్పు చేసుకొన్న వెండి బంగారమెంతో లెక్కలేదు. పది తులాల బంగారంకంటెకి పదిపదులిస్తే మహా ఎక్కువ. అట్లా

అతను యింతకు పెరిగాడు."[112] అమాయకులైన ఆదివాసీలను వ్యాపారులు ఎలా దోపిడీ చేస్తున్నారో ఈ పాత్రలో చిత్రించారు రచయిత.

'గాయం' కథలో మత మార్పిడి వల్ల గిరిజనుల సంస్కృతి,ఆచారాలు, సంప్రదాయాలు, డప్పులు, ధింసా నృత్యాలు, కొత్తలు కనుమరుగవుతున్న తరుణంలో ఆ మార్పును చూసి తట్టుకోలేక తల్లడిల్లిన మిల్లంతి పాత్రను రచయిత ఆచార సంప్రదాయాలను అభిమానించే పాత్రగా తీర్చిదిద్దారు. అవి లేక తన సర్వస్వాన్నే కోల్పోతున్నట్టుగా మిలంతి బాధపడింది. "గొడ్డలమ్మకి ఇంటికొచ్చిన తొలి పంటలోంచి కొంత భాగాన్ని ఇచ్చే వాళ్ళే కదా వీళ్ళు. వెన్నెల రాత్రి సవర పాటల్తో రాత్రిని రంజింపచేసిన వాళ్ళేనా ?...అమాయక సవర పడుచుల్ని ప్రార్థన ముసుగులో .....తలుచుకుంటే అసహ్యమేస్తుంది. ఏమి చెయ్యాలో తోచలేదు. కాళ్ళక్రింద నేల దిగబడిపోతున్నట్టనిపించింది. సమూహమై సందడి చేస్తూ అడవితల్లి ఒడిలో హాయిగా గడిపేసే తన వాళ్ళు వేరైపోతున్నారా ?తన అన్న, వదిన, మామ, అత్త, తాత, బావ, వీళ్ళందరు ఒకే కుటుంబంలాగా ఒకే ఊరులాగా, ఒకే సమూహం లాగా ఉండాల్సిన వాళ్ళు తనకు కాకుండా దూరంగా వెళ్లిపోతున్నారా? భరించలేకపోయింది మిలంతి. బోరున ఏడ్చింది. నిస్సహాయంగా చూస్తూ నిలబడిపోయింది. ఆమె కళ్ళ నుంచి రెండు కన్నీటి చుక్కలు జారి పడ్డాయి"[113]

4.5 కథా ప్రారంభం

'తుడుం' కథ ఇలా ప్రారంభమవుతుంది. "నారేపచోట్టు కొనకంటపాకి మరోమారు గొంగడి మునుగు సరి చేసుకొని తేనె తుట్టెవేపు దృష్టి సారించాడు భిక్యా. ఇంకొంచెం పాకాలి – అట్లా పాకుతుండగానే అనుకోకుండా కొండకిందికి దృష్టి సారించాడు. అల్లంత దూరాన ఖాకిబట్టలోల్ల గుంపు కనిపించింది – ఖాకిబట్టల్లోల ముందు ఇద్దరు తెల్లబట్టలోల్లు నడుస్తున్నారు. భిక్యా జర్రున కిందికి జారి కొండమీది నుండి కిందికి పరుగెత్తసాగించాడు గాలికన్న వేగంగా"[114]

'గాయం' కథ "ఏటవాలు కొండ, కొండమీద.....ఆ మాధుర్యం ఇద్దరమొక్కటే అన్న భావాన్ని కలిగించింది ఇద్దరిలో"[115] ఈ వర్ణనతోనే కథ ప్రారంభమయింది.

'రగల్ రాజ్జెం మైసివాకట్' కథా ప్రారంభ చూసిట్లైతే ఇలావుంది. "పశువుల కాపర్లు పశువులను లొద్దుల్లకు తరలిస్తున్నారు. పశువుల అరుపులకు లొద్ది ప్రతిధ్వనిస్తోంది. కోపంగా, అసహనంగా పశువుల కాపర్లు వేసే కేకలు, ఎక్కడెక్కడ జీవాలు తిరుగుతున్నాయో ఒకరికొకరు చెప్పుకునే హెచ్చరికలు ఒక పక్క, ఇంకొక పక్క మేకలను అడవికి తోలుకెల్లుతూ పిల్లలు పాడే పాటలు, మేకల తుమ్ములు...మొత్తానికి ఊరి బయట యమసందడిగానే ఉన్నది. మామూలుగానైతే ఈ పాటికి ఊళ్ళో ముసలివాళ్లు మంచాల మీది పసిపిల్లలు తపప్ మరో పురుగు ఉండేదికాదు. కాని ఈ రోజు వూరంతా

తుకతుక ఉడుకుతుంది. మరాఠారైతులు పిసపిసలాడుతూగుడిసెల చూర్లకింద సాగిసాగి ముచ్చెట్లు బెడుతున్నారు. ఇంకోపక్క గోండ్లు అట్లాగే తమజాతి వాళ్లతో కలిసి ఎడతెగని ముచ్చెట్లు బెడుతున్నారు. ఆ వూరుకు దక్షిణం, తూర్పు దిక్కుపలుచగా విప్పచెట్ల మధ్య కనుచూపు మేరదాకా వ్యాపించిన పంటభూములు".[116]ఈ కథా ప్రారంభం ఉద్యమించే ప్రజల వలే ఉద్వేగపూరితంగా, ఆవేపూరితంగా ఉందని చెప్పవచ్చు.

"గెరిల్లా" కథా ప్రారంభం ఇలావుంది. "మేమాసం ఎండ నిప్పులు చెరుగుతావుంది, కనుచూపు మేరలో నీడన్నదె లేదు. సముద్రము తలాపుకు పెట్టుకొని చాపనీళ్ళ కేడ్చిందంటే యిదేనేమో? అడివిలో నీడకోసము వెతుకులాట, అది గొంతులెండిపోయి, ఒక్కచుక్క నీటి కోసము నోరు వెంపర్లాడుతున్న వేళ...ఒక్క క్షణం ఆకులు రాల్చిన చెట్టుకింద నైన నిల్చుంటె ఎంతహాయిగా వుండేది....వీపుమీది "కిట్టిబ్యాగ్" మరింత కృంగదీస్తున్నది... భుజం మీది తుపాకి తాప తాపకు భుజాలు మార్చుకొంటోగాని కదలలోకపోతున్నారు. దానికి తోడు రెండు రోజుల నుండి తిండిలేదు....ముందు నడుస్తున్న దళ నాయకుడు తన దళ సభ్యులకేసి చూసిండు. అందరి మొఖాలు వాడిపోయినయి. ముఖ్యంగా అందరికంటె చిన్నవాడయిన రవి ఎర్రటి మొఖం పూర్తిగా నల్లబారింది. పెదవుల మీద వేడి పొక్కులు వచ్చియి. అతన్ని చూస్తుంటే జాలి కల్గింది"[117] కథా వస్తువును అనుసరించి ప్రారంభమయ్యే గెరిల్లా జీవితాన్ని పరిచయం చేస్తూ ఇలా కథ ప్రారంభమవుతుంది.

'కలలు కాలుతున్న వాసన' కథ ఇలా ప్రారంభమవుతుంది. "చీకటి..మిట్ట మధ్యాహ్నమే ప్రపంచాన్ని ముంచెత్తుతున్న చీకటి. మామకు కొడలు దీపం..తాతా మనవడి శాపం...ష్ ఎనరికీ చెప్పకండి నా చర్మ సౌందర్య రహస్యం...."[118] ఈ చీకటి వారి జీవితాలను చీకటి మయం చేస్తుందని ప్రారంభసూచిక గానే రచయిత తెలియజేస్తూ కథ ప్రారంభించారు.

'అరణ్యపర్వం' కథను రచయిత ఎ.అప్పల్నాయుడు ఇలా ప్రారంభించారు. "బూర్జిగూడ – ఇదో, కదో అని అనుమానిస్తూ, ఆ గూడ వీధిలోకొచ్చాడు పోస్టుమేన్. చేతిలో కొద్దిగా ఉత్తారల దొంతూ, భుజాన పెద్ద సంచీ వున్నాయి.సైకిల్ గూడాపోని, కొండల మధ్య నగల యిలాంటి ఏజెన్సీ గూడలకు సాధారణంగా పోస్టుమేన్, యింతగా కష్టపడి రానేరాడు. యెప్పుడో రిజిష్టరు పోస్టు వున్నప్పుడో, ఈ గూడల్లో పంటల సీజనపుడో రాక తప్పదు."[119] ఇలా పోస్టమేను తో ప్రారంభమవుతుంది ఈ కథ.

'జంగుబాయి' కథ " బండి గుట్ట మలుపు తిరిగింది. అక్కడకి కొద్ది దూరంలో ఊరు-ఊళ్లోని గుడిసెలు కన్పిస్తున్నాయి. ఊళ్లోకి వచ్చి రావడంతోటే గుడ్డలు ఒంటి నిండాలేని పిల్లలు బండి వెంటబడి నాకు అర్థం కాని భాషలో ఏదో అంటూ అరుస్తూ బండివెంట పరుగెత్తారు. మావారి స్కూల్ వాచ్ మెన్

ఎదురొచ్చి 'రాంరాం సార్!' అన్నాడు. నేను ప్రశ్నార్థకంగా ముఖం పెట్టేసరికి వాచ్ మెన్ అర్థం చేసుకొని 'నమస్తే అమ్మా!' అన్నాడు. నేను కలుపుగోలుగా నవ్వాను".[120] ఈ సంభాషణతోనే కథ ప్రారంభించబడింది.

ఎ.విద్యాసాగర్ 'కొండకు కట్టెలు మొయ్యమంటారా...సారూ?' కథ ఇలా ప్రారంభమైంది.. "ఆ రోజు 1990 సం. నవంబరు నెల శనివారం. గల్ఫ్ సంక్షోభం పుణ్యమాని శని,ఆదివారాలు శలవు మాకు. అందుకనే వారాంతంలో మా శ్రీమతి కలెక్టరుగీ పనిచేసే రాయచూరు జిల్లా (కర్ణాటక) వెళుతూ ఉండేవాణ్ణి. అలాంటి ఓ వారాంతంలో రాయచూరు జిల్లాలోని తుంగభద్రా డామ్ మునీరాబాద్ వెళ్లడం తటస్థించింది. ....మా శ్రీమతి ఏదో మీటింగ్ కోసం వెళ్లింది. ...బాల్కానీలో కూర్చుని తుంగభద్ర జలాశయం వైపు దృష్టి సారించాను."[121] ఈ సంభాషణతోనే కథ ప్రారంభమవుతుంది.

వాడ్రేవు వీరలక్ష్మి రాసిన 'కొండఫలం' కథ ఈ వర్ణనతో ప్రారంభమైంది. "ఆ తోట చూపిస్తేనే గానికథచెప్పవా?అందిపద్మిని.'ఇదిగో!నాలుగుఅడుగులు'అంటూనేవందఅడుగులు నడిపించాను.' అంత'దూరం నించీ జీడిమామిడి పూల సువాసన స్వాగతం పలుకుతూ ఉంది. మత్తెక్కించేలాంటి సువాసన ఆ పూలది. అందుకేనేమో ఆ పలుకులకి అంత రుచి ఉంటుంది....."[122] ఇలా కథా ప్రారంభం చేశారు రచయిత్రి.

జీవన్ రాసిన 'పొటెత్తిన జనసంద్రం' కథ ఈ ప్రకృతి వర్ణనతో ప్రారంభమవుతుంది. . "రకరకాల పక్షులు కిలకిల రావాలతో గూడెం నిద్రమేల్కొంటున్నది. అప్పుడే కొంగల గుంపొకటి బారులు తీరి ఆకాశ మార్గములో వేటకు బయల్దేరింది. చింతచెట్టు మీది గోరింకలు సందడి చేస్తూ ఒక కొమ్మ మీంచి మరో కొమ్మ మీదకీ, ఒక చెట్టు మీంచి మరో చెట్టు మీదికీ ఎగురుతున్నయ్. ఎక్కడో నెమలి పిట్ట క్రీంకారం చేస్తున్నది. ఎర్రటి ముక్కులూ, పచ్చటి దేహాలతో చిలుకల గుంపొకటి కొండ మామిడి చెట్టు మీద కబుర్లు చెప్పుకుంటున్నది..."[123]

కొండవీటి సత్యవతి రాసిన 'గూడు' కథ ఇలా ప్రారంభమైంది. "కలెక్టరేట్ లో కాన్ఫరెన్సు హాలు. ఇందిరమ్మ ఇండ్ల టార్గెట్లు పూర్తవ్వని అధికారుల్ని చెడామడా తిడుతున్నాడు కలెక్టర్. అతని ముఖం కోపంలో తొక్కతీసిన కందగడ్డలా ఉంది. అంతవరకూ హాలు బయట గుమిగూడి ఉన్న తండాల జనం తమకు మంజూరైన ఇండ్లు రద్దయిపోతున్నాయని తెలిసి కాన్ఫరెన్స్ హాల్లోకి దూసుకువచ్చారు."[124]

దిలావర్ రాసిన 'అరణ్యరోదన' రచయిత సంభాషణతో ప్రారంభమైంది.. "అనుకున్న ప్రకారం రెండు టాటా సుమో బండ్లలో ఇరవైమంది కవులూ, రచయితలు కలిసి బయలుదేరాం. మాతో ముగ్గురు మహిళలు కూడా వచ్చారు. పొలవరం ముంపు ప్రాంతంలో నిజానిజాలు ఏమిటో

తెలుసుకోవడమే మా పర్యటన ఉద్దేశ్యం.....ఒంటరి నక్షత్రాల్లా బిక్కుమంటూ కనిపిస్తున్నాయి. పోచారం సమీపిస్తున్నది. ... నేను అసంకల్పితంగా ఏదో తెలియని భావోద్వేగానికి లోనయ్యాను."[125]

'బిగిసిన ఆ పిడికిళ్లు' కథను ప్రకృతి వర్ణనతో ప్రారంభించారు రచయిత శిరంశెట్టి కాంతారావు. "పాములేరు సవ్వడి లెకుండా సాగిపోతోంది....ఏటి ఒడ్డున మామిడి తోటల్లో అమరజవాన్లకు శల్యూట్ చేస్తున్న సిపాయిల్లా ఉన్నాయి. మబ్బులు కమ్మిన సూర్యుడు ఆవిరి సోకిన అద్దంలా మసక, మసగ్గా కన్పిస్తున్నాడు."[126]

భూక్యా తిరుపతి 'కాక్లా' కథను మొబైల్ రింగ్ టోన్ తో ప్రారంభించారు.. "'అంతేనా?!' 'ఇంకేం కావాలి?' 'వీలైతే మాలుగు మాటలు..కుదిరితే కప్పు కాఫీ..'మొబైల్ రింగ్ టోన్ లో వినిపించే మాటలవి. సంగీతం కలిసిన మాటలవి. తెల్లవారు జామున నిద్రలో ఏవేవో కలలు కలవరపెడుతుంటే తల పక్కనే ఉన్న మొబైల్ రింగ్ టోన్ పిలుస్తుంది. ఫోన్ ఎత్తడానికి మా ఆవిడ కూడా ఇంట్లో లేదు."[127]

మల్లిపురం జగదీశ్ రాసిన ' దారి' కథ ఇలా ప్రకృతి వర్ణనతో ప్రారంభమవుతుంది. . "కురవయ్య కొండ దిగుతున్నాడు. అతని వెనుక ఆ ఊరి జనం. నడుస్తున్న దారి క్రింది నుంచి చూస్తే కొడవలిలా వుంటుంది. ఇంకా దూరం నుంచి చూస్తే కొండకు చుట్టుకున్న కొండచిలువులో కనబడుతుంది. దారికానుకొని పోడు వ్యవసాయం. కంది, జొన్న, సామ, గంటి చేలతో కొండ దిగంతాలకు విస్తరించి ఆకు పచ్చని ప్రవాహంలా కనువిందు చేస్తోంది...."[128]

'దాడి' కథను రచయిత పి.విద్యాసాగర్ ఇలా ప్రాంరంభించారు.. "చూస్తున్నాడు... అతనలా చూస్తూనే ఉన్నాడు. చిన్నప్పటి నుండి ఆ ప్రాంతాన్ని ఎన్నోసార్లు చూశాడు. అప్పటికీ ఇప్పటికీ ఒక్కటే తేడా. అప్పుడు అడవి ఉండేది – ఇప్పుడు లేదు! మొత్తం పోడు భూమిగా మారిపోయిది. చుట్టూ మోహరించిన ఎత్తైన కొండలు. వాటి మధ్య పాతిక ఎకరాల పోడుభూమి. ఛత్తీసి ఘడ్ నుండి వచ్చిన గొత్తికోయలు గుట్టుచప్పుడు కాకుండ ఇంత పోడు కొట్టడం ఎలా సాధ్యమైంది?"[129]

'మూగబోయిన శబ్దం' కథను రచయిత పద్దం అనసూయ ఇలా ప్రారంభించారు. "స్కూల్ నుండి ఇంటికి వచ్చి బడలిక తీర్చుకుంటుండగా తలుపు కొట్టిన శబ్దం వినిపించింది. తలుపు తీస్తే ఎదురుగా పెద్దయ్య. బాగా అలసి పోయినట్టున్నాడు. .....పెద్దయ్యా ఆరోగ్యే ఎలా ఉంది అన్నాను ఆయన పక్కన కూర్చుంటూ..."[130]

'కొండమల్లె' కథను రచయిత గంటేడ గౌరునాయుడు ప్రకృతి వర్ణనతో ఇలా ప్రారంభించారు."కిటికీలోంచి ఏటవాలుగా పడుతోంది. కొండవెనుక సూర్యుడు మెల్లగా పైకి లేస్తున్నాడు. ప్రత్యూష పవనాలు అడవిపూల పరిమళాన్ని మోసుకొస్తూ రకరకాల పిట్టల అపురుల్తో కలిసి ఉదయ రాగాలు అలపిస్తున్నాయి. ఎత్తైన చెట్లు...కొండ శిఖరం..ఎగురుతున్న పక్షులు ప్రేం

కట్టినట్టు కిటికీలోంచి అద్భుత వర్ణచిత్రంలా కన్పిస్తోంది ప్రకృతి. రాళ్ళను ఒరుసుకుంటూ ప్రవహిస్తున్న గెడ్డనీళ్ళ సందడి..అలల సవ్వడి నేపథ్య సంగీతంలా...లీలగా వినిపిస్తోంది..."[131]

'బతుకాకు' కథను రచయిత ప్రకృతి వర్ణనతో ప్రారంభించారు. "వెలుగు నీళ్ళతో మొహం కడుక్కుని చిరుగాలి తువ్వాలుతో ఒత్తు కుంటోంది అడవి. దూరంగా ఎత్తైన కొండ, ఆపదలకు చలించని అనుభవాలు పండిన పల్లెటూరి మనిషిలా నిశ్చలంగా వుంది. అతడి పెదాల మీద చెరగని నవ్వుల్లా పక్షుల కిలకిలలు. వేసవిని సూచిస్తూ అప్పటికే వేడెక్కిన ఉదయపు గాలి...బరువు మోస్తున్న మనిషి ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లా ...బరువుగా వీస్తోంది"[132]

'రాగాల చెట్టు' కథలో రచయిత కథను ప్రకృతిను వర్ణినతో ప్రారంభించారు. "రాగాల చెట్టు. తొలిపొద్దు వెలుగులో కరిగిన బంగారంలా కదిలిపోతున్న కొండవాగు ఒడ్డున పలుచని సన్నని దారాల్లా ఆకులు గాలి తాకిడికి కంపించి ప్రతి కదలికా ఒక పదమై పలికే రాగాల చెట్టు. చెట్టు మొదట్లో ఓ కొయ్య. కొయ్య చివర వాడిగా చెక్కి వుంది బల్లెంలా. ఆ కొయ్యకు...గొడుగులా ఇంటి కప్పుకు నేత నేసినట్టు అరిక గడ్డినేత. గిరిజన గూడేల్లో ప్రతి చోటా కనిపించే ఆ కొయ్య గిరిజనులు నమ్మే దేవతకు గుర్తు. చెట్టు చుట్టూ ముళ్ళ కంపలతో ఓ కంచె. కంచెనానుసరించి రంగురంగుల పూలమొక్కలు. చెట్టు మొదట్లో ఎవరైనా కూర్చునేందుకు అనువుగా పేర్చిన రాళ్ళు....."[133]

'రక్తాశ్రువు' కథ ఈ ప్రకృతి వర్ణనతోనే ప్రారంభమైంది. "మబ్బుల్ని తాకుతూ మహోన్నతంగా నిలబడ్డ కొండలు.ఒక్కొక్క కొండా గిరిజనుల అభ్యునతి కోసం పోరాడిన ఒక్కో అమరవీరుణ్ణి గుర్తు చేస్తున్నట్టుగా కోదన్నలు నిలబెట్టుకున్న స్మారక స్థూపాల్లా ఉన్నాయి. పచ్చని చెట్టు హరిత పత్రాలతో విజయకేతనాలు ఎగరేస్తున్నట్టున్నాయి. నడక శ్రమే అయినా..అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా వున్నా కళ్ళ ముందుపరుచుకున్న ప్రకృతి సౌందర్యం శ్రమను తెలియనివ్వడం లేదు. కొండమీది నుండి సన్నగా జారే 'నీటిపోయ'గలగలలతో...దూరంగా కొండ లోయల్లోంచి, పొలాలలోంచి గాల్లో తేలియాడుతూ సవర పడుచుల 'ఉడుపుల పాట'. అద్భుత సంగీతమై నావెంటే వస్తున్నది. ఎక్కడో...చెట్ల గుబురుల్లో నెమళ్ళ అరుపులు."[134]

రచయిత ఎ.విద్యాసాగర్ 'ఇటు.....కిన్నెరసాని అటు...కిన్నెరసాని' కథను ఈ సంభాషణతో ప్రారంభించారు. "పీ.వో.గారూ, పీ.వో గారూ, అమ్మ ఆఫీసు కెళుతున్నది. నిన్ను లెమ్మంటుంది. అంటూ మూడున్నర్ర సంవత్సరాల మా పాప నీహారిక లేపడంతో లేచాను. ఆఫీసుకు వెళ్లే వేళ దాకా పడుకున్నానా? అని ఆశ్చర్యపోయాను. యింతలో మా శ్రీమతి వచ్చి నిద్రపోయిందా లేక యింకా కలలు కనడం మిగిలిపోయిందా అనడంతో సిగ్గేసింది నాకు. ఉదయాన్నే యింటి చుట్టూ ఉండే

గిరిజనుల కోసం ఆరు గంటలకే లేవడం అలవాటయిన నేను ఈ రోజు యిప్పటి దాకా ఎలా పడుకున్నావా అనుకుంటూనే, 'టైమెంతైందని' అడిగాను"[135]

'రోడ్డుమీద లాంచీ!ఆకాశవాణి నందిగామ!!' కథను రచయిత ఇలా ప్రారంభించారు. నందిగామ ఎక్కడిదైనా అక్కడ రేడియో స్టేషను లేదే అని సందేహడ్తున్నారా?అసలు విషయమంతా అందులోనే ఉంది"[136]

'మనలోమాట' కథను రచయిత ఇలా ప్రారంభించారు. "పాలవంచ ఐ.టి.డి.ఎ.ప్రాజెక్టు అధికారిగా ఛార్జి తీసుకొని రెండు నెలలు కూడా కాలేదు. అంతా కొత్త కొత్తగానే ఉంది. ఒక్క పక్క పచ్చగా వాన జల్లులతో పలకరిస్తూ ఉండే చెట్లూ, దూరంగా నీలిరంగులో అందాలు చిమ్ముతూ ఆకాశంతో మాట్లాడుతున్నాట్టున్న కొండలు ఎటుచూసినా నీళ్ళు ఒళ్లంతా తడిసి ఆరుతున్న దారులు గలగలపారే వాగులూ, వంకలు, గ్రామాల్లో ఏపుగా మొగ్గ తొడుగుతున్న మామిడీ, జీడిమామిడి చెట్లు యివి మాత్రమే పరిచయమైనట్లుగా అనిపిస్తున్నాయి"[137]

'ఇద్దరుండాల సారూ' కథను రచయిత ఈ సంభాషణతో ప్రారంభించారు. "సార్,జూన్ యిరవయ్యో తారీఖు మంచిరోజట అంటూ ఆగిపోయాడు నాగేశ్వరరావు. దేనికి అన్నానేను. భూమి పంచడానికి సార్. అంటే నేను పైడిగూడెం తప్పకుండా రావాలి అని పరోక్షంగా చెప్తున్నారన్నమాట అన్నానేనను."[138]

'కోయకన్నె' కథను రచయిత ఈ సంభాషణతోనే ప్రారంభించారు."సాయంత్రం నాలుగున్నర గంటలై ఉంటుందనుకుంటాను. ఓ గంట కిందటే క్యాంపు నుండి వచ్చి భోంచేసి అలా తీరిగ్గా క్యాంపు ఆఫీసులో కూర్చున్నాను టపాల్ తిరగవేస్తూ, సార్, నా భర్తను నాకు దక్కించండి సార్ అంటూ దాదాపు 30 ఏళ్లున్న ఓ సత్రీ వచ్చింది. నేను పూర్తిగా అయోమయంలో పడిపోయాను. ఇంతవరకూ కోయలూ, లంబాడీలు, కెండరెడ్లూ రకరకాల సమస్యలను నాకు చెప్పడం విన్నాను. కానీ ఓ స్త్రీ నా భర్తను నాకు దక్కించమనడం యిదే మొదటిసారి. తనను చూస్తే గిరిజన స్త్రీలా లేదు. మగి గిరిజన సంక్షేమం కోసం పని చేసే నేను తన భర్తను రక్షించడమేమిటనుకొంటూ....."[139]

'కూసున్న కొమ్మ కొట్టుకుంటమా..సారూ?' కథను రచయిత ఈ ప్రకృతి వర్ణనతో ప్రారంభం చేశారు. "శీతాకోలం సాయంత్రం. యింకా చీకటి పడలేదు. చింతూరు-వరరామచంద్రపురం రోడ్డు మీద జీపులో వెళ్తున్నాను.మట్టి రోడ్డు. రోడ్డుకు యిరుప్రక్కలా చిన్నచిన్న పొదలు. కొంచెం లోపలకి వందలకొద్దీ నరికేసిన చెట్ల మొదళ్లు. కాస్తంత చలిచలిగా వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది. దారి పక్కన ఎకరాలకొద్దీ చాల ఏపుగాపెగిరిన నల్లమద్ది గుబురుపొదలు గాలికి తలలూపుతున్నాయి..." [140]

'చీకటిమండలం' కథను రచయిత ఈ ప్రకృతి వర్ణనతోనే ప్రారంభించారు. "వర్షాకాలం. వాగులు పొంగే రోజులు. దట్టమాన అడవి. ఆ అడవి మధ్య వళ్లంతా తడిసిన కాలిబాటలు. ఏవో ఒకటి రెండు మాత్రమే జీపు వెళ్లగలిగేంత విశాలంగా ఉన్నాయి. దారి కిరుపక్కలా చాలా ఎత్తుగా పెరిగిన చెట్లూ. ఆ చెట్ల మొదళ్ల నుంచి పెరిగి దారికడ్డంగా అల్లుకుంటున్న పొదలు. వీటిని నెట్టుకుంటూ జీపు ముందుకుపోతుంది...."[141]

'నా మొకం మళ్లొచ్చింది సారూ!' కథను రచయిత ఇలా ప్రారంభించారు. "పాలవంచ మండలంలోని ఉలవనూరు గిరిజన సదస్సులో ముఖంపై కొంచెం మొర్రి ఉన్న ఓ సలతన్ని చూడగానే యితను అర్నెల కిందట ఎలుగ్గొడ్డు గొట్టిందని అర్థరాత్రి వచ్చిన ముసలతను కాదు గదా అని నేను అనుకుంటుండగా తాను మోనంగా నా దగ్గరకొచ్చి ....."[142]

'సావుకర్చు' కథను రచయిత ఇలా ప్రారంభించారు. "కరెంటు తంబామ్మీద ఎవలో చుట్ట కాలుతున్నట్టగ ఎర్రగ రంగమ్మిరపకాయ నాగ ఎలుగెలిగి పోతుంది. కరెంటుబుడ్డీ....."[143]

సువర్ణముఖి 'అన్నలొస్తున్నారు' కథను ప్రకృతి వర్ణనతో ప్రారంభించారు. "చంద్రుడు వట్టిగెడ్డ అంచునున్న తుప్పల్లోకి దిగుతున్నాడు. సూర్యుడు రావడానికి ముస్తాబవుతున్నాడు. పెద్దొలస కోడి కూసింది."[144]

'మళ్ళీ నచ్చలైట్లు' కథను రచయిత సువర్ణముఖి ఈ ప్రకృతి వర్ణనతో ప్రారంభించారు. "హోరెత్తి స్థింభించిన సముద్రపు అలల్లాగ కొండలు పరుచుకోనున్నాయి. చలికాలంలో నీటిలో దించిన పందుల్లాగ ఒకదానిమీద ఒకటిగా కొండలు కనబడుతున్నాయి. కొండలన్నీ మొండిబారి పోయి బిడ్డల్ని పోగొట్టుకున్న తల్లుల్లాగ అడ్డాలు జాపి కూకున్నాయి..."[145]

'సుక్కి' కథను రచయిత సువర్ణముఖి ప్రకృతి వర్ణనతో ప్రారంభించారు. "చిన్న దోమకాటుల్లాగ సినుకులు పడతన్నయ్. యమకల నుంచి అలాగే నిలిపి పడతన్నయ్ కొండగొర్రి కురమయ్య – ఊష్టంలాగ.వేసవి సినుకు పిచ్చోడి చేతిలో రాయిలాటివి. మరోసిటంపోతే రోలు బద్దలుకొట్టిన ఎండెక్కిపోద్ది...కోటేసిగాడి టక్కుల ఊష్టంలాగ... మేగాలన్నీ మేతకు దిగినాయి. దూది కుప్పల్లాగ ఆకాశాన్ని పెనవేసుకొనే ఉన్నాయి. ..."[146]

'కొండపందికొక్కు' కథను వంగపండు ఇలా ప్రారంభించారు."అన్నిగాడుశ్రీకాకుళం కొండల్లో ఒక సిన్న కొండగుడిశలో వుంటున్నాడు. ఆడు, ఆడి పెళ్ళం పిల్లలూ కలిసి ఎగువుని కొండమీద – పోడు భూమిని కొత్తగా సాగుజేస్తుననారు....."[147]

'వరదలలో నాగారం' కథను రచయిత ఈ సంభాషణతోనే ప్రారంభించారు. "రెణ్ణెల్ల సెలవులో ఉన్న నన్ను ఏటూరు నాగారం ఐ.టి.డి.ఎ.లో పని చేయడానికి రమ్మని అక్కడ ప్రాజెక్టు ఆఫీసరు

(తర్వాత ఆదిలాబాదు కలెక్టరు) శ్రీచావలి వెంకట శివరామకృష్ణ శర్మగారు ఆహ్వానించారు. మేమిద్దరం గతంలో ఆదిలాబాదు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలో కలసి పనిచేశాం. .."[148]

4.6. కథా ముగింపు

'రక్తపింజె'ర కథను రచయిత సాహు ఇలా ముగించారు. "పొరకలసార్లను మీరు దాత్తండ్లు. మీ అందర్ని తుపాకుల పేల్చి చంపుతాం. అని బెదిరించారు....గుడిసెలు తొక్కి, కుండలు తొక్కి, బొబ్బలేసి, చిచిల నెత్తుర్లు కారంగా అందరిని కొట్టి యమలోకాన్ని సృష్టించి చివరకు కొందరికి పగ్గాలు కట్టి పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చారు. అందులో శీతడ వున్నాడు...శీతృబిడ్డ వెంటబడ్డది. డోబి భార్య గుంజుకుపోయింది...ఇప్పుడు వాళ్ళ కళ్ళల్లో జ్వరంతో పనికిపోతున్న బొజ్జ కమిలిపోయిన ఒళ్ళు, ఇప్పుడు వాళ్ళ కళ్ళల్లో వందల సంవత్సరాలు యమబాధలు, గాయాలు, మచ్చలు, ఇప్పుడు వాళ్ళ కళ్ళల్లో పోలీసులు చేసిన దౌర్జన్యం రేపిన కోపం"[149] ఈ ముగింపు నిజానికి ముగింపుకాదు. తర్వాతి కర్తవ్యానికి ప్రారంభం అని చెప్పవచ్చు.

'అడవిలో వెన్నెల' కథను రచయిత ఇలా ముగించారు. "ఏసు కూర్చున్న కాడి నుంచి వచ్చి లేచి అన్నల పక్కన వచ్చి చేరాడు. ఎగాదిగా చూశాడు. చేతిలోని తుపాకీ చూశాడు. ఆశ్చర్యంగా అలాగే చూస్తున్నారు. కమాండర్ పలకరింపుగా చిరునవ్వు వన్నాడు...ఆ నవ్వుతో ఏసు బెరికితనం కొంత తగ్గింది. ఇదేంటిది అసక్తిగా అడిగాడు... 'తుపాకీ'అన్నాడు కమాండర్. చూడముచ్చటగా చూపాడు. లక్కింబాయి, మోతీ అసక్తిగా పక్కన చేరారు. ఒక్కొరొక్కరు అందరు వాటిని స్పర్శించి, యిటూ, అటూ తిప్పి చూసి ఆనందపడిపోయారు....ఎంతో రాత్రిదాకా ఏదో ఒకటి మాట్లాడుతునే వున్నారు..అడవిగాచిన వెన్నెల ఆకాశాన్నికప్పేసిన వృక్షాల్ని చీల్చుకొచ్చి అడివంతా పరుచుకొంటోంది. ఆ వెన్నెల్లో గూడెంలోని గుడిసెలన్నీ తడుస్తున్నాయి. దారి దొరికినట్లనిపించిన ఏసు వింత వింత ఊహలతో ఆ రాత్రంతా నిద్రపోలేదు."[150] ఈ కథ కూడా నిజానికి ముగింపు కాదు. అది సామాజిక ఉద్యమాల విస్తరణ ప్రారంభాన్ని తెలియజేస్తుందని చెప్పవచ్చు. అంతేగాక ఇంకా ఈ ముగింపు లక్ష్యాన్ని తెలియజేస్తూ, కర్తవ్యాన్ని బోధిస్తుంది.

'తుడుం'ఈ కథా ముగింపును రచయిత అల్లంరాజయ్య ఆదివాసీలు ఉద్యమిస్తూ, పోలీసులను ఎదిరించడానికి వెంటనే అందరూ జమ కావడానికి తుడుం కొట్టి ఎలా పిల్చుకోవాలో హనుమంతరావు పాత్రద్వారా చెప్తూ ఇంద్రవెల్లి, ఎర్రజెండా, పొరకలసార్లను గుర్తు చేసుకుంటూ "మరట్ బాండ్ పియ్యానా (మనమే తుపాకి పట్టలే), మావారాజ్జెం వాయానా (మనరాజ్జెం రావాలె), మనకు సుఖం మందానా (మనకు సుఖం దక్కాలే) అని అరుస్తూ, నినదిస్తూ జనం ఎవరి గూడాల్లోకి

వారు వెళ్ళిపోతున్నారు.చిన్ని ఒంటరి తనాన్ని పారదోలడానికి కాసేపు రేలా..రేలా..పోడుతోందు."[151] ఇలా ముగుస్తుంగి ఈ కథ.

'గెరిల్లా' కథను పి.చంద్ ఇలా ముగించారు. "అంతవరకు గిన్నెను చేతితో పట్టుకున్న కామ్రేడ్ ఎండిన ఆకులను చుట్టగా మల్చి నెత్తిమీద పెట్టుకున్నాడు... కమాండరు చుట్టూ కలియ జూసిండు. చాలా దూరము వచ్చామని గ్రహించిండు...ఇప్పటికే శత్రువు తిరుగు ప్రయాణం సాగించుతుంటాడని నిర్ధారించుకొన్నాడు. సెంట్రీ డ్యూటీ మీదకెక్కిన కామ్రేడ్ సెలయేటి గట్టుమీద తుప్పల మధ్య తనకు అనువైన స్థలం నుంది చీకట్లను చీల్చుకుంటు చూస్తుండి పోయిండు....చల్లటి ఇసుకలో కూలబడి పోయిన మిగతా కామ్రేడ్స్ లో ఆకలి, దప్పిక, నీరసం ఒకదానిక ఒకటి పోటీ పడుతున్నాయి. ఆ చల్లటి ఇసుకలో దొర్లిపోయిన గింజలను చేతులతో తడిమి ఒక్కొక్క గింజనే గిన్నెలో వేస్తున్నాడు"[152]. గెరిల్లా దళాల జీవితాన్ని, వారు ఎదుర్కొన్న నిర్బంధాలు, ఆకలి, నిద్ర, రక్షణ జాగ్రత్తలు ఎలా వుంటాయో చిత్రిస్తూ కథను ముగించారు.

'గాయం' కథను రచయిత మల్లిపురమ జగదీశ్ ఇలా ముగించారు. నడుస్తున్నారు. పొద్దుకొండ వెనక్కి జారిపోతుంది.దారి సన్నని కాలిబాట...పాపిట తీసినట్టు.మసక చీకటి కమ్ము కుంటూ ఆలోచనల్లో పరధ్యానంగా నడుస్తున్న మిలంతి...కాలిబాట వరసల్లో వెనకగా, ఏమైందో.. 'అమ్మో' అని కేక వినిపించింది. ఒకళ్ళ మీద ఒకళ్ళుగా తన మీద పడిపోతుంటే పక్కనే వున్నచెట్టు కొమ్మని పట్టుతుంది. కిందికి చూస్తే...లోయ, చీకటి. ఓళ్ళు ఝుల్లుమంది. ఎంత అపాయం తప్పింది.?!"[153]మత మార్పిడి ఆచారాలను ఎలా కూలుస్తున్నాయో, వాటికి బలైనవారి నుండి ఎలా తప్పించుకోవాల్సిన పరిస్థితి వుందో తెలుసుతూ ఈ కథని రచయిత ముగించారు.

'కలలు కాలుతున్న వాసన' కథని రచయిత ఇలా ముగించారు. "ఇదొక భూతంలా తయారయ్యింది, వాసు జేబులోంచి సీసాని తీసి టీవీకేసి కొట్టేను. మా బతుకుల్లోని నిజమైన ఆనందాన్ని హరించడానికి తయారయ్యేయి ఇవన్నీ. గడపలోని బండిని విసురుగా తన్నేను. పక్కనే కుంపటి మీద పడిందది. భగ్గున మంటలు లేచాయి, మంటలు.మంటలు..మంటలు..నాకు మైకం కమ్ముకొస్తున్నట్టు నాకు..ఏదో...అయి...పో...తొంది..."[154] సుఖాలవేటలో మనిషి మృగమైపోతున్నాడని, అతని జీవితం మంటల పాలవుతుందని తెపులుతూ రచయిత ఈ కథను ముగించారు.

'కొండఫలం' కథను రచయిత్రి ఇలా ముగించారు. "ఆ రాత్రి ఆమె నన్నుఇంకేమీ ప్రశ్నించలేదు. తెలతెలవారుతుండగా నిద్ర లేపింది. రాత్రి చాలా ఆలస్యంగా నిద్ర పట్టిందట. ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత నిద్రట,ఆ నిద్ర. 'నాకు ఈ రోజు ఆ ఆడవాళ్ళకుని చూపించు. నేను వాళ్ళందరి కోసం ఏదో ఒకటి చేయాలని నిశ్చయించుకున్నాను. ఇంక చదివిన చదువూ, రాతకోతలూ పక్కన

పెడుతున్నాను'అంది. పద్మిని స్థిర నిశ్చయశక్తి నాకు తెలుసు. ఈ ఉదయం ఎంతో బావుంది అనిపించింది."[155]చదువుకున్నవారు గిరిజనులకు ఎంతోకొంత సహాయం అందించాలని తెలియజేస్తుంది.

'పొటెత్తిన జనసంద్రం' కథను రచయిత ఇలా ముగించారు. ఇది ముగింపు కాదు. అధికారుల, మంత్రులు మొదలైన వారిపై తిరుగుబాటుగా చెప్పవచ్చు. "పాట రౌద్రరూపం తీసుకుంది. భీకరంగా డప్పులూ డోళ్ళూ మోగుతున్నయ్ – రక్తం ఉరకలెత్తుతున్నది. పాట పొటెత్తిన గోదావరైంది. పొటెత్తిన జన ప్రవాహాన్ని చూసి హడలెత్తిపోయారు అధికారులూ, మంత్రలూ, వెంట వచ్చిన తుపాకులూ, రైఫిళ్లూ మూగపోయాయి."[156]

దిలావర్ 'అరణ్యరోదన' కథను ఇలా ముగించారు. "నిరంతర పోరాటం గిరిజనుల జీవన శైలి. ఆకలితో పోరాటం ఆకలిగొన్న మృగాలతో పోరాటం, మృగాలలాంటి నాగరికులతో పోరాటం, అరణ్య గర్భంలోని చాకటి కుహరంలో గిరిజనుల జీవనశైలి ఒక వెన్నెల ! ఆ వెన్నెల ...అడవిగాచిన వెన్నెల కానున్నదా..? ఏజెన్సీ ప్రాంతం నుండి గిరిజనులను మైదాన ప్రాంతాలకు తరలిస్తే వాళ్ళ బతుకులు ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక విషవలయాల్లో చిక్కుకుంటాయో లీలామాత్రంగా నా కళ్ళకు కట్టినట్టయి కంపరంతో వణికిపోయాను. భవిష్యత్ జీవన సంగీతం విషాధమయం కాకుండాలంటే వర్తమాన కర్తవ్యంపై తీవ్రంగా దృష్టి సారించక తప్పదు."[157] గిరిజనుల జీవితాలు విషాదమయం కాకుండా ఉండాలంటే వర్తమాన కర్తవ్యాల గురించి ఆలోచించాలని తెలియజేస్తూ కథను రచయిత ముగించారు.

'బిగిసిన ఆ పిడికెళ్లు' కథను రచయిత ఇలా ముగించారు. "సరే అట్లనేకానివ్వండి. ఏది ఏమైనా మీ భూములు మాకు దక్కేదాకా మీతోపాటు ఎంత దూరమైనా వస్తాం. పిడికిళ్ళు బిగించిన చేతులను పైకెత్తుతూ తమ తిరుగులేని నిర్ణయాన్ని ప్రకటించారు గిరిజన యువకులంతా. వాళ్ళ మధ్య మళ్లీ చీలిక తెచ్చి, తప్పుడు కేసులు బనాయించి, బెదరేసి ఎలా లొంగదీసుకోవాలా అని ఆలోచిస్తున్నారు అచ్యుతరామయ్య, యోగిరావులు."[158] ఐక్యమైనగిరిజనులను షావుకార్లు కలిసికట్టుగా ఉండనీయక వారిని వేరు చేసి గెలుపు సాధించాలనుకోవడం వారి దోపిడీ వ్యవస్థకు ప్రతీకగా రచయిత ముగించారు.

'బతుకాకు' కథను రచయిత ఇలా ముగించారు. "అమ్మి పెమాదాలు మనకి కొత్తేటి! మా అయ్య పాలేరుగా వుంతప్పుడు బుగతోరి పొలానికి నీరు కచ్చడానికి ఎల్లెడు ఎవకుల నెగిసి; ఎలుగుబంటి కొట్టీసింది. అలగని పాలేరు సెయ్యడం మానిసినాడా? మా యత్త పొయ్యిలోకి కంపలేరడాకెల్లి పురుగు ముట్టి మంచం పట్టీసింది. అలగని కంపల కెల్లడం మానిసినామా ? బిర్జీ పని కెల్లి రైలు కమమ్ లెత్తుతుండగా నా కాలు మీద పడిపోయింది. నాల్రోజులు తొంగోని మళ్లీ పనికెల్లనేదా ?

మానిగిరోడు కన్నడేతైనాడు...ముసురు బెట్టి వర్సం దారగట్టితే బక్కలిప్పడానికెల్లి పిడుగుబడి సచ్చినాడు. అలగని వానలో కెల్లడం మానీగలమా.....పెదోడి బతుకే పెమాదం. పెమాదాలకి జడిత్తే బతకలేం. పేదరికమూ, పెమాదమూ నేస్తరికం గట్టినాయి గావాల! వొకటి పోతేగాని, మరోకటి వొదల్దు. అంతదాక, పెమాదాల్తోటి పందెమేసి బతికీడమే మనకి మిగిలిన తోవ!"[159]గిరిజనులకు ప్రమాదాలు లేనిదే జీవితం లేదనీ, అవి వారిని వెనంటే ఉంటాయని తెలియజేశారు.

'కోయకన్నె' కథను రచయిత అమాయకులైన గిరిజన కోయకన్నెలు మోసగించబడడం తొందరగా పోవాలని కోరుకుంటూ ముగించారు. "ఒక స్త్రీ మోసపోతే పది వేలరూపాయలు ఆ అన్యాయాన్ని అరికట్టగలవా? ప్రభుత్వోద్యోగిగా పని చేస్తున్నాడు గైబట్టి బాలకృష్ణను ఎంతో కొంత శిక్షించగలిగాం. కానీ గిరిజనేతరుల చేతిలో కేవలం ఒకనాటి సుఖం కోసం నలిగిపోయే అమాయకులైన కోయకన్నెల గతేమిటి? గిరిజన ప్రాంతంలో భూమి సంపాదించడం కోసం కోయ స్త్రీలను పెళ్లాడినట్టు నటించి, తన చేత అరుగాలం కష్టం చేయించి, యింట్లో పని మనిషికి మించి చూడబడని కోయకన్నెల గతేమిటి?.....అయినా ఎప్పుడు పోతుందో కదా ఆత్మత్యాగానికి కారణంయ్యే ఆదిమ సమాజంలో యీ అమాయకత్వం."[160]

'బెడ్డశిస్తు' కథను రచయిత ఉద్యమ నేపథ్యంలో అన్నలు గిరిజన గూడెం ప్రజలకు అండగావుండి విప్లవ ఉద్యామాలలో షావుకార్లకు ఎదురుతిరగాలంటూ ముగించారు. "మల్లొచ్చినావంతే నీ పెల్లం పిల్లల్ని కానవు. మొఖలింగం ఈ మాట లనేసి మునకాలు కర్ర బూమిమేసి కొట్టాడు. ఈ భూమి నాది అన్నట్టుగుంది ఆ కొట్టడం. సావుకారి ఒక్కొక్క అడుగు భూమి మీద నుంచి తీస్తుంటే కాల్లకిందనున్న గడ్డి పరకలు లేచి కొనలు దులుపుకుంటున్నాయి."[161]

'అన్నలొస్తున్నారు' కథను రచయిత సువర్ణముఖి కథను ఇలా ముగించారు." తెల్లారింది. గూడెం అంతా ఓవార్త భగ్గుమంది. ఉద్దానం మందసా దగ్గర అన్నలు ఓ భూస్వామిని చంపేశారని, రణస్థలంలో సారారేట్లు తగ్గించారనీ, ఆదయ్య కొడుకు సత్తయ్య తేలిగ్గా నిట్టూర్చాడు. మందసానుంచి మొండెంఖల్లు ఎంత దూరం వుందనీ –అన్నలు తప్పకిటొచ్చేత్తారిక అనుకొన్నాడు. వెచ్చటి సూర్యుడికాంతి గూడెం నిండా పరుచుకొని చీకట్లను పారద్రోలుతోందప్పుడు."[162] దోపిడీ, దౌర్జన్యం నుండి గిరిజనుల విముక్తికోసం అన్నలొచ్చారు అని రచయిత ముగింపు పలికారు.

'సుక్కి' కథ ముగింపు షావుకార్లకు, గిరిజనులను మోసం చేసేవారికి గొడ్డలిపెట్టు లాంటిది. ఎంతగా గిరిజనులకు అన్యాయం చేస్తే అంతగా వారు అన్నలచే శిక్షించబడతారని తెలియజేసే టట్టుగా ముంగిపు పలికారు రచయిత. "ఎల్లంగు వెలిపోయిన కొన్నాళ్ల తర్వాత ఓ సాంయంత్రం గూడలో ఒకటే గుసగుస. బ్రిడ్జి కాంట్రాక్టర్ ని ఎవులో చంపేశారట. ఎండియ్యకు సంగం తీర్మామం

గుర్తొచ్చింది. మొహంలో ప్రశాంతత. అడ్డయ్యకి వార్త తెలిసింది. సుక్కి మొహం వైపు చూసాడు!.. సుక్కి నుదుటిపై బొట్టు మెరుస్తుంది. అడ్డయ్యకి తిండి తినకుండానే ప్రశాంతమైన రెండు నెలల నిద్ర ముంచుకొచ్చింది. కురవయ్య ఊష్టం వదిలేసినట్లు హుషారుగా పాతకత మొదలెట్టాడు."[163]

'యాడి' కథ ముగింపు రచయిత ఇలా ముగించారు. "విమల చేతిలోంచి ఆ కాయితాన్ని లాక్కుని సంచిలో దోపుకొని గుండెల కదుముకుని గోడకానుకుని నిలబడింది బెక్కుతూ జానకమ్మ గొణుక్కుంటూ వెళ్ళిపోయింది. ఆ గది నిశ్శబ్దంగా మారింది ఒక్క చిట్టి వెక్కిళ్ళ రాగం తప్ప . ఆ గారంలో తల్లికోసం...తన తండాకోసం... ఆ మట్టివాసన కోసం... ఓ పసిహృదయపు వేదన విన్పించింది. విమల నిర్ణయం చేస్కున్నదానిలా..చిట్టీ.. నీ బట్టలన్నీ సంచిలో సర్దుకోవే. మీ యాడీ దగ్గరకి పోదాం..ఇప్పుడే అంది చిట్టి తల నిమురుతూ. చిట్టి కళ్లల్లో వేయి మెరుపులు, వెలుగులు నిండాయి. చిట్టి... ఏడుస్తూనే నవ్వింది వర్షిస్తున్నాకాశం ఇంద్రధనస్సును సృష్టించినట్లు. చిట్టి నవ్వింది. మళ్ళీ నవ్వింది....యాడిని గుండెలనిండా అనుభూతిస్తూ....."[164] చిన్న పిల్లలను తల్లి నుండి విడగొట్ట కూడదని తెలియజేస్తూ ముగించారు.

'తండ్రి' కథను రచయిత ఇలా ముగించారు. "ప్రొఫెసరు రత్నం రిటైరు అవతున్న రోజు భార్య ఇద్దరు పిల్లలతో వచ్చిన కలెక్టర్ ఆంజనేయులు రత్నం కాళ్ళమీదుపడి ఏడుస్తూ నాతండ్రీ నా తండ్రీ! మా తండ్రీ! మా దేవుడా! నీ దయకు రిటైర్మెంటు లేదు అంటూనే ఉన్నాడు. "[165] గిరిజనులపై గిరిజనేతరులు చూపే దయ వల్ల గిరిజనులు ఉన్నత స్థితికి వస్తారని తెలియజేస్తూ ముగించారు రచయిత.

పై విధంగా గిరిజన కథలలో శిల్పవైవిధ్యం కనిపిస్తుంది.

పాదసూచికలు

1. దక్షిణామూర్తి, పోరంకి .కథానిక స్వరూప స్వభావాలు,1988, పుట. 304
2. శివశంకర్, పాపినేని. సాహిత్యం- మౌలిక భావనలు,1996, పు.79
3. శ్రీలక్ష్మీ,తాళ్ళ. మునిపల్లె రాజు కథలు- మానవ సంబంధాలు,1996,పుట.132
4. నవీన్, అంపశయ్య .కథావార్షిక 2003, పుట. 13
5. వీరభద్రయ్య, ముదిగొండ.విమర్శ మౌలిక లక్షణాలు,1990,పుట.5
6. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. కథాశిల్పం,1995, పుట.53
7. లక్ష్మీ నారాయణ, ఉమ్మేతల.గోపీచంద్ కథానికలు-వ్యాసాలు, 1989,పుట.222
8. నవీన్, అంపశయ్య. కథవార్షిక, 2003,పుట.15
9. అనసూయ, పద్దం .మూగబోయిన శబ్దం, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.307
10. జగదీష్, మల్లిపురం. పొరలు, గాయం (కొండకథలు) 2008, పుట.1
11. భాగ్యలక్ష్మి, గోపి .జంగుబాయి,ఇప్పపూలు గిరిజన సంచార తెగలు,2009, పుట.121
12. విద్యాసాగర్, ఎ.కొండకు కట్టెలు మొయ్యమంటరా...సారూ? భద్రాచలం మన్నెం కతలు,1993, పుట.141
13. వీరలక్ష్మీదేవి, వాడ్రేవు .కొండఫలం. ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.147
14. సాహు,కన్నీటి కథ – నీటికథ, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.18
15. రాములు, బి.ఎస్.అడవిలో వెన్నెల,అడవిలో వెన్నెల, 1985, పుట.124,125
16. దివాలర్,అరణ్యరోదన, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.257
17. తిరుపతి నాయక్, భూక్యా .కాక్లా, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు , 2009, పుట.282
18. గౌరునాయుడు, గంటేడ .కొండమల్లె, ఏటిపాట, 1997, పుట.92
19. గౌరునాయుడు, గంటేడ .రక్తాశ్రువు, ఏటిపాట,1997, పుట.130
20. విద్యాసాగర్, ఎ.ఇటూ.....కిన్నెరసాని అటూ.. కిన్నెరసాని,భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.1
21. విద్యాసాగర్,ఎ.రోడ్డుమీద లాంచీ! ఆకాశవాణినందిగామ!! భద్రాచలం మన్నెం కతలు,1993, పుట.9
22. విద్యాసాగర్, ఎ. మనలోమాట,భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.18
23. విద్యాసాగర్, ఎ.చెట్టుకింద ఆఫీసరు.,భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.27
24. విద్యాసాగర్, ఎ.ఇద్దరుండాల సారూ ,భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.46
25. విద్యాసాగర్, ఎ.భూమికోసం,భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.65

26. విద్యాసాగర్, ఎ.శాపలు దాగితే సెరువెండుద్దా.....సారూ,భద్రాచలం మన్నెంకతలు, 1993, పుట.72
27. విద్యాసాగర్, ఎ.కోయకన్నె,భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.86
28. విద్యాసాగర్,ఎ.కూసున్న కొమ్మకొట్టుకుంటమా..సారూ? భద్రాచలంమన్నెంకతలు,1993, పుట.97
29. విద్యాసాగర్, ఎ.చీకటి మండలం,భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.103
30. విద్యాసాగర్, ఎ. మొకం మల్లొచ్చింది సారూ!, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.124
31. ఫణికుమార్, వరదలలో నాగారం, గోదావరి గాథలు, 1989, పుట.1
32. ఫణికుమార్,నువ్ మంచిగుండు మామా, గోదావరి గాథలు 1989, పుట.6
33. ఫణికుమార్ ,చింతాసాలక్క,గోదావరి గాథలు, 1989, పుట.14
34. ఫణికుమార్,గోండ్వానా భీష్ముడు, గోదావరి గాథలు, 1989, పుట.25
35. ఫణికుమార్, రాజాసాబ్,గోదావరి గాథలు, 1989, పుట.32
36. ఫణికుమార్ ,రాకితల్లి,గోదావరి గాథలు, 1989, పుట. 76
37. దక్షిణామూర్తి, పోరంకి. కథానిక స్వరూప స్వభావాలు ,1988, పుట.360
38. సాహు,నిర్ణయం, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.51
39. చింతాదీక్షితులు ,చెంచురాణి., ఇప్పపూలు గిరిజన సంచార తెగలు ,2009, పుట.16
40. సాహు ,రక్తపింజెర,అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.30
41. కరుణకుమార,512, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.27
42. సువర్ణముఖి,గోరపిట్ట, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.159
43. గౌరునాయుడు, గంటేడ. ఆర్తి,ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.176
44. శ్రీరామకవచం సాగర్ ,కలలోని వ్యక్తి,ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.191
45. సత్యవతి, కొండవీటి .గూడు, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.237
46. కాంతారావు, శిరంశెట్టి. బిగిసిన ఆ పిడికిళ్లు,ఇప్పపూలు గిరిజన సంచార తెగలు ,2009, పుట.273
47. జగదీశ్ , మల్లిపురం .దారి,ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.291
48. విద్యాసాగర్, పి. దాడి,ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.300
49. గౌరునాయుడు, గంటేడ. బతుకాకు, ఏటిపాట, 1997, పుట.100
50. గౌరునాయుడు, గంటేడ. రాగాల చెట్టు, ఏటిపాట, 1997, పుట.118
51. సువర్ణముఖి, సావుకర్చు, సువర్ణముఖి కథలు, 1996, పుట.2
52. సువర్ణముఖి, తగువులు,సువర్ణముఖి కథలు, 1996, పుట.9

53. సువర్ణముఖి, బెడ్డశిస్తు, సువర్ణముఖి కథలు, 1996, పుట.25

54. సువర్ణముఖి, అన్నలొస్తున్నారు, సువర్ణముఖి కథలు, 1996, పుట.74

55. వంగపండు , కొండపందికొక్కు, కథా కెరటాలు, 2001, పుట.2

56. గీతాంజలి, యూడి, బచ్చేదాని కథల సంపుటి, 2003, పుట.76

57. ఇనాక్ , కొలకలూరి. తండ్రికథ, కాకి కథల సంపుటి, 2009, పుట.118

58. సాహు ,పెళ్లికావాలి, అడవిలో వెన్నెల, 1985, పుట.21

59. జగదీశ్, మల్లిపురం. పొరలు, గాయం (కొండకథలు) 2008, పుట.6

60. జగదీశ్, మల్లిపురం. పొరలు, గాయం (కొండకథలు) 2008, పుట. 10

61. జగదీశ్, మల్లిపురం . గాయం కథ, గాయం (కొండకథలు) 2008, పుట.29

62. జగదీశ్, మల్లిపురం. గాయంకథ, గాయం (కొండకథలు) 2008, పుట.31

63. అప్పల్నాయుడు, ఎ.. అరణ్యపర్వం, పోడు-పోరు, 1988, పుట.101

64. వీరలక్ష్మీదేవి, వాడ్రేవు. కొండఫలం, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.157

65. శ్రీరామకవచం సాగర్, కలలోని వ్యక్తి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.191

66. దివాలర్, అరణ్యరోదన, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట. 266

67. విద్యాసాగర్ , ఎ.ప్రొఫెసర్ హేమండార్ఫ్, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.55

68. విద్యాసాగర్ , ఎ.నా మొకం మల్లొచ్చింది సారూ! , భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.124

69. మహాశ్వేతాదేవి , జీవితఖైదీ, శనీచరి, 1999, పుట.16

70. శివశంకర్, పాపినేని.(సంపా) కథ 2001-2002. పుట.225

71. రాజేంద్రరావు , గూడూరు. చెంచి , ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.10

72. సాహు , రక్తపింజెర, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.30

73. రాములు, బి.ఎస్. అడవిలో వెన్నెల, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.31

74. భట్టాచార్య , కాంతితుషార. గంగజిమ్మ, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.79

75. రాజేంద్రరావు, గూడూరు. చెంచి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.1

76. కరుణకుమార, 512., ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.29

77. విద్యాసాగర్, ఎ. చీకటి మండలం, భద్రాచలం మన్నెం కతలు. 1993, పుట.138

78. రాజేంద్రరావు, గూడూరు. చెంచి , ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.1

79.. చింతాదీక్షితులు , చెంచురాణి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.14

80. జగదీష్, మల్లిపురం. గాయంకథ, గాయం (కొండకథలు) 2008, పుట.26

81. సాహు ,కన్నీటి కథ-నీటికథ, , అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.19

82. అప్పల్నాయుడు , ఎ.అరణ్యపర్వం, పోడు-పోరు, 1988, పుట.100

83. సాహు, జెండాకథ, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.41

84. రాములు, బి.ఎస్. అడవిలో వెన్నెల, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.59

85. భట్టాచార్య, కాంతితుషార. గంగజిమ్మ, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.122

86. సాహు, రక్తపింజెర, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.28

87. సువర్ణముఖి, బెడ్డశిస్తు, సువర్ణముఖి కథలు, 1996, పుట.25

88. భాగ్యలక్ష్మి, గోపి. జంగుబాయి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.123

89. భాగ్యలక్ష్మి, గోపి .జంగుబాయి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.125

90. గౌరునాయుడు, గంటేడ .ఆర్తి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.180

91. జంగయ్య , బోయ.ఇప్పపూలు, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.208

92. జీవన్ ,పోటెత్తిన జనసంద్రం, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.226

93. దివాలర్, అరణ్యరోదన, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.261

94. కాంతారావు , శిరంశెట్టి. బిగిసిన ఆ పిడికిళ్లు, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.271

95. జగదీశ్ ,మల్లిపురం. దారి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.291

96. గౌరునాయుడు, గంటేడ. కొండమల్లె, ఏటిపాట, 1997, పుట.92

97. గౌరునాయుడు, గంటేడ. బతుకాకు, ఏటిపాట, 1997, పుట.100

98. గౌరునాయుడు, గంటేడ. రాగాల చెట్టు, ఏటిపాట, 1997, పుట.118

99. గౌరునాయుడు, గంటేడ. రక్తాశ్రువు , ఏటిపాట, 1997, పుట.130

100. విద్యాసాగర్, ఎ. చెట్టుకింద ఆఫీసు, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.25

101. విద్యాసాగర్,ఎ.కూసున్న కొమ్మ కొట్టుకుంటమా..సారూ?భద్రాచలంమన్నెంకతలు,1993 పుట.95

102. విద్యాసాగర్, ఎ. చీకటి మండలం, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.103

103. సువర్ణముఖి , సావుకర్చు, సువర్ణముఖి కథలు, 1996, పుట.1

104. సువర్ణముఖి ,బెడ్డ శిస్తు, సువర్ణముఖి కథలు, 1996, పుట.25

105. సువర్ణముఖి ,అన్నలొస్తున్నారు, సువర్ణముఖి కథలు, 1996, పుట.74

106. సువర్ణముఖి ,అన్నలొస్తున్నారు, సువర్ణముఖి కథలు, 1996, పుట.74

107. సువర్ణముఖి ,సుక్కి, సువర్ణముఖి కథలు, 1996, పుట.87

108. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. కథాశిల్పం,1995,పుట.24

109. రవికుమార్,దార్ల. అరవింద కథలు – పరిశీలన,2000,పుట.58

110. దక్షిణామూర్తి, పోరంకి.కథానిక స్వరూప స్వభావాలు,1988.పుట.404

111. సాహు,కన్నీటికథ –నీటికథ, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.20

112. సాహు,అయిదు రూపాయలు కథ,అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.24

113. జగదీశ్,మల్లిపురం.గాయంకథ, గాయం(కొండకథలు) 2008, పుట.37

114. రాజయ్య, అల్లం. తుడుం, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.85

115. జగదీశ్, మల్లిపురం. గాయంకథ, గాయం (కొండకథలు) 2008, పుట.26

116. జంగు,రగల్ జెండా మైసివాకట్ , అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.97

117. చంద్, పి. గెరిల్లా, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.138

118. జగదీశ్, మల్లిపురం, కలలు కాలుతున్న వాసన, గాయం (కొండకథలు) 2008, పుట.16

119. అప్పల్నాయుడు, ఎ.అరణ్యపర్వం, పోడు-పోరు, 1988, పుట.97

120. భాగ్యలక్ష్మి, గోపి, జంగుబాయి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.121

121. విద్యాసాగర్,ఎ.కొండకుకట్టెలుమొయ్యమంటరా...సారూ? ఇప్పపూలు గిరిజనసంచారతెగలు 2009, పుట.141

122. వీరలక్ష్మీదేవి, వాడ్రేవు. కొండఫలం, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.147

123. జీవన్, పోటెత్తిన జనసంద్రం, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు , 2009, పుట.226

124. సత్యవతి, కొండవీటి. గూడు,ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.237

125. దిలావర్, అరణ్యరోదన, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు , 2009, పుట.257

126. కాంతారావు, శ్రీరామశెట్టి. బిగిసిన ఆ పిడికిళ్లు, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.271

127. తిరుపతి నాయక్,భూక్యా. కాక్లా, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.282

128. జగదీశ్, మల్లిపురం. దారి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.291

129. విద్యాసాగర్, పి. దాడి, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.300

130. అనసూయ, పద్దం. మూగబోయిన శబ్దం , ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.307

131. గౌరునాయుడు, గంటేడ. కొండమల్లె, ఏటిపాట, 1997, పుట.92

132. గౌరునాయుడు, గంటేడ . బతుకాకు, ఏటిపాట, 1997, పుట.100

133. గౌరునాయుడు, గంటేడ .రాగాల చెట్టు, ఏటిపాట, 1997, పుట.118

134. గౌరునాయుడు ,గంటేడ .రక్తాశ్రువు, ఏటిపాట, 1997, పుట.130

135. విద్యాసాగర్,ఎ.ఇటూ....కిన్నెరసాని అటూ...కిన్నెరసాని. భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.1

136. విద్యాసాగర్, ఎ.రోడ్డుమీద లాంచీ!ఆకాశవాణి నందిగామ!!, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.8

137. విద్యాసాగర్, ఎ.మనలోమాట, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.17

138. విద్యాసాగర్, ఎ. ఇద్దరుండాల సారూ , భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.46

139. విద్యాసాగర్, ఎ. కోయకన్నె, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.86

140. విద్యాసాగర్,ఎ.కూసున్న కొమ్మ కొట్టుకుంటమా ..సారూ?, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట. .95

141. విద్యాసాగర్, ఎ. చీకటి మండలం., భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.103

142. విద్యాసాగర్,ఎ. నా మొకం మల్లొచ్చింది సారూ!, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.124

143. సువర్ణముఖి , సావుకర్చు, సువర్ణముఖి కథలు, 1996, పుట.1

144. సువర్ణముఖి ,అన్నలొస్తున్నారు,సువర్ణముఖి కథలు, 1996, పుట.74

145. సువర్ణముఖి ,మళ్ళీ నచ్చలైట్లు, సువర్ణముఖి కథలు, 1996, పుట.79

146. సువర్ణముఖి ,సుక్కి, సుర్ణముఖి కథలు, 1996, పుట.87

147. వంగపండు ,కొండపందికొక్కు,కథా కెరటాలు, 2001, పుట.2

148. ఫణికుమార్, వరదలలోనాగారం, గోదావరి గాథలు, 1989, పుట.1

149. సాహు, రక్తపింజెర, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట. .40

150. రాములు, బి.ఎస్. అడవిలో వెన్నెల, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట. 84

151. రాజయ్య, అల్లం. తుడుం, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట. 88

152. చంద్, పి. గెరిల్లా, అడవిలో వెన్నెల కథల సంపుటి, 1985, పుట.152

153. జగదీశ్, మల్లిపురం. గాయంకథ, గాయం (కొండకథలు) 2008, పుట.38

154. జగదీశ్, మల్లిపురం .కలలు కాలుతున్న వాసన, గాయం (కొండకథలు) 2008, పుట.25

155. వీరలక్ష్మీదేవి, వాడ్రేవు. కొండఫలం, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు, 2009, పుట.158

156. జీవన్, పోటెత్తిన జనసంద్రం, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు , 2009, పుట.236

157. దిలావర్ , అరణ్యరోదన, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు , 2009, పుట.270

158. కాంతారావు, శివరాం శెట్టి . బిగిసిన ఆ పిడికిళ్లు, ఇప్పపూలు గిరిజన సంచార తెగలు , 2009, పుట. 281

159. గౌరునాయుడు, గంటేడ. బతుకాకు, ఏటిపాట, 1997, పుట.109

160. విద్యాసాగర్, ఎ.కోయకన్నె, భద్రాచలం మన్నెం కతలు, 1993, పుట.94

161. సువర్ణముఖి, బెడ్డశిస్తు, సువర్ణముఖి కథలు, 1996, పుట. 33

162. సువర్ణముఖి, అన్నలొస్తున్నారు, సువర్ణముఖి కథలు, 1996, పుట.78

163. సువర్ణముఖి, సుక్కి, సువర్ణముఖి కథలు, 1996, పుట.103

164. గీతాంజలి, యాడికథ, బచ్చేదాని కథల సంపుటి, 2003, పుట.87

165. ఇనాక్,కొలకలూరి. తండ్రికథ, కాకి కథల సంపుటి, 2009, పుట. 126

5. గిరిజన కథలు– భాషా విశేషాలు

మన సమాజ సంస్కృతిని భాష ప్రతిబింబిస్తుంది. భాషలోని పదజాలానికి సాంస్కృతిక వైశిష్ట్యం ఉంటుంది. అటవీ ప్రాంతంలోను, మైదాన ప్రాంతంలోను గిరిజనులు నివాస ముంటున్నారు. మైదాన ప్రాతంలో నాగరిక సమాజం మధ్య గిరిజనుల దైనందిన జీవితం కొనసాగుతుంది. కాబట్టి భాషల సంసర్గ సహజంగానే జరుగుతుంది. ఎక్కువ మంది జనాభా మాట్లాడే తెలుగు భాషా ప్రభావం గిరిజన భాషలపై అత్యధికంగా పడే అవకాశముంది. గిరిజనులు తమ తెగ వ్యక్తులతో వారి భాషలోనే మాట్లాడు కుంటున్నారు. కొందరు తెలుగు ప్రజలతో మాట్లాడేటప్పుడు మాత్రం తెలుగులో కూడా మాట్లాడు తున్నారు. కొన్ని చోట్ల కోయ, గోండి, లంబాడీ, కోందు, సవర వంటి తెగలవారు తెలుగు మాటలతో కలిపి మాట్లాడుతున్నారు.

5.1. పదజాలం

కథా రచనలో రచయితలు గిరిజన భాషల్లోని పదజాలంతోపాటు అక్కడక్కడ వాక్యాలు కూడా ప్రయోగించారు. తెలుగులో సంస్కృత, ఆంగ్ల, హిందుస్థానీ పదాలు చేరాయి. పరిశోధనకు ఎన్నుకున్న కథలను రాసిన రచయితలు ఆంధ్రప్రదేశ్ లోని నాలుగు ప్రాంతాలకు చెందినవారు. ఆయా రచయితల వైయక్తిక, ప్రాంతీయ శైలులు కథల్లో కన్పిస్తున్నాయి. ఈ కథల్లోని పదజాలం తెలుగు భాషపై వివిధ భాషల ప్రభావాన్ని గుర్తించవచ్చు. ప్రత్యేకించి గిరిజన తెగలైన కోందు, లంబాడీ, కోయ, గోండు పదాలు తెలుగు సాహిత్యంలో కన్పించడం విశేషం.

దేశ్యాలు

దురదు,వెర్రి, ఆవలి, ఎండ, తుడుం, తోవ, ఈతాకుల, ముంజూరు, కవళం, తంటాలు, ముంజేతులు, జోలె, మొఱుసు, పేణం, గెంజినీళ్లు, గెంజి, అవ్వ, చెరగు, ఎండ, బార, చీపురు, గబాలున, కురుచ, గుడిసె, దెయ్యం, గుడ్డ, చెరగు, కురచ,ఊసులు మొదలైనవి దేశ్యాలు.

తత్సమ పదాలు

పుష్కరిణి, లావణ్య, ప్రయాణం, దేవత, వృత్తాంతం, ఆకర్షణ, కిరణం, వాయువు, పాతాళ గంగ మొదలైనవి.

తద్భవాలు

ఉజ్జోగం, దేముడు, ఇంస, నాయం, ఇవజన, ,సమచ్చరం, దేముడు, పచ్చి, పర్యోజనం, మొఱుసు,నాయమన్నాయం, లచ్చిదేవమ్మ, ఉజ్జోగత్తుడు, ఉజ్జోగం, లచ్చి, విమరసన మొదలైనవి.

ఆంగ్లపదాలు

అపార్టుమెంట్, ఏర్ కూలర్, ఓల్టుఫిష్ట్ క్లాసు, క్వశ్చన్స్, క్యాంపు, డ్యూయెట్టు, రిజరోయరు (రిజర్వాయరు), ఇలన్ (విలన్), సిల్మా(సినిమా), యిస్కూములు(స్కూములు), ఆస్టలు (హాస్టలు), వొరడ్డు(వరడ్డు), గిల్టు, డాగటరు, ఫారెస్టు బుల్డోజరు మొదలైనవి.

హిందుస్థానీ, పార్సీ, అరబిక్ పదాలు

గిరిజన సమస్యలను చిత్రించిన కథలు విజయనగరం, శ్రీకాకుళం, చిత్తూరు ,ఖమ్మం ప్రాంతాల రచయితలు రచించారు. ఆయా ప్రాంత భాష కథా సాహిత్యంలో వాడబడింది. తెలుగు భాషలో మధ్య యుగాల్లో మహ్మదీయుల పాలన ప్రభావం వల్ల, తెలంగాణా ప్రాంతంలో నిజాం పాలనవల్ల పర్షో అరబిక్ పదజాలం చేరింది.

గల్లీ (వీధి), దో ఫసల్ (రెండు పంటలు వేసుకోవడానికి అనువైన), ఫర్మా (గుంట), హవల్దారు (కరణం), ఇంతెజార్ (ఎదురు చూడడం), కోషిష్ (ప్రయత్నం),అల్మారా(అర,బీరువా), కబ్జా (ఆక్రమించడం), ఖమీజు(చొక్కా), గిర్ని(మిల్లు), జమీను(రైతు), తప్షా (పంచుకోడం), ధప్ప (ఆధారం,రికార్డు), పరేశాన్(చికాకు సమస్య), పాన్లా (కిల్లీఅంగడి),ఫర్మా (గుంట), ఫాయిదా (లాభం), ఫకర్(భయం), బాసాన్లు(గిన్నెలు), బచ్చీ (బాలిక), బినామి (మారుపేరు)యక్త(భూమి), మదత్ (సహాయం), రివాజు(సంప్రదాయం), లడాయి (గొడవ),

అన్యదేశాలు : అన్యదేశ్యపదాల్లో ఆంగ్లపదాలు అధికం. తెలంగాణ ప్రాంత రచనల్లో ఉర్దూ పదజాలం, దక్షిణాంధ్ర మాండలికంలో ముఖ్యంగా చిత్తూరు మాండలికంలో తమిళ పదాలున్నాయి.

కోయ : ఆనల్ పేన్లు(దేవుళ్లు), ఇలావా(ఇటురా), మహువాసారా(ఇప్పసారా), అడవిక్కిదకటా (అజవికెందుకు), ఆటకరస్కాడా?(ఏంఆట), ఎన్నెల్తె కరస్కాడా? (ఎన్నెల్లో అడుకుందామా?), పూనెందానా....! దోడతిత్తినే(అన్నం తిన్నవా)

తమిళం : కిండల్(పరిహారం),సొల్లు(చెప్పు)కోయ, లంబాడి, గోండు, కోందు, నక్కలోళ్లు తెగలు మాట్లాడే గిరిజన భాషల పదాలు కథా సాహిత్యంలో వాడబడినాయి.

5.2. వాక్యాలు

లంబాడి : తుబడింజాతి, కన్నా అమేచిభియా (బయల్దేరుతున్నా) ఓమేరాముర్రాద్ ఆవో.....ఆవోరీ (ఆగండి ఆగండి) యాడి(అమ్మ) సొలాయి(రక్తంతో వండిన కూర)

నక్కలోళ్లు : అన్నొ...హరాంజాదీ టాట్ కర్ గండే (అన్నా మోసం చేసి వెళ్లిపోతుంది).

గోండు పదాలు

అకిపెల్ (గ్రామదేవత),ఓరి(ఎవరు), ఆలీమాతోర్ (మేల్కొన్నారు), ఆలేమాయానా (మేల్కొవాలి), ఇత్మినాన్ (నెమ్మది), ఐతార్ (ఆదివారం), కోయతూర్(ఆదివాసులు), గాయికేర్ (పశులకాపరు), ఘర్ పట్టి(ఇంటిపన్ను),ఘోటోమిర్యుట్ (గడుకకారం), తబొదలా(బదిలీ), దండారి (దసరా నుండి దీపావళి మధ్యకాలం), దివిడిమాసం(అక్టోబరు), దూరాడి(మార్చి), నాముంకిన్ (అసాధ్యం),పూసు(జనవరి), పెన్ నర్కా (దేవుడు), పెర్సాపేన్ (పెద్దదేవుడు), పేన్కు (దేవుడు), పొరకలదాదా (నక్సలైట్లు), పోచీ(తుపాకీ గుండ్ల బెల్ట్), బాండే(తుపాకి), బుడ్ బావే(జూన్), బేగమంతాయి (ఎక్కడున్నవ్), మస్తుపీడీ (తరాలు), మహా (ఫిబ్రవరి), మావారాజ్జెం (మనదేశం), వాయానా (రావాలి), మిత్తి(వడ్డి), మైనల్ (మనిషి), ఎంతజార్ (ఎదురుచూపు), రాంరాం (నమస్కరించడం), వివడి(అక్టోబరు), కరేమాయినా (తెల్సుకోవాలి), జింతేపో(తింటావా), మాన్తిమ్ (అందరు) మొదలైన గోండు పదాలు గిరిజన కథల్లో ఉన్నాయి.

గోండు

ఊడువానికే భూమి పాజిలే	(పనిచేసేవానికి భూమి కావాలి)
దున్నేవానికే భూమి ఫాజిలే	(దున్నే వానికి భూమి కావాలి)
పల్ వియిలేన్ జామ్ గడియా మంతా	(సూర్యోదయానికి ఇంకాజాముర్రాత్రి వుంది)
బామ్ బాయేలా చౌకడ్ మున్తిత్?	(మీ అందరి అమ్మా నాన్న కులసాయేనా)
మయోత్ సందీర్ వూరి మియూర్,	(మేమందరూ–పిల్లలూ, తల్లిదండ్రులూ
బాలుల్ బాయే చౌకడ్ మన్తోమ్	కులాసాయే)
మనకు సుఖం మందానా	(మనకు సుఖం దక్కాలే)
మరట్ సందీత్ ఓంది ఆయానా	(మనందరం ఒక్కటి గావాలె)
మారిమియూర్ చౌకటె మాన్తత్	(మనందరం ఒక్కటి గావాలె)
మారిమియూర్ చౌకటె మాన్తిత్	(అమ్మాయిలూ,అబ్బాయిలూ అందరూ
	కులాసాయేనా!)
రామ్ రామ్ సందీర్ చౌకడ్	
రామ్ రామ్ మాన్తోమ్	(అందరు కులాసాయే)
రామ్ రామ్ సందీర్ చౌకటే మాన్తిమ్	(రామ్ రామ్ అందరూ కులాసాయేనా?)
సిల్లేనాకు బత్తతే టావాయి	(లేదు నాకేమి ఎరుకా)

మొదలైన గోండు వాక్యాలు గిరిజన కథల్లో ఉన్నాయి.

5.3. ధ్వన్యనుకరణ పదాలు

ధ్వన్యనుకరణ పదాలుండటం ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణం. ఎండ, గాలి, వాన, ముఖం, ఆకలి, నవ్వు, దాహం మొదలైన క్రియలకు సబంధించిన మరికొన్ని ధ్యన్యనుకరణ పదాలు ఇలా ఉన్నాయి.

జంతువుల అరుపులు, పక్షులఅరుపులు, ప్రకృతిలోని, వాన, చెట్లు,చేమ, నీరు,గాలి మొదలైన వాటి కదలికలకు సంబంధించినవి మానవుని నిత్య జీవితంలో నవ్వు,కోపం,ఆకలి,వేగం, నొప్పి మొదలైన క్రియలకు సంబంధించినవి.

కిచకిచ (ఎలుక అరుపు)	జలజల	లబోలబో
గిజగిజ (బాధపడడం)	నీలినీలి	వొజవొజ
కిచుకిచు(పిట్ట అరుపు)	జిలజిల	కిరకిర
తుకతుక(ఎండ కాయడం)	టపటప	సప్పసప్ప
కితకిత (నవ్వు)	కిసకిస	కుతకుత
దడదడ(గుండెవేగం)	పొగిలిపొగిలి	కుయ్యోకుయ్యో
కీరుకీరు (పంది అరుపు)	సొళసొళ	టపాటపా
కుంపుకుంపు (ప్రాణం బాధ పడటం)	చిటచిట	బరబర
పకపక(నవ్వు)	బొటబట	మిలమిల
పిచ్చిపిచ్చి (ఆలోచనలు రావడం)	గుఫ్మిగుఫ్మి	లబలబ
గలగల (నీళ్ల సవ్వడి)	రెపరెప	ధపధప
బలబల (తెల్లారడం)	చెంగుచెంగు	చితచిత
గబగబ (వేగం)	గిలగిల	ధగధగ
బిలబిల (నర్సులు రావడం)		

5.4. అనుకరణ పదాలు

ఏదైనా ఒక విషయాన్ని చెప్పేపదం ఒకటుంటే అదే పదం పదాదిలో వర్ణ మార్పుతో రెండో పదంగా వస్తుంది. రెండో పదానికి అర్థం ఉండదు. ఆంగ్లంలో 'Echo words' అంటారు. సాధారణంగా గుర్రంగిర్రం, తిండిగిండి వంటి పదాల్లో 'గి' చేరుతుంది. ఇక్కడ 'మి' చేరడం విశేషం.

ఇల్లుమిల్లు	గుల్కోజుమిల్కోజు	చినాచినా	మందులు మిందులు
తిండిమిండి	పెండ్లిమిండ్లి	దుడ్లుమిడ్లు	రొట్లుమిట్లు

5.5. జంటపదాలు

గిరిజన కథలలో జంటపదాలు కొన్ని ఈ కింది విధంగా ఉన్నాయి.

అన్నెంపున్నెం	పిల్లాపీచు	మూటముల్లె	సదువూసంధ్య
జబ్బూ దస్కము	అప్పుసప్పు	తలాతోక	తుణమో పణమో
తట్టలూబుట్టలూ	పేదసాద	అల్లిబిల్లి	బాకీసాకీ
తిండితిప్పలు	ఆకూరేకూ	పనిపాట	పిల్లాపాప
మొక్కామోడు	పిల్లామేక	పిల్లాజెల్లా	కాయగసర
చేలూచెలకలు	డొంకాడోలు	పెట్టిబేడా	నెత్తినోరు
కూలీనాలీ	దూరంబారం	పుల్లాపుడకా	పెట్టిబేడా
చేలూచెలకలు	చెట్టూపట్టా	గడ్డిగాదం	ఆకుఅలము

5.6. తిట్లు

నిత్య వ్యవహారంలో ఉపయోగించే పదాలకు భిన్నంగా ద్వేషం, రోషం, బాధ మొదలైనవి కలిగినపుడు ఆక్రోశంతో తిడతారు. తిట్లు ప్రధానంగా ఇతరులపై కోపం వచ్చినపుడు, ఎదురు తిరిగినపుడు చెయ్యమన్న పని చేయనపుడు, పెద్దలపట్ల అగౌరవంగా ఉన్నపుడు తిట్లు ఉపయోగిస్తారు. గిరిజనుల జీవితాన్ని చిత్రించిన తెలుగు కథా సాహిత్యంలో షావుకార్లు, పోలీసులు, వ్యాపారులు, అటవీశాఖాధికారులు, బుగతలు గిరిజన ప్రాంతాలకు వెళ్లి చెట్టు కొట్టారనో, నక్సలైట్లకు ఆశ్రయం ఇచ్చారనో, బాకీ తీర్చలేదనో ఏదో విధంగా గిరిజనులను తిడుతుంటారు. గిరిజన స్త్రీ పురుషులు తమలోతాము తిట్టుకుంటారు. గిరిజనేతరులను కూడా తిడతారు.

గిరిజనులను తెగలపేర్లతో తిట్టేతిట్లు :

కంబరిక యాయనష్డి కొడుకుల్రా	కొండనాకొడకా
కంబారి నంజికొడకా	కోందునాకొడకా
కొండనష్డికే	కోయముండా కొడుకులు

గిరిజనేతరులు అగ్రవర్ణస్తులు, పోలీసులు, అటవీశాఖాధికారులు గిరిజనుల్ని సాధారణంగా తిట్టే తిట్లు :

అడ్డగాడిదా	దగుల్బాజిలంజి కొడుకు	వెధవా గాడిదకొడుకులు	వొరే కుక్కల్లార
బేకూఫ్	కొండలంజికొడుకుల్లారా	నల్లికుట్ల లంజికొడుకు	లంజికొడకా
రాస్కెల్స్	కొవ్వు బలిసిందేట్రా	యూస్ లెస్ ఫెలో	

గిరిజనేతరులు స్త్రీలను తిట్టే తిట్లు :

కోందులంజకానా	నంజికూతరా?
ఛత్ లం....ముండల్లారా!	సెటకారి నంజా
సొండిదానా	సవరనంజికూతరా
లంజకానా	

గిరిజనేతరులను గిరిజనులు తిట్టే తిట్లు :

అగ్గిదల్గ బెడ్తం	ముండాకొడుక
ఒరే పాపిష్టి లంజకొడుకుల్లారా	దొంగనంజికొడకా
ముసిలిచచ్చినాడా	వానింట్ల పీనిగెల్ల

గిరిజనులు తండాలో తాము సాధారణంగా తిట్టుకొనే తిట్లు ఇలా ఉన్నాయి.

పురుషులను :	ఒరే కోతిమొకమోడా	మీసొకం దాసెయ్యా
	తప్పుడునాయాల	పుడింగినాయాల
	తూ ాకొడ్క	మన్నువడ
	పుల్టానాయాల	తాగువోతు ముండకొడుకు
స్త్రీలను :	సెవి టిలడ్మీ	కిలాడి
	ముండా	ముసలిముండా

5.7. సంబోధన పదాలు

గిరిజనులు బిడ్డలను, తండ్రిని సంబోధించు కొనేటప్పుడు భిన్నంగా ఉంటాయి. గిరిజనులు గిరిజనేతరులను గౌరవంగా సంబోధిస్తారు.

గిరిజనేతరులను గిరిజనులు పిలిచేవి : అన్న, అయ్యా, గురువు, బావూ, బావ్,సామీ

గిరిజనుల పిల్లలు తండ్రిని పిలిచేవి : ఇయ్యా, నాయనా

స్త్రీలను ఓలే అని, పురుషులను ఓర్రే అని పిలుచుకొంటారు. తల్లిని, అవ్వా, అమ్మీ అని పిలుచుకుంటారు.అత్తను మామి అని పిలుస్తారు.

5.8. వ్యక్తినామాలు

గిరిజన తెగల్నిబట్టి వ్యక్తి పేర్లకు ముందు వెనక ప్రత్యయాలు చేరుతాయి. కొండరెడ్ల తెగలో వ్యక్తినామాల చివర రెడ్డి, అయ్య, అన్న ప్రత్యయాలు చేరుతున్నాయి. ముత్తెంరెడ్డి,సోయం ఎంకయ్య,

సోయం గంగన్న ఉదాహరణలు. కోదులతెగకు చెందిన వ్యక్తుల పేర్లు చివర అయ్య చేరుతుంది. కోయతెగకు చెందిన వ్యక్తుల నామాల చివర అయ్య, అప్ప, బుజ్జి, డు, అన్న, దొర చేరుతున్నాయి.

ఇంటిపేర్లు వ్యక్తులపేర్లకు ముందు చేరుతున్నాయి. ఇంటిపేరుతోసహా పిలుస్తుంటారు. ఈసం, కొంజా, కొండ, కొమరం, కొర్స, పరసా, పాయం, మడకం, ముర్ల, యిర్ప, వాసం, వూకే వంటివి ఇంటిపేర్లు. ఆసం గంగయ్య, ఎంగలయ్య, కన్నప్ప, కొంజాబుజ్జి, కొండడు, కొమరం రామన్న, కొర్సఈరయ్య, దుబ్బుదొర, పరసామంగన్న, పాయంకనకయ్య, పాయం నర్సయ్య, బిడ్డికోడు, బుచ్చిరాములు, మడకం నాగన్న, యిర్ప కన్నయ్య, వాసం బుచ్చయ్య వూకే పొమ్మయ్య మొదలైనవి.

గోండుల ఇంటిపేర్లు :

కొమరం, కోటనాక వంటివి. పేర్లు కొమురం భీం, కోటనాకమాన్కు, జంగు జైతుదాదా, భీము, సుక్కు, సోమన్న.

సవర తెగలో నామాలు చివర అయ్య, ఆడు, ఓడు వంటి వ్యక్తినామ ప్రత్యయాలుంటాయి. పేరుకు ముందు తెగపేరుతోను, ఇంటిపేర్లుగా సవర, పువ్వుల పేర్లు కనిపిస్తాయి. అడ్డయ్య, అన్నిగాడు, కడ్రకోడు, గీదరయ్య, పువ్వుల సన్నాసిగోడు, సవర ఇస్రూ, సవరకొయ్యం, సవరబూగన్న, సవరబొంతూ, సవరతెగలోని వ్యక్తులపేర్లు.

నక్కలోళ్లు వ్యక్తుల పేర్లకు చివర అప్ప, రాజా, సింగ్, అజ్జు ప్రత్యయాలుంటాయి. ఈ తెగలోని వ్యక్తులపేర్లు మిగిలిన తెగలకంటె భిన్నంగా కనిపిస్తాయి. అజ్జప్ప, ఎతిరాజా, కావల్ కార్, టేసిన్ సింగ్, నెల్లనేరం, మంగళూరు సింగు, వెంకజ్జు, వ్యాపార నిమిత్తం ఊరూరు తిరుగుతూ ఎక్కడ పుడితే ఆ ప్రాంతనామాన్ని పేరుగా పెట్టుకుంటారు. టేసిన్ సింగ్ అనే పేరు రైల్వేస్టేషన్ లో పుట్టడం వల్ల వచ్చింది.

మేరియా తెగలోని వ్యక్తులపేర్లు గమనించినట్లైతే దీర్ఘాంతాలుగా ఉంటాయి. పేరుకి ముందు కుర్సా చేరుతుంది. తెగపేరుతోనే వ్యక్తులపేర్లు ఉంటాయి. కుర్సాదండోబా గైతా, దోగా, బిర్సా, మరియా, వడ్డియా మొదలైనవి.

యానాదులపేర్లు కొన్ని ఇర్లోడు, చెంచుగాడు, నాగడు.

లంబాడీ వ్యక్తుల పేర్లుకు చివర నాయక్ అనే ప్రత్యయం చేరుతుంది. కోదయ నాయక్, ఖీరియా, గంగజ్జు, జగ్నానాయక్, నాగప్ప, నారిగోడు, భియా, భూచ్యానాయక్, రూప్లానాయక్, లచ్చీరాంనాయక్ .

స్త్రీనామాలు

కొండరెడ్ల స్త్రీల పేర్లు చివర అవ్వ, అమ్మ ప్రత్యయాలు చేరుతాయి. రాజవ్వ. లచ్చమ్మ, సెంచిత, కోమలి.

కోయ తెగలో స్త్రీనామ ప్రత్యయం అమ్మ. పేరుకిముందు కోర్స, యీసం, సుద్దుల వంటి గుర్తింపు నామాలున్నాయి. కొర్సకోనమ్మ, కోనంగి, తానంగి, యీసం, ఎర్రమ్మ లిక్కిడి, సిరిమెల, సుద్దుల పూలమ్మ, సోమాలమ్మ.

గోండుల్లో బాయి, అక్క స్త్రీ మనామ ప్రత్యయాలు. కాంతబాయి, గోండుబాయి, జంగుబాయి, మైని, రాంబాబు, రుక్క, లచ్చుంబాయి, ఫేడం సంబూఅక్క, సుక్రిమొదలైనవి.

నక్కలోళ్లల్లో పేరు చివర బాయి, కన్నె ప్రత్యయాలు చేరతాయి. తడాబాయి, దబాబాయి, నగ్మా, నెల్లూరుబాయి, ప్రునాలిని, సుజి, జలకన్నె మొదలైనవి.

లంబాడీ తెగలో తాండా పెద్ద ఎవరైతే ఉంటారో వారి పేరుతోనే తాండాని పిలుస్తారు. కేశునాయక్ తాండాపెద్ద. ఈయన పేరుతోనే తండాని పిలుస్తారు.

5.9. స్థలనామాలు

జంతువుల పేర్లతోను, చెట్లపేర్లతోను గూడెం పేర్లు కనిపిస్తున్నాయి. ఇరు, ఈతన్ బోరు, ఎర్రబురు, కరకుగూడెం, కుక్కనూరు, కురపాం, కేశునాయక్ తండా, కొమరాడు, కొండ్రగూడ, కొటారి గొమ్ము, కొయినూర్, కోతులగుట్ట, కోయిద, కోసం మానుగూడ, గల్లెటవాడ, గుజ్జవాయి, గుట్టల్ల, గుల్లెటవాడ, గూనోడిగుట్ట, గెడ్డొలస, గొయితాడ, చింతలపెంట, జియ్యమ్మవలస, జీడిగుబ్బ, జుంబిరి, జోగిపురం, జోబగూడ, టేకూరు, తులసివలస, తోగ్గూడెం, నేరేడు మానుగడ, పోచంలొద్ది, పోచవరం, బట్టొలస, బర్లమడుగు, బూర్జిగూడ, బూసిమెట్ట, బొగడగూడెం, బోడు, మంగలిగుట్ట, ములకలపల్లి, మేటిగూడ, రూపాయిగూడ, దెబ్బకొండ, సూదికొండ మొదలైనవి.

5.10. జంతుజాలం

ఉడుత, ఉల్లిపాము, ఎర్రజిందం, ఎలుకలు, ఏదులు, కంకలు, కొడెదూడ, చిందువ (ఆడ చిరుతపులి), మేక, నక్క, నెయిక్కు(కుక్క), ముంగీస, సెవరపిల్లి మొదలైనవి.

జలచరాలు: జెల, మినుకు (చేపలు), పాపరకూన.

పక్షులు: కీసుపిట్ట, కొక్కిరాయి కోడి, కౌంజుపిట్ట, గుడ్లగూబ, గోరపిట్ట, కొంగ, నెమిలిపిట్ట, పిగిలిపిట్ట, మైనా, వుత్తీత.

5.11. భూ సంబంధి పదజాలం

భూమి రకాలు, భూమిసాగు చేసుకొనే కాలం, పంట చేతికొచ్చేటప్పటిస్థితి తెలియజేసే పదజాలం కనిపిస్తుంది.

భూమి : గరువు, చెల్క, తరి, పడా(నిరుపయోగమైన భూమి) పర్రె (ఎడకు భూమిలో ఏర్పడిన పగుళ్లు) మంచేడు (ఐదెకరాల భూమి), మడిసెక్క, యెలిపొలం (వర్షాధారంతో పండేభూమి), లగంధారీ టెనన్సీయాక్టు ప్రకారంగా 1953, 1954లో రైతులు సాగు చేసిన భూములు ఆ రైతులకే చెందుతున్నాయి.

5.12. వృక్ష సంబంధి పదజాలం

గిరిజనులకు చెట్లు, ఆకులతో విడదీయరాని సంబంధం ఉంది. వారికి చెట్లే జీవనాధారం.

వృక్షాలు : ఏగిన, కూపు,కొసిమిచెట్టు, గెనరచెర్గు, చింతగున్న, జిర్రేగి, టేకు, తమ్మికచెట్టు, నర్రమామిడి, చెట్టు, మద్ది, మహువా, మారుజాతి, మొర్చి మొదలైనవి.

పొదలు : ఎదురుపిడెంవనాలు, కంక, కంకబొంగు(వెదురు) కలెంపొదలు, పరిగపొదలు, బలుసు పొదలు, ముదారి.

ఎండిన కలప : పరింకంప, మొగురం (కొయ్య)మొట్ల, మొజ్జలు(చెట్ల మొదళ్లు), వెదుటి చిల్లకంప సండ్రమొద్దులు.

ఆకుల : అడ్డాకులు, తునికాకు, గాంధారాకు, దురదగొండాకు.

పండ్లు : చింతపండు, తునికిపళ్ళు, నెక్కరపండ్లు, పనసపండ్లు, పరికెపండ్లు, మామిడి పళ్ళు, రేగుబండ్లు.

కాయలు : ఆగాకరకాయలు, దొండ్కాకాయి, బుడంకాయలు, విషముష్టికాయలు.

గడ్డలు : ఉల్లిగడ్డ, కందగడ్డ, గోయిందగడ్డ, తండుగడ్డ, నన్నెగడ్డలు, మాటిగడ్డ.

పప్పులు : కందులు, కేలిక్ విజ్జా (గనుగగింజలు), చారపప్పు, వుసిరికిపప్పులు.

ధాన్యం : ఉడా(ఊసబియ్యం)కొర్రలు, చోళ్లు, తైదలు (రాగులు)బుడమొడ్లు, ముదారి గింజలు, మొక్కజొన్న, సోళ్ళు.

గడ్డినామాలు : అడవిలో కొండలపై వివిధ రకాల గడ్డితో నిండి ఉంటాయి. ఇంటికప్పుకు గడ్డిని ఉపయోగిస్తారు. పశువుల గ్రాసంగా ఉపయోగిస్తారు.

కొండుగడ్డి, గుట్టగడ్డి, తుంగదుబ్బు, దబ్బగడ్డి, రెల్లిగడ్డి, సార్మగడ్డి రకాలు కథల్లో ప్రస్తావింప బడినాయి.

1.13. గృహోపకరణాలు

రోజువారీ వాడుక వస్తువులు చాల సాధారణంగా ఉంటాయి. మట్టితో చేసిన పాత్రలు సొరకాయ బుర్రలు, వెదురుతో అల్లిన మంచాలు, ఆకులు వారి గృహోపకరణాలు.

అటికి	:	కూరవండుకునే చిన్న మట్టిపాత్ర
ఆనవతుంబ	:	సొరకాయ బుర్ర
గడంచ	:	చిన్నమంచం
కటల్	:	మంచం
గాబు	:	నీళ్లు నిల్వచేసుకొనే తొట్టె
గూన (గాదె)	:	ధాన్యం దాచుకునే మట్టిపాత్ర
డబరాగిన్నె	:	గుంటగిన్నె
డోకి	:	కాడకట్టిన బెంకాయ చిప్ప
తగార	:	గుంటగిన్నె
దబిర	:	గుంటగల వెడల్పు పాత్ర
దొన్నె	:	దొప్ప
బాన	:	పెద్దకుండ
బాసండ్లు	:	పాత్రలు
బొళ్లు	:	గిన్నెలు
ముంత	:	చిన్న మట్టిపాత్ర (నీళ్ళు మజిగ తాగడానికి ఉపయోగించే మట్టిపాత్ర)
మూకుడు	:	మట్టితో చేసిన మూత
సట్టి	:	కూరలు చేసుకొనే మట్టిపాత్ర
సత్తుగిన్నె	:	అల్యూమినియపు గుంటగిన్నె
సిబ్బి	:	వెదురు దబ్బలతో గండ్రంగా ప్లేటులాగా అల్లినది.

5.14. సంఖ్యావాచకాలు

సంఖ్యావాచకాల్లో 'వయిదు' అని ఐదుకి బదులుగా వాడబడింది. ఒక్క, రెండు, మూడు, నాలుగు, ఐదు, వయిదు, ఆరు, ఏడు, ఎనిమిది, పది, పద్దకొండు, పన్నెండు, పన్నెండున్నర, యిరవై, పాతిక, ముప్పయ్యొక్క, యాభై, వంద, నూరు, మున్నూరు, ననూరు, పదేలు, లచ్చ.

మనుషులకు లెక్కించేటప్పుడు గురు, మంది, చేరిన రూపాలు కనిపిస్తాయి. ఒకరు, ఇద్దరు, ముగ్గురు, నలుగురు, ఏడుగురు, ఎనిమిది మంది.

5.15. ధన సంబంధి వాచకాలు

అర్ధణ, కాసులు, కొత్తలు, జిగి, దుడ్డు, పజిపైసలు, బుడ్డపైస, రూపాయి, అణా, రొక్క,లట్టు.

5.16. కాల వాచకాలు

గిడకసేపు, అసుంట,ఎవకుల జాము, ఏకోజాము, కోడికూసేముందు, జావు,దామెరాకుపొద్దు, రెండుబార్లపొద్దు.కొండలోబడేవేళ,గోధూయళివేళ,పైటేల, బొమ్మెత్తువేళ, మునిమాపువేళ, అస్తమానం, పొద్దువాలు, మాపున, సంది మొబ్బయినాంక మొదలైనవి.

5.17. పరిమాణ వాచకాలు

ధాన్యాన్ని/ద్రవ్యాన్ని కొలిచేవి:

అద్దపల్ల :	అద్దసేరు, అరకేజ	పందుం :	10బస్తాలు (అరపుట్టి)
కుంచెడు :	20 సేర్లు	పడి :	సేరు
గంపెడు :	గంపనిండా	పావుపల్ల :	25 కేజీలు
గిద్దెడు :	పావుసేరులో సగం (50 గ్రాం)	పుట్టి :	20 బస్తాలు
గొనెడు :	20 కుంచాలు	సేరు :	నాలుగు పావులు
సోలెడు :	పావుసేరు		

వెదురుకొట్టే కూలీలుగా ఉన్న గిరిజనులు లాటు అనే పదాన్ని ఉపయోగిస్తారు. లాటు అంటే సి.యంటీ అంటే భూమి నుండి రెండున్నర అడుగుల ఎత్తు అయిదు అడుగుల పొడవు మూడు అడుగులు వెడల్పుతో ఉన్న వెదురు మోపు.

తెలుగ కథా సాహిత్యంలో గిరిజనుల జీవితాలను కథా రచయితలు తమ ప్రాంతీయ మాండలిక శైలులలో రచించారు. గిరిజన సంస్కృతి చోటు చేసుకుంది. ఫలితంగా తెలుగు భాషలో గిరిజన సంస్కృతి పదజాలం చేరింది. తెలుగు ప్రాంతీయ మాండలికాలలో ముఖ్య పదాలకు జాతీయాలకు, సామెతలు, ధ్వన్యనుకరణ పదాలకు కోశాలు కూర్చబడినాయి.

5.18. జాతీయాలు

భావ వ్యక్తీకరణ సాధనం భాష. ఈ వ్యక్తీకరణ సందర్భాను సారంగా ఉంటుంది. భావ గాఢత కోసం సామెతలు, జాతీయాలు, అలంకారాలు ఉపయోగించటం పరిపాటి. జాతీయాలు ఆయా భాషా సమాజాల సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. శైలీ సౌందర్యానికి భాషా సౌభాగ్యానికి సమాజ సంస్కృతికి చిహ్నాలు. ఏ భాషా వ్యవహర్త అయినా ఆ భాషలోని జాతీయాలను ఒంటపట్టించుకొని సమయానుకూలంగా ప్రయోగించినపుడే భాషలో రాణిస్తాడు.

జాతీయాన్ని చమత్కారం, నుడికారం, నుడికట్టు, భాషీయం, పలుకుబడి అని అంటారు. జాతీయాన్ని ఆంగ్లంలో Idiom అని అంటారు. గిరిజనుల జీవనశైలి సంస్కృతి జాతీయాల్లో ప్రస్ఫుటమవుతాయి.

గిరిజన కథలలోని కొన్ని జాతీయాలను కింది విధంగా వివరించడం జరిగింది.

1. **అంబలేల:10గంటలు;** రేపు అంబలేలకి అందివ్వకపోతే మరి తీసుకోడు.తుడుం. పుట.108
2. **అగ్గసగ్గ:చవకగా:** ఓసారి నేను అంగడికి పోయిన చక్కెర బియ్యం అగ్గసగ్గ ఇప్పిస్త అని ఒక పెద్ద మనిషి పైసలు తీసుకుని పత్తాలేడు. బతుకుపయనం.పుట.57
3. **అగ్గిమీద గుగ్గిలం: కోపం;** నిన్న ఆదయ్య కర్రలమ్మినట్టు తెల్సింది అందుకే అగ్గిమీద గుగ్గిలం లాగ తెల్లారక ముందే వచ్చి పడ్డాడు.అన్నలొస్తున్నారు.పుట.71
4. **అటకఎక్కడం:పట్టించుకోకపోవడం;** హామీలు మాత్రం అటకెక్కి కూర్చున్నాయి. ఎన్ కౌంటర్. పుట.103
5. **అడ్డికి పావుశేరు:చవక;** పొద్దున్నే సంతకు రెండుగొడ్లు కొట్టుకొని వెళ్ళాడు అక్కరుండి అవి అడ్డికి పావుశేరేకదా.పెళ్లికావాలి.పుట 22
6. **అన్నెంపున్నెం తెలవని:అమాయకమైన;** అమాయకురాలు పిల్ల అన్నెంపున్నెం తెల్వనిది. హత్య. పుట.22
7. **అమీతుమీతేలలేదు:ఎటుతేలనీదు;** పొద్దపనెత్తిమీద కొచ్చింది అమీతుమీ తేలలేదు. రగల్ రాజ్జెం మైసివాకట్. పుట.143
8. **అరచేతిలో వైకుంఠం:భ్రమ;** కల్లబొల్లి కతల్జెప్పి అరచేతిలో వొయికుంటం జూపిచ్చి మనం యేసే వోట్లతో యెవుడు అధికారాని కొచ్చినా యేరుదాటి తెప్పను కాల్సడం తప్పారైతను ఆదుకు న్నోడుండాడా?. నమ్ముకున్నరాజ్యం. పుట.121
9. ఆపాదమస్తకం:కింద నుంచి పైకి; తనకుతానే ఆపాదమస్తకం నీళ్ళు నిండిన కళ్ళతో చూసుకున్నాడు.పనిపిల్ల.పుట.292

10. **ఆబాలగోపాలం: పిల్లాపెద్దా;** ఆ ఊర్లోని ఆబాలగోపాలం ఆనందం పట్టలేక లైట్లవెలుతుర్లో చిందులు తొక్కేరు.తీర్పు.పుట.3
11. **ఇంటిదీపం: ఆధారం;** నా ఇంటిదీపమార్పీసింది.బుగతోడు-గూడుబండి.పుట.11
12. **అన్నమోరామచంద్రా: వలస;** మావోళ్లంతా అన్నమో రామచంద్రా అంటూ తలోదారి పట్టిండ్లు. హత్య పుట. 20
13. **ఇంద్రవెల్లి: అల్లకల్లోలం,రక్తపాతం;** ఒక్కొక్కఊరును మళ్ళ ఇందరవెల్లి చేస్తరట. మరట్ తుడుం పాయానా.పుట.90
14. **ఉక్కుపిడికిలి: కఠినమైన అధికారం,** ఆభూమంతా ముక్తాదార్లు సర్కారు ఉక్కుపిడికిలి కిందవున్నది. రగల్ రాజ్జెం మైసివాకట్.పుట.145
15. **ఉడుం: గట్టిపట్టుగలది;** నీ యత్త గొప్ప మొండిపట్టు మనిషి ఉడుం అనీవోలిమి దాన్ని .తల్లీకూతుళ్ళు. పుట. 86
16. **ఉడికివోవు: కోపంతోఉండు;** జిరబడుగారివ్వనేదని ఉడికిపోతన్నాడు. తగువు. పుట.9
17. **ఉప్పురాయిపుట్టదు: విలువఇవ్వరు;** ఇక ఇది బట్టబయలయితే ఊర్లో తనకు ఉప్పురాయి పుట్టర ను కు న్నాడు . ఎన్ కౌంటర్.పుట.101
18. **కడుపుకోత: బాధ;** నాకెందుకీ కడుపుకూతుట్టావు.బుగతోడు గూడుబండి. పుట .9
19. **కడుపుల అగ్గి పెట్టేయు: బాధ కల్గించు;** జాకర్దేవత బూగన్న కడుపులఅగ్గిపెట్టెసింది.బగతోడు-గూడుబంది. పుట.9
20. **కడుపులదేవినట్టు: బాధకలుగు;** గోలగోలగా అరుస్తూ ఊరికేసి మర్రిమర్రి చూస్తూ గింజుకుంటూ పోతున్న మేకలను చూస్తూ రాఘవులు కడుపుల దేవినట్టై నిలుచున్నాడు. మలుపు. పుట.286
21. **కన్నుపడు: ఆశపడు;** షావుకారు కాసం రామయ్యకు ఆగూడేల మీద కన్నుపడింది.పుట.24
22. **కాకతాళీయం: అనుకోకుండా జరిగింది;** కానీయిప్పటి కలయిక కాకతాళీయం. చీకటి మండలం. పుట .136
23. **కాలంజేయు: చనిపోవు;** చింత మల్లమ్మ మొగుడు కాలం జేసిండు.భూమికోసం.పుట.93
24. **కాళ్లుమడుచు: మూత్రవిసర్జన చేయు;** వీధిలో చీకటి మూలకు కాళ్లు ముడుచు కోవడానికి వెళ్లింది . తల్లీకూతుళ్లు.పుట.84

25. **కుక్కలు కక్కిసినకూడు:** అసహ్యకరమైంది; చాలీచాల్ని బతుకులు బతుకుతున్నాం గాని సీమూరత్తమూ వున్నోడు ఎవుడయ్యా కుక్కలు కక్కిసిన కూటికి ఆశపడతాడు, సావుకర్చు. పుట.2

26. **కుడిభుజం: సహాయకుడు;** నా కుడిభుజాన్ని కూలదీసింది.బుగతోడు గూడుబండి. పుట.9

27. **కొండగుర్తు : చిహ్నం;** కాంతాబాయి అక్కడి స్త్రీల వెనుకబాటుతనానికి కొండగుర్తు. జంగుబాయి. పుట.10

28. **కొండబోయిన: చనిపోయి;** యెంతేడిత్తే మటుగేటి కొండబోయిన కొడుకొత్తాడేటి? బుగతోడు-గూడుబండి. పుట.9

29. **కొంపలు కాలిపోతున్నట్టు:** ప్రమాదం సంభవించిన; ముప్పయి మందిని వెంటేసుకొని కొంపలు కాలిపోతున్నట్టు గూడెంలోకి వచ్చాడు .జెండాకథ. పుట. 42

30. **కొమ్ముపాలేరు: భార్యాభర్తలిద్దరు షావుకారింట పని చేయడం;** వెంటపడి తరిమిన కుక్కలను తిడుతూ జెగ్గయ్య కొమ్ముపాలేరు పోతడు వచ్చిండ్రు. మలుపు.పుట.288

31. **కైలాసం: చనిపోవడం;** అదే పెంజిరయితే ఈ మేరకు కైలాసమే.వేట.పుట.47

32. **గంగిగోవు: అమాయకుడు;** ఎలాంటి తెలివి తక్కువోళ్ళంటే పోలీసు బట్టలేసి మేకని తోలు కెళ్ళిపోయి, అడిగితే తన్నిస్తే పడున్న గంగిగోవులు. అడవిలోవెన్నెల. పుట.40

33. **గగనమైపోవు: కష్టమగు;** కర్రలు పెళ్ళల్ల నుంచిపైకి వెళ్ళడమే గగనమైపోయింది.ఆకలి.పుట.45

34. **గగ్గోలుపడు: భయపడు;** మీరు ఏకమైనందుకే వాడు గగ్గోలయిండు పెద్దల గల్సిండు. రగల్ రాజ్జెం మైసివాకట్. పుట.106

35. **గడ్డిపోచకిటుకు: అతిచిన్నఆధారం;** అగాథంలో నుండి బయటకు రావడానికి ఏ గడ్డిపోచ కిటుకు దొరకడం లేదు.మలుపు.పుట.287

36. **గాజులు తొడుక్కో:** చేతకాని తనమనటం;సాపంచెరితే బతుకు మారదు నిజమేగాని...మీరంతా గాజులున్న తొడుక్కోపోతిరి ఇంద్రవెల్లిన జూడు. ఆకలి. పుట.50

37. **గుండెరాయి చేసుకొను: ధైర్యం కూడగట్టకొను;** ఆ రాత్రి లచ్చినాయక్ గుండెరాయి చేసుకుని చీకట్లో రోడ్లవైపు నడుస్తూ ఉన్నాడు.ఇప్పపూలు.పుట.8

38. **గుండెల్ల బండపడు: దిగులు కలుగు;** మక్కలు పండుతె ఆ నాలుగు పూటలన్నా గడుక దొరుకుద్దనుకున్న జనానికి గుండెల్ల బండపడ్డది.జెండాకథ.పుట.41

39. **గుండెలు తీసినబంటు: సాహసవంతుడు;** గురవయ్య సావుకారీ! నువ్వు గుండెలు తీసినబంటువి! బగతోడు-గూడుబండి.పుట.13

40. **గొంతుమీద గూసాను: బలవంతపెట్టు;** నీరుణానబోము లేవయ్యా! గొంతు మీద గూసుంటే యెట్ట? చెంచి .పుట.4

41. **చిలుంవదులు: ఖర్చగు;** వాడుగబగబా రెండు సూదులిచ్చి వంద రూపాయలు గుంజి వదిలిపెట్టాడు. చిలుంవదిలిందిగాని రక్తస్రావం ఆగలేదు.దాడి.పుట.50

42. **చిలువలు పలువలు: కల్పనలు;** పోతడు మాటకుమాట పొంతనలేకుండా తను విన్నది కన్నది చిలువలు పలువలు చేసి చెప్పుతూ పోతున్నాడు. మలుపు. పుట .295

43. **చెల్లిపోవు: చనిపోవు;** చేతికందినపెద్దకొడుకు చెల్లిపోనాడు. బుగతోడు- గూడుబండి. పుట.14

44. **చెవుల్లో ఇల్లు కట్టినట్టు:** పదేపదే విన్పించు; ఇళ్ళకు చేరినా చెవుల్లో ఇల్లు కట్టినట్టుంది. రాగాల చెట్టు. పుట.126

45. **తుట్టెర బుట్టెరగాడు: పనికిరానివాడు;** మైదానం నుంచు వచ్చిన ప్రతి తట్టెర బుట్టెరగాడు షావుకారై అటెనుక దొరయ్యిండు.మలుపు.పుట.284

46. **తెల్లమొఖం: అయోమయం;** కొట్లాడాలెనంటే తెల్లమొఖాలేసి చూస్తరు. మలుపు.పుట.286

47. **తెల్లగుర్రమెక్కు: కల్లుతాగు;** మామా ఎగిరీ, ఎగిరీ వళ్ళునొప్పులుగా వుండాయి. తెల్లగుర్ర మెక్కదామా అన్నాడు. కుబుసాలు.పుట.126

48. **తోకముడుచు: పారిపోవు;** అది కనబడీసరికి తోక ముడిసి జారిపోతావు. తీర్పు. పుట. 5

49. **దొబ్బిపోవు: దొంగిలించు;** ఆ తరువాత వాళ్ళు లీడర్లు చుట్టు తిరగడం కాయిదాల కర్సుకని వాడింత వీడింత దొబ్బిపోవడం.మరట్ తుడుం పాయానా.పుట.91

50. **నిలువు దోపిడి చేయబడు: అన్యాయానికి గురగు;** వాళ్ళు నిలువునా దోపిడీ చేయబడు తున్నారు. పుట. 291

51. **నీళ్ళ మూటలు: క్రియాశూన్యమైనవి;** గిరిజనులను అభివృద్ధి చేసినట్టుంటాయి కాని నిలకడ లేనివి గవురుమెంటోని వన్నీపైపై మాటలే నీళ్ళ మూటలు.ఎన్ కాంటర్.పుట.97

52. **నుయ్యోగొయ్యోచూసుకొను:** గత్యంతరంలేనిస్థితిలోఉండు; ఏనుయ్యోగొయ్యో సుకోవలసిందే సార్. కోయకన్నె.పుట.120

53. **నూకలు సరి: చనిపోవటం;** ఆడికి పొద్దుటు తోటి భూమ్మీద నూకలు సరి.బుగతోడు- గూడుబండి. పుట.9

54. **నూకలు సెల్లు: చనిపోవు;** ఆడికో నాకో నూకలుసెల్లి పోతాయి భూమ్మీద! . తల్లీకూతుళ్లు.పుట.105

55. **నోట్లో నాలిక లేకుండు:అమాయకంగా ఉండు;** అరె మనం ఎన్ని దినాలు ఇట్ల నోట్లే నాలిక లేకుండ బతుకుతం భూమిని నలుగురుదున్ని పంటలు దీత్తరు. మలుపు. పుట.288

56. **నోట్లో మట్టి గొట్టు:బతుకుదెరువు పోగొట్టు;** మా పంటలు గోసుకొచ్చుకొని మానోట్లో మట్టిగొట్టిండ్రు. రగల్ రాజ్జెం మైసివాకట్.పుట.100

57. **పచ్చుల్లాంట్లోళ్లం:తిండికోసం వెతుక్కునే వాళ్లు;** చూపు లేకపోతే మనమెందుకు పనికొస్తాము.మావా పనిపాటలు జేసుకొని తినాల్చినోళ్లం పచ్చపల్లాంటోళ్లం.చెంచి.పుట.8

58. **పత్తిగింజలు:ఉత్తములు కాదనడం(వ్యంగ్యం);** ఓసేటి తెలీదురా!ఉత్తమమైన పత్తిగింజలు మీరు, అయిన అవన్నీ నాకెందుకులే.తగువు.పుట.14

59. **పిల్లా పిచ్చుకా పుట్టు:సంతానం కలుగు;** పిల్లా పిచ్చికా పుడితే పడిపోయిన గుడిసెలో నెలాగుండడం. తీర్పు. పుట.19

60. **పీల్చిపిప్పి చేయు:దోచుకొను;** ఇటు షావుకార్లు పీల్చిపిప్పి చేసిండు.మలుపు.పుట.285

61. **పురమెత్తు:వనిపోయిన వారి ఇంట్లో భోజన ఏర్పాట్లు చేయు;** రాత్రికి పురమెత్తే యేర్పాట్లలో వున్నారు. బుగతోడు-గూడుబండి.పుట.9

62. **పులిరాముడు:సాహసికుడు;** కళ్ళల్లోకి గురిచూసి వదిలాడు బాణం.అంటే అంతపెద్ద వొకేదెబ్బకు కూలింది. అప్పటి నుండి పులిరాముడు అని అన్నారంతా.పోరు-పోడు.పుట.130

63. **బలిఅగు:అన్యాయాలనికి గురిఅగు;** కొండకోనల్లో ఆ కోడి కోసే సాంప్రదాయానికి బలికాకేం చేస్తాడు. కాయిదా.పుట.23

64. **బాగోతం:విషయం;** ఈసారి మళ్ళా వెనుకటి భాగోతమే జొన్నకొయ్యనెస్తరో లేదో! ఖండగుత్త. పుట.24

65. **బుగ్గయిపోవు:నాశనమగు;** యీ అడివిల మాబతుకిలాక బుగ్గయి పోవడమే నా తల్లే..... జాకర్దేవతా? మరట్ తుడుంపాయానా.పుట.92

66. **మంట్లిగలుపు:చంపు;** మన్నెం గూడెం మంట్లె గలిసిందికాదు. కాల్చి మంటి గలిపారు. భూమి కోసం. పుట.26

67. **మగ్గిపోవు:తెలియు;** దాదాపు ఊరులకు మగ్గిపోయింది.మలుపు.పుట.289

68. **మన్నుపాలగు:వ్యర్థమగు;** జాగిలి కష్టం అన్నీ మన్నుపాలే అయితన్నయి గదా! ఆకలి.పుట.47

69. **మన్నులమన్నగు:శ్రమపడు;** భార్యాభర్తలు కలిసి ఈ మన్నుల మన్నయితే దినానికి నాలుగు రూపాయల కూలి గిడ్తలేదు.రగల్ రాజ్జెంమైసిలాకట్.పుట.108

70. **మన్నుల బోయు:వ్యర్థంచేయు;** మీకు పర్మాకు ఇరవై ఏడు రూపాయలిచ్చి నా డబ్బంతా మన్నుల బోసిన. రగల్ రాజ్జెం మైసిలాకట్టుపట.108

71. **మరోపురుగు:ఇతరులు;** ఊళ్ళో ముసలి వాళ్లు మంచాల మీది పసిపిల్లలు తప్ప మరోపురుగు ఉండేది కాదు.రగల్ రాజ్జెం మైసివాకట్.పుట.97

72. **వలలోపడు:మోసపోవు;** మనం ఒకరి మీదకోపంతో ఇంకోరం వాని వలలో పడ్డాం.రగల్ రాజ్జెం మైసివాకట్. పుట.18

73. మునిగిపోవు:మోసపోవు;కాంట్రాక్టరు చేసిన అప్పులకి అయ్య మునిగిపోయేడు పీకల్దాక. కొండఫలం. పుట.96

74. **మొలతాడు కట్టిన మొనగాడు:** మసర్ధుడు;పల్లెత్తి మాట్టాడడానికి మొలతాడు కట్టిన మొనగగడేలేడు. గోరపిట్ట. పుట.135

75. **రెక్కపట్టు:పెళ్లిచేసుకొను;** దీన్ని చూసింతర్వాత మనువాడితే బాగున్ననిపించింది. ఎలాగైనా దీనిరెక్క పట్టాలనుకుని జనం మద్దికాసి తప్పించుకొని ఎల్లిపిలిసినాను ఒచ్చింది. ఉరులు. పుట.18

76. **రెక్కల కష్టం:శ్రమ;** పాపం ఏదో రెక్కల కష్టం చేసుకుంట ఇక్కడ మీకాల్లదగ్గర పడివుంటరు. ఆకలి. పుట. 93

77. **రెక్కలుముక్కలు జేసుకొను:మిక్కిలి శ్రమపడు;** రెక్కలు ముక్కల్జేసుకొని బతుకుతున్న మన్లాటి కూలోలు కంబార్లు ఉన్నారట.తీర్పు.పుట.18

78. **రేవెట్టు:చంపు;** అంతతోందరెందుకు తన్నే వోలయితే ఆలంతే కలిసి నీకక్కడే రేవెట్టేసివుందురు. అడవిలో వెన్నెల.పుట.36

79. **సోడిపిండంబలా?:సులభంకాదనడం;** నీక్కోపమొచ్చినపుడల్లా కక్కీకక్కీమంతే. అది సొమ్మా? సోడిపిండంబలా. ఖండగుత్త.పుట.28

5.19. సామెతలు

భావ వ్యక్తీకరణ సాధనమైన భాషలో సామెతలు ఒక భాగం. భావగాఢత కోసం, శ్రోతమనస్సుకు హత్తుకునేట్టు చెప్పటానికి సామెతలు ఉపయోగించడం సహజం. ఇవి భాషకు పుష్టిని చేకూరుస్తాయి. గిరిజనుల అనుభవాలు, సంప్రదాయాలు సాధక బాధకాలను నింపుకున్న సామెతలు గిరిజన కథలలో కనిపిస్తున్నాయి. వాటిని కొన్ని ఈ విధంగా వివరించడం జరిగింది.

1. అడవిపందులు సీనిమైసిస్తే ఊరపందులు చెవులుగోస్సారట.తల్లీకూతుళ్లు.పుట.84
2. అత్తసొమ్ము అల్లుడు ధారోసినట్టుగ.పోడు-పోరు.పుట.91

3. అమ్మబోతె అడవి కొవబోతేకొరివి.అరణ్యరోదన.పుట.263
4. అయినాక అయ్యొచ్చినా పయ్యొచ్చినా సావూసేలేదు.రాగాల చెట్టు.పుట.123
5. అకుని అందకపోకని పొందక మద్దినైపోనా.రాగాలచెట్టు.పుట.123
6. ఆడపుట్టుక పుట్టేబదులు అడివిల మానైపుట్టాలె. జంగుకథ.పుట.7
7. ఆనచ్చేది పానంపోయేది తెలువనట్టు.జెండాకథ.పుట.44
8. ఆ బంగారం నేదుగాని పొడలుంటే మజూరు అరువుబెట్టైనా కానపర్సలు చేసుకుందనన్నాడట.మళ్లీ నచ్చలైట్లు.పుట.88
9. ఆయింటికాకి యీయింటి మీద వాలగూడద్దనాడు.తల్లీకూతుళ్లు.పుట.92
10. ఇచ్చికానికి ఉచ్చతాగితే నోరంతా రొచ్చుకంపే.సుక్కి.పుట.102
11. ఇడ్డోరం గుడ్డెడితే....తెల్లుల్లిపాయ పిల్లలెట్టినట్టగ.మళ్లీనచ్చలైట్లు.పుట.90
12. ఈనకాని నక్కల పాల్జేసినట్లు.గోరపిట్ట.పుట.145
13. ఎతామెనుకుమాకు బత్తట్టావయి. (నీళ్లలా చేపలు మాకేం తెలుసు)జెండాకథ.పుట.44
14. ఎద్దు ఎండకీ, ఎనబోతు నీడకీ లాగినట్టు.తల్లీకూతుళ్లు.పుట.101
15. ఎర్రిదాయొచ్చి యేపచెట్టు దగ్గిర ఎరిగేత్తే అమ్మోరికి కోపమొచ్చి అందరి మీద వాలిందట.తగువు.పుట.14
16. కర్రచేతిల లేకపోతే గొర్రికూడా కరుత్తాది. సుక్కి.పుట.94
17. కర్రొంపు పొయ్యి తీరుత్తాది.సికాకొలం.పుట.62
18. కాలికొచ్చిన తాపు చేతికొచ్చిన గుద్దు అన్నట్టు కొట్టేరు.రాగాలచెట్టు.పుట.120
19. కుక్కతోకకి వెదురు బద్దకడితే....అది తిన్నగవుద్దేటి.సికాకొలం.పుట.62
20. కూడుజల్లితే కాకులు కరువా? తీర్పు.పుట.16
21. కొత్తబిచ్చగాడు పొద్దెరగడన్నట్టు.అన్నలొస్తున్నారు.పుట.74
22. కొర్రియ్యతోటి బుర్ర గోక్కున్నట్టగ.బెడ్డశిస్తు.పుట.38
23. కోదోడి తోటి బేరం కొండముచ్చపతోటి సుట్టరికమని.మళ్లీనచ్చలైట్లు.పుట.81
24. గొడ్డుని చంపీ కత్తితోటి.....గోంగూర కొయ్యలేకపోయేడట.తల్లీకూతుళ్లు.పుట.98
25. గోండోల్ల ఎవుసాయం గట్టుకు కట్టెలు మోసినట్టు.మలుపు.పుట.85
26. గోటితోని బోయేదానికి గొడ్డలెందుకే.అన్నలొచ్చిన్రు.పుట.299
27. గోరుసుట్టుమీద రోకటిపోటు నాగుంది. అన్నలొచ్చిన్రు.పుట.76
28. గోళ్ళు గిల్లుకు కూర్చోవటమా,పిల్లి బుర్రకి క్రాఫే చేయటమా.తల్లీకూతుళ్లు.పుట.98

29. తలప్రాణం తోక్కొచ్చినట్టు.అడవిలో వెన్నెల.పుట.32

30. దినదిన గండం నూరేళ్ళాయుష్షు.పయనం.పుట.37

31. దేవతను కొనే మొక్కబొతే....దెయ్య మయిపీక బట్టు కున్నట్టిగున్నది.అరణ్యరోదన.పుట.78

32. గొంగలు దూరిన ఆరు మాసాలకి కుక్కలు మొరిగినట్టగ.దారి.పుట. 71

33. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకొన్నట్టు.బిగిసిన పిడికిళ్ళు.పుట.281

34. దొరికితే దొంగలు దొరక్కపోతే అంతా దొరలేగదా.బతుకుపయనం.పుట.57

35. నారుబోసినోడు నీరు బొయ్యగా?ఖండగుత్త.పుట.24

36. నిండ మునిగినోడికి చలేటి.సుక్కి.పుట.102

37. నీళ్ళులేనికుండ బొండిక కోసినట్టు.హత్య.పుట.22

38. పూలమ్మిన సోట్నే కట్టిలమ్మేగతి పట్టినట్లు.నమ్ముకున్న రాజ్యం.పుట.118

39. పచ్చకామెర్లోడికి లోకమంతా పచ్చగా కనబడుతాదట.దారు.పుట.68

40. పట్టిపట్టి పంగనామాలెడితే.....గోడచాటుకెల్లి గోక్కుంతరు.మళ్లీ నచ్చలైట్లు.పుట.90

41. పరిగెట్టి పాలు తాగడం కంటే నిలబడి నీలుతాగడం మంచిది.బతుకాకు.పుట.101

42. పిల్లిసవ్వక ముందువొట్టల పంపకంలాగుంది.అరణ్యరోదనపుట.81

43. పురాణం వదిలేసి పిడకల వేటలోకి దిగినట్లు.ఊరిమీదకథ.పుట.221

44. పువ్వు పుట్టకుండా వాసనరాదు.మళ్లీనచ్చలైట్లు.పుట.80

45. పెయ్యికి పాలు సాలకుంటున్నయంటే టియ్యి మన్నట్టుగేనని పిండుకున్నాడట.తగువు. పుట.13

46. పెళ్లిసేలి నోలకంట పెట్టిలు మోసినోల్లోపెద్దరికమని.బతుకాకు.పుట.103

47. పొగరాకుండా మంట వత్తాదేటి.సావుకర్చు.పుట.6

48. పొగలుకమ్మితే నిప్పులు కనిపించవు.తగువు.పుట.19

49. బుద్దుకుడికి వద్దన్నొడే తండ్రిలాగ.తగువు.పుట.19

50. బుర్రని పుట్టిన బుద్ధిపులిమితే పోతాదా?పుడకల్తోటి కాల్సిన్నాడు పోవాలగాని. తల్లీకూతుళ్లు. పుట.100

51. బుర్రలేని ఉజ్జోగత్తుడి కన్నా బువ్వపెట్టే ఉప్పరోడేనయం.సుక్కి.పుట.101

52. మండకి బెల్లంరాసి ఆకలిని తాత్కాలికంగా జోకొడుతున్నారు.రక్తాశ్రవు.పుట.136

53. మతిపడపాలు మీద దృష్టి దీపాల మీద అన్నట్టు. బెడ్డశిస్తు.పుట.28

54. మురిగిన కాలు కొట్టేసుక్నుదే నయం.జంగుకథ.పుట.11

55. ముల్లుతోని ముల్లు దీస్కోవాలె.అన్నలొచ్చిన్రు.పుట.299

56. మూలిగే నక్కమీద తాడిపండు పడ్డట్టున్నది.పనిపిల్ల.పుట.275

57. మొక్కగా ఉన్నపుడే వొంచియాల మానుగానీ అయితే వొంగుద్దా. బుగతోడుడ గూడుబండి. పుట.78

58. మొక్కనాడే వొంగలేదు మాను అయిపోనాడిక మరి.తల్లీకూతుళ్లు.పుట.92

59. యీనాడు అప్పులు తీర్చడవూ,అమ్మోరికి పిల్లలు బుట్టడమూ జగరనిపని. బుగతోడు-గూడుబండి. పుట.6

60. యేగూటి పిట్టలు ఆ గూటికే చేరుతాయని ఆ పలుకులే పలుకు తాయనీ. ఒకపొట్టివాడు కొందరు పొడవువాళ్లు కథ.పుట.77

61. రంకు నేర్సినదాయి....బొంకునేర్సక మాన్తాదా?బెడ్డశిస్తు.పుట.26

62. వున్న మాటంతే వూర్నాయిడికి కోపమొత్తాది.సావుకర్చు.పుట.3

63. సచ్చినోడి పెళ్లికి వచ్చిందే కట్నంలాగ.బెడ్డశిస్తు.పుట.31

64. సత్యం దప్పిన సంసారికి పత్తిందప్పిన పచ్చకామెర్లోడికి వయస్సు మించిన ముసిలోడికి ఎవుడు నమ్మగల్డు.సికాకొలం.పుట.53

65. సొట్ల తవుడు బోసి కుక్కలకు తాకులాట బెట్టినట్టయ్యె.రగల్ రాజ్జెం మైసివాకట్.పుట.105

66. సిద్దల నూని నేదంతే..ఎద్దులసాలకి ఎలుగు కావాలన్నాడట.సికాకొలం.పుట.49

67. సోలు ఒలికిపోయినోడు ఏడిత్తే కొబ్బరి కాయలు డిలికి పోయినోడూ ఏడిసినాడట. బతుకాకు. పుట.105

5.20. నిత్యం వ్యవహారంలో వుండే కొన్ని గిరిజన పదాలు

గిరిజన కథల్లోని కొన్ని గిరిజన పదాలకు అర్థాలను ఈ కింది విధంగా వివరించడం జరిగింది.

అత్తలపార్టీ = అవతల,ఎదురు : బామ్మర్ధినో.....మా.....తమ్ముడినోమామా మనో అత్తలపార్టీలోకి పంపేమంతారేటి? గోరపిట్ట.పు.135

ఆజిరి = కట్టెల సమూహం : మన కల్లంలో ఆజిరిలోది ఒకరాట తీసెను. తీర్పు.పుట.22

ఆపచ్చన = కష్టం : వాడు ఎంతో ఆపచ్చన పడి పనిచేసి సంపాదించినపైసలు వాని రోగానికి సరిపోలేదు.హత్య.పుట.21

ఈడవాలు = వివరాలు : ఈడవాలు తియ్యికు. ఇచ్చిద్దూ!గోరపుట్ట.పుట.81

ఎగురు = కారం,ఘాటు : వడలు తింటూ పచ్చి మిరపకాయలు తీసిమంటలో వేస్తున్నాడు.మిరపకాయఎగురుకుముక్కుమంటతీస్తుంది. తగువులు.పుట.9

ఎడ్లకోడార్ల = దొడ్లు : నాలుగేగుడిసెలు.....వాటి చుట్టు ఎడ్లకోడార్లు. నిర్ణయం. పుట .52

ఎనకత్తల = వెనుక : ఎనకత్తల నలుగురు మనుషులొత్తారా అంతే నాలుగ పురుగులైనారావు!.ఒక పొట్టివాడు కొందరు పొడవువాళ్లు కథ.పుట.20

ఎర్రజాళ్ళు = ఎర్రలు పోయిన దారులు : అవును మామా యిపక్క ఎర్రజాళ్ళలో అవి ఎక్కువ గానే ఉండాలీ. పయనం.పుట.39

ఏతం = నీళ్లు తోడడానికి ఉపయోగించే సాధనం : బావిగట్టున ఏటిగట్టున ఒక బలమైన కర్రనాటి దానిపైన ఒకపొడుగాటి కర్రకడతాడు. ఆ కర్రకు ఒక వైపున ఒక బండరాయిని, మరొక వైపున తపుబానను, అమర్చుతారు.ఏతమేసో వ్యక్తినీటిలో నిలబడిబానను వంచి నీటిలో ముంచిపైకిలేపి గట్టుపైన పోస్తాడు. కర్రకు కట్టిన బరువు వల్ల సులభంగా బానపైకి వస్తుంది; ఏతం పోసేబావి ఎక్కడుందో! అంతటానీళ్లే. మాబడి. పుట.12

కలికలిజేయు = కష్టంజేయు : ఇగోగీ బొగడ మీన్నుంచి సూత్తే కనిపిచ్చే నూర్ల ఎకరాలన్నీ మా నెత్తురు కలికలిజేసి భూములు జేసినమే.రగల్ రాజ్జెంమైసివాకట్.పుట.103

కవళం = అన్నం : మావా! నీకాకలిగదా వుండు బిరాన నాలుగిళ్లకు బొయ్యి కవళం దెస్తా.చెంచి.పుట.9

కవుకులు = కష్టాలు : ఈమాత్రం కవుకలు పడకుండా ఏసుకమూ రాదే. సాపు కర్చు .పుట.6

కసమ్ = ఒట్టు : "దొర భూమి యిస్త లేడనుకున్న గానీ తనదే అంటున్నాడ్రా? మరి కసమ్ అని చెప్పమను" అన్న లొస్తున్నారు .పుట.303

కాటకలయు = తప్పిపోవు, మందిలో కలసిపోవు : ఆమందిలో సీత కాటకలిసిపోగలదు. మలుపు. పుట. 296

కాయిదా = ఆచారం : ఇది మాకాయిదా అమ్మా బిడ్డా పుట్టిన మూడో నాడే వెంట్రుకలు తీస్తాం. జంగుబాయి. పుట.12

కావిడి = బారపొడవున్న ఎదురు బద్దకు రెండువైపులా రెండు బుట్టలను తాళ్ళతో కట్టుకొని వెళ్ళేది	:	పని అయ్యినా అవ్వకపోయినా సింతపండు కావుల్లుపట్టుకొని షావుకారి ఇంటికి ఎంతేలకయినా ఎత్తితీరాలి. కొండకింద పందికొక్కు . పుట.1
కూటిరెప్ప పడడం = కోడినిద్ర	:	కొద్దిసేపటికి సిరిమిలకి కూటిరెప్ప పడుతుండగా బిడ్డికోడు ఉలిక్కి పడతూ దిగ్గునలేచి కూర్చున్నాడు . బతుకాకు.పుట.93
కేవిమీద = :మెలుకువతో	:	కేవిమీద తొంగుతేంటి?మత్తుగ తాగుంతేటి? తగువులు . పుట.12
కొంటబోక = తీసుకెళ్లక	:	దేవుడ నీ గుల్లెరాయి బడ గుడ్డిదాన్ని కొంట బోక ఎందుకుంచినవ్. ఆకలి. పుట.49
కొరకరు = తినరు	:	పండుగ చేసుకోనిదే గింజైనా కొరకరు.పోరు-పోడు. పుట.129
కొర్రాయి = నిప్పురాయి	:	చేతిలోని కొర్రాయితో చుట్ట ముట్టించుకుంటూ ముందుకు నడిచాడు . ఆకలి.పుట.46
కోడెకారు = యౌవ్వనం	:	ఏ ఆదానికి?అనుకుంటూ వచ్చాడు ఒక మంచి కోడెకారు చిన్నోడు. అరణ్యరోదన. పుట.259
గండదీపం = మొక్కులదీపం	:	గండదీపం వెలిగించారు. అరణ్యరోదన.పుట.262
గండాలు = ఇబ్బందులు	:	ఆకరనంగండడెన్నిగండాలుపెట్టాడు.పంట.పుట.34
గణాచారి = గోండుల పూజారి	:	ఏదైనా అనారోగ్యమొస్తే వీళ్లు కాంతాబాయిని నమ్ముకుంటారు. అంటే కాంతాబాయి ఇక్కడ గణాచారి. జంగుబాయి. పుట.10
గద్దువ = గడ్డం	:	గద్దువలు బట్టకొని బతిమిలాడి కూర్చుండ బెట్టాడు. రగల్ రాజ్జెంమైనివాకట్.పుట.14
గాబు = నీళ్లు నిల్వవుంచుకొనే తొట్టి	:	బైట గాబునిండా పసుపు నీళ్లు కలిపి, వాటితో మంచం పట్టిన వాళ్ళకు స్నానం చేయించారు.మూగబోయిన శబ్దం.పుట.308

గుంట = పిల్ల	:	గుంటలందరు గడ్డిమంట చుట్టే వున్నారు. తగువులు. పుట.9
గుంటి = రాయి	:	ఆపక్కనుండేగుంటిపైనకూసోనితుపాకోత్తునుంటి. పయనం. పుట.39
గుండం = భూమి	:	నామడిసెక్క ఆలగుండల కలుపు కుంతారా ? పంట. పుట.35
గుతప = దుడ్డుకర్ర	:	ఊళ్ళె నుంచి కర్రలు గుతపలు పట్టుకొని జనం లారీ దగ్గరకు పరుగెత్తు కొచ్చారు. రగల్ రాజ్జెం మైసి వాకట్ .పుట.11
గునుపు = ఏడుపు	:	నాకింకొకటి కావాలి కదా! అని గునుపు పెంచాడు. సావుకర్చు. పుట.4
గుమ్మలు = గుంటలు	:	రాత్రి కొచ్చి రోడ్డుకి అత్తల, ఇత్తల రోజ్ గార్ గుమ్మలు తవ్వినారు. తగువులు. పుట.13
గేరి = వీది	:	గేరికొచ్చిశ్యానా డ్లయిపాయనే.పయనం.పుట.37
గొడి ముక్క = పశువులను తోలేందుకువాడే కర్ర	:	మొదటిట్టిపొతనచేతిలోని డిముక్క విసిరేడు.ఒక పొట్టివాడు కొందరు పొడవు ళ్లకథ.పుట.60
గోశె = మందుబిళ్ల	:	జొరవా?గోశె మింగినావా? ఒక పొట్టివాడు కొందరు పొడవు ళ్లకథ.పుట.60
గోర్జి = అలవాటుపడిన దారి	:	ఆ గోర్జిలోంచి గెడ్డొలస వైపు గూడుబండి పరుగెడుతుంది .బుగతోడు-గూడుబండి. పుట.1
చిన్నలవ్రడి = ఏరు	:	లాంకలు....ఉండటం వల్ల చిన్నలవ్రడి పుట్టుకొచ్చి నీళ్లు పారుతుంది. నిర్ణయం. పుట.51
చెకిముకిరవ్వ = నిప్పురాయి	:	చెకిముకి రవ్వతో చుట్టముట్టించాడు.పోడు-పోరు .పుట .129
చెలిమ = నీటికోసం ఇసుకలో తీసిన గుంటలు	:	ఇసుకలో చెలిమ తీసి నీళ్లుపేరుకోగానే ఇత్తడి గ్లాసుతో బిందె కుండ నింపంది.జంగుబాయి.పుట.3
జిరాయితి = భుత్వం పట్టాఇచ్చిన భూమి	:	గెడ్డ ఆయకట్టు వారి జిరాయితీ అన్నాడు. పంట. పుట. 37

జోరుకలు = కన్నీటి చారికలు	:	కళ్ళు నీళ్ళతో కరిగి కరిగి ఎర్రబడి, చెంపలు జోరికలు కట్టాయి. బతుకాకు. పుట.89
తంటా = తగువు	:	గుంటల తంటారాజుకుంటోంది.తగువులు.పుట.10
తకురారు = గొడవ	:	సర్కారు మాత్రమ కాయిదం అయితే ఇచ్చింది కాని మళ్ళ జమీను కాడ తకురారు అయితేదేమొ . అన్నలొస్తున్నారు .పుట.305
తడిమి = నిప్పు	:	ఎవడో.....తడిమి (నిప్పు) అన్నాడు. జెండాకథ. పుట. 44
తనకా = తాకట్టు, కుదువ	:	అద్రుస్టం కలిసొత్తే తనకాపెట్టిన మడిసెక్క యిడిపించుకో వచ్చును. బతుకాకు. పుట.101
తల్లిచీర = పెళ్లి కొడుకు	:	అబ్బాయి, తల్లి చీర పెట్టాడు.అరణ్యరోదనపుట.259
పెళ్లి కూతురి తల్లికి పెట్టే చీర		
తహసీల్ = పన్ను	:	కాని భూమిని విడువలేదు తహసీల్ కడుతూనే ఉన్నారు . నిర్ణయం.పుట.52
తుట్టె = పంది, ఎలుగబంటి మూతి	:	జమతువులు భూమిలోకి తుట్టె దూర్చి, పళ్లతోటి కరిచి మొక్కని పీకుతాయి.బుగతోడు-గూడుబండి. పుట.8
దండ=తీవ్రత	:	ఎండ దండ్రకి దాహం వాస్తుంటే అప్పుడప్పుడూ దప్పిక తాగి గొంతుని తడుపుతున్నారు. కొండపంది కొక్కు. పుట.1
దసులు = తెలియు	:	సంగపోలికెవులికేనా దసులయితే మాపనయిపోద్ది, వొద్దునాయినో. జాకోర్టు.పుట. 58
దొంతుజేయు = కట్టగట్టు	:	యింటిముందటి రాటకి కట్టిన మేకకి వేపకొమ్మలు దొంతుజేసి రాటకు వేలాడేశాడు. పంట.పుట.34
నిలువెత్తు మనిషి = పొడవైన మనిషి	:	నిలువెత్తు మనిషి.మూగబోయిన శబ్దం.పుట.308
నీరుడు = మూత్రం	:	ఒరేబావ్.....ఎవులో ఒకలు కేరేజీలో నీరుడైనా పోసి యివ్వండ్రానే పోతే సచ్చిపోతాన్రా. బతుకాకు. పుట. 107

నీళ్ళకుండ = పుష్కరిణి : నాగలూటి దగ్గర చిన్న నీళ్ళకుండ ఉన్నది. చెంచు రాణి. పుట.89

పంచాదు = వివాదం : అప్పుడు పొరకల సారు కలుగజేసికొని పంచాదు కన్న ముందు వేవోమాట చెప్పాలె.రగల్ రాజ్జెం మైసివాకట్. పుట.142

పంటముట్టమ్మ = బాలింత : అది పంటముట్టమ్మ గింత తప్పుండదు దూరంగ దొడ్డిల వుంటది బాలింత. జంగుబాయి. పుట.8

పటార్ = చిన్న చేదబాయి : పటార్ మీద వీళ్ళు ఎన్నో ఏళ్ళుగా యిట్టాగే నీటి కోసం యుద్ధం చేస్తున్నారు. కన్నీటి కథ: నీటికథ. పుట.20

పట్టి = పన్ను : అడివిల వాసం పెండి ముడితె గుడిసెపచ్చి లావ్ లావ్ మంటడు మీ సర్కారు.రగల్ రాజ్జెం మైసి వాకట్. పుట.111

పటేల్ = గ్రామపెద్ద : ఆ వూరి పటేల్ పరిచయం చేశాడు నామ్ దేవ్. జంగు బాయి. పుట.14

పయ్యాడకొంగు = పవిటకొంగు : రాములు మూలుగుతున్నాడు. సింతల్లి పయ్యాడ కొంగుతో విసురుతుంది. బతుకాకు.పుట.107

పల్లకో = అరవకు : పొన్నే...యిలగెక్కడ అనకు అదొక బాధ పల్లకో వారించేడు రాములు. బతుకాకు. పుట.103

పాముణు =చుట్టాలు : కీడుపోవాలంటే మామీ, చచ్చిపోయిందని పాముణునె పిల్వాలి.కాక్లా.పుట.287

పాలశిల = రొమ్ములు : పాడి ఆవు....పాలశిరాల్ని నొక్కి పారేస్తున్నాడు. ఒక పొట్టివాడు కొందరు పొడవు వాళ్లకథ.పుట.94

పారవురం = ప్రేమ : కొడుకులు మీదికన్నా పిల్లల మీద పారవరం ఎక్కువ. కాక్లా.పుట.284

పినలకర్ర= పిల్లంగ్రోవి : పినలకర్రపెదాల మీద ఆనించి సవర పాటల్ని రమ్యంగా ఆలపించిన జిక్కి. గాయం.పుట.33

పురమెత్తు = శవదహన కార్యం తర్వాత ఆఇంట్లోఅన్నంవండి తినడం	:	పురమెత్తేకార్యానికివంద రూపాయలు అప్పిచ్చాడు. బుగతాడు- గూడుబండి.పుట.10
పురుగు = పాము	:	గొడ్లకాక పిల్లగాణ్ణి పురుగు ముట్టిందట . అరణ్య రోదన. పుట.262
పులివాత = పులిపంజాదెబ్బ	:	మరియా నిజంగానే పులివాతపడి చనిపోయాడు. మూగబోయిన శబ్దం. పుట.196
పూరాగ = సంపూర్తిగా	:	ఆకులు లోపల కట్టేసి పట్టుకొత్తే పూరాగ యిచ్చే తారేటి ఎల్లెల్లు. బతుకాకు. పుట. 103
పొన్నుకర్ర = ఒక చివర ఇత్తడి పన్ను వేసిన కర్ర	:	ఒకతను ఎత్తుగా, లావుగా, తలకు, పాగాచుట్టి,చేతిలో పొన్నుకర్రతో ఉన్నాడు. జంగుబాయి.పుట.14
పొర్నలు = వెదురు	:	మా భూములన్నీ పొర్నలు గొట్టించి చెడగొట్టావు. రగల్ రాజ్జెం మైసివాకట్. పుట. 148
బంగళ = అధికార్ల కోసం వేసే గుడిసె	:	బంగళ దగ్గర ఎవరో గొంతెత్తి పాడుతున్నారు. అన్నలొస్తున్నారు. పుట.300
బక్రా = పొట్టేలు/మేకపోతు	:	కళ్ళుతెరిచే సరికి బక్రా తీసుకొచ్చి కోస్తున్నారు. కాక్లా. పుట.288
బిక్కచచ్చు = భయంతో చచ్చు	:	భయంకరంగా గర్జిస్తున్నది బిక్కచచ్చి పోయాను . పోడు- పోరు.పుట. 130
బుగత = రైతు	:	బగతోడిగా పుట్టాలేన్.ఒకపొట్టివాడు కొందరు పొడవువాళ్లకథ.పుట.72
బుదరించు = బుజ్జగించు	:	జ్యోతిని ఎత్తుకొని వెళ్ళి బంతెమ్మ బుదరించింది. గోరపిట్ట. పుట.139
బురిడీ = మోసం	:	ఏ పక్షి కూతనైనా అనుకరించి వాటిని బురిడీ కొట్టించ గలడు. పొటెత్తిన జనసంద్రం. పుట.127
బూకరించు = ఆశచూపు	:	బూరి సూపి బూకరించి, బుల బాటంసేసారు. అరణ్యరోదన.పుట.78
బూరు = బొచ్చు	:	నాలుగ గొర్రెంకల్ని కొట్టి బూరుపీకికాల్చి బుచ్చలో వేసుకున్నాడు. మరట్ తుడుం పాయానా.పుట.89

బొండిగ = మెడ : మనం బువ్వకు కర్చుసేసుకునినంక బొండిగలంకురి బెడ్తది.తుడుం.పుట.87

బొంద = గుంట : ఐ.టి.డి.ఎ. తవ్వించిన బావులు అవినీతి మూలకంగా నీళ్ళు లేని బొందలుగ మిగిలి పోయినవి. హత్య. పుట.23

బొడిగరాళ్లు = బాటలో ఉండే రాళ్లు : వాళ్లిద్దరి కాళ్లకింద బండ్ల బాటలోని బొడిగ రాళ్లు కరకిర్ మంటున్నాయి. మలుపు.పుట.285

బొర్ర = పొట్ట : పైంటును బొర్రపైకి లాక్కుంటూ ఉరుక తగిలిండు . భూమి కోసం.పుట.164

బోనంముద్దలు = అన్నం ముద్దలు : నీళ్ళు వారబోసి బోనం ముద్దల్ని ఐదుగురు బాలలకు అందించారు. అరణ్యరోదన. పుట.262

బోల్డు = చాల : బుగత బాబుకి బోల్డు సూపుంది.పంట.పుట.37

మంటపం = యజ్ఞం చేసే హోమం : దేవుని కోసం చేసిన కప్పు తప్ప పక్కల కేమీలేని గుడిశ. జెండాకథ. పుట.41

మందడి = మధ్య : గండల నారీ ఆఫీసు అన్నివూర్లకి మందడిలో ఎట్టండి బావూ.గోరపిట్ట.పుట.136

మక్తేదారు = భూస్వామి : ఊరు ప్రారంభమయ్యే దగ్గర పెద్ద పెంకుటిండ్లలోని మక్తేదారు అహమ్మదాలి. రగల్ రాజ్జెం మైసివాకట్ పుట. 139

మట్టడం = వెళ్లడం : ఈ వాళో రేపో ఆడిల్లు మట్ట వలసిన పిల్ల..... దనికిష్టమని మీవోడి తోటి ఎలిపొత్తే నాపరపతి ఏట్రైపోవాల. గోరపిట్ట.పుట.142

మర్సు = గొడ్డలి : ఆ చేతుల్లో ఒ మర్సు, నోరు ఉంది.నిర్ణయం.పుట.51

మహా చెడ్డ నాదాను = నామోషి : కాకి బట్టలోల్లకు అధవా ఒక ఆడ పిల్లన్నా దొరుకక మహా చెడ్డనాదానుగా ఉన్నది.తుడుం.పుట.86

మాలిమి = స్నేహం : వాళ్ళలో సీత అన్నే అమ్మాయి నాకు, నా శ్రీమతికి బాగ మాలిమి అయింది. దండారి. పుట.258

మినుకు = చేప : సీతి మినుకు కూర వండిందో లేదో.మలుపు.పుట.39

మిత్తి = వడ్డీ	:	నాకు యీసారికి బస్తా జొన్నలు కావాలె సేటూ మిత్తి (వడ్డి) ఎంతయితే అంతిస్తా. దండారి. పుట.52
ముంకిన్ = అసాధ్యం	:	సేటూ నాముంకిన్ పనులు చెప్పొద్దు. దండారి. పుట. 52
ముడుకులు = ఎముకలు	:	ఎవుడురీముసిలి నా కొడుకా? ముడుకులిరగదంతే సరి.పోడు- పోరు.పుట.104
మునకాల కర్ర = ముళ్లకర్ర	:	చేతిలోని మునకాల కర్రతో ఎవరో.....తన పక్కకొచ్చి మంట కాగుతున్న కుక్కను కొట్టాడు.పంట.పుట.34
ముమ్మిరి = అధికం	:	ముమ్మిరి శీతలం అవ్వటం చేత నో కొండకింద గ్రామాలు అవ్వటం చేతనో చలి మాత్రం వదల్లేదు. తగువులు. పుట.9
మొగనాలి = వివాహం నిశ్చయమైన స్త్రీ	:	శిరిమెల పినతండ్రి వూరిలోన ఇంకొకరికి శిరిమెల మొగనాలికిచ్చి 'ఓలి' కూడాతీసుకున్నాడు.గోరపిట్ట. పుట.141
యాష్టకొచ్చు = విసుగువచ్చు	:	చెప్పి చెపప్ యాష్టకొచ్చి ఊరుకున్నాము. హత్య. పుట.17
రంపు = గొడవ	:	దాంతోవాళ్ళుసుంకితోరంపుకుదిగినారంట. పయనం .పుట.40
రెక్కలు = చేతులు	:	మా రెక్కలున్నయి గదా! జంగుబాయి.పుట.11
రేల = అడవి	:	బీడు దున్నినాడు...రేలా..అరణ్యరోదన.పుట.264
రైను = కుదువ	:	భూమి రైను పెట్టి దత్తు షావుకారి కాడ మూడు గోనెల జొన్నలు తెచ్చాడు.పె ళ్లికావాలి. పుట.22
లడాయి = గొడవ	:	కూలీలు పెంచడానికి లడాయి చేస్తానని చెప్పడం . అడవిలో వెన్నెల.పుట.93
వగ్గి = ఎండి	:	మక్కకర్రలునీల్గినీల్గిపీసులయినంక వగ్గి పోతన్నయ్. జెండాకథ.పుట.41

వరుంబడి = ఆదాయం : అక్కడ పూసలు, దారాలు, గవ్వలు, అమ్మతా వుండాడంట వరుంబడి బాగానే ఉంటాదిలే. పయనం. పుట.37

వాడిన కడుపు = ఆకలితో ఉన్న కడుపు : ఏమో మాట జెప్పాలనుకొని యింతలోకే మరుపొచ్చింది మావా అంటూ చెంచుగాడి వాడిన కడుపు వంక జూచింది.చెంచి.పుట.8

వెలిబూది = వెన్నెల : అంతటా వెలిబూది చల్లుతూ లోకాన్ని భయ పెడుతున్నాడు చంద్రుడు. అరణ్య రోదన. పుట.264

వొగ్గేయు = వదిలేయు : మాభూవుల్నిమమ్మల్నీ వొగ్గీయండి.అరణ్య రోదన. పుట.86

శతర = దేవత ప్రతిరూపం : శతర, పొడవాటి వెదురు కర్రకి నెమలీక్ని కట్టి చివర తెల్లని గుడ్డని తీగల్లో బిగించివుంది. కరెంటు తీగలకి తగలకుండా జాగ్రత్త పడుతూ ఆడిస్తూ ఉన్నారు. గాయం.పుట.280

శిరాలు = రొమ్ములు : ముర్రాగేదెల శిరానికి శేరుపాలు దిగుతాయి. అరణ్య రోదన. పుట.80

షురువైనట్టు = బాగా మొదలైనట్టు : అప్పుడే చలి షురవైనట్టు.మలుపు.పుట.285

సలాకి = చిన్నగడ్డపార : అజ్జప్ప నేర్పుగా చేతిలోవున్న సలాకీతో గడ్డల్ని తవ్వాడు. పయనం.పుట.38

సారె = నైవేద్యం వండడానికి : జనం తన వెంట తెచ్చిన సారె దేవుని ముందు రాసిబోసి చెట్లనీడలకు నిలుచున్నారు. జెండాకథ.పుట.41

తెచ్చిన ధాన్యం సుట్టకొనుv = ఆక్రమించుకొను : అప్పులిచ్చినారు,మాభూఁవీపుట్టాసుట్టేసు కున్నారు. అరణ్యపర్వం. పుట.84

సొలాయి = పొట్టేలు రక్తంతో వండిన కూర : కల్లు తెచ్చి తాగమని ఆకు ఇచ్చారు. ఒక పట్టు పట్టిన తరువాత సొలాయి నోట్లో వేసుకొన్నా అద్భుతమైన రుచి.కాక్లా.పుట.288

ఉపసంహారం

1932 నుండి గిరిజన సమస్యలపై సాహిత్యం వెలువడుతున్నది. గిరిజన సమస్యలపై స్పందించిన వారు గిరిజనేతర రచయితలు, కొంతమంది గిరిజన రచయితలు ఉన్నారు. రచయితలు తమ ప్రాంత పరిసరాల్లో నివసిస్తున్న గిరిజన జీవితాన్ని నిశితంగా గమనించి, వారి సమస్యలను సాహిత్య తెరపైకి తెచ్చారు.

అట్టాడ అప్పల్నాయుడు, గంటేడ గౌరీనాయుడు, భూషణం, వంగపండు, వాడ్రేవు వీరలక్ష్మీ దేవి, స్వర్ణముఖి, మల్లిపురం జగదీశ్, ఎ.విద్యాసాగర్, గూడూరు రాంజేంద్రరావు, పి.ఆర్.రాసాని, ఫణికుమార్, చింతాదీక్షితులు, అల్లం రాజయ్య, కాలువ మల్లయ్య, గీతాంజలి, జాతశ్రీ, బోయ జంగయ్య, సాహు, ముదిగొండ సుజాతారెడ్డి, బి.ఎస్.రాములు, జీవన్, మొదలైనవారు గిరిజన సమస్యలను ఇతివృత్తాలుగా గ్రహించి మాండలిక శైలిలో రచనలు చేశారు. అక్కడక్కడ గోండు, లంబాడీ, కోయ, కోందు వంటి గిరిజన భాషల పదజాలం, వాక్యాలు ప్రయోగించారు. సాహు, మల్లిపురం జగదీశ్, సువర్ణముఖి, విద్యాసాగర్ గిరిజన భాషలను ప్రయోగించిన సందర్భాల్లో అర్థ వివరణ ఇచ్చారు. అర్థం ఇవ్వనపుడు సందర్భాన్ని బట్టి గ్రహించడమే మార్గం.

తెలుగు కథా సాహిత్యంలో గిరిజన తెగలైన గోండు, సవర, జాతపు, కోయ, లంబాడీ, కోందు, కొండరెడ్డి, యానాది, నక్కలోళ్లు మొదలైన తెగల సమస్యలు ప్రస్తావించ బడినాయి.

కొండాకోన అటవీ ప్రాంతం వీరి నివాసం. ప్రకృతిలో లభించే పండ్లు, ఆకులు వీరి ఆహారం. పోడు వ్యవసాయం, పశువుల పెంపకం వీరి వృత్తులు. కొర్రలు, సజ్జలు, జొన్నలు, రాగులు, సోళ్లు, సామలు వీరు పండించే ఆహార ధాన్యాలు. జంతువులను వేటాడి మాంసం తింటారు. పండుగలు, జాతర్లలో పాడుతూ నృత్యాలు చేస్తరు. ఇలాంటి సందర్భాల్లో ఇప్పసారా, జీలుగుకల్లు, స్త్రీ పురుషులు తాగుతారు.

గిరిజనులు పోడు కొట్టి సాగుచేసుకొన్న భూమి అన్యాక్రాంతమవుతుంది. చట్టాల పట్ల అవగాహనా రాహిత్యం, నిరక్షరాస్యత, సామాజిక ఆధిపత్యం లేకపోవడం వీరి జీవితాలను సమస్యల ఊబిలోకి నెట్టుతున్నాయి. భూమిని కోల్పోయి కూలీలుగా, కంబారీలుగా జీవితాలు వెళ్ళమార్చ వలసి వస్తుంది. గిరిజన సంక్షేమ పథకాల అమలు అంతంత మాత్రమే.

ఆచార సంప్రదాయాలను తప్పనిసరిగా పాటించాలనే మూఢత్వం ఆర్థికలోటును కల్పిస్తుంది. ఫలితంగా గిరిజనేతరుల ఉచ్చులో పడి తరతరాలుగా అప్పుల గుండంలోపడి మసవుతున్నారు.

అడవిలో లభించే దినుసులు ఎండనక, వాననక సేకరించి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న పరిస్థితి ఎదురవుతుంది. దళారులు, ప్రభుత్వాధికారుల మోసానికి అంతులేదు. గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో తిండీ గుడ్డ కరువవుతున్నాయి.

అమాయకత్వంతో కొట్టుమిట్టాడే జీవితాలలో చైతన్యం కల్పించాలనే సంకల్పంతో గిరిజన గూడేలను చేరుకొంటున్న నక్సలైట్ల వల్ల సమస్యల పాలవుతున్నారు. నక్సలైట్లకు ఆశ్రయమిచ్చారన్న నెపంతో పోలీసు దాడుల్లో ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వస్తుంది.

నిరంతరం అడవిలో క్రూర జంతువుల మధ్య జీవనం దినదినగండం నూరేళ్ళ ఆయుషు. జంతువుల దాడిలో గాయపడితే వైద్య సదుపాయాలు అందక నాటు వైద్యమే గతి. కలరా, జ్వరం, మశూచి వంటి జబ్బులు సోకినా సరైన వైద్యం అందడంలేదు. వైద్య సదుపాయంకోసం దూరాభారం ప్రయాణాలు సాగించవలసి ఉంటుంది. ప్రకృతి కన్నెర్ర చేసి వరదలు, తుఫానులు వంటి వైపరీత్యాల బారినపడి గూడుగుడారాలు కోల్పోయి దిక్కులేని పక్షులవుతున్నారు. ప్రభుత్వం సహాయం అందించాలన్నా అందివ్వలేని పరిస్థితులు కూడా ఉంటాయి. సమాచార సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులలో దుర్భరంగా గడపాల్సి వస్తుంది.

గిరిజనులు గూడెం పెద్దలు చెప్పే తీర్పులను శిరసావహిస్తారు. తప్పొప్పుల నిర్ణయం తుది తీర్పు.గూడెం పెద్దదే. ఆచార వ్యవహారాలు పాటింపజేయడానికి పూజారులుంటారు. పాటించక పోతే శిక్షలకు గురవుతారు.

గిరిజన ప్రాంతాలకు వ్యాపార నిమిత్తమో, ఉద్యోగ కారణంగానో వచ్చిన వ్యక్తులు గిరిజన యువతులను ప్రేమ పేరుతో పెళ్లాడి, కొంతకాలం తర్వాత పత్తాలేకుండా పోతున్నారు. వీరికి కలిగిన సంతాన భారం గిరిజన స్త్రీలపై పడుతుంది. మరో పెళ్లి తమ తెగవారితో చేసుకోవచ్చు. అలా చేసుకోని వారిని గూడెం వెలివేస్తుంది.దాంతో ఒంటరి జీవితం గడపవలసి వస్తుంది.

ఆర్థికంగా భూమిపై హక్కులు లేవు. ప్రసవ సమయంలో సరైన వైద్యం అందడంలేదు. పోషకాహార లోపం వల్ల తల్లీపిల్లలను అమ్ముకునే స్థితికి దిగజార్చుతుంది. పిల్లలను అమ్ముకోడానికే వారిని కంటున్నారంటే ఆశ్చర్యం కలగక మానదు. ప్రభుత్వం కూడా గిరిజన మహిళా సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది.

ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పరిచింది. గిరిజనేతర ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల కోసం మాడా, ఐ.ఎఫ్.ఎ.డి.పి., కొండ, కోయ, చెంచు, కోందు, గోండు వంటి వెనుకబడిన వారికోసం పి.టి.జి. వంటి పథకాలు ప్రవేశపెట్టింది.

గిరిజనులు పేదరికం, నిరక్షరాస్యత వంటి విషవలయాల నుండి బయటపడాలి. చట్టాల పట్ల, హక్కులపట్ల చైతన్యం కల్గించాలి. గిరిజనేతరుల మోసాలను, దోపిడీని అరికట్టడానికి కఠిన చర్యలు చేపట్టాలి. మూఢాచారాలను పారదోలడానికి కృషి జరగాలి. అభివృద్ధి కోసం ఏర్పరచిన పథకాల పట్ల అవగాహన కల్పించాలి. పథకాల అమలులో లోపాలను సరిదిద్ధి, ప్రభుత్వం చిత్తశుద్ధితో గిరిజన సంక్షేమం కోసం కృషి చేయాలి.

.....

అనుబంధం – 1

క్ర.సం.	కథపేరు	రచయిత	కథా సంపుటాలు	వెలువడిన సం.
1.	అక్షరాల దారిలో	ఎ.జగదీష్	బడికథలు	2003
2.	అడవిపూలు	బోయజంగయ్య	అడవిపూలు	2005
3.	అడవిలో వెన్నెల	బి.ఎస్.రాములు	అడవిలో వెన్నెల	1985
4.	అడివంటుకుంది	భూషణం	కొండగాలి	1987
5.	అనామతుఖాతా	పిం.చంద్	అడవిలో వెన్నెల	1985
6.	అన్నలొచ్చిన్రు	ఫణికుమార్	భూమిక	2001
7.	అన్నలొస్తున్నారు	సువర్ణముఖి	సువర్ణముఖి కథలు	1996
8.	ఐదురూపాయల కథ	సాహు	అడవిలో వెన్నెల	1985
9.	అరణ్య పర్వం	అట్టాడ అప్పల్నాయుడు	పోడు-పోరు	1988
10.	అరణ్యరోదన	దివాలర్	ఇప్పపూలు	2009
11.	ఆకలి	సాహు	అడవిలో వెన్నెల	1985
12.	ఆర్తి	గంటేడ గౌరునాయుడు	ఇప్పపూలు	2009
13.	ఇటూ కిన్నెరసాని అటూ కిన్నెర సాని	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం కతలు	1990
14.	ఇదేదారి	భూషణం	కొండగాలి	1987
15.	ఇద్దరుండాల సారూ!	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం	1993
16.	ఇప్పపూలు	బోయజంగయ్య	ఇప్పపూలు	2003
17.	ఉద్ధరింపు	భూషణం	కొండగాలి	1987
18.	ఉరులు	మల్లిపురం జగదీష్	జంఝావతి కథలు	1998
19.	ఊరిమీదకథ	భూషణం	కొండగాలి	1987
20.	ఎన్ కౌంటర్	వి.ఆర్.రాసాని	పయనం	2007
21.	ఎర	బోయజంగయ్య	బోజకథలు	2000
22.	ఒక పొట్టివాడు-కొందరు పొడవువాళ్ల	అట్టాడ.అప్పల్నాయుడు	ఒక పొట్టివాడు-కొందరు పొడవువాళ్లకథ	2005
23.	కంసావతారాలు	డి. కామేశ్వరి	డి. కామేశ్వరి కథలు	2008

24.	కన్నీటి కథ–నీటి కథ	సాహు	అడవిలో వెన్నెల	1985
25.	కలలు కాలుతున్న వాసన	ఎం.జగదీష్	గాయం	2008
26.	కలలోని వ్యక్తి	శ్రీరామకవచంసాగర్	ఇప్పపూలు	2009
27.	కాక్లా	భూక్యా తిరుపతి	ఇప్పపూలు	2008
28.	కాయిదా	సాహు	అడవిలో వెన్నెల	1985
29.	కుబుసాలు	వి.ఆర్.రాసాని	పయనం	2007
30.	కూసున్న కొమ్మ కొట్టుకుంటామా సారూ?	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం కతలు	1993
31.	కొండకు కట్టెలు మొయ్యమంటరా సారూ?	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం కతలు	1993
32.	కొండపందికొక్కు	వంగపండు	కథా కెరటాలు	2001
33.	కొండఫలం	వాడ్రేవు వీరలక్ష్మీదేవి	తెలుగు కథ	1999
34.	కొండమల్లె	గంటేడ గౌరునాయుడు	ఏటిపాట	1997
35.	కొమరం భీము	భూపాల్	(గిరిజన వీరుని కథ)	1994
36.	కోయకన్నె	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం	1993
37.	ఖండగుత్త	ఎ.అప్పల్నాయుడు	పోడు-పోరు	1988
38.	గంగజిమ్మ	కాంతితుషారభట్టాచార్య	అడవిలో వెన్నెల	1985
39.	గాయం	మల్లిపురం జగదీష్	గాయం	2008
40.	గూడు	కొండవీటి సత్యవతి	ఇప్పపూలు	2009
41.	గెరిల్లా	సాహు	అడవిలో వెన్నెల	1985
42.	గోండ్వానా భీష్ముడు	ఫణికుమార్	గోదావరి గాథలు	1989
43.	గోరపిట్ట	సువర్ణముఖి	ఇప్పపూలు	2009
44.	ఘర్మజలానికి .. ఖరీదు కట్టేషరాబు....?	కాలువ మల్లయ్య	ఘర్మజలానికి ..ఖరీదు కట్టేషరాబు....?	1991
45.	చింతాసాలక్క	ఫణికుమార్	గోదావరి కథలు	1989
46.	చీకటి మండలం	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్మెంకతలు	1993
47.	చెంచి కథ	గూడూరు రాజేంద్రరావు	ఇప్పపూలు	2009
48.	చెంచురాణి	చింతాదీక్షితులు	ఇప్పపూలు	2009

49.	చెట్టుకింద ఆఫీసు	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం	1993
50.	చెలగాటం	ఆప్తచైతన్య	జంఝూవతి	2006
51.	జంగుబాయి	గోపి భాగ్యలక్ష్మి	ఇప్పపూలు	2009
52.	జీవితఖైదీ	మహాశ్వేతాదేవి	శనీచరి	1999
53.	జెండాకథ	సాహు	అడవిలో వెన్నెల	1985
54.	తండ్రికథ	కొలకలూరి ఇనాక్	కాకి	2009
55.	తగువులు	సువర్ణముఖి	సువర్ణముఖి	1996
56.	తల్లీకూతుళ్ళు	ఎ.అప్పల్నాయుడు	ప్రత్యామ్నాయం	1998
57.	తీర్పు	భూషణం	కొండగాలి	1987
58.	తుడుం	అల్లం రాజయ్య	అడవిలో వెన్నెల	1985
59.	దండారి	ఫణికుమార్	ఇప్పపూలు	1980
60.	దాడి	పి.విద్యాసాగర్	ఇప్పపూలు	2009
61.	దారి	మల్లిపురం జగదీశ్	ఇప్పపూలు	2009
62.	దారి	సువర్ణముఖి	సువర్ణముఖి	1996
63.	దొంగతనం	మహాశ్వేతాదేవి నిర్మలానంద(అను)	శనీచరి	1999
64.	నమ్మిక	భూషణం	నాగావళి కథలు	1995
65.	నమ్ముకున్న రాజ్యం	శాంతినారాయణ	నమ్ముకున్నరాజ్యం	2004
66.	నా మొకం మళ్లొచ్చింది	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెంకతలు	1993
67.	నిర్ణయం	సాహు	అడవిలో వెన్నెల	1985
68.	నువ్ మంచి గుండుమామ	ఫణికుమార్	గోదావరి గాథలు	1989
69.	నెగడు	నల్లూరి రుక్మిణి	అరుణతార	2007
70.	పంట	ఎ.అప్పల్నాయుడు	పోడు-పోరు	1988
71.	పనిపిల్ల	తుమ్మేటి రఘోత్తమరెడ్డి	వందేళ్ళ తెలుగు కథ	2004
72.	పయనం	వి.ఆర్.రాసాని	ఇప్పపూలు	2009
73.	పుడింగి	చంద్రలత	పుడింగి	2004
74.	పెళ్ళికావాలి	సాహు	అడవిలో వెన్నెల	1985
75.	పేరెంట్	వాడ్రేవు వీరలక్ష్మీదేవి	కొండఫలం	2009

76.	పొరలు	ఎమ్.జగదీష్	గాయం	2008
77.	పోటెత్తిన జన సంద్రం	జీవన్	ఇప్పపూలు	2009
78.	పోడు – పోరు	ఎ.అప్పల్నాయుడు	పోడు-పోరు	1988
79.	ప్రజాకోర్టు	ఎ.అప్పల్నాయుడు	పోడు-పోరు	1988
80.	ప్రొఫెసర్ హేమండార్ఫ్	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం	1993
81.	ఫిరంగిలో జ్వరం	సింగమనేని నారాయణ	ఇండియాటుడే	2002
82.	బతుకాకు	గంటేడ గౌరునాయుడు	ఏటిపాట	1997
83.	బిగిసిన ఆ పిడికిళ్లు	శిరంశెట్టి కాంతారావు	ఇప్పపూలు	2009
84.	బియ్యం	ఉప్పల నరసింహం	ఎర్రలైటు	1994
85.	బుగతోడు – గూడుబండి	ఎ.అప్పల్నాయుడు	పోడు-పోరు	1987
86.	బురద	అల్లంరాజయ్య	శ్వేతరాత్రులు	1993
87.	బెడ్డశిస్తు	సువర్ణముఖి	సువర్ణముఖి	1996
88.	భీకరయుద్ధం తర్వాత	మహాశ్వేతాదేవి	శనీచరి	1999
89.	భూమికొరకు	సాహు	అడవిలోవెన్నెల	1985
90.	భూమికోసం	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం	1993
91.	మకర సవర	మహాశ్వేతాదేవి	శనీచరి	1999
92.	మనలో మాట	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం	1993
93.	మరట్ తుడుం పాయానా	సాహు	అడవిలోవెన్నెల	1985
94.	మలుపు	అల్లం రాజయ్య	ఇప్పపూలు	2009
95.	మళ్ళినచ్చలైట్లు	సువర్ణముఖి	సువర్ణముఖి	1996
96.	మా బడి	మయూరి	కథా కెరటాలు	2001
97.	ముట్టడి	ముదిగంటి సుజాతరెడ్డి	మింగుతున్న పట్నం	2001
98.	మూగబోయిన శబ్దం	పద్దం అనసూయ	ఇప్పపూలు	2009
99.	యాడి	గీతాంజలి	బచ్చేదాని	2003
100.	రక్తపింజెర	సాహు	అడవిలోవెన్నెల	1985
101.	రక్తాశ్రువు	గంటేడ గౌరునాయుడు	ఏటిపాట	1997
102.	రగల్ జెండా మైసివాకట్	జంగు	అడవిలోవెన్నెల	1985
103.	రాకితల్లి	ఫణికుమార్	గోదావరి గాథలు	1989

104.	రాగాల చెట్టు	గంటేడగౌరునాయుడు	ఏటిపాట	1997
105.	రాజాసాబ్	ఫణికుమార్	గోదావరి గాథలు	1989
106.	రాజులమడుగు	ఫణికుమార్	గోదావరి గాథలు	1989
107.	రోడ్డు మీద లాంచి! ఆకాశవాణి నందిగామ	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం	1993
108.	వరదలలో నాగారం	ఫణికుమార్	గోదావరి గాథలు	1989
109.	వాళ్ల అల్లుళ్ళువద్దు – కోడళ్ళు వద్దు	ఫణికుమార్	గోదావరి గాథలు	1989
110.	విత్తనం	భూషణం	కొండగాలి	1987
111.	వెలుగుదారి	సుంకోడి దేవేంద్రాచారి	అన్నంగుడ్డ	2007
112.	వేట	వి.ఆర్.రాసాని	పయనం	2007
113.	వేటకుక్క	పి.సుబ్రహ్మణ్యం	పోట్లూరి సుబ్రహ్మణ్యం	2005
114.	శనీచరి	మహాశ్వేతాదేవి	శనీచరి	1999
115.	శాపాలు దాగితే సెరువెండుద్దా సారూ	ఎ.విద్యాసాగర్	భద్రాచలం మన్నెం	1993
116.	శాస్త్రిగారు	ఫణికుమార్	గోదావరి గాథలు	1989
117.	శిలకోల	ఎమ్.జగదీష్	గాయం	2008
118.	షా	ఎ.అప్పల్నాయుడు	కథావార్షిక	2005
119.	సంబూ అక్క	ఫణికుమార్	గోదావరి గాథలు	1989
120.	సావుకర్చు	సువర్ణముఖి	సువర్ణముఖి	1996
121.	సికాకొలం	సువర్ణముఖి	సువర్ణముఖి	1996
122.	సీతమ్మకు ఒకసారే - చెంచితకు ప్రతిరోజు	తాయమ్మ కరుణ	ఆంధ్రజ్యోతి 2-10-	2008
123.	సుక్కి	సువర్ణముఖి	సువర్ణముఖి	1996
124.	సుగాలీ కుటుంబం	చింతాదీక్షితులు	దాసరిపాట	1956
125.	హత్య	పి.చంద్	భూనిర్వాసితులు	2000
126.	512	కరుణకుమార	ఇప్పపూలు	2009

అనుబంధం – 2

వివిధ విశ్వవిద్యాలయాలలో గిరిజనులపై వచ్చిన కొన్ని పరిశోధన గ్రంథాలు

1. అంజనీదేవి, దివిటి. **సమ్మక్క సారలమ్మ జాతర సాంస్కృతిక అంశాలు,** తెలుగు శాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, 2002.

   సమ్మక్క సారాలమ్మ సంబంధిత కథలు, పాటలు, ఐతిహ్యాలు, గుడి నిర్మాణం, పూజారులు, గోత్రాలలో పూజా విధానం, దేవతల రూపాలు, ఆదాయంలో వాటా, పూనకాలు, ఎదురుకోళ్ళు, బంగారం (బెల్లం) తూకాలు, సంతానం కోసం వ్రతం. కోడెలు కట్టడం, జువ్వి చెట్టు మహిమ. పవిత్ర బండారి, బలి, గిరిజనుల పండుగలైన విత్తనము పండుగ, పొట్ట పండగ, పెద్దల పండుగ, చిక్కుడుకాయ కోత పండుగ, మండ మెలిమే పండగ, విప్పపూవు పండగ, పచ్చ పండుగ విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

2. అప్పారావు,జర్రా. **విశాఖపట్నం జిల్లా గిరిజన విజ్ఞానం – ఒక పరిశీలన**, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2003.

   విశాఖపట్నం జిల్లా గిరిజనుల జీవిత చిత్రణ, జీవిత సామాజిత స్థితిగతులు, గోత్రాలు, పండుగలు,మౌఖిక కథలు,గిరిజనుల గేయాలు మొదలైన విషయాలను గురించి అధ్యయనం ఉంది.

3. ఆదెప్ప.ఎ.**అనంతపురం జిల్లా వాల్మీకుల సాంస్కృతిక అధ్యయనం**,తెలుగు శాఖ,శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం,1997.

   అనంతపురం జిల్లా వాల్మీకుల నివాస ప్రాంతాలు సామాజిక స్థితి. వాల్మీకుల వసతి, ఆహారం, వృత్తి, వేష భూషణాలు, ఇంటి పేర్లు, గోత్రాలు, పండుగలు, వ్రతాలు, న్యాయ వ్యవస్థ, సాంఘికాచారాలలో జననం,పురుడు,నామకరణం, అన్నప్రాసన, పెద్దమనిషి, వివాహం, మరణం, ఉగాదిరోజు వేటకు పోవు ఆచారం, బలి, వాల్మీకుల వినోదాలు వేడుకలు. వాల్మీకుల జానపద పాటల్లో కపిల, పంట, కోత,నాట్లు, కలుపు, భక్తి, కాన్పు, భజన, నలుగు, కోలాట పాటలు. జానపదవైద్యం, వాల్మీకుల మతం, ధార్మిక జీవనం, వాల్మీకుల పురాణ పురుషుడు, బోయ పాలెగాళ్ళ సంస్థానాలపై అధ్యయనం ఉంది.

4. ఆరీఫ్ అలీ,ఎమ్.డి., **ఎ స్టడీ ఆఫ్ హెల్త్ కల్చర్ ఆఫ్ లంబాడాస్ ఆఫ్ అంబోద్ తండా**, మానవీయశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం,1996.

స్వస్థత, సంస్కృతి విషయాలలో లంబాడీల ఆచార వ్యవహారాలకు సంబంధించిన విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

5. ఐలయ్య,కె., **ఎ సోషలాజికల్ స్టడీ ఆఫ్ లంబాడీస్ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్**, సామాజికశాఖ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం,1992.

వరంగల్ జిల్లా లంబాడీల సామాజిక జీవితంలో కుటుంబము, వివాహము, వివాహ పద్ధతులు,వితంతువివాహం,కట్నకానుకలు,ఆహారఅలవాట్లు,మద్యంధూమపానం,దుస్తులు, ఆభరణాలు,భాషావిషయాలు, వ్యవసాయం, పశుపోషణ, కట్టెల అమ్మకం. గొర్రెలు, మేకల పెంపకం, సారాతయారీ అమ్మకం. తండాలో రాజకీయ వ్యవస్థ. న్యాయ విధానం, పరిపాలన, తుల్జా, సీత్లా అమ్మవార్ల పూజ విషయాలపై అధ్యయనం ఉంది.

6. కృష్ణారెడ్డి,బి., **ఎ ట్రైబ్ ట్రాన్సిషన్ ద సుగాలి ఆఫ్ రాయలసీమ రిజియన్ ఆఫ్ ఎ.పి.**, మానవీయ శాఖ, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం,1984.

రాయలసీమ ప్రాంతంలోని సుగాలీలవివాహము,కుటుంబము,బంధుత్వాలు, సుగాలీల మతం, నమ్మకాలు, ఆచార సాంప్రదాయాల గురించి అధ్యయనం ఉంది.

7. కృష్ణా నాయక్.కె., **సోషియో ఎకనామిక్ చేంజ్ ఇన్ ద సుగాలి ట్రైబ్, ఎ స్టడీ ఇన్ హిస్టారికల్ పర్ స్పెక్టివ్ ఇన్ అనంతపురం డిస్ట్రిక్ట్,ఎ.పి.,**చరిత్ర శాఖ, శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం, 1991.

సుగాలీల సమాజం, కుటుంబం, వివాహ వేడుకలు, సుగాలి మహిళ విడాకులు వితంతు వివాహం, ఇంటిపేర్లు, సుగాలి సాంప్రదాయం, ఆర్థిక వ్యవస్థ, పశు సంపద, వ్యవసాయం, కూలి, వస్త్రాలు, తాగుడు పద్ధతి. సంప్రదాయ రాజకీయ వ్యవస్థ, పరిపాలన, సుగాలి పంచాయితీ విధానం నాయక్ పాత్ర. సుగాలీల మతం, నమ్మకాలు, పూర్వీకుల పూజ, తండా పూజారి, మారెమ్మ పూజ, మరణం, దహన సంస్కారాలు, పండుగలు. అభివృద్ధి విషయాలపై అధ్యయనం ఉంది.

8. గోనా నాయక్, ఎమ్., **సుగాలి సంస్కృతి భాషా సాహిత్యాలు**,తెలుగు శాఖ, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, 1993.

బంజారాల సమాజ నిర్మాణం, కులవ్యవస్థ, నాయకుని పాత్ర. గోర్ పంచాయితి, ఢాఢి, ఢాలియా,న్యాయ నిర్ణయ పద్ధతి.సుగాలి వంశ నామాలు, వివాహ సంబంధాలు, ఏడ్పు సాంప్రదాయం,బహుభార్యత్వం,దేవర న్యాయం,ఇల్లరికం మరణ ఆచారాలు. వస్త్రాభరణాలు.

భాషా సంగ్రహణ వివరాలలో భారత దేశంలో గోర్ బోలి. సుగాలీల భాషా స్థూల పరిశీలన గేయాలు, కథలు, పొడుపు కథలపై అధ్యయనం ఉంది.

9. చలపతి రెడ్డి,జి. **మ్యారేజ్ ఫామిలీ అండ్ కిన్ షిప్ అమాంగ్ యానాది ట్రైబ్ ఆఫ్ నెల్లూర్ పల్లి, కొత్తపాలెం ఆఫ్ నెల్లూరు డిస్ట్రిక్ట్**, సామాజిక శాస్త్రం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, 1978.

నెల్లూరు జిల్లాలోని యానాది తెగల వివాహము, కుటుంబము, బంధుత్వాలు, దుస్తులు, ఆభరణాలు, మతం, జీవిత చక్ర సంబంధాలలో పుట్టుక, నామకరణం, వివాహము, మరణంకు సంబంధించిన ఆచారాలు. ఉపతెగల పేర్లు వివాహ రకాలు పద్ధతుల విషయాలపై అధ్యయనం ఉంది.

10. నరసింహ రాజు, ఎమ్.పి., **సోషల్ స్ట్రక్చర్ అండ్ ఫెర్చిలిటి, ఎ స్టడీ అఫ్ కోయాస్ఇన్ ఏజెన్సీ ఏరియా ఆఫ్ ఆంధ్రప్రదేశ్**, సామాజికశాఖ, శ్రీవేంకటేశ్వరవిశ్వవిద్యాలయం, 1984.

ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతంలోని కోయ గిరిజనుల సామాజిక స్థితిగతులు. ఆచార సాంప్రదాయాలలో కోయ తెగ పుట్టుక. ఉప తెగలు, వంశనామాలు, వంశాలకు సంబంధించిన దేవతలు, చిహ్నాలు, బంధుత్వాలు, ఆస్తి, గ్రామ న్యాయవిధానం. వివాహాలు, రకాలు, మతం, వివాహ వయస్సు, నమ్మకాలు, క్షుద్ర దైవాలపై భావం. కోయలలో స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై అధ్యయనం ఉంది.

11. నరసింహా రావు, వి.ఎల్., **సవర అండ్ జాతపు ఎ డెమో జెనెటిక్ స్టడీ**, మానవీయ శాఖ, ఆంధ్ర విశ్వవిద్యాలయం, 1985.

సవర మరియు జాతపు తెగల జీవిత చక్ర సంబంధాల విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

12. పద్మావతిబాయి,కుర్ర. **తెలుగు సామెతలు-బంజారా సామెతలు తులనాత్మక పరిశీలన**. తెలుగుశాఖ,హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2005.

బంజారాల పరిచయం, జీవన నేపథ్యం, గోత్రాలు, శాఖలు, బంజారా సామెతలు తెలుగు సామెతలను తులనాత్మకంగా అథ్యయనం చేయడం ఉంది.

13. ప్రకాశరావు. ఎన్., **తూర్పు గోదావరి జిల్లా పల్లె పాటలు పరిశీలన**, తెలుగు శాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1999.

తూర్పు గోదావరి జిల్లా కుటుంబ జీవనంలోని పారమార్థిక గీతాలు, బాంధవ్య గీతాలు, పిల్లల, వేడుక, హాస్యపు, కన్నీటి పాటలు. చారిత్రక గేయాలు, శృంగార గేయాలు, గిరిజన

గేయాలు. సంస్కృతిక జీవనంలోని మతం, పూజావిధానం, విశ్వాసాలు, ఆచారాలు, పండుగలు, వివాహం, వినోదాలు, విలాసాలు, పాటల విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

14. ప్రభాకర్,సంపుల. **ఖమ్మంజిల్లా గిరిజనుల సాహిత్యం,సంస్కృతి అంశాల అధ్యయనం**, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2011.

15. ప్రసాద్, ఐ.కె.వి., **ఆంధ్రరాష్ట్రంలోని యానాదులు,సామాజిక జీవన సంస్కృతి పరిశీలన**, తెలుగు శాఖ, నాగార్జున విశ్వవిద్యాలయం, 1997.

16. ప్రసాదరావు, డి.ఎల్., **యూన్ ఎనాలసిస్ ఆఫ్ కిన్ షిప్, ఎకానమి అండ్ రిలీజియన్ ఆఫ్ ద జాతపూస్ షెడ్యూల్డ్ ట్రైబ్ ఇన్ అంధ్రప్రదేశ్**, మానవీయ శాస్త్రం, ఆంధ్ర విశ్వవిద్యాలయం, 1970.

జాతపు తెగలో బంధుత్వాలు, వివాహాలు, కుటుంబం, మంత్రతంత్రాలు, జీవిత చక్ర సంబంధాల విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

17. మునిరత్నం రెడ్డి. **అగస్తి రెడ్డి, బగత అండ్ ద రిలేటెడ్ ట్రైబ్స్ ఎ స్టడీ ఆఫ్ ఇంటర్ ట్రైబల్ అండ్ ఇంట్రా ట్రైబల్ ప్యాటర్న్ ఆఫ్ ఇన్ ద విశాఖపట్నం ఏజెన్సీస్**, మానవీయ శాస్త్రం, ఆంధ్ర విశ్వ విద్యాలయం, 1971.

బగత తెగ మరియు ఉప తెగల సంబంధాలు. వృత్తికారులు ఇతర కార్యక్రమాలు. పశుసంపద, గిరిజనుల పంచాయితీ, రాజకీయ మరియు న్యాయ పరిపాలన విభాగాలు. ముటాదార్ల విధానం, జీవిత చక్ర సంబంధాలు, వివాహము, ఇల్లరికపు పెళ్ళి, విడాకులు, బంధుత్వాలు, ఆచారాలు నమ్మకాలు. మారుతున్న సంస్కృతి, బగతల అంతర్, బహిర్ తెగలలో మార్పుల విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

18. మురళీ కృష్ణ,కె.,**తూర్పు గోదావరి జిల్లా గిరిజన కథలు ఒక పరిశీలన**, తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వ విద్యాలయం, 1995.

19. రమేష్,భట్టు., **సోసైటి అండ్ కల్చర్ ఆఫ్ బంజారస్ ఇన్ ఎ.పి. ఎ కేస్ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్**, చరిత్ర సంస్కృతి పురావస్తు శాస్త్రం పీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 1998.

బంజారాల సామాజిక పరిస్థితులు, బంజారాల ఉప తెగల గురించి, సాంఘిక, సాంస్కృతిక అంశాలు, నమ్మకాలు తదితర అంశాలపై అధ్యయనం ఉంది.

20. రాఘవరావు,డి.వి., **కొండ దొరాస్, ఎ స్టడీ ఇన్ సోషియో కల్చరల్ ఛేంజ్**, మానవీయ శాస్త్రం , ఆంధ్ర విశ్వవిద్యాలయం, 1975.

కొండదొరల వస్తు సంస్కృతి గృహనిర్మాణం, పరికరాలు, ఆయుధాలు, ఆహార సేకరణ, వేట, కొండదొరల పశుసంపద, అప్పులు, ముఠాదారి పద్ధతి, కుటుంబమం రకాలు, విడాకులు, మత సంబంధిత విషయాల గురించి అధ్యయనం ఉంది.

21. రాజారాం, కామెర., **గోండుల సాహిత్య సాంస్కృతిక అధ్యయనం**, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 1999.

గోండుల ప్రాచీన సంస్కృతి, ఆధునిక సంస్కృతి, గోండుల సాహిత్యంలో గేయాలు, కథా గేయాలు, గద్య కథనాలు సామెతలు, పొడుపు కథలు, గోండుల సాహిత్య సంస్కృతులపై జాతీయోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జోడెను ఘాట్ పోరాట ప్రభావం. ఇంద్రవెల్లి సంఘటనలు దళిత ఉద్యమాల ప్రభావం, సమకాలీన గోండుల సాహిత్యం సంస్కృతులపై అధ్యయనం ఉంది.

22. రాజ్ మహ్మద్.ఎమ్.డి, **తెలంగాణ గిరిజనుల మౌఖిత సాహిత్యం**, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 1992.

తెలంగాణలోని ముఖ్యమైన గిరిజన తెగల సంస్కృతి సాంఘికాచారాల పుట్టుక , సమర్త, వివాహం, మరణం ,శ్రామిక సాహిత్యం, మత సంబంధి సాహిత్యంలో రామాయణం, భారత, భాగవత సంబంధాలు, గ్రామ దేవత సంబంధాలు, జాతరలు, పండుగలపై అధ్యయనం ఉంది.

23. వీర్రాజు, పసమూర్తి. **ఎ జెనెటిక్ స్టడీ ఆఫ్ ద కొండ రెడ్డీస్,** మానవీయ శాస్త్రం, ఆంధ్ర విశ్వ విద్యాలయం 1973.

కొండరెడ్ల సంస్కృతి తదితర అంశాలపై అధ్యయనం ఉంది.

24. వెంకటేశ్వర్లు, చవ్వ. **కర్నూలు జిల్లా గిరిజనుల జానపద గేయాలు విమర్శనాత్మక పరిశీలన**, తెలుగుశాఖ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం,1993.

సుగాలీలు, ఎరుకలు, చెంచులు, యానాదుల భాష, గిరిజన సంస్కృతి లోని పండుగలు, నామకరణం, వివాహం, వితంతు వివాహం, అంత్యక్రియల సంస్కృతి, గిరిజనుల జానపద గేయాలలో పని పాటలు, పిల్లల పాటలు, బాంధవ్య గేయాలు ,శృంగార, హాస్యపు, విషాద ,తాత్విక, వేడుక గేయాలు పండుగ పాటలపై అధ్యయనం ఉంది.

25. వేణుగోపాల.విట్ట, **ప్రాచీనాంధ్ర సాహిత్యంలో గిరిజన జీవన చిత్రణ,** తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 1991.

ప్రాచీనాంధ్ర సాహిత్యంలో గిరిజన ప్రస్తావన, ప్రబంధాలలో యక్షగానాలలో,కావ్య ప్రబంధాలలోనిగిరిజనులపాత్రలు,పురాణాలలోజంతవ్య అంశాలు,ప్రాచీనాంధ్ర సాహిత్యంలోని గిరిజనుల జీవన విధానం, ఆచార వ్యవహారాలు, వేట వర్ణనలు, భాషా విషయాలను గురించి అధ్యయనం ఉంది.

26. శివరామ కృష్ణమూర్తి, పిరాట్ల, **తెలుగు గిరిజన గీతాలు**, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వ విద్యాలయం, 1982.

గిరిజనుల సామాజిక సంబంధాలు కొండరెడ్ల పాటలు.బగత, కొండదొర, కొండ కమ్మరి, వాల్మీకి పాటలు, తెలుగు సంస్కృతిలో గిరిజనుల భూమిక. తెలుగు గిరిజనుల భాషా మాండలికం తదితర విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

27. శ్రీరాములు,టి., **ఎన్విరాన్ మెంటల్ ఛేంజెస్ అండ్ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ ట్రైబల్ కమ్యూనిటీస్, విత్ స్పెషల్ రిపరెన్స్ టు కోయ ట్రైబ్ ఇన్ ఖమ్మం డిస్ట్రిక్ట్ ఆఫ్ ఎ.పి**, సామాజికశాస్త్రం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 1999.

ఖమ్మం జిల్లాలోని కోయ తెగల సంస్కృతిలో సమాజం, ఉపతెగలు, గోత్ర నామాలు, తెగల దేవతలు, వివాహం , వివాహ పద్ధతులు, విడాకులు, వితంతు పునర్ వివాహం, కుటుంబ జీవిత సంబరాలు, మరణం, ఆహారం, దుస్తులు, ఆభరణాలు, మతం, మారుతున్నకోయల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక విషయాలపై అధ్యయనం ఉంది.

28. శేషగిరిరావు,గురుగుబెల్లి.,**అభివృద్ధిపథంలోకిఅడుగిడుతున్నల్లమలై అడవులలోని చెంచుల సామాజిక ఆర్థిక జీవనం మరియు విద్య, చరిత్ర సంస్కృతి**, పురావస్తు శాస్త్ర పీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2000.

చెంచుల సామాజిక జీవనంలో వివాహం,వితంతు వివాహం, కుటుంబం, ఆహారపు అలవాట్లు, బంధువుల మధ్య వరుసలు పాటించే విధానం, ఆరోగ్యం, కర్మకాండ, మూఢ నమ్మకాలు,ఆర్థిక జీవనంలో అటవి సంపద మొదలగు విషయాలపై అధ్యయనం ఉంది.

29. శంకరయ్య, జనపాల., **తెలుగు లంబాడీల గేయ సాహిత్యం**, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వ విద్యాలయం, 1999.

లంబాడీల బాల గేయాలలో తల్లులు పాడే గేయాలు,పిల్లలు పాడే పాటలు, పిల్లలు ఆటలు, శ్రామిక గేయాలలో మోట, నాట్ల, కోతల, విసుర్రాయి, విప్పపూవు వేరునప్పుడు పాడే పాటలు,స్త్రీల గేయాలలో కుటుంబాలంకరణ,నృత్య సంబంధి గేయాలు,శృంగార గేయాలలో

ప్రేయసి ప్రియుల, బావ మరదళ్ళ గేయాలు, ఆచార, దేవత పారమార్థిక కథా గేయాల భాషా విశేషాలపై అధ్యయనం ఉంది.

30. సత్య నారాయణ, మానెపల్లి. **శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటంప్రజా సాహిత్యం,** సాహిత్య పీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 1991.

శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాటానికి సంబంధించిన పాటలపై అధ్యయనం ఉంది.

31. సత్యనారాయణ మూర్తి,ఎ., **రిలీజియన్ అండ్ సోసైటీ ఆఫ్ ద కోయాస్ ఇన్ ద ఏజెన్సీ ఏరియా ఆఫ్ ఆంధ్రప్రదేశ్**, సామాజిక శాస్త్రం, ఆంధ్ర విశ్వవిద్యాలయం, 1971.

32. సదానంద, పి., **ఆర్ట్ అండ్ కల్చర్ ఆఫ్ మార్జినలైజ్డ్ నొమాడిక్ ట్రైబ్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్**, చరిత్ర శాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, 2000.

ఆశ్రిత కులాల కళలు, సంస్కృతి, మౌఖిక చరిత్ర, ప్రదర్శనకారుల కళలు ప్రదర్శనలు, పట్నం ప్రదర్శన కథలు,మౌఖిక చారిత్రాకాంశాలు తదితర విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

33. సుబ్రహ్మణ్య శాస్త్రి,పిరాట్ల., **తూర్పు గోదావరి జిల్లా గిరిజన కథలు ఒక పరిశీలన,** సాహిత్య పీఠం, పొట్టి శ్రీరాములుతెలుగు విశ్వవిద్యాలయం, 1994.

గిరిజనుల ఆచారవ్యవహారాలు ప్రస్తుత జీవన విధానం,సామాజిక సంబంధాలు మరియు గిరిజన కథల స్వరూప స్వభావాలు, జానపద కథలు సంస్కరణ, కథలు, భాషా విశేషాల గురించి అధ్యయనం ఉంది.

34. సూర్యనారాయణ. ఎమ్., **మ్యారేజ్, ఫ్యామిలీ అండ్ కిన్ షిప్ ఆఫ్ సవరా ఆఫ్ ఆంధ్రప్రదేశ్,** మానవీయ శాస్త్రం, ఆంధ్రవిశ్వవిద్యాలయం, 1977.

సవరల ఉప తెగలు, వ్యవసాయ పద్ధతులు, సవరల జీవిత చక్ర సంబంధాలు, వివాహానికి సంబంధించిన నియమ నిబంధనలు,వివాహ రకాలలోపెద్దలు కుదిర్చినవి, రెండవ వివాహము, విడాకులు, కుటుంబంలోని రకాలు, సభ్యుల సంబంధాలు, కుటుంబ అభివృద్ధి, బంధుత్వాల విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

35. హరిబాబు,గరికపాటి.**ఎరుకల భాషా సాహిత్యాలు-తెలుగు ప్రభావం,** తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం,2011.

ఎంఫిల్ పరిశోధన వ్యాసాలు

1. అరీఫ్ ఆలీ.యం.డి.,**ఎ స్టడీ ఆఫ్ ఎత్ నో మెడిసిన్ ఇన్ చెంచు విలెజ్**, మానవీయ శాస్త్రం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1990.

2. కిషోర్ కుమారి. నంద, **హెల్త్ అండ్ ఇల్ నెస్ అమాంగ్ ద కోయ, ఎ స్టడీ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,** మానవీయ శాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1999.

   ఖమ్మం జిల్లాలోని కోయ గిరిజనుల , స్వస్థత, అస్వస్థతలకు సంబంధించిన పద్ధతులు ఇతర సంప్రదాయ విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

3. కృష్ణ మాధవ్.హెచ్., **కల్చర్ అండ్ ఇల్ నెస్ ఆమాంగ్ ద సవర, ఎ స్టడీ ఇన్ సీతంపేట మండల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,** మానవీయ శాస్త్రం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1995.

   అస్వస్థత, స్వస్థతలలో సీతంపేటలోని సవర గిరిజనులు పాటించు సంప్రదాయ పద్ధతిని గురించి అధ్యయనం ఉంది.

4. గణపతి.యం.ఎస్., **ప్రకాశం జిల్లా గిరిజన జానపద గేయాలు ఒక పరిశీలన**, తెలుగుశాఖ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, 1993.

5. గోపాల్,వి.,**బంజారా భాషా సామాజిక శాస్త్ర పరిశీలన**,భాషాభివృద్ధి పీఠం,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 1996.

6. గోపినాథ్ రాథోడ్,పి. **కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవన చిత్రణ**, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం,2010.

   కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవితాల్లో కనిపించే గిరిజన జీవితాన్ని, సంస్కృతీ సాంప్రదాయాలను, వారి సామాజిక జీవన వైశిష్ట్యం గురించి అథ్యయనం ఉంది.

7. చంద్రశేఖర్ రావు,దాడి., **రంపచోడవరం అడ్డతీగల మండలం గిరిజన గేయాలు ఒక పరిశీలన**, సాహిత్య పీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 1996.

   రంప చోడవరం, అడ్డతీగల మండల గిరిజన గేయాల్లోని సాంఘిక జీవనంలో ఆహారం, అటవీ ఉత్పత్తులు, పోడు వ్యవసాయం, గృహ నిర్మాణం, సంతలు, వేట, ప్రాంతీయ ముఠాదారి వ్యవస్థలు. సాంస్కృతిక జీవనంలో పెండ్లి, విడాకులు, మతం, ఆచారాలు, నమ్మకాలు, ఆటలు, వినోదాలు, బలులు, వస్త్రధారణ, ఆభరణాలు, సామెతలపై అధ్యయనం ఉంది.

8. జ్యోతి,మిర్యాల., **సోదె ఒక పరిశీలన,** జానపద కళల శాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, 2003.

సోదె కళారూపస్థానం,సోదె పుట్టు పూర్వోత్తరాలు, సోదె కళాకారుల జాతుల సామాజిక సాంస్కృతిక నేపథ్యం. సోదె ప్రదర్శన పద్ధతిపై అధ్యయనం ఉంది.

9. తిరుపతి నాయక్,భూక్యా. **లంబాడీ భాషా సాహిత్యాలపై తెలుగు భాష ప్రభావం**. తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2005.

10. నరేంద్ర బోండ్ల.డి.జె., **హెబిటాట్ అండ్ కల్చరల్ ఎకాలజి ఆఫ్ ద కొండరెడ్డి**, మానవీయ శాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1994.

కొండరెడ్ల పర్యావరణం సాంస్కృతిక జీవన సంబంధాల విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

11. నాగలక్ష్మి, టి., **ట్రైబల్ వుమెన్ ఇన్ ఎ ఛేంజింగ్ సొసైటి విత్ స్పెషల్ రెఫరెన్స్ టు సుగాలిస్ ఇన్ అనంతపురం డిస్ట్రిక్ట్,** ఎ.పి., చరిత్రశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1999.

సుగాలీల ఆర్థిక వ్యవస్థ, సుగాలి మహిళా సామాజిక పరిస్థితి, సుగాలీలలో గోత్రాలు, తెగలు, రాజకీయ, న్యాయవ్యవస్థ, ఆభరణాలు, వివాహం, విడాకులు, మతం, పండుగలు, నృత్యాలు, పోటలు, సుగాలీల సంస్కృతిలో స్త్రీస్థానం మారుతున్న పరిస్థితులలో సుగాలీల మహిళల పరిస్థితి తదితర విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

12. పద్మలత, **బంజార గేయాలు**, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2000.

13. పద్మావతిబాయి,కె.**బాల్నేపల్లి తండా బంజారా గేయాలు**, తెలుగుశాఖ,హైదరాబాద్ విశ్వవిద్యాలయం,2000.

14. భంగ్యా,భూక్యా, **కల్చరల్ హిస్టరీ ఆఫ్ లంబాడా ట్రైబ్స్ ఇన్ మోడ్రన్ ఆంధ్ర**, చరిత్రశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1998.

లంబాడీల సాంస్కృతిక అంశాలలో మత విషయాలు, హోళి పుట్టుక, కంకాళి, సేవాభయ్యా, మేరమ్మ, సీత్లా, వివాహ వేడుకలు మరియు చరిత్రకు సంబంధించిన విషయాలపై అధ్యయనం ఉంది.

15. భాగ్లు.పి. **వ్యవహార బంజారా భాషలో గృహసంబంధ, వస్తు సంజయ నామాల అధ్యయనం**, తెలుగశాఖ,హైదరాబాద్ విశ్వవిద్యాలయం,2008.

16. మమత, వి., **కాగినేషన్ అండ్ కమ్యూనికేషన్ ఇన్ ట్రైబల్ ఆర్ట్. ఎ కేస్ ఆఫ్ ద గోండ్స్ ఆఫ్ ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్,** ప్రాంతీయ అధ్యయన కేంద్రం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1994.

ఆదిలాబాద్ జిల్లాలోని గోండుల కళలు, సంస్కృతి, సంప్రదాయాలు వారి గృహ నిర్మాణం, జీవన విధానం, దేవతలు, పాటల విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

17. మాల్యాద్రి. కె.**ప్రకాశం జిల్లా గిరిజన జానపద గేయాలు ఒక పరిశీలన,** తెలుగుశాఖ, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, 1994.

ప్రకాశం జిల్లా గిరిజనుల జీవన విధానం, గిరిజన తెగలు, ఎరుకల, యానాదుల, చెంచుల, సుగాలీల జీవన విశేషాలు, వేడుక పాటలలో సమర్త, పెళ్ళి, నలుగు, ఎగతాళి, హారతి, గొబ్బి, జక్కు, కాట పాటలు, శృంగార గేయాలలో బూతు , ప్రలోభ, వంచక శృంగారం, పెళ్ళి పాటల్లో భార్యాభర్తల మధ్యహాస్యం, బావ మరదల్ల మధ్యహాస్యం, వదినా మరదళ్ళ మధ్యహాస్యం, జోస్యంలో బూతు ప్రయోగం వల్ల హాస్యం, పారమార్థిక గేయాలపై అధ్యయనం ఉంది.

18. రమేష్,జరుపుల.**అడవిలో వెన్నెల (గిరిజన పోరాట కథలు) సమగ్ర పరిశీల**న, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2008.

19. రవి,వి. **గిరిజన జీవిత రేఖా చిత్రాలు అనుభవ గాథలు**, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వ విద్యాలయం, 2002.

అనుభవ గాథల్లో చిత్రితమైన గిరిజన తెగలు వారి జీవన విధానం, మన్నెం కథలు గిరిజనులు, గోదావరి గాథలు భద్రాచలం మన్నెం కథల విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

20. రవిందర్, దుర్గం.,**స్టడీస్ ఇన్ సెలెక్ట్ విలేజ్ డైటిస్ ఆఫ్ ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్**, చరిత్ర పురావస్తు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 1992.

ఆదిలాబాద్ జిల్లా గ్రామ దేవతలలో పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, ముత్యాలమ్మ, పోతురాజు, ఊరపండుగ, గిరిజన దేవతలలో భీమన్న, పెరసాపేన్, ఆకీపేన్,ఐలమ్మ, గ్రామ దేవతల పూజా విధానంపై అధ్యయనం ఉంది.

21. రవిందర్ రావు, టి., **సోషియో ఎకనామిక్ ప్రొఫైల్ ఆఫ్ కోయాస్ ఫ్రమ్ ఏటూరు నాగారం రీజయన్ వరంగల్ డిస్ట్రిక్ట్**, చరిత్ర సంస్కృతి పురావస్తుశాస్త్రం పీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 1997.

ఏటూరునాగారం ప్రాంత కోయ గిరిజనుల సామాజిక పరిస్థితులలో ఇంటి నిర్మాణాలు, గృహ సంబంధిత, వస్తు సంస్కృతి ఆహారం, దుస్తులు, ఆభరణాలు, జీవిత చక్ర

సంబంధాలు, వివాహం, విడాకులు, కోయ నృత్యం, పండుగలు, సమ్మక్క సారలమ్మ జాతర, నమ్మకాలపై అధ్యయనం ఉంది.

22. రాజారాం, కామెర. **జానపద విజ్ఞానం గోండుల ఆచార వ్యవహారాలు**, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 1993.

గోండుల పుట్టుక కథలు, గోండుల తెగలు, గోండుల గృహ జీవనంలో జననం, నామకరణం, సమర్త, వివాహం పద్ధతులు, మరణం, కర్మకాండ, జీవన విధానంలో వ్యవసాయ జీవనం, చేపల, జంతువులవేట, పండ్లు ఫలాలు, పండుగలు ఉత్సవాలు, అకాడి, దీపావళి, కొంత్త పంటల, దురారి, పూర్ణిమ, ఇప్పబుర్రి, బీన్, పెరిసపెన్ పండుగలు, నాగోబా జాతర, గోండులు పరిసర ప్రాంతాల ప్రజల ఆచార వ్యవహారాలపై తులనాత్మక పరిశీలన ఉన్నది.

23. రాజారాం,జె., **వరంగల్ జిల్లా బంజారాల వచన కథలు**, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వ విద్యాలయం, 1998.

24. రాంబాబు,నూనావత్.**లంబాడీ-తెలుగు జాతీయాల తులనాత్మక పరిశీలన,** తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం,2008.

బంజారాల జీవన శైలి పరిచయం, బంజారాల పదవ్యుత్పత్తి, బంజారాల పర్యాయనామాలు, చారిత్రక నేపథ్యం మొదలైన విషయాలతోపాటు లంబాడీల తెలుగు జాతీయాల తులనాత్మక అధ్యయనం ఉంది.

25. రాంబాబు, మల్లవరపు., **ఎత్ నోమెడిసినల్ ప్రాక్టిసెస్ ఆఫ్ ద కోయాస్ ఆఫ్ భద్రాచలం, ఎ కేస్ స్టడీ ఆఫ్ బొడ్డుగూడెం విలేజ్**, ఖమ్మం డిస్ట్రిక్ట్, ప్రాంతీయ అధ్యయనం కేంద్రం, హైదరాబాద్ విశ్వ విద్యాలయం, 2000.

భద్రాచలం ప్రాంతంలో కోయ గిరిజన తెగ ఆచరిస్తున్న గిరిజన వైద్యం మరియు పర్యావరణం, కోయల సామాజిక, సాంస్కృతిక విషయాలు, పశుపోషణ, సంప్రదాయంగా మద్యం తయారీ, నాటువైద్యం, భూత వైద్య విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

26. రాజేంద్ర,అజ్మీరా. **తెలుగు – లంబాడీ వాచకాలు : తులనాత్మక పరిశీలన**, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2011.

27. రేణుక,డి., **ట్రైబల్ వుమెన్ ఇన్ ఆర్బన్ సెట్టింగ్ బంజారాస్ ఆఫ్ హైదరాబాద్**, మానవీయ శాఖ,హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1990.

28. వెంకట్ లాల్,జి. **తెలుగు నవల్లో లంబాడీల జీవిత చిత్రణ,** తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2002.

29. విజయ్,థరావత్. **సరిహద్దు,రాగో నవలల్లో గిరిజన జీవిత చిత్రణ,** తెలుగుశాఖ,హైదరాబాద్ విశ్వవిద్యాలయం,2009.

30. విజయలక్ష్మి, వై.యమ్.యస్, **సోషియో ఎకానమిక్స్ కండిషన్ ఆఫ్ ట్రాబ్ వుమెన్ గుండి గంగ విలేజ్ ఆఫ్ ప్రకాశం డిస్ట్రిక్ట్,** మహిళా అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, తిరుపతి, 1997.

31. వెంకటలాల్, గంగావతు., **తెలుగు నవల్లో లంబాడీ (బంజార)ల జీవన చిత్రణం,** తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2002.

తెలుగు నవలలో లంబాడీల ఆచార వ్యవహారాలు, కుటుంబ జీవనం, పుట్టుక నుంచి చావు వరకు జరుపుకునే విధులు వేడుకలు, అలవాట్లు, ఆటపాటలు, వేషధారణ, వినోదాలు, ఇతరులతో వ్యవహరించే విషయాల గురించి అధ్యయనం ఉంది.

32. వెంకటేశ్వర్లు,చువ్వ., **కర్నూలు జిల్లా చెంచుల సామాజిక సాంఘిక సాహిత్యాల పరిశీలన,** తెలుగు శాఖ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, 1992.

కర్నూలు జిల్లాలో చెంచుల సామాజిక సాంఘిక ఆచార వ్యవహారాలు, పనిపాటలు, వేట పాటలు, పొలం పాటలు, మంచె పాటల, వన దేవరపాట, బాంధవ్యాలు, పిల్లల పాటలు, శృంగార గేయాలు, హాస్య గీతాలు, కన్నీటి పాటలు, ప్రార్ధనా గేయాల గురించి అధ్యయనం ఉంది.

33. శంకరయ్య, జనపాల, **కరీంనగర్ జిల్లా లంబాడీల ఆచార వ్యవహారాలు,** తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 1993.

కరీంనగర్ జిల్లా లంబాడీల ఆచార వ్యవహారాల్లో బాల్య, కౌమార, యవ్వన, పెళ్ళితంతులు విడాకులు, వితంతు వివాహాలు, అంతిమ యాత్ర నమ్మకాలు, పండుగలు, నోములు, ఉత్సవాలు, జాతరలు, ఆహార పానీయాలు, దుస్తులు, ఆభరణాలు, హస్త కళలు, ఐతిహ్యాలు, వంశావళి, భాషా లిపికి సంబంధించిన విషయాలపై అధ్యయనం ఉంది.

34. శ్రీను,కేతావత్. **కొండరెడ్ల గేయసాహిత్యం : భాషా సామాజిక పరిశీలన,** తెలుగుశాఖ, హైరదాబాద్ విశ్వవిద్యాలయం, 2009.

35. సత్తయ్య, మానం., **ఆదిలాబాద్ రాజ్ గోండుల దండారి పండుగ నృత్యగీతాలు ఒక పరిశీలన,** జానపద కళలశాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2001.

రాజ్ గోండుల చరిత్ర, పండుగలు, దండారి పండుగ, గుస్సాడీ నృత్య గీతాల ప్రదర్శన పద్ధతిలో అకాడి పేన్ పూజ. దండారి పండుగ, దండారి నృత్య చరిత్ర, ప్రదర్శనా పద్ధతి, గుస్సాడి వేషం, నృత్యం, వస్తు సేకరణ, గిరిజన సంగీత ఆవిర్భావంపై అధ్యయనం ఉంది.

36. స్వరూపరాణి, సిహెచ్., **ట్రైబ్ పీసెంట్ ఎలైట్ ఎ స్టడీ ఆఫ్ ఎక్యురలెషన్ ఇన్ మిడివల్ ఆంధ్ర,**, చరిత్రశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1995.

మధ్య యుగ ఆంధ్రదేశంలో గిరిజన సంస్కృతి, ఆర్థిక వ్యవస్థ, వేట, ఆహారోత్పత్తి, గిరిజనులకు ఇతరులతో సంబంధాలు, మతం, ఆచారాలు, నమ్మకాలు, గిరిజనుల సామాజిక జీవితంలో స్త్రీ, వస్తు సంస్కృతిలో దుస్తులు, ఆభరణాలు, సామాజిక స్థితి తదితర విషయాలను గురించి అధ్యయనం ఉంది.

37. సామల్, బొనాని., **ఎ స్టడీ ఆఫ్ కిన్ షిప్ అండ్ మ్యారేజ్ అమాంగ్ ద కొండా దొరాస్ ఆఫ్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్,** మానవీయ శాస్త్రం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1989.

విశాఖ జిల్లాలోని కొండ దొరలలో బంధుత్వాలు, వివాహాల గురించి అధ్యయనం ఉంది.

38. సిల్మానాయక్, అజ్మీర,**నల్లగొండ జిల్లా నూతనకల్ మండలంలోని లంబాడీల జానపద వివాహ ఆచార వ్యవహారాలు,** తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 2002.

లంబాడీల వివాహ ఆచారాలు, లంబాడీల వివాహ ఆచార గేయాల విషయాల్ని గురించి అధ్యయనం ఉంది.

39. సుమతి ప్రియదర్శిని, **స్టడీ ఆఫ్ బంజారా డాన్స్ త్రూ క్లాసిక్ టెక్ట్స్**, జానపద కళల శాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2003.

40. సూర్యనారాయణ, టి., **ఆత్మకూరు మండలం బంజారా గేయాల పరిశీలన**, తెలుగుశాఖ, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, 1999.

41. హరిశ్చంద్ర నాయక్, ఎల్**., బంజారా కథలు ఒక పరిశీలన**, తెలుగుశాఖ, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, 2000.

బంజారాలు చెప్పే చారిత్రక కథల్లో పృథ్వీరాజు కథ, తేజ్ భగవాన్ కథ, లక్కీషా బంజారా కథ, లక్కీషా బంజారా ఇతిహాసం, ఏడు బావుల కథ, జంగీ, బంగీ ఇతిహాసం, పౌరాణిక కథల్లో వాలీ, సుగ్రీవుల కథ, మోలా మోట కథ, సేవాభాయి కథ, బాలబ్రహ్మ కథ, హాతిరాం బావాజి మఠం కథ, బంజారాలు చెప్పే జానపద కథలు. బండారా కథలు వైశిష్ట్యంపై అధ్యయనం ఉంది.

ఉపయుక్తగ్రంథసూచి

1. అనంత్ (అనువాదం). మనుగడ కోసం పోరాటం (ఆంధ్రప్రదేశ్ ఆదివాసులు). హైదరాబాద్ : హైదరాబాద్ బుక్ ట్రస్ట్, 2000.
2. అప్పల్నాయుడు, అట్టాడ. ఒక పొట్టివాడు – కొందరు పొడవువాళ్ల కథ. విజయవాడ : జనసాహితీ ప్రచురణ, 1995.
3. అప్పల్నాయుడు,అట్టాడ. పోడు-పోరు. శ్రీకాకుళం :విప్లవ రచయితల సంఘం శ్రీకాకుళం యూనిట్ ప్రచురణ, 1988.
4. అప్పల్నాయుడు,అట్టాడ. ప్రత్యామ్నాయంకథలు. శ్రీకాకుళం :విప్లవ రచయితల సంఘం శ్రీకాకుళం యూనిట్ ప్రచురణ1998.
5. అప్పారావు, జర్రా. విశాఖపట్నం జిల్లా గిరిజన విజ్ఞానం – ఒక పరిశీలన . హైదరాబాద్: (అముద్రిత సిద్ధాంత గ్రంథం),హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2003.
6. ఇనాక్, కొలకలూరి. కాకి (కథానిక సంకలనం).హైదరాబాద్ : జ్యోతిగ్రంథమాల, 2009.
7. కామేశ్వరి,డి. కామేశ్వరి కథలు.హైదరాబాద్ : నవోదయ బుక్ హౌస్, 2008.
8. కృష్ణకుమారి, నాయని. జానపద గేయగాథలు.హైదరాబాద్ : తెలుగు అకాడమి,1990.
9. కృష్ణకుమారి,నాయని.తెలుగుజానపదవిజ్ఞానం-సమాజం-సంస్కృతి-సాహిత్యం, హైదరాబాద్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2000.
10. కృపాచారి,గుజ్జర్లమూడి. (సంపా) ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సమాలోచనం, హైదరాబాద్ : జ్యోతిగ్రంథమాల, 2011.
11. క్రిస్టాఫ్ ఫాన్ ఫ్యూరర్ హైమన్ డాఫ్. మనుగడకోసం పోరాటం. ఆంధ్రప్రదేశ్ ఆదివాసులు. హైదరాబాద్ : 2000.
12. గణపతిరావు,జి.(సంపా).తెలుగు–కొలామిపదకోశం.హైదరాబాద్:గిరిజన విద్యావిభాగం, జిల్లాప్రాథమిక పథకం, ఆంధ్ర పథక కార్యాలయం.
13. గీతాంజలి. బచ్చేదానీ (కథలు). హైదరాబాద్ : గోదావరి ప్రచురణలు, 2003.
14. గోనానాయక్,యం. భారతదేశంలో బంజారాలు. హైదరాబాద్ : తెలుగు అకాడమి,2005.
15. గోపి,ఎన్.,తిరుమలరావు,జయధీర్. తెలుగు కథ. హైదరాబాద్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 1999.
16. గౌరునాయుడు,గంటేడ. ఏటిపాట (కథా సంకలనం) శ్రీకాకుళం: శ్రీకాకుళ సాహితి, 1997.

17. చీనియానాయక్,బి. బంజారా చరిత్ర – సంస్కృతి – ప్రగతి. అనంతపురం: శ్రీహథీరాం బాలాజీ పబ్లికేషన్స్, 1998.
18. జంగయ్య, బోయ. అడవిపూలు. హైదరాబాద్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2005.
19. జంగయ్య,బోయ. ఇప్పపూలు. నల్గొండ: ప్రగతి పబ్లికేషన్స్, 2003.
20. జగదీశ్,మల్లిపురం. గాయం (కొండకథలు), కురుపాం : స్నేహకళా సాహితీ ప్రచురణ, 2008.
21. తిరుమలరావు,జయధీర్, జీవన్. ఇప్పపూలు (గిరిజన సంచారతెగల కథలు). ఖమ్మం : ప్రతిభా ప్రచురణలు, 2009.
22. త్రినాథరావు, పల్లా. అభివృద్ధిలో ఆదివాసీలు ?. విశాఖపట్నం : లయ ప్రచురణ, 2004.
23. త్రినాథరావు,పల్లా.ఏజన్సీ ప్రాంత వనరుల పరాయీకరణ ఆదివాసీల నిరాశ్రయత. రాజమండ్రి : రిసోర్స్ ఫర్ లీగల్ ఏక్షన్, 2008.
24. దక్షిణామూర్తి,,పోరంకి. కథానిక స్వరూప స్వభావాలు. హైదరాబాద్ : చైతన్యపురి, 1988.
25. దీక్షితులు, చింతా, దాసరిపాట. విజయవాడ : విశాలాంధ్ర ప్రచురణాలయం, 1956.
26. నరసిహా రెడ్డి, పాపిరెడ్డి. తెలుగు సామెతలు – జన జీవనం. హైదరాబాద్ :తెలుగు అకాడమి, 1983.
27. నవీన్, అంపశయ్య, కథావార్షిక, వరంగల్ : నవీన్ రచనల కమిటీ, 2003
28. నదీం హస్ నైన్. భారతీయ గిరిజనులు. హైదరాబాద్ : ఓరియంట్ లాజ్మన్ లిమిటెడ్, 1995.
29. నాగభూషణ శర్మ, మొదలి. నాటక శిల్పం. హైదరాబాద్ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2008.
30. నాగరాజు, పియస్. మహాశ్వేతాదేవి కొన్ని నవలలు – కథలు పరిశీలన. విజయవాడ : జనసాహితి ప్రచురణ, 1997.
31. నిర్మలానంద (అను). శనీచరి (కథా సంపుటి). తెనాలి : జనసాహితి, 1999.
32. ప్రతాప్, ఆర్. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాతులు. హైదరాబాద్ : ఆదివాసి సాంస్కృతిక పరిశోధన సంస్థ, 1995.
33. ఫణికుమార్. గోదావరి గాథలు. గుంటూరు : శ్రీనాథపీఠము, 1989.
34. భూపాల్. కొమురం భీము (ఒక గిరిజన వీరుడి కథ). హైదరాబాద్ : బాలసాహితి బుక్ ట్రస్ట్, 1994..
35. మధుసూధనరావు,త్రిపురనేని. సాహిత్యంలో వస్తు శిల్పాలు(సాహిత్య విమర్శ వ్యాసాలు). హైదరాబాద్: నవోదయ పబ్లికేషన్,1993.

36. మల్లయ్య,కాలువ (సంపా). తెలంగాణ కథలు. హైదరాబాద్ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2005.
37. ముత్యం,కె. శ్రీకాకుళ ఉద్యమ సాహిత్యం.హైదరాబాద్ : దృష్టి ప్రచురణ, 1998.
38. మోహన్, జి.ఎస్. జానపద విజ్ఞానాధ్యయనం. కుప్పం : ద్రావిడ విశ్వవిద్యాలయం, 2010.
39. రంగారెడ్డి,కెచ్చల.అభివృద్ధికి దూరంగా ఆంధ్రప్రదేశ్ గిరిజనులు. ఖమ్మం జిల్లా కమిటీ : సి.పి.ఐ.(ఎం.-ఎల్) న్యూ డెమోక్రసీ, 2004.
40. రంగారెడ్డి,కెచ్చెల. గొత్తికోయల జీవనం. ఖమ్మం జిల్లా కమిటీ. హైదరాబాద్: సి.పి.ఐ (యం.యల్), న్యూడెమోక్రసీ, 2003.
41. రమేష్, భట్టు (సంపా). మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర. వరంగల్లు : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2008.
42. రమేష్,జరుపుల. అడవిలో వెన్నెల (గిరిజన పోరాట కథలు) పరిశీలన. హైదరాబాద్ : విశాల సాహిత్య అకాడమి, 2011.
43. రమేష్,భట్టు(సంపా). కొండరెడ్డి గిరిజనుల జీవన విధానం(బొడ్లంక).వరంగల్లు : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2010.
44. రమేష్,భట్టు. జానపద విజ్ఞానంలో పరిశోధనలు సంక్షిప్త వివరణ. వరంగల్ : ఆంధ్రప్రదేశ్ దాక్షిణాత్య జానపద విజ్ఞాన సంస్థ, 2004.
45. రవి,వి. గిరిజనుల జీవితరేఖాచిత్రాలు, అనుభవగాథలు. హైదరాబాద్ : అముద్రిత సిద్ధాంత వ్యాసం.హైదరాబాద్ యూనివర్శిటి, 2003.
46. రవికుమార్,దార్ల. అరవింద కథలు – పరిశీలన(అముద్రిత సిద్ధాంత వ్యాసం), హైదరాబాద్ : హైదరాబాద్ విశ్వవిద్యాలయం,2000
47. రాంబాబు, వేదగిరి (సం). కథానికా లక్ష్యము – లక్షణాలు. హైదరాబాద్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2000.
48. రాంబాబు,ఎన్. బంజారా- తెలుగు జాతీయాలు తులనాత్మక పరిశీలన. విజయవాడ : చాందిని సాహితీ పబ్లికేషన్స్, 2011
49. రాజయ్య, అల్లం. కథా కెరటాలు. (విరసం కథలు). విజయవాడ : విరసం ప్రచురణ, 2001.
50. రాజారాం, జె (సంపా). బంజారా మౌఖిక కథలు. హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాలయం, 2009.

51. రామలింగాచారి, వనంతాడ. శ్రీకాకుళ గిరిజనోద్యమం.కామ్రేడ్ వసంతాడ రామలింగాచారి కమిటీ, 2005.

52. రామారావు,కాళీపట్నం.తెలుగుకథాకోశం,తెలుగు కథకుల కథల సమాచారం.హైదరాబాద్ : తెలుగు అకాడమి, 2005.

53. లక్ష్మీ కాంతం, పింగళి. సాహిత్య శిల్ప సమీక్ష. హైదరాబాద్ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1986.

54. లక్ష్మీ నారాయణ, ఉమ్మేతల,గోపీచంద్ కథానికలు-వ్యాసాలు, వనపర్తి:సాహిత్య వేదిక, 1989 (ప్రథమ.ము)

55. ఉత్తరాంధ్ర కథా వెలుగు(సాహితీ విమర్శ) విశాఖపట్నం: సాహితీ సాంస్కృతిక సంస్థ, 2006.

56. లక్ష్మీరంజనం, ఖండవల్లి. అంధ్రుల చరిత్ర సంస్కృతి. కర్నూలు : బాల సరస్వతి బుక్ డిపో, 1951.

57. వాసుదేవరావు, పైలా. శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటం – అనుభవాలు. హైదరాబాద్ : సి.పి.ఐ .(యం.యల్) న్యూడెమాక్రసీ, 2010.

58. విజయలక్ష్మి, మూలె. తెలుగు జాతీయాల కోశం. తిరుపతి : యమ్బి యమ్మార్ పబ్లికేషన్స్, 2008.

59. విజయ్ కుమార్, భూక్య. నవీన్ కథలు – వస్తుశిల్ప వివేచన. హైదరాబాద్ : ఎం.ఫిల్ (అముద్రిత పరిశోధన వ్యాసం)హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2006.

60. విద్యాసాగర్,ఎ. భద్రాచలం మన్నెం కతలు.హైదరాబాద్ : ప్రియదర్శిని ప్రచురణలు, 1993,

61. విరసం కథలు. (2000-2002). విప్లవ రచయితల సంఘం. విజయవాడ : నాగేంద్ర ప్రెస్, 2003.

62. వివేక్ వినాయక్, కె. గిరిఖ్యాతి. ఆంధ్రప్రదేశ్ : గిరిజన ఐక్యవేదిక, 2000.

63. వీరలక్ష్మి,వాడ్రేవు. కొండఫలం.హైదరాబాద్ : శ్రీప్రచురణ, 2009.

64. వీరభద్రయ్య ముదిగొండ,విమర్శ మౌలిక లక్షణాలు,హైదరాబాద్: తెలుగు అకాడమి, 1990

65. వెంకటసుబ్బయ్య,వల్లంపాటి.కథాశిల్పం.హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1995.

66. వెంకటరావు,పొన్నాడ. ఆంధ్రప్రదేశ్ లే గిరిజన సమస్యలు – సంక్షేమం.హైదరాబాద్ : తెలుగు అకాడమి, 2002.

67. వెంకటరెడ్డి, కసిరెడ్డి. జానపద గిరిజన సాహిత్యం. హైదరాబాద్ : తెలుగు భారతి రజతోత్సవ సంచిక , సాహిత్య పత్రిక, 2010.

68. వెంకట్. శ్రీకాకుళ గిరిజన రైతాంగ ఉద్యమం. విజయవాడ : తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్, 2007.

69. శరత్ జ్యోత్స్నారాణి, ఎస్. స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత : వస్తువు, రూపం, శిల్పం. హైదరాబాద్ : జ్యోత్స్న కళాపీఠ ప్రచురణలు, 2003.

70. శివరామకృష్ణ, పిరాట్ల. కొండకోనల్లో (తెలుగు గిరిజనులు). హైదరాబాద్ : శక్తి ప్రచురణ, 2007.

71. శివశంకర్,పాపినేని. సాహిత్యం – మౌలిక భావనలు. గుంటూరు:పాపినేని ప్రచురణలు,1996.

72. శ్రీలక్ష్మీ తాళ్ళ, మునిపల్లె రాజు కథలు-మానవ సంబంధాలు (అముద్రిత సిద్ధాంత వ్యాసం) హైదరాబాద్:హైదరాబాద్ విశ్వవిద్యాలయం,1996.

73. సత్యనారాయణ, కంభంపోటి. ఆంధ్రుల సంస్కృతి – చరిత్ర-1. హైదరాబాద్ : హైదరాబాద్ బుక్ ట్రస్ట్, 1981.

74. సాహు, రాములు,బి.ఎస్.అడవిలో వెన్నెల (గిరిజన పోరాటకథలు). కరీంనగర్ : కరీంనగర్ బుక్ ట్రస్ట్, 1985.

75. సిల్మానాయక్. నల్గొండ జిల్లా బంజారా కథలు ఒక పరిశీలన. హైదరాబాద్:ఉస్మానియా విశ్వవిద్యాలయం, (అముద్రిత సిద్ధాంత గ్రంథం), 2007.

76. సీతారామాచార్యులు,బహుజనపల్లి,శబ్దరత్నాకరము,ఢిల్లీ:ఏషియన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్, 1988.

77. సుందరం, ఆర్వీయస్. ఆంధ్రుల జానపద విజ్ఞానం. హైదరాబాద్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 1983.

78. బ్రహ్మణ్యం,పి.ఎస్.ద్రావిడభాషలు.హైదరాబాద్:పొట్టిశ్రీరాములుతెలుగువిశ్వవిద్యాలయం, 1997.

79. సుబ్రహ్మణ్యశాస్త్రి,పిరాట్ల. తూర్పు గోదావరి జిల్లా గిరిజన కథలు – ఒక పరిశీలన. రాజమండ్రి: తెలుగు విశ్వవిద్యాలయం , (అముద్రిత సిద్ధాంత గ్రంథం), 1994.

80. సువర్ణముఖికథలు.విశాఖపట్నం:విప్లవ రచయితల సంఘం విశాఖ యూనిట్ ప్రచురణ, 1996.

81. సూర్యధనంజయ్.రామాయణ అరణ్యకాండలోని ఆశ్రమాలు – శ్రీరాముని దర్శనాలు. హైదరాబాద్ : శీతల్ పబ్లికేశన్స్, 2009.

82. సూర్యధనంజయ్. నల్గొండ జిల్లా బంజారా సాహిత్యం – జీవన చిత్రణ. హైదరాబాద్ : శీతల్ పబ్లికేషన్స్, 2009.

83. సూర్యనారాయణ,ఎమ్.భారతదేశంగిరిజనసముదాయాలు.హైదరాబాద్:తెలుగు అకాడమి, 2005.

ఆంగ్ల గ్రంథాలు

1. Osvd Prasad.Tribes and Tribal areas of Andhra Pradesh (Basic Statistics)Hyderabad : Tribal cultural Research & Training Institute, 2004.
2. THE ENCYCLOPEDIA AMERACANA. 1829. INTERNATIONAL EDITION, VOLUME : 27, NEW YORK.
3. CAMBRIDGE ADVANCED LEARNER'S DICTIONARY. 2006. CAMBRIDGE PUBLICATION, LONDON.
4. CHAUDARI.B.:TRIBAL DEVELOPMENT IN INDIA ,D.K. PUBLI SHERS AND DISTRIBUTIONS (Bd), NEW DELHI -1982.
5. MOHANRAO.K : TRIBAL DEVELOPMENT IN ANDHRA PRADESH , PROBLEMS PERFORMANCE AND PROS PRCTS, HYDERABAD- 1999.
6. Sing.K.S. : TRIBAL SITUATION IN INDIA, IAS, SIMLA- 1966.
7. THUSTONE.:CASTES AND TRIBES OF SOUTHERN INDIA, VOLUME :1,3,4, MADRAS – 1909.

పత్రికలు / సంచికలు

1. ఆంధ్రజ్యోతి - ఆదివారం , 12 అక్టోబర్, 2008.
2. కుల నిర్మూలన, ద్వైమాసిక పత్రిక – జనవరి – ఫిబ్రవరి 2010,
3. గిరిజన సంస్కృతి(గిరిజన ద్వైమాసిక పత్రిక) - జనవరి & ఫిబ్రవరి 2009, అక్టోబర్ 2009, డిసెంబర్ 2009, మార్చి & ఏప్రిల్ 2010,
4. మహిళామార్గం - మార్చి & జూన్ 2010
5. మూసి మాసపత్రిక సంచికలు.
6. వనవాణి (గిరిజన మాస పత్రిక) జులై 2010, ఆగష్టు 2010, డిసెంబర్ 2010, జనవరి 2011, ఫిబ్రవరి 2011, మార్చి 2011, ఏప్రిల్ 2011, జూన్ 2011,
7. వాల్మీకి భాషకు లిపి, ఈనాడు 10.11.2009,
8. వాహిణి- అక్టోబర్ 1999.
9. వెంకటేశ్వరరావు, దార్ల.సంచార తెగల దయనీయ దృశ్యమాలిక, సూర్యపత్రిక, 18-01-2010